ఆదివారం
ఆంధ్రజ్యోతి

5 అక్టోబర్ 2014



# నదీ ప్రయాణికుడు



7
స్మృతి
ఆదివాసుల ఆత్మబంధువు

26
కథ
ప్రవల్లిక నిర్ణయం












# క్రేజీ సినిమాలివే!

రాబోయే మూడు నెలలు బాలీవుడ్‌కు అత్యంత కీలకంగా మారాయి. ఎందుకంటే ఈ మూడు నెలల్లో అక్కడ పలు క్రేజీ సినిమాలు విడుదలవుతున్నాయి. వాటిలో 130 కోట్ల రూపాయలతో రూపొందిన ‘బాంగ్ బాంగ్’ ఒకటి. హృతిక్ రోషన్, కత్రినాలు జోడీ కట్టిన ఈ యాక్షన్ థ్రిల్లర్ అందరిలోనూ ఆసక్తిని రేపుతోంది. సక్సెస్‌ఫుల్ కాంబినేషన్‌గా పేరొందిన షారుక్, దీపికా పదుకొనే, ఫరాఖాన్‌లు ‘హ్యాపీ న్యూ ఇయర్’ అంటూ ఈనెల 24న వస్తున్నారు. వీటితో పాటు ‘హైదర్’ (షాహిద్‌కపూర్, తబు), ‘కిల్‌డిల్’ (రణ్‌వీర్‌సింగ్, పరిణీతిచోప్రా), ‘యాక్షన్ జాక్సన్’ (ఈ ‘దూకుడు’ రీమేక్‌లో అజయ్‌దేవగన్, సోనాక్షి సిన్హాలు హీరో హీరోయిన్లు కాగా ప్రభుదేవా దర్శకుడు)లు విడుదలకు సిద్ధమవుతున్నాయి. లాస్ట్ బట్ నాట్ లీస్ట్... ఇప్పటిదాకా మూడంటే మూడు పోస్టర్లతో అందరి దృష్టి తనవైపు తిప్పుకున్న అమీర్‌ఖాన్ ‘పీకే’ డిసెంబర్ 19న విడుదలవుతోంది. సో... ప్రేక్షకులకు పండగే కదా!





ఆదివారం ఆంధ్రజ్యోతి
5 అక్టోబర్ 2014

కామెంట్

# ఇవి మారకుంటే చాలు



**అయ్యో పాపం!**

కొబ్బరికాయలు అమ్మేటాయన కొడుకు ఐదో అంతస్థు మీదినుంచి కిందపడ్డాడట.

మెడిసిన్‌లో చేరడానికి వెళుతున్న అమ్మాయి రోడ్డు ప్రమాదంలో చనిపోయిందట.

కొడుకు వేధింపులు తట్టుకోలేక వృద్ధ తల్లిదండ్రులు ఆత్మహత్య చేసుకున్నారట.

ఈత నేర్చుకుంటున్న కొడుకుని ఫోటో తీస్తూ తండ్రి బావిలో పడి చనిపోయాడట.

కాశ్మీర్‌లో వరదలొచ్చి ఎంతోమంది దిక్కులేని వాళ్లయ్యారట.

**అబ్బ ఎంత ఘోరం!**

మూడేళ్ల పాపను పొరుగింటి అబ్బాయి రేప్ చేశాడట.

స్నానం చేస్తున్న హాస్టల్ ఆడపిల్లల్ని ఎవడో సెల్ ఫోన్లో వీడియో తీశాడట.

పెళ్లివారి బస్సు బోల్తా పడి వధూవరులిద్దరూ చనిపోయారట.

నీళ్ల బకెట్‌లో పడిపోయి పసివాడు మరణించాడట.

అప్పులపాలై ఆంధ్ర, తెలంగాణలలో వందలమంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారట.

**తగిన శాస్తి**

లంచం తీసుకుంటూ ఒక డ్రగ్ ఇన్‌స్పెక్టర్ పట్టుబడ్డాడట.

భార్యను కొట్టి చంపినందుకు భర్తకు జైలు శిక్ష వేశారట.

తప్పుడు ట్రీట్‌మెంట్ ఇచ్చిన డాక్టర్‌కు లక్ష రూపాయల జరిమానా వేశారట.

అక్రమాస్తుల కేసులో ఆస్తులు మొత్తం జప్తు చేశారట.

అవినీతి పాలకులకు వోటు ద్వారా బుద్ధి చెప్పారట.

•••

ప్రపంచంలో అన్నీ మారినా మన మనస్సుల్లో ఈ భావాలు మారకుంటే చాలు. మంచిచెడ్డలను వేరు చేసి చూసే జ్ఞానం కోల్పోకపోతే చాలు. ■

'ఫన్' లైనర్

ఈ పని నువ్వు తప్ప మరెవరూ చేయలేరనే భావం కలిగించావంటే చచ్చావే. ఈ జన్మకు నీకు ప్రమోషన్ రాదు.

'ఆదివారం అనుబంధం'పై మీ అభిప్రాయాలను శుక్రవారంలోగా అందేలా పంపగలరు. ఆలస్యంగా అందిన ఉత్తరాలు ప్రచురించడం సాధ్యపడదని మనవి. **sunday.aj@gmail.com** కి మీ ఉత్తరాల్ని మెయిల్ చేయవచ్చు.

# ఇన్‌బాక్స్



# ఇండెక్స్




**బాటసారి** . . . . . . . . . . . . 10
నదీ ప్రయాణికుడు

**స్మృతి** . . . . . . . . . . . . . . . 7
ఆదివాసుల ఆత్మబంధువు

**సెలబ్రిటీ** . . . . . . . . . . . . . . 8
ఆకాంక్ష నందా

**ఈవారం కవితలు** . . . . . . 16
అస్తిత్వము, నిరంతరం

**బ్లాగోతం** . . . . . . . . . . . . 17
కుక్కకూ ఓ లెక్కుంది

**కేరింత** . . . . . . . . . . . . . . . 18
ఉడుతా ఉడుతా ఊచ్

**అవీ ఇవీ** . . . . . . . . . . . . 20
క్రియేటివ్ యాడ్స్!

**ఉదయగిరి దుర్గం కథలు** . . 22
తాతయ్యకు జేజేలు

**ఈ వారం కథ** . . . . . . . . . . 26
ప్రవల్లిక నిర్ణయం





**ఫుడ్ కోర్ట్** . . . . . . . . . . . . . 33
క్యారెట్ వెరైటీలు


## చక్కటి కథ

ఈ వారం కథ 'పేరు తెలియని ఆమె' చదివాను. తెలిసిన విషయమే, అయినా రచయిత కొత్తకోణంలో ప్రయత్నించాడని చదువుకుంటూ పోయాను. చివరికి వచ్చేసరికి గాని కథలోని గుబాళింపు అర్థం కాలేదు. దూరప్రయాణం చేసే కొందరు లారీ డ్రైవర్లు, క్లీనర్లు రోజులకొద్దీ కుటుంబాలకు దూరంగా ఉండడం వల్ల క్షణికానందం కోసం వెంపర్లాడుతుంటారు. వీళ్ల అవసరాలు తీరుస్తూ పేదరికాన్ని నెట్టుకొచ్చే స్త్రీలు కొందరుంటారు. వీళ్ల దయనీయ జీవితాలతో ఆటలాడుకుని కాటువేయడానికి కొందరు దుండగులు ఎప్పుడూ ప్రయత్నిస్తుంటారు. వ్యభిచారంలో కూడా పలుకుబడి వుంటే తప్ప రాణించలేరు. కథానాయిక సామాన్య స్త్రీ కావడం వల్ల ఇందులో కూడా ఆమెకు రక్షణ లేదన్న విషయాన్ని చాలా బాగా చెప్పారు రచయిత. చక్కని కథని అందించిన రచయితకు, మీకు ధన్యవాదాలు.

**- డా. కానేటి లక్ష్మీవరప్రసాద్,** ఇ మెయిల్

## పూర్వ వైభవం రావాలి

'నలంద రీఓపెన్స్...' కవర్ స్టోరీ నలంద విశ్వవిద్యాలయం చరిత్రను కళ్ల ముందు నిలిపింది. ఇంతటి ప్రాచీన చరిత్రను కలిగి, ఎందరో మేధావులను తయారు చేసిన ఆ విశ్వవిద్యాలయం 800 ఏళ్ల తర్వాతయినా పునరుద్ధరణ దిశగా అడుగులు వేయడం హర్షనీయం.

**- ఎ.శ్యామ్‌కుమార్, అనిల్,** ఇ మెయిల్

## అద్దం పట్టింది

'పేరు తెలియని ఆమె' కథ చాలాకాలం తరువాత రావిశాస్త్రి గారి కథలను జ్ఞప్తికి తెచ్చిన కథ. మన వ్యవస్థలో ఉన్న లోపాలకు అద్దం పట్టిన కథ. ఇలాంటి కథలు మీరు సదా ప్రోత్సహిస్తారని అభిలషిస్తూ....

**- నాగేశ్వరరావు,** ఇ మెయిల్

## గర్వకారణం

ఈ వారం ముఖచిత్ర కథనం 'నలంద రీఓపెన్స్..' ద్వారా ఎన్నో విషయాలు తెలుసుకున్నాము. నాడు శిథిలమైన నలంద నేడు తిరిగి తలెత్తుకుని తన ఉనికి చాటుకుంటున్నందుకు సంతోషంగా ఉంది. ఇది మన జాతికంతటికీ గర్వకారణం. 'ఆత్మహత్యల టూరిజం' వ్యాసం ఆసక్తికరంగా ఉంది. చస్తూ బతికేకంటే, బ్రతకడం భరించరానిదైనపుడు సుఖప్రదమైన చావే మేలనీ, అందుకు తగిన చట్టాలను రూపొందించి ప్రపంచవ్యాప్తంగా ఒకే విధంగా అమలు పరచాల్సిన ఆవశ్యకత ఎంతయినా ఉందని దీని ద్వారా తెలుసుకోగలిగాము.

**- చిన్మయ్ ప్రజ్ఞాదిత్య,** జమ్మికుంట

## స్ఫూర్తినిచ్చింది

'పేదోడి అంత్యక్రియల పెన్నిధి!' స్ఫూర్తినిచ్చిన రచన. అప్పరి రాంబాబు సేవ ప్రశంసనీయం. బ్రతికున్న వాళ్ల(పేదోళ్ల) అవసరాలకు సహాయపడని మహానుభావులున్న ఈ రోజుల్లో చనిపోయిన పేదల అంత్యక్రియలకు, దిన ఖర్చులకు కూడా ఆయన సహాయపడటం గొప్ప సంగతి. బిడ్డలకి కన్న తల్లితండ్రులే భారమై 'కొంతకాలం నువ్వు, కొంతకాలం నేను' అని వంతులు వేసుకుని పోషిస్తున్న వారికంటే ఈయన సేవ అత్యుత్తమమైనది.

**- ఐ.వి.సుబ్రహ్మణ్యేశ్వరరావు,** మచిలీపట్నం

## అభాగ్యుల గాథ

హృదయవిదారకమైన కథ 'పేరు లేని ఆమె'. శరీర అవసరాలు తీర్చుకునే విటుడికి ఆమె పేరుతో పనిలేదు, ఊరితో పనిలేదు, బాధలతో పనిలేదు, బాధ్యతలతో పనిలేదు. కానీ తన రాత్రి సంపాదనతో మరుసటిరోజు తీర్చవలసిన బాధ్యతలు ఆమెకు ఎన్నో? ఆ డబ్బులు తనకి దక్కుతాయో లేదోనన్న భయం ముందు మృత్యువు కూడా బలాదూరే! భగవంతుడు జీవులను సృష్టించి ఆకలి అనే మూడక్షరాలతో నిత్యం బతుకుపరీక్ష పెట్టాడనిపిస్తుంది. ఇలాంటి కథ అందించిన రచయితకు ప్రేమపూర్వక అభినందనలు.

**- సాయిప్రకాష్,** ఇ మెయిల్

**అందరి బిడ్డల్లా మన బిడ్డలూ, ఆరోగ్యంగా ఉండాలని ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటాం. కానీ, కంటికి కనిపించని వైరస్, బ్యాక్టీరియాలేవో వచ్చి ఆ పసిపిల్లల్ని రోగ గ్రస్తుల్ని చేస్తాయి. మంచాన పడ్డ పిల్లల్ని చూసి కలత పడటం తప్ప కన్నవాళ్లు ఏమీ చేయలేరా? నిజానికి ఆ పరిస్థితే రాకుండా చేసే ఒక దివ్య ఔషధాన్ని ఆయుర్వేద మహర్షులు వేల సంవత్సరాల క్రితమే మానవాళికి వరంగా ఇచ్చారు. దాని పేరే స్వర్ణామృత ప్రాశన. సర్ణామృత ప్రాశన గురించిన మరిన్ని వివరాలు మీకోసం...**



## పిల్లల ప్రాణశక్తినీ, జ్ఞాపకశక్తినీ పెంచే

# స్వర్ణామృత ప్రాశన


**డాక్టర్ పూజారి రవికుమార్**
ఆర్ కె ఆయుర్వేదిక్ అండ్ సొరియాసిస్ సెంటర్
ఫోన్స్: 88869 22294
88869 22297
www.swarnamruthaprashana.com
www.ayushmall.com




ఒకప్పటితో పోలిస్తే ఈనాటి పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉంటోంది. పెంపకంలో, వారికి అందించే ఆహారంలో వచ్చిన మార్పులు, తల్లిపాలు పట్టకపోవడం, నానాటికీ తీవ్రమవుతున్న వాతావరణ కాలుష్యాలు ఇవన్నీ పిల్లలు నిరంతరం రోగగ్రస్తులయ్యేలా చేస్తున్నాయి. ఇందులో భాగంగా జలుబు, దగ్గు, జ్వరం వంటివి తరుచూ రావడంతో పాటు, అలర్జీ, ఆస్తమా, వైరల్ ఇన్‌ఫెక్షన్లు, చర్మవ్యాధులు, రక్త సరఫరా లోపాలు, నాడీ వ్యవస్థ సమస్యలు చుట్టు ముడుతున్నాయి. వ్యాధినిరోధక శక్తి తగ్గడంతో వంశపారంపర్యంగా వచ్చే జబ్బులు, మేనరికం నుంచి సంక్రమించే సమస్యలు ఎక్కువవుతున్నాయి. సొరియాసిస్, పసిపిల్లల్లో వచ్చే జూవెనైల్ డయాబెటీస్‌లే కాకుండా ఆటిజం సమస్యలు కూడా ఎక్కువవుతున్నాయి. దీనికితోడు చదువులో పెరిగిన పోటీ వాతావరణం, పిల్లల శక్తికి మించిన సిలబస్‌తో పుస్తకాల భారాన్ని వారి తల మీద మోపడంవల్ల కలిగే ఒత్తిడి ఇవన్నీ వాళ్ల వ్యాధి నిరోధకశక్తిని తీవ్రంగా దెబ్బ తీస్తున్నాయి. ఇలాంటి సమస్యలు భవిష్యత్తులో రావచ్చనే ఉద్దేశంతో కాశ్యప, శుశ్రుత లాంటి మహర్షులు 5000 ఏళ్ల క్రితమే 'స్వర్ణామృత ప్రాశన' పేరుతో ఒక అద్భుతమైన ఔషధాన్ని ప్రపంచానికి అందించారు. ఇది టీకా లాంటిది. కాకపోతే ఇది నోటిలో వేసే చుక్కల మందు.

స్వర్ణామృత ప్రాశన సేవనంతో మేధోవృద్ధి జరగడం వల్ల పిలల్లో ఉండే మానసిక వ్యాధులెన్నో తగ్గే అవకాశం ఉంది. దీనికి తోడు కొంత మంది పిల్లల్లో కనిపించే చికాకు, కోపం, అసహనం, ప్రతి దానికీ ఏడవడం వంటి మనోవికారాలు తగ్గిపోయి, వారికి ఒక ప్రశాంత తత్వం అలవడుతుంది. అలాగే ఎప్పుడూ నీరసంగానూ, నిరుత్సాహంగానూ, చురుకుతనం కోల్పోవడం, స్పందించే శక్తి తగ్గిపోవడం, క్లాసులో చెప్పే పాఠాన్ని వెంటనే గ్రహించలేకపోవడం, మౌఖికంగా గానీ, పరీక్షల్లో గానీ వేగంగా జవాబు చేయలేకపోవడం వంటి సమస్యల నుంచి బయటపడటానికి ఈ ఔషధం దివ్యంగా పనిచేస్తుంది. ఒక రకంగా చెప్పాలంటే అలాంటి పిల్లకు ఇదే ఏకైక ఔషధం.ఇతర వైద్య విధానాల్లో శరీరంలోని ఏదో ఒక అవయవాన్ని శక్తివంతంగా మార్చే విధానాలు మాత్రమే ఉన్నాయి. అందుకు అతీతంగా మొత్తం శరీర వ్యవస్థనంతా ఏకకాలంలో శక్తివంతంగా మార్చే ఔషధాలు ఒక్క ఆయుర్వేదంలోనే ఉన్నాయి. వాటిలో అత్యంత అపురూపమైనది పిల్లల పాలిట వరం లాంటిది స్వర్ణామృత ప్రాశనం. సొరియాసిస్ లాంటి వ్యాధులు ఉన్న వాళ్లు తమ పిల్లలకు కూడా ఈ జబ్బు సోకుతుందేమోనన్న భయంతో చాలా మంది అసలు పెళ్లే చేసుకోవడం లేదు. మరికొందరు పెళ్లి చేసుకున్నా సంతానం కలగకుండా చూసుకుంటున్నారు. అలాంటి వారి పిల్లలకు తమ వ్యాధి వారసత్వంగా తమ పిల్లలకు రాకుండా చేసే ఈ ఔషదం ఒక అభయం లాంటిది.

### ఎదురించే శక్తి...

స్వర్ణామృత ప్రాశన పిల్లల్లోని జ్ఞాపక శక్తిని, మానసిక శక్తిని అపారంగా పెంచుతుంది. ఇదే క్రమంలో మానసిక కారణాలతో వచ్చే శారీరక వ్యాధులు అంటే సైకో సొమాటిక్ వ్యాధులను కూడా ఇది నివారిస్తుంది. విద్యావ్యవస్థల్లోని మానసిక ఒత్తిళ్లను తట్టుకునే శక్తితో పాటు జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనే శక్తిని కూడా ఈ ఔషధం పిల్లలకు ప్రసాదిస్తుంది. ఎంత మంచి పోషకాహారం తీసుకున్నా కొంతమంది పిల్లల్లో ఆ పోషకాల్ని గ్రహించే శక్తి శరీరానికి ఉండదు. ఈ ఔషధం నూటికి నూరు శాతం ప్రకృతి సహజమైనది. అందులో భాగంగా కొన్ని ప్రకృతి సహజమైన మేధో ద్రవ్యాలు కూడా ఉండడం వల్ల ఆ ఔషధాన్ని తీసుకున్న వారిలో ఆ పోషకాలను గ్రహించే శక్తి కూడా పెరుగుతుంది. అంటే ఆకలి పెరుగుతుంది, జీర్ణశక్తి పెరుగుతుంది. రక్తహీనతతో బాధపడే పిల్లల్లో అవసరమైన మేరకు హీమోగ్లోబిన్ పరిమాణం పెరిగే అవకాశం కూడా ఉంది. వారసత్వ వ్యాధుల బారిన పడకుండా కాపాడటంతో పాటు పిల్లల్లో వ్యాధి నిరోధకశక్తినీ, మేధోశక్తినీ పెంచడంలో స్వర్ణామృత ప్రాశనను మించిన ఔషధం మరొకటి లేదు.

### మూడు రకాలుగా....

పుట్టినప్పటినుంచి 16 ఏళ్లు వచ్చేదాకా ఈ ఔషధాన్ని వాడవచ్చు. పుష్యమీ నక్షత్రం రోజును ఆయుర్వేదం ఒక ప్రశస్తమైన దినంగా భావిస్తుంది. అందుకే మొదటి మోతాదును పుష్యమీ నక్షత్రం రోజున ప్రారంభిస్తారు. స్వర్ణామృత ప్రాశనను వాడే విధానం మూడు రకాలు. అందులో పుష్యమీ నక్షత్రం రోజున మేధో ద్రవ్యాలతో కలిపి స్వర్ణామృత ప్రాశన నివ్వడం. అంటే... నెలకొకసారి చొప్పున 21 నెలల పాటు ఇవ్వడం ఒక విధానం. దీని వల్ల వ్యాధి నిరోధకశక్తి, మానసిక శక్తి ఈ రెండూ పెరుగుతాయి. ఇందుకు భిన్నంగా రోజుకొకసారి చొప్పున వరుసగా నెల రోజుల పాటు ఇవ్వడం. ఇది రెండవ విధానం. ఇలా ఇవ్వడం వల్ల రోగ నిరోధక శక్తి పెరగడంతో పాటు మేధస్సు అపారంగా పెరిగి అత్యంత జ్ఞాన సంపన్నుడవుతాడు. మరింత భిన్నంగా రోజుకొకసారి చొప్పున వరుసగా 6 మాసాల పాటు ఇస్తే, శృతధార అంటే ఏ విషయాన్ని తెలుసుకున్నా దాన్ని జీవితకాలమంతా గుర్తుంచుకోగల అపారమైన జ్ఞాపక శక్తి అతని సొంతమవుతుంది.

స్వర్ణామృత ప్రాశన రోజున ఔషధ సేవనాన్ని ప్రారంభించడం కొంత ప్రశస్తమే అయినా, ఆ ఒక్క రోజు మాత్రమే ప్రారంభించాలని కూడా ఏమీ లేదు. మిగతా రోజుల్లోనూ ఔషధ సేవనాన్ని ప్రారంభించవచ్చు. మిగతా రోజుల్లో వేసుకోవడం వల్ల అంత పెద్ద తేడా ఏమీ రాదు. కాబట్టి పిల్లలకు స్వర్ణామృత ప్రాశన ఇవ్వడానికి అన్నిరోజులూ ఉపయుక్తమైనవే అన్నది వాస్తవం.




('ప్రేమాభిషేకం' సినిమాలోని 'నా కళ్లు చెబుతున్నాయి నిను ప్రేమించానని' పాటకు)

నీ కళ్లు చెబుతున్నాయి నువ్వు తాగొచ్చావని
నీ మాటలు చెబుతున్నాయి నువ్వు తాగొచ్చావని
కన్నులు చూడని, మాటలు పలకని
ఊగుడు చెబుతోందీ ...
నువ్వు తాగొచ్చావనీ ... నువ్వు తాగొచ్చావనీ ..



నింగీనేలకి తెలుసంటా నువ్వో తాగుబోతనీ
ఊరూ వాడా ఎరుగంటా నువ్వో బుడ్డీ దాసువనీ
తాగుడే నీవనీ ... నీవే తాగుడనీ
తాగుడు నువ్వూ జంటనీ .. ఏడేళ్ల నుండనీ ..
ఏడేళ్ల నుండనీ ... /నీ కళ్లు/

బ్రాందీ విస్కీ జోడీగా రమ్మూ వోడ్కా కలపాలీ
బీరూ బారూ అదరాలీ మత్తే మత్తూ గమ్మత్తుగా
తోడంటే మత్తనీ ... నీడంటే బారనీ
మత్తూ బారూ జంటనీ .. ఎన్నాళ్ల నుండనీ
ఎన్నాళ్ల నుండనీ .. /నీ కళ్లు/

- అత్తివిల్లి బాలసుబ్రహ్మణ్యం, 89770 06264

## క్యా డైలాగ్ హై



ధర్మరాజు వెళుతుంటే తన కంటికి అందరూ మంచి వాళ్లలాగానే కనిపించారట. అదే దుర్యోధనుడు వెళుతుంటే తన కంటికి అందరూ దుర్మార్గుల్లాగే కనిపించారట.

(హీరో సూర్య 'యముడు' చిత్రంలో)

పంపినవారు: గుడి శ్రీనాథ్, పెద్దశంకరంపేట, మెదక్.

## ఫటాఫట్

**కోరికలే గుర్రాలైతే?**

- అప్పులు ఆంబోతులవుతాయి!

**గుడ్డిలో మెల్లంటే?**

- కొండని తవ్వి ఎలుకను కాకుండా ఎరను పట్టడం!

**'చూసి రమ్మంటే కాల్చి రావడమంటే?'**

- చాటింగ్ చేయమంటే, ఛీటింగ్ చేసి వచ్చినట్టు!

- కాగితాల జనార్దన్

# ఆదివాసుల ఆత్మబంధువు

**తొలుత ఆదివాసీ చైతన్యం, తర్వాత విప్లవోద్యమం, ఆ పై ప్రత్యేక తెలంగాణ ఉద్యమం కొమురం భీంను తిరుగులేని నాయకుడిగా ప్రతిష్టించాయి. హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్‌పై కొమురం భీం విగ్రహం పెట్టినా, తెలంగాణ ప్రభుత్వం అక్టోబర్ 8న భీం వర్ధంతి సభలను అధికారికంగా నిర్వహించనున్నట్టు ప్రకటించినా దానికి కారణం చరిత్రలో కొమురం భీం సాధించుకున్న స్థానమే. ఈ సందర్భంగా ఆ గోండు వీరుడిని ఒకసారి యాది చేసుకుందాం.**

ఆదిలాబాద్ జిల్లాకు ఆసిఫాబాద్ కేంద్రంగా ఉన్న రోజుల్లో సంకెనపల్లికి చెందిన కొమురం చిన్ను మూడో సంతానంగా పుట్టాడు కొమురం భీం. చిన్నప్పుడే తల్లిదండ్రులు మరణించడంతో తన చిన్నాన్న దగ్గరకు సుర్దాపూర్ గ్రామం చేరుకున్నాడు. అక్కడ పోడు కొట్టుకుని పంటలు పండించడం ప్రారంభించాడు. సిద్దిక్ అనే భూస్వామి ఆ భూములన్నీ తనవేనని, పండిన పంటలో తనకూ వాటా ఉందని గొడవకు దిగడంతో ఎదురు తిరిగాడు. ఆ దాడిలో సిద్దిక్ మరణించడంలో భయపడ్డ కొమురం భీం బలార్ష వెళ్లి అక్కడ్నుంచి చంద్రాపూర్ చేరి ఒక ప్రింటింగ్ ప్రెస్ యజమాని వద్ద పని చేయసాగాడు. అక్కడే చదవడం, రాయడం నేర్చుకున్నాడు. అప్పటి బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పత్రిక తీసుకువస్తున్న ప్రెస్ యజమాని 'విఠోబా'ను పోలీసులు అరెస్టు చేయడంతో భీం అక్కడ్నుంచి కూడా తప్పించుకుని అస్సాం వెళ్లాడు. తేయాకు తోటల్లో పనిచేస్తూ నాలుగేళ్లు గడిపాడు. అక్కడే మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు తిరుగుబాటు గురించి విన్నాడు. దేశంలో జరుగుతున్న బ్రిటిష్ వ్యతిరేక ఉద్యమాలని స్ఫూర్తిగా తీసుకుని సొంత గడ్డకు తిరిగి వచ్చి, ఆదివాసుల హక్కుల కోసం ఉద్యమించాడు.



జోడెఘాట్‌లోని కొమురం భీం విగ్రహం

### భీం అనుచరుడి ద్వారా ఆచూకీ ...

కెరమెరి మండలం, బాబేఝరి చుట్టూ ఉన్న 12 గ్రామాల్లోని ఆదివాసులను ఏకం చేసి, వందలాది ఎకరాల అటవీ భూముల్ని నరికించి వ్యవసాయా నికి అనుగుణంగా మార్చాడు. ఆ భూములకు పట్టాలు ఇవ్వమని నిజాం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు. ప్రభుత్వంతో చర్చలు విఫలం కావడంతో, ఆదివాసులకు గెరిల్లా పద్ధతిలో శిక్షణ ఇచ్చి ప్రత్యేక సైన్యం ఏర్పాటు చేసుకున్నాడు. జోడేఘాట్ గుట్టలను పోరాట కేంద్రంగా ఏర్పాటు చేసుకుని నిజాం సైన్యాన్ని ఎదిరించాడు.

గోండులపై పట్టు సాధించిన కొమురం భీంతో నిజాం ప్రభుత్వం సంధి కుదుర్చుకోడానికి కలెక్టర్‌ని పంపింది. అవి ఫలించకపోవడంతో నిజాం ప్రభుత్వం అణచివేతకు నడుం బిగించింది. భీం అనుచరుడు కుర్దుపటేల్ ద్వారా భీం స్థావరం తెలుసుకున్న నిజాం పోలీసులు 1940 ఆశ్వయుజ పౌర్ణమి రాత్రి ఆయన శిబిరాన్ని చుట్టుముట్టి కాల్పులు జరిపారు. కొమురం భీం అక్కడికక్కడే అసువులు బాశారు. ఆయన సంస్మరణార్థం యేటా ఆశ్వయుజ పౌర్ణమి నాడు జోడేఘాట్‌లో కొమురం భీం వర్ధంతి జరుగుతుంది.




దోబా గ్రామం

### హైమన్ డార్ఫ్ నివేదిక

జోడేఘాట్ కేంద్రంగా సాగిస్తున్న పోరాటాన్ని నిజాం ప్రభుత్వం అణచివేసినప్పటికీ ఆదివాసుల తిరుగుబాటుకు గల కారణాల అధ్యయనం కోసం లండన్‌కు చెందిన ఆంత్రోపాలజిస్టు ప్రొ. హైమన్ డార్ఫ్‌ను పిలిపించారు. పోడు భూములకు పట్టాలను ఇవ్వాలని డార్ఫ్ నిజాం ప్రభుత్వానికి సూచించాడు. నివేదిక సమర్పించిన తర్వాత కూడా హైమన్‌డార్ఫ్ వారి మధ్యే ఉండి ఆదివాసుల సమస్యలపై పనిచేశారు.

ఇదంతా గతం. ఇక ఇప్పటికొస్తే ...

అటవీ హక్కుల చట్టం 2006 ద్వారా జిల్లాలోని ఆదివాసులకు అడవులపై అధికారాలు కల్పిస్తూ హక్కుపత్రాలు జారీచేసింది ప్రభు త్వం. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన 59 ఏళ్లకు కొమురం భీం ఆశయం నెరవేరిందని అడవి బిడ్డలు సంతోషించారు. కానీ, విద్య, వైద్యం, విద్యుత్, మంచినీరు, సాగునీరు, రవాణా సౌకర్యాలు కరువైన గిరిజనులు నేటికీ ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. కొమురం భీం వారసులు సిర్పూర్ (యు) మండలంలోని చిన్నదోబాలో నివాసం ఉంటున్నారు. వీరిదీ మిగతా ఆదివాసుల పరిస్థితే.

### 'కొమురం భీం' జిల్లాగా మార్చాలి

ఆదిలాబాద్ జిల్లాకు కొమురం భీం పేరు పెట్టాలని ఆదివాసులు ఎంతో కాలంగా డిమాండ్ చేస్తూనే ఉన్నారు. ప్రభుత్వం కొత్తగా జిల్లాలను ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో పెట్టబోయే కొత్త జిల్లాకయినా కొమురం భీం పేరు ప్రకటించాలని వారు కోరుతున్నారు. 1982 ప్రాంతంలో ఐటీడీఏ పీవోగా వచ్చిన ఎం.వి.పి.వి. శాస్త్రి ఉట్నూరు లోని రాజ గోండుల కోట సమీపంలో ఉన్న ప్రభుత్వ భూముల్లో కొమురం భీం ప్రాం గణం ఏర్పాటు చేశారు. అదిప్పుడు విద్యాసంస్థగా, శిక్షణా కేంద్రంగా, సమావేశ మందిరంగా ఉంది. కొత్తగా వచ్చిన తెలంగాణ ప్రభుత్వం ఉట్నూరులో గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసి దానికి కొమురం భీం యూనివర్సిటీగా నామకరణం చేయాలని ఇక్కడి వారు కోరుతున్నారు. జోడేఘాట్ పర్యాటక ప్రాంతంగా చేస్తామని ఉద్యమ సారథిగా ఉన్న సమయంలో టీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రకటించినందున ఏ రోజుకైనా అది పర్యాటక ప్రాంతం అవుతుందని గిరిజనులు ఎదురుచూస్తున్నారు.

ఆదివాసుల ఆత్మబంధువు కొమురం భీం ఆశయాలకు అనుకూలమైన కాలం రావాలని కోరుకుంటూ ఆయనకు నివాళులు అర్పిద్దాం.

**- పొదిలి సుదర్శన్** (ఉట్నూరు), 99854 08037



## సెలబ్రిటీ

ఆకాంక్ష నందా

**పార్టీలకు, ఫంక్షన్లకు ఆకాంక్ష నందా వచ్చిందంటే అందరి చూపు ఒక్కసారిగా ఆమె వైపు పడుతుంది. అలాగని ఆమె సినిమా తారనో, అందాల సుందరో కాదు. కేవలం తన డ్రెస్సింగ్ ద్వారా, కొత్త కొత్త మోడల్స్ ధరించడం ద్వారా సెలబ్రిటీలకే సెలబ్రిటీగా మారింది. డ్రెస్సింగ్‌లో, స్టయిల్స్‌లో, సరికొత్త బ్రాండ్స్‌ను ఫ్యాషన్ ప్రపంచానికి పరిచయం చేయడంలో ఆమెను మించిన వారు లేరంటారు. స్వతహాగా ఫ్యాషన్ డిజైనర్ అయిన ఆకాంక్ష ప్రస్తుతం మన దేశంలో ఉన్న ఎంతోమంది టాప్ డిజైనర్లకు స్నేహితురాలే కాదు సలహాదారు కూడా.**

# అదిరేటి 'స్టయిల్' ఆమె సొంతం!




భర్త అమితాబ్ నందాతో ...

'ఫ్యాషన్ అనేది నా ప్యాషన్... నేను ఏమిటో, నా మూడ్ ఎలా ఉందో నేను ధరించిన దుస్తుల ద్వారా చెప్పాలనుకుంటాను' అంటున్న 36 ఏళ్ల ఆకాంక్ష నందాకు చిన్నప్పటి నుంచే దుస్తుల మీద విపరీతమైన ఆసక్తి ఉండేది. ఢిల్లీలోని ఒక ఉన్నత కుటుంబంలో పుట్టిన ఆకాంక్ష నాలుగేళ్ల వయసులోనే తన పుట్టినరోజు నాడు వేసుకునే డ్రెస్ ఎలా ఉండాలో తల్లిదండ్రులకు చెప్పింది. ఆ ఆసక్తి ఆమెతో పాటు పెరుగుతూ వచ్చి 'నిఫ్ట్' (నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ)లో చేరేలా చేసింది. ప్రస్తుతం దేశంలో ప్రసిద్ధ ఫ్యాషన్ డిజైనర్లుగా గుర్తింపు తెచ్చుకున్న మనీష్ అరోరా, గౌరవ్ గుప్తా, నమ్రత జోషిపురా, జాసన్, అన్షు తదితరులు ఆకాంక్ష క్లాస్‌మేట్స్ లేదా సీనియర్సే. వారందరికీ ఫ్యాషన్ డిజైనింగ్‌లో సలహాలు, సూచనలు ఇస్తుంది. ప్రతీ నిమిషం ఫ్యాషన్ ప్రపంచంలో ఏం జరుగుతుందో, ఎలాంటి డిజైన్స్ వస్తున్నాయో తెలుసుకోవడం ఆకాంక్షకు ఇష్టం. ఆమె ధరించే దుస్తులను చూసి స్ఫూర్తి పొంది అదే స్టయిల్‌లో వాటిని తమ బ్రాండ్లుగా మార్కెట్లోకి విడుదల చేసిన ఫ్యాషన్ డిజైనర్లు ఎంతోమంది ఉన్నారు. అందుకే వారంతా ఏదైనా పార్టీ జరిగితే 'ఆకాంక్ష వస్తుందా? లేదా?' అని వాకబు చేస్తారు.

ప్రతీరోజూ ఆకాంక్షకు 'డ్రెసప్ డే'నే అంటారు ఆమెను రెగ్యులర్‌గా చూసేవారు. "డ్రెసప్ విషయంలో నేనెప్పుడూ లైట్ తీసుకోను. చివరికి స్కూలు నుంచి తిరిగొచ్చే నా కొడుకును పికప్ చేసుకునేందుకు వీధి చివర ఉన్న బస్టాప్‌కు వెళుతున్నా సరే నా 'స్టయిల్'లో డ్రెసప్ అయ్యే వెళ్తాను. ఒకరకంగా అది నాకు అలవాటుగా మారింది. ఏ కార్యక్రమానికి ఎలాంటి దుస్తులు ధరించాలో తెలియక చాలామంది ఇబ్బంది పడుతుంటారు. స్కూలు మీటింగులకు, షాపింగులకు, హోటళ్లకు, పెళ్లిళ్లకు, ఫంక్షన్లకు, ఎగ్జిబిషన్లకు, సినిమాలకు ఎలా వెళ్లాలో ఇప్పటికీ చాలామందికి తెలియదు. కొన్ని జాగ్రత్తలు తీసుకుని, డ్రెసప్ విషయంలో కాస్త ఆలోచించి... కొంత సమయాన్ని వెచ్చిస్తే కంఫర్ట్‌గా ఉండటమేగాక, తప్పకుండా అందరి ప్రశంసలు పొందుతాం. అదే నా స్టయిల్ సీక్రెట్' అంటోంది ఆకాంక్ష.

కాటన్, లినెన్, జెర్సీ కాటన్ ఫ్యాబ్రిక్‌లను ఇష్టపడే ఆకాంక్షకు నచ్చినరంగు తెలుపు రంగేనట. ఆమెకు నచ్చిన స్టయిల్ ఐకాన్స్ లిస్టులో ఆండ్రీ హెప్‌బర్న్, గ్రేస్ కెల్లీ, జాకీ ఒనాసిస్, డిటా వోన్, కేట్ పెర్రీ, అలెక్సా చుంగ్ వంటి అనేక అంతర్జాతీయ మోడల్స్ ఉన్నారు. బాలీవుడ్‌లో సోనమ్‌కపూర్‌కు మాత్రం ఫ్యాషన్ సెన్స్ ఉందని కితాబు ఇస్తుంది ఆకాంక్ష. ప్రసిద్ధ మ్యాగజైన్ 'వెర్వ్' బెస్ట్ డ్రెస్డ్ లిస్టులో కూడా చోటు దక్కించుకున్న ఆకాంక్షను మన దేశంలోనే పేరొందిన స్టయిల్ ఐకాన్‌గా కీర్తిస్తారు ఫ్యాషన్ డిజైనర్లు. అందుకే ఆమెతో స్నేహం చేసేందుకు హై సొసైటీ అమ్మాయిలు, మహిళలే కాదు, బాలీవుడ్ భామలు కూడా పోటీ పడుతుంటారు.

తోటి సెలబ్రిటీలతో ...



# హెపటైటిస్ బి, సి, హెర్పిస్‌లు ఇక బాధించవు

**హెపటైటిస్, హెర్పిస్ వ్యాధులను గుర్తించడంలో ఆలస్యం, నిర్లక్ష్యం మూలంగా ఎక్కువ మంది చికిత్సకు దూరంగా ఉండిపోతున్నారు. మరి కొంతమంది ఈ వ్యాధులకు చికిత్స లేదనే నిర్ణయానికి వచ్చేసి చికిత్సకు దూరంగా ఉంటున్నారు. కానీ ఈ వ్యాధులను హోమియోతో కట్టడి చేయవచ్చని, ఫలితంగా ఆరోగ్యవంతమైన జీవితం గడిపే అవకాశం దక్కుతుందని అంటున్నారు హోమియో వైద్యనిపుణులు డాక్టర్ రవికిరణ్.**


డాక్టర్ రవికిరణ్ ఎం.డి., హోమియో
గోల్డ్‌మెడల్ ఫర్ ఎక్సలెన్సీ ఇన్ మెడిసిన్
మాస్టర్స్ హోమియోపతి
అమీర్‌పేట్, కూకట్‌పల్లి, దిల్‌సుఖ్‌నగర్,
హైదరాబాద్, విజయవాడ, కరీంనగర్
ఫోన్స్: 7842 106 106
9032 106 106




## హెపటైటిస్

హెపటైటిస్ వైరస్ ప్రభావం ప్రధానంగా కాలేయంపై ఉంటుంది. ఈ వైరస్ మూలంగా అనేక మంది తీవ్రమైన కాలేయ వ్యాధి బారినపడి ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ వైరస్ ముఖ్యంగా రక్తం ద్వారా వ్యాపిస్తుంది. వైరస్ ఉన్న రక్తాన్ని ఎక్కించడం, డ్రగ్స్ అలవాటు ఉన్న వారు ఒకరు ఉపయోగించిన నీడిల్స్ మరొకరు ఉపయోగించడం ప్రధాన కారణంగా చెప్పుకోవచ్చు. తల్లి నుంచి శిశువుకు కూడా సంక్రమించే అవకాశం ఉంది. లైంగిక సంబంధాల ద్వారా కూడా వ్యాపిస్తుంది.ఆకలి లేకపోవడం, వాంతి వస్తున్నట్లుగా ఉండటం, ఒళ్లంత నొప్పులు, మూత్రం పచ్చగా రావడం జరుగుతుంది. లో గ్రేడ్ ఫీవర్, పొట్ట పైభాగంలో నొప్పి, జాండిస్ వంటి లక్షణాలు కనిపిస్తాయి. 60 నుంచి 70శాతం మంది రోగుల్లో తీవ్రమైన కాలేయ జబ్బుగా బయటపడవచ్చు. 5 నుంచి 20 శాతం మందిలో సిర్రోసిస్ డెవలప్ అయ్యే అవకాశం ఉంటుంది. 5 శాతం మంది లివర్ కేన్సర్‌తో చనిపోవచ్చు.

## హెర్పిస్ సింప్లెక్స్

పురుషాంగంపైన చెమట పొక్కుల మాదిరిగా నీటి పొక్కులు కనిపిస్తాయి. నీటిపొక్కులు ఎర్రగా ఉండి దురద ఉంటుంది. నీటిపొక్కులు పగిలి ఎర్రగా పుండు పడుతుంది. ఇటువంటి సమయంలో తగు చికిత్స తీసుకోకపోతే ఇతరులకు సోకే ప్రమాదం ఉంది. లైంగిక కలయిక ద్వారా సంక్రమించే ఈ వ్యాధిని హెర్పిస్ అని అంటారు. లైంగిక కలయిక ద్వారా వచ్చే హెర్పిస్ వ్యాధి తగ్గినట్లే తగ్గి రోగనిరోధక శక్తి తగ్గినపుడు మళ్లీ కనిపించవచ్చు. స్త్రీలలో కూడా యోని మీద చిన్న చిన్న పొక్కులలాగా వచ్చి ఎర్రగా మారి విపరీతమైన నొప్పి రావడానికి ఆస్కారం ఉంటుంది.

## వ్యాధి నిర్ధారణ

హెపటైటిస్ ను గుర్తించేందుకు హెచ్‌బీఎస్ ఏజీ అనే పరీక్ష , హెపటైటిస్ బి, సి వైరల్ లోడ్, పీసీఆర్ టెస్ట్ వంటి పరీక్షలు వ్యాధి నిర్ధారణలో ఉపయోగపడతాయి. హెర్పిస్ వ్యాధిని లక్షణాలను బట్టి గుర్తించవచ్చు.

## హోమియో చికిత్స

హెపటైటిస్ బి, సి వ్యాధులను సమర్థవంతంగా అడ్డుకునే చికిత్స హోమియో విధానంలో అందుబాటులో ఉంది. వైరల్‌లోడ్‌ను పూర్తిగా తగ్గించడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవనం గడిపే అవకాశం దక్కుతుంది. కాలేయంపై ఎటువంటి దుష్ప్రభావాలు లేకుండా చేస్తుంది. హెర్పిస్ సింప్లెక్స్ వంటి లైంగిక వ్యాధుల నివారణకు హోమియో చికిత్స అద్భుతంగా పనిచేస్తుంది. హోమియో చికిత్స మూలకారణాన్ని తొలగించే విధంగా ఉంటుంది. సాధారణంగా హెర్పిస్ తగ్గినట్టే తగ్గి మళ్లీ వస్తుంది. అయితే హోమియో చికిత్స అనంతరం వ్యాధి మళ్లీ తిరగబెట్టడం ఉండదు.

# మెడ, వెన్నునొప్పి హోమియోతో మటుమాయం

**సర్వైకల్ స్పాండిలోసిస్ (మెడనొప్పి) :** ఇటీవలి కాలంలో ఎక్కువ మంది మెడ నొప్పి సమస్యతో ఆసుపత్రుల చుట్టూ తిరగడం కనిపిస్తోంది. మెడ భాగంలో వచ్చే ఈ నొప్పిని సర్వైకల్ స్పాండిలోసిస్ అంటారు. మెడ, వెన్నుపూసలో మార్పులు రావటం వల్ల నరాల మీద ఒత్తిడి పడి ఈ సమస్య తలెత్తుతుంది. కండరాలు బిగుసుకుపోయినట్లుగా తయారవడం దీని ప్రధాన లక్షణం. మెదడు, వెన్నుపూస నుంచి శరీరానికి సరఫరా అయ్యే ముఖ్యమైన నరాలు మెడ ఎముక ద్వారా సరఫరా అవుతుంటాయి. ఏదైనా కారణం వల్ల ఈ మెడ నరాలపైన ఒత్తిడి పెరిగినపుడు మెడ నొప్పి మొదలవుతుంది. నిర్లక్ష్యం చేస్తే కండరాలు, రక్తనాళాలపై తీవ్ర ప్రభావం చూపుతుంది. సర్వైకల్ స్పాండిలోసిస్ సమస్య పురుషులలో తొందరగా, ఎక్కువగా కనిపిస్తుంది. తల, మెడ నొప్పితో కండరాలు బిగుసుకొనిపోతాయి. మెడ నుంచి భుజాలు, చేతులకు నొప్పి, తిమ్మిర్లు వ్యాపిస్తాయి. చేతి కండరాలు బలహీనపడటం, కళ్లు తిరగడం, నిద్రలేమి, మానసిక ఒత్తిడి ఉంటుంది.

**సయాటికా :** కీళ్లనొప్పులకు సంబంధించిన వ్యాధులలో సయాటికా ఒకటి. శరీరంలో అతి పొడవైన నరం సయాటికా. ఇది తొడల నుంచి మోకాళ్లు, పిక్కల ద్వారా అరికాళ్లు, కాలివేళ్ల దాకా వ్యాపించి ఉంటుంది. వెన్నులో ప్రతి రెండు వెన్నుపూసల మధ్య కొంత ఖాళీ ప్రదేశం, ఒక సయాటిక్ నరం, పూసలను బంధించి ఉంచే కొన్ని కండరాలు ఉంటాయి. మన దైనందిన పనుల్లోని కొన్ని లోపాల వల్ల కొందరిలో ఈ పూసలను బంధించి ఉంచే కండరాలు బలహీనమవుతాయి. ఫలితంగా పూసల మధ్య సహజంగా ఉండవలసిన ఖాళీ తగ్గిపోతుంది. దీనివల్ల పూసల మధ్య ఉండే సయాటికా నరం ఒత్తిడికి లోనవుతుంది. దీనివల్ల ఆ నరం శరీరంలో ఎంత దూరం వెళితే అంత దూరం నొప్పి వస్తూనే ఉంటుంది. సయాటిక్ నరం ఒత్తిడికి గురి కావడం వల్ల వచ్చే సమస్య కావడం చేత దీనికి సయాటికా అన్న పేరు స్థిరపడింది. చాలా మందిలో కుడివైపు నొప్పి ఎక్కువగా వస్తుంది. నడుము నొప్పి రావడం, కొద్దిగా శారీరక శ్రమ చేయగానే నొప్పి తీవ్రత పెరగడం, మొదట నడుము భాగంలో మొదలై క్రమేణా తొడ వెనక భాగానికి పాకుతుంది. తరువాత మోకాళ్లు, పాదాల చివరకు, పిక్కలు, మడమలకు వ్యాపిస్తుంది. కరెంట్ షాక్ కొట్టినట్లు నొప్పి వస్తుంది.

**నడుం నొప్పి :** నడుము భాగంలో నొప్పి వస్తున్నట్లయితే లుంబార్ స్పాండిలోసిస్ అంటారు. డీజనరేటివ్ డిస్క్, హెర్నియేటెడ్ డిస్క్ వంటి కారణాల వల్ల ఈ సమస్య ఉత్పన్నమవుతుంది. నడుము నొప్పి మూలంగా ఏ పనీ చేసుకోలేకపోతారు. ఉదయం వేళ నొప్పి తీవ్రంగా ఉంటుంది. నొప్పి క్రమంగా నడుము నుంచి కాళ్లలోకి విస్తరిస్తుంది. అరుదుగా మూత్రవిసర్జనపై నియంత్రణ కోల్పోవడం జరుగుతుంది. దీర్ఘకాలంగా బాధపడే వారిలో శృంగార సమస్యలు కూడా ఎదురవుతాయి. కొందరిలో వెన్ను చివరి భాగంలో నొప్పి వస్తుంటుంది. దీన్ని సాక్రం పెయిన్(టేల్ పెయిన్) అంటారు.

**హోమియో చికిత్స:** నొప్పి ఏదైనా సమూలంగా తగ్గాలంటే హోమియో చికిత్స ఒక్కటే మార్గం. సర్వైకల్ స్పాండిలోసిస్, లుంబార్ స్పాండిలోసిస్, సయాటికా సమస్యలకు హోమియో వైద్య విధానంలో అద్భుతమైన చికిత్స అందుబాటులో ఉంది. ఎక్స్‌రే, ఎమ్ఆర్ఐ సీటీ స్కాన్ పరీక్షల ద్వారా డిస్క్‌లో తేడాను, కారణాలను గుర్తించవచ్చు. హోమియో మందుల ద్వారా మెడ నొప్పి, నడుము నొప్పి, మోకాలు నొప్పిని పూర్తిగా దూరం చేయవచ్చు. క్రమంతప్పకుండా కొన్ని నెలలపాటు మందులు వాడితే మంచి ఫలితం ఉంటుంది. అయితే పరిస్థితి పూర్తిగా విషమించి, ఎముకలు పెళుసుగా మారక ముందే వైద్యులను సంప్రదించడం వల్ల మంచి ఫలితం ఉంటుంది.




కాంగో నది మీద..

# నదీ ప్రయాణికుడు

**కవిగా కాలాన్ని, కాలగమనాన్ని కైగట్టినవాడు... ప్రజల హృదయాంతరాల్లో పాటల ముద్రలను నాటినవాడు... పాఠశాల మెట్లు కూడా ఎక్కని ఒక సామాన్యుడు... ప్రపంచ నదుల మీద నావలా కదిలాడు. తనది ఉక్కు సంకల్పం... ఊహలకందని ప్రయాణం... ధరాతలం మీద ప్రవహించే మహోన్నత జీవనదులను ఒక కావ్యంగా మలచాలని తానే ఒక నదీ ప్రయాణికుడుగా మారాడు అందెశ్రీ. ఐదేళ్లలో ఐదు మహానదులను- మిసిసిపి, అమెజాన్, నైలు, కాంగో, జాంబేజీలను చుట్టబెట్టిన ఆ కవి గాయకుడే ఈ వారం మన బాటసారి.**

బాసరలోని గోదావరి... నదుల ప్రయాణానికి నా మెదడులో విత్తనం వేసింది. ఆ గంగని (గోదావరిని ఇక్కడ గంగనే పిలుస్తారు) తాకిన నా చేతులు కవిత్వం కోసం తప్ప... మళ్లీ ఎప్పుడూ తాపీని ముట్టలేదు. ఆ తర్వాత 2006లో జోగిని వ్యవస్థ మీద తీసిన సినిమాకు 'గంగ' అని పేరు పెడితే అది నాకు గూడును ఏర్పరిచింది. అలాంటి గంగను తల మీద పెట్టుకుంటే ఎలా ఉంటుందనే ఆలోచన నా మెదడులో మొలకెత్తింది.

### నదా? సముద్రమా?

పాలోకోయిల రాసిన 'పరసవేది' (అల్కెమిస్ట్) చదువుతున్నంతసేపు నా మెదడు నిండా మిసిసిపి నదే. తర్వాత వారం పది రోజులకు అమెరికాలోని ఎన్నారై వెదిరే శ్రీరామ్ రెడ్డి అనే తమ్ముడి నుంచి నాకు ఫోన్. నన్ను అమెరికాకు టీడీఎఫ్ (తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరం- 2009) సభల కోసం ఆహ్వానించాడు. మనకు ప్రమేయం లేకుండా శ్వాసక్రియ నడిచినట్టే మనకు ప్రమేయం లేకుండానే జీవనం సాగుతుంది. అంతా మనకు తెలుసనుకోవడం భ్రమ. 'టీడీఎఫ్ సభలకు నేనొస్తా.. కానీ అమెరికాలో నాకొక్క నదిని చూపెడతావా' అని శ్రీరామ్‌ను అడిగితే... 'మిసిసిపీ, మిజోరీల తలాపునే ఉంటా అన్నా నేను' అని అతను అన్నప్పుడు


మిసిసిపి నది

తల్లి చచ్చిపోయిన గొర్రెపిల్ల యజమాని వెంట ఎట్ల ఎంబడిబడి పోతదో అట్లాగనే శ్రీరామ్‌తో నేను అమెరికాకు పోయిన. నేను, శ్రీరామ్, వాళ్ల అమ్మ, ఆయన భార్య శిల్ప, వాళ్ల ఇద్దరు పిల్లలు, మొత్తం ఆరుగురం కలిసి మిసిసిపీ ప్రయాణం చేశాం. అది నదా? సముద్రమా? నాకైతే అర్థం కాలేదు. పచ్చని దట్టమైన అడవుల మధ్య నుంచి కొన్ని వేల కిలోమీటర్లు ప్రయాణించిన తర్వాత అంతర్వాణి 'మొదలైందిరా నీ ప్రయాణం మొదలైందిరా' అని ఆనతి చేసిందా అనిపించింది. మిసిసిపీ పుట్టిన చోట శివ తాండవం చేసినంత వైబ్రేషన్ నాలో. అప్పుడు నమ్మకం కలిగింది ఇగ నేను నదులు చూస్తానని.

•••

నల్లగొండలో 'ప్రవాసీ దివస్' సభలు జరుగుతున్నాయి. ఆ సభలకు నన్ను తీసుకుపోవడానికి శ్రీరామ్ వెదిరే మరో ఎన్నారై ఏనుగు లక్ష్మారెడ్డిని పరిచయం చేశాడు. ఆ పరిచయ భాగ్యమే నేను అమెజాన్ అనే మహానదిని చూడటానికి దారి చూపింది. 2011న మరోసారి అమెరికాలోని న్యూయార్క్‌కు లక్ష్మణ్ (లక్ష్మారెడ్డి)తో కలిసి వెళ్లాను. అమెజాన్ నదిని చూడాలన్న నా కల నిజం చేయడానికి తమ్ముడు లక్ష్మణ్ చేసిన సాయం నా జీవిత కాలంలో మర్చిపోలేనిది. పెరూలో పుట్టిన పరానా నది, కొలంబియాలో పుట్టిన అమెజాన్ నది కలిసే సంగమ స్థానాన్ని 'మనాస్' అంటారు. మనాస్‌ను చూసినప్పుడు నాలోని భావాలు, భాష సరిపోలేదు. టేకాకుల్లోని నార తీరుగా ఆ నదులు దక్షిణ అమెరికాలోని 60 శాతం నేలనంతా పరుచుకుని ప్రవహిస్తుంటాయి. అమెజాన్ నది మీద పగలూ రాత్రి హౌస్‌బోట్ మీద పది రోజులు ప్రయాణం చేసి అమెజాన్ సాగర సంగమానికి బయలుదేరాం.

## మరోజ్ ద్వీపం... అమెజాన్ సంగమం

అమెజాన్ సముద్రంలో కలిసే చోటుకు వెళ్లాలంటే చాలా కష్టం అని నాతో పాటు వచ్చిన లక్ష్మణ్ ఎన్నోసార్లు హెచ్చరించాడు. అయినా మంకుపట్టు పట్టి మనాస్ నుంచి బెలూమ్ అనే నగరానికి చేరుకుని అక్కడ ఒక హోటల్‌లో దిగాం. మరోజ్ ద్వీపం దగ్గర అమెజాన్ సాగరసంగమం చూసేందుకు వెళ్లాలి. ప్రతీరోజు మరోజ్ ద్వీపానికి రెండు సార్లు వెళ్తాయి స్టీమర్లు. మధ్యాహ్నం రెండుగంటలకు నదీ తీరానికి పోయినం. అక్కడ ఎవరు మాట్లాడినా ఇంగ్లీషు అర్థమైనట్టే ఉంటది కానీ అర్థం కాదు. వీకెండ్స్ కావడంతో స్టీమర్ కిక్కిరిసిపోయి ఉంది. సుమారు రెండు న్నర వేల మందిని ఎక్కించుకుని ముందుకు కదిలింది. రాత్రి వరకు వెనక్కి వస్తమేమో అనుకున్నాం. కాని జరిగింది వేరు. ఊపిరి సలపని ఉక్కబోత... ఆ స్టీమర్లో ఒక ఆడగొంతు 'ఓపెన్ ద విండో' అని అరవడం విన్నాం. మరోజ్ ద్వీపంలో సాయంత్రం ఆరున్నరకు దిగినం. కారులో వెళితే 36 గంటలు చేసినా ఒడవని డెల్టా ప్రాంతమది అని అక్కడి ప్రజలు అంటుంటారు. అమెజాన్ నది సంగమ స్థలంలో మొత్తం పద్నాలుగు ద్వీపాలు ఉన్నాయి. పద్నాలుగోది మరోజ్ ద్వీపం. బ్రెజిల్ దేశంలో ఉన్న ద్వీపాలలో ఇది ప్రధానమైనది. అక్కడ దిగిన తర్వాత మళ్లీ రేపు ఉదయం ఆరు గంటలకు స్టీమర్ బయలుదేరుతుందని నిర్వాహకులు ప్రకటించగానే మేము బిత్తరపోయాం. ఆ రాత్రి ఎక్కడుండాలో తెలియలేదు. ఆ ద్వీపమంతా పెద్ద పెద్ద దోమలు. రాత్రి బయటే ఉంటే తెల్లారేసరికి బతుకు తెల్లారుతుందనిపించింది. మా మొర ఎవరికీ అర్థం కావడం లేదు. ఎవరి ప్రాంతాలకు వాళ్ళ హడావిడిగా వెళ్తున్నారు. మమ్మల్ని వింతగా చూస్తున్నారు. మా దగ్గర పాస్‌పోర్టులు కూడా లేవు కాబట్టి ఎవరూ మమ్మల్ని నమ్మరు. మరోవైపు లక్ష్మణ్ 'ఓపెన్ ద విండో' అన్న గొంతు కోసం వాకబు చేస్తున్నాడు. అంతలో... 30 ఏళ్లున్నామె స్టీమర్ దిగింది. 'నేనే అన్నదా మాట' అందామె. ఆమె పేరు మరియా... ఆమె పంతులమ్మ. 'వాక్కులమ్మే' మమ్మల్ని రక్షించడానికి వచ్చిందనిపించింది. వీకెండ్స్‌లో ఆమె ఆ ద్వీపంలో పాఠాలు చెప్పి తిరిగి బ్రెజిల్‌కు వెళ్తుందట. మరియా మా ఇద్దర్నీ ఆమెతో పాటు తీసుకెళ్లింది. ఆమె ఉన్న హోటల్‌లోనే బస ఏర్పాటు చేసింది. నేను శాకాహారిని కావడం వల్ల రోజంతా తినడానికి ఏమీ దొరకక మహా ఆకలి మీద ఉన్నాను. హోటల్ యజమాని కూతురు నా బాధ చూసి చెట్టుమీది రెండు యాపిల్స్ కోసి తీసుకొచ్చి ఇచ్చింది. అవి తిని పడుకున్నా. ఉదయం నాలుగ్గంటలకు మరియా మమ్మల్ని నిద్ర లేపి, వాహనం ఎక్కించి వీడ్కోలు చెప్పింది. అమెజాన్ నది సముద్రంలో కలుస్తున్న చోటును ఫోటోలు తీద్దామంటే కెమెరాలో బ్యాటరీ అయిపోయింది. బహుశా ఏ భారతీయుడు ఇప్పటిదాకా మరోజ్ ద్వీపం మీద అడుగు పెట్టలేదనుకుంటాను. బ్రెజిల్‌కు చాలామంది వెళ్లి ఉండొచ్చుగానీ మరోజ్ ద్వీపానికి ఎవరూ వెళ్లి ఉండరు. పదిహేను రోజుల యాత్రను ముగించుకుని న్యూయార్క్‌కు తిరిగొచ్చినం.



మరియా



అమెజాన్ నదిలో..

## నైలునదిలో స్నానం...

వేణుగోపాలరెడ్డి అనే ఒక పెద్దాయన, కల్వకుంట్ల కవిత, విద్యాసాగర్‌రావు (ప్రస్తుత మహారాష్ట్ర గవర్నర్) సాయంతో మార్చి 25, 2012న ఈజిప్టులోని నైలునదిని చూడటానికి ప్రయాణమయ్యా. ఆ యేడాది


అస్వాన్ డామ్

అక్కడ విపరీతమైన పోరాటాలు జరిగాయి. ఒక పాలకుడ్ని దింపేశారు.

ఈసారి తెలుగు యూనివర్శిటీ విద్యార్థి, నా స్నేహితుడు అయిన బంగారు సత్యం నాకు తోడుగా వచ్చాడు (నా పాస్‌పోర్టుతో సహా నేను ఏ దేశాలకు ప్రయాణాలు చేసినా వీసా ఏర్పాట్లన్నీ చూసింది సత్యమే). ఈజిప్టులోని కైరో నుంచి 900 కిలోమీటర్లు ప్రయాణించి అస్వాన్ డామ్ (ప్రపంచంలోనే ఎత్తయిన బ్రిడ్జి)కు వెళ్లాం. ఈజిప్టు పిరమిడ్స్‌కన్నా ఎత్తయిన డామ్ అది. ఐదు దేశాలకు కరెంట్ సప్లయ్ చేసే మహాడ్యామ్. అస్వాన్ డామ్ దగ్గర క్రూయిజ్‌లో పగలూ రాత్రీ నాలుగు రోజుల ప్రయాణం. నైలునదిని సంపూర్ణంగా చూడాలని, అందులో తలమునకలుగా స్నానం చేయాలని నా కోరిక. స్నానం చేయాలంటే అధికారుల పర్మిషన్ కావాలన్నాడు గైడ్. అప్పుడు ఆంధ్రప్రదేశ్ సమాచార శాఖ కమీషనర్‌గా పనిచేస్తున్న బుర్ర వెంకటేశం గారు గవర్నమెంట్ నుంచి లెటర్ ఇచ్చారు. దాన్ని చూపెట్టి 200 డాలర్లు కడితే అందులో స్నానం చేసేందుకు వాళ్లు పర్మిషన్ ఇచ్చారు. ఆ రోజే నైలునదిలో పడవెక్కి వాలుకు ఎదురుగా మూడు నాలుగు గంటలు ప్రయాణం చేసి ఒక తీరం చేరుకున్నాం. నైలునది నీలం రంగులో ఉంటుందంటారు కాని వాస్తవానికి ఈ నది 'పచ్చనీలం'. ఈ నదే బైబిల్‌లో మోషేకు దారిచూపించింది. ఈ నదీ నాగరికత ఎట్టిదనే శ్రీశ్రీ ప్రశ్నించింది. ఇక్కడే నైలునది మధ్యధరా సముద్రంలో కలుస్తుంది. అస్వాన్ డామ్ నుంచే పదిరోజుల్లో నైలునదిని మొత్తం వడపోశా. నైలునది ప్రవాహం పొడవునా ఐదు ఆలయాలుంటాయి. ఆ ఐదు ఆలయాల మీదనే ఈజిప్టు నాగరికత నిర్మాణం మొత్తం నిక్షిప్తం చేయబడి ఉన్నది. ఇటు క్రైస్తవం, అటు ఇస్లాం చేసిన దాడుల్లో ఆ ఐదు ఆలయాలూ శిథిలమయ్యాయి. మసీదులు, చర్చిలుగా మార్చబడ్డాయి.

అక్కడ నైలునదికి కారణమైన ఒక జానపద కథ ఉంది. ఒక రాజు పెళ్లి చేసుకుంటే రాణితో పాటు ఆమె అన్న కూడా వచ్చాడు. కొన్నేళ్లకు రాణి కడుపున కొడుకు పడగానే ఆమె అన్న రాజును చంపేసి ఐదు ముక్కలుగా విసిరేశాడట. తన భర్తను చంపిన అన్న రేపు తన కొడుకును కూడా చంపుతాడేమోనని రాణి భయపడిందట. భర్త ఐదు ముక్కలు పడిన చోట ఆమె నయనాల నుంచి ధారాళంగా కారిన కన్నీరే నైలునదిగా మారిందట. ఆమె కన్నీటి కాలువే నైలునది అని అక్కడి జానపదుల్లో బలమైన కథ ఉంది.


లేడీ కమాండర్ బీబీతో..

## లద్దిపురుగు వారికి దైవంతో సమానం

బైబిల్, ఖురాన్‌లు పుట్టకముందే మహానగరంగా, మానవ నాగరికతకు మార్గదర్శిగా ఉంది కైరో. పిరమిడ్స్‌ను సమాధులంటారు కాని అవి నాకు సమాధుల్లా కనిపించలేదు. ఆ దేశపు చక్రవర్తుల రాజసౌధాలుగా అనిపించాయి. కైరో నిండా చిన్న చిన్న రోడ్లే ఉన్నా, వాటిలో ఇసుక పోస్తే రాలనంత జన సమూహాలు తిరుగుతున్నా ఎక్కడా అభద్రతాభావం అనిపించదు. కానీ బాధ ఏంటంటే తెల్లారడం ఆలస్యం గోడకు కొట్టిన పిడకలను పోలిన డబల్‌రొట్టెలు బండ్ల మీద అమ్ముకుంటూ కనిపిస్తారు. ఆ ఆకలి జీవులను చూసినప్పుడు ప్రపంచాన్ని మార్చే సోకాల్డ్ ప్రగతి పథకాలు చాలా వచ్చేశయని చెప్పుకునే వాళ్లు సిగ్గుపడాలనిపిస్తుంది. మనకు ఆలమందలు కనిపించినట్లుగా అక్కడ గాడిదలు కనిపిస్తాయి. గాడిదల బండ్ల మీదనే నిత్యావసర వస్తువులు అమ్ముతుంటరు. అంతటా పేదతనం... హైదరాబాద్ పాతబస్తీని చూసినట్టే ఉంటుంది. ఇంకోవైపు సైనికులు, బ్లాక్ కమాండోలు తుపాకులు.

నేను, సత్యం ఈజిప్టు మ్యూజియం చూడటానికి పోయినం. మూడు గంటల పాటు మ్యూజియమంత చూసినం. అందులో భద్రపరిచిన వస్తువులను చూసినప్పుడు నాతో సత్యం అన్నమాట ఏమిటో తెలుసా? 'అన్నా... ఈజిప్షియన్లు మన దగ్గరకు వచ్చారా... మన వాళ్లు ఈజిప్టుకు వచ్చిండ్లా. వీళ్లది, మనది కల్చర్ కవల పిల్లలు కలిసి నడిచినట్లుగా కనిపిస్తోంది' అన్నాడు. వాళ్లకు భారతీయులంటే గొప్ప గౌరవం. 'ఇండియన్స్.. అవర్ బ్రదర్స్' అని వాళ్లు అన్నప్పుడు నా హృదయం ఉప్పొంగిపోయింది.

మన దేశంలో కుక్కను, పామును, ఆవును... అన్నింటిని దైవంగా చూస్తాం. తెలుగు నేల మీద లద్దిపురుగు (పెండను ముద్దగా చేసుకుని రెండు పురుగులు కలిసి దొర్లించుకుంటూ తీసుకెళ్తుంటాయి) అని పిలిచే పురుగే ఈజిప్షియన్లకు అధిష్టాన దేవత. దాన్ని చూసే, దాని స్ఫూర్తితోనే అస్వాన్‌డామ్ దగ్గర పర్వతశ్రేణులను తొలిచి పెద్ద పెద్ద రాళ్లను నదిలో నుంచి 900 కిలోమీటర్లు దొర్లించుకుంటూ తీసుకెళ్లి పిరమిడ్‌లు కట్టారట.

## కరిగిపోయే వెండికొండ 'కాంగో'

నేను చూడాలనుకున్న ప్రసిద్ధమైన పది నదుల్లో (పిల్ల నదులకు లెక్కలేదు) కాంగో కూడా ఒకటి. కాంగో అంటే ఒక యుద్ధభూమి. కాంగో అంటే కాలుడు కావలి నిలబడ్డ నేల. 'పోయి

పోయి మృత్యుఒడిలోకి పోతున్నావేందిరా' అని నాకు సాయం చేసిన దాతల్లో ఆంజనేయరెడ్డి ఐపిఎస్ సారు, కె.వి.రమణాచారి ఐఎఎస్‌సారు హెచ్చరించారు. ఈ భూమ్మీద ప్రవహించే పొడవైన పది నదుల్లో నైలు నది మొదటిదైతే.. చివరి నది కాంగో. కానీ లోతైన నదుల్లో మొదటి నది కాంగో అయితే పదవది మన గంగానది. కాంగోకు మరో ప్రత్యేకత కూడా ఉంది. ప్రపంచాన్ని శాసించగల మూలకాలనెన్నింటినో మోసుకుని వెళ్తుంది కాంగో.


నైలు నది

కాంగో వీసా కోసం రెండేళ్లు పడిగాపులు కాశాను. టూరిస్టు దేశం కాదు కాబట్టి వీసా చాలా కష్టమైంది. ఎట్టకేలకు 8 మార్చి 2014న అక్కడికి పోయే భాగ్యం కలిగించిన బోయినపల్లి పూర్ణచందర్‌రావు, నాకు నయాగారా చూపించిన వేముల శరత్‌కు చెలికాడు. ఆయన ఆ దేశమే నాకు వీసా పంపేలా చేశాడు. నేను ఎవరో తెలియకున్నా అన్నీ తానై కాంగోలో నాకు ఆతిథ్యం ఇచ్చాడు. కాంగో మొత్తం ఎక్కడ చూసినా తుపాకులు చేతబట్టిన ఆర్మీనే కనిపిస్తుంది. భయం భయంగానే ఎయిర్‌పోర్టులో దిగాం. పది రోజులు కాంగో నదిలో నదితో కలిసి ప్రయాణం చేశాను. కాంగో రాజధాని కిన్‌షాసాను అల్లుకుని కాంగో నది వెళ్తుంది. పాపికొండల్లో గోదావరిని చూసినట్టే అనిపిస్తుంది. పసిరిక పాములా కనిపిస్తుంది. కానీ అదొకసారి విస్తారమైతే కంటికి కనిపించనంత దూరం వెళ్లిపోతుంది. వెండి కొండలను రేకులుగా చేసి నేల మీద గుంజుకుపోతున్నారా అన్నట్టు కనిపిస్తుంది కాంగో నది.

అక్కడ ఒక జలపాతం... దానిపేరు జాంగో. దాని దరిదాపున ఒక పవర్‌హౌస్ కట్టారు. నేను చూసిన వింతల్లో అదొకటి. కిన్‌షాసా నుంచి అట్లాంటిక్ సముద్రంలో నది సంగమించే చోటుకు వెళ్లాం. ఐదురోజుల ప్రయాణంలో కరెంటు లేని పల్లెలనే చూశా. వాళ్లు సాయంత్రం ఐదు గంటలకే భోజనం చేసి నిద్రపోతారు. ఆ జలపాతం నుంచి ఎర్రటి నీళ్లు కిందికి దుంకి నేలగర్భంలోకి మాయమవుతాయి ఆ నీరు 150 కిలోమీటర్ల దూరం వెళ్లి కాంగో నదిలో కలుస్తుందంటారు. అయితే అక్కడ భయాలు ఎక్కువ. పోలీసుల కాపలా లేకపోతే అక్కడి హోటళ్లలో ఎవరూ దిగరు. ప్రతీ చోటా సెక్యూరిటీ ఉంటుంది. తొమ్మిది రోజులు కాంగో నదితో పెనవేసుకుని నడిచాం. 60 శాతం దాకా చూసిన గానీ అది పుట్టిన చోటికి వెళ్లాలంటే కష్టమన్నారు. నెల రోజుల పాటు నది మీద ప్రయాణం చేయాల్సి ఉంటుందన్నారు. దాంతో నది సముద్రంలో కలిసే సంగమ స్థానమైనా చూద్దామని నేను, సత్యం, గైడ్ ప్రొఫెసర్ పాట్రిక్, డ్రైవర్ ఫెడెల్ మువాండకు బయలుదేరాం. ఆ ప్రదేశం బార్డర్ సెక్యూరిటీ ఆధీనంలో ఉంటుంది. వారి ఆదేశం లేకుండా ఆ ప్రదేశాన్ని చూడలేం. రెండు మూడు గంటల పాటు వాళ్లను బతిమిలాడిన తర్వాత కూడా కనికరించకుంటే నిరాశగా వెనుదిరుగుతున్నప్పుడు లేడీ కమాండర్ బీబీ మమ్ములను సైనిక అధికారులకు పరిచయం చేసి అట్లాంటిక్ సముద్రంలో కలిసే ఆ సంగమ స్థానాన్ని తనివిదీరా చూసేందుకు సహకరించింది. అందుకు ఆమెకు హృదయపూర్వక కృతజ్ఞతలు చెప్పి తెల్లవారి కిన్‌షాసాకు చేరుకున్నాం.

## 'జాంబేజీ'లో సూర్యాస్తమయం...

కాంగో నుంచి కెన్యాకు వెళ్లి, అక్కడి నుంచి దక్షిణాఫ్రికాలోని సత్యం తోడల్లుడు పవన్‌కుమార్ ఇంటికి చేరుకున్నాం. పవన్ వారి మిత్రులతో కలిసి వారం రోజులు సౌతాఫ్రికాలో కొన్ని వేల కిలోమీటర్లు ప్రయాణించాం. ఆకలి, నిద్ర లేకుండా రాకాసి బల్లుల్లాగా అక్కడి అడవులన్నీ తిరిగాం. 'క్రూగర్ నేషనల్ పార్కు'లో ఎన్ని జంతువులను చూశామో లెక్కలేదు. అయితే సింహాన్ని చూడలేదన్న వెలితి వెంబడిస్తూనే ఉంది. సాబీ నదితో పాటు 'పాట్ రివర్' ను చూశాం. అద్భుతమనిపించింది. కుమ్మరి మట్టి తొక్కి కుండలు చేసినట్టుగా కనిపిస్తుంది కాబట్టే 'పాట్ రివర్' అంటారు. డర్బన్‌కు వెళ్తున్నప్పుడు మార్గమధ్యలో నెల్సన్ మండేలాను అరెస్ట్ చేసిన స్థలాన్ని, మహాత్మాగాంధీని


జాంబేజీలో మదపుటేనుగు


పాట్ రివర్


లయన్ వాక్

తెల్లవాళ్లు రైలు నుంచి దించేసిన రైల్వేస్టేషన్, ఆయన నివసించిన సర్వోదయ ఆశ్రమాన్ని కూడా దర్శించుకున్నాం. ఆ భాగ్యం కలిగించిన డాక్టర్ గున్నా రాజేందర్ రెడ్డిగారికి కృతజ్ఞతలు చెప్పాను.

ఆ తర్వాత అక్కడి నుంచి జింబాబ్వే బయలుదేరాం. జింబాబ్వేలో ఎయిర్‌పోర్టులోనే జానపద కళలు కనిపిస్తాయి. సంగీతం ఆఫ్రికన్లకు దైవం. పాట వాళ్లకు పంచప్రాణాలు. అడుగుదీసి అడుగు వేస్తే వందల వేల పాల్‌రాబ్సన్‌లు, మైఖేల్ జాక్సన్‌లు తారసపడతారక్కడ. సంగీత, సాహిత్యాలే వారికి సర్వస్వం. జింబాబ్వేలో గుడిసెతో కప్పిన హోటళ్లను చూసేందుకు కళ్లు చాలవు. మేము బస చేసిన హోటల్‌కు మూడు కిలోమీటర్ల దూరంలోనే విక్టోరియా జలపాతం... అది ప్రపంచంలోనే రెండోదైన గొప్ప జలపాతం. దాని నుంచి వచ్చే విశ్వసంగీతాన్ని వినాలంటే మనసు తాదాత్మ్యత చెందాలి. భూమ్మీద సూర్యాస్తమయాన్ని చూడాలంటే అక్కడే చూడాలి. జాంబేజీ నది మీద ఆరేడు గంటల ప్రయాణం మాది. ఆ నది మీద ప్రయాణం చేసిన తర్వాత ఎందుకు బతికున్నానో ఆ రోజు అర్థమైంది. సూర్యాస్తమయ సమయానికి బర్ల మందలు వచ్చినట్లే మదపుటేనుగులు వచ్చి ఘీంకరిస్తుంటాయి. మొసళ్లు ఆడుతుంటే చూడటానికి రెండు కళ్లు చాలవు.


జింబాబ్వే నిండా జానపదాలే

మరుసటి రోజు ఉదయాన్నే విక్టోరియా జలపాతం తనివిదీరా చూసి, తనువెల్లా తడిసి ముద్దయినం. వేల మయూరాలు ఏకమై ఆడినట్లుగా, వేల హరివిల్లులు విరబూసినట్టుగా... దాని గురించి ఎంత చెప్పినా తక్కువే. తెల్లారి పదిహేను గంటల బస్సు ప్రయాణం చేసి జింబాబ్వేలోని ఒక నగరంలో బసచేసి ఆ దేశ వింతలన్నీ తనివితీరా చూసి ఆ తర్వాత రోజు ఇథియోపియాకు చేరుకున్నాం. డాక్టర్ గోపాలకృష్ణగారు ఆయన మిత్రుడి ద్వారా అక్కడ బస ఏర్పాటు చేశారు. నాలుగు రోజుల పాటు ఇథియోపియాను చుట్టి నైలునది పుట్టిన 'లేక్ థానా' మీద రోజంతా విహరించి ద్వీపాలన్నింటిని చూస్తుంటే నా చిన్నతనంలో నేన్ను రేబర్తి (వరంగల్ జిల్లా)లోనే ఉన్ననా అనిపించింది. అక్కడంతా మన పల్లెల్ని చూసినట్టే అనిపించింది. జీవనం పరంగా, సంస్కృతి పరంగా మన దేశానికి, ఇథియోపియాకు దగ్గరి సంబంధం కనిపిస్తుంది. తొలి మానవుని జన్మస్థలమైన ఇథియోపియా ఆఫ్రికా ఖండంలోని 54 దేశాలకు తండ్రి స్థానంలో ఉన్నట్లుంటుంది. ఆ దేశంలోని మ్యూజియంలో లూసీ అనే మొదటి స్త్రీ అవశేషాలతో పాటు పురుషుని అవశేషాలు కూడా చూసి నా కన్నులు, నా హృదయం అనిర్వచనీయమైన అనుభూతికి లోనయ్యాయి. నా ఆపాదమస్తకం రోమాంచితమైంది.




విక్టోరియా ఫాల్స్ దగ్గర (ఇన్‌సెట్‌లో) లక్ష్మణ్‌తో...

•••

నేను నదులను ఎందుకు పట్టుకున్నానో, నన్ను నదులు ఎందుకు పట్టుకున్నాయో తెలియదు. ఈ ప్రపంచాన్ని నిర్మాణం చేసి, ఆ ప్రపంచాన్నే శాసించగల మనిషి శ్వాసక్రియ తనకు ప్రమేయం లేకుండనే నడుస్తుంది. ఈ నది నేర్పిన పాఠం ఏమిటంటే... ఒక సామెత ఉన్నది... మొగోడు తిరగక చెడతాడు... ఆడది తిరిగి చెడుతుంది అని. నా మనసులో మాట ఏమిటంటే... ఇద్దరూ తిరగకపోవడం వల్లనే చెడిపోతారు. కూర్చున్న కాడనే ప్రపంచం గురించి ఆలోచిస్తరు. కూసింత ఆలోచన చేసి ప్రయాణాలు మొదలుపెడితే అహంకారం పోతుంది. ప్రపంచాన్ని చూడటం వల్ల కళ్లకు కప్పిన పొరలు తొలగిపోతాయి. నేలంతా నదులతో కడగబడ్డట్టు, నేలంతా నదులలో స్నానమాడినట్టు అనిపిస్తుంది నాకు. విశ్వపు ప్రాణికోటి పుట్టుకకు కారణమైన నదులకు నమస్కరించి, ఆ ఆనవాళ్లను ఏరుకోవడమే నా పని. ఈ యాత్రలో అడుగడుగునా సహకరించిన మిత్రులకు దాతలకు బతుకంతా చేతులెత్తి మొక్కుతా.

ఇప్పటిదాకా ఎనభైశాతం భూగోళాన్ని పెనవేసుకున్న ఐదు మహానదులను చూసే భాగ్యం కలిగింది. వాటితో పాటు నన్ను కన్న దేశాన్ని కూడా ఎనభై శాతం వరకు చూడడమైంది. ఒక్క బ్రహ్మపుత్ర, సింధు నది తప్ప. మిగిలింది రష్యా, చైనా. ఈ రెండు దేశాల్లో ఐదు నదులున్నాయి. వాటితో పాటు యూరప్, ఆస్ట్రేలియా చుడితే నా ప్రపంచయాత్ర, నా నదుల యాత్ర పరిపూర్ణం అవుతుంది. దాన్ని పరిపూర్ణం చేసి రెండు కావ్యాలను జాతి సంపదగా అందించాలని సంకల్పం. ఆ వాక్కులమ్మ దయ వల్ల, శ్రీరామ్ సార్ దయవల్ల నా ప్రయాణం పూర్ణసమిధం కావాలని కోరుకుంటున్నా.

నది నడిచి పోతున్నదీ... నన్ను నావనై రమ్మన్నదీ
పలుమారు పిలుస్తున్నదీ... నాలో ప్రాణమై దాగున్నదీ
పాదాలు లేకున్నా... పయనమెపుడాగదూ
ఎదురేది నిలుచున్నా... బెదిరి వెనుదిరగదూ
గాయాలు ఎన్నయినా... గానమై గమనాల...
నది నడిచిపోతున్నదీ..

**- సి.ఎస్.**

........................................................

అందెశ్రీ సెల్ నెం. 98485 60986

**కొన్ని వైరస్‌లు శరీరంలోకి ప్రవేశించినా వ్యాధి ముదిరే వరకు ఎలాంటి లక్షణాలు బయటపడవు. హెపటైటిస్ వైరస్ అలాంటి కోవకే చెందుతుంది. శరీరంలో అతి కీలకమైన కాలేయంపై ప్రభావం చూపి మరణానికి చేరువ చేస్తుంది. అయితే హోమియో చికిత్స తీసుకోవడం ద్వారా హెపటైటిస్ వైరస్‌ను అదుపులో ఉంచుకోవడం, ఆరోగ్యంగా జీవించడం సాధ్యమవుతుందని అంటున్నారు హోమియో వైద్యనిపుణులు డాక్టర్ ప్రభాకర్.**

# హెపటైటిస్‌కు హోమియోతో అడ్డుకట్ట


డాక్టర్ టి.ప్రభాకర్
ఎం.డి., హోమియో
మేనేజింగ్ డైరెక్టర్, హోమియో ట్రెండ్స్
హైదరాబాద్, సికింద్రాబాద్,
విజయవాడ
ఫోన్స్: 77 3000 3000
77 3000 4000




కాలేయవాపును హెపటైటిస్ అంటారు. ఇది ముఖ్యంగా వైరల్ ఇన్‌ఫెక్షన్ ద్వారా వస్తుంది. ఇందులో హెపటైటిస్ బి, సి, డి రకాలున్నాయి. మొత్తం జనాభాలో 3 నుంచి 5 శాతం మంది హెపటైటిస్ బారినపడినట్టు అంచనా. శరీరంలో ప్రవేశించిన తరువాత చాలా మందికి కొద్దిరోజుల్లో కామెర్లు వస్తాయి.

## హెపటైటిస్ బి

**అక్యూట్ (తొలిదశ) :** వికారం, అరుచి, కొద్దిపాటి జ్వరం, హెచ్‌బిఎస్ ఏజీ టెస్ట్ చేస్తే పాజిటివ్ అని వస్తుంది. లివర్ ఫంక్షన్ టెస్ట్‌లో మార్పులు వస్తాయి. హెపటైటిస్-బి పాజిటివ్ ఉన్న వారికి మంచి ఆహారం, పూర్తి విశ్రాంతి, ఆల్కహాల్, సిగరెట్ అలవాటు ఉంటే మానేయడం, పని ఒత్తిడి తగ్గించుకోవడం చేయాలి. ప్రతి నాలుగు నెలలకోసారి పరీక్షలు చేయించుకో వాలి. పెద్దల్లో 5 శాతం మందిలో ఈవైరస్ శరీరంలోనే ఉండిపోతుంది. పిల్లల్లో 90 శాతం మందిలో ఈవైరస్ పూర్తిగా పోదు. దీర్ఘకాలిక సమస్యలకు దారితీస్తుంది. ఒకసారి హెపటైటిస్ బి ఉన్నట్లు తేలితే ఇతరులకు సంక్రమించ కుండా ఇంట్లో వారంతా టీకాలు వేయించుకోవాలి.

**క్రానిక్ హెపటైటిస్ :** దీర్ఘకాలంగా ఉంటుంది. ఆరునెలల తరువాత హెచ్‌బిఎస్ ఏజీ పరీక్ష పాజిటివ్ వస్తే వైరస్ శరీరంలో శాశ్వతంగా ఉండటానికి ప్రయత్ని స్తున్నట్లే. అయితే హెపటైటిస్ బి శరీరంలో ఉన్నా 60 శాతం మంది జీవి తాంతం ఏ సమస్యా లేకుండా జీవించవచ్చు. వీరిని అన్ ఎఫెక్టెడ్ క్యారియర్స్‌గా గుర్తిస్తారు.



**ఎలా గుర్తిస్తారు? :** ● హెల్త్‌చెకప్‌లకు వెళ్లినపుడు
● రక్తదానం చేసినపుడు, ● గర్భం దాల్చినపుడు
● సాధారణ వృత్తి ఉద్యోగాల కోసం పరీక్షలు చేసినపుడు

**వీరు ఏం చేయాలి? :** ప్రతి నాలుగు నెలలకోసారి పరీ క్షలు చేయించుకోవాలి. రక్తదానం చేయకూడదు. ఏ డాక్టర్ వద్దకు వెళ్లినా హెపటైటిస్ ఉన్న విషయం తెలియ జేయాలి. ఆల్కహాల్, సిగరెట్ మానేయాలి. చక్కని పౌష్టి కాహారం తీసుకోవాలి. వైద్యుల సలహాలు పాటించాలి.

**భవిష్యత్తులో ఆపదరావచ్చా? :** 60 శాతం మందికి ఎలాంటి ఆపద రాకపోవచ్చు. 40 శాతం మందికి ఒక మోస్తరు నుంచి తీవ్రస్థాయి లివర్ వ్యాధులు మొదలయ్యే అవకాశం ఉంటుంది. తీవ్రత గుర్తించేందుకు పరీక్షలు చేయించుకోవాలి. వైరల్‌లోడ్ 5 లక్షల కంటే ఎక్కువ ఉంటే భవిష్యత్తులో ఆపద ముంచుకొచ్చే ప్రమాదం ఉందని భావించాలి. కాలేయ వ్యాధికి యాంటీవైరల్ డ్రగ్స్ ద్వారా అదుపు చేయవచ్చు. కానీ నిర్మూ లించలేం. వైరల్ డ్రగ్స్ ఆపగానే వ్యాధి మరింత విజృంభించే అవకాశం ఉంది.

**వ్యాప్తి, వ్యాధి లక్షణాలు :** వైరస్ ప్రవేశించిన కొద్ది రోజుల్లోనే సాధారణంగా చాలా మందికి కామెర్లు వస్తాయి.

**వైరస్ దాడి :** తీవ్రస్థాయి కామెర్లు, పొట్ట ఉబ్బరం, పొట్టలో నీరు చేరడం, వైరల్ లోడ్ పెరగడం జరుగుతుంది. లివర్ గట్టిబడటం(ఫ్యాటీలివర్), మెత్త బడటం(ఫైబ్రోసిస్), గడ్డలుగా తయారుకావడం, ప్లీహం పెద్దగా కావడం, అన్నవాహిక రక్తనాళాలు ఉబ్బినట్లు కావడం, ఫైబ్రోసిస్ తరువాత సిర్రోసిస్ ‌గా మారడం జరుగుతుంది.

**విపరీత పరిస్థితి :** లివర్ కేన్సర్ రావచ్చు.

**పరీక్షలు :** హెచ్‌బిఎస్ ఏజీ పాజిటివ్ వస్తుంది. ఎస్‌జీపీటీ ఎక్కువ అంటే వైరస్ చురుకుగా ఉండి ప్రాబల్యాన్ని పెంచుకుంటుంది. హెచ్‌బిఎస్ ఏజీ పాజిటివ్ ఉంటే భవిష్యత్తులో లివర్ దెబ్బతినే అవకాశం ఉన్నట్లే. డీఎన్‌ఏ వైరల్‌లోడ్ 5 లక్షల కన్నా ఎక్కువ ఉంటే ప్రమాదమే.

**ముందు జాగ్రత్తలు :** శృంగారంలో కండోమ్ ఉపయోగించాలి. టూత్‌బ్ర్ ‌షలు, రేజర్లు, నెయిల్ కట్టర్లు మరొకరివి వాడరాదు. సెలూన్లలో కొత్త బ్లేడు ఉపయోగించేలా చూసుకోవాలి. చెవులు కుట్టడం, ముక్కు కుట్టడం, పచ్చ బొట్టు, ఆక్యుపంక్చర్ సూదులను స్టెరిలైజ్ చేసి వాడాలి. రక్తం ఎక్కించేట ప్పుడు, రక్తమార్పిడి విషయంలో పూర్తి సురక్షితమైన పద్ధతులను పాటించాలి

**వివాహం :** కాబోయే భాగస్వామికి తెలియజేసి నిశ్చింతగా పెళ్లి చేసుకోవచ్చు. భాగస్వామికి తప్పక టీకాలు 3 డోసులు వేయించాలి. సిర్రోసిస్ ఉన్న వాళ్లు తప్పించి అన్‌ఎఫెక్టెడ్ క్యారియర్స్ కూడా పిల్లలను కనవచ్చు.

**గర్భిణులు :** హెపటైటిస్ బి ఉన్నా పిల్లలను కనవచ్చు. కాకపోతే పుట్టగానే బిడ్డకు హెచ్‌బీ ఐజీ ఇమ్యూనోగ్లోబ్యు లిన్ ఇంజెక్షన్ చేయించాలి. హెపటైటిస్ బి టీకా కూడా ఇవ్వాలి.

## హెపటైటిస్ సి

దీర్ఘకాలం ఉంటే సిర్రోసిస్ రావచ్చు. లివర్ ఫెయిల్యూర్, కేన్సర్ కారకం కావచ్చు. ఈ వ్యాధికి ఇప్పటివరకు వ్యాక్సిన్ లేదు.

**వ్యాధి లక్షణాలు : తొలిదశ :** 15 శాతం మందిలో తక్కువ ప్రభావం ఉంటుంది. ఆకలి లేకపోవడం, అరుచి, నీరసం, వికారం, వాంతులు, కండరాలు, కీళ్లనొప్పులు, కడుపులో నొప్పి, పసరికలు వంటి లక్షణాలుంటాయి.

**మలిదశ :** 85 శాతం మందిలో దీర్ఘకాలికంగా మారుతుంది. త్వరగా అలసి పోవడం, చాలా రోజుల తరువాత ఫ్యాటీ లివర్, సిర్రోసిస్, లివర్ కేన్సర్‌గా మారుతుంది. ఆల్కహాల్ ఎక్కువగా తాగే వారిలో ఉధృతంగా వస్తుంది.

**ఇతర ఆపదలు :** చిన్నరక్తనాళాలు ఉబ్బడం, ప్లేట్‌లెట్స్ తగ్గడం, లిచెన్ ప్లానస్, డయాబెటిస్, ఆర్‌ఏ ఫ్యాక్టర్ పెరగడం, పాంక్రియాటిక్ కేన్సర్ రావచ్చు

## హోమియో ట్రెండ్స్‌లో చికిత్స

మానసిక స్థితి, గతి, శారీరక లక్షణాలు, వ్యాధి లక్షణాలు తెలుసుకుని వ్యాధి మూలాలకు చికిత్స చేయడం ద్వారా అద్భుత ఫలితాలు సాధించగలుగు తున్నాం. వ్యాధి తీవ్రతను బట్టి, చికిత్స ఆధారపడి ఉంటుంది. ముందు లక్ష ణాలు తగ్గుతాయి. తరువాత వైరల్ లోడ్ తగ్గుతుంది. వ్యక్తులను బట్టి, వారి శరీర నిర్మాణం, రోగనిరోధక శక్తి, ఆహారపు అలవాట్లను బట్టి ఫలితాలు ఆశిం చవచ్చు. అనుభవజ్ఞులైన హోమియో వైద్యుల పర్యవేక్షణలో చికిత్స తీసు కుంటే హెపటైటిస్‌ను అరికట్టడం కష్టమేమీ కాదు.

# ఈ వారం కవితలు



బొమ్మలు : అక్బర్

## అస్తిత్వము

కనిపించకుండా
ఎక్కడనించో వచ్చి
ఎంత బెదిరించిందో గాలి
ఆకులైనా కదలడం లేదు
అంతలోనే
ప్రేమో కోపమో
అంతగా గాలి
వణికిపోతున్నాయి ఆకులు

●

గాలిలో
ఆకుల పక్షులు
అనేక విన్యాసాలు చేస్తున్నాయి
ఉఫ్ అని ఊదుతూ
తమాషా చూస్తోంది
గాలి

**- ముకుంద రామారావు,** 99083 47273

## నిరంతరం



సకల జ్ఞాపకాలూ
ఒక చైతన్య బంధనంలో

అన్ని దిగులు మేఘాలూ
ఒక స్థిర దేహాంచల
ప్రకంపనాల్లో

సమస్త పెనుదుఃఖాలూ
ఒక ఉవ్వెత్తున ఎగసే ఉద్వేగ ఘోషల్లో

సర్వ విషాద ఛాయలూ
ఒకే ఒక గుండె ఖజానాలో

లౌకిక వేదనాంతరంగాల్ని
విస్మృతిలోకి నెట్టుకోవడం
నిరంతర ప్రక్రియ
అదే జీవన రహస్యం

**- దాట్ల దేవదానం రాజు,** 94401 05987

# బిట్ బ్యాంక్



క్షీరదాలన్నిట్లోకి మగ గబ్బిలాలలో స్వలింగ సంపర్కం ఎక్కువట.

● అన్ని దేశాల్లో కంటే కోకాకోలా తలసరి వాడకం ఐస్‌లాండ్‌లో ఎక్కువ.



మనిషికి ఏడాదికి సగటున 1460 కలలొస్తాయట. అంటే రోజుకి నాలుగు.

● ప్రతి ఒక్కరి చేతిలో సెల్ ఉన్న ఈ కాలంలో కూడా ఇంకా ప్రపంచ జనాభాలో 50 శాతం ప్రజలు జీవితంలో ఎన్నడూ ఫోన్ మొహం చూడని వాళ్ళున్నారు.



బాతు అరిచే అరుపు 'క్వాక్' ఎందుచేతో ప్రతిధ్వనించదు. కారణం ఇంతవరకు ఎవరికీ తెలియదు.

● ఏనుగులు వేరుశనగలను తినడానికి ఇష్టపడవు.

బ్లాగోతం

# కుక్కకూ ఓ లెక్కుంది

**తిక్కకు లెక్క సినిమాల్లో విన్నాం. కుక్కకు లెక్క మాత్రం నేను కళ్లారా చూసాను. దాని లెక్కకు నా పక్కటెముకలు లెక్కకు మిక్కిలిగా విరిగి పోవాల్సింది... జస్ట్ మిస్. అంతా డాగ్ దయ.**

ఓ బహుళ అంతస్తుల భవనానికి కాపలాగా వీరబొబ్బిలి ఠీవితో ఓ శునకం ఉంది. తనకు యజమాని అప్పగించిన బాధ్యతలను ఓ ప్రైవేట్ కంపెనీ ఉద్యోగిలా భయభక్తులతో నిర్వహిస్తోంది అది. బాగా బలిసినోళ్ల సీమ కుక్క ఊరకుక్కతో జతకట్టిన ఓ బలహీన క్షణంలో జన్మించిన ఆనవాలు.. దాని రంగులోనూ, ఆహార్యంలోనూ అక్కడక్కడా కనిపిస్తున్నాయి. అపార్ట్‌మెంట్‌లోని సెల్లార్ కేంద్రంగా కుక్కగారు తన విధినిర్వహణ కొనసాగిస్తుండగా ప్రతి రోజు అదే దారిలో నేను అద్దెకుండే గృహానికి రాకపోకలు సాగిస్తూ ఉన్నాను. తెలిసిగానీ, తెలియకగానీ నేను ఏనాడూ ఆ కుక్కగారిని ఒక మాట అనలేదు. శునక విశ్వాసాన్ని శంకించనూ లేదు. ఎవిరీ డాగ్ హ్యాజ్ ఇట్స్ ఓన్ డే... అంటారు కదా ఆ డే రానే వచ్చింది.

ద్విచక్ర వాహనంపై ఇంటివైపు దూసుకుపోతున్న నాపైకి వేటకుక్కలా దూకింది అది. తప్పించుకునేందుకు బండిని స్పీడ్‌గా పోనిచ్చాను. అయినా వెంటాడింది. యాక్సిలేటర్ తిప్పా. బండి నా చేజారింది. కాలభైరవుడి లక్ష్యం నెరవేరింది. కిందపడిన నావైపు విజయోన్మాదంతో చూసి అది తన డెన్‌కి చేరింది. ఫ్రాక్చర్ తప్పి గుడ్డలు చిరిగి...బండి పార్టులు విరిగాయి.



నా జీవితంలో ఎవరినీ ఏమీ చేయలేకపోయాను. చివరికి ఓ కుక్క చేతిలో కూడా ఓడిపోయాను...వంటిపై గాయాలతో కుక్కపై ప్రతీకారం తీర్చుకోవాలనే ధ్యాసతో నిద్రలేని రాత్రులు ఎన్నో గడిపాను. మిత్రులకు ఫోన్‌చేసి గోడు వెళ్లబోసుకున్నాను. ఓదార్చుతారేమోనని ఎదురు చూసాను. నా కుక్క గొడవ వారికి సిటీలైఫ్‌లో ట్రాఫిక్ సమస్యలా అల్పంగా తోచినట్టుంది. మిత్రులు ఇచ్చిన ఫోన్ నెంబర్‌తో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ డాగ్‌సెల్‌కు ఫోను చేసాను. మీది వీధి కుక్క సమస్య అయితే 1 నొక్కండి...ఇంటి కుక్క సమస్య అయితే 2 నొక్కండి. గజ్జి కుక్క ప్రాబ్లం అయితే 3 నొక్కండి...అనే అందమైన ఆడగొంతు ఐవీర్‌లో వినిపించిందే వినిపించి ప్రీపెయిడ్ బ్యాలెన్స్ ఖాళీ చేసేసింది.

రోజులు గడిచిపోతున్నాయి. ఒక బేపిని(ఉత్తరాంధ్రలో కుక్కని ఇలాగే పిలుస్తారు) ఏమీ చేయలేకపోయానన్న బాధ నన్ను తినేస్తోంది. కుంటుతూ వెళుతున్న నన్ను అది వేళాకోళంగా చూస్తోంది. ఎట్టకేలకు డాగ్ స్క్వాడ్ హెడ్ నంబర్ పట్టా... మా సీనియర్ జర్నలిస్టు మిత్రుడి సిఫారసుతో ఫోన్ కొట్టా...అడ్రస్ తీసుకున్నారు. వ్యాన్, వలతో చేరుకున్నారు. వాచ్‌మ్యాన్ తన తోటి ఉద్యోగిని తీసుకెళ్లొద్దని వేడుకున్నాడు. డాగ్ స్క్వాడ్ సిబ్బందితో గొడవ కూడా పడ్డాడు. కానీ విధి నిర్వహణే పరమావధిగా భావించే డాగ్‌స్క్వాడ్ వాళ్లు కుక్కను వలలో బంధించి వ్యాన్లో వేసారు. వీధి చివరికి వెళ్లి వ్యాన్‌ను ఓ మూల ఆపి నాకు ఫోన్ చేసారు. “సార్...కుక్కను పట్టేసాం. అపార్ట్‌మెంట్ వాళ్లు చాలా గొడవ చేసారు. అయినా మీరు మా పెద్దసారు రెకమెండేషన్ కదా. అందుకే కుక్కని వదలలేదు” అని చెప్పారు. చివరో “సార్ చాయ్‌పైసలు...ఇవ్వరూ” అని రిక్వెస్ట్ చేసారు. వ్యాన్ పైకెక్కి నన్ను వెంటాడి వేధించిన కుక్క నిస్సహాయంగా వలలో గిలగిల కొట్టుకుంటుంటే చూసి...దెబ్బకు దెబ్బ ఎలా తీసానో చూసావా అంటూ కాలరెగరేసాను. జేబులోంచి 2 వందనోట్లు తీసి డాగ్‌స్క్వాడ్‌కి ఇచ్చాను. నేను మొదటిసారి విజయం సాధించాను. నా జర్నలిస్ట్ పరపతితో నకిలీ వీరబొబ్బిలిని ఎలా పట్టించానో అడిగిన వారికి...అడగని వారికి చెప్పి విజయగర్వంతో విర్రవీగాను.

మూడు రోజులు గడిచిపోయాయి. కుక్కని ఎందుకు పట్టించావని ఎవరైనా అడిగితే...ప్రెస్ ప్రివిలేజ్‌ని దెబ్బతీసిన ఎవరికైనా ఇదే గతి పట్టిస్తానని చెబుదామనుకున్నాను. ఎవ్వరూ నన్ను అడగలేదు. పట్టించిన నాకు, దొరికిపోయిన కుక్కకు తప్పించి...ఆ విషయాన్ని ప్రపంచం పట్టించుకోవడం మానేసింది. ఎవ్విరీ డాగ్ హ్యాజ్ ఇట్స్ ఓన్ డే అగైన్. ద గ్రేట్ డాగ్ రిటర్న్స్. అదే కుక్క, అదే అపార్ట్‌మెంట్ ముందు దర్శనమిచ్చింది. మళ్లీ మెడలో ఓ బెల్ట్ కొత్తగా వచ్చింది. అదే దానికిప్పుడు లైసెన్సు. ఇప్పుడు జర్నలిస్టు కాదు...ఆడికి సర్టిఫికేట్ ఇచ్చి పంపే జర్నలిజం డిపార్ట్‌మెంట్ హెడ్ కూడా దాని బెల్ట్ పీక లేడిప్పుడు. కుక్కలెక్క తెలియక తిక్క లేచింది. డాగ్‌స్క్వాడ్ హెడ్‌కి మళ్లీ ఫోన్‌చేసాను. సార్...మీరు మా ఉద్యోగాలకు ఎసరు పెట్టేలా ఉన్నారు. పెంపుడు కుక్కను అక్రమంగా తీసుకొచ్చామని మాపై కేసు పెడతామని బెదిరించారు. మీరేమో జర్నలిస్ట్... కుక్క యజమానేమో హైకోర్టు లాయర్. పట్టుకుంటే ఆయనకు కోపం, విడిచిపెడితే మీకు రోషం అంటూ చిన్నపాటి క్లాస్ పీకాడు. సార్ కుక్కన్నాక అరుస్తాది, కరుస్తాది...వినీ విన్నట్టు, ఏడిచీ ఏడవనట్టు వెళ్లిపోవాలె గానీ ఇలా పట్టించి మమ్మల్ని ఇరుకున పెట్టొద్దని సలహా కూడా ఇచ్చాడు. ఈ సారి కుక్క అరిచినా, కరిచినా దాని యజమాని ఎవరో ముందే తెలుసుకోవాలని సూచించాడు. కుక్క లెక్క తెలిసింది. అదే వీధిలోంచి రోజూ వెళుతున్నా కుక్కగారి విధి నిర్వహణకు ఎటువంటి ఆటంకం కలగకుండా, ఆగ్రహానికి గురికాకుండా నా విధి నేను నిర్వర్తిస్తున్నాను.

(srichaman.blogspot.com నుంచి) సెల్: 94906 38222

ఫ్యాక్ట్స్

# ఉడుతా.. ఉడుతా.. ఊచ్



✦ ఉడుతల్లో మొత్తం 280 జాతులున్నాయి. వాటిలో ఎక్కువ చిన్న ఉడుతలే ఉంటాయి. వాటికి పెద్దకళ్లు, గుబురు తోకలు ఉంటాయి.

✦ శత్రువుల బారిన పడకుండా చెట్లను సరసరా ఎక్కేయడంలో వాటికి సాయపడేది పెద్దకళ్లే. కాని విచిత్రమేమిటంటే, పుట్టుకతో అవి గుడ్డివి.

✦ ఉడుతలు మనుషుల్ని బాగా నమ్ముతాయి. మన చేతుల్లోంచి ఆహారం తీసుకుని తినగల అతి కొద్ది అడవి జంతువులలో అవి ఒకటి.

✦ శీతలదేశాల్లో అవి ముందుజాగ్రత్తగా శీతాకాలానికి సరిపడా కాయలను, విత్తనాలను నిల్వచేసుకుంటాయి.

✦ శత్రువుల చేతికి చిక్కకుండా ఉండేందుకోసం అవి అడ్డదిడ్డంగా పరుగెత్తడం అలవాటు చేసుకున్నాయి.

✦ ఉడుతలు చాలా తెలివైనవి. సాటి ఉడుతలో, శత్రువులో చూసేలా ఆహారాన్ని పూడ్చిపెడుతున్నట్లు భ్రమ కలిగిస్తాయి. నిజమైన ఆహారాన్ని ఎవరూ చూడని చోట నిల్వచేసుకుంటాయి.

✦ బూడిదరంగు ఉడుతలు పక్షుల్లాగే చెట్లమీద గూళ్లు ఏర్పరచుకుంటాయి. కొమ్మలతో తయారుచేసిన ఆ గూళ్ల చుట్టూ గడ్డితోను, ఈకలతోను, బెరడులతోను, నాచుతోను లైనింగ్ వేస్తాయి.

## ఎందుకు?

ప్రతి మూడు, నాలుగు రోజులకు మన జీర్ణాశయానికి కొత్త పొర ఏర్పడుతుంది. అదే దానికి రక్షణ. లేకుంటే ఆహారపదార్థాలను జీర్ణం చేసేందుకు ఉత్పత్తి అయ్యే ఆమ్లాల వల్ల జీర్ణాశయమే 'జీర్ణమయి' పోతుంది.



# లేజర్ ట్విలైట్ స్టార్స్ ప్రొజెక్టర్

ఇది 10 అంగుళాల ఎత్తుగల ప్రొజెక్టర్. ఓ 'నక్షత్రశాల'ను ఇంటిలోనే కళ్లముందు నిలిపే ప్రొజెక్టర్. చీకటి గదిలో ఈ ప్రొజెక్టర్‌ను ఆన్ చేస్తే, ఆకుపచ్చటి లేజర్ నక్షత్రాలను, నీలి మేఘాలను గోడలమీద, సీలింగ్ మీద... అంతటా వెదజల్లుతూ, రాత్రి ఆకాశాన్ని దగ్గరగా చూస్తున్న అనుభూతి కలిగిస్తుంది. వెల. రూ 169.99 డాలర్లు.

గాడ్జెట్



# దారికనుక్కోండి






# రంగులు వేయండి






## విచిత్ర శిల్పం



ఫ్రాన్స్‌లో (మార్సెల్స్) నివసిస్తున్న బ్రూనో కెటాలినో ఈ చిత్రమైన కాంస్య శిల్పాన్ని చెక్కాడు. సొంత దేశమైన మొరాకోను బాల్యంలోనే వదిలిపెట్టి దేశ, దేశాలు సంచరిస్తున్న ఆయన 'ప్రపంచ పౌరుడి'కి ప్రతీకగా ఇలాంటి శిల్పాలను చెక్కానని చెబుతున్నారు.

## నా బొమ్మ

**డి.ఎన్.ఎస్.క్రిష్ణప్రణవ్,** 5వ తరగతి,
నెల్లూరు రవీంద్రభారతి స్కూల్, ఏలూరు, ప.గో. జిల్లా.



## అవీ ఇవీ





# 'రియల్' జిమ్మిక్కులు!

చైనాలో గత మూడేళ్లుగా ప్రాపర్టీ బిజినెస్ బాగా దెబ్బ తింది. కొత్త ప్రాజెక్టులకు గిరాకీ లేక రియల్టర్లు గిజగిజ కొట్టుకుంటున్నారు. అమ్మకాలు పెంచుకునేందుకు వారు రకరకాల జిమ్మిక్కులు చేస్తున్నారు. అందులో భాగంగా సెంట్రల్ చైనాలోని లూయాంగ్ ప్రాంతంలో ఒక రియల్టర్ పాపులర్ వ్యక్తులు, సెలబ్రిటీల లైఫ్‌సైజ్ బొమ్మలను రూపొందించి తన షాపు ముందు పెట్టాడు. వాటిలో చైనా క్రేజీ నటి ఫాన్ బింగ్‌బింగ్‌తో పాటు అమెరికా అధ్యక్షుడు ఒబామా, పైరేట్స్ ఆఫ్ ది కరేబియన్ హీరో జానీ డెప్, మిస్టర్ బీన్ వంటి అనేక మంది సెలబ్రిటీల బొమ్మలుండి ఆ ప్రాంగణంలోకి వచ్చినవారిని అమితంగా ఆకట్టుకుంటున్నాయి. కొంతమంది వాటి ముందు నిల్చుని సరదాగా ఫోటోలు కూడా దిగుతున్నారు. ప్రాపర్టీ బిజినెస్ మాటెలా ఉన్నా వాటి వల్ల ఆ ప్రాంతానికే కళ వచ్చిందంటున్నారు మిగతా వ్యాపారస్తులు.

# క్రియేటివ్ యాడ్స్!

ఈ రోజుల్లో ఏ వస్తువు అమ్మాలన్నా పబ్లిసిటీ ముఖ్యం. పబ్లిసిటీ అనేది ఎంత సృజనాత్మకంగా ఉంటే సేల్స్ అంత బాగా ఉంటాయని మార్కెట్ వర్గాల నమ్మకం. అందుకే యాడ్ ఏజెన్సీలు వినూత్నంగా ప్రకటనలను రూపకల్పన చేస్తున్నాయనడానికి ఇక్కడున్న రెండు యాడ్స్ చూస్తే చాలు 'సీన్' అర్థమవుతుంది. నుదుటి మీద ముడతలను పట్టుకుని బ్యాలెన్స్ చేస్తున్న పిల్లాడిని హోర్డింగ్ మీద చూస్తే ఆశ్చర్యంతో మన నుదుటి మీద ముడతలు పడతాయి. అయితే ఫలానా లోషన్ రాసుకుంటే అలాంటి ముడతలు రావనేది యాడ్ సారాంశం. ఒక వ్యక్తి కోటు విప్పుతున్న బొమ్మను లిఫ్ట్‌కు అతికించారు. లిఫ్ట్ తెరుచుకుంటే కోటు విప్పిన ఫీలింగ్ కలుగుతుంది. వెంటనే లోపల సూపర్‌మాన్ లోగో కనిపిస్తుంది. ఇలాంటి సృజనాత్మక యాడ్స్‌కు విదేశాల్లో ఇప్పుడు పోటీలు కూడా నిర్వహిస్తున్నారు.








# అంకెలతో అదృష్టం

**ఐ.బి. సాహు**
సెల్ : 95810 94208
90142 48124

పుట్టిన ప్రతి మనిషికీ పేరుంటుంది. పేరొచ్చిన మహానుభావులూ, తృప్తికరమైన జీవితాన్ని అనుభవించే తెలివైన వారిలో 90 మంది పేరు మార్చుకున్నవారే!

ఇందిరాగాంధీ, శ్రీశ్రీ, రజనీకాంత్, బాపూ, ఇళయరాజా ఇలా ఎందరో... వీరంతా పేరు మార్చుకున్నవారే, పేరు మారినవారే! పేరు మారినంత మాత్రాన, పేరులో అక్షరాలు మారినంత మాత్రాన జీవితం మారిపోవడం... ఇదెలా సాధ్యం?

పేరులో వైబ్రేషన్ ఉంటుంది. అది ఆ పేరులోని అక్షరాల్లో నిక్షిప్తమై ఉంటుంది.

అయితే వైబ్రేషన్ పాజిటివ్ కావచ్చు, నెగిటివ్ కావచ్చు. తెలియనితనంతో పెట్టుకున్న పేరు నెగిటివ్ అయితే మనిషి ఆ వైబ్రేషన్ సుడిగుండంలో కొట్టుకుపోవాల్సిందే!

అందుకే మనిషికి కానీ, కంపెనీలకు కానీ, నామకరణం చేసేటప్పుడే పాజిటివ్ వైబ్రేషన్ పుష్కలంగా ఉండేలా చూసుకోవాలి.

నామకరణం ఏనాడో జరిగిపోయినా ఫర్వాలేదు, ఇప్పుడు పేరు మార్చి కానీ, అక్షరాలు మార్చి కానీ పాజిటివ్ వైబ్రేషన్‌లోకి తెచ్చుకుంటే జీవితం మరి సెలబ్రేషనే!

పాఠకులు ఈ క్రింది వివరాలు వ్రాసి పంపండి.

1. పేరు ..............................
2. పుట్టిన తేదీ ....................
(తేదీ లేనివారు 1నుండి 52 వరకూ ఏదో ఒక సంఖ్య వ్రాయండి.)
3. పుట్టిన సమయం ..................
(లేకపోయినా ఫర్వాలేదు)
4. పుట్టిన ఊరు ......................
(గ్రామమైన పక్షంలో దగ్గరలో ఉన్న పట్టణం)

**మీ ప్రశ్నలు పంపవలసిన చిరునామా**

**అంకెలతో అదృష్టం**
ఆంధ్రజ్యోతి దినపత్రిక
ప్లాట్ నెం.76, అశ్విని లే-అవుట్,
జూబ్లీహిల్స్, హైదరాబాద్-500 033

**వి.ఎం., సిరిసిల్ల**
**నా పేరులో మార్పు సూచించగలరు.**

మీరు వ్రాసిన సమస్యలు అనేకం. ఇందులో సైకలాజికల్ డిఫెక్ట్ కొంత కనబడుతున్నది. చంద్రుడు క్షీణ చంద్రుడు కాబట్టి నా జాతకంలో మనస్సు స్థానం బావుండదు అని వ్రాశారు. సమస్య చెప్పడం వరకే తప్ప నివారణ ఎక్కడా మీరు వ్రాయలేదు. అన్ని పద్ధతులు చూశాను. చివరిగా ఈ పద్ధతికి వచ్చాను అన్నారు. ఒక్క విషయం మీకు స్పష్టంగా చెప్పాల్సి ఉంది. ప్రయోగాలు, గ్రహాలు ఇందులో లేవు. ఈ విషయంలో నేను మీకు సహాయం చెయ్యలేను. సంఖ్యా శాస్త్రంలో పేరు అనలైజేషన్ చెయ్యబడుతుంది. కాస్త సంస్కృత జ్ఞానం ఉన్నవాడు మాతృకలో పేరును పేరులోని శక్తిని సాధిస్తాడు. ఇంగ్లీష్ అక్షరం విలువ ఉపయోగించి తెలిసిన పద్ధతిలో పేరును లెక్కల వరకు సాధించగలరేమో కాని ఆపైన శాస్త్రం వాడుకునేవారు లేరు. తెలుగులో లెక్కలు వేయాలంటే తెలుగు అక్షరం మూలం తెలియాలి. తెలుగు సంఖ్యలు వాడాలి. అబ్బే! అంత పాండిత్యం ఉంటే ఇంక చెప్పేదేముంది. లాప్‌టాప్ ద్వారా జ్యోతిష్యం లెక్కల వరకూ ఫర్వాలేదు ఇదే లాప్‌టాప్‌లో పేరును టైప్ చేసి ఏ రూపంలో పేరొస్తే ఆ పేరు స్పెల్లింగ్ ఒక్క నిమిషంలో చెప్పడం చూస్తే ఇవన్నీ చెప్పడానికి పండితులు అవసరం లేదు. సాఫ్ట్‌వేర్ ఉంటే చాలు. నెట్‌లో మీకు బోలెడు సాఫ్ట్‌వేర్‌లు దొరుకుతాయి. నిస్సందేహంగా కొనుక్కొని మీ లైఫ్ మొత్తం చూసుకోవచ్చు. ఈ పద్ధతి వల్ల లాభం కలిగితే అంతకంటే కావాల్సింది ఏముంది. ఒక వ్యక్తి జీవితాన్ని సాఫ్ట్‌వేర్ ఇంతలా అభివృద్ధి చేస్తుంటే అదృష్టం, యోగం వంటి పదాలకు ప్రకృతిలో నిర్వచనమే లేదు. ఇదే సాఫ్ట్‌వేర్ ప్రపంచంలో ఉన్న కోట్లాదిమందికి దారి చూపించగలిగితే అంతకన్నా మహాద్భాగ్యం ఇంకెక్కడుంటుంది. పనిలో పనిగా వ్యక్తి జననం నుండి మరణం వరకు అన్ని దశల్లోనూ సాఫ్ట్‌వేరే ఉండాలని కోరుకునే వాళ్ళలో మొదటి వ్యక్తిని నేనే ఉంటాను.



ఇక మీ పేరు విషయానికొస్తే అనలైజేషన్ తరువాత పేరులో స్వతహాగా ఉన్న ఎనర్జీ 27 శాతం. ఇక్కడే బలాబలాలు, సంఘటనలు, మీ సక్సెస్ రేటు అన్ని గణాంకాలు వచ్చేస్తాయి. ఆర్.వి. ఎనర్జీ లెక్కించినపుడు, 29 నుండి 38 శాతం మధ్యలో ఉంది. అదృష్టం అనే అంశం ఈ 10 శాతంతో వర్కవుట్ అవుతుంది. మిగిలినదంతా మీ స్వయం నిర్ణయాధికారమే. ఈ అధికారంలోనే ఒప్పులు తప్పులు. మీ పేరును ఐదు స్పెల్లింగ్స్‌గా వ్రాశారు. మూడుసార్లు మార్చిన తరువాత పేరు మార్పు నేను సజెస్ట్ చేయలేను. విషయం ఏమిటి అన్నది మీకర్థమై ఉండవచ్చు.

**జె.ఎల్.పి., వేలూరు**
**ఏ పని చేసినా కలిసి రావడం లేదు. ఆర్థిక ఇబ్బందులు, పర్సనల్ ప్రాబ్లెమ్స్, హెల్త్ ప్రాబ్లెమ్స్. వీటికి నా పేరుకు లింకుందేమోనని ఎన్నాళ్ళ నుండో అనుకుంటున్నాను. నా సమస్యల సొల్యూషన్ పేరులో ఉందేమో సలహా ఇవ్వగలరు.**

మీ పేరులో ఉన్న అక్షరములు, వాటికి సంబంధించిన సంఖ్యలు, ఇవి నేచర్‌తో సింక్రొనైజ్ అయ్యే ఫ్రీక్వెన్సీ, వీటి ద్వారా లెక్కించే ఆర్.వి. స్థాయి, వీటిలో ఉండే ఎనర్జీ స్థాయి అంతరాలు ఇవన్నీ మీపై ఖచ్చితంగా ప్రభావం చూపిస్తాయి. పేరును పిలిచినపుడు వైబ్రేషన్ ఏక్టివేషన్ అంటాము. ప్రతిరోజు మీ పేరు ఒక నాలుగు లేదా ఐదుసార్లు పిలవబడింది అనుకుంటే ఈ ఫ్రీక్వెన్సీ మీకు సరిపోవడం లేదని అర్థం. ధ్యానంలో ఒక పద్ధతిలో మనిషి తన శరీరంలో కనబడు అక్షర క్రమాన్ని గమనించవచ్చు. ఈ అక్షర క్రమం మీ పేరుతో సింక్రొనైజ్ కాబడితే మీరు అనుకున్నది సాధించగలరు. విశిష్టమైన ఈ పద్ధతిలో సంఖ్యాశాస్త్రం అప్లికేషన్ 100 శాతం ఫలితాన్నివ్వగలుగుతుంది. మీ పేరు మీరే ప్రొనౌన్స్ చేస్తున్నప్పుడు పాజిటివ్ ఫ్రీక్వెన్స్ ఉన్న అక్షరం పాజిటివ్‌గాను, నెగెటివ్ ఫ్రీక్వెన్స్ నెగెటివ్ దిశలోను, న్యూట్రల్ ఫ్రీక్వెన్స్ న్యూట్రల్‌గాను ప్రభావం కలిగిస్తాయి. పేరులో ఒక్క అక్షరం మార్పు వెనుక ఉన్న ఉద్దేశ్యం ఇదే. లెక్కల సమాహారం సంఖ్యాశాస్త్ర ఫలితాలను కలిగించదు. మీ పేరు మీకు మంత్రంలా మారాలి. మంత్రంలో ఏ అక్షరమూ అర్థరహితంగానో, నెగెటివ్ ఫలితాన్ని కలిగించేదిగానో ఉండదు. మంత్రంలా మారే పేరు మీకు శక్తినిస్తుంది. మంత్రంలో నాలుగు అక్షరాలే ఉండాలి. రెండు అక్షరాలుండకూడదనే నియమం లేదు. మీ పేరులో ప్రసాద్ అనే పేరుంది. PRASAD లో SAD అంటే బాధ. ఇది తప్పు. విడిగా Sad అనే పదానికి అర్థం బాధ. ప్రసాద్‌లో Sad అర్థం లేదు. ప్రసాద్‌ని ఇంగ్లీష్ డిక్షనరీలో వెతకండి అర్థం అవుతుంది. ప్రసాద్ అంటే ప్రసాదం అని కూడా అర్థం. ఇనీషియల్ కాకుండా పూర్తి పేరు వాడుకోవాలి. మొదటి పదంలో చివరి అక్షరంగా E చేర్చుకోవాలి. ప్రతిరోజు 27 సార్లు వ్రాయండి. మీరు చెప్పిన ప్రతి సమస్యకు మీరే పరిష్కారం వెదకగలిగే శక్తి మీ స్వంతం అవుతుంది.

## ఉదయగిరి దుర్గం కథలు - 4

పోట్లూరు సుబ్రహ్మణ్యం

**ఆ రాత్రి తెల్లవార్లూ అడవిలో నక్కల ఊళలు భయంకరంగా వినిపిస్తున్నాయి. దుర్గంపల్లి గ్రామస్తులకు వింతగా ఉంది. ఎప్పుడూలేంది ఏమిటీ అరుపులు అనుకుంటున్నారు. పులిని చూసి అరుస్తున్నాయా? లేక ఏదైనా అడవిదున్నను పులి చంపితే తినడానికి వచ్చి వాటిలో అవి కీచులాడుకుంటున్నాయా? అనేది వాళ్ళకు అర్థం కావడం లేదు. ఆ రాత్రంతా బిక్కుబిక్కుమంటూ గడిపారు. తెల్లవారగానే చిన్నా పెద్దా, ఆడా మగా చేతిలో తలా ఒక ఆయుధం పట్టుకుని అడవిలోకి బయలుదేరారు.**

# తాతయ్యకు జేజేలు

అడవిలో ఒకచోట చెట్ల మధ్య ఖాళీగా ఉన్న ప్రదేశంలో మూడడుగుల పొడవు, రెండున్నర అడుగుల వెడల్పు, ఒకటిన్నర అడుగు ఎత్తుతో నల్లగా బండలాంటిది పడి ఉంది. దాని చుట్టూ చేరి ఉన్నాయి డజను నక్కలు. దానిమీద కాళ్ళుపెట్టి కొన్ని, దాని చుట్టూ తిరుగుతూ కొన్ని భయంకరంగా అరుస్తున్నాయి.

నిజానికి అది బండ కాదు. ఒక ముసలి తాబేలు. అది ఇన్నేళ్ళూ దుర్గం చుట్టూ ఉన్న దట్టమైన అడవిలో తిరుగుతూ దర్జాగా బ్రతికింది. నిన్న ఎందుకో పొరపాటున అడవి చెట్ల మధ్య నుంచి బయటికి వచ్చి నక్కల గుంపు కంట పడింది. నక్కలు పరుగెత్తుకు వస్తున్న చప్పుడు విని తలనూ, నాలుగు పాదాలనూ లోపలకు లాక్కుంది. అప్పటి నుండి ఇనప్పెట్టెలాంటి చిప్పలో పదిలంగా ముణగదీసుకుని కూర్చుంది.



అది మెడ బయటకు చాస్తే తినాలని నక్కలకుంది. కాళ్ళు బయటికి వచ్చినా కరకరా నమలాలని ఎదురుచూస్తున్నాయి. కాని తాబేలు తన శరీరావయవాలు ఏవీ బయటపెట్టకుండా రాత్రంతా అలాగే కూర్చుంది. దాంతో ఏమీ చేయలేని నక్కలు అసహనంగా రాత్రంతా పిచ్చిపట్టినట్లు అరిచాయి. ఉక్కు కవచం లాంటి తాబేలు చిప్పను ఎంత కరిచినా తమ పళ్ళు విరగడం తప్ప ఏమీ లాభం లేదని వాటికి తెలుసు. అంత పెద్ద తాబేలును వెల్లకిలా తిప్పాలని కూడా అవి రాత్రంతా ప్రయత్నించి విఫలమయ్యాయి.

తాబేలు శరీరమంతా వెన్నెముకకు ఉన్న చిప్పకు అంటుకొని ఉంటుంది. పక్కటెముకలు గొడుగు కమ్మిల్లా వెడల్పుగా పరుచుకొని ఉంటాయి. మెడ సులభంగా వంగి ముడుచుకోడానికి వీలుగా ఉంటుంది. అది మొక్కల్ని, గడ్డిని కాక నీళ్ళలో ఉన్నపుడు చేపల్ని తింటుంది. దాని ప్రత్యేకత ఏమిటంటే ఉన్నప్పుడు ఎంతయినా తింటుంది, లేనపుడు ఎన్ని రోజులయినా నిరాహారంగా ఉండిపోతుంది.

అడవి తాబేళ్ళు బొరియలు చేసుకుని గుట్టల మధ్య భూమిలో నివసిస్తాయి. వాటి కాళ్ళు పొట్టిగా, బలంగా ఉంటాయి. పాదాలకు చిన్న చిన్న వేళ్ళతో కూడిన గోళ్ళుంటాయి. ముందు కాలివేళ్ళు ఒకదానికొకటి చర్మంతో అతుక్కుని నీటిలో ఉన్నపుడు ఈదడానికి అనుకూలంగా ఉంటాయి. ఇవి భూమ్మీద చాలా చిన్నగా నడుస్తాయి. గంటకు అర ఫర్లాంగు దూరం నడిస్తే గొప్ప.

దుర్గంపల్లి గ్రామస్తులు కేకలు పెడుతూ చేతిలో ఆయుధాలు ధరించి వచ్చేసరికి నక్కలు కాలికి బుద్ధి చెప్పాయి. అవి వదిలిపోయిన వస్తువు చుట్టూ చేరారు జనం. అది వెడల్పైన పళ్ళెంలా ఉంది.

ఇంతలో “తాంబేలు” అంటూ పెద్దగా అరిచాడు ఒకడు.

“అవును ఎంత పెద్ద తాంబేలో. ఇయ్యాల ఊరంతటికీ సరిపోద్ది” ఇంకొకడు మరింత సంతోషంతో అరిచాడు. ఇంత పెద్ద తాబేలును వాళ్ళు జీవితంలో చూసి ఎరుగరు. ఈ లోగా దాన్ని అన్నివైపుల నుంచి పరిశీలించిన ఊరి పెద్ద తొంభై ఏళ్ళ నరసింహులు ‘ఆగండ్రా’ అని అరిచాడు.

“ఒరే ఈ తాంబేలు మన తాతయ్య లాంటిది. దీని వయసు నాలుగొందలా తొంభై ఏళ్ళ పైమాటే. ఇంక ఇది బతికేది రోజులే. ఈ తాతయ్య ఇన్ని వందల సంవత్సరాల్లో ఎన్నో వేల తాంబేళ్ళను సంతానవతుల్ని జేశాడు. ఎన్నో లచ్చల తాంబేళ్ళను, తాంబేలు గుడ్లను మన తాతలు, ముత్తాతలు, వాళ్ళ నాయన్లు, వాళ్ళ తాతలు తిన్నారు. మనకు తరతరాలుగా తిండి పెట్టిన ఈ తాంబేలు తాతను మనం చంపి తినడం పాపంరా. ఇది మన ఇలవేల్పు. మనం ఈ నాల్రోజులు దాన్ని కాపాడి కరమంత్రాలు సేద్దాం. ఏటంటారు?” అన్నాడు.

ఊరిపెద్ద మాటంటే అందరికీ వేదవాక్కు కదా. “సరే అట్టాగే



జేద్దాం" అన్నారు అందరూ ఏకకంఠంతో.

నరసింహులు సలహా మీద చెట్టుకొమ్మలు నరికి పొద వాటి తడికలాంటిది తయారుచేశారు. వెదురుబొంగులు నరికి ఆ తడికెకు ఆ పక్కా, ఈ పక్కా తీగలతో గట్టిగా కట్టారు. తరువాత కొందరు ముందువైపు, మరికొందరు వెనుకవైపు పట్టుకొని "హరహర మహదేవ" అంటూ తాబేలును తడిక మీదకు చేర్చారు. తడికెకు అటూయిటూ ముందుకూ వెనుకకూ పొడుచుకు వచ్చిన వెదురు బొంగులను ఇద్దరిద్దరు లెఖ్ఖన ముందు, ఇద్దరిద్దరు లెఖ్ఖన వెనుక పట్టుకుని పైకి లేపి "తాంబేలు తాతయ్యకూ జై" అంటూ భుజాల మీద పెట్టుకున్నారు.

ముందు నరసింహులు నడుస్తుండగా, వెనుక తాబేలును మోస్తూ ఎనిమిది మంది నడవసాగారు. వాళ్ళ వెనుక ఆడవాళ్ళు తమ ఒడుల నిండా కోసుకొచ్చిన అడవిపూలు తాబేలు మీద చల్లుతూ జేజేలు కొట్టసాగారు. ముసలి తాబేలు డెబ్బయి వీశెల దాకా బరువుంది.

ముందుకు నడుస్తున్న నరసింహులు గ్రామ నడివీధి గుండా ఊరవతల శిథిల దేవాలయం ఆవరణలోకి వెళ్ళాడు. తాబేలు తాతను పెద్ద వేపచెట్టు కింద దించారు. జాగ్రత్తగా ఎత్తి పట్టుకుని పొట్ట కింద ఉన్న అడవి కొమ్మల తడికెను తీసి బయటపడేశారు.

"ఇంక రోజుల ఆయుష్షున్న తాతయ్యని మనమే కాపాడాలి. అడవి జంతువుల బారి నుండి కాపాడడానికి ఒక్కోరోజు ఒక్కో కుటుంబం బాధ్యత తీసుకోవాలి. పగలు ఆ ఇంటి ఆడవాళ్ళు, పిల్లలు కాపలా కాయాలి. రాత్రిళ్ళు ఆ ఇంటి మగవాళ్ళు కాపలా ఉండాలి. రోజూ తాతయ్యకు పూజలు చేసి, పండ్లు నైవేద్దెం ఇయ్యాల" చెప్పాడు నరసింహులు.

అందరూ ఒప్పుకున్నారు. ఆ రాత్రి వంతు ప్రకారం సుబ్బయ్య, అతని నలుగురు కొడుకులూ తాబేలు తాతయ్య చుట్టూ కాపలా ఉన్నారు. నలుగురూ నాలుగు దిక్కులా దేవాలయం శిథిల గోడల మీద కూర్చుని ఉన్నారు. నాలుగు వైపులా వెలుతురు కట్టెలు వెలిగించి నేలమీద గుచ్చి ఉంచారు. నిద్ర రాకుండా ఉండేందుకు తన చిన్ననాటి విషయాలు చెబుతున్నాడు సుబ్బయ్య. అందరి చేతుల్లో ఉడక బెట్టిన దుంపలున్నాయి.

ఆ దేవాలయం చుట్టూ ఒక వైపు ఎత్తయిన కొండలతో కూడిన ఉదయగిరి దుర్గం, మధ్యలో లోయ, మరోవైపు గ్రామంలోకి వెళ్ళే రోడ్డు ఉన్నాయి. చుట్టూ జలపాతాలు, సెలయేళ్ళు. తాతయ్య తలపెట్టి బయటికి చూస్తుంటే తాతయ్య నోటికి కూడా దుంపను అందించారు. తాతయ్య నాలుక కొద్దిగా బయటికి పెట్టి దుంపను కొరికి మళ్ళీ తలను చిప్ప లోపలికి లాక్కున్నాడు.

అర్ధరాత్రయింది. నిద్రకాగలేక నలుగురూ నాలుగు వైపులా బొంతలు పరుచుకుని పడుకున్నారు. మాగన్నుగా నిద్రపట్టింది.

లోయ అంచులో దాగి ఉన్నాయి దాదాపు పది నక్కలు. వాటికి నోరూరుతూ ఉంది. గట్టి చిప్పకింద మెత్తటి మాంసం రా రమ్మని పిలుస్తోంది. వీళ్ళిలా నిద్రలోకి జారుకోగానే నక్కలు ఒకటి తరువాత ఒకటి బయటికి వచ్చాయి. శిథిలమైన గోడల మధ్యనున్న సందుల గుండా గుడి ప్రాంగణంలోకి వచ్చాయి. తల బయటపెట్టి లోకాన్ని చూస్తున్న తాతయ్య మీదికి దూకి మెడ కొరకడానికి ప్రయత్నించాయి. అయితే తాతయ్య వెంటనే తన మెడను లోపలికి లాక్కున్నాడు.

**అర్ధరాత్రయింది. నిద్రకాగలేక నలుగురూ నాలుగు వైపులా బొంతలు పరుచుకుని పడుకున్నారు. మాగన్నుగా నిద్రపట్టింది. లోయ అంచులో దాగి ఉన్నాయి దాదాపు పది నక్కలు. వాటికి నోరూరుతూ ఉంది. గట్టి చిప్పకింద మెత్తటి మాంసం రా రమ్మని పిలుస్తోంది. వీళ్ళిలా నిద్రలోకి జారుకోగానే నక్కలు ఒకటి తరువాత ఒకటి బయటికి వచ్చాయి. శిథిలమైన గోడల మధ్యనున్న సందుల గుండా గుడి ప్రాంగణంలోకి వచ్చాయి. తల బయటపెట్టి లోకాన్ని చూస్తున్న తాతయ్య మీదికి దూకి మెడ కొరకడానికి ప్రయత్నించాయి.**

శబ్దానికి మెలకువ వచ్చింది సుబ్బయ్యకు. నక్కల్ని చూడగానే గుండె ఆగినట్లయింది. పెద్దగా కేక వేసేసరికి కొడుకులందరూ మేలుకున్నారు. మరుక్షణం పక్కనున్న దుడ్డుకర్రలు వాళ్ళ చేతుల్లో ఉన్నాయి. వాళ్ల కొట్టిన దెబ్బలకు నక్కలు కుయ్యో మొర్రో అంటూ అడవిలోకి పరుగెత్తాయి.

తాతయ్య క్షేమంగా ఉన్నందుకు అందరూ సంతోషించారు. జరిగింది విన్న గ్రామ పెద్ద మర్నాటి నుంచి భద్రత పెంచాడు. పగలు భయం లేదు. కారణం గ్రామమంతా అక్కడే ఉంటుంది. అంతేగాక చుట్టుప్రక్కల గ్రామాలవాళ్ళు పిల్లా పెద్దా, ఆడా మగా తండోప తండాలుగా వస్తున్నారు తాబేలును చూడ్డం కోసం.

తాబేలు తాతయ్యకు పండ్లు, తేనె మూకుళ్ళలో సమర్పించుకుంటున్నారు. తాతయ్య నుదుట కుంకుమబొట్టు పెట్టి హారతులిస్తున్నారు. పూలతో పూజలు చేస్తున్నారు. భక్తితో అనేక కోరికలు కోరుకుంటున్నారు. మూడవ రోజు నుంచీ భజనలు కూడా ప్రారంభమయ్యాయి.

ఇక తనకు ప్రమాదమేదీ లేదనుకున్నాడు కాబోలు తాతయ్య మెల్లగా తల బయటపెట్టి తేనె నాకడం, పళ్ళు తినడం మొదలుపెట్టాడు. జనం ఆనందానికి అంతులేదు. సంతోషంతో నాట్యం చేశారు. పూనకం వచ్చినట్టు అరిచారు. ఉదయగిరి గ్రామం నుంచి కూడా అనేక మంది వచ్చి పూజల్లో పాల్గొంటున్నారు.

ఈ ఆనందోత్సాహాల మధ్య పందొమ్మిదో రోజు తాబేలు తాతయ్య కాలం చేశాడు. తాతయ్య ప్రాణాలు అనంత వాయువుల్లో కలిసిపోయాయి. గుడి ఆవరణలో గుంట తవ్వి, అందులో అడుగెత్తు పూలు పరచి తాబేలు తాతయ్యను అందులో పెట్టి బాధాతప్త హృదయాలతో సమాధి చేశారు. చిన్నా పెద్దా, ఆడా మగా, ముసలీ ముతకా తాతయ్యకు చెప్పిన జేజేలతో ఆ ప్రాంతమంతా హోరెత్తిపోయింది.

.....................

రచయిత సెల్ : 94911 28052

# అనుగ్రహం

5-11 అక్టోబర్ 2014

డాక్టర్ పి.ఎ.రామన్



**మేషం : అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం**

ప్రయత్నపూర్వకంగా అవకాశాలు కలిసివస్తాయి. కుటుంబీకుల ప్రోత్సాహంతో అనుకున్నది సాధిస్తారు. ఇతరుల మేలు కోరి చేసిన మీ వాక్కు ఫలిస్తుంది. బంధువులతో సంబంధాలు మెరుగుపడతాయి. మంగళ, బుధవారాల్లో వ్యవహారాలు, పనులతో తీరిక ఉండదు. మధ్యవర్తిత్వాలు, అవగాహన లేని విషయాలకు దూరంగా ఉండాలి. ఉద్యోగ హోదా పెరిగే సూచనలున్నాయి.



**వృషభం : కృత్తిక 2,3,4; రోహిణి, మృగశిర 1,2 పాదాలు**

మీ అభిప్రాయాలను సున్నితంగా వ్యక్తం చేయండి. రాజీమార్గంలో సమస్యలు పరిష్కరించుకోవాలి. పనులు, వ్యవహారాలు మందకొడిగా సాగుతాయి. గురు, శుక్రవారాల్లో ఆకస్మిక ఖర్చు తగిలే ఆస్కారం ఉంది. అయినవారే సాయం చేసేందుకు వెనుకాడతారు. ఉద్యోగ బాధ్యతల్లో ఏకాగ్రత వహించండి. మీ శ్రీమతి సాయంతో ఒక సమస్య అధిగమిస్తారు. ప్రయాణంలో అప్రమత్త అవసరం.



**మిథునం : మృగశిర 3,4; ఆర్ద్ర, పునర్వసు 1,2,3 పాదాలు**

ఆస్తి వివాదాలు కొలిక్కి వస్తాయి. గృహంలో సందడి తగ్గుతుంది. పనులు అనుకున్న విధంగా పూర్తి చేస్తారు. ఖర్చులు సామాన్యం ప్రయత్నపూర్వకంగా అవకాశాలు కలిసివస్తాయి. వ్యాపారాలు మందకొడిగా సాగుతాయి. వ్యవహార ఒప్పందాల్లో ఏకాగ్రత వహించండి. మధ్యవర్తిత్వాలు ఇరకాటానికి గురిచేస్తాయి. ఉద్యోగ యత్నం త్వరలో ఫలిస్తుంది.



**కర్కాటకం : పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష**

ఆర్థికస్థితి నిరాశపరుస్తుంది. ఖర్చులు ఆందోళన కలిగిస్తాయి. ఏ విషయంపై ఆసక్తి పెద్దగా ఉండదు. కుటుంబ సమస్యలు వేధిస్తాయి. ఓర్పుతో సమస్యలు పరిష్కరించుకోవాలి. ఇతరుల వ్యాఖ్యలను పట్టించుకోవద్దు. ఆది, సోమవారాల్లో పనులు మొండిగా పూర్తి చేస్తారు. మీ మాటతీరు అదుపులో ఉంచుకోవాలి. నూతన పెట్టుబడులకు అనుకూలం కాదు.



**సింహం : మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం**

కొత్త విషయాలపై దృష్టి సారిస్తారు. మీ మాటతీరు ఆకట్టుకుంటుంది. వ్యవహార ఒప్పందాలకు అనుకూలం. పనులు చురుకుగా సాగుతాయి. ఖర్చులు సామాన్యం. మంగళ, బుధ వారాల్లో ఇతరుల విషయాల్లో జోక్యం తగదు. అయినవారి గురించి ఆందోళన చెందుతారు. వ్యాపారాలు మందకొడిగా సాగుతాయి. ఒక సమాచారం ఆలోచింపజేస్తుంది. ఆకస్మిక ప్రయాణం తలపెడతారు.



**కన్య : ఉత్తర 2,3,4; హస్త, చిత్త 1,2 పాదాలు**

కష్టానికి తగిన ప్రతిఫలం అందుతుంది. ఆర్థికంగా కొంత పురోగమిస్తారు. ఖర్చులు సామాన్యం కొత్త ఆలోచనలతో పథకాలు రూపొందిస్తారు. ఆది, గురువారాల్లో కొత్త సమస్యలు తలెత్తే సూచనలున్నాయి. బంధుమిత్రులతో సంప్రదింపులు జరుపుతారు. అయినవారి ఆరోగ్యం ఆందోళన కలిగిస్తుంది. పరిచయం లేని వ్యక్తులతో జాగ్రత్త. ఉద్యోగ ప్రకటనలపై అవగాహన ప్రధానం. ప్రలోభాలకు దూరంగా ఉండాలి.



**తుల : చిత్త 3,4; స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు**

లౌక్యంగా పనులు చక్కబెట్టుకోవాలి. మీ ఆధిపత్యం అన్నిచోట్లా పనిచేయదని గమనించండి. కావలసిన వ్యక్తుల కలయిక అనుకూలించదు. ఆదాయ వ్యయాలు సంతృప్తికరం. రోజువారీ ఖర్చులే ఉంటాయి. పొదుపు చేయాలన్న మీ ఆలోచన ఫలిస్తుంది. మంగళ, శనివారాల్లో అవగాహన లేని విషయాలకు దూరంగా ఉండాలి. అయినవారే తప్పుదారి పట్టించేందుకు యత్నిస్తారు.



**వృశ్చికం : విశాఖ 4వ పాదం; అనూరాధ, జ్యేష్ఠ**

ఉద్యోగ బాధ్యతల్లో మార్పులుంటాయి. సహోద్యోగులతో సంప్రదింపులు జరుపుతారు. సంఘంలో గౌరవ మర్యాదలు పెంపొందుతాయి. కుటుంబీకుల మధ్య కొత్త విషయాలు చర్చకు వస్తాయి. గురు, శుక్రవారాల్లో పనులు హడావుడిగా సాగుతాయి. పొగడ్తలు, మొహమాటాలకు దూరంగా ఉండాలి. ఎవరికీ హామీలివ్వవద్దు. వ్యాపారాల్లో నిలదొక్కుకుంటారు. వివాదాలు కొలిక్కి వస్తాయి.



**ధనుస్సు : మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం**

సంబంధ బాంధవ్యాలు బలపడతాయి. అయినవారితో సంప్రదింపులు జరుపుతారు. ముఖ్యమైన వ్యవహారాలు మీ చేతుల మీదుగా సాగుతాయి. ఖర్చులు, అధికం, ప్రయోజనకరం. కుటుంబీకుల కోసం బాగా వ్యయం చేస్తారు. శనివారం నాడు పనులు హడావుడిగా సాగుతాయి. ఉద్యోగ బాధ్యతల్లో మార్పులు, పదోన్నతి, ఆకస్మిక చలనం సంభవం.



**మకరం : ఉత్తరాషాఢ 2,3,4; శ్రవణం, ధనిష్ఠ 1,2 పాదాలు**

ఋణబాధలు, ఆరోగ్య సమస్యల నుంచి కుదుటపడతారు. మనస్సు ప్రశాంతంగా ఉంటుంది. ఇతరుల మేలు కోరి చేసిన మీ వాక్కు ఫలిస్తుంది. బంధుమిత్రులతో సత్సంబంధాలు నెలకొంటాయి. పరిచయాలు, వ్యాపకాలు పెంపొందుతాయి. ఎవరికీ హామీలు ఇవ్వవద్దు. మీ శ్రీమతి ఆకస్మిక ప్రయాణం ఇబ్బంది కలిగిస్తుంది. వ్యాపారాల్లో నష్టాలను పూడ్చుకుంటారు.



**కుంభం : ధనిష్ఠ 3,4; శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు**

ఈ వారం సంప్రదింపులు, ఒప్పందాలకు అనుకూలం. కొత్త ఆలోచనలు, నిర్దిష్ట పథకాలతో యత్నాలు సాగిస్తారు. ప్రయత్నపూర్వకంగా అవకాశాలు కలిసివస్తాయి. ఖర్చులు పెరిగినా భారమనిపించవు. దంపతుల మధ్య సఖ్యత నెలకొంటుంది. పనులు అనుకున్న విధంగా పూర్తి చేస్తారు. వృత్తి, ఉద్యోగాల్లో రాణింపు, ఆరోగ్య సంతృప్తి పొందుతారు. ఆకస్మిక ప్రయాణం చేయాల్సి వస్తుంది.



**మీనం : పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి**

మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. మనస్థిమితం ఉండదు. రావలసిన ధనం అందక ఇబ్బందులెదుర్కుంటారు. కుటుంబ సమస్యలు చికాకుపరుస్తాయి. ప్రతి విషయంలోను ఓర్పుతో వ్యవహరించాలి. ఆది, సోమవారాల్లో పనులు మందకొడిగా సాగుతాయి. వ్యాపారాల్లో ఒడిదుడుకులను అధిగమిస్తారు. వ్యాపారాల విస్తరణలకు అనుకూలం కాదు. ప్రేమ వ్యవహారాలు వికటిస్తాయి.




## రమేశ్చంద్ర మహర్షి

బి.టెక్,

సెల్ : 92465 82255

ఫోన్ : 040-6522 5554


భూమి, నీరు, అగ్ని, వాయువు, ఆకాశం అనే పంచభూతాలూ, అహంకారం, బుద్ధి, ప్రకృతి, పంచ జ్ఞానేంద్రియాలూ, పంచ కర్మేంద్రియాలూ, మనసూ అనే పద కొండు ఇంద్రియాలూ, శబ్ద, రూప, స్పర్శ, రస గంధాలనే ఇంద్రియ విషయాలూ, కోరిక, ద్వేషం, తెలివి, సుఖం, దుఃఖం, ధైర్యం... వీటి వికారాలూ కలిసి ఏర్పడే క్షేత్రం... మనిషి! ఆ మనిషికి భవిష్యత్తనే దారి చూపే నేత్రం... జ్యోతిశ్శాస్త్రం!!

* * *

**కృతే కార్యే కిం ముహూర్త ప్రశ్నేన?**

పని ముగిసిన పిదప ముహూర్తమడ గడం, జరగకూడనిది జరిగిపోయాక పరి హారాలు పాటించడం వలన ఏంటి ప్రయోజనం?

భవిష్యత్ ముందే తెలిస్తే ముప్పు నుండి తప్పించుకోవడం లేదా తగ్గించుకో వడం సాధ్యమే!

**కాలః క్రీడతి గచ్ఛత్యాయుః**

కాలం ఆడుకుంటూ ఉంటుంది. ఆయువు గతించిపోతూ ఉంటుంది. రాబోయే మంచి చెడ్డలు తెలిస్తే ఉన్నంత లోనే ఉన్నతంగా జీవించగలుగుతాం!

**వయం భగవంతః స్యామ**

మనమందరమూ భాగ్యశాలురమవు దుముగాక!

* * *

పాఠకులు తమ భవిష్యత్తుకు సంబం ధించి ఏమైనా సందేహాలుంటే ఈ క్రింది వివరాలు రాసి పంపండి.

పేరు ............................

పుట్టిన తేదీ ............................

పుట్టిన సమయం ............................

పుట్టిన ఊరు (మండలం) ..................

ప్రశ్న ............................

**మీ ప్రశ్నలు పంపవలసిన చిరునామా**

**అదృష్ట రత్నజ్యోతి**

ఆంధ్రజ్యోతి దినపత్రిక

ప్లాట్ నెం.76, అశ్విని లే-అవుట్,

జూబ్లీహిల్స్, హైదరాబాద్-500 033

# అదృష్ట రత్నజ్యోతి

**జె.ఎస్., ఏలూరు**

**మా అమ్మాయి జన్మకుండలి సంపూర్ణంగా, నిర్మొహమాటంగా వివరించగలరు.**

మీ అమ్మాయి జన్మకుండలి ప్రకారం-

2003 జులై నుండి 2021 ఏప్రిల్ వరకూ రాహు దశ. 2021 ఏప్రిల్ నుండి 2037 జనవరి వరకూ గురు దశ. 2037 జనవరి నుండి 2055 అక్టోబర్ వరకూ శని దశ.

**కంట్రోలింగ్ ఫ్యాక్టర్స్ :** రాహువుకు బుధుడు. గురువుకు శని చంద్ర రవి రాహువులు. శనికి బుధ గురు శుక్ర చంద్రులు.

రాహు గురువులు కలిసినప్పుడు సాధారణంగా రాహు దశ బాగుంటుంది. గురు దశ యోగించదు. కానీ ఇక్కడ కంట్రోలింగ్ ఫ్యాక్టర్స్ కారణంగా గురు దశ ధనం, కెరీర్ ఈ రెండు కోణాల్లో అద్భుతంగా యోగిస్తుంది. రాహు దశ విచిత్రంగా నడుస్తుంది. అంతా అబద్ధాలతోనే నడిచిపోతుంది. కొంత ఆత్మ వంచన. సుఖ కారకుడూ, అధిపతి, మనోకారకుడూ కలిసి సుఖం పొందే ఇంట్లో ఉంటే సుఖానికి లోటుండదు. అయితే దీనికి తోడు గురు చండాల యోగం ఉండకూడదు. అది తిరిగి కుటుంబ స్థానంలో చోటుచేసుకోకూడదు. ఇలా జరిగితే అయినవాళ్ళని మోసం చేస్తూ, అబద్ధాలాడుతూ సుఖపడడం జరుగుతుంది.

అబద్ధం కొందరికి ఎలర్జీ! అబద్ధం కొందరికి ఎనర్జీ!! దురదృష్టమేంటంటే...

అసత్యం జనరంజనమ్!!!

ఈ ఒక్క కోణం పక్కన పెడితే మిగి లినదంతా బ్రహ్మాండం. గొప్ప తెలివి తేటలు. గొప్ప శక్తియుక్తులు. మహా పూర్వ పుణ్యం. సుఖపడడం కోసమే చేసిన పూర్వ పుణ్యం. అసాధారణమైన కెరీర్. గొప్ప ఆర్జన. ఎలా వచ్చిందనేది అనవసరం. ద్రవ్యేణ సర్వే వశాః డబ్బుకు లోకం దాసోహం కదా!



**విద్య :** ఎమ్.బి.ఎ.

**వృత్తి :** కెమికల్స్, మెడిసిన్స్, ఆయిల్స్, ఈ రంగాల్లో తిరుగులేని విధంగా పైకి రావడం జరుగుతుంది. 2011 మే నాటికి ఉద్యోగ రీత్యా మంచి స్థితిలో స్థిరపడతారు.

వృత్తి రీత్యా ఉన్నత స్థానానికి చేరుకునే పీరియడ్స్-

1. 2017 నవంబర్ నుండి 2018 అక్టోబర్ మధ్య. 2. 2020 మార్చ్ నుండి 2021 ఏప్రిల్ మధ్య. 3. 2023 మే నుండి 2025 నవంబర్ మధ్య. 4. 2031 ఆగస్ట్ నుండి 2032 జూన్ మధ్య. 5. 2033 అక్టోబర్ నుండి 2034 సెప్టెంబర్ మధ్య.

2037 అక్టోబర్ నుండి 2040 జనవరి మధ్య ఉద్యోగ విరమణ, భర్త చేసే వ్యాపారంలో పాలు పంచుకోవడం. అక్కడ తన దక్షతతో అందర్నీ నివ్వెరపోయేట్టు చేయగలగడం!

ఈ విన్నింగ్ స్ట్రీక్ 2055 వరకూ కొనసాగుతుంది.

**వివాహం :** 2012 ఏప్రిల్ 15 నుండి మే 31 మధ్య. 2018 మార్చ్ 5 నుండి ఏప్రిల్ 17 మధ్యా, 2036 ఆగస్ట్ 3 నుండి సెప్టెంబర్ 15 మధ్యా భర్తకి గండం ఉంటుంది. రవి గురు రాహువులకు గట్టి రెమిడీస్ పాటిస్తే సరిపోతుంది. ఏమీ కాదు!

**సంతానం :** సంఖ్య 1. చాలా ఎటాచ్‌మెంట్ ఉంటుంది. అమ్మాయి. వృద్ధిలోకి రావడం జరు గుతుంది. ఆమెకి జీవితంలో సుఖం, మనశ్శాంతి తప్ప అన్నీ ఉంటాయి. సుఖపడడం ఒక యోగం. అది వ్రాసిపెట్టి ఉండాలి. అదంతా మొత్తం తల్లికే వెళ్లిపోయిందాయె!

**స్థిరచరాస్తులు :** ఉంటాయి కానీ తన పేరు మీద ఏర్పడవు. ఏర్పడితే అమ్మకానికి వస్తాయి.

**విదేశయానం :** 1. 2018 అక్టోబర్ నుండి 2020 మార్చ్ మధ్య- ఉద్యోగ రీత్యా. 2. 2032 జూన్ నుండి 2033 అక్టోబర్ మధ్య- ఉద్యోగ రీత్యా.

**కోర్టు కేసులు :** ఉండవు. కానీ ఇరుక్కున్నంతగా, లీగల్ ప్రాబ్లమ్‌కి దారితీస్తుందేమో అన్నంతగా భయం కలిగే పీరియడ్స్-

1. 2013 నవంబర్ నుండి 2014 నవంబర్ మధ్య. 2. 2028 ఫిబ్రవరి నుండి 2029 జనవరి మధ్య. 3. 2042 ఆగస్ట్ నుండి 2043 అక్టోబర్ మధ్య.

ఈ మూడు పీరియడ్స్‌లో కూడా నిజంగా రావలసిన పెద్ద సమస్య, ఏ చిన్నపాటి యాక్సిడెంట్ రూపంలోనో పోతుంది. లగ్నాధిపతి బలం అటు వంటిది.

**స్పెక్యులేషన్ :** కూడదు. షేర్స్ కలిసి రాదు.

**అదృష్టరత్నం :** నీలం + వజ్రం.

**అదృష్ట దిక్కు :** వెస్ట్ ఫేసింగ్. ఈస్ట్ ఫేసింగ్ ఇంట్లో ఉంటే ఒకరి మీద పెత్తనం చేయాలన్న కాంక్ష పెరిగిపోతూ ఉంటుంది. నార్త్ ఫేసింగ్ ఇంట్లో అయితే ఒకటికి వంద అబద్ధాలుగా ఉంటుంది. సౌత్ ఫేసింగ్ అయితే సుఖమే సుఖం!

ఇది ఈ జాతకురాలి వరకూ మాత్రమే అని గ్రహించేది.

**ఏలినాటి శని :** మొదటి రెండున్నర సంవత్స రాలూ ఊహకందని ఆనందం. కుక్షిలో వైశాఖ మాసంలో ఎప్పుడైనా కురిసే వర్షంలాగా పాపభీతి కలుగుతుండడం. ఆఖరి రెండున్నర సంవత్సరాల్లో ఏదీ కలిసి రాకపోతుంటే కలిగే వేదన!

**శక్తి యుక్తులు :** కృతఘ్నే నాస్తి నిష్కృతిః

కృతజ్ఞత లేకపోవడం నిష్కృతి లేని పాపం. అయి తే దీని ప్రభావం వచ్చే జన్మలో తప్ప ఈ జన్మలో పడకపోవడం మరి అదృష్టమో దురదృష్టమో అర్థం కాదు.

ఎలా ఉన్నా, ఎన్ని తప్పులు చేసినా, ఓర్చు కుంటూ తనను తాను ఓదార్చుకుంటూ వెళ్ళే పరిస్థితి ఈ జన్మలో లేదు! అంటే 'కొన్నింటికి' ఫలితాలూ ప్రతిచర్యలూ ఈమె వచ్చే జన్మకు బదిలీ అవుతాయి.

"మన ఏవ మనుష్యాణాం కారణం బంధ మోక్షాయో:"

పుస్తక ప్రపంచంలో ఒక మహా ఆవిష్కారం **'అధినేత'**. 1992లో సంచలనం సృష్టించిన **రమేశ్చంద్ర మహర్షి** విరచిత **'అధినేత'** ఇప్పుడు ఎమెస్కో వారి ద్వారా మార్కెట్లోకి విడుదలయింది. ప్రతులకు : **92465 82255.** Advt



బొమ్మలు : అక్బర్

**"చీకట్లో కూర్చున్నావేం?" అంటూ లైట్ స్విచ్ వేసి గదిలోకొచ్చిన రేవంత్, ప్రవల్లిక మొహం చూడగానే, మళ్లీ ఏమైందోనన్న ఆదుర్దాతో, సోఫాలో ఆమె పక్కనే కూర్చొని తన చేతులు ఆమె భుజాల చుట్టూ వేసి దగ్గరకు తీసుకున్నాడు. కాసేపయ్యాక ప్రవల్లికే మాట్లాడింది.**

# ప్రవల్లిక నిర్ణయం

● యాజి

ఈ వారం కథ

"జెన్నీ అబార్షన్ చేయించుకుంటుందట!"

"అయ్యో! నెలక్రితమే కదా పాపం తన బాయ్‌ఫ్రెండ్‌తో బ్రేకప్ అయ్యింది.." సానుభూతిగా అన్నాడు రేవంత్.

"బ్రేకప్ కోసం కాదు రేవంత్, పాపం. నాలుగో నెల వచ్చాక తన కడుపులో పెరుగుతున్న ప్రాణాన్ని బ్రేకప్ సాకుతో అంతం చెయ్యాలనుకోవటం పాపం. ఒక వందమంది హంతకులని వదిలేసైనా ఒక అమాయకుడి ప్రాణం పోకుండా కాపాడు కుందాం అన్న సూత్రం పునాదిపై చట్టాలు నిర్మించుకున్న ఈ సమాజమే, ఏ పాపం చెయ్యని ఒక మూగప్రాణి ప్రాణాలు తియ్యడాన్ని చట్టబద్ధం చెయ్యటం మహాపాపం" ఆవేశంతో ఊగిపోతోంది ప్రవల్లిక. ఆ ఆవేశానికి నేపథ్యం తెలిసిన రేవంత్, ఏ భావావేశం లేకుండా నిశ్చలంగా వింటూ కూర్చున్నాడు.

●●●

ప్రవల్లిక, రేవంత్‌లు రెండేళ్లపాటు ప్రేమించుకుని, ఏ సినిమా కష్టాలూ పడకుండానే పెళ్లి చేసుకుని, చేతుల్లో రెండు హెచ్‌వన్లు, కళ్లల్లో బోలెడు ఆశలు పెట్టుకుని అమెరికాలోని చికాగోలో కాలిడి ఏడేళ్లు కావొస్తోంది. ప్రవల్లిక ఒక ఫైర్‌బ్రాండ్ పర్సనాలిటీ. ప్రతి అంశంపై నిశ్చితాభిప్రాయంతో పాటు, వాటికి గొంతునిచ్చే చక్కటి వాక్పటిమ ఆమె సొంతం.

"హ్యాపీ గో లక్కీ". అరుదుగా ఉండే విసే గుణం రేవంత్ నైజం కాబట్టి, ప్రత్యేక ప్రయాస లేకుండా, పరస్పరాకర్షణతో, పెద్దగా స్పర్థలు లేని సంసార చక్రం ఓ నాలుగేళ్లు తిప్పేసారు.

పిల్లల గురించి ఇరుపక్షాల పెద్దవాళ్ల నుంచీ వాకబు లెక్కువవటం ఒక కారణమైతే, మాతృత్వంతో స్త్రీత్వపు వృత్తాన్ని పూర్తిచేద్దామన్న తలపు ప్రవల్లికలో కూడా బలంగా ఉండడం వల్ల, నియంత్రణకు స్వస్తి చెప్పి కుటుంబాన్ని వృద్ధి చెయ్యటానికే నిర్ణయించుకున్నారు ఇద్దరూ.

మొదటి నాలుగునెలలు పీరియడ్ ఒక్క రోజు ఆలస్యమైనా, ఇంట్లోనే గర్భధారణ పరీక్ష చేసుకుని ఆ పరీక్షా పరికరంలో కనపడే రెండు నిలువుచారల కోసం క్షణమొక యుగంలా వేచిచూసి, చివరకు ఒక్క నిలువు చార చూసి నిరాశ చెందటంలో గడిచిపోయాయి.

వరుస వైఫల్యాలు ఎంతటి ఆశావాది స్థయిర్యాన్నైనా వణికిస్తాయి. ఒత్తిడి పెరిగి, తలచిన చెడే జరిగేటట్లుగా చేస్తాయి. వారి విషయంలో కూడా అదే జరిగింది. సహజంగా జరగాల్సిన ప్రక్రియ లోని ఆనందం నశించి ఉత్పాదకత భారం పెరిగిన యాంత్రిక సంసారం మరో పది నెలలు జరిపిన తరువాత, ప్రవల్లిక పరీక్ష చేయించుకుంటానని చెప్పింది. ఆ సూచనను గ్రహించి రేవంత్ కూడా పరీక్షకు సిద్ధపడ్డాడు. ఉత్తీర్ణుడయ్యాడు.

ప్రవల్లికలోనూ ఏ లోపాలూ గుర్తించలేకపోయారు డాక్టర్లు. ముప్పయిశాతం కేసుల్లో అసలు కారణాలే తెలియవని చెప్పారు. సహజపద్ధతిలో ఇంకొన్నాళ్ల ప్రయత్నించాక డాక్టర్ల సాయం తీసుకున్నారు. అప్పటికి ప్రవల్లికలో అనేక మార్పులొచ్చాయి. ఎవరు నెల తప్పిన వార్త విన్నా ఆమె బాధ రెట్టింపయ్యేది.

అప్పటి వరకూ జ్యోతిశ్శాస్త్రాలను, సంఖ్యా శాస్త్రాలను పిచ్చినమ్మకాలుగా కొట్టిపారేసుకుంటూ వచ్చిన ప్రవల్లిక, ఇప్పుడు తన జన్మ సమయాన్నీ, నక్షత్రాన్నీ వాళ్లమ్మనడిగి తెలుసుకుని 'మూడు' తనకచ్చొచ్చే సంఖ్య అని కనుక్కుంది. అది వారాంతం కాకపోయినా, మార్చి నెల ఇరవై ఒకటిన, అంతకు ముందు రెండుసార్లు విఫలమైన 'ఐ.వి.ఎఫ్' ట్రీట్మెంట్ కోసం ఏర్పాటుచేసాడు రేవంత్. ఇది జరిగి రెండు వారాలు కావస్తోంది.

●●●

"జెన్నీతో ఇదంతా అనలేదు కదా? అయినా తన కారణాలేవో కనుక్కున్నావా?" కన్నీటి భారం తగ్గి తేరుకున్నాక ప్రవల్లికను అడిగాడు రేవంత్.

"అంత సూటిగా కాదు కానీ నువ్వు చేస్తున్నది చాలా తప్పు అని చెప్పాను. తన చిరుద్యోగం ఇంటి బాడుగ, తిండి, బట్టలకే సరిపోక అవస్థ పడుతుంటే, మరో ప్రాణాన్ని పోషించలేనని లెక్కలు చెప్పింది. లెక్కలతో ప్రాణం ఖరీదు కడుతున్న ఆమెను చూసినప్పుడు నా ఆవేశాన్ని ఆపుకోలేకపోయాను. కాస్త తీవ్రంగానే ఆమె మీద ఫైర్ అయ్యాను. జెన్నీని అంత బేలగా ఎప్పుడూ చూడలేదు. ఏమీ మాట్లాడకుండా లేచి వెళ్లిపోయింది".

డాక్టర్ అపాయింట్‌మెంట్ సమయం దగ్గర పడుతూ ఉండటంతో ఇద్దరూ లేచి తయారయ్యి కార్లో బయల్దేరారు. "రుమక్ చలత్ రామచంద్ర బాజత్ పైంజనియా.." లత కోకిల స్వరం కారంతా వ్యాపించింది.

●●●

శీతాకాలం వెళ్లి వసంతం వచ్చింది. అప్పటివరకూ మంచుతో కప్పబడి, మట్టిలో ఒదిగిపోయి శక్తి నింపుకున్న ట్యూలిప్ విత్తనాలు ఆ భూమినే చీల్చుకుని ఆకాశంవైపు తమ అందాలని వెదజల్లాయి. ప్రవల్లిక అమ్మ ముహూర్తబలం అని మురిసిపోయింది. రేవంత్ అడుగులో ఠీవి అనాయాసంగా వచ్చి చేరింది.

డాక్టర్లు అన్ని రకాల స్క్రీనింగ్ టెస్టులు

చేసి బిడ్డ ఆరోగ్యాన్ని గురించి రిపోర్టులిస్తే, చైనీస్ క్యాలెండర్ చూసి అమ్మ మగబిడ్డ అని తేల్చేసి, మనవణ్ణి స్వాగతించటానికి అమెరికా వీసా ప్రయత్నాలు మొదలెట్టింది. అప్పటివరకూ అన్ని టెస్టులను మారు మాట్లాడకుండా చేయించుకున్న ప్రవల్లికని ఆమె డాక్టర్ 'డౌన్ సిండ్రోమ్' స్క్రీనింగ్ టెస్ట్ కూడా చేయించుకుంటావా అని అడిగింది. ఒకవేళ ఆ టెస్టులో సమస్య ఏమైనా కనపడితే కొన్ని క్లిష్టమైన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందని చెప్పింది.

ఎటువంటి చెడు ఆలోచనలు చేరకుండా మనసులో కట్టుకున్న గోడ వల్లనేమో ప్రవల్లిక దాని గురించి పెద్దగా పట్టించుకోలేదు. రేవంత్ మాత్రం పరీక్ష చేయించుకుంటే పోయేదేమీ లేదు కదా అని ఒక ఉచితసలహా పారెయ్యటంతో, ప్రవల్లిక దానికి సిద్ధపడింది.

●●●

క్రమం తప్పిన శీతలం వసంతంలోకి చొచ్చుకురావటం చికాగో వాసులకు అలవాటే. స్క్రీనింగ్ టెస్టు ఫలితాలు వచ్చాయి, కంగారు పడనవసరం లేదు కానీ ఒకసారి వచ్చి కలవమని డాక్టర్ నుంచి వాయిస్ మెయిల్ వచ్చింది.

అనేకమైన ప్రశ్నలు నింపుకున్న కళ్లతో చూస్తున్న ప్రవల్లికనీ, ఆందోళన అణచిపెట్టి క్యాజువల్‌గా కనబడటానికి కష్టపడుతున్న రేవంత్‌నీ ఉద్దేశించి డాక్టరమ్మ సూటిగా విషయంలోకి దూకింది.

స్క్రీనింగు ఫలితం ప్రకారం, ప్రవల్లికకు రెండు శాతం డౌన్‌సిండ్రోం అని, బిడ్డ పుట్టే అవకాశం ఉందనీ, ప్రవల్లిక వయసు దృష్ట్యా అది హైరిస్క్ అనీ చెప్పింది. రెండు అనేది పెద్దసంఖ్యగా కనబడకపోవటంతో, ప్రవల్లిక కొంత అయోమయంలో చూస్తూ కూర్చొంటే, రేవంత్ అసలా జబ్బేమిటీ, ఇప్పుడొచ్చిన చిక్కేమిటీ లాంటి ప్రశ్నలు సంధించాడు.

"మూడు, ఇరవై ఒకటి అనేవి డౌన్ సిండ్రోమ్‌కి సంబంధించిన ముఖ్యమైన సంఖ్యలు. బిడ్డ సెక్స్ తెలియజెప్పే xx లేక xy లను తప్పించి, మిగిలిన ఇరవై రెండు క్రోమోజోములకీ సాధారణంగా రెండు నకళ్లు ఉంటాయి. కానీ డౌన్ అనే శాస్త్రవేత్త మొదటిసారిగా కనుగొన్న దాని ప్రకారం, ఈ అవలక్షణం ఉన్న బిడ్డలలో, ఇరవై ఒకటో క్రోమోజోమ్ మాత్రం మూడు నకళ్లతో ఉంటుంది. సాధారణంగా వెయ్యిబిడ్డలలో ఒకరికి ఈ లక్షణాలు కనబడతాయి" అంటూ డాక్టర్ చెబుతున్న వివరాలు ఇంకా ఆకళించుకోలేని పరిస్థితిలో ఉన్నారు దంపతులు.

"దీనివల్ల బిడ్డ ప్రాణానికి హాని ఏమైనా ఉందా?" ముందు తేరుకున్న రేవంత్ అడిగాడు.

"లేదు. ఈ అవలక్షణం ఉన్న బిడ్డ అరవై ఏళ్ల దాకా బ్రతికే అవకాశాలు కూడా ఉన్నాయి. కానీ మెంటల్ ఏజ్ మాత్రం ఎనిమిది, తొమ్మిది సంవత్సరాలకు మించే అవకాశం లేదు. ఇమ్యూనిటీ తక్కువ ఉంటుంది కాబట్టి శారీరక రోగాలతో పాటు మానసిక వ్యాధులతో జీవితాంతం బాధ పడుతూనే ఉంటారు. బ్రతికినంత కాలం వారికి నిరంతరం మెడికల్ కేర్ అవసరం ఉంటుంది.

**అప్పటి వరకూ జ్యోతిశ్శాస్త్రాలను, సంఖ్యా శాస్త్రాలను పిచ్చినమ్మకాలుగా కొట్టిపారేసుకుంటూ వచ్చిన ప్రవల్లిక, ఇప్పుడు తన జన్మ సమయాన్నీ, నక్షత్రాన్నీ వాళ్లమ్మనడిగి తెలుసుకుని 'మూడు' తనకచ్చొచ్చే సంఖ్య అని కనుక్కుంది.**

మీకు ఇంటర్నెట్‌లో దీని గురించి కావలసినంత సమాచారం లభిస్తుంది. కానీ, మీ విషయంలో, ఇది కేవలం ప్రాథమిక పరీక్ష మాత్రమే. తొంభై ఎనిమిది శాతం మీకు ఆరోగ్యవంతమైన బిడ్డే పుట్టొచ్చు. అమ్నియోసెంటోసిస్ అనే పరీక్ష చేస్తే చాలావరకూ ఖచ్చితంగా తేల్చచ్చు. కానీ ఇప్పుడు చేస్తే అది ఇంకొక రెండు నెలల వరకూ చెయ్యలేము. బిడ్డ ప్రాణానికి ప్రమాదం. అసలు ఈ పరీక్ష చేయించుకోవాలా వద్దా అన్న విషయం కూడా మీరే నిర్ణయించుకోవాలి. ఇంకా సమయం ఉంది కాబట్టి ఆలోచించుకోండి" అంటూ ముగించింది డాక్టర్.

ప్రవల్లిక 'డౌన్ సిండ్రోమ్' గురించి పరిశోధన ప్రారంభించింది. సమాచారం లభించినంత సులభంగా సమాధానం మాత్రం దొరకలేదు. ఆ పరీక్ష విధానం ప్రకారం, అమ్నియాటిక్ సంచిలోకి ఒక సూదిని దింపి, కొంత ద్రవాన్ని బయటకు లాగి పరీక్షిస్తారు. కానీ ఆ పరీక్ష వల్లే బిడ్డకు హాని జరిగే అవకాశం ఉంది. అయితే ఆ అవకాశం చాలా తక్కువని, ఒకటి రెండు శాతం మించదని చాలా చోట్ల ఉంటే, ప్రతి 66 మంది డౌన్‌సిండ్రోమ్ బిడ్డలకి, 40 మంది ఆరోగ్యవంతమైన బిడ్డలు ఈ పరీక్ష వల్లే చనిపోతున్నారన్న సమాచారం కూడా దొరికింది.

అప్పటికే కడుపులో బిడ్డ కదలికలు తెలుస్తున్నాయి ప్రవల్లికకి. తనలో భాగమై పెరుగుతున్న ప్రాణంతో అనుబంధం రోజురోజుకీ బలపడుతున్న రోజుల్లోనే భవిష్యత్తు గురించిన భయాందోళనలూ పెరగసాగాయి. అమ్మతో ఆ మూడు, ఇరవై ఒకటి సంఖ్యలలోని 'ఐరనీ' గురించి చెప్పలేకపోయింది.

దాటవేస్తూ వచ్చిన ప్రశ్నని ఢీకొట్టాలని ఒక రాత్రి రేవంత్‌ని కూర్చోబెట్టి సూటిగా అడిగింది ప్రవల్లిక. "పరీక్ష చేయించుకోవాలా వద్దా? శాతాల లెక్కలతో ఫలితాలు చెప్పే ఈ పరీక్షల వల్ల మనకి ఒరిగేదేమిటి?"

"మనశ్శాంతి. గత నెలన్నరగా నువ్వు పడిన క్షోభ చాలు. ఆ టెస్ట్ ఏదో చేయించేసుకుని అంతా సవ్యంగా ఉందని తేల్చేసుకుంటే, మిగిలిన నాలుగైదు నెలలైనా ఆనందంగా గడపచ్చు"

"సవ్యంగా లేకపోతే?"

"ఆ వంతెనేదో అక్కడికెళ్లాక దాటచ్చు కదా? అయినా పాజిటివ్‌గా ఆలోచించాల్సిన సమయంలో......" కొంచెం చిరాకుగా సమాధానం చెప్పి పడుకున్నాడు రేవంత్.

●●●

పరీక్ష అయిన మూడురోజుల దాకా ఫలితాలు రావని చెప్పటంతో, ప్రవల్లిక మనసు మళ్లించటానికి చాలా కష్టపడ్డాడు రేవంత్. మొదటిరోజు ఒక కర్ణాటక సంగీత కచేరీకి వెళ్లారు ఇద్దరూ.



కార్యక్రమం ప్రారంభం కావడం కాస్త ఆలస్యమయ్యింది. అక్కడ అనుకోకుండా కలిసారు పట్టాభి వీళ్లకి. చాలా కలుపుగోలు మనిషి. యాభై ఏళ్లు ఉంటాయి. ఆయనే చొరవగా రేవంత్, ప్రవల్లికలను పలకరించాడు. అప్పుడప్పుడే కొద్దిగా బయటపడుతున్న ప్రవల్లికలోని మాతృత్వపు ఛాయలను గుర్తుపట్టి అభినం

దించాడు.

ఆయనలో ఆత్మీయత బలంగా కనపడిందేమో, ప్రవల్లిక కూడా అప్పుడే కలిసారన్న విషయం మర్చిపోయి ఆయనతో సంగీత చర్చలో పడిపోయింది.

ఇంతలో పట్టాభి భార్య అరుణ ఒక వీల్ ఛైర్‌ని తోసుకుంటూ రావటంతో వాళ్ల దృష్టి అటు మళ్లింది. "రేవతివల్ల రెస్ట్ రూంలో కొద్దిగా ఆలస్యం అయ్యింది" అంటూ అరుణ వచ్చి తనని తాను పరిచయం చేసుకుంది. నలభైల్లో ఉన్నా తరగని ముఖవర్చస్సు, ఒక్కసారన్నా తిరిగి చూడాలనిపించే చక్కని కనుముక్కు తీరు అరుణది.

కానీ రేవంత్, ప్రవల్లికల దృష్టి రేవతి మీద నిలిచిపోయింది. పదహారు, పదిహేడేళ్లు ఉంటాయేమో ఆమెకి. కాని ముఖాకృతిని బట్టి చెప్పచ్చు ఆమెలో ఏదో వైకల్యం ఉందని. ఏవో అర్థం కాని ధ్వనులను చేస్తూ ప్రవల్లిక వైపు చూసి ఒక నవ్వు నవ్వింది రేవతి.

ప్రవల్లిక హఠాత్తుగా మాటలు లేనిదై రేవతినే చూస్తూ నిలబడిపోయింది. పట్టాభి వాళ్ల ఇబ్బందిని గమనించి, "మా అమ్మాయే రేవతి. నాకు చిన్నప్పటినుంచి చాలా ఇష్టమైన రాగం. అందుకే తను పుట్టగానే అదే పేరు పెట్టా. తనకి చెల్లెళ్లు



పుడితే, ఆ రాగంలోని షడ్జమాన్ని పై స్థానానికి నెట్టి, వాళ్లకు శివరంజని, సునాదవినోదిని అని పెడదామనుకున్నా. అరుణకి, నాకు కూడా చిన్నపిల్లలంటే చాలా ఇష్టం. పై వాడు మా ఇష్టాన్ని గుర్తించి, రేవతిని ఇలా పంపించాడు. తన మానసిక వయస్సు అయిదారేళ్లకు మించదు ఎప్పటికీ. అందుకనే వేరే రాగాల జోలికి పోకుండా రేవతితోనే ఆగిపోయాం" అన్నాడు.

"రేవతికి కూడా సంగీతం అంటే చాలా ఇష్టం. ఇలాంటి కచేరీలకు అందుకే అప్పుడప్పుడూ తీసుకొస్తూ ఉంటాం" ఒక గుడ్డతో రేవతి తెరిచిన నోరు నుంచి కారుతున్న లాలాజలాన్ని తుడుస్తూ చెప్పింది అరుణ.

పట్టాభి, అరుణ స్నేహితులు మరికొందరు కూడా వచ్చి రేవతిని పలకరించారు. రేవంత్, ప్రవల్లికలలో ఎన్నో ఆలోచనలు. కచేరీ మొదలయ్యింది.

ప్రోగ్రాం అయిన తరువాత, రేవతిని వీల్‌చైర్‌తో సహా వ్యాన్‌లో ఎక్కించి, శెలవు తీసుకునే ముందు, రేవంత్, పట్టాభిలు ఫోన్‌నంబర్లు మార్చుకున్నారు. ఇంటికి వెళ్లే దోవలో, కాసేపు మౌనం తరువాత "పట్టాభి, అరుణలను చూస్తుంటే దుఃఖించటానికి, దిగులు పడటానికి కారణాలు ఉన్నప్పటికీ, ఆనందంగా ఉండాలంటే అలా ఉండాలన్న నిశ్చయమొక్కటే చాలేమో అనిపిస్తోంది కదా?" సమాధానం కోసం ఎదురు చూడకుండా ప్రశ్నించింది ప్రవల్లిక. ఏదో తెలియని ఒక పాజిటివ్ ఎనర్జీతో ఇంటికి చేరారిద్దరూ.

"డోర్ కౌంటీ కెళ్దామా? ఒక రెండ్రోజులు శెలవు తీసుకుని, వీకెండ్‌తో కలుపుకుని, నాలుగురోజులు ఈ వాతావరణానికి దూరంగా...ఎంజాయ్ చేసొద్దాం" అంటూ కదిపాడు రేవంత్. ప్రవలిక ఊకొట్టటంతో అక్కడ కాటేజ్ బుక్ చేసే పన్లో పడిపోయాడు రేవంత్.

రెండో రోజు ఇంటిపక్కనే ఉన్న పార్క్‌లో వాకింగ్‌కి వెళ్లారు. మాటల్లో పడి చాలాసేపు అక్కడే రౌండ్లు కొడుతూ గడిపారు. వెలుగు దాదాపు హరించిపోతున్న వేళలో, వాళ్లకి దూరంగా ఒక నిండు గర్భిణి వారివైపే నడుస్తూ కనపడింది. బాగా దగ్గరకు వచ్చాక, ఆవిడే "హాయ్ ప్రవల్లికా!" అంటూ పలకరించింది.

అంత దగ్గరగా వచ్చాక గానీ ప్రవల్లిక గుర్తుపట్టలేదు తను జెన్నీ అని. జెన్నీని ఆ స్థితిలో చూసి చాలా ఆనందించి ఒక హగ్ ఇచ్చి రేవంత్‌కి పరిచయం చేసింది.

జెన్నీ కూడా ఎన్నో రోజుల తరువాత కలిసిన ఆనందంతో, అన్నాళ్లుగా చెప్పే అవకాశం లేక దాచుకున్న విషయాలు చెప్పసాగింది.

"ప్రవల్లికా నీకు చాలా రుణపడిఉన్నాను. నా బాయ్‌ఫ్రెండ్‌తో కొట్లాటలు, నా ఆర్థిక ఇబ్బందుల ఆలోచనల్లో మునిగిపోయి, నేను ఎంత స్వార్థంతో ఆలోచిస్తున్నానో నువ్వు హెచ్చరించే దాకా నాకు తెలియలేదు. మొదట నీపై కోపం, నా స్థితిపై ఏడుపు వచ్చాయి. నెమ్మదించిన తరువాత నువ్వు చెప్పిన మాటలే సరైనవి, నా సంపాదన లెక్కల్ని బట్టి నా బిడ్డ జీవించాలా వద్దా అనే నిర్ణయం తీసుకునే హక్కు నాకు లేదని అనిపించింది. వచ్చే వారం నాకు అమ్మాయి పుట్టబోతోంది. నేను ఇంత ఆనందంగా ఇంతకు మునుపెన్నడూ లేను...అంతా నీ వల్లే!"

అది విన్న ప్రవల్లిక కళ్లల్లో ఆనందంతో కూడిన తడిచేరితే, తన భార్యపై కించిత్ గర్వం రేవంత్ ఛాతిలో పొంగింది. తమ విశేషాన్ని కూడా జెన్నీతో పంచుకుని, మరింతగా ఆనందించి, వీడ్కోలు తీసుకు

**"లేదు. ఈ అవలక్షణం ఉన్న బిడ్డ అరవై ఏళ్ల దాకా బ్రతికే అవకాశాలు కూడా ఉన్నాయి. కానీ మెంటల్ ఏజ్ మాత్రం ఎనిమిది, తొమ్మిది సంవత్సరాలకు మించే అవకాశం లేదు. ఇమ్యూనిటీ తక్కువ ఉంటుంది కాబట్టి శారీరక రోగాలతో పాటు మానసిక వ్యాధులతో జీవితాంతం బాధ పడుతూనే ఉంటారు. బ్రతికినంత కాలం వారికి నిరంతరం మెడికల్ కేర్ అవసరం ఉంటుంది.**

న్నారు.

"ఇక పరీక్ష ఫలితం గురించి దిగులుపడను...నువ్వు రేపు ఆఫీస్‌కి నిశ్చింతగా వెళ్లు రేవంత్" ఆ రాత్రి పడుకోబోయే ముందు చెప్పింది ప్రవల్లిక.

•••

మర్నాడు ఫలితం వచ్చింది. పాజిటివ్. పాజిటివ్‌గా డౌన్‌సిండ్రోమ్ ఉన్న బేబీనే. డాక్టర్ అప్పటికే సిద్ధం చేసి ఉంచిన కౌన్సెలర్ వారికి ఉన్న ఆప్షన్స్ విశదీకరించాడు. ఈ పరిస్థితిలో తొంభై తొమ్మిది శాతంమంది ప్రెగ్నెన్సీని అబార్ట్ చేయించుకుంటారు అయితే బిడ్డని కనాలనుకుంటే కూడా పూర్తి సహాయం లభిస్తుంది, అది పూర్తిగా వారి నిర్ణయం అని చెప్పాడు. ఒక వేళ అబార్షన్ చేయించుకోవాలంటే అప్పటికప్పుడు దొరకటం కష్టమవ్వచ్చని చెప్పి డాక్టర్ ముందు జాగ్రత్తగా రెండు రోజుల తరువాత వారికి కుక్ కౌంటీ హాస్పిటల్లో అపాయింట్‌మెంట్ ఇచ్చాడు.

అంతా ఒక కలలా అనిపిస్తోంది రేవంత్, ప్రవల్లికలకి. అన్నిటికీ తలాడిస్తున్నా, ఏమీ ఆలోచించలేని ఒక శూన్యస్థితి. అలాగే మౌనంగా ఇంటికి చేరారు.

ఇక పగలు రాదేమో అనిపించిన రాత్రి అది, ఇద్దరికి కూడా.

అంధకారాన్ని తరిమేసే తొలికిరణాలు తాకగానే ఒక నిర్ణయానికి వచ్చినట్లుగా

లేచి కూర్చొంది ప్రవల్లిక. "మనం ముందు అనుకున్నట్టుగానే రెండు రోజుల్లో డోర్ కౌంటీ వెళ్తున్నాం. నువ్వు శెలవు పెట్టు" ఆజ్ఞాపించింది ప్రవల్లిక. బదులివ్వలేదు రేవంత్.

•••

నిర్ణయం తీసుకున్న తరువాత ప్రశాంతత వస్తుందనుకున్న అంచనా కూడా దెబ్బతింది. పర్యవసానం గురించి చర్చించ చకుండా తీసుకున్న ఏకపక్ష నిర్ణయభారం ప్రవల్లికను కృంగతీస్తోంది. రేవంత్ పట్టాభిగారితో ఒకసారి మాట్లాడుదాం అన గానే, వెంటనే ఒప్పుకుంది. పట్టాభిగారికి కాల్ చేసి పరిస్థితిని వివరించగానే, ఆయ న అది ఫోన్లో మాట్లాడే విషయం కాదు, తమ ఇంటికి రమ్మని ఆహ్వానించాడు.

ఒక అరగంటలో వారి ఇంటికి చేరుకున్నారు ఇద్దరూ.

తలుపు తీసిన అరుణని చూసి క్షణ కాలం ఆశ్చర్యపోయారు ఇద్దరూ. ఏ మేకప్ లేకుండా ఉన్న ఆమె ముఖంలో ముందు కనపడిన వర్ఛస్సు లేదు. పట్టాభి కూడా వచ్చి వీళ్లని ఆహ్వానించి లోపలికి తీసుకెళ్లాడు. కుశలప్రశ్నలు అయిన తరువాత ఆయనే విషయం కదిపాడు.

"ఏం చేద్దామనుకుంటున్నారు మీరు?"

"డౌన్ సిండ్రోమ్ ఉన్నా లేకున్నా, నా బిడ్డని వదులుకోను" తడుముకోకుండా జవాబిచ్చింది ప్రవల్లిక.

"అన్నీ ఆలోచించావా?" అడిగింది అరుణ.

"అన్నీ.. అంటే చెప్పలేను. కానీ నా బిడ్డ ఎలా ఉన్నా నేను చూసుకుంటాను, ఆనందంగా ఉంటాను. ఈ ధైర్యం కూడా రేవతిని, మిమ్మల్నీ చూసాక కలిగింది".

"మా టైంలో ఇటువంటి పరీక్ష లేదే అని ఈ రోజుకీ బాధపడుతూ ఉంటాను నేను" అనుకోని విధంగా స్పందించాడు పట్టాభి.

"రేవతి పుట్టుకతో ఒక కొత్త జీవితాన్ని ఆశించాం... కానీ జీవితాంతం మరో కొత్త లేకుండా జీవించటాన్ని కాదు. రేవతిని చూస్తే ఈ రోజుకీ నాకు కలిగేది బాధే. మేమేం తప్పు చేసాం అని మొదట్లో పిచ్చిగా ప్రశ్నించుకునేవాళ్లం. చుట్టుపక్కల వాళ్లనుంచి దానికి లభించిన సమాధానం "మేమో లేక రేవతో చేసిన పూర్వ జన్మ పాపం...". అది మమ్మల్ని ఏ మాత్రం సమాధానపర్చలేదు సరి కదా, అలా అనేవారి మీద ద్వేషాన్ని పెంచింది.

ఎవ్వరితో కలిసేవాళ్లం కాదు. ఇంత మంది స్నేహితులు చుట్టూ ఉండి కూడా ఒంటరివాళ్లమైపోయాం. చివరికి అందరి లాగానే హాయిగా ఉండే హక్కు మాకూ ఉంది అని మాకు మేము సర్దిచెప్పుకోవటానికి చాలా ఏళ్లు పట్టింది. కానీ అది కూడా సహజం కాదు. నిరంతరం ఉండే



దుఃఖానికి చేసే ఈ ఎదురీతలో అలసిపోయి మానసికంగా ఎంతో ముసలాళ్లయిపోయాం.

రేవతిపై మేము చూపించే శ్రద్ధకీ, కురిపించే అనురాగానికీ మమ్మల్ని పొగిడేవాళ్లు పెరిగారు కానీ, ఒక రోజన్నా ఎవరి దగ్గరైనా వదిలి వెళ్దామంటే, చూసుకునేందుకు మాత్రం ముందుకు వచ్చిన వాళ్లు లేరు.

మాకున్న అతి పెద్ద భయం ఏంటో తెలుసా? రేవతి మా కంటే ఎక్కువకాలం బ్రతుకుతుందేమోనని..." ఆ పైన మాటలు పెగల్లేదు పట్టాభికి.

"కాబట్టి మీరు మమ్మల్ని చూసి స్ఫూర్తి పొంది నిర్ణయం తీసుకోవద్దు. బాగా ఆలోచించుకోండి" అంటూ ముగించింది అరుణ. కొంతసేపు నిశ్శబ్దం రాజ్యమేలిన తరువాత శెలవు తీసుకుని, ఇంటికి చేరారు ప్రవల్లిక, రేవంత్‌లు.

•••

"మనకింకా అయిదారేళ్ల సమయం ఉంది. ఇప్పుడు ఈ బిడ్డ వద్దనుకున్నా మరోసారి ప్రయత్నించవచ్చు. దీని

**"మా అమ్మాయే రేవతి. నాకు చిన్నప్పటినుంచి చాలా ఇష్టమైన రాగం. అందుకే తను పుట్టగానే అదే పేరు పెట్టా. తనకి చెల్లెళ్లు పుడితే, ఆ రాగంలోని షడ్జమాన్ని పై స్థానానికి నెట్టి, వాళ్లకు శివరంజని, సునాదవినోదిని అని పెడదామనుకున్నా..."**

గురించి అంత ఎక్కువగా ఆలోచించొద్దు" పక్కనే పడుకున్న ప్రవల్లికతో అన్నాడు రేవంత్.

"అంత సులువా రేవంత్? ఈ బిడ్డ ఆరోగ్యం బాగోలేదు కాబట్టి భూమ్మీదకి రావటానికి వీల్లేదు అని ఈ లోక ద్వారపాలకుల్లాగా ప్రవర్తించే హక్కు మనకెవరిచ్చారు? ఆర్థిక ఇబ్బందులవల్ల బిడ్డ వద్దనుకున్న జెన్నీకి, ఆరోగ్యం బాగుండదేమో అని అనుమానిస్తూ వద్దనుకుంటున్న మనకూ తేడా ఏముంది?"

"అదీ, ఇదీ ఒకటే ఎలా అవుతుంది."

"ఎవరు గీస్తారు రేవంత్ ఆ రేఖని? ఆరోగ్యం సాకుతో మనం, ఆర్థికనెపంతో జెన్నీ, ఆడపిల్లేమో అన్న భయంతో మన దేశంలో ఎంతోమంది... కారణాలు ఏమైతేనేం? అందరం హంతకులమే కదా?"

"ఒక్కోసారి నీ మేధస్సే నీ శత్రువై నిన్ను చిత్రవధ చేస్తుంది. నేను చెప్పేదేం లేదు ఇక. మన సూట్‌కేస్ సిద్ధంగా ఉంది. వెకేషన్‌కి డోర్ కౌంటీ కెళ్లాలో, లేక కుక్ కౌంటీ హాస్పిటల్ కెళ్లాలో రేపు ఉదయాని కల్లా నువ్వే తేల్చుకో " అని చెప్పి కళ్లు మూసుకున్నాడు రేవంత్.

•••

"కారు కీస్ నాకివ్వు" అడిగింది ప్రవల్లిక.

"ఈ పరిస్థితిలో...అవసరమా?"

"ప్లీజ్ రేవంత్... ఈ రోజు మాత్రం నేనే డ్రైవ్ చేస్తాను. అడ్డు చెప్పొద్దు".

"ఒకే జి.పి.ఎస్ పెట్టనా?"

"గమ్యం తెలిస్తేనే కదా ఏ జి.పి.ఎస్ అయినా దోవ చెప్పగలిగేది?"

ఓడిపోయిన వాడిలాగా చేతుల్ని గాల్లో ఎగరేసి ప్యాసింజర్ సీట్లో కూర్చుండిపోయాడు రేవంత్.

కారు వేగం అందుకుంది. రేవంత్ ఆలోచనలు అంతకంటే వేగంగా పరిగెడుతున్నాయి. విండోలోంచి మేపుల్ చెట్ల ఆకులు పచ్చగా కనపడుతున్నాయి.

"ఎంతసేపు అలా మౌనంగా ఉంటావు? ఏమాలోచిస్తున్నావు ప్రవల్లికా?"

"రాత్రి ఏదో మేధస్సు, ఆలోచనలు అన్నావు చూడు, అన్నీ ఉన్నా నేనెంత సగటు మనిషినా అని".

"ఏమంటున్నావో అర్థం కావట్లే..."

ఎదురుగా రక్తమోడుతున్న రంగులోకి లైటు మారటంతో కారు ఆగింది. యుగాలుగా అనిపించిన కొద్ది క్షణాల తర్వాత మళ్లీ కదిలింది. ఎంత ఉన్నతమైనదైనా స్వానుభవంలోకి వచ్చేసరికి పలచబడే సిద్ధాంతంలా మలుపు తిరిగింది రోడ్డు. రోడ్డు పక్కన కనపడే సైన్‌బోర్డును గమనించాడు రేవంత్. కుక్ కౌంటీ హాస్పిటల్ అని ఉంది.

...............................

రచయిత మెయిల్ : syaji0@gmail.com

# కొత్త పుస్తకాలు

## కాలంతో పాటు ... కదిలిన కలం

అర్ధ శతాబ్ది క్రితం ప్రారంభించి ఇప్పటికీ కథలు, నవలలు రాస్తున్న అతి కొద్ది మంది రచయిత్రుల్లో పోల్కంపల్లి శాంతాదేవి ఒకరు. 60, 70 దశకాల్లో పాఠకులకు బాగా సుపరిచితమైన కలం ఆమెది. 70 పై చిలుకు కథలే కాదు వాటికి సమాన సంఖ్యలో నవలలు కూడా రాయడం విశేషం. గతంలో 'మరణం అంచున మందహాసం', ' గుర్తుకొస్తున్నాయి' పేర్లతో రెండు కథాసంపుటాలు వెలువరించి, ఇప్పుడు 'ఇంతకు ఇంతే!'ని మూడో సంపుటిగా తీసుకొచ్చారు.




ఇందులోని 13 కథలూ ఏ ఒక్క దశాబ్ద కాలానికో సంబంధించినవి కావు. దాదాపు 45 సంవత్సరాల (1965 - 2010) మధ్యలో రాసినవి కావడం వలన, ఐదు దశాబ్దాలలో కథల్లో వచ్చిన మార్పుల్ని ఈ సంపుటి ద్వారా అర్థం చేసుకోవచ్చు. కాలంతోపాటు అప్పటి పరిస్థితులకు అనుగుణంగా కథల ఇతివృత్తాలను ఎంచుకున్నారామె. ఈ తేడాని 65, 66ల్లో రాసిన 'విశ్వేశ్వరి', 'ఋణానుబంధురూపేణా' కథలకీ ఈ మధ్య రాసిన 'గుర్తింపు', 'ఏం మనుషులో!' కథలకీ మధ్య గమనించవచ్చు. మిగతా కథల్లోనూ కాలానుగుణంగా వచ్చిన భావ పురోగతిని గమనించవచ్చు.

**ఇంతకు ఇంతే!** (కథలు), **పోల్కంపల్లి శాంతాదేవి.**
**పేజీలు :** 201, **వెల :** రూ. 150, **ప్రతులకు :** 94903 02404

---

## గుమ్మడి స్మృతిలో...




37 ఏళ్లుగా సాహిత్య, సంగీత, నృత్య, నాటక కార్యక్రమాలను నిర్వహిస్తున్న సాంస్కృతిక సంస్థ 'కిన్నెర' గుమ్మడికి నివాళిగా తెచ్చిన పుస్తకం ఇది. ఆయన నటించిన వందలాది చిత్రాల్లోంచి అర్ధాంగి, నమ్మినబంటు, రాజమకుటం, భీష్మ, మహామంత్రి తిమ్మరుసు, దానవీర శూరకర్ణ వంటి 9 చిత్రాలను 'నవరత్నాలు'గా ఎంచి, ఆయా సినిమాల్లో గుమ్మడి ధరించిన పాత్రల స్వభావాన్ని వివరించారు. ఆయన కుమార్తెల్లో ఒకరైన శారదతో పాటు సినారె, జమున, అక్కినేని, మిక్కిలినేని, తమ్మారెడ్డి కృష్ణమూర్తి లాంటి ప్రముఖులు గుమ్మడితో తమకున్న అనుబంధాన్ని నెమరువేసుకున్నారు. ఆయన నటించిన చిత్రాల జాబితాను అకారాది క్రమంలో ఇస్తూ, ఆయన నటించిన చిత్రాల్లోని అపురూపమైన స్టిల్స్‌ను అందించారు. తక్కువ పేజీల్లో గుమ్మడి గురించి ఎక్కువ సమాచారం తెలుసుకోగలుగుతాం.

**తెలుగువారి గుండెల్లో గుమ్మడి,** మద్దాళి రఘురామ్
**పేజీలు :** 112, **వెల :** రూ. 100, **ప్రతులకు :** ప్రముఖ పుస్తక కేంద్రాలు

## ఆకాశవాణి గురించి ఎన్నో...




టీవీ ఛానళ్ల సునామీ తాకిడికి రెపరెపలాడుతోన్న నేటి ఆకాశవాణి అలనాటి వైభవాన్ని కళ్లముందుంచే గ్రంథమిది. ఆకాశవాణిలో ప్రొడ్యూసర్‌గా చేరి, దూరదర్శన్‌లో అడిషనల్ డైరెక్టరుగా పదవీ విరమణ చేసిన రేవూరు అనంతపద్మనాభరావు వినిపించిన ఆకాశవాణి అంతరంగ తరంగాలివి. ప్రసారభారతితో తనకున్న 30 ఏళ్ల పరిచయంతో ఆయన ఎన్నో ఆసక్తికరమైన విషయాలను వివరణాత్మకంగా తెలిపారు. తాను పనిచేసిన 1975 - 2005 మధ్యకాలంలో జరిగిన విషయాలే కాకుండా ఆకాశవాణి పుట్టుకనుండి వచ్చిన మార్పులను సేకరించడం అభినందనీయం. కొత్తగా రేడియో గురించి తెలుసుకోగోరే వారికి, ఈనాటికీ రేడియోని ప్రేమించే శ్రోతలకీ ఉపయుక్తమైన ఈ పుస్తకం ఇప్పటి విద్యార్థులకు పాఠ్యాంశంగా చేర్చదగింది కూడా.

**- గొరుసు**

**అలనాటి ఆకాశవాణి,** డా. ఆర్. అనంతపద్మనాభరావు
**పేజీలు :** 200, **వెల :** రూ. 180, **ప్రతులకు :** 98665 86805

## ఉత్సవ వైభవం

అనేక విశిష్ట కోణాలతో శ్రీవారి ఉత్సవాల్ని దర్శించి రూపొందించిన ప్రశస్త రచన ఇది. ఈ పుస్తకంలో ప్రాచీన తెలుగు, తమిళ వాఙ్మయాలలో శ్రీవెంకటాచల మహాత్మ్యం, తిరుమల - ఏడుకొండలు, యుగభేదాల్లో తిరుమల పేర్లు, శ్రీమహావిష్ణువు వేంకటాచలానికి రావడం, ఉత్సవ భేదాలు, నిత్యోత్సవ విశేషాలు, నవసంఖ్యా విశిష్టత, పురాణాల్లో, శాసనాల్లో బ్రహ్మోత్సవాలు .. వీటన్నిటినీ సప్రా




మాణికంగా వర్గీకరించి వివరించడం జరిగింది. రెండో భాగమంతా శ్రీవారి బ్రహ్మోత్సవాలలో జరిగే వాహనసేవల విశేషాలు కన్నులగట్టినట్లుగా అక్షరీకరించబడ్డాయి.

అన్ని కైంకర్యాలకు సంబంధించిన వర్ణచిత్రాలు నాణ్యమైన ఆర్ట్ పేపరుపై ముద్రించారు. వ్యావహారిక శైలిలో సామాన్య పాఠకుల్ని సైతం ఆకర్షించేలా వెలువడిన ఈ గ్రంథాన్ని చదివినప్పుడు శ్రీవారి సన్నిధిలో ఉన్న అనుభూతి పొందుతాం.

**- డా. పమిడికాల్వ చెంచుసుబ్బయ్య**

**శ్రీవారి బ్రహోత్సవ వైభవం**
డా. కంపల్లె రవిచంద్రన్
**పేజీలు:** 320, **వెల:** రూ. 500
**ప్రతులకు :** 098487 20478
98665 79531

# మిక్చర్ పొట్లం

బొమ్మలు: ఎస్.రాజశేఖర్ రెడ్డి

## ‘ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్’ అనగానేమి?



అప్పారావుకి దారిలో వంద రూపాయలు దొరికాయి. ఆ వందతో హోటల్లోకి దూరి కడుపునిండా తిన్నాడు. బిల్ మూడు వందలయ్యింది. బిల్ కట్టలేదని హోటల్ మేనేజరు అప్పారావుని పోలీసులకి అప్పగించాడు. పోలీసులకి ఆ వంద ఇచ్చేసి ఇంటికి వెళ్లిపోయాడు అప్పారావు.

## తర్కపోతు



“ఒకే టీచర్ అన్ని సబ్జెక్టులనూ చెప్పగలడంటారా?” అడిగాడు చింటూ.

“నెవ్వర్ ... సందేహం ఎందుకొచ్చింది?” ప్రశ్నించింది టీచర్ సుహాసిని.

“మరి ఒక స్టూడెంట్ సబ్జెక్ట్సన్నీ చదవగలడని మీరెలా ఊహించుకున్నారు మరి?” నిలదీశాడు చింటూ.

## తండ్రీకొడుకుల సవాల్



“ఉద్యోగం సంపాదించుకునే వరకు నీవు నా ఇంటి గుమ్మం తొక్కితే ఒట్టే” కోపంగా అరిచాడు తండ్రి.

“నాకు ఉద్యోగం దొరికాక ఈ ఇంటి గుమ్మం తొక్కితే ఒట్టే” శపథం చేశాడు పుత్రరత్నం.

## హౌస్‌ఫుల్



“మన పెళ్లి గురించి ఏమైనా ఆలోచించావా రమేష్?”

“ఈ జన్మలో అది సాధ్యం కాదు సుమా”

“అదేంటి?”

“అవును. కిందటి జన్మలో మాటిచ్చిన రమని ఈ జన్మలో చేసుకోబోతున్నాను”

## జీవితం, ఒక సినిమా టైటిల్



కాలేజీ - బొమ్మరిల్లు, స్టూడెంట్ - సైనికుడు, క్లాస్ - అప్పుడప్పుడు, ఎగ్జామ్ - అనుకోకుండా ఒకరోజు, క్వశ్చన్ పేపర్ - అపరిచితుడు, మేథమెటిక్స్ - ఘర్షణ, కాపీ - ఒకరికొకరు, స్లిప్ - ఆపద్బాంధవుడు, రిజల్ట్స్ - అదృష్టం, పాస్ - స్టూడెంట్ నెం.1, ఫెయిల్ - అంతులేని కథ, సప్లిమెంటరీ - నువ్వొస్తానంటే నేనొద్దంటానా?, ఫస్ట్ ఇయర్ - బుద్ధిమంతుడు, సెకండియర్ - కంత్రి, థర్డ్ ఇయర్ - పోకిరి, ఫోర్త్ ఇయర్ - దేశముదురు, మార్కులు ఎన్ని - ఆ ఒక్కటీ అడక్కు.

## మాలోకం



“విండో కర్టెన్లకు సరిపడా గుడ్డ ఇవ్వండి” అడిగాడు రామ్‌సింగ్

“సైజు చెప్పండి” విసుక్కున్నాడు సేల్స్‌మాన్.

“పొడవు 15 అంగుళాలు, అడ్డం 20 అంగుళాలు.”

“అంత చిన్న విండోలా?”

“అవును ... కంప్యూటర్ విండోస్” చెప్పాడు రామ్‌సింగ్.

## సూక్తిముక్తావళి



‘జీవితంలో ధనం నష్టపోతే కొంత కోల్పోయినట్టు. కానీ, వ్యక్తిత్వం కోల్పోతే సర్వస్వం పోగొట్టుకున్నట్టు’

- స్వామి వివేకానంద

## ఛాయా ‘చిత్రం’

### మోడ్రన్ హెయిర్ స్టయిల్



# సినిమా పజిల్

నిర్వహణ : **యజ్ఞమూర్తి**

## అడ్డం

1. మహేశ్, తమన్నా జంటగా నటించిన చిత్రం (3)
5. తాతినేని ప్రకాశరావు దర్శకత్వంలో కృష్ణ, విజయనిర్మల జంటగా నటించిన చిత్రం (5)
6. 'ఎర్ర మందారం'లో రాజేంద్రప్రసాద్ జోడీ (3)
9. మాధవి నాయికగా నటించిన 'ఏది ధర్మం ఏది న్యాయం?' దర్శకుడు (2)
10. 'నేను నా రాక్షసి'లో రానా జోడీ (4)
11. ఆర్. నారాయణమూర్తి హీరోగా ఎ. సంజీవి డైరెక్ట్ చేసిన సినిమా అటు ఇటయ్యింది (4)

## నిలువు

1. 'మురళీకృష్ణ'లోని 'అనుకొన్నామని జరుగవు అన్నీ/ అనుకోలేదని ఆగవు కొన్ని...' పాట రచయిత (3)
2. సినారె రచించిన 'పావురమా ముద్దు పావురమా' పాట ఉన్న ఈ శోభన్‌బాబు చిత్రం తారుమారైంది (4)
3. రాజశేఖర్, శోభన జంటగా నటించిన చిత్రం (4)
4. ఎన్టీ రామారావు, జయప్రద జంటగా బి.వి. ప్రసాద్ డైరెక్ట్ చేసిన చిత్రం (5)
7. మణిరత్నం 'సఖి' హీరోయిన్ ఒకప్పటి బాలనటి (3)
8. 'రండీ కదిలిరండీ, రండీ కలిసిరండీ...' అనే శ్రీశ్రీ పాట ఉన్న చిత్రం (3)
9. శోభన్‌బాబు, జయప్రద జంటగా నటించిన సినిమా 'చేసిన...' (3)

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 1 | | 2 | ● | 3 | ● | 4 |
| | ● | 5 | | | | |
| 6 | | | ● | | ● | |
| ● | ● | | ● | | ● | |
| ● | 7 | ● | 8 | ● | 9 | |
| 10 | | | | ● | | ● |
| ● | | ● | 11 | | | |

### గత వారం జవాబులు

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 1 అ | ను | క్ష | ణం | ● | ● | 2 చి |
| న్న | ● | ● | ● | 3 ఈ | త | రం |
| 4 పూ | ల | 5 రం | గ | డు | ● | జీ |
| ర్ణ | ● | గ | ● | జో | ● | వి |
| ● | 6 అ | మ్మ | 7 కొ | డు | 8 కు | ● |
| ● | బ్బా | ● | మ | ● | యి | ● |
| 9 టా | స్ | ● | రం | ● | 10 లీ | ల |

# అంకెళి

నిర్వహణ : **పి. రాఘవరెడ్డి**

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 3 | | | 5 | | 7 | | | 6 |
| | 8 | | | 9 | | | 3 | |
| 5 | | 6 | | | | 7 | | 9 |
| 2 | 5 | | 7 | | | | 9 | |
| | | | 6 | | 9 | | | |
| | 6 | | | | 4 | | 7 | 8 |
| 8 | | 1 | | | | 9 | | 4 |
| | 4 | | | 8 | | | 2 | |
| 9 | | | 4 | | 2 | | | 1 |

**అడ్డం, నిలువులోనే కాకుండా బాక్సులో, క్రాస్‌లో కూడా 1 నుండి 9 అంకెలు ఒకసారే వచ్చేలా నింపాలి. దాదాపు సుడోకు లాంటిదే. కాని రెండు క్రాస్‌లలో కూడా రావడం ఇందులో అదనం.**

### గత వారం జవాబులు

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 6 | 4 | 8 | 3 | 5 | 1 | 7 | 9 | 2 |
| 5 | 9 | 1 | 7 | 4 | 2 | 8 | 6 | 3 |
| 3 | 7 | 2 | 9 | 8 | 6 | 1 | 5 | 4 |
| 8 | 3 | 5 | 1 | 7 | 9 | 2 | 4 | 6 |
| 1 | 6 | 9 | 2 | 3 | 4 | 5 | 7 | 8 |
| 7 | 2 | 4 | 8 | 6 | 5 | 3 | 1 | 9 |
| 9 | 8 | 7 | 6 | 1 | 3 | 4 | 2 | 5 |
| 2 | 5 | 3 | 4 | 9 | 7 | 6 | 8 | 1 |
| 4 | 1 | 6 | 5 | 2 | 8 | 9 | 3 | 7 |



# క్యారెట్ వెరైటీలు



ఫుడ్‌కోర్ట్

## దోశలు

**కావలసిన పదార్థాలు:** క్యారెట్ ముక్కలు - 1 కప్పు, బియ్యం - ముప్పావు కప్పు, ఓట్స్ - ముప్పావు కప్పు, మినప్పప్పు - పావు కప్పు, ఎండుమిర్చి - 2, ఉప్పు - రుచికి తగినంత, నూనె - కాల్చడానికి కొద్దిగా.

**తయారుచేసే విధానం :** బియ్యం, మినప్పప్పు, ఓట్స్ విడివిగా 3 గంటలపాటు నానబెట్టి, క్యారెట్ ముక్కలు, ఎండుమిర్చితో పాటు దోశల పిండిలా రుబ్బుకోవాలి. ఈ పిండిని పులియబెట్టాల్సిన అవసరం లేదు కాబట్టి ఉప్పు కలిపిన వెంటనే పెనంపై దోశల్లా పోసుకోవచ్చు. వేడిగా పుదీనా చట్నీతో తింటే రుచిగా ఉంటాయి.





## రోటి పచ్చడి

**కావలసిన పదార్థాలు :** క్యారెట్ తురుము - 2 కప్పులు, మెంతి ఆకులు - 1 కప్పు, మినప్పప్పు - 1 టేబుల్ స్పూను, శనగపప్పు - 1 టేబుల్ స్పూను, జీలకర్ర - 1 టీ స్పూను, ఆవాలు - అర టీ స్పూను, ఎండుమిర్చి - 2, వెల్లుల్లి రేకలు - 5, పచ్చిమిర్చి - 4, బెల్లం తురుము - 1 టేబుల్ స్పూను, ఉప్పు - రుచికి తగినంత, నిమ్మరసం - 1 టేబుల్ స్పూను, నూనె - 1 టేబుల్ స్పూను. తిరగమోత పదార్థాలు - సరిపడా.

**తయారుచేసే విధానం :** టీ స్పూను నూనెలో జీలకర్ర, వెల్లుల్లి రేకలు, మినప్పప్పు, శనగపప్పు, ఎండుమిర్చి, ఆవాలు వేగించి పక్కనుంచాలి. అదే కడాయిలో మరో టీ స్పూను నూనె వేసి పచ్చిమిర్చి, క్యారెట్ తురుము పచ్చివాసన పోయేవరకు వేగించి తీసెయ్యాలి. తర్వాత టీ స్పూను నూనె వేసి మెంతి ఆకులు కూడా వేసి 3 నిమిషాలు వేగించాలి. అన్నీ చల్లబడ్డాక మిక్సీలో పప్పుల మిశ్రమం, క్యారెట్ ముక్కలు, మెంతి ఆకులు ఒకటి తర్వాత ఒకటి వేసి బరకగా పేస్టు చేసుకోవాలి. చివర్లో బెల్లం తురుము వేసి మరో తిప్పు తిప్పి తీసేసి తిరగమోత పెట్టుకోవాలి. తర్వాత నిమ్మరసం కలపాలి. వేడి వేడి అన్నంతో ఈ పచ్చడి బాగుంటుంది.

## కేక్

**కావలసిన పదార్థాలు :** క్యారెట్ తురుము - 200 గ్రా., మైదా - 125 గ్రా., బేకింగ్ పౌడర్ - 1 టీ స్పూను, బేకింగ్ సోడా - అర టీ స్పూను, ఉప్పు - పావు టీ స్పూను, యాలకులు, దాల్చినచెక్క పొడులు - అర టీ స్పూను చొప్పున, పంచదార పొడి - 200 గ్రా., గుడ్లు - 2, జీడిపప్పు తరుగు - 50 గ్రా., నూనె - వంద మి.గ్రా.

**తయారుచేసే విధానం :** ఓవెన్ 180 డిగ్రీల సెంటీగ్రేడ్‌కు ప్రీహీట్ చేసిపెట్టుకోవాలి. బేకింగ్ ట్రే లోపలి భాగమంతా నూనె రాసి మైదా పొడి చల్లి పక్కనుంచాలి. వెడల్పాటి లోతైన గిన్నెలో గుడ్లు గిలకొట్టి నూనె, మైదా, బేకింగ్ పౌడర్, సోడా, ఉప్పు పంచదార పొడి, యాలకుల పొడి, దాల్చినచెక్క పొడి, జీడిపప్పు ముక్కలు, క్యారెట్ తురుము ఒకటి తర్వాత ఒకటి వేస్తూ బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని బేకింగ్ ట్రేలో పోసి 25 నుండి 30 నిమిషాల పాటు ఓవెన్‌లో ఉంచాలి. కేక్ గది ఉష్ణోగ్రతలోకి వచ్చాక ముక్కలు కోసుకోవాలి. జీడిపప్పు బదులు వాల్‌నట్ ముక్కలు కూడా వాడుకోవచ్చు.



# పూరణం

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | | 3 | ■ | 4 | | 5 | 6 |
| 7 | | ■ | 8 | 9 | | ■ | 10 | |
| | ■ | ■ | ■ | | ■ | ■ | ■ | |
| 11 | 12 | ■ | 13 | | 14 | ■ | 15 | |
| ■ | 16 | | | ■ | 17 | | | ■ |
| 18 | | ■ | 19 | 20 | | ■ | 21 | 22 |
| | ■ | ■ | ■ | | ■ | ■ | ■ | |
| 23 | 24 | ■ | 25 | | 26 | ■ | 27 | |
| 28 | | | | ■ | 29 | | | |

## అడ్డం

1. కారం కాని కారం, గోదావరి జిల్లావాళ్ల మాటచివర ఉంటుందట (4)
4. భద్రాచల రామదాసును పెట్టింది ఇందులోనే (4)
7. తూర్పారబట్టినప్పుడు గాల్లో ఎగిరేది - అట్నుంచి (2)
8. అవంతిలాంటి మేడ (3)
10. వెలుగుకి ప్రతిరూపం ఈ 80ల నాటి హీరోయిన్ (2)
11. నాలుక మాత్రమే చూడగలిగేది (2)
13. నిద్రలో కొట్టేది (3)
15. అట్నుంచి దొర్లిన దినుసుకు మొదల్లేదు (2)
16. హిందీ పుస్తకంలా ధ్వనించిన మెచ్చుకోలు (3)
17. వెనకనుండి అందించిన ఆసరా, చివర్లో కాస్త ముడుచుకుంది (3)
18. ఒకనాడు రాష్ట్ర కాంగ్రెస్ పగ్గాలు చేపట్టిన సత్యనారాయణ ఇంటిపేరు (2)
19. నిరూపణ (3)
21. శచీదేవి పతి - 'షార్ట్ కట్' లో వెనకనుండి వచ్చాడు (2)
23. పెళ్లిలో కాబోయే అల్లుడికి మామ చదివించేది (2)
25. అందమైన స్త్రీని ఈ దేవకన్యతో పోలుస్తారు (3)
27. చెవికి చుట్టబడ్డ తీగ నగ, నూలులోనూ ఉంటుంది (2)
28. యౌవ్వన స్త్రీ, వరాలతో అట్నుంచి వచ్చింది (4)
29. కనికట్టు కాదు, అరచేతి వెనక భాగం (4)

## నిలువు

1. దీన్ని చూడగానే చీకటి పారిపోతుంది (4)
2. తలకిందులైన బెరడు (2)
3. ఊర్వశి, మేనకల సహసఖి (2)
4. గోడకు కొట్టగానే వెనక్కి వచ్చేది (2)
5. చేనేత వస్త్రాల కొనుగోలుకు ఆలవాలమైన భండార్(2)
6. నవ్విన, - - - - పండదా?! (4)
9. కుక్కతోక ఎప్పుడూ ఇంతే! (3)
12. జబ్బు తగ్గించడానికి వైద్యుడు చేసేది (3)
13. దట్టమైన పొద (2)
14. చీపురు చిమ్మేది (3)
15. యతిరూప అర్జునుడ్ని వలచిన బలరామ సోదరి (3)
18. వికృతిలో ఎముకలు (4)
20. రోత లాంటిదే (3)
22. ఈ రహస్యం .. లంకకు చేటని సామెత (4)
24. నూలు వడికేది - కిందనుండి (2)
25. ఆద్యంతాల అయోనిజ (2)
26. లక్ష్మీదేవి (2)
27. అడకత్తెరలో నలిగే చెక్క, విశ్వనాథ సత్యనారాయణ దిండుకింద దాచారు (2)

---

నిర్వహణ : **గొరుసు**

### గత వారం జవాబులు

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 చె | 2 గు | వే | 3 రా | ■ | 4 గు | డ్ల | 5 గూ | 6 బ |
| 7 ర | ణం | ■ | 8 శి | 9 ఖం | డి | ■ | 10 ని | తు |
| సా | ■ | ■ | ■ | డి | ■ | ■ | ■ | క |
| 11 ల | 12 వ | ■ | 13 ప | త | 14 కం | ■ | 15 మా | మ్మ |
| ■ | 16 కా | గ | డా | ■ | 17 కా | వ | లి | ■ |
| 18 బో | ల్తా | ■ | 19 గ | 20 ర | ళం | ■ | 21 మి | 22 ష |
| ధ | ■ | ■ | ■ | జ | ■ | ■ | ■ | ణ్ము |
| 23 కు | 24 క్క | ■ | 25 బా | ని | 26 స | ■ | 27 బా | ఖు |
| 28 డు | ము | వు | లు | ■ | 29 భ | ర | తు | డు |





కొస మెరుపు






# 'అట్ట'హాసం!

అట్టపెట్టెలకూ ఓ 'రోజు' ఉందని మనలాంటి గృహస్థులకు ఎప్పుడు తెలిసొస్తుంది? అద్దెకొంప ఖాళీ చేసేటప్పుడు. వాటిలో వస్తుసామగ్రి కూరగానే 'అమ్మయ్య' అని ఊపిరి పీల్చుకుంటాం. అవే అట్టపెట్టెలు వివిధ దిక్కుల్లో కూర్చున్న బొమ్మల్లాగా, పేద్ద ముఖంలాగా, గిటారులాగా, కెమెరాలాగా, జూస్ గ్లాస్‌లాగా, పొజిషన్ తీసుకుంటున్న రన్నర్‌లాగా, ఓ బూటులాగా వివిధ ఆకారాలు తీసుకుంటే...అవన్నీ అందుబాటులో ఉంటే... ఇంట్లో అమరిక సొగసులీనుతుంది. మనం 'అట్టహాసులవు'తాం. ఔనా!










**హోమియో మహిళ**

మహిళలకు **40%** వరకు మందుల పై రాయితీ

**పాజిటివ్ ప్రత్యేక చికిత్సలు :**

• డయాబెటిస్ • థైరాయిడ్ • పైల్స్ • ఫిస్టుల్యా • అలర్జీ
• ఆస్తమా • సెక్సువల్ సమస్యలు • సంతానలేమి
• స్పాండిలైటిస్ • సోరియాసిస్ • కీళ్లనొప్పులు

sricharanamedia.com

An ISO 9001 - 2000 Certified ®

# పాజిటివ్ హోమియోపతి

**Tollfree : 1800 4250 144**

డాక్టర్ కన్సల్టేషన్ కొరకు - 92461 99933 Talk to Doctor - 92461 84828

e-mail : dr@positivehomeopathy.in | www.positivehomeopathy.com | Follow us on | SMS 'POSITIVE' TO 55352

ఆంధ్రప్రదేశ్ : కర్నూల్ • గుంటూరు • విజయవాడ • వైజాగ్ • తిరుపతి • రాజమండ్రి
తెలంగాణ : అమీర్‌పేట • మెహిదీపట్నం • దిల్‌షుక్‌నగర్ • A. S. రావు నగర్ • కూకట్‌పల్లి • S. R. నగర్ • కొండాపూర్ • విక్రమ్‌పురి • కాచిగూడ • నిజామాబాద్ | కర్ణాటక | తమిళనాడు

ట్రావెలోకం
టర్కీ



సెలబ్రిటీ
శీతల్ మహాజన్



పైడి తెరేష్‌బాబు
రేడియో నాటకం



ఆదివారం
ఆంధ్రజ్యోతి
12 అక్టోబర్ 2014













# 'స్టార్' మేనేజర్లు










# తెర మీద 'కాశ్మీర్'

విశాల్ భరద్వాజ్ తాజా చిత్రం 'హైదర్' మరోసారి కాశ్మీర్‌ను ప్రేక్షకుల కళ్ల ముందుంచింది. ఒక రకంగా కాశ్మీర్‌కు, బాలీవుడ్‌కు విడదీయరాని బంధం ఉంది. నాటి 'జంగ్లీ', 'జబ్ జబ్ ఫూల్ ఖిలే' నుంచి... మొన్నటి 'యే జవానీ హై దివానీ', 'హైవే' దాకా ఎన్నో హిందీ సినిమాలు కాశ్మీరీ అందాలను తెరపై అద్భుతంగా పరిచయం చేస్తే... కొన్ని సీరియస్ సినిమాలు కూడా 'కాశ్మీర్' చుట్టే తిరిగాయి. మణిరత్నం తీసిన 'రోజా', 'దిల్ సే'లతో పాటు బిపాషాబసు, కునాల్‌కపూర్‌లు నటించిన 'లమ్హా', జిమ్మీ షెర్‌గిల్, మనీషాలాంబాల 'యహా', షారుక్‌ఖాన్ 'జబ్ తక్ హై జాన్', హృతిక్ రోషన్ 'లక్ష్య', 'మిషన్ కాశ్మీర్', దర్శకుడు జె.పి.దత్తా తీసిన 'ఎల్‌ఓసీ... కార్గిల్' వంటి సినిమాల కథాంశాలు కాశ్మీర్ అంశం చుట్టే తిరిగాయి. 'సికందర్', 'తహాన్' వంటి బాలల చిత్రాల్లో కూడా 'కాశ్మీర్'ను సీరియస్‌గానే చూపించారు. ఇప్పుడు 'హైదర్'తో మరోసారి బాలీవుడ్‌లో 'కాశ్మీర్' చర్చ మొదలైందనే చెప్పాలి.








ఫిల్మ్‌నగర్






ఆదివారం ఆంధ్రజ్యోతి
12 అక్టోబర్ 2014

కామెంట్

# ఒక 'చెత్త' సలహా!



'స్వచ్ఛ భారత్' అంటే ఏమిటి అమ్మా?
శుభ్రమైన భారత్ అని.
మనం రోజూ స్నానం చేస్తాంగా!
అది కాదు.
మనిల్లు శుభ్రంగానే ఉంటుందిగా!
దాని గురించి కాదు.
మరి?
రోడ్లు శుభ్రంగా ఉండవు కదా!
ఎందుకు ఉండవు?
అందరూ చెత్త తీసుకొచ్చి రోడ్లో వేస్తారు కదా!
ఎవరు వేస్తున్నారో చూసి వెయ్యొద్దని వాళ్లకు చెప్పొచ్చు కదా!
ఎవరి పనులు ఎవరు మానుకుని కాపలా కూర్చుంటారు?
ఎవరికైనా ఉద్యోగం ఇచ్చి కూచోబెడితే?
ఇంత దేశంలో ఎన్ని ఊళ్లుంటాయో తెలుసా నీకు! ప్రతి ఊరిలోని ప్రతి వీధికి కాపలా పెట్టాలంటే ఎంతమంది మనుషులు అవసరమో ఊహించు.
మరేం చేద్దాం? మాల్స్‌లో, ట్రాఫిక్ జంక్షన్లలో పెట్టినట్టు సిసి కెమెరాలు పెడితే ...!
ఎంత ఖర్చో లెక్కేయ్.
పోనీ ఏదైనా శాటిలైట్‌ను ప్రత్యేకంగా ఈ పని మీదే అంతరిక్షంలోకి పంపిస్తే ..
అదేం చేస్తుంది?
మంచి పవర్‌ఫుల్ కెమెరాలు అమర్చి ఎక్కడబడితే అక్కడ చెత్త పారేసే వాళ్లందరి ఫోటోలు దాని చేత తీయిస్తే ...
ఆ ఫోటోలన్నీ చూసి, అందులోని మనుషులందర్నీ గుర్తించి, వాళ్లకు ఫైనో మరొకటో విధించి, వాళ్లందర్నీ దారికి తీసుకురావాలంటే ఎంత పెద్ద పని! అయ్యే పనేనా? అయినా ఒక శాటిలైట్‌ను పంపాలంటే ఎంత ఖర్చవుతుందో తెలుసా!
90 కోట్ల రూపాయలవుతుందట. 'స్వచ్ఛ భారత్' కంటే చీప్ కదమ్మా. దాని ఖర్చు 60,000 కోట్ల పైమాటేనంట. అయినా ఆ ఫోటోలన్నీ చూసి గుర్తు పట్టాల్సిన పనేముంది? ఆ ప్రోగ్రాంకు, ఆధార్‌కార్డుకు లింక్ పెట్టేస్తే సరి.
వార్నీ ... ఏం తెలివిరా నీది!
ఇది తెలివి వల్ల కలిగిన ఆలోచన కాదు. మోసపు చేతులతో మోసపు చీపుర్లు పట్టుకుని ఫోటోలు దిగిన వాళ్లను చూసి కలిగిన కోపం నుండి పుట్టిన ఆలోచన.

'ఫన్' లైనర్

**పొద్దున్నే నీకు అస్సలు ఇష్టం లేనిది ఏదైనా తినేశావంటే**
**ఆ రోజున ఇంకెంత కష్టం ఎదురైనా అది పెద్ద కష్టం అనిపించదు.**

'ఆదివారం అనుబంధం'పై మీ అభిప్రాయాలను శుక్రవారంలోగా అందేలా పంపగలరు. ఆలస్యంగా అందిన ఉత్తరాలు ప్రచురించడం సాధ్యపడదని మనవి. **sunday.aj@gmail.com** కి మీ ఉత్తరాల్ని మెయిల్ చేయవచ్చు.

# ఇన్‌బాక్స్



## ఇండెక్స్




ప్రత్యేకం . . . . . . . . . . . . . . 7
'స్టార్' మేనేజర్లు

ట్రావెలోకం . . . . . . . . . . . 10
టర్కీ

సెలబ్రిటీ . . . . . . . . . . . . 14
శీతల్ మహాజన్

నివాళి . . . . . . . . . . . . . . 15
పైడి తెరేష్‌బాబు

కేరింత . . . . . . . . . . . . . . 18
గర్ల్స్ కీప్‌సేక్ బాక్స్

అవీ ఇవీ . . . . . . . . . . . . . 20
స్ట్రాంగ్ లేడీ!

ఉదయగిరి దుర్గం కథలు . . 22
అసలు దొంగలు

ఈ వారం కథ . . . . . . . . . . 26
అంతే...

చిన్న కథ . . . . . . . . . . . . 28
భక్తుల వ్యథ... దేవుని కథ





ఫుడ్ కోర్ట్ . . . . . . . . . . . . 33
మంచూరియా


### ఊయలలూగాము

'తీరొక్క పూలజాతర' కథనం 'బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో..' అని ఊయలలూగించింది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే ఆ పండుగ గురించి, దాని వైభవం గురించి చాలా చక్కగా వివరించారు. తంగేడు, గునుగుపూలు వంటి వివిధ రకాల పూలతో తయారయ్యే బతుకమ్మను మోస్తూ మహిళలు పాడే పాటలతో అలరించే ఈ పండుగను ప్రతిసారీ ఘనంగా జరుపుకుని, పరిరక్షించుకోవలసి ఉంది.

**- ఎ.శ్యామ్ కుమార్,** ఇ మెయిల్

### వ్యంగ్యం పండింది

'స్కాట్లండ్..ఒక డౌటు' కామెంట్ సింపుల్‌గానే ఉంటూ ఆలోచనలను రేకెత్తించింది. 'కొసమెరుపు' అమోఘం. 'టీవీ సీరియల్ కోసం అమెరికాకు..!' వ్యాస కథనం ద్వారా సుమ కథానాయికగా నటించిన 'గీతాంజలి' గురించి చాలా విశేషాలు తెలుసుకున్నాము. 110 అంతస్థుల ట్విన్ టవర్స్ మీద షూట్ చెయ్యటం చాలా సాహసంతో కూడిన పని. ఆ సీరియల్‌కు నంది అవార్డు రావటం సముచితం. ఈ వారం కథలో వ్యంగ్యం బాగా పండింది. హాస్యం రాయవచ్చునుగానీ వ్యంగ్యం రాయటం కొంచెం కష్టమే. రచయితకు అభినందనలు.

**- ఆచంట హైమవతి,** ఇ మెయిల్.

### ఆలోచింపజేసింది

'స్కాట్లండ్..ఒక డౌటు!' కామెంట్ ఆలోచింపజేసింది. సరసి గారి 'నవ్వేదేస్' ప్రతివారం మమ్మల్ని కడుపుబ్బ నవ్విస్తోంది. బతుకమ్మ వ్యాసం బాగుంది.

**- డి. ఫణికుమార్,** ఇ మెయిల్

### లోతైన పాటలు

'నా పాటలన్నీ జీవితానుభవంలో నుంచి పుట్టినవే' అని 'పాటల తత్వవేత్త!' ఇర్షాద్ కమిల్ చెప్పిన మాట అక్షర సత్యం. మీరెవరి కోసం పాటలు రాస్తారని అడిగినపుడు, 'నిజం చెప్పాలంటే పైన చెప్పిన(దర్శకుడికి, సంగీత దర్శకుడికి, శ్రోతలకు) ఎవరికోసం కూడా నేను పాట రాయను. సినిమాలోని పాత్ర తను చెప్పాలనుకున్న భావాన్ని నా పాట ద్వారా చెప్పాలని ప్రయత్నిస్తా' అని చెప్పిన మాటలు ఎంత గంభీరమైనవి? పాటలు రాయడాన్ని ఉద్యోగంలా కాకుండా మానసికానందంకోసం చేసాడని ఆ పాటలు విన్నవారు ఒప్పుకోక తప్పదు మరి.

**- జమాలుద్దీన్, కిషోర్,** నిజామాబాద్

### స్ఫూర్తినిచ్చింది

"వీళ్లు...అగ్లీ ఇండియన్స్" స్ఫూర్తిదాయకంగా ఉంది. ప్రభుత్వాలను తిడుతూ కూర్చోవడం కన్నా మార్పు కోసం మనమే ప్రయత్నిస్తే మంచి ఫలితాలు ఉంటాయని 'అగ్లీ ఇండియన్స్' గ్రూప్ నిరూపించింది.

**- ఎల్. పూర్ణచంద్రరావు,** మండవల్లి, కృష్ణాజిల్లా.

### హాస్యగుళిక

'ప్యాకర్స్ అండ్ మూవర్స్' కథ ఇరగదీసింది. 'ఈ ప్రపంచాన్ని అర్థం చేసుకోవడం కష్టం. ఎందుకంటే ఒక్కోడిది ఒక్కో ప్రపంచం. నాకు ఇల్లే ప్రపంచం' అని ఆరంభించి, ఆఖరివరకు సరసరసరా లాక్కుపోయిన కథ. మధ్యలో ఆగే ప్రసక్తే లేదు. ముగింపు వాక్యానికి ఎటూ పెద్దల మద్దతు ఉండనే ఉంది. బ్రహ్మంగారు ఎపుడో అడిగారు 'లోకం ఎట్లుంది సిద్ధా?' అని. ఆయన 'ఎవరి లోకం వాళ్లదే గురూ' అన్న మాట మనలో తెలియని వారెవరు?

**- ఆనందబాబు,** తిరుపతి

### అభినందనలు

బతుకమ్మ పండుగ కళాత్మక పండుగ. జానపద సాహిత్యానికి, మౌఖిక సాహిత్యానికి పెద్దపీట వేసే పండుగ. 'తీరొక్క పూల జాతర' ఈ మాటనే కళాత్మకంగా వివరించింది. 'అగ్లీ ఇండియన్స్'ను స్ఫూర్తిగా తీసుకుని 'హైదరాబాద్ రైజింగ్' పేరిట చందానగర్‌లో రోడ్లను శుభ్రం చేసిన ఆర్కిటెక్ట్ కుర్రకారుకు అభినందనలు.

**- రాజు. ఎ,** మెదక్

# వెన్నునొప్పి ముదిరితే మిగిలేది వైకల్యమే

**కొన్ని వ్యాధులు ప్రాణాలేమీ తీయకపోవచ్చు కానీ, శరీరాన్ని ఎందుకూ పనికిరానంత నిర్జీవంగా మార్చివేస్తాయి. వెన్నునొప్పి, సయాటికా సమస్యలు కూడా ప్రాణాలేమీ తీయవు. కానీ, జీవితాన్ని నరకతుల్యం చేస్తాయి. సమస్యను ముందే గుర్తించి సకాలంలో వైద్య చికిత్సలు తీసుకున్నారా, వెన్నునొప్పి తగ్గడమే కాదు, వెన్నెముక ఉక్కుస్తంభంలా మారుతుంది. జీవితం పునఃశ్శక్తిని పొందుతుంది. కాకపోతే, ఈ ప్రయోజనాలన్నీ ఏక కాలంలో నెరవేరేది కేవలం ఆయుర్వేద వైద్యంతోనే అంటున్నారు ఆయుర్వేద వైద్య నిపుణులు డాక్టర్ వర్ధన్.**


డాక్టర్ వర్ధన్
వర్ధన్ ఆయుర్వేద హాస్పిటల్
స్కైలేన్ థియేటర్ లేన్ బషీర్‌బాగ్, హైదరాబాద్
బ్రాంచీలు: రాజమండ్రి, కర్నూలు, విజయవాడ
ఫోన్: 84 999 999 83, 98 66666 055
www.ayursages.com




వెన్నునొప్పి జలుబు అంత సామాన్యంగానే అనిపిస్తుంది. కానీ, ఒక దశలో అది అర్ధమొలలంతటి భరించలేని నొప్పిని కలిగిస్తుంది. పక్షవాతంలా జీవితాన్ని కుప్పకూల్చేస్తుంది. వెన్నునొప్పి, సయాటికా సమస్యలు నిజంగా, మనిషి మార్గాన్ని కంటకప్రాయం చేస్తాయి మనిషి కలల్ని ధ్వంసం చేస్తాయి. అయితే, అత్యంత తీవ్రమైన ఈ రెండు సమస్యలూ ఆధునిక జీవన శైలితో వచ్చి పడే శాపాలే. ఇవి శరీరాన్ని కుంటుపడేలా చేయడమే కాదు. మొత్తం జీవితాన్నే చిన్నాభిన్నం చేస్తాయి. పైగా, ఈ సమస్యలు ఏదో ఐదుపది నిమిషాలు వచ్చి తగ్గిపోయేవి కూడా కావు. ఏళ్ల పర్యంతం మంచాన పడి ఉండేలా చేస్తాయి. దీర్ఘకాలికంగా కొనసాగడం ద్వారా దిగులు, ఆందోళనా పెరిగి పోయి, క్రమంగా మనిషి ప్రవర్తనే మారిపోతుంది. అప్పటిదాకా ఎంతో ప్రశాంతంగా ఉండే వారు కూడా, ఈ సమస్య మొదలయ్యాక, అసహనానికీ, ఆగ్రహానికీ లోనవుతారు. తమ ప్రవర్తనతో మానవ సంబంధాలన్నిటినీ దెబ్బతీసుకుంటారు. వెన్ను నొప్పి, కేవలం, కండరాల మీదో, వెన్నుమీదో కాదు, మొత్తం శరీర వ్యవస్థమీదే దుష్ప్రభావం కలిగేలా చేస్తుంది. ఇది అన్ని వయసుల వారినీ, అన్ని స్థాయిల వారినీ నిలువునా కుంగదీస్తుంది.. మూలస్థంభం లాంటి వెన్నెముక దెబ్బ తినే ఈ సమస్య, మనిషిని ఇంటా బయటా ఎందుకూ కొరగాకుండా చేస్తుంది.



## సమస్యలు ఒకటా.. రెండా?

వెన్నెముక అనేది ఒక పవర్ హౌస్ లాంటిది. ఇది కాళ్లూ, చేతులు, తల, మెడ, భుజాలు, వీటన్నిటినీ స్థిరంగా, బలంగా నిలబెడేలా చేస్తుంది. పలు కారణాల చేత ఒక్కోసారి ఈ పవర్‌హౌస్ శక్తి హీనంగా మారుతుంది. ఆ వెనువెంటనే సరియైన వైద్య చికిత్సలేవీ అందకపోతే, భుజం నొప్పులు, మెడనొప్పులు, కాళ్ల నొప్పులు మొదలవుతాయి. వెన్ను భాగంలో పొడిచినట్లు, మొద్దుబారినట్లు, ఆ భాగమంతా బలహీనపడినట్లు, చురకలు, పోట్లు, మంటలు మొదలవుతాయి. ఒక్కోసారి ఛాతీ భాగంలోనూ నొప్పి రావచ్చు. ఈ నొప్పిని కొన్ని సార్లు గుండెనొప్పిగానో, శ్వాసకోశాల సమస్యగానో పొరబడే ప్రమాదం కూడా ఉంది. జీర్ణవ్యవస్థలో కొన్ని సమస్యలు తలెత్తడంతో పాటు, సమస్య ఇంకా అలాగే కొనసాగితే కొన్ని లైంగిక సమస్యలు కూడా తలెత్తవచ్చు. ముఖ్యంగా పురుషుల్లో అయితే, అంగస్తంభనలు తగ్గిపోవడం, స్త్రీలలో అయితే, జననాంగం పొడిబారిపోవడం వంటి సమస్యలు మొదలవుతాయి. ఎవరికైనా, వెన్నుపాములోని నరాలు డిస్కుల ఒత్తిడికి గురయితే, కాళ్లూ, చేతులు పక్షవాతానికి గురయ్యే పరిస్థితి కూడా తలెత్తవచ్చు.

## సర్జరీతో ఒరిగేదేమిటి?

వెన్నునొప్పితో వెళితే, అల్లోపతి వైద్యులు మొట్టమొదటగా సూచించేవి పెయిన్ కిల్లర్లే. ఎక్కువ రోజులు ఎవరైనా పెయిన్ కిల్లర్స్ వాడితే, కలిగే దుష్ప్రభావాలు ఇన్నీ అన్నీ కావు. తలనొప్పి, కడుపు ఉబ్బరం, అల్సర్లతో పాటు, లివర్ దెబ్బతినడం, కిడ్నీలు దెబ్బతినడం లివర్ సిర్రోసిస్ వ్యాధుల బారిన పడటం కూడా జరగవచ్చు. సర్జరీ దాకా వెళితే, పెద్ద మొత్తంలో ఖర్చు కావడమే తప్ప, కలిగే పయోజనం మాత్రం పెద్దగా ఏమీ ఉండదు. సర్జరీ వల్ల కలిగే ప్రయోజనాల విషయంలో వారిచ్చే గ్యారెంటీ కూడా ఏమీ ఉండదు. సర్జరీలో డిస్కుల్ని కత్తిరించడం కానీ, లేదా మొత్తం డిస్కును తొలగించడం కానీ, చేస్తే ఒక్కోసారి అక్కడున్న కండరాలు, లిగమెంట్లు, టెండాన్లలో కొన్ని సమస్యలు తలెత్తవచ్చు. కొన్నాళ్ల తరువాత సర్జరీ జరిగిన చోట కట్టలా ఒక స్కార్ టిష్యూ ఏర్పడి, దాని వల్ల మరికొన్ని ఇబ్బందులు వచ్చిపడతాయి. కనీసం ఆ ఒక్క సర్జరీతో అంతా అయిపోతుందా? అంటే చెప్పలేం. ఆ తరువాత మరో సర్జరీ అవసరం కూడా రావచ్చు. ఆ సర్జరీ ఒకవేళ ఫెయిల్ అయితే, ఎడతెగకకుండా వెన్ను నొప్పి వేధించే, ఫెయిల్డ్ బ్యాక్ సర్జరీ సింద్రోమ్ అనే మరో సమస్య తలెత్తవచ్చు. కొన్నిసార్లు పక్షవాతం కూడా రావచ్చు.

## ఆయుర్వేదం ఏం చేస్తుంది?

ముందుగా, వెన్నునొప్పి రావడానికి గల ఆ ప్రత్యేక కారణాల్ని ఆయుర్వేదం ముందు కనిపెడుతుంది. ధాతుక్షయమా? నరాల్లో ఆటంకం ఏర్పడే మార్గావరోధమా? అది ముందు తెలుసుకుంటుంది. అస్థి ధాతుక్షయం. మార్గావరోధాల వల్లే, శరీరంలో వాతం పెరుగుతుంది. ఆ వాతమే వెన్నునొప్పికీ, కాలంతా పాకే సయాటికా నొప్పికీ మూలమవుతుంది. అందుకే ధాతుక్షయాన్ని, మార్గావరోధాన్ని నివారించే చికిత్సలకు ఆయుర్వేదం అత్యధిక ప్రాధాన్యతనిస్తుంది. చికిత్సా క్రమంలో కీళ్లు, లిగమెంట్లు, టెండాన్లు,డిస్కులు, వెన్నెముకతో అనుబంధంగా ఉండే, కండరాల వ్యవస్థను సమస్థితికి తీసుకురావడం కూడా ప్రధానమవుతుంది. అదే సమయంలో నరాల వ్యవస్థను కూడా బ్యాలెన్స్ చేయవలసి ఉంటుంది. ఇవన్నీ నొప్పిని తగ్గించడమే కాదు. మరోసారి ఆ నొప్పి రాకుండా చేస్తాయి. ఈ చికిత్సలో మేరు చికిత్సలు, మర్మచికిత్సలు, పంచకర్మ చికిత్సలు కీలక పాత్ర నిర్వహిస్తాయి. అలాగే శరీరంలో జవజీవాలు నింపే రసాయన చికిత్సల ద్వారా, లైంగిక సమస్యల్ని తొలగించే వాజీకరణ చికిత్సల ద్వారా అయుర్వేదం అ వ్యక్తిని సంపూర్ణ అరోగ్యవంతుణ్ని చేస్తుంది. అందుకే ఆయుర్వేద వైద్య చికిత్సల ద్వారా మీరు మీ వెన్నెముకను కాపాడుకోండి. అది మీ జీవితకాలమంతా మిమ్మల్ని కాపాడుతుంది.






## ఫటాఫట్

**పేషంటంటే?**
- ' పే ' చేసేవరకు 'షంట'బడేవాడు!

**కాలేజీల్లో ఎన్నికలు?**
- రాజకీయాలకు బాలశిక్షలు!

**ఆడవాళ్లే 'పోస్టుమేన్' లయితే?**
- ఎదురుచూసేవాళ్లు ఎక్కువవుతారు

**విద్యలేనివాడు?**
- రాజ్యమేలవచ్చు!

**- మౌన్ సింగ్ నాయక్,** హనుమాపురం.

## క్యా డైలాగ్ హై



"వ్యవసాయం చేసేవాడి కన్ను ఆకాశం వైపు వుంటుంది. తప్పు చేసినవాడి కన్ను నేలపైన ఉంటుంది"

(చిత్రం : రభస)

- పంపినవారు:
**కె. జయన్న,** రాజోలి.

## ('బడిపంతులు' చిత్రంలోని 'బూచాడమ్మా ... బూచాడు' పాటకు)

పిచ్చాడమ్మా .. పిచ్చాడు! కాలేజీలో చేరాడు!
క్లాసులోన కనపడడు, సొల్లు వాగుతుంటాడు!

ఎప్పుడు చూడు మేకవోలె ఆకు నములుతుంటాడు
కోతివోలె అటూ ఇటూ చూచి నవ్వుతుంటాడు
తెలుగు హిందీ లెక్కలు సైన్స్ అన్నిట్లో పూరంటాడు
తన తప్పే లేదంటాడు పంతుళ్లకే రాదంటాడు /పి/



ఒకే పాంటు ఒకే షర్టు వేసి తిరుగుతుంటాడు
ఉతుకుటన్నదే ఎరుగడు ఏండ్లు గడుపుతుంటాడు
షోకులంటే మోజంటాడు పోజులెన్నో పోతాడు
ఆడపిల్ల కనబడితే వెంటపడుతు వేధిస్తాడు /పి/

**- గన్ను కృష్ణమూర్తి,** 92472 27087


అతుల్ కస్బేకర్

'స్టార్' కావడం అంత సులువేం కాదు... తెర వెనుక ఎన్నో ప్రణాళికలు రచిస్తే గానీ 'స్టార్స్' ప్రకాశించవు. ఒకవైపు తెర మీద పాత్రలకు ప్రాణం పోస్తూ, మరోవైపు తెర వెనుక జీవితాన్ని బ్యాలెన్స్ చేసుకోవాలంటే ఊపిరి సలపనంత బిజీలో ఉండే తారలకు వీలుకాదు. ఏ సినిమాలో నటించాలి? ఏ యాడ్‌ను ఒప్పుకోవాలి? ఏ ఫంక్షన్‌కు అటెండ్ కావాలి? ఏ పత్రికకు ఇంటర్వ్యూ ఇవ్వాలి? ఇవన్నీ కూడా వారికి చిక్కుముడులే. అయితే ఇలాంటి విషయాలన్నింటినీ చిటికెలో చక్కదిద్ది, 'స్టార్స్' భవిష్యత్తుకు ప్రణాళికలు రచించేవారు కొందరున్నారు. వారే సెలబ్రిటీ మేనేజర్లు. ప్రేక్షకులు దేవుళ్లుగా పూజించే స్టార్లను నడిపించేది ఈ మేనేజర్లే. వీరి కనుసన్నల్లోనే స్టార్లు కాలు కదుపుతారనేది నమ్మక తప్పని నిజం. 'స్టార్ల' బ్రాండ్ ఇమేజ్‌ను పెంచుతున్న సెలబ్రిటీ మేనేజర్లు బాలీవుడ్‌లో చాలామందే ఉన్నారు. వారి గురించే ఈ ప్రత్యేక కథనం.



# 'స్టార్' మేనేజర్లు

ప్రత్యేకం

గత పది పదిహేనేళ్లుగా బాలీవుడ్‌లో సెలబ్రిటీ మేనేజర్ల హవానే నడుస్తోంది. వాళ్లు లేకుండా ఏ సూపర్‌స్టార్ కూడా సినిమాలను ఒప్పుకోవడం లేదు. ఒక సినిమా ఫంక్షన్‌కు వెళ్లాలన్నా, ఒక పెళ్లిలో డాన్స్ చేయాలన్నా, టీవీ షోలో జడ్జిగా పాల్గొనాలన్నా, అవార్డు కార్యక్రమాలకు అటెండ్ కావాలన్నా, ఒక బ్రాండ్‌ను ప్రమోట్ చేయాలన్నా... చివరికి ఒక పత్రికకు ఇంటర్వ్యూ ఇవ్వాలన్నా... వాటన్నింటికీ స్టార్లు మేనేజర్ల వైపే చూస్తున్నారు. స్టార్లకు సంబంధించి ప్రతీ విషయాన్ని వీరే నిర్ణయిస్తారు. అతుల్ కస్బేకర్, రేష్మాశెట్టి, అనిర్బన్ దాస్, సంధ్యా రామచంద్రన్, ప్రభాత్ చౌదరి, నేహా ఆనంద్ ... ఈ పేర్లు బయటి ప్రపంచానికి తెలియకపోవచ్చేమోగానీ బాలీవుడ్ నిర్మాతలకు, యాడ్ ఏజెన్సీలకు, ఫిలిమ్ జర్నలిస్టులకు, కార్పొరేట్ కంపెనీలకు వారి 'విలువ' ఏమిటో బాగా తెలుసు. సినిమా దేవుళ్ల దర్శనం కావాలంటే ఈ పూజారులను ముందుగా ప్రసన్నం చేసుకోవాల్సిందే. తమ అభ్యర్థనలను ముందుగా ఈ మేనేజర్లకే విన్నవించుకోవాలి. వారు ఓకే అంటేనే సల్మాన్ అయినా, షారుక్ అయినా, కత్రినా అయినా మాట్లాడతారు.




రేష్మాశెట్టి

## ఇమేజ్ మార్చి... బ్రాండ్ వాల్యూ పెంచుతారు...

ఒకప్పుడు కండల వీరుడు సల్మాన్‌ఖాన్‌కు 'బ్యాడ్ బాయ్' ఇమేజ్ ఉండేది. దాన్నుంచి బయటపడటం ఆయనకు సాధ్యం కాలేదు. మరోవైపు చేసిన సినిమాలన్నీ ఫ్లాప్... అలాంటి క్లిష్ట సమయాల్లో సల్మాన్ తన మేనేజర్‌గా రేష్మా శెట్టిని ఎంచుకున్నాడు. రేష్మాకు అప్పటికే 'ఐరన్ లేడీ' అనే పేరుంది. ఎలాంటి జటిలమైన సమస్యలనైనా చిటికెలో పరిష్కరిస్తుందనే పేరు తెచ్చుకుంది. 2002లోనే మాట్రిక్స్ ఏజెన్సీని ఏర్పాటు చేసి సెలబ్రిటీలకు సంబంధించిన అన్ని విషయాలను డీల్ చేసేది. రేష్మా సల్మాన్‌కు మేనేజర్‌గా మారిన తర్వాత ఆయన 'స్టార్' తిరిగింది. 'బ్యాడ్ బాయ్' నుంచి ఆయనను 'బీయింగ్ హ్యూమన్'గా మార్చడంలో రేష్మా పాత్రను ఎవరూ మరవలేరు. ఒక సినిమాకు 50 నుంచి 60 కోట్లు, కమర్షియల్ ఎండార్స్‌మెంట్‌కు 7 నుంచి 10 కోట్లు తీసుకునే స్థాయికి సల్మాన్ ఎదిగాడంటే దానికి కారణం రేష్మానే. " ఏదైనా కార్యక్రమానికి సల్మాన్ ఫలానా

టైమ్‌కు వస్తున్నాడని రేష్మా హామీ ఇస్తే చాలు... నిర్వాహకులు ఇక ఆ విషయం గురించి ఆందోళన చెందాల్సిన పని లేదు. సరిగ్గా ఆ సమయానికి సల్మాన్ అక్కడ ఉంటారంతే" అని మార్కెట్ వర్గాలు అంటాయి.

## ఎన్ని తిప్పలో...



స్టార్స్‌కు క్రేజ్‌ను తీసుకొస్తూ, వారి బ్రాండ్ ఇమేజ్ పెంచడం అంత సులువేం కాదు. స్టార్ల మెంటాలిటీని బాగా అర్థం చేసుకుని, వారి మూడ్‌కు తగ్గట్టుగా మేనేజర్లు పనిచేయాల్సి ఉంటుంది. స్టార్ల ప్రయాణ



కత్రినాతో సంధ్యా రామచంద్రన్

ఏర్పాట్లు, సెక్యూరిటీ, బస... ఇలా అన్ని విషయాల్లో వారికి ఎలాంటి ఇబ్బంది రాకుండా చూడాల్సి ఉంటుంది. కొన్నిసార్లు స్టార్లు చిన్న చిన్న కారణాలు చూపి అంతకుముందే బుక్ చేసిన ఫ్లయిట్ టికెట్లు, హోటల్ రూమ్‌లు క్యాన్సిల్ చేసి, తిరిగి వేరేవి బుక్ చేయమంటారు. "ఎయిర్‌లైన్స్ మా చేతుల్లో ఉండవు కదా. మేము ఎలాగోలా వారు కోరుకున్న టికెట్లు సిద్ధం చేయాల్సి ఉంటుంది. అలాగే స్టార్లకు జరిగే డ్యామేజ్‌ను కంట్రోల్ (ఎవరి మీదనో చేయిచేసుకోవడం, దురుసుగా ప్రవర్తించడం వంటివి) చేయాల్సి ఉంటుంది. ఇంకొన్నిసార్లు వారికి నీతి బోధ చేయాల్సొస్తుంది. ఇలా రకరకాల పాత్రలను పోషించాల్సి ఉంటుంది. ఏ విషయంలోనైనా ఇంపాజిబుల్ అనే పదం మా నోటి నుంచి రాకూడదు." అని 48 ఏళ్ల అతుల్ కస్బేకర్ అంటున్నాడు. స్టార్ ఫోటోగ్రాఫర్ అయిన అతుల్ నటి విద్యాబాలన్‌కు మేనేజర్‌గా కూడా వ్యవహరిస్తున్నారు. 'బ్లింగ్' అనే ఏజెన్సీకి డైరెక్టరైన అతుల్ చాలామంది స్టార్లను (వారిలో దీపికా పదుకొనే, సోనమ్‌కపూర్, షాహిద్ కపూర్, ఫర్హాన్ అక్తర్ వంటి వారున్నారు) ప్రమోట్ చేస్తుంటారు. ఆయా స్టార్ల లావాదేవీలను, డేట్స్‌ను చూస్తూ వారి కెరీర్ ఎదగడానికి ప్రణాళికలు రచిస్తాడు.





అనిర్బన్‌దాస్



పరాగ్ దేశాయ్

కేవలం సినిమా ఛాన్సులే కాదు... తెర బయట కూడా స్టార్లకు ఆదాయ మార్గాలను చూసే బాధ్యత ఈ మేనేజర్లపైనే ఉంటుంది. ఈ రోజుల్లో స్టార్లు సినిమాల్లో కన్నా బయట ప్రమోషన్ కార్యక్రమాల ద్వారానే అత్యధికంగా సంపాదిస్తున్నారు. ఈ విషయంలో మేనేజర్లే బిజినెస్ సలహాలు కూడా ఇస్తుంటారు. "ప్రతీ టాప్ స్టార్ ఆదాయంలో 70 నుంచి 75 శాతం ప్రమోషన్ కార్యక్రమాల ద్వారానే వస్తుంది. బాక్సాఫీస్ దగ్గర సక్సెస్‌ను బట్టి వారికి డిమాండ్ ఉంటుంది. అలాంటి డీల్స్‌ను మేమే చేస్తుంటాం" అని అనిర్బన్ దాస్ బ్లా అంటున్నారు. ఆయన రణ్‌బీర్ కపూర్‌కు మేనేజర్.

## ష్... సీక్రెట్

'స్టార్ల'కు మేనేజర్‌గా పనిచేయడం బయటివాళ్లకు గ్లామరస్‌గా కనిపించినప్పటికీ ఒక రకంగా కత్తి మీద సాములాంటిదే. 'స్టార్లతో పాటు విమానాల్లో విదేశాలు తిరగొచ్చు. స్టార్ హోటళ్లలో బస చేయవచ్చు. ఆకర్షణీయమైన జీతమే కాకుండా, ఒక్కో డీల్‌కు కమిషన్ కూడా లభిస్తుంది. అంతా బాగానే ఉంటుంది కానీ వ్యక్తిగత జీవితం అంటూ ఏదీ ఉండద'నేది చాలామంది మేనేజర్ల నిశ్చితాభిప్రాయం. వీరు అనుక్షణం స్టార్ల వెన్నంటే ఉండాల్సి వస్తుంది. ఉదాహరణకు కత్రినా కైఫ్ ఎక్కడుంటే ఆమె మేనేజర్ సంధ్యా రామచంద్రన్ అక్కడ కనిపిస్తుంది. పరిణీతి చోప్రా మేనేజర్ నేహా ఆనంద్, శిల్పాశెట్టి మేనేజర్ పరాగ్ దేశాయ్ కూడా ఆమెను వెన్నంటే ఉంటారు. ఈ సెలబ్రిటీ మేనేజర్లు యేడాది పొడవునా వారి డైరీలోని కార్యక్రమాలను ఏ రోజుకారోజు ప్లాన్ చేస్తుంటారు. కావునే స్టార్లకు సంబంధించిన సీక్రెట్స్, మైనస్ పాయింట్లు మేనేజర్లకు తెలిసినన్ని మరెవరికీ తెలియవు. ఈ కారణంగానే చాలామంది స్టార్లు తరచూ తమ మేనేజర్లను మారుస్తుంటారని అంటారు. అయితే తమ వ్యక్తిగత ఇష్టాయిష్టాలను పక్కన పెట్టి వీరు పక్కా ప్రొఫెషనల్స్‌గా ఉండాలనుకుంటారు. 'వృత్తిపరంగా మిస్టర్ పర్‌ఫెక్ట్ అమీర్ ఖాన్ తనకు చాలా స్వేచ్ఛ ఇస్తార'ని 2007 నుంచి ఆయనకు మేనేజర్‌గా పనిచేస్తున్న ప్రభాత్ చౌదరి తెలిపారు. ఇలాంటి ఎంతోమంది సమర్థులైన మేనేజర్ల వల్లే స్టార్లు కోట్లకు పడగలెత్తుతూ గ్లామర్ ప్రపంచంలో నిత్య నూతనంగా వెలుగొందుతున్నారు.



# పిల్లల్లో మానసిక లోపాలకు మేలైన వైద్యం

బుడిబుడి నడకలతో, చిట్టిపొట్టి మాటలతో, కేరింతలతో ఇల్లంతా సందడి చేయాల్సిన పిల్లలు ఒంటరితనాన్ని కోరుకుంటుంటే వారి తల్లిదండ్రుల్లో కలిగే ఆందోళన చెప్పనలవి కాదు. ఆరోగ్యంగా జన్మించాడనుకున్న శిశువు మెదడు ఎదుగుదలలో లోపం ఉందని తెలిస్తే వారి బాధ వర్ణనాతీతం. చిన్న పిల్లల్లో కనిపించే ఈ సమస్యను ఆటిజమ్‌గా పిలుస్తుంటారు. ఈ వ్యాధికి చికిత్సలేదని చాలామంది అపోహ పడుతుంటారు. అయితే, పిల్లల్లో ఈ లక్షణాలు కనిపించిన వెంటనే హోమియో చికిత్స అందిస్తే అందరిలా వారూ ఆరోగ్యవంతమైన జీవనం గడిపేలా చేయవచ్చని అంటున్నారు డాక్టర్ రవికిరణ్.

ఆటిజమ్ అనేది పిల్లల్లో మానసిక ఎదుగుదలలో వచ్చే సమస్య. ఆటిజమ్ ఉన్న పిల్లలు మాట్లాడేటప్పుడు కళ్లలోకి చూడకపోవడం, సామాజిక సంబంధ బాంధవ్యాలు సరిగ్గా ఏర్పరచుకోలేకపోవడం, భావాన్ని సరిగ్గా అర్థం చేసుకోలేకపోవడం, సరిగ్గా వ్యక్తపరచలేకపోవడం, అసాధారణమైన చేష్టలు, ప్రవర్తనను కలిగి ఉంటారు.

**ఎలా గుర్తించాలి? :** ఆటిజమ్ అనేది స్పెక్ట్రమ్ డిజార్డర్ . ఇందులో చాలా రకాలుంటాయి. లక్షణాల తీవ్రతను బట్టి ఆటిజమ్‌ను గుర్తించడం జరుగుతుంది. తెలివితేటలు సాధారణంగా ఉండి భావవ్యక్తీకరణ, భావాన్ని అర్థం చేసుకోలేకపోవడం, నలుగురిలో కలవలేకుండా ఒంటరిగా ఉండటం వంటి లక్షణాలు తీవ్రంగా లేకుంటే యాస్పర్జర్ సిండ్రోమ్ అంటారు. ఇది మైల్డ్‌వెరైటీ కిందకు వస్తుంది. పిల్లలు స్నేహితులను చేసుకోలేకపోవడం, ఎదుటి వ్యక్తి భావాలను అర్థం చేసుకోలేకపోవడం, నలుగురిలో కలవకపోవడం, ఆనందాలను, బాధలను పంచుకోలేకపోవడం, అడిగిన ప్రశ్నను పదేపదే తిరిగి ఉచ్చరించడం చేస్తూ ఉంటారు. దీన్ని ఇకోలేలియా అంటారు. ఈ పిల్లలు కొత్తదనానికి తొందరగా అలవాటుపడలేరు. ఏదైనా రొటీన్‌గా ఉండటమే ఇష్టపడతారు. ఒకేరకమైన ఆహారాన్ని, ఆట వస్తువులను కోరుకోవడం, ఒకే రంగు దుస్తులను వేసుకోవడం, టీవీలో ఒకేరకమైన కార్యక్రమాలను చూడటం చేస్తుంటారు. ఇలాంటి లక్షణాలతో ఆటిజమ్‌ను సులభంగా గుర్తించవచ్చు.

**కారణాలు :** ఆటిజమ్ జన్యు సంబంధమైన వ్యాధి. వంశపారంపర్యంగా వచ్చే అవకాశం ఉంది. గర్భవతిగా ఉన్న సమయంలో తల్లికి రుబెల్లా, సైటో మెగాలోవైరస్ ఇన్‌ఫెక్షన్లు వచ్చినా మద్యపానం, ధూమపానం చేసినా, దీర్ఘకాలిక సమస్యలు అంటే డయాబెటిస్, థైరాయిడ్, సమస్యలతో బాధపడుతూ సరియైన చికిత్స తీసుకోకున్నా ఆటిజమ్ వచ్చే అవకాశం ఉంది. పోషకపదార్థాలు లోపించినా, జంక్‌ఫుడ్, ప్రిజర్వేటివ్ ఫుడ్, ఫుడ్ కలర్ ఉపయోగించిన పదార్థాలు ఎక్కువగా తీసుకున్నా ఈ వ్యాధి బారినపడే అవకాశం ఉంది. ఆటిజమ్ ఒకే వ్యాధిగా కాకుండా ఇతర మానసిక సమస్యలతో మిళితమై ఉంటుంది. మెంటల్లీ రిటార్డెడ్, ఏడిహెచ్‌డి, రైట్ సిండ్రోమ్, ఫిట్స్ వంటి వ్యాధులతో కూడా వస్తుంది.

**హోమియో చికిత్స :** రోగి శారీరక లక్షణాలు, మానసిక లక్షణాలు, వ్యక్తిగత లక్షణాలు, వ్యాధి లక్షణాలు, మూలకారణాలను ఆధారంగా చేసుకుని హోమియో చికిత్సను అందించడం జరుగుతుంది. హోమియో మందులు జన్యువులపై ప్రభావం చూపిస్తాయి. రోగి వ్యాధి నిరోధక వ్యవస్థను బలపరచడంలో హోమియో మందులు బాగా పనిచేస్తాయి. వ్యాధి తీవ్రత, కాలంను బట్టి చికిత్స ఇవ్వాల్సి ఉంటుంది. నిపుణులైన హోమియో వైద్యుల పర్యవేక్షణలో చికిత్స తీసుకుంటే వ్యాధి తీవ్రత తగ్గడంతో పాటు జీవితం ఆనందంగా గడపటానికి అవకాశం ఏర్పడుతుంది. దీంతోపాటు కొన్ని రకాల ఆహార నియమాలను పాటిస్తే ఆరోగ్యవంతమైన జీవితాన్ని పిల్లలకు అందించవచ్చు.


డాక్టర్ రవికిరణ్ (ఎం.డి., హోమియో)
గోల్డ్‌మెడల్ ఫర్ ఎక్సలెన్సీ ఇన్ మెడిసిన్
మాస్టర్స్ హోమియోపతి
అమీర్‌పేట్, కూకట్‌పల్లి, దిల్‌సుఖ్‌నగర్
హైదరాబాద్, విజయవాడ, కరీంనగర్
ఫోన్ : 7842 106 106
9032 106 106



# షుగర్ వ్యాధితో వచ్చే సమస్యలకు హోమియోతో చెక్

డయాబెటిస్ అదుపులో ఉన్నంత వరకు ఏ సమస్యా లేదు. కానీ అదుపులో లేకపోతే అనేక సమస్యలు వచ్చిపడతాయి. ముఖ్యంగా షుగర్ వ్యాధి దీర్ఘకాలం ఉన్నప్పుడు అనేక సమస్యలు వస్తాయి. అయితే వీటిని హోమియో చికిత్స తీసుకోవడం ద్వారా సమర్థవంతంగా అడ్డుకోవచ్చు.

**కంటి సమస్యలు :** డయాబెటిస్ దీర్ఘకాలంగాఉన్నప్పుడు కంటి సమస్యలు మొదలవుతాయి. కంటికి ఆక్సీజన్‌ను సరఫరా చేసే రక్తనాళాలు దెబ్బతింటాయి. దృష్టిలోపం ఏర్పడుతుంది. రాత్రివేళ చూడలేకపోతారు. నిర్లక్ష్యం చేస్తే కంటి చూపు పూర్తిగా పోయే అవకాశం ఉంటుంది. ఈ సమస్యను డయాబెటిక్ రెటినోపతి అంటారు.

**కిడ్నీ :** దీర్ఘకాలం పాటు డయాబెటిస్‌ను అదుపులో ఉంచుకోనప్పుడు కిడ్నీలో రక్తనాళాలు దెబ్బతింటాయి. దీన్ని డయాబెటిక్ నెఫ్రోపతి అంటారు. ఎక్కువ రోజులు షుగర్ నియంత్రణ లేని వారిలో ఈ సమస్య కనిపిస్తుంది. ప్రాథమిక దశలో కిడ్నీ వ్యాధికి ఎటువంటి లక్షణాలు కనిపించవు. కానీ దీర్ఘకాలంలో కిడ్నీ ఫెయిల్యూర్‌కు దారితీస్తుంది.

**డయాబెటిక్ న్యూరోపతి :** మధుమేహ రోగుల్లో కనిపించే మరో సమస్య ఇది. మధుమేహం దీర్ఘకాలం పాటు కొనసాగినపుడు రక్తనాళాలు దెబ్బతింటాయి. పాదాలు, చేతులు, కాళ్లు, వేళ్లలో నొప్పులు వంటి లక్షణాలుంటాయి. కాళ్లలో తిమ్మిర్లు, శక్తి లేనట్లుగా అనిపించడం జరుగుతుంది. నడుస్తుంటే పట్టులేనట్లుగా ఉంటుంది. ఈ సమస్యను డయాబెటిక్ న్యూరోపతి అంటారు.

**రక్తనాళాలు-గుండె :** డయాబెటిస్ అదుపులో లేనప్పుడు రక్తనాళాల్లో అడ్డంకులు ఏర్పడటం, గుండె జబ్బులు రావడం జరుగుతూ ఉంటుంది. డయాబెటిస్ రోగుల్లో 65 శాతం మంది గుండె జబ్బుల మూలంగానే చనిపోతున్నారు.

**గమ్ డిసీజ్ :** దీన్ని పెరిడాంటల్ డిసీజ్ అని కూడా అంటారు. వీరిలో దంతాలపైన ఎక్కువగా గారపడుతుంటుంది. లాలాజలం తక్కువగా ఉంటుంది. ఇవన్నీ గమ్ డిసీజ్‌కు దారితీస్తాయి. వీరిలో చిగుళ్ల నుంచి రక్తస్రావం అవుతుంది.

**డయాబెటిక్ ఫుట్ :** డయాబెటిస్ మూలంగా ఇన్‌ఫెక్షన్లపై పోరాడే శక్తి తగ్గిపోతుంది. చిన్న గాయమైనా మానడానికి చాలా కాలం పడుతుంది. మధుమేహ రోగుల్లో కనిపించే సాధారణ సమస్య డయాబెటిక్ ఫుట్. బాక్టీరియా ఇన్‌ఫెక్షన్ చర్మం, కణాల గుండా కండరాలు, ఎముకలకు వ్యాపిస్తుంది. ఇది గాంగ్రీన్‌గా మారుతుంది. రక్తసరఫరా సరిగ్గా లేకపోవడం మూలంగానే ఈ సమస్య తలెత్తుతుంది. ఇన్‌ఫెక్షన్ రక్తంలోకి చేరితే ప్రాణాలుపోయే ప్రమాదం కూడా ఉంది.

**అంగస్తంభన సమస్యలు :** డయాబెటిస్ అదుపులో లేనప్పుడు పురుషుల్లో అంగస్తంభన సమస్యలు కనిపిస్తాయి. రక్తనాళాలు దెబ్బతినడం వల్ల రక్తసరఫరా సరిగ్గా జరగక అంగస్తంభన సమస్యలు మొదలవుతాయి.

**హోమియో చికిత్స :** హోమియో వైద్య విధానంలో వ్యాధి లక్షణాలను పరిగణలోకి తీసుకోవడమే కాకుండా మూలకారణాన్ని తెలుసుకుని అందుకు అనుగుణమైన చికిత్సను అందించడం జరుగుతుంది. శారీరక, మానసిక లక్షణాలను పరిశీలించి మందులు ఇవ్వడం జరుగుతుంది. అనుభవజ్ఞులైన హోమియో వైద్యుల పర్యవేక్షణలో చికిత్స తీసుకుంటే డయాబెటిస్ వల్ల వచ్చే సమస్యలను సులభంగా నివారించుకోవచ్చు.

ట్రావెలోకం



కప్పడోకియా...
ఫెయిరీ చిమ్నీలు

Turkey ...The Wonder Land

# క్రీస్తు పూర్వపు వింతలెన్నో చూశాం

**ప్రపంచమంతా కలిపి ఒకే దేశమైతే, దానికి రాజధాని అయ్యే అర్హత ఒక్క ఇస్తాంబుల్‌కే ఉందని ఏ మహాను భావుడన్నాడో గానీ, ఆ నగరాన్ని మా కళ్లతో ప్రత్యక్షంగా వీక్షించినప్పుడు ఆ మాట వందశాతం నిజమనిపించింది. ఎప్పట్నించో వేసుకున్న ప్లాన్ ప్రకారం నవ జంటలం (పద్దెనిమిది మందిమి) వివిధ ప్రాంతాల నుండి కూడబలుక్కుని ఒక శుభ ముహూర్తంలో ఇస్తాంబుల్ నేలపై వాలిపోయాం. తిరుమల, రోమ్‌ల మాదిరే ఇస్తాంబుల్ కూడా ఏడు కొండలపై వెలసిన నగరం. ఒకనాడు రోమన్, బైజాంటియన్, ఆటోమన్ సామ్రాజ్యాలకు రాజధానిగా ఉన్న ఆ నగరం నేటి టర్కీకి రాజధాని కాకపోవడం చిత్రమే! (ప్రస్తుత రాజధాని 'అంకారా') బెల్జియం దేశమంత పెద్దదీ నగరం. నిత్యం పదిహేను మిలియన్ల జన ప్రవాహంతో పొంగిపొరలుతూ ఉంటుంది. అగాథాక్రిస్టీ తన "Murder on the Orient Express" నవలను ఇస్తాంబుల్‌లోని పెరాపలాస్ హోటల్‌లో ఉన్నప్పుడు రాసిందట. అది సినిమాగా కూడా వచ్చింది. జేమ్స్‌బాండ్ సిన్మాలే కాదు, ఈ మధ్య మన మగధీర, దూకుడు లాంటి తెలుగు సినిమాల్లో కూడా టర్కీ అందాలను చూపించారు.**

ఇస్తాంబుల్‌లో మేమంతా వింధామ్ హోటల్‌లో బస చేశాం. మొదటిరోజు 'Spice Bazar' కు వెళ్లి అక్కడి రకరకాల సుగంధ ద్రవ్యాలను, ఎండుపళ్లను, టర్కిష్ స్వీట్స్‌ను చూడ్డమే కాదు, రుచి కూడా చూసి ఆనందించాం. ఆ రోజంతా అక్కడే సరిపోయింది. రెండో రోజు ఉదయం 'ప్రిన్సెస్' ద్వీపానికి నౌకాయానం. యూరప్ తీరంనుండి ఆసియా తీరానికి వెళ్తుంటే మధ్యలో తగిలే ఈ ద్వీపంలో దిగి గుర్రపు బగ్గీలలో తిరిగాం. మావాళ్లంతా సీఫుడ్, టర్కిష్ ఐస్క్రీంలు ఎక్కువగా ఆస్వాదించారు. సాయంకాలం గ్రాండ్ బజార్‌కు వెళ్లాం. గ్రాండ్‌బజార్ పైకప్పుపైనే Skyfall సిన్మాలో జేమ్స్‌బాండ్ మోటర్ సైకిల్‌పై శత్రువును వెంటాడుతాడు. సిరామిక్స్, కార్పెట్స్ నుంచి బంగారు బిస్కట్ల వరకూ అన్నీ లభించే గ్రాండ్ బజార్‌లో షాపింగ్ చేయడం ఒక థ్రిల్. లోకల్ ట్రామ్స్‌లో ప్రయాణం మరో కొత్త అనుభవం.




## నీలిమసీదు అందాలు

ఇస్తాంబుల్ నగరాన్ని రెండుగా విడదీసేది బోస్ఫారస్ (ఆవు ఈదిన దారి) అఖాతం. ఇది Black Sea ని

Sea of Marmara తో కలుపుతుంది. మర్మారా సముద్రం ప్రపంచంలోనే అతి చిన్న సముద్రం. టర్కిష్ ప్రజలు దీనిని 'తియ్య సముద్రం' అని పిలుస్తారు ప్రేమగా. ఒకసారి ఆ నీళ్లు తాగినవారికి దప్పిక తీరదంటారు. ఆ రాత్రి క్రూయిజ్‌లో బోస్ఫారస్ వంతెన రంగులు వెదజల్లడాన్ని తన్మయంగా వీక్షించాము. క్రూయిజ్‌పై టర్కిష్ బెల్లీ డాన్సు, జానపద నృత్యాల్ని తిలకించడం మరో గొప్ప ఆనందం. మూడోరోజు ఉదయం 'సుల్తాన్ అహమద్ కామి' అని పిలువబడే ప్రసిద్ధ నీలిమసీదు (Blue Mosque)ను సందర్శించాం. ఆరు గోపురాలున్న అలాంటి మసీదు ప్రపంచంలో మరెక్కడా లేదంటారు. 1609 - 1616 మధ్యకాలంలో 'మెహమత్ ఆగా' శిల్పి పర్యవేక్షణలో నిర్మించిన మసీదు అది. 260 కిటికీలు, ఇరవై వేల నీలి ఆకుపచ్చ రంగు ఫలకాలు కలిసి దానికి 'నీలి మసీదు' నామాన్ని సార్థకం చేసాయి.



హాట్ ఎయిర్ బెలూన్

## ప్రవక్త వాడిన వస్తువుల మ్యూజియం

అక్కడ్నుంచి టాప్‌కాపి (ఫిరంగి ద్వారం) మ్యూజియం చేరుకున్నాం. దీన్ని రెండవ మహమద్ క్రీ.శ. 1462లో కట్టించాడు. ఒకనాడు రాజప్రాసాదమైన ఆ భవనం నేడు మ్యూజియంగా అలరారుతోంది. పర్షియా నుండి కొల్లగొట్టబడిన ఇస్మాయిల్ సింహాసనం, మూడు వజ్రాలు పొదగబడిన టాప్‌కాపి బాకు, 250 కిలోల బరువున్న స్వర్ణ సింహాసనం, రకరకాల రాజదుస్తులు ఈ మ్యూజియంలో ఉన్నాయి. ఆ భవనంలోనే రాజమాత నివాసం, అంతఃపుర స్త్రీల మందిరాలు, సుల్తాను శయ్యాగారం అన్నీ అద్భుతమైనవే. మరోచోట మహమ్మదు ప్రవక్త వాడిన ధనుస్సు, ఖడ్గం చూశాం. ప్రవక్త స్పర్శతో పునీతమైన మందసాల్ని చూసి జన్మ ధన్యమైనదిగా భావించాం. ప్రవక్త దంతం, శిరోజాలున్న చిన్న చిన్న పెట్టెలు, ఆనాటి పవిత్ర గ్రంథాల వ్రాత ప్రతులు ఎన్నో భద్రపరచబడి ఉన్నాయి.



భార్యతో వ్యాసకర్త

## టర్కీ ప్రజలు భోజనప్రియులు

టర్కీ (టుర్కిస్తాన్)లో చలామణీ అయ్యే ద్రవ్యాన్ని టుర్కిష్ లీరా అంటారు. ఒక లీరా దాదాపు 28 రూపాయలకు సమానం. ఒక డాలర్‌కు 2.14 లీరాలు. ఒకరకం కోడిని మనం టర్కీకోడి అని పిలిస్తే, మామూలు కోడిని అక్కడ 'హింద్' అని పిలుస్తారు. జనాభాలో ఎక్కువ శాతం ముస్లిములే అయినా ఉదారవాదం ఎక్కువ. ప్రజలు చాలా కలుపుగోలుగా ఉంటారు. మన స్త్రీలు రంగురంగుల చీరలు ధరించి బయటకు రాగానే అక్కడివాళ్లు ఫోటోలకోసం ఎగబడడం సరదాగా అనిపించింది. టర్కీవాళ్లు మంచి భోజన ప్రియులు. వీధుల్లో కనిపించే టర్కిష్ కబాబ్‌లు, డిలైట్‌లు, ఉడకబెట్టిన మొక్కజొన్న పొత్తులు, ఆరెంజ్ జ్యూస్, పుచ్చ, చెర్రీ, ఆల్మండ్, పీచ్, వెజిటబుల్ సలాడ్‌లు, తియ్యని మజ్జిగ, రకరకాల బ్రెడ్స్ జిహ్వానూరిస్తాయి.

## బెలూన్ నుంచి సూర్యోదయం

నాలుగవరోజు కప్పడోకియా (Cappaddocia) యాత్రకు బయల్దేరాం. ఇస్తాంబుల్ నుండి 'కెసరి' ఎయిర్‌పోర్టులో దిగి, అక్కడ్నుంచి లగ్జరీ బస్సులో సహజ రాతి చిమ్నీల నగరంగా పేరుగాంచిన 'గొరిమి' (నీవు చూడలేవు - అని అర్థం) మీదుగా, ఎర్రనది (Red River) దాటి ఎవనాస్ చేరాం. అక్కడ హిల్టన్ డబుల్ ట్రీ హోటల్లో బస చేశాం. మర్రోజు ఉదయం హాట్ ఎయిర్ బెలూన్‌లో భూమికి 800 మీటర్ల ఎత్తు నుంచి సూర్యోదయాన్ని చూడడం నిజంగా ఒక అద్భుతమైన అనుభవం. ఎటు చూసినా బెలూన్లు. క్రింద గొరిమి ఓపెన్ ఎయిర్ మ్యూజియం, ఫెయిరీ చిమ్నీలు, కొండలు, ద్రాక్షతోటలు, మైదానాలు, బార్లీ గోధుమ పొలాలు .. చూడ్డానికి కళ్లు చాలవేమో అన్నంత అందంగా కనిపించాయి.



నీలి మసీదు

## భూగర్భ నగరంలోకి ...

కప్పడోకియా ప్రాంతం టర్కీకి గుండెకాయలాంటిది. అగ్నిపర్వతపు లావా గడ్డకట్టి ప్రకృతిసిద్ధమైన వాన, గాలి, ఎండ, మంచులకు కరిగి ఏర్పడిన శిలారూపాలలో ఒంటెలు, చిమ్నీలు .. రకరకాల రూపాలను చూడొచ్చు. ఆ తెల్లని కొండరాళ్లను తొలిచే క్రైస్తవులు తమను తరుముకు వస్తున్న అరబ్ సైనికుల నుండి తప్పించుకోవడానికి ఆ కొండల్లో పట్టణాలను, చర్చిలతో సహా నిర్మించుకున్నారట ఒకనాడు.

కప్పడోకియా అనే పదం 'కట్ పక్ టుక్యా' అనే పర్షియన్ పదం నుండి వచ్చిందంటారు. అందమైన గుర్రాలుండే ప్రాంతమని అర్థం. 5 వేల చదరపు కి.మీ. విస్తీర్ణముండే కప్పడోకియాలో 'గొరిమి' ప్రాంతం శిలారూపాలకు ప్రసిద్ధి.

కొండగుహల పట్టణాలు చూశాక భూగర్భంలో నిర్మించిన నగరం చూడ్డానికి వెళ్లాం. క్రీస్తుపూర్వమే నిర్మించారని చెప్పబడ్తున్న ఆ భూగర్భనగరాలు ప్రపంచంలోని తొమ్మిదో వింతగా చెబుతారు. కప్పడోకియాలో ఉన్న 36 భూగర్భ నగరాలలో డెరింకుయు ప్రసిద్ధమైంది. దాదాపు 20 అంతస్థులున్న ఈ నగరంలో 8 వ అంతస్థు వరకు వెళ్లే వీలున్నా ప్రస్తుతం సందర్శకులను 4 వ అంతస్థు వరకే అనుమతిస్తున్నారు. ఈజిప్టు పిరమిడ్ల నిర్మాణానికి లక్షమంది అనేక ఏళ్లు కష్టపడితే, ఈ భూగర్భ నగర నిర్మాణాలకు ఇంకెన్ని లక్షలమంది పనిచేసి ఉంటారనేది ఊహకందని విషయం.

## శ్వేత కొలనుల్లో జలకాలాట

అవానాస్ (కప్పడోకియా) నుండి 'పాముక్కలే' కు 9 గంటల ప్రయాణం. వందమీటర్ల ఎత్తుండి, 4 కి.మీ. విస్తీర్ణంతో, సహజ ఈత కొలనులతో, సున్నపురాయి తెల్లగా పాలనురుగలా మెరుస్తుంటే ఎటు చూసినా దూసిపోసిన పత్తి గుట్టల్లా కళ్లు చెదిరే అందం పాముక్కలేది. అందుకే దాన్ని Cotton Castle అన్నారు. ఆ నీటికి కీళ్ల నెప్పులూ, ఆస్తమా వ్యాధులూ తగ్గించే గుణం ఉందట. ఎక్కడ చూసినా ఆ గోరువెచ్చటి నీటిలో స్నానం చేస్తూ కనిపించే యాత్రికులే. భూమి పొరలలోని నెర్రెల నుంచి పైకుబికిన వేడినీటిలో ఉన్న కాల్షియం కార్బనేటే ఘనీభవించి కొండపై మందమైన పొరగా ఏర్పడి ఈ అద్భుతాన్ని సృష్టించింది.



ఎఫెసస్‌లోని సెల్సస్ లైబ్రరీ శిథిలాలు

ఈ శ్వేత పర్వతం ఎగువనే పవిత్ర నగరంగా పేరుబడిన హీరాపొలిస్ (Hierapolis) శిథిలాలున్నాయి. పెర్గామన్ రాజు రెండవ యుమెనిస్ దీనిని క్రీ.పూ. రెండవ శతాబ్దిలో నిర్మించాడు. పక్కనే ఉన్న నెక్రోపొలిస్‌లో వేలాది సమాధులు కనిపిస్తాయి. దగ్గర్లోనే ఆనాటి రోమన్ స్నానాల గదులు, అపోలో దేవాలయపు శిథిలాలు, పదివేల మంది కూర్చోగలిగిన థియేటర్ ఉన్నాయి.



కుశాదాసి బీచ్‌లో రంగులు మారే ఆకాశం

## క్షణం క్షణం మారే రంగుల ఆకాశం

పాముక్కలే నుంచి పక్షుల ద్వీపమైన కుశాదాసి చేరుకునేసరికి సాయంకాలమైంది. అక్కడి సూర్యాస్తమయం చూసి తీరాలి. సముద్రంలోకి సూర్యుడు అస్తమిస్తుంటే క్షణక్షణానికి ఆకాశంలోను, సముద్రంలోను మారే వర్ణాలను వర్ణించడం ఎవరికీ సులువు కాదు. మేమున్న సముద్రతీరపు హోటల్ పేరు 'లెబ్లా'. ఆ హోటల్‌కు దగ్గర్లోనే ఉన్న బీచ్ పేరు 'లేడీస్ బీచ్'. 52 కి.మీ. పొడవునా చక్కని రిసార్ట్‌లతో, స్వచ్ఛమైన సముద్ర జలాలతో ఎగియన్ తీరం కనువిందు చేసింది.

మరుసటి రోజు ఉదయం మా ప్రయాణం పాత ప్రపంచపు ఏడు వింతల్లో ఒకటైన ఆర్టెమిస్ దేవాలయం వైపు సాగింది. అదే ఎఫిసస్. ఆ దేవాలయానికి ఆనవాలుగా ప్రస్తుతం ఒకటే శిలాస్తంభం మిగిలింది. తర్వాత వర్జిన్ మేరీ నివసించినట్లు చెప్పబడ్తున్న ప్రాంతానికి వెళ్లాం. క్రైస్తవులు, ముస్లిములు కూడా ఆరాధించే మేరీమాతకు అక్కడ ప్రతిరోజూ ఐదుసార్లు ప్రార్థనలు జరగడం విశేషం. ఆమెకు మొక్కుకుని అక్కడున్న జలధారల రుచి చూసి, మా కోర్కెలను ఒక కాగితంపై రాసి మేరీమాతకు నివేదించాము.

మరుసటి రోజు కుశాదాసి నుంచి ఇజ్మీర్ బస్సులో వెళ్లి అక్కడ్నుంచి ఇస్తాంబుల్‌కు చేరి ఆ తర్వాత ఇండియా చేరుకున్నాం. పది రోజుల యాత్రలో ఎన్నో మధురమైన అనుభవాలను, అనుభూతులను మూటగట్టుకుని తిరిగి వచ్చాం. విలియం బట్లర్ ఈట్స్ మాటల్లో చెప్పాలంటే -

'అక్కడ సంగీత పాఠశాల లేదు. కానీ దివ్యమైన
ఆ స్మృతి చిహ్నాలను సందర్శించడానికే
నేను ఉప్పొంగే సముద్రాలను దాటి
పవిత్ర బైజాంటియమ్ నగరానికి వచ్చాను.

- డా. లంకా శివరామప్రసాద్
88978 49442

బోస్ఫరస్ బ్రిడ్జి దగ్గర మా బృందంలో కొందరు



శృంగార జీవితం సాఫీగా ఉన్నంతవరకు ఏ ఇబ్బందీ లేదు. శీఘ్రస్ఖలనం, అంగస్తంభన వంటి సమస్యలు వచ్చిపడితే ఒక్కసారిగా సంసారంలో కుదుపు మొదలవుతుంది. భార్యాభర్తల మధ్య అసంతృప్తి విడాకుల వరకు దారితీస్తుంది. అలాగే సుఖవ్యాధుల మూలంగా కూడా దాంపత్య జీవితంలో సమస్యలు మొదలవుతాయి. చాలా మంది సుఖవ్యాధుల గురించి వైద్యులకు చెప్పుకోవడానికి కూడా వెనకంజ వేస్తుంటారు. నిజానికి హోమియో చికిత్సతో శీఘ్రస్ఖలనం, అంగస్తంభన వంటి సమస్యలు, గనేరియా, సిఫిలిస్, హెర్పిస్ వంటి సుఖవ్యాధులు సమూలంగా దూరమవుతాయి. చేయాల్సిందల్లా అనుభవజ్ఞులైన హోమియో వైద్యుని దగ్గరకు వెళ్లడమేనని అంటున్నారు హోమియో వైద్యనిపుణులు డాక్టర్ టి.ప్రభాకర్.

# శృంగార జీవితం ఇక సుఖమయం


డాక్టర్ టి. ప్రభాకర్
ఎం.డి., హోమియో
మేనేజింగ్ డైరెక్టర్, హోమియో ట్రెండ్స్
హైదరాబాద్, సికింద్రాబాద్,
విజయవాడ
ఫోన్స్: 77 3000 3000,
77 3000 4000




## శీఘ్రస్ఖలనం

ఇది దాంపత్యసుఖసమస్య. అంగప్రవేశం చేసిన వెంటనే వీర్యస్ఖలనం అవుతుంది. సంతృప్తి ఉండదు. పురుషుల్లో ఇది తీవ్రమైన అసంతృప్తిని కలిగిస్తుంది. ఈ సమస్యకు కారణం ఒత్తిడి, మానసిక సమస్యలు, హార్మోన్ లోపాలు, కండరాలు, నరాలు, రక్తనాళాల పాత్ర ఎక్కువగా ఉంటుంది. పరిశోధన ల ద్వారా తేలిన నిజమేమిటంటే ...

- రక్తనాళాల్లో, నాడీవ్యవస్థలో ఉండే సెరటోనిన్ పరిమాణం తగ్గడం
- వంశానుగతంగా, జన్యుపరంగా వచ్చే లోపాలు
- ప్రొస్టేట్ వ్యాధులు, మూత్రనాళంలో వాపు, ఇన్‌ఫెక్షన్లు
- అధిక రక్తపోటు, డయాబెటిస్, మద్యపానం
- యాంటీ డిప్రెషన్ మందులు వాడటం, వెన్నెముక గాయాలు, పెరాలసిస్
- హైపర్ లేక హైపో థైరాయిడ్, ఇతర ప్రమాదాలు, శస్త్రచికిత్సలు, నరాలు దెబ్బతిన్న వారిలో ఈ సమస్య రావచ్చు.

**హోమియో చికిత్స :** ఈ వైద్యవిధానంలో వ్యాధి మూలాలను సరిచేయుటకు అత్యంత శక్తివంతమైన, సులభమైన, సైడ్‌ఎఫెక్ట్స్ లేని చికిత్స ఉంది. వ్యాధి నివారణ, అవగాహన, ఆహార విహారాలు, చేయాల్సిన ఇతర శారీరక వ్యాయామాలు, అనుభవజ్ఞులైన వైద్యులచే చికిత్స ఇవ్వడం ద్వారా సమస్య ఇట్టే దూరమవుతుంది.



## అంగస్తంభన సమస్యలు

ఎలాంటి అనారోగ్య కారణం లేకుండా శృంగారంలో విఫలం అవుతుంటారు. 22 శాతం మంది యువకుల్లో, నడివయస్సు వారిలో ఈ సమస్య ఎదురవుతూ ఉంటుంది. 30 శాతం మంది నడి వయస్సు వారిలో వైవాహిక సమస్యలకు, విడాకులకు కారణమవుతుంది. శృంగార జీవితం దెబ్బతింటుంది.

**వ్యాధి లక్షణాలు :** పూర్తిగా లేక అసంపూర్తిగా అంగం స్తంభించడం, శృంగారంలో విఫలం కావడం

**కారణాలు :** మత్తుమందులు వాడటం, హార్మోన్ల అసమతుల్యత, వంశపారంపర్యత, జీవనవిధానం, వృద్ధాప్యం, క్షణం తీరిక లేకుండా పనిచేయడం, ఎక్కువగా కూర్చోవడం, మానసిక సమస్యలు, థైరాయిడ్ సమస్యలు, రక్తపోటు వంటివి కారణమవుతాయి. ఆహారవిహారాల్లో మార్పులు, విలాసాలు, వ్యసనాల వల్ల కూడా లైంగిక పటుత్వం తగ్గిపోతుంది.

**నిర్ధారణ పరీక్షలు :** డుప్లెక్స్ అల్ట్రాసౌండ్, పెనైల్ నర్వస్ ఫంక్షన్స్, పెనైల్ యాంజియోగ్రామ్, ఎమ్ఆర్ఐ తదితర పరీక్షలు ఉపయోగపడతాయి.

**చికిత్స :** కౌన్సెలింగ్ తీసుకోవడం, మందులు వాడటం ద్వారా పరిస్థితి చక్కబడేలా చేయవచ్చు. వ్యాధి మూలాలను శోధించి సలహా ఇవ్వడం, మందులు ఇవ్వడం ద్వారా అంగస్తంభన సమస్యలు దూరమయి చక్కని శృంగార జీవితం గడిపే అవకాశం లభిస్తుంది.

## సుఖవ్యాధులు

శృంగారం ద్వారా వ్యాపించే వ్యాధులను సుఖవ్యాధులంటారు. ఈ వ్యాధుల బారినపడిన వ్యక్తులు ఎలాంటి లక్షణాలు లేకుండా బయటకు ఆరోగ్యమైన వ్యక్తుల మాదిరిగానే కనిపిస్తారు. వీరితో శృంగారం జరిపిన వారికి వ్యాధులు సులభంగా సోకుతాయి. చాలా మంది సుఖవ్యాధుల గురించి డాక్టర్లతో చెప్పుకోలేక, చికిత్సకు దూరమై నరకం అనుభవిస్తుంటారు. భాగస్వాములతో చెబితే అసహ్యించుకుంటారని దాచిపెడతారు. దీంతో సమస్య ముదిరి మరింత ఎక్కువవుతుంది.

**రకాలు :** సిఫిలిస్, గనేరియా, క్లమీడియా, ట్రైక్రోమోనిలియాసిస్, హెర్పిస్, హెపటైటిస్ బి, హెచ్ఐవి, హెర్పిస్ జోస్టర్, పాపిల్లోమా వైరస్.

**స్త్రీలో సుఖవ్యాధులు :** శరీర నిర్మాణపరంగా స్త్రీలలో సుఖవ్యాధులు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. వ్యాధి సోకిన వెంటనే లక్షణాలు కూడా కనపించకపోవచ్చు. దీంతో వ్యాధి ముదిరే వరకు చికిత్స తీసుకోరు. కొన్నిరకాల సుఖవ్యాధుల మూలంగా దీర్ఘకాలంలో పొత్తికడుపులో నొప్పి, సంతానలేమి, గర్భాశయ ముఖద్వారా కేన్సర్ వంటివి రావచ్చు.

**హెర్పిస్ జెనిటాలిస్ :** వైరస్ మూలంగా వస్తుంది. 2-7 రోజుల్లో లక్షణాలు బయటపడతాయి. పురుషాంగం, యోని భాగంలో నీటి పొక్కులు వస్తాయి. చితికి పుండ్లు పడి మానుతుంటాయి. మళ్లీ మళ్లీ వస్తుంటాయి.

**గనేరియా :** సుఖవ్యాధుల్లో మొదట కనిపించే లక్షణం మూత్రంలో మంట. మూత్రనాళం దగ్గర దురదగా ఉంటుంది. జిగురు ద్రవం ఉంటుంది. పొత్తికడుపులో నొప్పి, మంట, వీర్యంలో మంట, రక్తం వంటి లక్షణాలుంటాయి.

**జననాంగాలపై పులిపిర్లు :** వైరల్ వార్ట్స్ అంటారు. హెచ్‌పీవీ వైరస్ వల్ల వస్తుంది. శృంగారంలో పాల్గొన్న తరువాత ఐదారునెలల తరువాత జననావయవాలపై పులిపిర్లు వస్తాయి. గుత్తులుగా క్యాలీఫ్లవర్ల మాదిరిగా వస్తాయి.

**సిఫిలిస్ :** శృంగారం తరువాత మూడు నాలుగు రోజుల్లో వ్యాధి లక్షణాలు బయటపడతాయి. జననాంగాల మీద పుండ్లు పడి ఎర్రగా మారతాయి. నొప్పి, జ్వరం, గజ్జల్లో బిళ్లగట్టుట వంటి లక్షణాలుంటాయి.

**హెచ్ఐవి ఎయిడ్స్ :** రోగనిరోధక వ్యవస్థను నాశనం చేస్తూ చివరకు ఎయిడ్స్‌గా మారుతుంది. జ్వరం, జలుబు, విరేచనాలు, దగ్గు, నీరసం, బరువుతగ్గిపోవడం వంటి లక్షణాలుంటాయి.

**హెపటైటిస్ బి :** రక్తం, లాలాజలం, విరేచనాలు, వీర్యం, యోని ద్రవాలు లాంటి పదార్థాలలో వైరస్ ఉంటుంది. తల్లిపాలు, శృంగారం, రక్తమార్పిడి, డ్రగ్స్, పచ్చబొట్టు, ఇతరులు ఉపయోగించిన బ్లేడ్స్ వాడటం వల్ల వ్యాపిస్తుంది. కాళ్లవాపు, పొట్ట ఉబ్బరం, ఆకలి తగ్గిపోవడం, వాంతులు, మూత్రం పచ్చగా రావడం, జ్వరం వంటి లక్షణాలుంటాయి.

**చికిత్స :** అనుభవజ్ఞులైన వైద్యులు వ్యాధి మూలాలను గుర్తించి చికిత్స అందిస్తే సుఖవ్యాధులు సమూలంగా తొలగిపోతాయి. వ్యాధిలక్షణాలను తగ్గించడం కాకుండా మూలం తొలగించే విధంగా చికిత్స ఇవ్వడంతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుంది.



సెలబ్రిటీ

శీతల్ మహాజన్

ఆకాశంలో కొన్ని వేల అడుగుల ఎత్తులో ఎగురుతున్న విమానంలో నుంచి గాలి పీడనాన్ని తట్టుకుంటూ ఒక్కసారిగా నేల మీదకి దూకాలి. అంతేనా... సహచరులతో సమన్వయం చేసుకుంటూ గాలిలో తేలియాడుతూనే పలు విన్యాసాలు చేయాలి. నిర్దేశించుకున్న సమయంలో, నిర్దేశించుకున్న చోట సేఫ్‌గా లాండవ్వాలి. 'స్కై డైవింగ్'... టీవీలో చూడటానికి బాగుంటుంది గానీ, ఆ సాహసాన్ని చేయాలంటే మగాళ్లకే చెమటలు పడతాయి. అలాంటిది ఒక మహిళ ఆ సాహస క్రీడలో రాణించి... ఒకటి కాదు రెండు కాదు 640 సార్లు స్కై డైవింగ్‌లు చేసిందంటే మాటలా? గత పదేళ్లుగా ఈ క్రీడలో తన సత్తాచాటుతూ యువతరానికి స్ఫూర్తిగా నిలిచింది పుణేకు చెందిన శీతల్ మహాజన్.

# ఆమె ఆకాశంలో పక్షి!

ఆకాశానికి రెక్కలు కట్టుకుని ఎగిరే వయసులో శీతల్ ఆకాశంలో నుంచి కిందికి దూకాలని కలలు కన్నది. సరిగ్గా పదేళ్ల క్రితం 21 ఏళ్ల శీతల్ మహాజన్‌కు స్కై డైవింగ్ చేయాలనే కోరిక కలిగింది. తన ఆసక్తిని తండ్రికి చెబితే ఆయన అడ్డుచెప్పకుండా సొంతింటిని బ్యాంకుకు తనఖా పెట్టి కూతుర్ని స్కై డైవింగ్‌లో శిక్షణ కోసం విదేశాలకు పంపాడు. ఆయన నమ్మకాన్ని ఆమె వమ్ము చేయలేదు. ఏప్రిల్ 2004లో ఆర్కిటిక్ ప్రాంతంలోని నార్త్ పోల్ దగ్గర 2,400 అడుగుల ఎత్తు నుంచి శీతల్ పారాచూట్ సాయంతో ధైర్యంగా కిందికి దూకింది. ఆ విధంగా మన దేశంలో స్కై డైవింగ్ చేసిన తొలి సివిలియన్ మహిళగా రికార్డు సృష్టించింది. అప్పటి నుంచి ఆమె వెనుదిరిగి చూడలేదు. స్కైడైవింగ్‌ను తన కెరీర్‌గా మలుచుకుని ఇప్పటిదాకా 640 సార్లు జంప్ చేసి 8 ప్రపంచ రికార్డులను, 7 జాతీయ రికార్డులను తన సొంతం చేసుకుంది. అయితే ఈ సాహస క్రీడకు మన దేశంలో అనుమతి లేదు. ఆ మధ్య ఒకరికి ఇస్తే ఆమె స్కై డైవింగ్ చేసి ప్రాణాలు పోగొట్టుకుంది. అప్పటి నుంచి మళ్లీ ప్రభుత్వం ఆర్మీ అధికారులకు తప్ప సాధారణ పౌరులకు అనుమతి ఇవ్వడం లేదు. "ఆ సంఘటన తర్వాత కేవలం డిఫెన్స్ వారికే అనుమతి ఇస్తున్నారు. మన దేశంలో ఈ క్రీడను పాపులర్ చేయాలని నేను పట్టుదలగా ఉన్నాను. కానీ అందుకు అధికారుల సహకారం లభించట్లేదు. ప్రపంచంలో 97 దేశాలు స్కై డైవింగ్‌ను క్రీడగా గుర్తించాయి.



తోటి స్కై డైవర్స్‌తో ...

పోటీలను కూడా నిర్వహిస్తున్నాయి. వాటిల్లో మన ఆర్మీవాళ్ల తప్ప ఈ దేశ మామూలు పౌరులు ఎందుకు పాల్గొనకూడదు?" అని ప్రశ్నిస్తోంది శీతల్.

స్కై డైవింగ్ శిక్షణలో శీతల్‌కు అమెరికా సర్టిఫికెట్ కూడా ఉంది. ఇటీవల ఆమె స్థాపించిన ఫీనిక్స్ స్కై డైవింగ్ అకాడమీ ద్వారా 85 మంది భారతీయ యువతీ యువకులకు స్పెయిన్‌లో (ఇక్కడే 'జిందగీ మిలేగి నా దొబారా' షూటింగ్ జరిగింది) శిక్షణ ఇచ్చి వారితో విజయవంతంగా స్కై డైవింగ్ చేయించడమేగాక రికార్డు (గంటలో 35 మంది జంప్ చేశారు) సృష్టించింది. ఆ బ్యాచ్‌లో 13 ఏళ్ల ఒక చిన్నారి కూడా ఉండటం విశేషం.



ప్రస్తుతం కవల పిల్లలకు తల్లయిన శీతల్ పెళ్లి కూడా అప్పట్లో ఒక రికార్డే అంటే ఆశ్చర్యమేస్తుంది. గగనతలాన హాట్ ఎయిర్ బెలూన్‌లో పెళ్లి చేసుకున్న తొలి భారతీయురాలిగా ఆమె రికార్డు సృష్టించింది. "వ్యక్తిగతంగా నా పేరిట చాలా ప్రపంచ రికార్డులున్నాయి. అయితే నా దేశ ప్రజలతో ఈ క్రీడలో మరిన్ని రికార్డులు సాధింప చేయాలనే కోరిక నాకుంది. ప్రభుత్వం నాకు పద్మశ్రీ గౌరవాన్ని ఇచ్చి సరిపెట్టుకోమంటోంది కానీ మనదేశంలో స్కై డైవింగ్‌కు ఉన్న ఆటంకాలను తొలగించాల్సిందిగా నేను అధికారులతో ఇప్పటికీ పోరాడుతూనే ఉన్నాను" అంటున్న శీతల్ ప్రతీ భారతీయుడూ భారతీయురాలూ ఒక్కసారైనా ఆకాశంలో నుంచి దూకే అద్భుత అనుభవాన్ని పొందితే చూడాలని ఆశ పడుతోంది. ఆమె ఆశ తీరకపోయినా.. కనీసం స్కై డైవింగ్ క్రీడగా మారాలని కోరుకుందాం.



# రేడియో నాటకం

## నివాళి

ఇటీవల మరణించిన ప్రముఖ కవి, రచయిత పైడి తెరేష్‌బాబు ఏడాది క్రితం రాసిన ఒక కొత్త ప్రయోగం ఈ 'రేడియో నాటకం'. రేడియో పుట్టుక నుండి ప్రపంచ వ్యాప్తంగా ఆ మాధ్యమంలో మార్పులను చెప్ప డానికి ఆయన ఎన్నుకున్న ప్రక్రియ ఇది. ఛానళ్ల తుపానులో కొట్టుమిట్టాడుతున్న రేడియో తన అస్తిత్వం కాపాడుకోడం కోసం చేస్తున్న ప్రయ త్నాల్ని కూడా ఇందులో ప్రస్తావించారు. వృత్తి రీత్యా రేడియో ప్రయోక్తయిన తెరేష్‌బాబు 'రేడి యో నాటకం అంటే - మౌఖిక సంప్రదాయానికి తిరుగులేని కొనసాగింపు' అని జోస్యం పలి కారు కూడా. ఆయనకు నివాళిగా అందిస్తున్న ఈ రచన అముద్రితం.

(స్థలం: అమెరికా సంయుక్త రాష్ట్రాల ఈశాన్యప్రాంతం
కాలం : 1938, అక్టోబరు 30వ తేదీ
దూరంగా రేడియోలోంచి ఏవో మాటలు, ధ్వనులు లీలగా వినిపిస్తున్నాయి.
ఆందోళనను సూచించే వాద్యసంగీతం.
ఒక గృహస్థుల ఇల్లు)

**గృహస్థు :** (కంగారుగా) ఏమేవ్! త్వరగా పెట్టేబేడా సర్దు...

**గృహిణి :** (తాపీగా) దేనికి.

**గృహస్థు :** (చిరాకు, ఆందోళన మేళవించిన కంఠంతో) ఓ పక్క రేడియో వింటూ కూడా ఎందుకని అడుగుతావేమిటి చెవిటి పీనుగా...రెండో ప్రపంచ యుద్ధం మొదలైందట.

**గృహిణి :** (ఆశ్చర్యంగా)అవునా....!!!

**గృహస్థు :** రేడియో విని చావు.

(రేడియో వాల్యూమ్ పెరిగింది. న్యూస్ రీడర్ గొంతు స్పష్టం గా లేదు. గరగర శబ్దాలొస్తున్నా మాట విని పిస్తోంది.)

**న్యూస్ రీడర్ :** ....ర్షియన్స్ మన దేశంమీద ఎప్పట్నుంచో కన్నేసిన సంగతి అమెరికన్లందరికీ తెలిసిం దే. కానీ...ఇలా ఏ మాత్రం ముంద స్తు హెచ్చరికలు లేకుండా దాడి చేస్తారని ఎవరూ ఊహించలేదు. దేశం యావత్తూ దేశాధ్యక్షుడి ప్రసంగం కోసం ఎదురుచూస్తోం ది...

**గృహిణి :** (కంగారుగా, భర్తతో) ఇప్పుడేమిటి సాధనం?

**గృహస్థు :** ఏముందీ..పెట్టే బేడా సర్దుకుని ఏ చె ట్టైనకో పుట్టైనకో దాక్కోవడమే.

(హడావుడిగా సామాన్లు సర్దు తున్న చప్పుడు)



(సన్నివేశం మారుతున్నట్టు విరామసంగీతం)

•••

(స్థలం : మన ఊరు; కాలం : ఇవాళే
మార్నింగ్‌వాక్ చేస్తున్నారు శ్రవణానందం, వినుమాన్లు. ఇద్దరి వయస్సు సుమారు అరవైకి అటుయిటుగా ఉంటుంది. నేపథ్యంలో పక్షుల కిలకిలారావాలు... ప్రశాంతతను సూచించే సంగీతం లీలగా వినబడుతూ క్రమంగా ఫేడవుట్ కావాలి)

**వినుమాన్లు :** (ఆసక్తిగా) పెట్టేబేడా సర్దుకున్న అమెరికన్లు ఆల్మోస్ట్ వీధుల్లోకి వచ్చేసారు. ఆ తర్వాత...?

**శ్రవణానందం :** (నవ్వి) ఆ తర్వాతేముంది. ఓ గంట తర్వాత తెలిసింది...

అదంతా నిజం కాదు, రేడియో నాటకం అని.

**విను :** (ఆశ్చర్యంగా) రేడియో నాటకమా....

**శ్రవ :** అవునోయ్! హెచ్.జి.వెల్స్ రాసిన 'వార్ ఆఫ్ ది వర ల్డ్' ఆధారంగా ఆర్సన్ వెల్స్ అనే కుర్రాడు సి.బి.ఎస్ రేడి యో వాళ్లకు చేసిచ్చిన నాటకం.

**విను :** రేడియో నాటకానికి అంత సీనుందా ప్రభూ...

**శ్రవ :** ఎంత సీనుందో చెప్తా విను. వార్ ఆఫ్ ది వరల్డ్ నాటకం రేపిన కలకలం గురించి ది న్యూయార్క్ టైమ్స్ అనే ప్రముఖ వార్తాపత్రిక మొదటి పేజీలో 'రేడియో నాటకం విని, నిజంగానే యుద్ధం మొదలైం దని భయభ్రాంతులైన ప్రజలు' అని అచ్చేసింది.

**విను :** రియల్లీ.

**శ్రవ :** ఇంకో సంగతి...ఈ నాటకం గురించి ఆ నెల్లో వివిధ పత్రికల్లో దగ్గర దగ్గర పన్నెండువేల అయిదొందల

వ్యాసాలు అచ్చయ్యాయి.

**విను :** బాప్‌రే బాప్.

**శ్రవ :** ఆ నాటకం విని హెచ్.జి.వెల్స్ అంతటి రచయిత స్వయంగా వెళ్లి ఆర్సన్‌వెల్స్‌ని కలిసి...'అదరగొట్టావ్ గదరా కుర్రాడా' అని మెచ్చుకున్నాడు. హిట్లర్‌కి ఈ సంగతి తెలిసి తన స్టయిల్లో 'ప్రజాస్వామ్యంలోని డొల్లతనానికి ఇదో ప్రతీక' అని వ్యాఖ్యానించాడు. అదీ...రేడియో నాటకానికున్న పవరు.

**విను :** ఒప్పుకుంటాగాని శ్రవణానందంగారూ...నాటకం సంగతి దేవుడెరుగు...టీవీలు వచ్చాక ఇవాళ అసలు రేడియోనే లేకుండా పోయిందిగా పాపం.

**శ్రవ :** మా ఇంట్లో ఉందిగా...పుణ్యం (నవ్వాడు చమత్కారంగా)

**విను :** రేడియో సెట్టుండగానే సరా...రేడియో స్టేషనుండొద్దూ...

**శ్రవ :** ఎన్ని స్టేషన్లు కావాలీ్కు. హైదరాబాద్ 'ఏ', హైదరాబాద్'బీ', వివిధ భారతి, విజయవాడ, విశాఖపట్నం, కడప, కొత్తగూడెం, వరంగల్, తిరుపతి, అనంతపురం, ఆదిలాబాద్, కర్నూల్, నిజామాబాద్...ఇవిగాక...

**విను :** ఆపండి మహాప్రభో...నా ఫోన్లో రేడియో మిర్చి, రెయిన్‌బో, బిగ్గెఫ్ఫెమ్‌లాంటివి తప్ప ఇవేవీరావు.

**శ్రవ :** ఎందుకొస్తాయి. నాలాగా ఒక రేడియో సెట్టు కొని ఇంట్లో పెట్టుకుంటే వస్తాయి.

**విను :** వస్తాయి సరే..వాటిలో రేడియో నాటకాలుంటాయా అన్నది పాయింటిక్కడ.

**శ్రవ :** పాయింట్ బ్లాంక్ రేంజ్‌లో ఉంటాయి.

**విను :** అప్పుడెప్పుడో నా చిన్నతనంలో ఆదివారం పొద్దున పదకొండింటికి సినిమా సౌండ్‌ట్రాక్స్‌ని ఎడిట్ చేసి ఓ గంటపాటు(గంభీరంగా ఎనౌన్స్ చేస్తున్నట్టు గొంతుమార్చి) 'జీవనజ్యోతి' రేడియో సంక్షిప్త శబ్దచిత్రం అని వేసేవాళ్లు.

**శ్రవ :** అవును. మా బామ్మ యితే చెవులు రిక్కించి మరీ వినేది.

**విను :** ఆ తర్వాత....ఆదివారప్పూటే మధ్యాహ్నం మూడింటికి ఓ గంట నాటకం వచ్చేది.

**శ్రవ :** ఇప్పటికీ వస్తోంది.

**విను :** అవునా!!! ఓ సారి చలంగారి 'పురూరవ' నాటకాన్ని వేసారు గురూజీ...అందులో శారదా శ్రీనివాసన్ గారి వాయిస్ వుంటుంది గదా... మైగాడ్... మైండ్ బ్లోయింగ్...

**శ్రవ :** బహుశా ఊర్వశి నిజంగా ఉండి, నిజంగానే నవ్వితే- ఆ నవ్వు శారదా శ్రీనివాసన్‌గారి నవ్వులాగే ఉంటుంది అచ్చంగా.

**విను :** ఎగ్జాక్ట్‌లీ. ముఖ్యంగా '...పురూరవా' అని పిలుస్తున్నపుడు చూడాలి నా సామిరంగా...(అంటూ నర్మగర్భంగా నవ్వాడు. ఆ నవ్వుతో శృతి కలిపాడు శ్రవణానందం)

**శ్రవ :** (నవ్వడం ఆపి) ఒక్క పురూరవ అనే ఏమిటి వినుమాన్లూ... కన్యాశుల్కం, వరవిక్రయం, బారిస్టర్ పార్వతీశం, కాలాతీత వ్యక్తులు, జీవన తరంగాలు, ఆరాధన, మహాకవి గాలిబ్, డాక్టర్ ఫాస్టస్... వీళ్ల సంగతి సరే పైడి తెరేష్ అనే గడుగ్గాయి లేడూ

**విను :** ఏదీ...రేడియో అనౌన్సర్...

**శ్రవ :** (నవ్వుతూ) వాడే...మొన్నా మధ్య 'చికెన్ మసాలా' అనే గంట నాటకం రాసాడు. హైదరాబాద్ కేంద్రంవాళ్లు ఆరేడు సార్లు ఆ నాటకాన్ని బ్రాడ్‌కాస్ట్ చేసారు...

**విను :** వార్నీ.

**శ్రవ :** దళితకోణం నుంచి ప్రపంచీకరణ గురించిన వ్యాఖ్యానం అది.

**విను :** వావ్! రేడియోలో అలాంటి నాటకాలు కూడా వస్తున్నాయా!!!

**శ్రవ :** వచ్చాయి. వస్తున్నాయి. ఇంకా వస్తాయి కూడా. అంతెందుకురా వినుమాన్లూ...మన బి.ఎల్.ఎన్. ఆచార్య లేడూ..

**విను :** ఏదీ... శబ్ద రత్నాకరం డిక్షనరీ సృష్టికర్త బహుజనపల్లి వారి...

**శ్రవ :** మునిమనవడు...! 'కథానాయిక మొల్ల' అనే నాటకం రాసాడు. ఇంటూరి వెంకటేశ్వర్రావుగారి కుమ్మరి మొల్ల నవల దానికి బేస్.

**విను :** ఐసీ...

**శ్రవ :** జనమంచి రామకృష్ణగారు తెలుసుగా.

**విను :** అయ్యో...నాకెందుకు తెలీదూ...

**శ్రవ :** ఆయన అప్పట్లో మద్రాసు కేంద్రంలో రేడియో డ్రామా ప్రొడ్యూసరుగా పన్చేస్తుండేవారు. కథానాయిక మొల్ల నాటకాన్ని రేడియోనాటకంగా చేద్దామని ఆయన ప్రపోజల్ పెట్టారు. స్టేషన్ డైరెక్టర్ వద్దన్నాడు. రామకృష్ణ గారు 'ఎందుకు?' అన్నారు. 'ఇందులో రామాయణ రచనకు పూనుకోవడానికి ముందు మొల్ల దళితుల్ని వెనకేసుకొచ్చి ఊరిపెద్దలతో గొడవపడే సీన్లు చాలా ఉన్నాయి. అవి తీసేస్తే 'ఓకే' అన్నాడట. (నవ్వి) మహాప్రభో అవి తీసేస్తే మొల్ల కేరక్టర్ లేదు. పైగా మనం చేరవలసింది అలాంటి నిరక్షరాస్య నిర్భాగ్య జీవితాలు సాగించేవారి లోగిళ్లకే. కావాలంటే ఆలిండియా రేడియో మాన్యువల్ చదవండి' అని నచ్చజెప్పిన మీదట కథానాయిక మొల్ల నాటకం రేడియోలో ప్రసారమయింది. ఇందులో గుమ్మడి, నిర్మలమ్మ వంటి సినీ ప్రముఖులు నటించడం విశేషం.



**విను :** అవునా...!

**శ్రవ :** ఇంకో సంగతెలుసా...ప్రతి సంవత్సరం మార్చినెల చివరి వారంలో 'రేడియో నాటక సప్తాహం' పేరిట వారం రోజులపాటు కొత్తనాటకాలు వేస్తారు.

**విను :** ఫిలింఫెస్టివల్ లాగ... రేడియో డ్రామా ఫెస్టివల్ అన్నమాట.

**శ్రవ :** ఎగ్జాక్ట్‌లీ.

**విను :** సూపర్ గురూజీ...

**శ్రవ :** (గర్వం, సంతృప్తితో కూడిన నవ్వు)

**విను :** ఈ లెక్కన చూస్తే...ఫారినోళ్లు కనుక్కొని మన మొహాన విసిరేసిన రేడియోను మనం ఉద్ధరిస్తుంటే వాళ్లు మాత్రం దాని గురించి మర్చిపోయి....

**శ్రవ :** (మధ్యలో అడ్డుతగిలి) అది తప్పు...కేవలం అపోహ...

**విను :** అంతే నంటారా...!?!

**శ్రవ :** ఎస్...(కొన్ని క్షణాలు తటపటాయించి) వద్దులే...ఇపుడా సంగతులు చెప్పినా నీ బుర్రకెక్కి చావ్వులే...వదిలెయ్.

**విను :** (బ్రతిమాలుతున్నట్లుగా) గురూజీ ప్లీజ్...దయచేసి అలా అనకండి. ఇంతకాలం నేను నెగ్లెక్ట్ చేస్తూ వచ్చిన టాపిక్ గురించి నన్ను ఎడ్యుకేట్ చేస్తున్నారు మీరు. ప్లీజ్ కంటిన్యూ...

**శ్రవ :** (ఉత్సాహంగా)గుడ్. ఇప్పుడూ..మన 'సెనెకా' లేడూ...

**విను :** ఏదీ...ట్యాంక్‌బండ్ మీద 'శనక్కాయలే' అంటూ....

**శ్రవ :** (బీపీ రైజై వూగిపోతూ) శనక్కాయలు కాదురా మూర్ఖా...సెనెకా...! సెనెకా...!! ది గ్రేట్ రోమన్ నాటక రచయిత సెనెకా...

**విను :** (రియలైజ్ అయినట్టు నవ్వుతూ...) ఓక్కే...ఓక్కే...బీసీ నాటి సెనెకా గురించి చెప్తున్నారా...రైట్రయిట్...గాటిట్...గాటిట్..

**శ్రవ :** రేడియో లేని రోజుల్లోనే ఆడియో డ్రామాకి ఆద్యుడతను.

**విను :** ఐసీ...

**శ్రవ :** మంచి గొంతులున్నవాళ్లని పోగేసి...నాటకం 'విందురు గాని రండి' అని జనాన్ని కేకేసి, ఓ చోట కూర్చుని నాటకాన్ని వాచకాభినయంతో చదివించేవాడట. జనమేమో...జస్ట్...కళ్లు మూసుకుని ఆ నాటకం వింటూ ఆయా పాత్రల వేషభాషల్ని, స్థలకాలాదుల్ని వూహించుకుంటూ తన్మయులై పోయేవారట.

**విను :** ఈ లెక్కన చూస్తే...సెనెకా మామూలోడు కాదు గ్రూజీ!

**శ్రవ :** ఏం...ఎందువలన చేతనంటావ్..?

**విను :** పాయింట్ నంబర్ వన్. మౌఖిక సంప్రదాయం పవరేంటో పసిగట్టాడు వాడు.

**శ్రవ :** ఓకే..

**విను :** పాయింట్ నంబర్ టూ...వినేవాళ్ల ఊహాశక్తికి పదును పెడుతూ తన రచనలో ఇన్వాల్వ్ చేసాడు.

**శ్రవ :** ఓ.కె.

**విను :** పాయింట్ నంబర్ త్రీ. తను చెప్పదల్చుకుంది జనం గుండెల్లో. సూటిగా నాటుకునేట్టు చేసాడు. (నవ్వుతూ) వామ్మో...వాడు మామూలోడు కాదు గ్రూజీ...



**శ్రవ :** శబ్దానికీ శ్రోతకూ మధ్య ఉన్న దూరాన్ని చెరిపేసి, శబ్దార్థాల కలయికతో అద్వైతసిద్ధిని సాధించగలిగింది శ్రవ్యనాటకం. ఐమీన్ ఆడియో డ్రామా...

**విను :** ఎగ్జాక్ట్లీ...

**శ్రవ :** సెనెకా సంప్రదాయాన్ని అందిపుచ్చుకుని 'షామన్స్' అని పిలవబడే దేశవాళీ వైద్యులు శ్రవ్యనాటకాన్ని ఇంకొంచెం ముందుకు తీసుకెళ్లారు...

**విను :** షామన్స్...!!! ఐమీన్ షామానిజం!!! ప్రపంచ నాటకరంగ కురువృద్ధుడు కాన్స్టాంటిన్ స్టానిస్లావ్ స్కీ తన రచనల్లో కోట్ చేసాడు 'షామాన్స్' గురించి. కొంపదీసి....

**శ్రవ :** (నవ్వుతూ) వాళ్లే వీళ్లు. వీళ్లేం చేసేవాళ్లంటే...ఆ వూళ్లో ఎవరికైనా జబ్బుచేస్తే, గ్రామవైద్యుడు ఇచ్చిన మందులు వాడడానికి రోగి నిరాకరించి మొండికేస్తే, తప్పని పరిస్థితుల్లో రంగప్రవేశం చేస్తారు.

**విను :** రోగులకు నాటకం ద్వారా చికిత్సా?!? అన్ బిలీవబుల్.

**శ్రవ :** (నవ్వి) ఐతే ఈ కథ విను.

(విరామ సంగీతం)

(అనగనగా ఒక ఊరు. ఆ ఊళ్లో ఒక రోగి. చాలా మందులు మింగి మింగి విసిగిపోయి, ఇహ ఈ రోగం తగ్గదన్న నిర్వేదంలో వున్న రోగి. శివభక్తుడు. వీలున్నంత త్వరలో శివసాయుజ్యాన్ని పొందాలని పరితపిస్తున్న భక్తపిపాసి. మంచంలో లేవలేని స్థితిలో మూలుగుతూ ఉన్నాడు.)

**రోగి :** (ఖణేల్ ఖణేల్మని దగ్గి) హమ్మా...హయ్యా...శివా...శంకరా...త్వరగా వచ్చి నన్ను తీసుకుపో నాయనా(దగ్గు) శివా! (రెండుసార్లు దగ్గి) శంకరా...రారా...

**భార్య :** మీ అభ్యర్థన మేరకు మనింటికి శివపార్వతులు వేంచేసారు.

**రోగి :** (కోపంతో కూడిన బలహీన స్వరంతో) మొగుడు అవసానదశలో ఉంటే నీకు వేళాకోళంగా ఉందటే ముదనష్టందానా...ఎక్కడే శివపార్వతులు...ఎక్కడ...చూపించు..దెష్టమొహందానా..దెష్టమొహందా...

(తలుపు తీసినట్టు కిర్రుమనే సౌండ్ ఎఫెక్ట్!)

**భార్య :** ఓ సారి అలా చూడండి

(ఆశ్చర్యానందాలను తలపించేలా వాద్యసంగీతం...పేడిన్....హోల్డ్...అండర్)

**భార్య :** (నవ్వుతూ...)ఓ సారి ఆ వసారాలోకి చూడండి...మీకు ఒంట్లో బాలేదని తెల్సి, కైలాసంలో కలత చెందిన శివపార్వతులు ఏం మాట్లాడుకుంటున్నారో...

(భార్య సూచనమేరకు వసారాలోకి తలతిప్పి చూసి...ఆశ్చర్యానందాలకు గురైనట్టు ఎక్స్ప్రెషన్స్ శబ్దరూపంలో వినిపించాలి! వసారాలో శివపార్వతుల వేషాల్లో 'షామాన్స్' కూర్చుని ఉన్నారు.)

**శివుడు :** దేవీ...

**పార్వతి :** స్వామీ

**శివ :** చిననూకల పెదరోకలి సన్నాతిసన్న సూన్నాణ అనబడు నా భక్తుడు...

**రోగి :** (ఆనందంలో) అది నాపేరే...! నా పేరేనే ఆండాళ్లూ...

**శివ :** చావుబతుకుల మధ్య ఉన్నాడు.

**పార్వ :** ఇంకేం మరి...శివ సాయుజ్యం ప్రసాదించండి.

**శివ :** లేదు దేవీ లేదు. అతడికింకా బోలెడంత ఆయుష్షు కలదు.

**పార్వ :** (భానుమతి గొంతును అనుకరిస్తూ పాడుతుంది) అవునా... నిజమేనా... (మల్లీశ్వరి సిన్మాలో పాట)

**శివ :** పాడినంతమటుకు చాలుగాని..ఈ ఆయుర్వేద గుళికను తీసుకువెళ్లి అతడినోట్లో వేసి రమ్ము...వేగిరమే.

**పార్వ :** అమ్మో...నా వల్ల కాదు.

**శివ :** ఏం...(గీతాంజలి సిన్మాలో నాగార్జునలాగా అనాలి)

**పార్వ :** ఆతడు ఔషధములు స్వీకరించుటకు సుముఖముగా లేడు. మీరే స్వయంగా వెళ్లి...

**రోగి :** శివా...శంకరా...(అని పెద్దగా అరిచి...అమాంతం మంచంమీంచి లేచి..కప్పెగిరిపోయేట్టు అరిచి, కేకలు పెడుతూ..)నా కోసం మీర్రావడం ఏంటి తండ్రి...నేనే మీ వద్దకు వస్తాను.(పరుగెడుతున్నట్టు సౌండ్ ఎఫెక్ట్)

**శివ :** నను పాలింప నడచీ వచ్చితివో...

**రోగి :** లేదు స్వామీ...పరుగెత్తి వచ్చితిని.

**శివ :** (నవ్వుతూ) అటులనా...?ఐనచో ఈ గుళికను మ్రింగుము.

(రోగి గుళికను మ్రింగును. జబ్బు నయమగును)

విరామ సంగీతం

•••

**వినుమాన్లు :** నిజమా గ్రూజీ...

**(మిగతా 29వ పేజీలో)**

## అమ్మో!తేలు

- తేళ్లన్నీ విషపూరితమైనవనుకుంటాం కాని నిజానికి 25 రకాల తేళ్లు మాత్రమే మనుషులకు ప్రాణాంతకమైనవి.
- ఒక్కొక్క తేలుకు 3 జతల నుంచి 6 జతల వరకు కళ్లున్నా చూపు మాత్రం సరిగా ఉండదు.
  తేళ్లు సూర్యకాంతిని చూడలేవు కనుక పగటివేళ నేలరంధ్రాలలో, బండలకింద నిద్రిస్తూ గడుపుతాయి.
- తేలు దాని ఘ్రాణశక్తిని(వాసన చూసే శక్తిని) ప్రధానంగా ఆహారాన్వేషణకు, ప్రమాదాల బారిన పడకుండా ఉండేందుకు ఉపయోగిస్తుంది.
- పుట్టిన వారం రోజులవరకు పిల్లతేలు తల్లివీపును అంటిపెట్టుకునే ఉంటుంది.
- తేలు సాధారణ జీవితకాలం 4 నుంచి 25 సంవత్సరాలు..
- తేళ్లు లేని ఖండం అంటార్కిటికా ఒక్కటే.
- కొన్ని జాతుల తేళ్లు సంవత్సరకాలం వరకు ఆహారం గాని, నీరుగాని తీసుకోకుండా జీవించగలవు.
- అవి వివిధ సైజులలో ఉంటాయి. అర అంగుళం నుంచి 8 అంగుళాల వరకు పొడవుంటాయి.



## నా బొమ్మ



ఎ.ఎస్.ఎల్. సౌందర్య,
8వ తరగతి
విజన్ ఇండియా
మోడల్ స్కూల్,
ఎ.టి. అగ్రహారం,
గుంటూరు.



## చుక్కలు కలపండి




## గర్ల్స్ కీప్‌సేక్ బాక్స్

గ్యాడ్జెట్

ఆడపిల్లలు తమ వ్యక్తిగత వస్తువులను భద్రపరుచుకునేందుకు ఉపయోగించే ఓ గులాబీ రంగు పెట్టె ఇది. స్పెషల్ డిజిటల్ మెమొరీ ట్యాగింగ్ స్టికర్స్, మ్యాచింగ్ కీస్ కలిగి ఉండడం వల్ల దీనిని ఓ సాంకేతిక అద్భుతమనవచ్చు. వస్తువులను పెట్టెలో భద్రపరచుకున్నాక, ఓ పాస్‌వర్డ్‌తో దానిని మూసివేయవచ్చు. మళ్లీ ఆ పెట్టె యజమాని ఆ పాస్‌వర్డును పలికితేనే అది తెరుచుకుంటుంది. ఆ పెట్టెలోపల ఉన్న ఓ అరలో మరీ ముఖ్యమైన వస్తువులు పెట్టుకుని దానికి మరో పాస్‌వర్డు ఏర్పాటు చేసుకోవచ్చు. ఇలా తమ వస్తువులు అల్లరి అన్నదమ్ముల కంట పడకుండా కాపాడుకునేందుకు ఉపయోగపడే ఈ 'మాజిక్ సేక్‌బాక్స్'ను ఆడపిల్లలు అమెజాన్.కామ్ ద్వారా సులభంగా కొనుగోలు చేయవచ్చు.






## దారికనుక్కోండి



## O.K ఎందుకు?

**యు**ద్ధాలలో ఎలాంటి గాయాలు లేకుండా సైనికులు క్షేమంగా ఇంటిముఖం పట్టినపుడు, ఎవరూ చావలేదు అనే అర్థాన్ని సూచిస్తూ "O Killed" అనే పదాన్ని రాసి అందరూ చూసేలా ప్రదర్శించేవారు. ఇక్కడ 0 అంటే అక్షరం కాదు. సున్న. అప్పటి నుంచి O.K ని ప్రజలు విరివిగా వాడడం ఆరంభించారు. అటు తరువాత దీనికి 'అందరూ బాగున్నారు' అనే అర్థం స్థిరపడింది.

## 'జె' చెట్లు

**పో**లండ్‌లోని గ్రిఫినో అడవులలో 'జె'(ఇంగ్లీషు అక్షరం) ఆకారంలో పెరిగిన ఈ చెట్లు కనిపిస్తాయి. ఆ ప్రాంతంలో గురుత్వాకర్షణ ఎక్కువగా ఉండడం వల్లో, మొక్కదశలో ఉన్నపుడు అవి మంచుతుపానులో సమాధి అవడం వల్లో ఇలా పెరిగివుండవచ్చు అంటున్నారు.



## రంగులు వేయండి



ఆలా ఈలా

# పాపాయిల కోసం స్పా!





యాంత్రిక జీవనం నుంచి సేద దీర్చడానికి ఇటీవల నగరాల్లో స్పాలు వెలుస్తున్న సంగతి తెలిసిందే. పూలతో, వివిధ రకాల సుగంధాలతో జలకాలాటను తలపించే స్పాలలో సేదదీరడం వల్ల మానసిక ఒత్తిడి తగ్గి, శరీరం రిలాక్సు అవుతుందంటారు. ఆ పని ఏదో చిన్నప్పట్నించి చేస్తే బెటర్ అనుకున్నట్టున్నారు. చిన్నప్పటి నుంచే నీటితో అనుబంధాన్ని పెంచితే వారి మెదడు బాగా వికసిస్తుందనే ఉద్దేశంతో అమెరికాలో తొలి 'బేబీ స్పా'ను ఏర్పాటు చేసింది క్రిస్టీ ఐసాన్. పసి పిల్లలకు మసాజ్ చేయడంలో నేర్పు ఉన్న ఈ సర్టిఫైడ్ శిక్షకురాలు ఓజోన్ ప్యూరిఫైడ్ వాటర్‌తో నింపిన టబ్‌లలో చిన్నారులను వదులుతుంది. పిల్లల తలకింద ట్యూబ్ ఉండటం వల్ల వాళ్లు నీటిలో మునిగే ప్రమాదం లేదు. స్విమ్ డైపర్స్, మైక్రోబయల్ టవల్స్‌తో అత్యంత సురక్షిత స్పాగా దీన్ని రూపొందించినట్లు ఆమె చెబుతోంది. ప్రారంభమైన తొలిరోజు నుంచే ఈ బేబీ స్పా అందరి మన్ననలు పొందుతోందని ఇక్కడి చిన్నారులను చూస్తేనే తెలుస్తోంది కదూ!

# స్ట్రాంగ్ లేడీ!





కూతురు కేల, భర్త ఆడమ్‌లను కారులో కూర్చోబెట్టి దాన్ని అవలీలగా లాగుతున్న ఈమె పేరు బెకీ బరెట్. 32 ఏళ్ల ఈ మహిళ బ్రిటన్‌లో బలమైన తల్లిగా రికార్డు సొంతం చేసుకుంది. ఆమె ఒంటిచేత్తో ఇంట్లో ఉన్న 38 కిలోల సోఫాను అమాంతం పైకి లేపుతుంది. ఆ సోఫా మీద 19 కిలోల బరువున్న ఆమె కూతురు కూర్చున్నా సరే, ఒంటిచేత్తో పైకి లేపి మరో చేతిలో వాక్యూమ్ క్లీనర్ పట్టుకుని శుభ్రం చేస్తుంది. 133.3 కిలోల వెయిట్స్‌ను ఎత్తే బెకీ 'ఇంగ్లాండ్స్ స్ట్రాంగెస్ట్ విమెన్ ఛాంపియన్ షిప్'లో పాల్గొని తన సత్తా చాటింది. అలాంటి స్ట్రాంగ్ మహిళ ఉండటం తమ ప్రాంతానికే ప్రత్యేక ఆకర్షణ అని బెకీ ఇరుగుపొరుగు మహిళలు ఆమె గురించి గర్వంగా చెప్పుకుంటారు.

# అంకెలతో అదృష్టం

**ఐ.బి. సాహు**
సెల్ : 95810 94208
90142 48124

పుట్టిన ప్రతి మనిషికీ పేరుంటుంది. పేరొచ్చిన మహానుభావులూ, తృప్తికరమైన జీవితాన్ని అనుభవించే తెలివైన వారిలో 90 మంది పేరు మార్చుకున్నవారే!

ఇందిరాగాంధీ, శ్రీశ్రీ, రజనీకాంత్, బాపూ, ఇళయరాజా ఇలా ఎందరో... వీరంతా పేరు మార్చుకున్నవారే, పేరు మారినవారే! పేరు మారినంత మాత్రాన, పేరులో అక్షరాలు మారినంత మాత్రాన జీవితం మారిపోవడం... ఇదెలా సాధ్యం?

పేరులో వైబ్రేషన్ ఉంటుంది. అది ఆ పేరులోని అక్షరాల్లో నిక్షిప్తమై ఉంటుంది.

అయితే వైబ్రేషన్ పాజిటివ్ కావచ్చు, నెగిటివ్ కావచ్చు. తెలియనితనంతో పెట్టుకున్న పేరు నెగిటివ్ అయితే మనిషి ఆ వైబ్రేషన్ సుడిగుండంలో కొట్టుకుపోవాల్సిందే!

అందుకే మనిషికి కానీ, కంపెనీలకు కానీ, నామకరణం చేసేటప్పుడే పాజిటివ్ వైబ్రేషన్ పుష్కలంగా ఉండేలా చూసుకోవాలి.

నామకరణం ఏనాడో జరిగిపోయినా ఫర్వాలేదు, ఇప్పుడు పేరు మార్చి కానీ, అక్షరాలు మార్చి కానీ పాజిటివ్ వైబ్రేషన్‌లోకి తెచ్చుకుంటే జీవితం మరి సెలబ్రేషనే!

పాఠకులు ఈ క్రింది వివరాలు వ్రాసి పంపండి.

1. పేరు ..........
2. పుట్టిన తేదీ ..........
(తేదీ లేనివారు 1 నుండి 52 వరకూ ఏదో ఒక సంఖ్య వ్రాయండి.)
3. పుట్టిన సమయం ..........
(లేకపోయినా ఫర్వాలేదు)
4. పుట్టిన ఊరు ..........
(గ్రామమైన పక్షంలో దగ్గరలో ఉన్న పట్టణం)

**మీ ప్రశ్నలు పంపవలసిన చిరునామా**

**అంకెలతో అదృష్టం**
ఆంధ్రజ్యోతి దినపత్రిక
ప్లాట్ నెం.76, అశ్విని లే-అవుట్,
జూబ్లీహిల్స్, హైదరాబాద్-500 033

**పి.ఎస్.ఎస్., తిరుపతి**

**నా పేరులో గ్రాఫాలజి, సిగ్నేచరాలజి ఉంటే పేరు శక్తివంతమవుతుందా? వివరించగలరు.**

సంఖ్యా శాస్త్రంలో పద్ధతులు అన్ని మిస్టిక్ శక్తి రివీలింగ్ కొరకు వేసుకున్న మాపులు మాత్రమే. ఒక అక్షరం, సంబంధిత సంఖ్య వీటితో అచ్చంగా చెప్పే శాస్త్రం సంఖ్యాశాస్త్రం. ఇందులో ఎవరు ఎన్ని శాస్త్రాలు కలిపేసినా మారని శక్తి మిస్టిక్ శక్తి కాబట్టి గొడవేలేదు. పేరులో ఉన్న మిస్టిక్ పవర్ లెక్కించాలి అంతే!! ప్రసాద్ అనే పేరు తీసుకున్నా, సంగీత అనే పేరు తీసుకున్నా, శ్వేత అనే పేరు తీసుకున్నా, మరే పేరు తీసుకున్నా పేరు సూచించినదే చెప్తాం.

చిన్నప్పుడు లెక్కలు నేర్చుకునేటపుడు గ్రాఫ్స్ అందరూ నేర్చుకునే ఉంటారు. ఒక యూనిట్ అయితే గ్రాఫ్‌లో ఇంత కొలతా అంటూ గ్రాఫ్‌లో గ్రాఫికల్‌గా ఒక డిజైన్ వేయడం బహుశా అందరికీ గుర్తుండే ఉంటుంది. అటువంటి గ్రాఫ్‌ను ఒక శాస్త్రంగా పద్ధతిలా చెప్తుంటే విషయం ఏదీ లేక ఇటువంటి అంశాలను ఎత్తుకోవడంలా కన్పిస్తోంది. మరీ వింతైన విషయం కుక్క అరుపులకో శాస్త్రం, కాకి అరుపుకు మరో శాస్త్రం ఇలా వింత వింత శాస్త్రాలు పుట్టుకొచ్చాయి. మరి చిలకజోస్యం అని రోడ్డు మీద కూర్చున్న వ్యక్తిని విమర్శించడం తప్పు కదా. పైగా యాభయ్యో లేదో వంద రూపాయలతో భవిష్యద్దర్శనం జరుగుతున్నపుడు వెక్కిరింపు దేనికి?



ప్రొనాలజి గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది. భగవద్గీతలో శ్లోకాలు ఉచ్చారణ అనుసరించే పలకాలి. ఒక మంత్రంలోని అక్షరం ఉచ్చారణ సరిగ్గా లేకపోతే దుష్ప్రభావం ఉంటుంది కానీ వెంకటేశ్వర్ పేరును వెంకట్‌గా పిలిచినంత మాత్రాన ప్రొనాలజి అనే శాస్త్రం బయలుదేరితే ఎలా? దినకర్ పేరులో దినం ఉంది అన్నట్టు చెప్పి ప్రొనాలజి పరంగా దినకర్‌ను ద్వినకర్‌గా మారిస్తే కరెక్షన్ తీసుకునే వ్యక్తే సందేహంలో పడతాడు.

ఇంగ్లీషులో ఉచ్చారణకు తెలుగు భావాన్ని తెచ్చి కిరణ్‌లో రణ్/రన్ ఉంది అనడం ఓ శాస్త్రంలా చెప్పడం మరీ విడ్డూరం. ఇలా అయితే రకరకాల మాండలికాలతో భాష ఉచ్చరింపబడుతున్నప్పుడు ఏ ప్రాంతం మాండలికం బావుండదని విమర్శిస్తున్నట్లు?

ఒక మామూలు వ్యక్తికి సంతకంతో పనే లేదు. సిగ్నేచరాలజి ఇక్కడ ఎలా అప్లయ్ అవుతుంది? నెంబర్స్‌తో చెప్పడం నెంబరాలజి, నేమ్స్‌తో చెప్పడం నేమాలజి. గ్రాఫ్‌తో చెప్ప గ్రాఫాలజి, సంతకంతో చెప్పడం సిగ్నేచరాలజి ఇవి బ్రహ్మాండమైన పద్ధతులు కావచ్చు. వీటిల్లో ఎక్కడా ఇసుమంతైనా ఫ్యూచర్ గురించి ప్రస్తావనే లేదు. ఒక్కసారి పేరులో కరెక్షన్ తీసుకుంటే అద్భుతాలు వెల్లువై పడిపోతాయనే ప్రచారం నిజం కాదు. వ్యక్తిగా మీకున్న శక్తి స్థాయిని గణించని ఏ శాస్త్రమూ సమ్మతమే కాదు. ఖచ్చితమైన సంఖ్యాశాస్త్రానికి గ్రహాలు, నక్షత్రాలు, చేతి రేఖలు, సంతకాలు, గ్రాపులు, ఉచ్చారణలు అవసరం లేదు.

10-10-2010 సంఖ్య నిర్దిష్ట సంకేతం పైన చెప్పిన ఏ అంశాలకూ అందదు. నిర్దిష్ట సంకేతాలు మేలిమి బంగారం వంటివి. కల్తీ చేయడం వల్ల బంగారం స్థాయి తగ్గుతుంది. సంఖ్యాశాస్త్రం అంతే. సంఖ్యల సంకేతాలు ప్రతీ సంఖ్యకూ ఒకేలా ఉండవు. సంఖ్యలో రకరకాల అంశాలను చొప్పించడం వల్ల అసలైన సంకేతం మరుగున పడిపోతుంది. ఎవరో వచ్చి మీరు 3వ సంఖ్యకు చెందినవారు అని చెప్తే తప్పు తెలుసుకోలేని అజ్ఞానంలో పాఠకులు లేరని తెలుసు. మన చుట్టూ ఉన్న వ్యక్తుల గురించి తెలుసుకోవాలనుకుంటే సైకాలజీ చదివితే చాలు. ఎదుటి వాళ్ళను ఇట్టే పట్టేయవచ్చు.

విద్య వ్యక్తి పుట్టిన తేదీలో సంకేత రూపంలో ఉంటుంది. వ్యక్తికి సంబంధించినవి అన్నీ సంకేతాల రూపాలలోనే అర్థం కాని రీతిలోనే ఉంటాయి. వ్యక్తి భవిష్యత్తును సంఖ్యాశాస్త్రం ఎప్పుడూ శాసించదు, మార్చదు. భవిష్యత్ ప్రణాళిక ముందే జరిగి ఉంటుంది కాబట్టి ప్రణాళికలోని ముఖ్యాంశాలను సంకేత రూపంలో సంఖ్యలు మనకు వివరిస్తాయి. ఏ కరెక్షన్ లేని ప్రసాద్ పేరు ఎన్ని సంస్థల్లో ఉందో లెక్కించండి. ప్రసాద్‌లో బాధ ఏమిటో అర్థం అవుతుంది. అప్పుడు ప్రబాద్ అని మార్చేయవచ్చు.

మన స్వంత అభిప్రాయాలో, మార్కెట్‌లో వచ్చే ప్రతి పుస్తకమో శాస్త్ర పురోగతికి మెట్లు కావు. సంఖ్యల పరంగా వ్యక్తి జీవితాన్ని నిర్మించడం ఓ ఆనకట్ట కట్టడం లాంటిదే. గౌరవం లేకుండా వృత్తిపై పట్టులేనపుడు ఓ గ్రాఫ్ ద్వారానే మనిషి జీవితం మార్చేద్దాం. పుట్టిన తేదీ, రూల్ చేసే సంఖ్య, ఆర్.వి. ఎనర్జీ, క్షేత్ర స్థాయి, మూల స్థాయి, ఫేక్టర్స్, కాంబినేషన్స్, హైలీ అడ్వాన్స్‌డ్ న్యూమెరికల్ విధానాలతో మిస్టిక్ శక్తి సాధన ఇవీ గణించవలసింది.

ఈ గణనే నా అంకెలతో అదృష్టం.

# ఉదయగిరి దుర్గం కథలు -5

పోట్లూరు సుబ్రహ్మణ్యం

## అసలు దొంగలు

**ఉదయగిరి దుర్గం కొండచుట్టూ ఉన్న అడవిలో ఆ పల్లె విసిరేసినట్లు ఉంటుంది. అందులో మళ్ళీ చెన్నప్ప ఇల్లు ఊరికి కాస్త ఎడంగా ఒంటరిగా ఉంటుంది.**

చెన్నప్ప ఆ ఉదయం నెత్తిమీద తుండుగుడ్డ వేసుకుని ఉబికి వచ్చిన వేపచెట్టు వేరు మీద దిగులుగా కూర్చొని ఉన్నాడు. చెన్నప్ప పెద్దకొడుకు పశువుల దగ్గరి పేడ తట్టకెత్తుకుని దగ్గరలో ఉన్న దిబ్బలో పోస్తున్నాడు. చెన్నప్ప తండ్రి ఎనభై ఏళ్ళ కన్నప్ప వెదురుగొట్టం బర్రె నోట్లో పెట్టి పదేళ్ళ మనవడు ముంతతో అందిస్తుండగా గొట్టంలో ఆకు పసరు పోస్తున్నాడు. బర్రె గాలి కుంటు వ్యాధితో రెండురోజుల్నుంచి కాళ్ళీడ్చుకుంటూ నడుస్తోంది. అందుకే ఈ పసరు వైద్యం.

చెన్నప్ప భార్య కింద కూర్చుని బండమీద పచ్చిమిరపకాయల పచ్చడి నూరుతోంది. గోచీ, మొలతాడు లేని ఆ దంపతుల అయిదేళ్ళ ఆఖరి కొడుకు ఆమె వీపు మీద పడుకుని మెడకు అటూయిటూ చేతులు వేసి ఆమెతో పాటు ముందుకీ వెనక్కీ ఊగుతున్నాడు. నూరిన పచ్చడిని రాచ్చిప్పలో తీస్తోంది ఆమె. చెన్నప్ప పదేళ్ళ కూతురు పొయ్యి రాజేస్తూ ఉంది. అందరూ ఎవరి పనుల్లో వాళ్ళున్నా, చెన్నప్ప మాత్రం దిగులుగానే ఉన్నాడు. గత నెల రోజులుగా అతను దేన్ని గురించి ఆలోచిస్తున్నాడో అందరికీ తెలుసు. ఎంతో కష్టపడి పండించి తెచ్చుకుని బొట్టల్లో, బానల్లో పోసుకున్న వడ్లు, రాగులు, జొన్నలు, మినుములు మాయమైపోతున్నాయి. ఇది ఏ దొంగ పనో అతనికి అర్థం కావడం లేదు.

చెన్నప్ప కుటుంబంలో అందరూ కష్టజీవులే. తల్లి, తండ్రి, భార్య, కొడుకులూ, కూతురూ అందరూ ఏదో ఒక పనిచేసి అంతో ఇంతో సంపాదించేవాళ్ళే. కట్టెలు అమ్ముతారు, పళ్ళు అమ్ముతారు, చీపురు కట్టలు అమ్ముతారు. ఉన్న అరెకరా భూమిలో పండే రాగులు సంవత్సరం పొడవునా చాలవు. కాబట్టి ఆ పనుల ద్వారా వచ్చే డబ్బుతో జొన్నలు, సజ్జలు, వడ్లు కొనుక్కొచ్చి బొట్టల్లో, బానల్లో, కుండల్లో దాచుకుంటారు. ఇలా దాచుకున్న ధాన్యం తోటి రైతు శరభయ్యకి ఆరు నెలలు వస్తే తనకెందుకు మూడు నెలలే వస్తున్నాయనేది అతనికి అర్థంకాని విషయం.

అదే విషయాన్ని శరభయ్యనడిగాడు. దానికి శరభయ్య నవ్వుతూ, "మీ ఇంట్లో దయ్యపు తిండి తింటున్నారేమో! దయ్యాల మంత్రగాడి చేత ఇంట్లోవాళ్ళకు తాయెత్తులు కట్టించు" అన్నాడు. చెన్నప్పకు నిజమేననిపించింది. అడ్డదారిన ఉదయగిరికి పొయ్యి రంగనాథస్వామి దేవాలయంలో కాషాయరంగు గుడ్డల్లో కూర్చునివున్న సాధువు దగ్గరకు వెళ్ళాడు. అతన్ని అక్కడ చాలా రోజులుగా చూస్తున్నాడు. అందుకే నేరుగా అతని దగ్గరకు వెళ్ళి తన గోడంతా చెప్పుకున్నాడు.

ఆ సాధువు చెన్నప్ప దగ్గర అర్ధణా తీసుకుని, "తాయెత్తు వద్దు కాని ఈ విభూది ఇంటి చుట్టూ చల్లు. ఏ దుష్టశక్తీ లోపలకు రాదు. ఇది పనిచేయకపోతే అప్పుడు చూద్దాం" అంటూ తన జోలెలోంచి పిడికెడు విభూది తీసిచ్చాడు. చెన్నప్ప తుండుగుడ్డలో దాన్ని ముడిగట్టి భుజాన వేసుకుని తిరిగి ఇంటికి బయలుదేరాడు.

ఆ సాయంత్రం తన పూరింటి చుట్టూ ఆ విభూది చల్లాడు. పది రోజులు గడిచాయి. అయినా నెల రోజులు రావలసిన గెరిసలోని రాగులు పది రోజులు కూడా రాలేదు. మళ్ళీ ఆ సాధువుకే కాణీ ఇచ్చి ఇంటిల్లిపాదికీ తాయెత్తులు కట్టించాడు. కాని ధాన్యం మాయమవడం ఆగలేదు. మళ్ళీ సన్యాసి దగ్గరకు పోయి అడిగాడు. "ఇంట్లో దొంగను ఈశ్వరుడు కూడా పట్టలేడు. నాయనా" అన్నాడు అతను ఆకాశం వైపు చూస్తూ.

తిరిగొస్తూ ఊరి బయట మర్రిచెట్టు క్రింద కూర్చుని ఆలోచనలో పడ్డాడు. అతనికి జరిగిన సంగతులన్నీ గుర్తుకొస్తున్నాయి. విభూది పని చేయలేదు. తాయెత్తులు పని చేయలేదు. అంటే ఏవో శక్తులు తన కుటుంబాన్ని పట్టి పీడిస్తున్నాయన్న మాట. "ఇంట్లో దొంగను ఈశ్వరుడు కూడా పట్టలేడన్న" స్వామి మాట గుర్తుకొచ్చింది.

వెంటనే భార్య మీద అనుమానమొచ్చింది. ఆమె అమ్మగారి ఊరు దగ్గరే. ధాన్యం పుట్టింటికి గాని మూటలు కట్టి పంపుతోందా అని అనుమానం వచ్చింది. ఆ రాత్రి పెళ్ళాంతో తగాదాకి దిగాడు. పెళ్ళానికి ఒళ్ళు మండింది. "పెళ్ళయిన పాతికేళ్ళకి నా మీద అనుమానమొచ్చిందా! నీకూ నీ బిడ్డలకి గొడ్డుచాకిరీ చేసేది కాక, ఈ నిందలు కూడా ఏస్తావా" అంది కోపంగా. అంతటితో ఊరుకోక చెన్నప్ప వైపు ఏడు తరాల వారినీ దుమ్మెత్తిపోసింది. "ఇంటిదొంగను ఈశ్వరుడయినా పట్టలేడంటారు. అసలు విషయం తెలుసుకోని మగాడూ ఒక మగాడేనా" అంటూ ఎత్తి పొడిచింది.

అరె... సన్యాసీ ఇదే చెప్పాడు, తన పెళ్ళామూ ఇదే చెబుతున్న





దంటే ఇంట్లో వాళ్ళే ఎవరో దొంగతనంగా ధాన్యం అమ్ముకుంటున్నారన్నమాట అనుకున్నాడు. అతనికి తన తండ్రి మీద అనుమానమొచ్చింది. తండ్రిని నిలదీశాడు.

దానికి తండ్రి "ఏమిరా. ఈ ఇంట్లో ఉండేది నేనొక్కడ్నేనా. కళ్ళు తెరిచి నిజం తెలుసుకో" అంటూ విదిలించి పారేశాడు.

చెన్నప్ప మళ్ళీ ఆలోచనలో పడ్డాడు. "తన తల్లికి అన్నదమ్ముడంటే చాలా ఇష్టం. అతను తమ పల్లెలోనే ఆ చివర ఉంటాడు. అతను చాలా బీదవాడు. అందరూ ఆడపిల్లలే. అతడికి సాయపడాలని అప్పుడప్పుడూ అంటుంటుంది. కాబట్టి తల్లి ఏమైనా మేనమామ ఇంటికి మూటలు పంపుతుందేమోనని నిఘా పెట్టాడు. వాళ్ళనీ, వీళ్ళనీ కూడా విచారించాడు.

తల్లికి తెలిసి కొడుకుమీద అరిచింది. ఇదంతా పెళ్ళాం చెబితే చేస్తున్నాడని కేకలు పెట్టింది. ఆ అరుపులకు ఊరు ఊరంతా చెన్నప్ప ఇంటి చుట్టూ చేరింది.

ఈ అలజడికి ఇంట్లో ఉన్న పందికొక్కకటి పరుగెత్తుకు వచ్చి జనం కాళ్ళ సందులో దూరింది. అందరూ 'పందికొక్కు... పందికొక్కు' అంటూ అరిచారు. కొట్టాలని ప్రయత్నిస్తే అది ఎవరికీ దొరక్కుండా పారిపోయింది.

గ్రామపెద్ద పెద్దగా నవ్వి "ఒరే ఇది ఇంట్లో మనుషుల పని కాదురా. గాదె కింద పందికొక్కుల పని. అవి ఒక్కొక్కటి బస్తా ధాన్యం కలుగుల్లో దాచిపెడతాయిరా. వాటికి ఊదరబెట్టి సంపు" అంటూ ఎలా ఊదరబెట్టాలో కూడా వివరంగా చెప్పాడు.

చెన్నప్ప గతంలో ఎన్నోసార్లు వీటి కలుగులు మూశాడు. ఒకటీ, రెండు కనిపిస్తే కాపలా కాసి కర్రలతో బాది చంపాడు కూడా. కాని వాటివల్ల ఇంత ధాన్యం నష్టం జరుగుతుందా అనేది అతనికింకా అనుమానమే. ఎందుకయినా మంచిదని గ్రామపెద్ద చెప్పినట్టు మరుసటి రోజు ఉదయాన్నే ఊదరపెట్టే ప్రయత్నాలు మొదలుపెట్టాడు.

మొదట తండ్రి సలహా మేరకు ఇంట్లో ఉన్న రెండు కలుగుల్లో ఎండిన జొన్నచొప్ప చిక్కగా కూరాడు. ఒక కలుగు దగ్గర పీట వేసుకుని కూర్చున్నాడు తండ్రి కన్నప్ప. ఇంకో కలుగు దగ్గర, చెన్నప్ప అమ్మ రాములమ్మ కూర్చొంది. చెన్నప్ప చెకుముకి రాళ్ళతో నిప్పు చేసి మొదట తండ్రి ముందున్న కలుగులోని చెత్తలో వేశాడు. తరువాత అమ్మ ముందున్న కలుగులో కూరిన చెత్తలో కూడా వేశాడు. నిప్పు రాజుకుంది. వెంటనే ఆ రెండు కలుగుల మీదా ఖాళీ కుండలను బోర్లించాడు, పొగ బయటకు రాకుండా.

అప్పటికే గుడిసెచుట్టూ కర్రలు పట్టుకుని తిరుగుతున్నారు అతని పెళ్ళాం, ఆమెతోబాటు గోచి, మొలతాడు లేని అయిదేళ్ళ పిల్లవాడి దగ్గర నుంచి పెళ్ళి కెదిగిన పందొమ్మిదేళ్ళ పెద్ద కొడుకు వరకూ. తలా ఒక సైజు కర్ర పట్టుకుని తిరుగుతున్నారు. ఇంట్లో కలుగుందంటే ధాన్యం లోపలికి తీసుకెళ్ళే పందికొక్కు ఆ దారిన బయటకు రాదు. గుడిసెకు దూరంగా బయట ఇంకో కలుగు చేసుకుని ఉంటుంది. ఆ కలుగులు ఒక్కటే ఉండొచ్చు, అనేకం ఉండొచ్చు. ఇప్పుడు గుడిసెలోని కలుగుల్లో పొగపెట్టినందువల్ల ఏదో ఒక కలుగుగుండా పొగ బయటికి రాక తప్పదు. ఆ పొగతోపాటు పందికొక్కు, దాని పిల్లలు కూడా బయటికి రావాలి.

ఇంటి వెనుక ఒకచోట పొగ బయటికి వచ్చింది. అక్కడ కర్ర పైకెత్తిబట్టి కూర్చొని ఉన్నాడు చెన్నప్ప పెద్ద కొడుకు. మళ్ళీ ఇంకోచోట పొగ చిమ్ముకుంటూ బయటికి వచ్చింది. అక్కడకు పరుగెత్తింది పదేళ్ళ చెన్నప్ప కూతురు. పావడా ఎగగట్టి పందికొక్కు వస్తే చంపడానికి కర్రను బిగించి పట్టుకుంది. ఇంకో చోట పొగ చిమ్మింది. అక్కడకు పరుగెత్తింది చెన్నప్ప భార్య. ఆమె చేతిలోనూ ఉంది దుడ్డుకర్ర. దూరంగా ఇంకొకచోట పొగ చిమ్మితే అక్కడకు పరుగెత్తాడు చెన్నప్ప. అందరిమీదా పర్యవేక్షణ అతనిదే. అందరూ పొగ వెంట బయటకొచ్చిన పందికొక్కుల్ని చితకబాది చంపుతున్నారు.

ఇంటి వెనుక ఒకచోట పొగ బయటికి వచ్చింది. అక్కడ కర్ర పైకెత్తిబట్టి కూర్చొని ఉన్నాడు చెన్నప్ప పెద్ద కొడుకు. మళ్ళీ ఇంకోచోట పొగ చిమ్ముకుంటూ బయటికి వచ్చింది. అక్కడకు పరుగెత్తింది పదేళ్ళ చెన్నప్ప కూతురు. పావడా ఎగగట్టి కర్రను బిగించి పట్టుకుంది. ఇంకో చోట పొగ చిమ్మింది. అక్కడకు పరుగెత్తింది చెన్నప్ప భార్య. ఆమె చేతిలోనూ ఉంది దుడ్డుకర్ర. దూరంగా ఇంకొకచోట పొగ చిమ్మితే అక్కడకు పరుగెత్తాడు చెన్నప్ప. అందరిమీదా పర్యవేక్షణ అతనిదే.

అయిదేళ్ళ అంజప్ప సంబరం చెప్పనలవి కాకుండా ఉంది. వాడు చేసేదేమీ లేకపోయినా మూరెడు పొడుగు కర్ర చేతపట్టుకుని 'అదుగో పొగ. అదుగో బందికొక్కు. ఇయ్యాల బందికొక్కు తోక కాల్చుకొని తింటా' అంటూ తెగ హడావుడి చేస్తున్నాడు.

ఇలా గుడిసె చుట్టూ ఆరు కలుగుల్లోంచి పొగ బయటకు రావడం. అందరూ కలిసి ఆ పందికొక్కుల్ని చితకబాదడం చాలాసేపు సాగింది. పొద్దు బారెడెక్కేసరికి అన్ని పందికొక్కుల్నీ చంపేశారు.

ఆ పందికొక్కులు రకరకాల సైజుల్లో ఉన్నాయి. ముసలివి, నడివయసువి, పిల్లవి. సైజులవారీగా గుట్టలు వేశారు. వీళ్ళ అరుపులకు, కేకలకు పల్లెలోని పిల్లా పెద్దా అందరూ అక్కడకు చేరారు. వాళ్ళంతా చెన్నప్పకు పందికొక్కుల బాధ తీరినందుకు ఎంతో సంతోషించారు.

ఈలోగా చెన్నప్ప కుటుంబ సభ్యులంతా తలా ఒక పలుగు, పార తీసుకుని పందికొక్కులు చేసిన కలుగులు తవ్వుకుంటూ పోయారు. కలుగుల అడుగున దాచిన వడ్లు, జొన్నలు, రాగులు దొరికాయి. వాటిని చిన్న చిన్న బుట్టల్లో ఎత్తుకుని చెన్నప్ప పెళ్ళాం, కూతురు ఇంట్లోని బొట్టల్లో, బానల్లో పోశారు. తరువాత కలుగుల్ని చిన్న రాళ్ళతో బూడ్చి, పైన మట్టితో అలికారు. ఆరోజు చెన్నప్ప కుటుంబసభ్యుల ఆనందం అంతాయింతా కాదు.

రచయిత సెల్ : 94911 28052

12-18 అక్టోబర్ 2014

# అనుగ్రహం

డాక్టర్ పి.ఎ.రామన్



**మేషం : అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం**

ఈ వారం ఆర్థిక లావాదేవీలు, వ్యవహారాలు, పనులతో హడావుడిగా ఉంటారు. పరిచయాలు బలపడతాయి. ఇంటా బయటా ప్రశాంతత నెలకొంటుంది. ఆదాయ వ్యయాలు ఫర్వాలేదనిపిస్తాయి. బాకీలు, ఇతరత్రా రావలసిన ఆదాయాన్ని లౌక్యంగా వసూలు చేసుకోవాలి. చిన్ననాటి వ్యక్తులను కలుసుకోవాలి. ఉద్యోగ బాధ్యతల్లో ఏకాగ్రత అవసరం. సంతానం గురించి ఆందోళన చెందుతారు.



**వృషభం : కృత్తిక 2,3,4; రోహిణి, మృగశిర 1,2 పాదాలు**

బరువు బాధ్యతలు పెరుగుతాయి. కుటుంబ విషయాలపై శ్రద్ధ వహిస్తారు. ఊహించని ఖర్చులు ఆందోళన కలిగిస్తాయి. సమయానికి ధనం సర్దుబాటవుతుంది. మీ శ్రీమతి వైఖరిలో మార్పు గమనిస్తారు. పట్టుదలతో శ్రమించిన గాని పనులు పూర్తికావు. ఎవరినీ అతిగా నమ్మవద్దు. బంధువులతో పట్టింపులెదుర్కుంటారు. కొన్ని విషయాల్లో సర్దుకుపోవడం మంచిది. ఆరోగ్యం జాగ్రత్త.



**మిథునం : మృగశిర 3,4; ఆర్ద్ర, పునర్వసు 1,2,3 పాదాలు**

కుటుంబంలో చికాకులు, ఆర్థిక ఇబ్బందులు సర్దుకుంటాయి. మానసికంగా కుదుటపడతారు. ఆలోచనలు, పథకాలు కార్యరూపం దాల్చుతాయి. సంతానం కోసం బాగా శ్రమిస్తారు. ఆది, సోమవారాల్లో పనులు హడావుడిగా సాగుతాయి. వ్యవహార ఒప్పందాల్లో తొందరపాటు తగదు. వ్యాపారాల్లో నష్టాలు, ఆటంకాలు అధిగమిస్తారు. పెట్టుబడులకు అనుకూలం.



**కర్కాటకం : పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష**

పరిస్థితులు అనుకూలించక, అవకాశాలు కలిసిరాక నిరుత్సాహం చెందుతారు. పట్టుదలతో యత్నాలు సాగించండి. నేటి ప్రతికూలతలు, రేపు అనుకూలంగా మారుతాయి. సన్నిహితులు సహాయ సహకారాలు అందిస్తారు. దంపతుల మధ్య దాపరికం తగదు. మంగళ, బుధవారాల్లో పరిచయం లేని వ్యక్తులతో జాగ్రత్త. సహోద్యోగులతో అప్రమత్తంగా ఉండాలి.



**సింహం : మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం**

వ్యవహారానుకూలత, కార్యసాధనలో జయం పొందుతారు. కార్యక్రమాలు చురుకుగా సాగుతాయి. కలిసి వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటారు. దుబారా ఖర్చులు అధికం. చిన్ననాటి వ్యక్తులను కలుసుకుంటారు. గురు, శుక్రవారాల్లో గత తప్పిదాలు పునరావృతమయ్యే సూచనలున్నాయి. నూతన పెట్టుబడులకు అనుకూలం. ఆస్తి, స్థల వివాదాలు కొలిక్కి వస్తాయి. వాహనం నడిపేటపుడు జాగ్రత్త.



**కన్య : ఉత్తర 2,3,4; హస్త, చిత్త 1,2 పాదాలు**

సమస్యలను దీటుగా ఎదుర్కుంటారు. మీ ఓర్పు, నేర్పులకు పరీక్షా సమయం. ఆత్మీయులతో సంప్రదింపులు జరుపుతారు. ఆదాయ వ్యయాలకు పొంతన ఉండదు. దుబారా ఖర్చులు అధికం. ప్రతి వ్యవహారం ధనంతో ముడిపడి ఉంటుంది. ప్రయత్నపూర్వకంగా అవకాశాలు కలిసివస్తాయి. శనివారం నాడు కావలసిన వ్యక్తుల కలయిక సాధ్యం కాదు. ఉద్యోగస్తులకు ఒత్తిడి, విశ్రాంతి లోపం.



**తుల : చిత్త 3,4; స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు**

ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. రావలసిన ధనం అందుతుంది. ఆదాయానికి తగ్గట్టుగా ఖర్చులుంటాయి. ప్రముఖులతో పరిచయాలు, వ్యాపకాలు బలపడతాయి. పెద్దల గురించి ఆందోళన చెందుతారు. సోదరీ సోదరుల మధ్య కొత్త విషయాలు చర్చకు వస్తాయి. ఆది, సోమవారాల్లో పనుల సానుకూలతకు బాగా శ్రమించాలి. వ్యాపారాలు అంతంత మాత్రంగా సాగుతాయి.



**వృశ్చికం : విశాఖ 4వ పాదం; అనూరాధ, జ్యేష్ఠ**

కుటుంబ సమస్యలు, ఋణదాతల ఒత్తిడి చికాకుపరుస్తాయి. ఏ విషయంపై పెద్దగా ఆసక్తి ఉండదు. మీ శ్రీమతి సాయంతో ఒక సమస్యను అధిగమిస్తారు. సంప్రదింపులు, ఒప్పందాల్లో తొందరపాటు తగదు. పనులు మొండిగా పూర్తి చేస్తారు. మంగళ, బుధవారాల్లో ప్రముఖుల ఇంటర్వ్యూ కోసం పడిగాపులు తప్పవు. విలువైన వస్తువులు, పత్రాలు జాగ్రత్త. ఉద్యోగయత్నంలో నిరుత్సాహం తగదు.



**ధనుస్సు : మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం**

సంప్రదింపులు, వ్యవహారాలతో హడావుడిగా ఉంటారు. ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. ఆలస్యంగా అయినా పనులు పూర్తికాగలవు. రోజువారీ ఖర్చులే ఉంటాయి. కుటుంబీకుల ప్రోత్సాహం ఉంటుంది. ఆది, గురువారాల్లో చెల్లింపులు, నగదు స్వీకరణలో జాగ్రత్త. సంతానం విద్యా విషయాలపై శ్రద్ధ అవసరం. మీ శ్రీమతి సలహా పాటించండి.



**మకరం : ఉత్తరాషాఢ 2,3,4; శ్రవణం, ధనిష్ఠ 1,2 పాదాలు**

వ్యవహారదక్షతతో సమస్యలు పరిష్కరించుకుంటారు. ఒక వ్యవహారంలో ధనం అందుతుంది. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. కొత్త పరిచయాలేర్పడతాయి. దంపతుల మధ్య అన్యోన్యత నెలకొంటుంది. వాయిదాపడ్డ పనులు పూర్తిచేస్తారు. ఒక సంఘటన మీపై ప్రభావం చూపుతుంది. మంగళ, శనివారాల్లో ఇతరుల విషయాలకు దూరంగా ఉండాలి.



**కుంభం : ధనిష్ఠ 3,4; శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు**

ఆదాయ వ్యయాలకు పొంతన ఉండదు. పెద్ద ఖర్చు తగిలే సూచనలున్నాయి. అయినవారే సాయం చేసేందుకు వెనుకాడతారు. శ్రమాధిక్యతతో పనులు పూర్తి చేస్తారు. గురు, శుక్రవారాల్లో మీపై శకునాలు, ఇతరుల వ్యాఖ్యల ప్రభావం అధికం. ప్రముఖుల కలయిక వల్ల ఏమంత ప్రయోజనం ఉండదు. ఆరోగ్యం విషయంలో అప్రమత్తంగా ఉండాలి. ఉద్యోగస్తులకు పని భారం, విశ్రాంతి లోపం.



**మీనం : పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి**

ఆందోళన కలిగించిన సమస్యలు కొలిక్కి వస్తాయి. అవసరాలకు డబ్బు సమకూరుతుంది. ఋణ ఒత్తిళ్ళు తొలగుతాయి. మానసికంగా కుదుటపడతారు. ఉత్సాహంగా పనులు పూర్తి చేస్తారు. శనివారం నాడు వ్యవహార ఒప్పందాల్లో ఏకాగ్రత వహించండి. నూతన పెట్టుబడులు, పొదుపు పథకాలకు అనుకూలం. భాగస్వామిక చర్చలు ప్రశాంతంగా ముగుస్తాయి. విద్యార్థులకు అత్యుత్సాహం తగదు.



**రమేశ్చంద్ర మహర్షి**
బి.టెక్,
సెల్ : 92465 82255
ఫోన్ : 040-6522 5554

భూమి, నీరు, అగ్ని, వాయువు, ఆకాశం అనే పంచభూతాలూ, అహంకారం, బుద్ధి, ప్రకృతి, పంచ జ్ఞానేంద్రియాలూ, పంచ కర్మేంద్రియాలూ, మనసూ అనే పదకొండు ఇంద్రియాలూ, శబ్ద, రూప, స్పర్శ, రస గంధాలనే ఇంద్రియ విషయాలూ, కోరిక, ద్వేషం, తెలివి, సుఖం, దుఃఖం, ధైర్యం... వీటి వికారాలూ కలిసి ఏర్పడే క్షేత్రం... మనిషి! ఆ మనిషికి భవిష్యత్తనే దారి చూపే నేత్రం ... జ్యోతిశ్శాస్త్రం!!

* * *

**కృతే కార్యే కిం ముహూర్త ప్రశ్నేన?**

పని ముగిసిన పిదప ముహూర్తమడగడం, జరగకూడనిది జరిగిపోయాక పరిహారాలు పాటించడం వలన ఏంటి ప్రయోజనం?

భవిష్యత్ ముందే తెలిస్తే ముప్పు నుండి తప్పించుకోవడం లేదా తగ్గించుకోవడం సాధ్యమే!

**కాలః క్రీడతి గచ్ఛత్యాయుః**

కాలం ఆడుకుంటూ ఉంటుంది. ఆయువు గతించిపోతూ ఉంటుంది. రాబోయే మంచి చెడ్డలు తెలిస్తే ఉన్నంత లోనే ఉన్నతంగా జీవించగలుగుతాం!

**వయం భగవంతః స్యామ**

మనమందరమూ భాగ్యశాలురమవుదుముగాక!

* * *

పాఠకులు తమ భవిష్యత్తుకు సంబంధించి ఏమైనా సందేహాలుంటే ఈ క్రింది వివరాలు రాసి పంపండి.

పేరు ..........................................

పుట్టిన తేదీ ...............................

పుట్టిన సమయం ...........................

పుట్టిన ఊరు (మండలం) ..................

ప్రశ్న ..........................................

**మీ ప్రశ్నలు పంపవలసిన చిరునామా**

**అదృష్ట రత్నజ్యోతి**
ఆంధ్రజ్యోతి దినపత్రిక
ప్లాట్ నెం.76, అశ్విని లే-అవుట్,
జూబ్లీహిల్స్, హైదరాబాద్-500 033

# అదృష్ట రత్నజ్యోతి

**జె.ఎస్.బి., మిర్యాలగూడ**

**మా అబ్బాయి జన్మకుండలి సంపూర్ణంగా నిర్మొహమాటంగా వివరించగలరు.**

మీ అబ్బాయి జన్మకుండలి ప్రకారం- నక్షత్రం విశాఖ. రాశి తుల.

2002 మే నుండి 2021 ఫిబ్రవరి వరకూ శని దశ. 2021 ఫిబ్రవరి నుండి 2037 నవంబర్ వరకూ బుధ దశ. 2037 నవంబర్ నుండి 2044 అక్టోబర్ వరకూ కేతు దశ. 2044 అక్టోబర్ నుండి 2064 జూన్ వరకూ శుక్ర దశ.

**యోగాలు :** 1. మాలవ్యా మహాపురుష యోగం. 90 శాతం పని చేస్తుంది.

2. ధన యోగం. 95 శాతం పనిచేస్తుంది.

3. పారిజాత యోగం. పనిచేస్తుంది.

ఏది ఏమైనా మాలవ్యా యోగం వలన అసాధారణమైన స్థితి. సోషల్ స్టేటస్ నిశ్చయం. అయితే దీనిలో ఉన్న చిన్నపాటి చెడు... అదే పనిగా ఉద్యోగాలు మారడం. రోలింగ్ స్టోన్ కాకుండా జాగ్రత్తపడాలి. దీనిని నియంత్రించడం కోసం చంద్రునికి గట్టి రెమిడీస్ పాటించాలి. అలాగే ఇక్కడ ఈ జన్మకుండలిలో చంద్రుని పోర్ట్ ఫోలియో... అనవసర విషయాల్లో ధైర్యాన్నివ్వడం. అవసరమైన చోట ఆత్మ విశ్వాసం సడలడం. ప్రతి విషయంలోనూ ఎప్పటికప్పుడు కొత్తదనం కోరుకునేలా చేయడం... ఇది తప్పుకాకపోయినా దీనిలో నష్టం గట్టిగానే ఉంటుంది. సాధారణంగా సృజనాత్మకత ఎక్కువ ఉండేవారికో గుణం ఉంటుంది... అన్ని విషయాలూ తొందరగా పాతబడిపోవడం!



కుజుని అనుగ్రహం వలన మెకానికల్ ఇంజినీరింగ్. పి.జి ఉంటుంది కానీ డిగ్రీ తర్వాత కొంచెం ఖాళీ వచ్చి 2014 సెప్టెంబర్ నుండి మళ్ళీ ఆ ఘడియలు ప్రారంభమవుతాయి. ఈ గ్యాప్‌లో... అంటే 2012 మార్చ్ నుండి 2013 మార్చ్ మధ్య ఉద్యోగం.

శని, బుధ, కేతు, శుక్ర దశలు మొత్తం తీసుకుంటే యోగించేది బుధ దశ. ధనం, మిత్రలాభం, కెరీర్, విజయం వీటి మీద సంపూర్ణ సాధికారాన్నిచ్చే దశ ఇది. 17 సంవత్సరాల బుధ దశ 17 వారాల్లో అయిపోయినట్టుంటుంది.

కేతు దశలో ఆలోచనా విధానం మారుతుంది. కేతువుకు 12,5లతో కలుగుతున్న సంబంధం వలన చారిటీలకు సహాయం చేయడం, ఎంతో కొంత పాలు పంచుకోవడం జరుగుతుంది. అలాగే వృత్తి రీత్యా విదేశయానాలు పెరుగుతాయి.

శుక్ర దశ యోగిస్తుంది. అది ఆ వయసులో రావడం అదృష్టం. ఇక ప్రస్తుతం నడుస్తున్న శని దశ బాగుంటుంది. దీనిలో జరిగే ఒకే ఒక్క అర్థం కాని విషయం, వివాహం పోస్ట్‌పోన్ అవుతుండడం. 28 ఏళ్ళ వరకూ కళ్యాణ ఘడియలు లేవు. ప్రారంభమయ్యేదే 2018 ఆగస్ట్ నుండి. అప్పటి నుండి ఏ క్షణంలో అయినా వివాహం.

ఈ జాతకం చూసి ఎవరైనా కూడా కుజ దోషం 95 శాతం ఉందని చెప్పడానికి అవకాశముంటుంది. అయితే అస్సలు లేకపోవడం విశేషం! లవ్ మ్యారేజ్. పెళ్ళయితే కలిసొస్తుంది. ధనయోగం పడుతుంది.

శనిలో గురువులోనే వివాహం, సంతానం. అంటే 2018 ఆగస్ట్ నుండి 2021 ఫిబ్రవరి లోపల... ప్రమోషన్ కూడా!

2015 అక్టోబర్ నుండి 2018 ఆగస్ట్ మధ్య ఉద్యోగంలో మంచిగా పాదుకోవలసిన సమయం. అయితే ఇదే పీరియడ్‌లో కావలసిన దానికంటే ఎక్కువ మార్పులు కనిపిస్తున్నాయి. ఆ చేంజాఫ్ జాబ్ అనే దానిలో ఎంతో కొంత ఆచితూచి అడుగేయాల్సి ఉంటుంది.

ఈ జన్మకుండలిలో మరో బలమైన అంశం గృహ యోగం. అధిపతీ కారకుడూ కుజుడే అవడం, ఆయన స్వక్షేత్ర వీక్షణ, లాభంలో స్థితి పొందిన లాభాధిపతి కంట్రోలింగ్ ఫేక్టర్ కావడం వంటి కొన్ని కాంబినేషన్స్ వలన గృహయోగం ప్రబలం. 2029 జూన్ నుండి 2030 జూన్ మధ్య స్వగృహం. తృప్తి కలిగిస్తుంది.

అలాగే సంతాన స్థానాధిపతికి లాభ స్థితి. స్వక్షేత్ర వీక్షణ. సంతానం గొప్ప వృద్ధిలోకి రావడం జరుగుతుంది. అయితే ఆ సంతానం కొంత చెడిపోకుండా రెండు అంశాల్లో జాగ్రత్తలు తీసుకోవాలి. ఒకటి ధనం వలన. రెండు తండ్రిగా ఈ జాతకుడే కొంత చెడగొట్టడం వలన. అస్తంగత్వం, శత్రు క్షేత్ర స్థితీ... వీటికి రెమిడీస్ పాటించడం వలన పై సమస్యలను అధిగమించవచ్చు.

ఇక స్పెక్యులేషన్... అప్పుడప్పుడూ కలిసొస్తుంది. రాహువు కారణంగా 60 శాతం ఆ యోగం కర్టెయిల్ అయిపోతున్నా ఆయా సమయాల్లో షేర్స్ ద్వారా ధన రాబడి ఉంటుంది. 2032 డిసెంబర్ నుండి 2035 మార్చ్ మధ్య షేర్స్‌లో మంచి ధన యోగం.

**అదృష్ట రత్నాలు :** పుష్యరాగం+ పగడం.

**అదృష్ట రంగులు :** తెలుపు తప్ప అన్నీ.

**అదృష్ట దిక్కు :** ఈస్ట్ ఫేసింగ్ ఇంట్లో అయితే భార్య మీద ప్రేమ పొంగి పొరలుతుంటుంది. వెస్ట్ ఫేసింగ్ ఇంట్లో ధన వర్షం. అయితే దానిలో అరవై శాతం ఖర్చు. చాంచల్యమైన మనసు. సౌత్ ఫేసింగ్ అయితే కెరీర్‌లో ఎదుగుదల. ఎంతో కొంత పేరు. ఉద్యోగంలో మంచి పట్టు. నార్త్ ఫేసింగ్ ఇంట్లో అయితే ఉద్యోగంలో కర్ర పెత్తనం, ధనలాభం, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ఖర్చు చేయడం.

**ఏలినాటి శని :** అంతగా బాధించదు. అర్ధాష్టమ శని కూడా బాధించదు. అష్టమ శని బాధించకపోగా గొప్ప ఎదుగుదలనిస్తుంది. అయితే జాగ్రత్తగా ఉండాల్సింది మిథున రాశి సంచారంలో. ఇక్కడ ఎంత ధనాన్నిస్తుందో అంతగా బాధిస్తుంది కూడా. దీనికి రెమిడీ నడమంత్రపు సిరితో కలిగే 'అతి' మనస్తత్వాన్ని ప్రదర్శించకపోవడమే.

**శక్తియుక్తులు :** ఈ జాతకుని శక్తి వాక్కు.

జిహ్వాయత్తౌ వృద్ధి వినాశౌ.

ధనం రావడం, పోవడం కూడా ఇక్కడ వాక్కు మీదనే ఎక్కువగా ఆధారపడి ఉంటుంది.

అసత్యం, వృథా ప్రేలాపన, ఇతరుల గురించి చెడు మాట్లాడడంలో ఆనందం పొందడం... వీటి ద్వారా ఇతని వాక్కుకుండే శక్తి డిసిపేట్ అయిపోతూ ఉంటుంది.

అసత్యం జన రంజనమ్. అయినా కూడా స్వస్తి పంథామనుచరేమ!

మనం మాత్రం శుభకరమైన మార్గాన్నే అనుసరిద్దాం!

పుస్తక ప్రపంచంలో ఒక మహా ఆవిష్కారం '**అధినేత**'. 1992లో సంచలనం సృష్టించిన **రమేశ్చంద్ర మహర్షి** విరచిత '**అధినేత**' ఇప్పుడు ఎమెస్కో వారి ద్వారా మార్కెట్లోకి విడుదలయింది. ప్రతులకు : **92465 82255.** Advt

**ఒకప్పుడు అది దట్టమైన అడవి. మానవ సంచారానికి దూరంగా ఉండేది.**

**అలాంటి అడవిలో మానవుల అలికిడి మెల్లగా మొదలైంది. క్రమేణా జనాభా పెరిగింది, అడవి తరిగింది.**

**చివరకు అడవి అంతరించి కొండ చుట్టూ నగరం ఏర్పడింది. ఈలోగా మనిషి జీవితంలోకి మతం ప్రవేశించింది.**

# అంతే...

● డి. సాయి ప్రమోద్



బొమ్మలు : అక్బర్

ఈ వారం కథ

ప్రారంభంలో ఒకే మతం, క్రమంగా ఎన్నో బేధాలు వచ్చాయి. పూర్వులు చెప్పిన ఏకమేవ సత్ సూక్తి అంతా మర్చిపోయారు. అంతటితో ఆగలేదు. ఎవరి ఆరాధనా విధానం గొప్ప అన్న అంశంపై వాదనలు, ప్రతి వాదనలు ముదిరి కొట్లాటలు, కొట్లాటలు ముదిరి దొమ్మీలు, దొమ్మీలు ముదిరి హత్యలు... ఇలా అంతులేని రక్తపాతం జరిగింది.

పేరుకు ఒకటే నగరం కానీ కనిపించని అడ్డుగోడలెన్నో. గాలిని ఆరాధించే వారిది ఒక పేట, నీటిని పూజించేవారిది ఒక వాడ, అసలు ఆరాధనే వద్దనే వారిది ఒక వీధి, ఈ తేడాలన్నీ నాన్సెన్స్ అంతా ఒకటే అనేవాళ్లు కొందరు..... ఇలా నానా కంగాళీగా తయారయింది సమాజం. ఈ పరిస్థితి చూసి కొందరు బాధపడ్డారు కాని. సమాజాన్ని మార్చాలనే ఆలోచన మాత్రం ఎవరికీ రాలేదు. ఒకతను మాత్రం ఆ పరిస్థితిని అసహ్యించుకునే వాడు. ఆ అసహ్యం ఆలోచనగా అయింది. ఊరొదిలాడు. ఎక్కడెక్కడో తిరిగాడు. చివరకు బ్రహ్మమొక్కటే అని తెలుసుకున్నాడు.

తాను తెలుసుకున్న సత్యాన్ని తన ఊరివాళ్లకు చెప్పాలని తిరిగి వచ్చాడు. పరిస్థితులు మరింత అధ్వాన్నంగా తయారయ్యాయని నగరంలో అడుగిడగానే అర్థమైందతనికి. ఊర్లో భారీ కొట్లాట జరుగుతోంది. ఎవరూ అతన్ని పట్టించుకోలేదు. కత్తులు లేస్తున్నాయి. అదే సమయానికి ఆ గందరగోళానికి భయపడి తుర్రుమంటున్న పావురానికి గుంపులో నుంచి విసిరిన చురకత్తి తగిలింది. అది చూసి తట్టుకోలేకపోయాడు అతను. 'ఆపండి' అని గట్టిగా అరిచాడు. ఇన్నాళ్ల ధ్యానానికి, సంపాదించిన జ్ఞానానికి మహిమ ఉందేమో అన్నట్లు అంతా ఆగిపోయారు. ఒక్కసారిగా నిశ్శబ్దం. కింద పడిన పావురాన్ని చేతులోకి తీసుకుని దయతో దాని భయం పోయేలా గుండెలకు హత్తుకున్నాడు. అద్భుతం పావురం గాయం మానింది.

చూస్తున్న జనం నివ్వెరపోయారు. ఇతనెవరో మహానుభావుడనుకున్నారు. అతను పావురాన్ని తిరిగి గాల్లోకి ఎగరేసి నివ్వెరపోయి చూస్తున్న జనాన్ని ఉద్దేశించి దయతో కూడిన కొన్ని మాటలు చెప్పాడు. కఠినాత్ములు సైతం కరిగిపోయేలా ఉన్నాయి ఆ మాటలు. మంత్రముగ్ధులైన జనం ఆయన వెంట నడిచారు. నగరం నలుమూలలా తిరిగాడతను. అందరూ సమానమే అని బోధించాడు. భిన్న రకాల ఆరాధనలున్నా అన్నీ దైవానికే చెందుతాయని చెప్పాడు.

వాడలన్నీ ఏకమయ్యాయి. జనాల గుండెల్లో గోడలు బద్దలయ్యాయి. ఆయన మాటల ప్రభావంతో ఊరంతా ఒక్కటయింది. ఆయన్ని తమ రాజుగా ఉండమంది. సున్నితంగా తిరస్కరించాడతను. మిమ్మల్ని మీరే పరిపాలించుకోండి అన్నాడు. తన బోధనలను మరవొద్దన్నాడు. ఎలా వచ్చాడో అలానే వెళ్లాడు. ఆయన్ను స్మరించుకుంటూ జనాలు స్వచ్ఛ జీవనం గడపాలని నిర్ణయించుకున్నారు.

ఏళ్లు గడిచాయి... పెద్దవాళ్లు వృద్ధులయ్యారు... యువతరం పెద్దవాళ్లయ్యారు... బాలలు యువకులయ్యారు... ఊరు పెరుగుతూనే ఉంది.

భవబంధాలకు దూరంగా ఎక్కడో కాలం గడుపుతున్న అతనికి అర్థమైంది ఇక తాను ఎక్కువ కాలం బతకనని. చచ్చేలోపు తన ఊరు, తను మార్చిన ఊరు, ఏకత్వానికి ప్రతీకయిన ఊరు..... ఎలా ఉందో చూడాలని బలంగా అనిపించింది. వడలిపోయిన దేహాన్ని అతికష్టంమీద నడిపిస్తూ తన ఊరు చేరాడు. దూరం నుంచి కేకలు వినిపిస్తున్నాయి. దగ్గరకు వెళ్లాక పెద్ద గొడవ కనపడింది. ఆవేశంగా జనాలు ఒకరినొకరు కొట్టుకుంటున్నారు. నివ్వెరపోయాడు. ఏమీ అర్థంకాలేదు. తాను మార్చిన ఊరు ఇలా ఉందేమిటని బాధపడ్డాడు. గొంతెత్తి ఏదో చెప్పబోయాడు. ముసలితనం... మాట బయటకు రాలేదు. కన్నీళ్లు కారుస్తూ కూలబడ్డాడు. తన ఇంటి ముందు చతికిలపడ్డ ముసలోడ్ని చూసి ఇంటాయన, కాస్త జాలి గుండె కలవాడు, లోపలికి పిలిచాడు. మంచినీళ్లిచ్చి వివరాలడిగాడు.

"నా సంగతేం కానీ బాబు, వీళ్లేంటి ఇలా కొట్టుకుంటున్నారు" అని అడిగాడు ముసలాయన. పెద్దగా నిట్టూర్చాడు ఇంటాయన. ఏం చెప్పమంటావు? నలభై, యాభై ఏళ్ల క్రితం ఇలాగే కొట్టుకునే వాళ్లంట. ఎవరో ఒక పెద్దాయన వచ్చి అందరినీ మార్చి ఒకటిగా చేసి పోయాడు. తర్వాత పదేళ్లో, ఇరవైఏళ్లో గడిచాయి. ఆయనేం చెప్పాడో, అప్పటివాళ్లేమి విన్నారో తెలీదు. ఈ లోగా ఆయన ఇలా

చెప్పాడని కొందరు, అలా చెప్పాడని కొందరు, అసలేం చెప్ప లేదు మౌనంగా అందరి మనసులను పరిశుద్ధం చేసాడని కొందరు.... ఇలా చాలా వర్గాలు తయారయ్యాయి. మరికొన్నేళ్లకు ఆయన ఉపదేశం చేసిన రోజున పావురానికి స్వస్థత చేకూర్చా డని కొందరు, కాదు పిచ్చుకకని కొందరు, పావురమే కాని తెల్ల దని కొందరు, కాదని కొందరు, పావురాన్ని కుడిచేత్తో ఎగరేశా డని కొందరు, ఎడమచేత్తో ఎగరేశాడని ఇంకొందరు.... ఇలా మరిన్ని వర్గాలు తయారయ్యాయి. ఈరోజు ఆయన పుట్టినరో జని కొందరి భావన. కాదని కొందరి వాదన. ఇరు పక్షాల మధ్య ఏకాభిప్రాయం కుదరక కొట్టుకుంటున్నారు.... అని ముగించాడు ఇంటాయన.

వింటున్న ముసలాయనకు మతి పోయింది. దిగులేసింది. క న్నీళ్లు కారుస్తూ అలాగే ఉండిపోయాడు. ఇంతలో ఇప్పుడే వస్తా నని బయటకు వెళ్లాడు ఇంటాయన. బయట గొడవ సద్దుమ ణిగింది. కొద్దిసేపటికి అన్నం పెడదామని లోపలికి వచ్చిన ఇంటాయనకు ప్రాణం లేని పెద్దాయన కనపడ్డాడు.

ఉలిక్కిపడ్డ ఇంటాయన తండ్రిని పిలిచి సంగతి చెప్పాడు. తండ్రి వచ్చి పరికించి చూసి ఇతను అతనేనని గుర్తించాడు. ఇంకేముంది ఊరంతా తెలిసిపోయింది. అందరూ వచ్చారు. మళ్లీ కన్నీళ్లు.... మళ్లీ మనసులు మారడాలు.... అంతా ఒక్కటవ డాలు.... చకచకా జరిగాయి.



ఏళ్లు గడిచాయి... పెద్దవాళ్లు వృద్ధులయ్యారు... యువతరం పెద్దవాళ్లయ్యారు.... బాలలు యువకులయ్యారు.... ఊరు పెరు గుతూనే ఉంది.

కొన్నాళ్ళకు కొత్త గొడవలు ప్రారంభం అయ్యాయి. ముసలా యన కుడిపక్కకి తిరిగి చనిపోయాడని కొంతమంది... ఎడమ పక్కకు తిరిగి చనిపోయాడని కొంతమంది... చచ్చాక ఆత్మ తిరిగి కనిపించిందని కొంతమంది... శరీరం దానంతట అదే మాయమయిందని కొంతమంది... దేవుడని కొందరు... కాదని కొందరు... వర్గాలకు కొదవలేదు... అభిప్రాయాలకు అంతులే దు... కొట్టుకుంటూనే ఉన్నారు... అంతే...

.....................................................

రచయిత సెల్ : 96030 06005




# శాశ్వత యధార్థాలు

ఈ వారం కవిత

పుట్టకముందు నేనెలా వున్నాను?
శూన్యానికి ఎదురీదే శ్వాసలా ఉన్నానేమో.
తారకలను కాలివేళ్ల కొనగోళ్లతో
పైకి ఎగజిమ్మే వాణ్నేమో.
భూగోళాన్ని నా అరిచేతిలో
బంతిలా ఆడించే వాణ్నేమో.
సాగరాలను దోసిళ్ళలో నింపుకుని
ముఖంపైన చల్లుకుని పకపక నవ్వే వాణ్నేమో.
ఏమో ఏమో?
ఇవన్నీ ఏమిటి?
ఇప్పటి ఈ నేను గీసుకుంటున్న
నేను పుట్టిన ఆనాటి
రకరకాల ఊహల రేఖాచిత్రాలు.
ఈ చిత్రాలనే నేను ఇప్పుడు గీస్తే
అవి అధివాస్తవిక మనస్కృతకు
ఆనవాళ్లవుతాయి.
నన్ను జీవింపజేస్తున్న వర్తమానం
ఈ అధివాస్తవికతను
ఏ కోణంలోనూ స్వీకరించదు.
అది అడుగడుగునా తిరస్కరిస్తుంది.
ఊహల అంతరిక్షాల్లో అగుపించే
కాల్పనిక దృశ్యాల కంటే
కళ్ల యెదుట కనిపించే
వాస్తవిక సత్యాలు మనోధార్యమైనవి కదా.
స్వప్నాలు ఊహలు
చిత్ర భ్రాంతికి చిహ్నాలు.
అవి కేవలం తాత్కాలికం.
నిద్రలోనూ మెలకువలోనూ
ఏకరూపంలో ఉండే యధార్థాలే
అనుసరణీయమైనవి కదా.

**- డా. సి. నారాయణరెడ్డి**

చిన్న కథ

# భక్తుల వ్యథ ... దేవుని కథ

**సదాశివకు దేవునిపైన చాలా కోపంగా ఉంది. ఎంత కోపమంటే చెప్పరానంత కోపం... రేపటినుండి దేవున్ని మొక్కటం మానాలనుకున్నాడు. రేపటినుండి ఎందుకు... ఇప్పటినుండే... ఈ క్షణం నుండే మానేయాలి. చిన్నప్పటి నుండి తాను దేవున్ని మొక్కుతున్నాడు. ఉదయమే దీపం వెలిగిస్తాడు. రాత్రి నిద్రపోయేముందు చేతులెత్తి దండం పెడతాడు.**

ఇవాళ చిన్నకోరిక కోరుకున్నాడు. అదీ నెరవేరలేదు. అందుకే కోపం. ఇవ్వాళ సదాశివకు వెయ్యి రూపాయలు అవసరముంది. రాత్రి ఒకరికి ఇవ్వాలి.

సదాశివ ఆర్.టి.సి కండక్టర్‌గా పనిచేస్తున్నాడు. ఈ మధ్య ఆర్.టి.సి కండక్టర్లు పెద్దనోటు ఇచ్చినపుడు ఎంత చిల్లర ఇవ్వాలో టిక్కెట్ల వెనక రాసి ఇస్తున్నారు. మధ్యలో అడిగితే బస్సు దిగుతున్నపుడు ఇస్తామని అంటారు. అందులో 90 శాతంమంది దిగేటపుడు తమ సొమ్ము తీసుకుంటారు కాని పదిశాతం మంది మరిచిపోతారు. నిద్రమబ్బులో దిగి ఇంటికి వెళ్లాలనే తొందరలో, పరధ్యానంలో, వెళ్లాల్సిన వేరే బస్సు వెళ్లిపోతుందనే కంగారులో, మనసు పడే చికాకులో- అలా జరగడం మామూలే.

ఇవాళ సదాశివకు ఒక ప్రయాణీకుడు వెయ్యిరూపాయల నోటు ఇచ్చాడు. టిక్కెట్టుకు ముప్పయి రూపాయలు పోను, తక్కిన ' 970 రూపాయలు' టిక్కెట్టు వెనక రాసాడు. చిల్లర వున్నా ఇవ్వలేదు. ప్రయాణీకుడు మరిచిపోయి దిగిపోతాడని ఆశ. అతను మరచిపోవాలని, మోసపోవాలని సదాశివకు నిజానికి లేదు. అంత పాపాత్ముడేమీ కాదు కానీ తనకు వెయ్యి రూపాయలతో అవసరముంది. ఇంకా చెప్పాలంటే ఆ అవసరం పీకలమీదికొచ్చింది. ఈ ఒక్కరోజు మరిచిపోయి రెండు రోజుల తర్వాత బస్‌డిపోకు వచ్చి తీసుకున్నా పర్వాలేదు. ఇవాళ గట్టెక్కితే చాలు అనుకున్నాడు. అలా అని దేవుడ్ని నిమిష నిమిషానికి ప్రార్థించాడు. ప్రయాణీకుడు దిగే ప్రదేశం వచ్చేవరకు అలా మొక్కుకుంటూనే ఉన్నాడు మనసులో. కానీ అలా జరగలేదు. అతను అడిగాడు. సదాశివ ఇచ్చేసాడు.

అప్పటినుండి సదాశివకు భగవంతుని మీద కోపం, చిన్నకోరిక కూడా తీర్చలేదే అని. అందుకే ఇక మొక్కకోకూడదనుకున్నాడు.

•••

సాంబశివుడకి వెర్రికోపంగా ఉంది. దేవున్ని తిడుతున్నాడు. తనకు తాను తిట్టుకుంటున్నాడు. పోతే పోనీ వెయ్యి రూపాయలు....కానీ ఈ సమయంలో పోవాల్సింది కాదు. రాత్రికి ఒకరికి వెయ్యి రూపాయలివ్వాలి. ఈ పరిస్థితిలో తన చేతిలో నుండి వెయ్యి రూపాయలు పోయాయి. అలా పోతాయనుకోలేదు. దేవుడు చేసాడు మాయ. తనను ముంచాడు. మనసంతా పిచ్చిగా ఉంది. రేపటినుండి దేవున్ని మొక్కకూడదనుకున్నాడు. రేపటినుండి ఎందుకూ? ఇవ్వాల్టి నుండే...ఇప్పటి నుండే...

జరిగిందేమిటంటే సాంబశివుడు సాయంత్రం అర్జంటుగా యాభై కిలోమీటర్ల దూరంలో ఉన్న ఓ గ్రామం వెళ్లి రావాల్సి వచ్చింది.

వెళ్లిన దగ్గర ఓ చుట్టం ఓ బీరు కొట్టించాడు. బీరు తాగి బస్సు ఎక్కాడు. తన దగ్గర చిల్లర లేదు. వెయ్యి తప్ప వేరే నోటు లేదు. రాత్రికి అత్యవసరమైన వెయ్యినోటునే తీసి ఇచ్చాడు. కండక్టర్ 'ముప్పయి ఐదు రూపాయల టిక్కెట్టుకు వెయ్యినోటా?' అని గొణిగాడు కూడా. టిక్కెట్ వెనుక 965 అని రాసి ఇచ్చాడు. ఎట్టి పరిస్థితుల్లోనూ మరచిపోకూడదని అనుకున్నాడు. మరచిపోతే ఇంకేం లేదు సుడిగుండంలో ఇరుక్కున్నట్లే. భగవంతుడా..మరిచిపోనీయకు..మరచిపోనీయకు అనుకుంటూనే ఉన్నాడు... బీరు మత్తులో నిద్రపోయాడు. దిగాలిన్న ఊరు వచ్చింది. నిద్రనుండి లేచి కంగారుగా దిగాడు. సొమ్ము తీసుకోవడం మరిచిపోయాడు. బస్సు వెళ్లిపోయింది...తల కొట్టుకున్నాడు....వెయ్యి సమస్య కాదు గానీ...ఈ రాత్రి దానితో చాలా అవసరముంది. ఇంతగా మొక్కానే దేవున్ని. చిన్నకోరిక...న్యాయమైన కోరిక. అయినా తీర్చలేదు. ఇక దేవున్ని మొక్కకూడదనుకున్నాడు.

•••

ఆ రాత్రి దేవుడు కొంచెం ఎక్కువసేపు నిద్రపోయాడు.



బొమ్మ : **అక్బర్**

దేవుని భార్యకు అనుమానమొచ్చింది. "ఇన్ని లక్షలమంది భక్తులు కోట్ల కోరికలతో ఉండగా ఇంతసేపు ఎలా నిద్రపోతున్నారు?" అని లేపి అడిగింది.

"ఇద్దరు భక్తులు తగ్గారు. అందుకే ఈ నిద్ర...సదాశివ...సాంబశివ..."

**- సి.హెచ్.మధు, 99494 86122**

## రేడియో నాటకం ... (17వ పేజీ తరువాయి)



**శ్రవణానందం :** డొట్లేవైనా ఉంటే...రోగన్ టేలర్ అనే రైటర్ ఒకడున్నాడు. వాడు 'ది డెత్ అండ్ రెజరెక్షన్ షో' అనే పుస్తకం రాసి తగలడ్డాడు. 1985లో అంతోనీ బ్లాండ్ కంపెనీ వాళ్లు లండన్లో దాన్ని ముద్రించారు. వన్ఫోర్త్ డెమ్మీసైజులో రెండొందల పాతిక పేజీల హార్డ్కవర్లో దొరుకుతుంది. చదివి తగలడు. నేన్చెప్పిన వాస్తవ గాథలతో పాటు 'రంగస్థల నటన' అనేది ఎలా అభివృద్ధి చెందిందో తెలిసేడుస్తుంది.

**విను :** రంగస్థలం అనేది గ్రేట్. నో డౌట్. రేడియో నాటకం అనే ఈ 'వీరంగస్థలం గురించి చెప్పండి గ్రూగారూ...

**శ్రవ :** ఆ తర్వాత ఆ సంప్రదాయాన్ని పరిరక్షించడానికి 'మార్కొని' రేడియో రూపంలో వచ్చాడు. రేడియోని వార్తలు, సంగీతానికి వాడుకోవచ్చు అనే నిర్ణయాన్ని తోసిరాజని 1920 దశకంలో ప్రయోగాత్మకంగా ప్రజలకు పనికొచ్చే విధంగా...పలు సామాజిక అంశాలపై రేడియో నాటకాలు రాయించి ప్రసారం చేసింది అమెరికా. పిల్లల్లో మానసిక వికాసం కలిగించడం కోసం రేడియో నాటకాలను రూపొందించాయి ఫిన్లాండ్, నెదర్లాండ్స్ వంటి స్కాండినేవియన్ దేశాలు. కార్మిక కర్షక అభ్యున్నతి కోసం ముఖ్యంగా నిరక్షరాస్య ప్రజాసమూహ చైతన్యం కోసం రేడియో నాటకాన్ని ఆశ్రయించింది ఒకప్పటి సోవియట్ రష్యా. నానాటికీ దుర్వ్యసనాలతో నిర్వీర్యమవుతున్న యువతను ఉత్తేజపరచడానికి రేడియో నాటకాన్ని నమ్ముకుంది లాటిన్ అమెరికా. ఇక బ్రిటిష్వాళ్ల బీబీసీ(లండన్) అంటావా...షేక్స్పియర్ నాటకాల నుంచి చినువా అచెబీ, థార్న్టన్ విల్డర్ నాటకాల వరకు రికార్డు చేసి వాటిని జాతీయసంపదగా ప్రకటించింది. ఇలా...చెప్పుకుంటూ పోతే...



**విను :** మీరు వంద చెప్పండి గ్రూగారూ....తొంభై దశకంలో వచ్చిన మీడియా విప్లవంతో ముఖ్యంగా టీవీఛానళ్ల రాకతో రేడియో దెబ్బతిందా లేదా? సూటిగా ఆన్సరివ్వండి.

**శ్రవ :** దెబ్బతింది. వాస్తవమే ఇది. ఎవరూ కాదనరు. కానీ...రేడియో నాటకానికున్న గ్లామర్ చెక్కుచెదరలేదు. కాగాపోగా...గతంలో తాను కోల్పోయిన వైభవాన్ని పునురుద్ధరించుకునే క్రమంలో ముందుకెళ్తు ఉంది. ప్రపంచ వ్యాప్తంగా రేడియో ఛానళ్లలో తరచూ ఏదో ఒక నాటకం, నాటిక, కనీసం ఒక వాక్చిత్రం ప్రసారం అవుతోంది. కొత్తతరాన్ని ఆకట్టుకునేలా పాత నాటకాలు పునఃప్రసారం అవుతున్నాయి.

ఎక్కడికో ఎందుకు...మన తెలుగు రేడియోలో గతంలో రికార్డు చేసిన యద్దనపూడి సులోచనా రాణి నవల 'ఆరాధన' నవల సీరియల్గా వస్తోంది. విశ్వనాథ సత్యనారాయణ గారి 'వేయి పడగలు' ప్రతి శనివారం ఉదయం ధారావాహికగా వస్తోంది.

**విను :** రియల్లీ?!?!

**శ్రవ :** ఎస్

**విను :** అంటే రేడియో నాటకానికి మళ్లీ మంచిరోజులొస్తున్నాయన్న మాట.

**శ్రవ :** ఎస్. వస్తున్నాయి. వస్తాయి. రావాలి కూడా. ఎందుకంటే కళ్లతో చూసిన దృశ్యపరంపరకు చావు ఉంటుందేమో గాని, మనసులో విన్న శబ్దానికి మరణమనేది ఉండదు. మౌఖిక సంప్రదాయంలో వున్న గొప్పతనం అదే. రేడియో నాటకం అంటే- మౌఖిక సంప్రదాయానికి తిరుగులేని కొనసాగింపు అని అర్థం. స్వస్తి.

## బిట్ బ్యాంక్



డైనమైట్ తయారీలో వేరుశెనగ పప్పుల్ని కూడా వాడతారు.

- మనిషి తన జీవితకాలంలో 60 వేల పౌండ్ల ఆహారం తింటాడు. అది ఒక ఏనుగు బరువుతో సమానం.



తెలివైన వాళ్ళ జుట్టులో జింక్, రాగి, ఎక్కువ ఉంటాయట.

- ఒక్కోసారి వర్షం వచ్చేటపుడు ఆకాశంలో మెరుపులు కనిపిస్తాయి కదా. అలాంటి మెరుపులు మన ఆకాశంలో నిమిషానికి ఆరువేల సార్లు వస్తాయట.



హిప్పోపొటమస్ పూర్తిగా నోరు తెరిస్తే నాలుగు అడుగుల పిల్లలెవరైనా తేలిగ్గా దూరిపోగలరు.

- సందేశం బాగాలేదన్న కారణంపై వందేళ్ళ క్రితం చికాగో పోస్టాఫీసువాళ్ళు 25 వేల వాలంటైన్ కార్డులను వాటి చిరునామాదారులకు ఇవ్వడం ఆపేసారట.

## ❖ నవలా స్వీకారం

**చివరి కోరిక**
రచన : మల్లాది వెంకట కృష్ణమూర్తి
పేజీలు : 222 , వెల : రూ. 175
ప్రతులకు : 040-27612928/38

***

**శిథిల స్వర్గం**
రచన : కె.వి. నరేందర్
పేజీలు : 118, వెల : రూ. 100

**సాగర కెరటం**
పేజీలు : 104, వెల : రూ. 100

**కేర్‌టేకర్**
పేజీలు : 120, వెల : రూ. 75
రచన : సి. ఉమాదేవి

**ఆరు నెలలు ఆగాలి**
రచన : పి.ఎస్. నారాయణ
పేజీలు : 160, వెల : రూ. 100
ప్రతులకు : ప్రముఖ పుస్తక కేంద్రాలు

***

**బోయీలు లేని పల్లకీ**
రచన : వి.వి.ఆర్.
పేజీలు : 202, వెల : రూ.125

**అత్యాచారాలపై అక్షర పోరాటం**
రచన : మొండెపు ప్రసాద్
పేజీలు : 174, వెల : రూ. 110
ప్రతులకు : విశాలాంధ్ర బుక్ హౌస్

## ❖ కొత్త పుస్తకాలు

# జమిలి శతకాలు



హాస్యం, వ్యంగ్యం మేళ వింపుగా మనల్ని కితకితలు పెట్టే శతకాలివి. రాజకీయమే కేంద్ర బిందువుగా రాసిన ఈ (100+100) పద్యాల్లో 2014లో జరిగిన ఎన్నికలను, రాష్ట్ర విభజన అనంతరం వచ్చిన మార్పులను సోదా హరణగా చెబుతూ మెప్పిం చారు కవి.



**భైరవ శతకం,**
**కుయ్యో మొర్రో శతకం**
(ఛందో బంధ రహితం)
డా. లంకా శివరామప్రసాద్
పేజీలు 31+25, వెల: రూ. 50 చొప్పున
ప్రతులకు: ప్రముఖ పుస్తక కేంద్రాలు

# రెండు మంచి గ్రంథాలు



"వెలలేని వేదములు వెదకి తెచ్చిన చేయి / చిలుకు గుబ్బలి కింద చేర్చు చేయి / కలికియగు భూకాంత కౌగిలిం చిన చేయి / వలనైన కొనగోళ్ళ వాడి చేయి"

అన్నమయ్య సంకీర్తనలు ఆపాత మధురాలు. శ్రీ వేంకటేశ్వ రుని చరణారవిందాలకు సురభిళపారిజాతాలు. నవ్యతకు, దివ్యతకు నిలువెత్తు సాక్ష్యాలు. ఇలాంటి 108 సంకీర్తనలకు లఘువ్యాఖ్యలతో 'అన్నమయ్య సంకీర్తన సుధాకరము' వెంకట్ గరికపాటి కలం నుంచి జాలువారింది. ఇది ఆయన రెండవ సంకలనం. "ఈ గ్రంథం సాహిత్యజ్ఞులకు పఠనీయం, సంగీత జ్ఞులకు గానయోగ్యం" అన్న డాక్టర్ సి నారాయణరెడ్డి అభినం దన చాలు ఈ సంకీర్తనల విశిష్టతను తెలపడానికి.



వ్యక్తిత్వ వికాస వ్యాసాలను, ఆధ్యాత్మిక వ్యాసాలను 'వికాస విభాసం' పేరిట సమర్పించిన మరో కృషి కూడా వెంకట్ గరి కపాటి రచనా సామర్థ్యాన్ని తెలియజేస్తుంది. ఆయన మాట ల్లోనే చెప్పాలంటే భారతీయ సంస్కృతి అనే మహా వృక్షానికి తానూ ఒక నీటి బిందువును ధారపోయాలనే తపనతో రాసిన వ్యాసాలు ఇవి. ఆధ్యాత్మికత, అభ్యుదయం సమ్మిళిత మార్గానికి మనల్ని చేరువ చేస్తాయి. ముద్రా రాక్షసాలను దాదాపు పరిహరిస్తూ వెంకట్ తనకున్న 'వ్యాఖ్యాన విశారద' బిరుదును సార్థకం చేసుకుంటూ రచించిన ఈ రెండు పుస్తకాలు పాఠ కుల హృదయ పీఠాలపై చెరగని ముద్ర వేస్తాయనడంలో సందేహం లేదు.

**- కె.పి. రామినేని**

**అన్నమయ్య సంకీర్తన, వికాస విభాసం**
వెంకట్ గరికపాటి, వెల : ఒక్కొక్కటి రూ. 150
ప్రతులకు : అన్ని ప్రముఖ పుస్తక కేంద్రాలు

# బతుకుపోరు



గత ఏడాది జ్ఞానపీఠ అవార్డు అందుకున్న రావూరి భరద్వా జకు పేరు తీసుకు వచ్చిన వాటిలో జీవన సమరం ముఖ్యమైన ది. అనేక వృత్తుల్లో ఉంటూ ఆకలితో అలమటిస్తున్న అభాగ్యుల కన్నీళ్ళకు ఆయన ఇచ్చిన అక్షర రూపమది. టిఫిన్ క్యారియర్లు మోసే అంజమ్మతో మొదలుపెట్టి తాళాలు బాగు చేసే, మిరపకాయ బజ్జీలు అమ్ముకునే వారి వరకు 52 మంది బడుగుల జీవితా లను పరిచయం చేశారు ఆయన ఇందులో.

**జీవన సమరం**, రావూరి భరద్వాజ, **పేజీలు** : 228, **వెల** : రూ. 150



ఈ పుస్తకంలో ఆయన రచనలను కేతు విశ్వనాథ రెడ్డి సహా పలువురు రచయితలు విశ్లేషించారు. రావూరి భరద్వాజకు ఎంతో పేరు తెచ్చిన 'పాకుడు రాళ్ళ'ను ఒక వ్యాసంలో ఎంతో హృద్యంగా ముదిగంటి సుజాతా రెడ్డి వివరించారు.

**రావూరి భరద్వాజ రచనలు - ఒక పరిశీలన**
సంపాదకుడు : ఎన్.మధుకర్, పేజీలు : 96, వెల : రూ.70



మూడో పుస్తకం సాహితీ ప్రస్తావన. ఆయన నాలుగో కోడలు రాసిన పుస్తకమిది. భరద్వాజ మాటలు, జీవితాన్ని అర్థం చేసుకు నేందుకు ఉపకరిస్తుంది. ఆయన రచనలను ఆమె సంక్షిప్తంగా ఈ పుస్తకంలో వివరించారు. చివర్లో భరద్వాజ రచనల జాబితాకు తోడు ముఖ్యమైన ఫొటోలను జతచేశారు.

**సాహితీ ప్రస్తావన**, రావూరి లక్ష్మీ కుమారి
**పేజీలు** : 75, **వెల** : రూ.50, **ప్రతులకు** : విశాలాంధ్ర

# మిక్చర్ పొట్లం

బొమ్మలు: ఎస్.రాజశేఖర్ రెడ్డి

## ఎవరి పని వాళ్లే చెయ్యాలి



క్రికెట్ గేమ్‌లో విశ్రాంతి సమయం. ధోని, రోహిత్‌ని పెప్సీ తెమ్మన్నాడు. రోహిత్ పెప్సీని ఓపెన్ చేయబోతుంటే వద్దని వారించి దాన్ని సుహాగ్‌కి ఇచ్చాడు ధోని.

"ఏం .. నేను ఓపెన్ చేయకూడదా?" చిన్నబుచ్చుకున్నాడు రోహిత్.

"సుహాగ్ ఓపెనర్ .. ఎవరి పని వాళ్లే చెయ్యాలి " చెప్పాడు ధోని.

## డౌట్



టీచర్ మహాభారతం గురించి క్లాసులో పాఠం చెబుతున్నాడు. "చెరసాలలో దేవకి, వసుదేవులను కంసుడు బంధించాడు. వాళ్లకు పుట్టబోయే ఎనిమిదవ సంతానంతో తనకు చావు ఉందని ఆకాశవాణి చెప్పింది. మొదటి బిడ్డ పుట్టగానే విషమిచ్చాడు కంసుడు. రెండో బిడ్డ పుట్టగానే పర్వతాల మీదనుండి గిరాటేశాడు. మూడో బిడ్డ .."

"సార్, నాదొక డౌట్" అడిగాడు రంజిత్.

"అడుగు" చెప్పాడు టీచర్.

"చావు తప్పదని తెలిసి కూడా దేవకి వసుదేవులను ఒకే చెరసాలలో ఎందుకు బంధించాడు కంసుడు?"

" ........................?"

## బంధుప్రీతి



తీవ్ర అస్వస్థతతో హాస్పటల్లో చేరిన పెరుమాళ్ల చుట్టూ బంధుగణమంతా మూగింది. అప్పటికే మాట పడిపోయిన ఆయన పక్కనే ఉన్న కూతుర్ని పెన్ను, కాగితం తెమ్మని సైగచేశాడు. ఆ కాగితంపై ఆయాసపడుతూనే ఏదో రాసి బాల్చీ తన్నేశాడు. అంతా గొల్లుమన్నారు. కర్మకాండలన్నీ పూర్తయ్యాక గానీ ఆ కాగితం విప్పి చదవడం కుదర్లేదు వాళ్లకి. అందులో ఇలా ఉంది - "నా తల దగ్గర కూర్చున్నావిడ తొడకింద ఆక్సిజన్ పైపు నలుగుతోంది. నాకు ఊపిరి ఆడటంలే ...."

## దూరాలోచన



"ఆత్మహత్య చేసుకోవడమెలా? పుస్తకం కావాలండి" అడిగాడు చెంగల్రావు.

"పుస్తకం ఇస్తాను సరే, దాన్ని ఎవరు రిటర్న్ చేస్తారు?" సందేహిస్తూ అడిగాడు లైబ్రేరియన్ చిన్నారావు.

## దెబ్బకు దెబ్బ



"అన్నయ్యా ... నాయనమ్మ పుట్టిన రోజుకి ఏం బహుమతి ఇస్తున్నావురా?" అడిగింది చెల్లాయి.

"ఫుట్‌బాల్ ఇద్దామనుకుంటున్నాను" చెప్పాడు అన్నయ్య.

"ఫుట్‌బాల్‌ని 90 ఏళ్ల నానమ్మ ఏం చేసుకుంటుందిరా?" కిసుక్కున నవ్వింది చెల్లాయి.

"మొన్నటి నా బర్త్‌డేకి భగవద్గీత ఇచ్చిందిగా మరి?" కసిగా చెప్పాడు అన్నయ్య.

## తొందరపడ్డాడు!



"మొదటి భార్య ఉత్తమురాలని నీవే అంటున్నావుగా ... మరి రెండో పెళ్లి ఎందుకు చేసుకోవలసి వచ్చింది?" అడిగాడు సుబ్రావ్.

"ఆ విషయం నేను రెండో పెళ్లి చేసుకున్న తర్వాత తెలిసింది" నెత్తి బాదుకున్నాడు అప్రావ్.

## సలహా



"మా టామీ నిన్నట్నుంచి కనిపించడం లేదు. నా మనసేమీ బాగులేదురా" వాపోయాడు జోగినాథం.

"దానికంత బాధెందుకురా ... పేపర్లో ప్రకటన ఇవ్వచ్చుగా" సలహా ఇచ్చాడు రంగనాథం.

"ఇస్తే లాభం ఏమిటి? దానికి చదవడం, రాయడం రాదుగా" చెప్పాడు జోగినాథం.

## ఛాయా 'చిత్రం'

"మా పిల్లులే ... ఈ మధ్య టీవీలో టైటానిక్ సినిమా చూసిన దగ్గర్నుంచి ..."



# సినిమా పజిల్

నిర్వహణ : **యజ్ఞమూర్తి**

## అడ్డం

1. 'లౌక్యం' కథానాయకుడు (4)
4. 'కింగ్'లోని 'గింత గింత పాలచుక్కకే...' గేయ రచయిత (3)
5. 'ఇదేనా మన సంప్రదాయమిదేనా' పాట ఉన్న చిత్రం (4)
6. 'హలో గురూ'లో శోభన్‌బాబు సరసన ఓ నాయిక (3)
10. రామ్‌గోపాల్ వర్మ 'గాయం'కు రచన చేసిన మరో సుప్రసిద్ధ దర్శకుడు (4)
11. 'కల్యాణ్‌రామ్ కత్తి'లో నాయిక (4)

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 1 | | 2 | | ● | ● | 3 |
| | ● | | ● | 4 | | |
| 5 | | | | ● | ● | |
| | ● | | ● | 6 | 7 | |
| ● | 8 | ● | 9 | ● | | ● |
| ● | | ● | 10 | | | |
| 11 | | | | ● | | ● |

## నిలువు

1. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో నీతూచంద్ర నటించిన చిత్రం (4)
2. 'వయసొచ్చిన పిల్ల'లో మురళీమోహన్ జోడీ (4)
3. దర్శకునిగా బి. గోపాల్ తొలి చిత్రం (4)
7. కృష్ణ 'శాంతి సందేశం'కు రచయిత (4)
8. 'కుబేరులు'లో శివాజీ జోడీ (3)
9. ఎన్టీఆర్ 'రభస' సంగీత దర్శకుడు (3)

### గత వారం జవాబులు

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 1 ఆ | గ | 2 డు | ● | 3 పా | ● | 4 మే |
| త్రే | ● | 5 గా | లి | ప | టా | లు |
| 6 య | ము | న | ● | కో | ● | కొ |
| ● | ● | మొ | ● | సం | ● | లు |
| ● | 7 శా | ● | 8 ఈ | ● | 9 బా | పు |
| 10 ఇ | లి | యా | నా | ● | స | ● |
| ● | ని | ● | 11 డు | గో | లు | తె |

# అంకెళి

నిర్వహణ : **పి. రాఘవరెడ్డి**

### గత వారం జవాబులు

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 3 | 9 | 2 | 5 | 4 | 7 | 1 | 8 | 6 |
| 4 | 8 | 7 | 1 | 9 | 6 | 2 | 3 | 5 |
| 5 | 1 | 6 | 8 | 2 | 3 | 7 | 4 | 9 |
| 2 | 5 | 4 | 7 | 1 | 8 | 6 | 9 | 3 |
| 7 | 3 | 8 | 6 | 5 | 9 | 4 | 1 | 2 |
| 1 | 6 | 9 | 2 | 3 | 4 | 5 | 7 | 8 |
| 8 | 2 | 1 | 3 | 7 | 5 | 9 | 6 | 4 |
| 6 | 4 | 5 | 9 | 8 | 1 | 3 | 2 | 7 |
| 9 | 7 | 3 | 4 | 6 | 2 | 8 | 5 | 1 |

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 2 | 5 | 6 | | | | 9 | 1 | 7 |
| 8 | 1 | | | | | | 2 | 4 |
| 4 | | | 1 | | 2 | | | 5 |
| | | 8 | | | | 7 | | |
| | | | | 4 | | | | |
| | | 5 | | | | 4 | | |
| 1 | | | 2 | | 4 | | | 8 |
| 7 | 8 | | | | | | 6 | 3 |
| 5 | 3 | 2 | | | | 1 | 4 | 9 |

**అడ్డం, నిలువులోనే కాకుండా బాక్సుల్లో, క్రాస్‌లో కూడా 1 నుండి 9 అంకెలు ఒకసారే వచ్చేలా నింపాలి. దాదాపు సుడోకు లాంటిదే. కాని రెండు క్రాస్‌లలో కూడా రావడం ఇందులో అదనం.**



ఫుడ్ కోర్ట్

## ప్రాన్స్ మంచూరియా



**కావలసిన పదార్థాలు:** (శుభ్రం చేసిన) పచ్చిరొయ్యలు - 300 గ్రా., ఉల్లితరుగు - 1 కప్పు, మైదా - 1 టేబుల్ స్పూను, కార్న్‌ఫ్లోర్ - 4 టేబుల్ స్పూన్లు, అల్లం, వెలుల్లి తరుగు - 1 టీ స్పూను చొప్పున, వెల్లుల్లి పేస్టు - 2 టీ స్పూన్లు, ఉప్పు - రుచికి తగినంత, అజినమోటో - చిటికెడు, టమోటా, చిల్లీ, సోయా సాస్‌లు + వెనిగర్ - 2 టేబుల్ స్పూన్ల చొప్పున, మిరియాల పొడి - అర టీ స్పూను, ఉల్లికాడల తరుగు - 2 టేబుల్ స్పూన్లు, క్యాప్సికం - 1, నూనె - వేగించడానికి సరిపడా.

**తయారుచేసే విధానం :** రొయ్యలను మైదా, 2 టేబుల్ స్పూన్ల కార్న్‌ఫ్లోర్, 1 టేబుల్ స్పూను అల్లం పేస్టు, వెల్లుల్లి పేస్టు, 1 టేబుల్ స్పూను సోయా సాస్, ఉప్పులతో కలిపి గంటసేపు పక్కనుంచి నూనెలో దోరగా వేగించాలి. కొద్ది నూనెలో వెల్లుల్లి, ఉల్లి తరుగు, ఉల్లి కాడలు, క్యాప్సికం తరుగు, అజినమోటో, వెనిగర్, ఉప్పు వేసి 2 నిమిషాలు వేగించాలి. రొయ్యలు, సోయా సాస్, చిల్లీ సాస్, టమోటా సాస్ కూడా వేసి కరిగించిన కార్న్‌ఫ్లోర్ చల్లాలి. చివర్లో మిరియాల పొడి చల్లి దించేయాలి.

# మంచూరియా వెజ్ అండ్ నాన్‌వెజ్

## చికెన్‌తో

**కావలసిన పదార్థాలు :** బోన్‌లెస్ చికెన్ - అరకేజీ, సోయా సాస్ - 2 టీ స్పూన్లు, ఉల్లి, క్యాప్సికం తరుగు, కార్న్‌ఫ్లోర్ - 2 టేబుల్ స్పూన్లు చొప్పున, మైదా - పావు కప్పు, వెల్లుల్లి రేకలు - 8, పచ్చిమిర్చి - 8, నూనె - వేగించడానికి, ఉప్పు - రుచికి, కారం - 1 టీ స్పూను, టమోటా కెచప్ - 2 టీ స్పూన్లు.

**తయారుచేసే విధానం:** ఉప్పు కలిపిన చికెన్ గంట పాటు పక్కనుంచాలి. తర్వాత మైదా, కార్న్‌ఫ్లోర్ జారులో ముంచి నూనెలో వేగించాలి. 2 టీ స్పూన్ల నూనెలో వెల్లుల్లి, ఉల్లి, క్యాప్సికం, పచ్చిమిర్చి తరుగు దోరగా వేగించి కారం, ఉప్పు, చికెన్ ముక్కలు, టమోటా కెచప్, సోయా సాస్ కలిపి పెద్ద మంటపై 7 నిమిషాలు వేగించాలి. ముక్కలు తేమ పీల్చుకున్న తర్వాత దించేసి తినాలి.





## వెజ్ మంచూరియా

**కావలసిన పదార్థాలు:** క్యాబేజీ - 100గ్రా., క్యారెట్ - అరముక్క, ఉల్లికాడలు - 2, మైదా - 1 టేబుల్ స్పూను, కార్న్‌ఫ్లోర్ - 3 టేబుల్ స్పూన్లు, మిరియాల పొడి - 1 టీ స్పూన్, పచ్చిమిర్చి - 1, ఉప్పు - రుచికి, నూనె - వేగించడానికి. అల్లం, వెల్లుల్లి, ఉల్లికాడలు, క్యాప్సికం తరుము - 1 టేబుల్ స్పూను చొప్పున, సోయా సాస్ - 2 టీ స్పూన్లు, పంచదార - చిటికెడు, కార్న్‌ఫ్లోర్ - 1 టేబుల్ స్పూను, తెల్ల మిరియాల పొడి - చిటికెడు, ఉప్పు - రుచికి, నూనె - 2 టీ స్పూన్లు.

**తయారుచేసే విధానం:** ఒక వెడల్పాటి పాత్రలో నూనె తప్పించి మిగతా పదార్థాలన్నీ వేసి ముద్ద చేయాలి. తర్వాత 8 భాగాలు చేసి గుంత పొంగనాల పెనంపై వేగించి పక్కనుంచాలి. కడాయిలో నూనె వేసి అల్లం, వెల్లుల్లి, ఉల్లికాడలు, పచ్చిమిర్చి, క్యాప్సికం తరుగు వేగించాలి. సోయా సాస్, పంచదార, ఉప్పు, కరిగించిన కార్న్‌ఫ్లోర్ వేసి రెండు నిమిషాల తర్వాత కప్పు నీరుపోయాలి. చిక్కబడ్డాక ఉల్లికాడల తరుగుతో పాటు బాల్స్ కూడా వేసి మునిగేలా ఉంచాలి.

# పూరణం

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | | 3 | ■ | 4 | | 5 | 6 |
| 7 | | ■ | 8 | 9 | | ■ | 10 | |
| | ■ | ■ | ■ | | ■ | ■ | ■ | |
| 11 | 12 | ■ | 13 | | 14 | ■ | 15 | |
| ■ | 16 | | | ■ | 17 | | | ■ |
| 18 | | ■ | 19 | 20 | | ■ | 21 | 22 |
| | ■ | ■ | ■ | | ■ | ■ | ■ | |
| 23 | 24 | ■ | 25 | | 26 | ■ | 27 | |
| 28 | | | | ■ | 29 | | | |

## అడ్డం

1. ఇది మనల్ని వెన్నాడిందంటే ఏదీ కలిసిరాదు (4)
4. సత్యభామ అలకకు కారణమైన (దేవ) పుష్పం (4)
7. కొందరు పిల్లలు తరచూ పట్టే పట్టు (2)
8. శునకం కాదు, పానకం కాదు ... అచ్చమైన స్వర్ణం (3)
10. ఆద్యంతాలు లేని జడత్వము (2)
11. కాకర రుచి (2)
13. గాలి, ధూళి సోకకుండా కట్టే రక్ష (3)
15. అతి నెమ్మది నడకను ఈ ఉభయచరంతో పోలుస్తారు (2)
16. ఆద్యంతాలు బాటగా ఏర్పడ్డ సహాయం (3)
17. అద్దె (3)
18. దూబగుంట ఉద్యమాన్ని గుర్తుకుతెచ్చే ద్రవం (2)
19. అడ్డం 17లోదే, రాయితో అంతమైంది (3)
21. పలువరుసలో కనిపించే అనేకం - అట్నుంచి (2)
23. వెనకనుండి వచ్చిన సహదేవుడి మాత (2)
25. ఆశ, దోశల అనుంగు సోదరి (3)
27. కోర్టులో వేసే కేసు (2)
28. కీటకం అందమైందే, కరిచిందంటే కళ్లముందు కైలాసమే (4)
29. కథలన్నీ దారితీసే కంచికి పూర్వనామం (4)

## నిలువు

1. ఉబ్బసం రోగులు మృగశిర కార్తె రోజున మింగేది - అట్నుంచి (4)
2. తల తెగిన చెరకు (2)
3. కిందనుండి కలిగిన ఇబ్బంది (2)
4. అరిసెలు చేయాలంటే బెల్లాన్ని - - పట్టాల్సిందే (2)
5. ఆనవాలు (2)
6. తెలుగు Philosopher (4)
9. తిరగబడ్డ విసనకర్ర (3)
12. వ్యర్థంగా చేసే ఖర్చు (3)
13. రాముడి చేతిలో అసువులు బాసిన మారీచ, సుబాహుల మాత (3)
14. తెలుగువాళ్లు ఎక్కువగా ఉండే ఒక గల్ఫ్ నగరం (3)
15. ఆభరణాలు (3)
18. హస్తరేఖా శాస్త్రం (4)
20. సాలభంజికలకు ఆలవాలమైన ఓరుగల్లు గుడి (3)
22. వారంతో అంతమైన సేన (4)
24. మీది కానిది (2)
25. అగజాతలో సగం మిగిలింది (2)
26. తిరగబడ్డ చెట్టు మొదలు (2)
27. చాటు / దగ్గర (2)

### గత వారం జవాబులు

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 వె | 2 ట | కా | 3 రం | ■ | 4 బం | ది | 5 ఖా | 6 నా |
| 7 లు | తా | ■ | 8 భ | 9 వం | తి | ■ | 10 దీ | ప |
| తు | ■ | ■ | ■ | క | ■ | ■ | ■ | చే |
| 11 రు | 12 చి | ■ | 13 గు | ర | 14 క | ■ | 15 సు | ను |
| ■ | 16 కి | తా | బు | ■ | 17 స | రో | భ | ■ |
| 18 బొ | త్స | ■ | 19 రు | 20 జు | వు | ■ | 21 ద్ర | 22 ఇం |
| మి | ■ | ■ | ■ | గు | ■ | ■ | ■ | టి |
| 23 క | 24 ట్నం | ■ | 25 అ | ప్స | 26 ర | ■ | 27 పో | గు |
| 28 లు | రా | వ | జ | ■ | 29 మ | ణి | క | ట్టు |

నిర్వహణ : గౌరుసు









# ఇవీ దసరా వేషాలే ...

దసరా అనగానే... బెంగాల్‌లోని దుర్గ, కర్నాటకలోని చాముండేశ్వరి దేవి, గుజరాత్‌లో కలర్‌ఫుల్‌గా సాగే దాండియా రాస్‌లు అందరికీ గుర్తొస్తాయి. వీటన్నిటికి భిన్నంగా దసరా ఉత్సవాలు జరిగే ప్రాంతం ఒకటుంది. అదే... తమిళనాడు తీరప్రాంతమైన కులశేఖరపట్టిణం. అక్కడి ముత్తరమ్మన్ దేవాలయంలో దసరా ఉత్సవాలు పది రోజుల పాటు ఘనంగా జరుగుతాయి. ఆ ఉత్సవాలను చూసేందుకు ప్రతీ యేడాది చుట్టుపక్కల ప్రాంతాల నుంచి 15 లక్షల మంది భక్తులు హాజరవుతారు. ముత్తరమ్మన్ దేవాలయానికి భక్తులు రాజులు, బిచ్చగాళ్లు, కోతులు, రాక్షసులు... ఇలా రకరకాల అవతారాల్లో వస్తారు. “ప్రతీ అవతారంలో దేవుడుంటాడు. ఆ అవతారాలను నిష్టతో, భక్తిశ్రద్ధలతో ధరించడం వల్ల తమలోని అసూయద్వేషాలు పోతాయని భక్తుల నమ్మకం” అని పండితులు చెబుతున్నారు. ఎవరికీ అంతగా తెలియకున్నా గత వందేళ్లుగా దసరా ఉత్సవాలు అక్కడ ఇలాగే జరుగుతున్నాయట.





ప్రపంచ ఆర్థరైటిస్ దినోత్సవం

'పాజిటివ్'తో మీ జీవితాన్ని ఆనందమయం చేసుకోండి!

# నొప్పులను



## అదుపులో ఉంచేందుకు మీరు చేయవలసినది...

- కీళ్లనొప్పుల లక్షణాలు, వాటి ప్రభావం గురించి తెలుసుకోవడం
- ఆర్థరైటిస్ అదుపుకై చురుకుగా ఆలోచించడం
- మీ బరువును తెలుసుకోవడం
- **సరైన చికిత్సను అందించే డాక్టరును ఎంచుకోవడం**
- తద్వారా మీ కీళ్లను సంరక్షించుకోవడం

• మెడనొప్పి • నడుం నొప్పి • కీళ్లనొప్పులు

**పాజిటివ్ ప్రత్యేక చికిత్సలు**

- థైరాయిడ్
- అలర్జీ, ఆస్తమా
- సైనసైటిస్
- స్పాండిలైటిస్
- సెక్స్ సమస్యలు
- PCOD
- సోరియాసిస్
- పైల్స్, ఫిస్టుల్యా
- కీళ్లనొప్పులు



8121748991

నా పేరు నాగేశ్వర్రావు. నేను గత 5 సం॥లుగా నొప్పులతో చాలా బాధపడ్డాను. కాని నేను చేసిన ఆఖరి ప్రయత్నం ఫలించినందుకు ఎంతో సంతోషంగా ఉంది. అదేమిటంటే పాజిటివ్ హోమియోపతిని సంప్రదించడం... ఇప్పుడు నేను అన్నిరకాల కీళ్లనొప్పుల నుండి విముక్తి పొంది చాలా ఆనందంగా జీవిస్తున్నాను.

హోమియో మహిళ
40% వరకు మహిళలకు మందులపై రాయితీ

The art of healing

# పాజిటివ్ హోమియోపతి

An ISO 9001 - 2000 Certified ®

**Tollfree : 1800 4250 144**

ఫ్రీ డాక్టర్ కన్సల్టేషన్ కొరకు - **92461 99933** Talk to Doctor - **92461 84828**

e-mail: dr@positivehomeopathy.in | www.positivehomeopathy.com | Follow us on | SMS 'POSITIVE' TO 55352

**ఆంధ్రప్రదేశ్ :** కర్నూల్ • గుంటూరు • విజయవాడ • వైజాగ్ • తిరుపతి • రాజమండ్రి
**తెలంగాణ:** అమీర్‌పేట • మెహిదీపట్నం • దిల్‌షుక్‌నగర్ • A.S.రావు నగర్ • కూకట్‌పల్లి • S.R. నగర్ • కొండాపూర్ •విక్రమ్‌పురి• కాచిగూడ • నిజామాబాద్
తమిళనాడు & కర్ణాటక



16

ట్రావెలోకం

నార్వే

కళ

ఆర్ట్ @ తెలంగాణ



# ఆదివారం ఆంధ్రజ్యోతి

19 అక్టోబర్ 2014



unCancer India

## అన్‌క్యాన్సర్ ఇండియా






## పశువులకూ ఓ హాస్టల్






## ఫిల్మ్‌నగర్



# ఈసారి ఎవరు?

**బా**లీవుడ్ స్టార్లతో ఫోటోలు దిగాలని చాలామందికి ఉబలాటంగా ఉంటుంది. కానీ ఆ స్టార్లు మాత్రం లండన్‌లోని 'మేడమ్ టుస్సాడ్స్' మ్యూజియంలోని తమ మైనపు బొమ్మ పక్కన ఫోటో దిగాలని కలలు కంటుంటారు. అయితే ఆ కల కొంతమందికే నెరవేరుతుంది. 2000 సంవత్సరంలో టుస్సాడ్స్‌లో కొలువైన తొలి ఆసియన్, బాలీవుడ్ స్టార్‌గా బిగ్ బీ రికార్డు సృష్టిస్తే... ఐశ్వర్యరాయ్ (2004), షారుక్‌ఖాన్ (2007), సల్మాన్‌ఖాన్ (2008), హృతిక్ రోషన్ (2011), కరీనా కపూర్ (2011), మాధురి దీక్షిత్ (2012)లు ఆ తర్వాత మైనపు బొమ్మలుగా మారారు. తర్వాత ఎవరు? అని ప్రస్తుతం ఆసక్తిగా ఎదురుచూస్తోంది బాలీవుడ్. 'మైనపు బొమ్మ'గా మారే నెక్స్ట్ లక్కీ స్టార్ ఎవరో ఊహించగలరా?









ఆదివారం ఆంధ్రజ్యోతి
19 అక్టోబర్ 2014

కామెంట్

# ఆ ఉపదేశం ఏమైంది?



ఒక పిల్లవాడు రోజూ తెల్లవారుజామునే లేచి నదిలో స్నానం చేయడానికి వెళ్లేవాడు. ఎండైనా, వానైనా, చలైనా క్రమం తప్పకుండా వెళ్లేవాడు. స్నానం చేశాక గట్టు మీద కూర్చుని ఉదయిస్తున్న సూర్యుడ్ని చూసేవాడు. నీటి గలగలల్ని, గాలి ఊసుల్ని వింటూ సేద తీరేవాడు.

ఒకరోజు అతని చెవిలో ఎవరివో మాటలు వినిపించాయి. "నువ్వు బలంగా తయారవ్వాలన్న కోరికతో మీ నాయనమ్మ నిన్ను రోజూ ఇక్కడికి పంపిస్తోందని నాకు తెలుసు. నువ్వు కోరుకున్న దాని కంటే ఎక్కువ బలం ఇవ్వగలను నేను".

పిల్లవాడు అటూ ఇటూ చూశాడు. ఎవరూ కనిపించలేదు. నీళ్లలోకి చూస్తే అక్కడొక మనిషి ఆకారం కనిపించింది. ఆ మనిషి మెల్లగా లేచి దగ్గరకొచ్చి "నేను తుపాను శక్తిని. ఒకప్పుడు చాలా బలవంతుడ్ని. అన్ని గాలులు నా అధీనంలో ఉండేవి. జనమంతా నన్ను చూసి భయపడేవారు. ఇప్పుడు ముసలివాడ్ని అయిపోయాను. శక్తి సన్నగిల్లింది. నా వారసుడి కోసం వెతుకుతున్నాను. చాలా రోజుల్నించి నిన్ను గమనిస్తున్నాను. నువ్వే తగినవాడివని నిర్ణయించుకున్నాను. ఏదీ... చేతులు పైకెత్తి ఊపు" అన్నాడు.

పిల్లవాడు ఊపాడు. ఒక పెద్ద నల్ల మేఘం ఉత్తరం వైపు నుంచి వచ్చింది. అతను మరింత వేగంగా చేతులు ఊపాడు. ఆ మేఘం లోంచి గాలి సుళ్లు తిరుగుతూ బయటికొచ్చింది. చెట్లను పడదోస్తూ, నీళ్లను చెదరగొడుతూ కాసేపు ఒక బీభత్స వాతావరణాన్ని సృష్టించింది.

"కదలకు" అని ఆజ్ఞాపించాడు ఆ మనిషి. పిల్లవాడు చేతులూపడం ఆపాడు. "నా శక్తి నీలోకి ప్రవేశించింది. దీన్ని ఎప్పుడూ దుర్వినియోగం చేయకు. పంటలు లేని కాలంలో మాత్రమే తుపాన్లు సృష్టించు. మిగతా సమయాల్లో దానిని వాడకు" అని చెప్పి అంతర్ధానమయ్యాడు.

... ఇదొక పురాగాథ. ఈ మధ్య వస్తున్న తుపాన్లను చూస్తుంటే ఆ పిల్లవాడు తన శక్తిని దుర్వినియోగం చేస్తున్నాడా లేక పంటలు లేని కాలాన్ని మనం మిగల్చకపోవడం వల్ల అతగాడు అయోమయంలో పడి ఎప్పుడు బడితే అప్పుడు తుపాన్లను సృష్టిస్తున్నాడా అని అనుమానం కలుగుతోంది. ■

'ఫన్' లైనర్

నువ్వు వేసిన బొమ్మ ప్రపంచంలో ఎవరికీ అర్థం కానంత మాత్రాన నువ్వు పెద్ద చిత్రకారుడు అయిపోయాననుకోకు.

‘ఆదివారం అనుబంధం’పై మీ అభిప్రాయాలను శుక్రవారంలోగా అందేలా పంపగలరు. ఆలస్యంగా అందిన ఉత్తరాలు ప్రచురించడం సాధ్యపడదని మనవి. **sunday.aj@gmail.com**కి మీ ఉత్తరాల్ని మెయిల్ చేయవచ్చు.

# ఇన్‌బాక్స్




# ఇండెక్స్





స్ఫూర్తి . . . . . . . . . . . . . . . 8
అన్‌క్యాన్సర్ ఇండియా

సెలబ్రిటీ . . . . . . . . . . . . . . 7
అధూన అక్తర్

విభిన్నం . . . . . . . . . . . . . 10
కార్పొరేట్ ధోబీఘాట్‌లు

ప్రత్యేకం . . . . . . . . . . . . . 12
పశువులకూ ఓ హాస్టల్

ట్రావెలోకం . . . . . . . . . . . 16
నార్వే

కేరింత . . . . . . . . . . . . . . 18
అప్‌సీ కిట్

అవీ ఇవీ . . . . . . . . . . . . 20
గాల్లో గ్రూప్ వెడ్డింగ్

ఉదయగిరి దుర్గం కథలు . . 22
తేనెతుట్టె వేట

ఈ వారం కథ . . . . . . . . . 26
ఒక తల్లి



ఫుడ్ కోర్ట్ . . . . . . . . . . . . 33
ఉల్లికాడతో...


## ఆలోచింపజేసింది

‘ప్రవల్లిక నిర్ణయం’ కథ ఆలోచింపజేసింది. చర్చను రేకెత్తించింది. “మాకున్న అతి పెద్ద భయం ఏంటో తెలుసా? రేవతి మా కంటే ఎక్కువ కాలం బ్రతుకుతుందేమోనని..” అని మానసిక వైకల్యం గల కూతురిని దృష్టిలో పెట్టుకుని తండ్రి(పట్టాభి) అన్న మాటే ఈ కథ గమ్యాన్ని నిర్ణయించిందనొచ్చు. ఒక్కో కథలో ఒక్కో మాట వెంటాడినట్లు ఈ కథలో ఇది వెంటాడే మాట. ఈ కథ గుర్తుకొచ్చినపుడల్లా ఈ మాట వినబడుతూనే ఉంది.

**- రవి ప్రకాష్,** తెనాలి

## సామాన్యుని సాహసం

‘నదీ ప్రయాణికుడు’గా అండెర్సన్ అనుభవాలు అద్భుతం. సృజనాత్మక రచనలు, శ్రావ్యమైన కంఠం ఆయనకు వరాలు. పాఠశాల మెట్లు కూడా ఎక్కని సామాన్యుడు ప్రపంచ యాత్రికుడు కావడం ఆశ్చర్యం కలిగిస్తుంది. ఆ విధంగా అది సాహసయాత్రే. అంతటి యాత్రకు ఆర్థికంగా తోడ్పడిన వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపవలసిందే.

**- ఆరుకొండ జయశంకర్,** ఇ మెయిల్

•••

ఐదు మహానదులను చుట్టేసిన అండెర్సన్, రష్యా, చైనా, ఆస్ట్రేలియాలలో నదులను కూడా ఈదేసి (అంతటి ‘అమెజాన్’ను ఈదినపుడు ఇవాక లెక్కా) రికార్డు సాధించాలని కోరుకుంటున్నాము.

**- నగేష్, శ్యాం, వరుణ్,** హైదరాబాద్

## శీర్షికలు బాగున్నాయి

‘తాతయ్యకు జేజేలు’ ఉదయగిరి దుర్గం కథలో కథనం గొప్పగా ఉంది. పెద్దలకు ఇవ్వవలసిన గౌరవం ఎంత ముఖ్యమో ఈ కథ చెప్పింది.



‘కొసమెరుపు’లో ‘అట్టహాసం’ ఆహా అన్నట్లుగా ఉంది. ‘అస్తిత్వము’, ‘నిరంతరం’ కవితలు చక్కగా ఉన్నాయి.

**- పాపారావు పెండికట్ల,** ఇ మెయిల్

## తలవంచని వీరుడు

‘ఆదివాసుల ఆత్మబంధువు’ స్మృతి వ్యాసం కొమురం భీం పోరాటపటిమను, త్యాగనిరతిని కళ్లముందుంచింది. ఇటీవల కాలంలో వచ్చిన అటవీ హక్కుల చట్టం అలాంటి వీరుల కృషి ఫలితమే. చట్టాలయితే వచ్చాయికానీ, వాటి అమలులో ప్రభుత్వ నిర్లక్ష్యం చెప్పనలవి కానిది. ఆదివాసుల నివాస ప్రాంతాల్లో విద్య, వైద్యం, విద్యుత్, మంచినీరు, సాగునీరు, రవాణా సౌకర్యాలు... మెరుగుపడినపుడే ఇలాంటి రచనలకు సార్థకత చేకూరుతుంది.

**- సుగుణ,** ఆదిలాబాద్

## అదిరేటి ‘నందా’



ఈసారి ‘సెలబ్రిటీ’ ద్వారా ప్రసిద్ధ ఫ్యాషన్ డిజైనర్ ఆకాంక్ష నందా కెరీర్ విశేషాలు తెలిసాయి. ఇప్పటికే ఫ్యాషన్ ప్రపంచాన్ని ఏలుతున్న మనీష్ అరోరా, గౌరవ్ గుప్తా, నమ్రత జోషిపురా, జాసన్, అన్నా... ఆమె క్లాస్‌మేట్స్, సీనియర్స్ అయివుండడం ఆశ్చర్యమే. సినిమా తారో, అందాల సుందరో కాకపోయినా కేవలం డ్రెస్సింగ్ ద్వారా సెలబ్రిటీలకు సెలబ్రిటీ అయిపోవడం మరింత ఆశ్చర్యమే... ఆకాంక్షా! హ్యాట్సాఫ్.

**- రఘునందన్, స్రవంతి,** సికింద్రాబాద్

## అవేర్ ఆఫ్ దిస్ డాగ్

‘కుక్కకూ ఓ లెక్కుంది’. ఎవరితో పెట్టుకున్నా సరే ఇలాంటి కుక్కతో పెట్టుకోకండి బాసూ. అది సామాన్యమైనదా. దాని బాసు హైకోర్టు లాయర్ అని తెలియకపోతే ఎట్లా. ఇది చాటేందుకే ‘శ్రీచమన్ బ్లాగోతం’ చదవాలి. భద్రం బీ కేర్‌ఫుల్ బ్రదరూ, ఆ కుక్క బారిన పడకు గురూ.

**- కర్నాల సతీష్,** నిజామాబాద్

# ఎసిడిటీ, గ్యాస్ట్రైటిస్, అల్సర్ సమస్యలు దూరం

ఎసిడిటీ, గ్యాస్ట్రైటిస్, అల్సర్... ఈ మధ్యకాలంలో ఎవరినీ కదిలించినా ఇందులో ఏదో ఒక సమస్య ఉందనే చెప్తారు. జీవనశైలిలో మార్పులు, ఆహారపు అలవాట్లు ఈ సమస్యలను తెచ్చిపెడుతున్నాయి. అయితే హోమియోచికిత్స ద్వారా జీర్ణసమస్యలకు చెక్ పెట్టవచ్చని అంటున్నారు హోమియో వైద్య నిపుణులు డాక్టర్ రవికిరణ్.

డాక్టర్ రవికిరణ్ (ఎం.డి., హోమియో)
గోల్డ్‌మెడల్ ఫర్ ఎక్సలెన్సీ ఇన్ మెడిసిన్
మాస్టర్స్ హోమియోపతి
అమీర్‌పేట్, కూకట్‌పల్లి, దిల్‌సుఖ్‌నగర్
హైదరాబాద్, విజయవాడ, కరీంనగర్
ఫోన్ : 7842 106 106
9032 106 106



## ఎసిడిటీ, గ్యాస్ట్రైటిస్

జీవనశైలిలో మార్పులు అంటే సమయానికి భోజనం చేయకపోవడం, మసాలా, వేపుళ్ళు ఎక్కువగా తీసుకోవడం, మాంసాహారం అధికంగా తినడం, మానసిక ఒత్తిడి, నిద్రలేమి వంటివి గ్యాస్ట్రైటిస్ సమస్యకు కారణమవుతాయి. ఆల్కహాల్ సేవించడం, గుట్కా తినడం కూడా కారణమే.

**లక్షణాలు :** పుల్లటి తేన్పులు, వాంతులు, కడుపులో మంట, కడుపు ఉబ్బరం వంటి లక్షణాలుంటాయి. కొద్దిగా ఆహారం తీసుకున్నప్పటికీ పొట్ట నిండినట్లుగా అనిపించడం, ఆకలి లేకపోవడం, కారణం లేకుండానే బరువు తగ్గిపో తుండటం వంటి లక్షణాలు ఉంటాయి. నాభి పైభాగంలో నొప్పి ఉంటుంది.

**చికిత్స :** రోగి లక్షణాలు, శారీరకపరిస్థితిని పరిశీలించి మందులు ఇవ్వాల్సి ఉంటుంది. చికిత్స తీసుకోవడంతో పాటు జీవనశైలిలో మార్పులు చేసుకున్నట్లయితే మంచి ఫలితం ఉంటుంది. వేళకు భోజనం చేయడం, కారం, ఉప్పు, నూనె తగ్గించడం చేయాలి.

## అల్సర్స్(గ్యాస్ట్రిక్, పెప్టిక్)

మ్యూకస్ మెంబ్రేన్ యందు పుండులాగా కావడాన్ని అల్సర్ అంటారు. అల్సర్ ఏ భాగంలో అయితే ఆ పేరుతో పిలుస్తారు. ఆహారవాహికలో ఉన్నట్లయితే ఒసియోఫేగల్ అల్సర్, జీర్ణకోశంలో ఉన్నట్లయితే గ్యాస్ట్రిక్ అల్సర్, చిన్న పేగు మొదటి భాగంలో ఉన్నట్లయితే డ్యుయోడినల్ అల్సర్ అని పిలుస్తారు.

**లక్షణాలు :** కడుపులో నొప్పి, తినేముందు లేదా తిన్న తరువాత కడుపులో నొప్పి, కడుపు ఉబ్బరంగా ఉండటం, పుల్లటి తేన్పులు, తలతిరగడం, వాంతులు వంటి లక్షణాలు ఉంటాయి. వ్యాధి ముదిరినపుడు రక్తంతో కూడిన వాంతులు, భరించలేని కడుపునొప్పి, బరువు తగ్గిపోవడం జరుగుతుంది.

**చికిత్స :** అల్సర్‌ను సమూలంగా తొలగించే మందులు హోమియోలో ఉన్నాయి. ఆహారపు అలవాట్లు మార్చుకొని క్రమం తప్పకుండా మందులు వాడినట్లయితే శాశ్వత పరిష్కారం లభిస్తుంది.

## అమీబిక్ డీసెంట్రి

కలుషిత నీరు తాగడం, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోకపోవడం, కలుషిత ఆహారం వల్ల అమీబియాసిస్ వస్తుంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో నివసించే వారిలో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తుంది.

**లక్షణాలు :** కడుపులోనొప్పి, పదేపదే విరేచానలకు వెళ్లడం, జిగురు, రక్తంతో కూడిన మలం, నీరసం, కాళ్లు, చేతులు లాగడం వంటి లక్షణాలు ఉంటాయి. కడుపులో ఏదో లాగుతున్నట్లుగా ఉంటుంది. మలం జిగటగా ఉండటం, రక్తం పడటం వంటి లక్షణాలు కనిపిస్తాయి.

**హోమియో చికిత్స :** జిగట విరేచనాల సమస్యకు హోమియోలో మంచి మందులు అందుబాటులో ఉన్నాయి.

# కాలేయసమస్యలకు(హెపటైటిస్ బి,సి) చెక్

**హెపటైటిస్ :** హెపటైటిస్ వైరస్ ప్రభావం ప్రధానంగా కాలేయంపై ఉంటుంది. ఈ వైరస్ మూలంగా అనేక మంది తీవ్రమైన కాలేయ వ్యాధి బారినపడి ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ వైరస్ ముఖ్యంగా రక్తం ద్వారా వ్యాపిస్తుంది. వైరస్ ఉన్న రక్తాన్ని ఎక్కించడం కారణంగా చెప్పుకోవచ్చు. తల్లి నుంచి శిశువుకు కూడా సంక్రమించే అవకాశం ఉంది. లైంగిక సంబంధాల ద్వారా కూడా వ్యాపిస్తుంది. ఆకలి లేకపోవడం, వాంతి వస్తున్నట్లుగా ఉండటం, ఒళ్లంత నొప్పులు, మూత్రం పచ్చగా రావడం జరుగుతుంది. పొట్ట నొప్పి, జాండిస్ వంటి లక్షణాలు కనిపిస్తాయి. అయితే హెపటైటిస్ బి చాలా ఆలస్యంగా బయటపడుతుంది. కొన్ని సందర్భాలలో సంవత్సరాల తర్వాత బయటపడవచ్చు. వీరిలో కామెర్ల వ్యాధి తగ్గకుండా అలాగే ఉంటుంది. వాంతులు, కొన్నిసార్లు విరేచనాలు, కడుపు ఉబ్బరంగాఉండటం, పొట్టలో నొప్పి, రక్తనాళాలు వాచిపోవడం, కిడ్నీ సమస్యలు, ప్లేట్‌లెట్స్ కౌంట్ పడిపోవడం జరుగు తుంది.

ఫ్యాటీలివర్‌లో ముఖ్యంగా రెండు రకాలుంటాయి.

**ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ :** ఆల్కహాల్ తీసుకునే వారిలో వస్తుంది.

**నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ :** స్థూలకాయుల్లో, జీవక్రియల్లో మార్పులు వచ్చినపుడు కొవ్వు కాలేయంలో చేరిపోతూ ఉంటుంది.

**కారణాలు :** ఆల్కహాల్ ఎక్కువగా తీసుకోవడం ప్రధాన కారణం. రెండవ కారణం బరువు పెరగడం, వ్యాయామం లేకపోవడం, కూర్చుని చేసే ఉద్యోగాలు, హై క్యాలరీ ఫుడ్ తీసుకోవడం, షుగర్, డయాబెటిస్ వంటివి కారణమవుతాయి. కొన్నిసార్లు సరియైన మోతాదులో ఆహారం తీసుకోకపోవడం, మాల్‌న్యూట్రిషన్, చాలా త్వరగా బరువు తగ్గడం వంటివి కారణమవుతాయి. హెచ్ఐవి, హెపటైటిస్ సి, యాంటీవైరల్ థెరపీలు,ఆటో ఇమ్యూన్ డిజార్డర్‌ల వల్ల కూడా సమస్య వస్తుంది.

**లక్షణాలు :** అజీర్తి, గ్యాస్ ఎక్కువగా ఉత్పత్తి కావడం, పొట్ట ఉబ్బరంగా అనిపించడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. అడ్వాన్స్ స్టేజ్‌కు వెళ్లినట్లయితే అలసట, నిస్సత్తువగా ఉండటం, ఆకలి మందగించడం, బరువు కోల్పోవడం, వికారం, వాంతులు, ఏకాగ్రత లోపించడం, కుడివైపు పొట్టలో నొప్పి, కాలేయం వాపు వంటి లక్షణాలుంటాయి. మెడపైన, చంకల ప్రాంతంలో నల్లగా మారడం, కారణం లేకుండా నల్లగా మారడం, కలర్ తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఆల్కహాల్ ఎక్కువగా తాగే వారిలో పొట్ట ఉబ్బిపోవడం, నీరు చేరిపోవడం, కాళ్లు వాచిపోవడం, జాండిస్ వంటి లక్షణాలు కనిపిస్తాయి..

**హోమియో చికిత్స :** హెపటైటిస్ వైరస్‌ను సమర్థవంతంగా అడ్డుకునే చికిత్స హోమియోలో అందుబాటులో ఉంది. వైరల్‌లోడ్‌ను పూర్తిగా తగ్గించడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవనం గడిపే అవకాశం దక్కుతుంది. ఫ్యాటీ లివర్ జీవప్రక్రియకు సంబంధించిన లోపం వల్ల ఏర్పడుతుంది. కాబట్టి జీవప్రక్రియలను దారిలో పెట్టగలిగితే వ్యాధి నుంచి సులభంగా బయటపడవచ్చు. జీవప్రక్రియలను గాడిలో పెట్టడానికి హోమియో మందులు అద్భుతంగా పనిచేస్తాయి. కాలేయంలో పేరుకుపోయిన కొవ్వు నిలువలను తిరిగి గ్లూకోజ్‌గా మార్చి బయటకు పంపించడం హోమియోతో మాత్రమే సాధ్యమవుతుంది.






పేరడీ

('స్వయంవరం' చిత్రంలోని 'గాలివానలో వాననీటిలో పడవ ప్రయాణం' పాటకి)

తెలుగునేలలో బడుగుజీవిగా బతుకు ప్రయాణం
భారమేమిటో, మోక్షమెప్పుడో తెలియదు పాపం
తెలియదు పాపం ... ఓ ...
/తెలుగు/

ఇవి కూరగాయలని తెలుసు
ఇది రైసు బ్యాగనీ తెలుసు
అవి పప్పు దినుసులని తెలుసు
ఇక ధరలు తగ్గవనీ తెలుసు!
రోజు రోజుకీ మిడిల్ క్లాసుకి
చిల్లు తప్పదని తెలుసు
అయినా ... బతుకు ప్రయాణం



జీతమొచ్చినా అప్పుతెచ్చినా చాలదు పాపం ..
మిగలదు పాపం ... ఓ ...
/తెలుగు/

అది గ్యాసు బండనీ తెలుసు
ఇది హౌసు రెంటనీ తెలుసు
పాలు (రేటు) పొంగునని తెలుసు
పవరు (బిల్లు) పేలునని తెలుసు
జబ్బు ఖర్చులు, స్కూలు ఫీజులు
మోత మోగునని తెలుసు
అయినా బతుకు ప్రయాణం
'చిట్స్' వేసినా, 'థెఫ్ట్' చేసినా
బతుకు బెత్తడె పాపం ... ఓ ...
/తెలుగు/

**- ఆనంద్ కాళిదాస్, 76749 86466.**

---

## క్యా డైలాగ్ హై



"మనం ప్రేమించే అమ్మాయి మనల్ని కాదని వేరే అతన్ని ప్రేమిస్తున్నదంటే, అతడు మనకంటె దేంట్లో బెటరో తెలుసుకోవాలని ప్రతి మగాడికీ ఉంటుంది".
('భయ్యా' చిత్రంలో 'విశాల్')

పంపినవారు:
**మిమిక్రీ యాకన్న,**
నర్సింహులపేట, వరంగల్.

## ఫటాఫట్

**అంకితం ఎందుకిస్తారు?**
- ఒక్కరైనా పూర్తిగా చదువుతారని!

**ఆయుధ పూజలెందుకు?**
- తుప్పు పట్టకుండా ఉండేందుకు!

**కాలేజీల్లో ఎన్నికలు?**
- రాజకీయాలకు బాలశిక్షలు!

**తారలు దిగివస్తే?**
- రాజకీయాల్లో పడిపోతారు!

**- వి. వెంకటేశ్వర్లు నాయక్,** గుత్తికొండ.

సెలబ్రిటీ

## అధూన అక్తర్



ముఖం అందంగా కనిపించాలంటే, హెయిర్‌కట్ స్టయిలిష్‌గా ఉండాల్సిందే అనేది ఆమె అభిప్రాయం. అందుకే మిగతా ఆడపిల్లల్లా కాకుండా ఆమె అడుగులు చిన్నప్పుడే సెలూన్ వైపు పడ్డాయి. ఒకవైపు చదువుకుంటూనే, మరోవైపు వీకెండ్స్‌లో సెలూన్‌లో పనికి కుదిరింది. రెండేళ్లు అనుభవం సంపాదించిన తర్వాత హైస్కూలులో చదువుకు ఫుల్‌స్టాప్ పెట్టి, హెయిర్‌కట్‌లో ప్రావీణ్యం సంపాదించేందుకు ఇంగ్లాండ్‌కు వెళ్లింది. సీన్ కట్ చేస్తే... ప్రస్తుతం మన దేశంలో సెలబ్రిటీ స్టయిలిస్ట్‌గా మారింది అధూన అక్తర్. 'దిల్ చాహ్‌తా హై'లో అమీర్‌ఖాన్‌ను, 'లక్ష్య'లో ప్రీతిజింతాను చూస్తే చాలు స్టయిలిస్ట్‌గా అధూన పనితనం ఏమిటో ఎవరికైనా ఇట్టే అర్థమవుతుంది. ఇంతకీ ఈ అధూన ఎవరనుకుంటున్నారు? ప్రముఖ నటుడు, దర్శకుడు ఫరాన్ అక్తర్ సహచరి.

# సెలబ్రిటీ హెయిర్ స్టయిలిస్ట్!

బెంగాలీ తండ్రి, బ్రిటిష్ తల్లి... ఇండియాలో బెంగాలీ సాంప్రదాయంలో పెరుగుతున్న అధూనకు చిన్నతనంలోనే పెద్ద షాక్. ఆమె 12 ఏళ్ల వయసులోనే తండ్రి డాక్టర్ అషీష్ బబానీ మరణించాడు. దాంతో కూతురు, కొడుకు (ఓష్)ను పెంచేందుకు దేశం కాని దేశంలో ఆమె తల్లి అన్నే చాలా కష్టపడాల్సి వచ్చింది. "నా తండ్రి సాంప్రదాయాలకు అత్యంత విలువనిచ్చే మనిషి. అందుకే నా తల్లి దేశం వదిలి వెళ్లేందుకు ఇష్టపడలేదు" అని అధూన అంటోంది.

కుటుంబాన్ని కష్టాల నుంచి బయటపడేసేందుకు 12 ఏళ్ల వయసులోనే ఇంటికి దగ్గర్లోని సెలూన్‌లో పనికి కుదిరింది. రెయిన్‌ఫోర్డ్ హైస్కూల్లో చదువుకుంటూనే వీకెండ్స్‌లో అధూన సెలూన్‌లో పనిచేసేది. కొన్నాళ్లకు జుట్టుతో ఎన్ని గమ్మత్తులు చేయొచ్చో ఆమెకు అర్థమైంది. "స్టయిలిష్ లుక్‌తో కనిపించాలనే కోరికతో కస్టమర్లు తమ జుట్టును నా చేతికి ఇచ్చారంటే నా మీద వారికి ఎంత నమ్మకం ఉండాలి. ఆ భావనే హెయిర్‌డ్రెస్సింగ్ పట్ల నాకు ఆసక్తి పెరగడానికి కారణమయ్యింది" అంటున్న అధూన 16 ఏళ్లకే హైస్కూలు చదువుకు గుడ్‌బై చెప్పేసి ఇంగ్లాండ్‌కు పయనమయ్యింది. అక్కడ ఆమె వర్తింగ్టన్ సెలూన్‌లో అప్రెంటిస్‌గా చేరింది. మొదట్లో అధూనను కేవలం షాంపూయింగ్ చేయడానికి, సిబ్బందికి, కస్టమర్లకు టీలు ఇవ్వడానికి పరిమితం చేశారు. అయితే ఆమెలోని పట్టుదలను గమనించిన టోనీ కానెల్ అనే స్టయిలింగ్ గురువు హెయిర్‌కట్‌కు సంబంధించి అనేక టిప్స్ ఇచ్చేవాడు. ఆయన శిష్యరికంలో అధూన రాటుదేలింది. మరుసటి యేడాది ఇంగ్లాండ్‌లో జరిగిన 'అండర్ 21 నేషనల్ జూనియర్ హెయిర్ స్టయిలింగ్ చాంపియన్‌షిప్' టైటిల్ గెలుచుకుని తన సత్తా చాటుకుంది.



హెయిర్ స్టయిల్ చేస్తూ ...



భర్త ఫరాన్ అక్తర్‌తో ...

ఆ తర్వాత మరో నాలుగేళ్ల పాటు టోనీ నేతృత్వంలోనే పని చేసి, 1994 లో ముంబాయిలోని ప్రసిద్ధ ఒబెరాయ్ హోటల్‌లో గెస్ట్ స్టయిలిస్ట్‌గా చేరింది. అక్కడే ఆమెకు ఫోటోగ్రాఫర్ రఫీక్ సయ్యద్ పరిచయమయ్యాడు. "రఫీక్ పలు మ్యాగజైన్ కవర్‌పేజీలకు ఫోటోగ్రాఫర్‌గా పనిచేసేవాడు. ఫోటో షూట్‌లకు నన్ను హెయిర్ స్టయిలిస్ట్‌గా తీసుకునేవాడు. నా వర్క్ అందరికీ పరిచయం కావడానికి అదొక చక్కని వేదిక అయ్యింది" అంటున్న అధూన 1998లో తన సోదరుడు ఓష్‌తో కలిసి ముంబాయిలోని వర్లీ ప్రాంతంలో సెలూన్ ప్రారంభించింది. 2001లో ఫరాన్ అక్తర్ దర్శకుడిగా మారి చేసిన తొలి ప్రయత్నం 'దిల్ చాహ్‌తా హై'లో ముగ్గురు హీరోలను డిఫరెంట్‌గా చూపించే బాధ్యతను అధూన బృందానికి అప్పగించాడు. ఆ సినిమా తర్వాత ఇక అమె వెనుదిరిగి చూడలేదు. లక్ష్య, లగాన్, రంగ్ దే బసంతి, డాన్, రాక్ ఆన్, భాగ్ మిల్కా భాగ్ సినిమాలకు ఆమె హెయిర్ స్టయిలిస్ట్‌గా పనిచేసింది. 'దిల్ చాహ్‌తా హై' తర్వాత ఫరాన్ అక్తర్‌తో ఏర్పడిన పరిచయం ఆమెను అధూన అక్తర్‌గా మార్చింది. ఆమె ప్రస్తుతం 'బీబ్లంట్' అనే చెయిన్ సెలూన్లను విజయవంతంగా నిర్వహిస్తోంది. హార్స్ రైడింగ్‌ను అమితంగా ఇష్టపడే ఈ సెలబ్రిటీ హెయిర్ స్టయిలిస్ట్‌కు శక్య, అకిర అనే ఇద్దరు కూతుళ్లున్నారు.

స్ఫూర్తి

## ఆ కుర్రాడి ధ్యేయం

# 'అన్‌క్యాన్సర్ ఇండియా'

unCancer India

**'లివ్‌స్ట్రాంగ్ ఫౌండేషన్'... క్యాన్సర్‌పై పోరాడి, అవగాహన కల్పించే ప్రపంచస్థాయి సంస్థ. క్యాన్సర్‌ను పారద్రోలడానికి, క్యాన్సర్ బాధితులకు ఆపన్నహస్తం అందించడానికి ఆ సంస్థ 'బిగ్ సి' అనే పోటీ పెట్టి, అత్యుత్తమ సలహాలు, సూచనలను అందించమని కోరింది. ఈ పోటీలో అతిరథ మహారథులు, గొప్ప గొప్ప క్యాన్సర్ సంస్థలు ఎన్నో పాల్గొన్నాయి. ప్రపంచవ్యాప్తంగా 31 దేశాల నుంచి వచ్చిన 752 ఎంట్రీల్లో అనేక వడపోతల అనంతరం ఫైనల్ లిస్టులో 5 సంస్థలు మాత్రమే మిగిలాయి. వాటిలో మన దేశానికి చెందిన 'అన్‌క్యాన్సర్ ఇండియా' (UnCancer india) కు చోటు దక్కింది. దాని వ్యవస్థాపకుల్లో ఒకరైన సుశాంత్ కోడెల మన తెలుగువాడే. 26 ఏళ్ల ఈ ఓరుగల్లు కుర్రాడు కూడా ఒకప్పుడు క్యాన్సర్ బాధితుడే. కానీ ధైర్యంగా క్యాన్సర్‌ను జయించాడు. అతడి ఆలోచనలో నుంచి పుట్టిన 'అన్‌క్యాన్సర్ ఇండియా' టాప్ 5 లిస్టులో చోటు దక్కించుకున్న వైనం ఆద్యంతం ఆసక్తికరం. ఆ విశేషాలే ఈ వారం ప్రత్యేకం...**

ఇంజనీరింగ్ చదివిన సుశాంత్ కూడా అందరు కుర్రాళ్లలాగే భవిష్యత్తుపై కలలు కన్నాడు. ఉన్నత చదువుల కోసం 2011లో ముంబాయికి వెళ్లాడు. అక్కడి ప్రసిద్ధ 'టాటా ఇనిస్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్' (టిస్) సంస్థలో సోషల్ సైన్సెస్‌లో పీజీ చేయాలనుకున్నాడు. కానీ కాలేజీలో చేరిన మూడు నెలలకే అనారోగ్యం బారినపడి ఇంటికి తిరిగొచ్చాడు. కుటుంబానికి దూరంగా ఉంటున్నాడు కాబట్టి అక్కడి తిండి పడలేదేమో అనుకున్నారు అతడి తల్లిదండ్రులు మొదట్లో. అయినా మెడికల్ టెస్టులు చేయించారు. ఆ రిపోర్టులు చూసిన డాక్టర్ ఆటంబాంబులాంటి వార్త చెప్పాడు. సుశాంత్ 'అడ్రినల్ కార్టికల్ కార్సినోమా' (స్టేజ్ 2) వ్యాధితో బాధపడుతున్నాడన్నారు. అంటే... అదొక క్యాన్సర్. ఆ వార్త వినగానే వారి మెదడు మొద్దుబారింది. యేడాది కూడా బతకడేమో అనుకున్నారు. పోస్టల్ డిపార్ట్‌మెంట్‌లో రిటైరైన అతడి తండ్రి (కోడెల అశోక్‌కుమార్) బాధ వర్ణనాతీతం. ముగ్గురు కొడుకుల్లో చివరివాడైన సుశాంత్‌కు అంత చిన్న వయసులోనే క్యాన్సర్ సోకడం కుటుంబసభ్యులు జీర్ణించుకోలేకపోయారు. "మేము ధైర్యం చెప్పాల్సిన కొడుకే మాకు ధైర్యం చెప్పాడు. చాలా హాస్పిటల్స్ తిరిగిన తర్వాత ముంబాయిలోని 'టాటా మెమోరియల్ హాస్పిటల్'లో చేర్పించాం. అదృష్టం కొద్దీ మావాడు టాటా వారి సంస్థలోనే చదువుతున్నాడు కాబట్టి... వారి సపోర్టు దొరికింది. యేడాది తిరిగేసరికి క్యాన్సర్ నుంచి బయటపడ్డాడు. వాడి ఆత్మవిశ్వాసం, మొక్కవోని ధైర్యమే వాడిని బతికించిందని చెప్పాలి" అని సుశాంత్ తండ్రి అశోక్‌కుమార్ చెప్పారు.

### అనుభవం నుంచి పుట్టిన ఆలోచన...

క్యాన్సర్ తో పోరాడుతున్న సమయంలోనే సుశాంత్ ఆ మహమ్మారికి సంబంధించిన అనేక విషయాల్లో అవగాహన



చిరాగ్ పటేల్‌తో సుశాంత్ (కుడి వైపు వ్యక్తి)



లాన్స్ ఆర్మ్‌స్ట్రాంగ్

పెంచుకున్నాడు. ‘టిస్’ సహకారంతో ‘అన్‌క్యాన్సర్ ఇండియా’ అనే ఆర్గనైజేషన్‌ను గత యేడాది ప్రారంభించాడు. అప్పుడే తనలాగే క్యాన్సర్ నుంచి బయటపడ్డ చిరాగ్ కుమార్ పటేల్ (29) అతడికి పరిచయమయ్యాడు. “హెల్త్ సెక్టార్‌లో మా ఇద్దరికీ అనుభవం లేదు. అయితే క్యాన్సర్ చికిత్స కోసం ఆసుపత్రులకు వచ్చే బాధితులతో మాట్లాడిన తర్వాత మాకు ఏం చేయాలనే దాని మీద అవగాహన వచ్చింది. మన దేశంలో క్యాన్సర్ మీద అవగాహన చాలా తక్కువగా ఉంది. క్యాన్సర్ బారిన పడ్డామనే విషయాన్ని చాలా మంది లాస్ట్ స్టేజీలోనే తెలుసుకుంటున్నారు. ఇండియాలో యేడాదికి పది లక్షల మంది చొప్పున వివిధ క్యాన్సర్ల బారిన పడుతున్నట్లు తేలింది. అవగాహన లేకనే వారిలో సుమారు 70 శాతం మంది మృత్యువాతన పడుతున్నారు. అందుకే ‘అన్‌క్యాన్సర్ ఇండియా’ ద్వారా మా లాంటి క్యాన్సర్ సర్వైవర్స్‌ను ఒక్క చోటికి తేవడమేగాక, క్యాన్సర్ బాధితుల ఇబ్బందులను గుర్తించి, వారికి అవగాహనతో పాటు, అన్ని అంశాల్లో వారికి చేదోడు వాదోడుగా ఉండాలనే లక్ష్యంతో ఉన్నాం” అని సుశాంత్ అన్నారు.

**యేడాదిపాటు కష్టపడి తయారుచేసిన పైలెట్ ప్రాజెక్టును తీసుకుని సుశాంత్ ఇప్పటికే అమెరికాలోని ఆస్టిన్ నగరంలో ఉన్న ‘లివ్‌స్ట్రాంగ్ ఫౌండేషన్’కు వెళ్లాడు. అక్కడ అతడు విజేతగా నిలుస్తాడా? లేదా? అనేది ఆసక్తికరమైన అంశమే అయినప్పటికీ అదే సుశాంత్ లక్ష్యం మాత్రం కాదు.**

## అంతర్జాతీయ గుర్తింపు...

ప్రపంచవ్యాప్తంగా క్యాన్సర్ నిర్మూలనతో పాటు దానిపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని అమెరికాలోని ‘లివ్‌స్ట్రాంగ్ ఫౌండేషన్’ గత పదిహేనేళ్లుగా చేస్తోంది. క్యాన్సర్ నుంచి బయటపడి ఆ తర్వాత కూడా మొక్కవోని విశ్వాసంతో ఎన్నో పతకాలు సాధించిన ప్రసిద్ధ రోడ్ రేసింగ్ సైక్లిస్ట్ లాన్స్ ఆర్మ్‌స్ట్రాంగ్ తన పేరిట ఈ స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేశాడు. తొలుత దీన్ని ఆయన పేరిటే పిలిచేవారు. ఆ తర్వాత ‘లివ్‌స్ట్రాంగ్ ఫౌండేషన్’గా మారింది. ఈ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ‘బిగ్ సీ’ పోటీలకు (మొత్తం 1 లక్ష 40 వేల డాలర్ల ప్రైజ్ మనీ) ప్రపంచవ్యాప్తంగా 31 దేశాల నుంచి 752 ఎంట్రీలు వచ్చాయి. వీటిలో నుంచి విడతల వారీగా వడపోసి 168 ఎంట్రీలను షార్ట్‌లిస్ట్ చేశారు. ఆ తర్వాత ఆయా సంస్థలు క్యాన్సర్ నిర్మూలన కోసం ఏం చేయనున్నారో, క్యాన్సర్ బాధితులకు ఏ విధంగా చేయూతను అందిస్తాయో తెలుసుకునేందుకు మెయిల్స్ ద్వారా, ఫోన్ ద్వారా అనేక ప్రశ్నలను సంధించారు. అందులో నుంచి 20 ఎంట్రీలకు స్థానం దొరికింది. చిట్టచివరికి వాటిలో నుంచి సెప్టెంబర్ 29న ఐదుగురు ఫైనలిస్టులను ప్రకటించారు. వారి గురించి ‘ఫోర్బ్స్’తో పాటు ప్రసిద్ధ అమెరికన్ పత్రికలన్నీ ప్రకటించాయి. వీటిలో రెస్ట్ వైజ్, టీవిడో బయో డివైసెస్, డెసిసివ్ హెల్త్ ట్రీట్‌మెంట్ ఎక్స్‌ప్లోరర్, అదేర్ టెక్‌లతో పాటు ‘అన్‌క్యాన్సర్ ఇండియా’కు కూడా చోటు దక్కింది. “ మిగతా నాలుగు అమెరికా వంటి అభివృద్ధి చెందిన దేశాలకు చెందిన సంస్థలు. వాటి ఆలోచనలు, ప్రణాళికలన్నీ కూడా టెక్నాలజీ బేస్డ్‌గా (ఆప్స్, 3డి బయో ప్రింటింగ్, ఆన్‌లైన్ సపోర్ట్, స్మార్ట్‌పిల్ బాటిల్)ఉన్నాయి. మేము మాత్రం ప్రాథమిక దశలో క్యాన్సర్ బాధితులకు సహాయకారిగా ఎలా ఉండొచ్చు.. వారికి రిసోర్సెస్ ఎలా అందించవచ్చు, ఎమోషనల్, ప్రాక్టికల్ సపోర్టు ఎలా ఇవ్వొచ్చు అనే అంశాలను మా ప్రాజెక్టులో ప్రస్తావించాం. పైగా ఆసియా నుంచి ఎంపికైన ఒకే ఒక్క సంస్థ మాది కావడం గర్వంగా ఉంది” అని సుశాంత్ సంతోషాన్ని వ్యక్తం చేశారు.






‘లివ్‌స్ట్రాంగ్’ బ్యాండ్

యేడాదిపాటు కష్టపడి తయారుచేసిన పైలెట్ ప్రాజెక్టును తీసుకుని సుశాంత్ ఇప్పటికే అమెరికాలోని ఆస్టిన్ నగరంలో ఉన్న ‘లివ్‌స్ట్రాంగ్ ఫౌండేషన్’కు (అక్టోబర్ 14 నుంచి 18 దాకా ఫైనల్ పోటీలు జరుగుతాయి) వెళ్లాడు. అక్కడ అతడు విజేతగా నిలుస్తాడా? లేదా? అనేది ఆసక్తికరమైన అంశమే అయినప్పటికీ అదే సుశాంత్ లక్ష్యం మాత్రం కాదు. “నాకు క్యాన్సర్ ఉందని తెలియగానే ఎవరి దగ్గరికి వెళ్లాలి? ఎలాంటి చికిత్స తీసుకోవాలి? ఎంత ఖర్చవుతుంది? మరణం తప్ప బతికే ఛాన్సే లేదా? వంటి అనేక ప్రశ్నలు నన్ను ఉక్కిరిబిక్కిరి చేశాయి. అవేగాక ఇంకా అనేక ప్రశ్నలకు సమాధానాలు తెలియక ఇబ్బంది పడ్డాను. ఎక్కడ ఏయే సబ్సిడీలున్నాయి? ఆర్థిక సాయం ఎక్కడ దొరుకుతుంది? ఏయే మార్గాలున్నాయి? వంటి అనేక విషయాల తెలియకపోవడం వల్ల చాలామంది భయంతో, నిరాశా నిస్పృహలతో మరణిస్తున్నారు. వారికి సరైన సమయంలో, సరైన మార్గాలు చూపడమేగాక అలాంటి వారికి ముఖ్యంగా మానసిక ధైర్యాన్ని, స్థైర్యాన్ని అందించేందుకు ఒక వేదికగా ఈ సంస్థను తయారుచేసేందుకు ప్రయత్నిస్తున్నాం. ఆ క్రమంలో ‘బిగ్ సీ’ గుర్తింపు మాకు కొండంత బలాన్ని అందించింది” అని సుశాంత్ అంటున్నారు. ప్రస్తుతం ప్రణాళికల రూపంలోనే ఉన్న ఈ క్యాన్సర్ విజేతల ఆలోచన కార్యరూపం దాల్చితే ‘అన్‌క్యాన్సర్ ఇండియా’ క్యాన్సర్ బాధితులందరికీ ఒక వరమవుతుంది.

- సి.ఎస్.

https://twitter.com/uncancerindia
https://www.facebook.com/unCancerIndia1

విభిన్నం

**బట్టలుతికే పని కూడా క్రమంగా కార్పొరేట్ రంగంలోకి తరలి వెళుతోంది. ఇల్లు, ధోబీఘాట్, లాండ్రీ, డ్రైక్లీనింగ్ షాపులను దాటుకుని మాసిన బట్టలు ఇప్పుడు 'ఐరన్‌వాలా', 'లాండ్రీ ప్రాజెక్టు' లాంటి కంపెనీల వద్దకు చేరి తమ మురికిని వదల గొట్టుకోనున్నాయి. ఈ పనికి భవిష్యత్‌లో ఎంత పెద్ద మార్కెట్ ఉందో తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు.**

# కార్పొరేట్ ధోబీఘాట్‌లు

దేశంలో పదేళ్ల క్రితం సెలూన్ పరిశ్రమ ఎలా ఉండేదో ఇప్పుడు ధోబీ పరిశ్రమ ఆ స్థితిలో ఉంది. ఇవాళ మన దేశంలో టోనీ & గై, జావెద్ హబీబ్ లాంటి సెలూన్ దిగ్గజాలు లేని నగరాలు లేవు. ఇదే పంథాలో ధోబీ పరిశ్రమ కూడా పయనిస్తోంది. ఇప్పుడిప్పుడే వ్యాపార రంగంలోకి అడుగుపెడుతున్న స్టార్టప్‌లు అవ్యవస్థీకృత ధోబీ మార్కెట్‌ను వ్యవస్థీకృత రంగంగా మార్చేందుకు ప్రయత్నిస్తున్నాయి. కొన్ని కంపెనీలు ఉద్యోగులకు ఫుడ్ కూపన్ల కింద సొడెక్సో పాస్‌లు ఇస్తున్నట్లు, రేపు వాషింగ్ కూపన్ కార్డులు ఇస్తాయేమో అనిపిస్తోంది.



## 2 లక్షల కోట్ల రూపాయల మార్కెట్



భారతదేశంలో వ్యవస్థీకృత లాండ్రీ మార్కెట్ విలువ 5 వేల కోట్ల రూపాయలు కాగా, అవ్యవస్థీకృత మార్కెట్ విలువ 2 లక్షల కోట్ల రూపాయలని కన్సల్టెన్సీ సంస్థ కెపిఎంజి వెల్లడించింది. లాండ్రీ పరిశ్రమలోని నైపుణ్యం లేని (అన్ స్కిల్డ్) కార్మికులందరినీ ప్రధాన వ్యాపార స్రవంతిలోకి తెచ్చే లక్ష్యంతో 'ఐరన్ వాలా', 'లాండ్రీ ప్రాజెక్టు' పేర్లతో స్టార్టప్‌లు ప్రారంభమయ్యాయి. 'లాండ్రీ ప్రాజెక్టు' చెన్నైకి చెందిన స్టార్టప్ కాగా, 'ఐరన్‌వాలా' బెంగళూరుకి చెందిన స్టార్టప్. ఆన్‌లైన్‌లో ఆర్డరిస్తే చాలు, ఆయా కంపెనీలకు చెందిన ఉద్యోగులు వచ్చి ఉతకాల్సిన దుస్తులు తీసుకెళ్లి, శుభ్రంగా ఉతికి, ఇస్త్రీ చేసి, నీట్‌గా ప్యాక్ చేసి నాలుగు రోజుల్లో కస్టమర్ చెప్పిన అడ్రస్‌లో డెలివరీ చేస్తారు. ఇందులో 'లాండ్రీ ప్రాజెక్టు' బట్టలు ఉతికి, ఇస్త్రీ చేసే సేవలు అందిస్తుండగా, 'ఐరన్‌వాలా' కేవలం ఇస్త్రీ సేవలే అందిస్తోంది.

## నెలకు 15 వేల దాకా జీతం

అనుభవం కలిగిన ధోబీలను ఎంచుకుని ఒక్కొక్కరిపై 15 వేల రూపాయల నుంచి 20 వేల రూపాయల వరకు పెట్టుబడి పెట్టి మెషీన్లపై ఎలా పనిచేయాలో 'లాండ్రీ ప్రాజెక్టు' శిక్షణనిస్తోంది. దీనికి భిన్నంగా 'ఐరన్‌వాలా' అనుభవం కలిగిన కార్మికులను పూర్తిగా పక్కన పెట్టి, ఫ్రెషర్లను తీసుకుని వారికి శిక్షణనిస్తోంది. 'లాండ్రీ ప్రాజెక్టు'లో ధోబీలు కస్టమర్ల ఇంటి నుంచి బట్టలు తీసుకొచ్చి 'లాండ్రీ ప్రాజెక్టు' కేంద్రాల్లో అప్పగిస్తే చాలు. మెషీన్లపై ఉతికే పని వేరొక ఉద్యోగి చేస్తాడు. ఆ బట్టలు ఉతకడానికి వసూలు చేసే చార్జీలలో పది శాతం ధోబీలకు ఇస్తారు. ఒక్కో ధోబీకి నెల నెలా సుమారు 13 నుంచి 14 వేల రూపాయల ఆదాయం వస్తుంది. 'ఐరన్‌వాలా' ఒక్కో ఉద్యోగికి 13,500 రూపాయల నెలసరి ప్రారంభ వేతనం ఇస్తోంది. ఇది కాక తినడానికి, ఉండడానికి మరో 3,500 రూపాయలు ఇస్తోంది. 'లాండ్రీ ప్రాజెక్టు' ఒక్కో ధోబీకి 45 లక్షల రూపాయల వరకు బీమా కవరేజ్ కల్పిస్తోంది. జీతం కంటే ఇదే ఎక్కువ ఆకర్షణగా పనిచేసే అవకాశం ఉంది.

## బ్రాండ్ ఉంటే జాబ్‌కి ధోకా లేదు

ధోబీ పరిశ్రమకి ప్రత్యేకించి ఒక బ్రాండ్ లేకపోవడం, మార్కెటింగ్ కార్యకలాపాలకు అవకాశం లేకపోవడం, పెట్టుబడులు రాకపోవడం వల్ల పరిశ్రమ ఎదగడం లేదని 'లాండ్రీ ప్రాజెక్టు' సహ వ్యవస్థాపకులు బాలచందర్ తెలిపారు. బట్టలు ఉతికే పనికి ఒక బ్రాండంటూ ఉంటే, సామాజిక గుర్తింపు లభించడంతో పాటు జాబ్ సెక్యూరిటీ ఉంటుందని, ఇందుకోసమే తాము 'లాండ్రీ ప్రాజెక్టు' ప్రారంభించామని ఆయన చెప్పారు. అవ్యవస్థీకృతంగా ఉన్న ఇస్త్రీ మార్కెట్‌ను వ్యవస్థీకృతంచేసే ఉద్దేశంతో 'ఐరన్‌వాలా'ను ప్రారంభించినట్లు ఆ కంపెనీ వ్యవస్థాపకుడు, డైరెక్టర్ దిలీప్ పరామ్ తెలిపారు.

**- సౌజన్య కస్తూరి**

### 'లాండ్రీ ప్రాజెక్టు'కో యాప్

'లాండ్రీ ప్రాజెక్టు' తన సేవలను మరింత విస్తృతం చేసేందుకు ఒక మొబైల్ యాప్‌ను కూడా ప్రారంభించింది. దశాబ్దాల నాటి డ్రై క్లీనింగ్ పరిశ్రమను డిజిటలైజ్ చేసేందుకు వాషప్ లాండ్రీ బ్రాండ్ కింద యాప్ ప్రారంభించినట్లు తెలిపింది. దేశంలో మొట్టమొదటి లాండ్రీ యాప్ ఇదే. ఉతకాల్సిన దుస్తులు ఎక్కడికి వచ్చి తీసుకోవాలి, ఎక్కడ డెలివరీ ఇవ్వాలో చెప్తే నాలుగు రోజుల్లో తెచ్చిస్తారు. ఒక్కో ఫ్యాబ్రిక్‌కి ఒక్కో రకమైన సర్వీసు అందుబాటులో ఉంటుంది. ఇందులో ఆర్డినరీ డ్రైక్లీనింగ్, వాషింగ్, ఎక్స్‌ప్రెస్, రెగ్యులర్, స్టెయిన్ రిమూవర్స్, పాలిషింగ్ క్లాత్స్ సేవలు అందుబాటులో ఉన్నాయి.



**వెన్నునొప్పి, లైంగిక సమస్యలు వేరు వేరు అనుకుంటే, జీవితం చివరికి రెంటికి చెడ్డ రేవడే అవుతుంది. వేరు వేరు అనే ఈ భావనేదో రోగుల్లోనే అని కాదు. ఆధునిక వైద్యుల్లోనూ ఉంది. అందుకే రోగులు ఏళ్ల పర్యంతం వెన్నునొప్పి, లైంగిక సమస్యలతో సతమతం అవుతున్నారు. మూలాలు తెలియని వైద్యం ఎప్పటికైనా ముప్పేకదా! రెండు సమస్యల అసలు కారణాల్ని కనిపెట్టి, సమస్యను సమూలంగా తుడిచిపెట్టేది ఆయుర్వేదమే అంటున్నారు ఆయుర్వేద వైద్య నిపుణులు డాక్టర్ వర్ధన్.**

# వెన్నునొప్పితో లైంగిక సమస్యలా?


డాక్టర్ వర్ధన్
వర్ధన్ ఆయుర్వేద హాస్పిటల్
స్కైలేన్ థియేటర్ లేన్ బషీర్‌బాగ్, హైదరాబాద్
బ్రాంచీలు: రాజమండ్రి, కర్నూలు, విజయవాడ
ఫోన్: 84 999 999 83, 98 66666 055
www.ayursages.com




వెన్ను నొప్పి కొందరిలో, కొద్దిపాటి విశ్రాంతితోనో లేదా పెయిన్‌కిల్లర్స్‌తోనో నాలుగు వారాల్లో తగ్గిపోతుంది. దీన్నే అక్యూట్ బ్యాక్‌పెయిన్ అంటాం. కొందరిలో ఈ వెన్నునొప్పి, విశ్రాంతి, పెయిన్ కిల్లర్స్ తీసుకున్నా, నాలుగు వారాల తరువాత కూడా అలాగే కొనసాగుతుంది.పైగా రోజురోజుకు ఎక్కువవుతుంది. ఎవరిలోనైనా మూడునెలలకు పైగా ఆ నొప్పి కొనసాగితే ఆ నొప్పిని క్రానిక్ బ్యాక్‌పెయిన్ అంటాం.క్రానిక్‌గా మారిన వెన్నునొప్పి దుష్ప్రభావాలు రోగిని శారీరకంగానూ, మానసికంగానూ, చివరికి లైంగికంగానూ దెబ్బ తీస్తాయి. శారీరకంగా చూస్తే ముందు నడుమునొప్పి మొదలవుతుంది. ఒకకాలికి గానీ, రెండు కాళ్లకూ నొప్పి పాకడం, వెన్నులోనూ, కాళ్లలోనూ సూదులతో పొడిచినట్లు ఉండడం, మొద్దుబారిపోవడం, మంట, వెన్నంతా శక్తిహీనం కావడం వంటి లక్షణాలు ప్రధానంగా కనిపిస్తాయి. ఇవన్నీ దిగులూ, ఆందోళన, మనోవ్యథ, అసహనం, కోపానికి, అంతిమంగా డిప్రెషన్‌కు దారి తీస్తాయి. వీటన్నిటినీ మించి అంగస్తంభనలు తగ్గిపోవడం, శీఘ్రస్ఖలనం వంటి సమస్యలు తలెత్తుతాయి. అప్పటికీ సరియైన వైద్య చికిత్సలు అందకపోతే, ఒక దశలో నపుంసకత్వం ఆవరిస్తుంది. స్త్రీలలో అయితే, జననాంగం పొడిబారిపోవడం, రుతుక్రమ సమస్యలు మొదలవుతాయి. సమస్యను అలాగే వదిలేస్తే ఇది సంతానం లేమికి కూడా కారణమవుతుంది.

## వెన్నునొప్పి, లైంగిక సమస్యలు

శరీర వ్యవస్థలో నిజంగా వెన్ను ఒక అత్యంత సంక్లిష్టమైన నిర్మాణం, వెన్నుపూసలు, కండరాలు, నరాలు, లిగమెంట్లు, టెండాన్లు, డిస్కులు ఇవన్నీ కలగలసిన ఒక పెద్ద నెట్‌వర్క్.. అయితే ప్రమాదాల కారణంగా గానీ, శరీర భంగిమల్లోని లోపాల కారణంగా గానీ, కొందరిలో ముందు కండరాల్లో ఒక బిగుసుకుపోయే తత్వం, ఒక ఒత్తిడి మొదలవుతాయి. ఈ ఒత్తిళ్లే అంతిమంగా వెన్నునొప్పికి దారి తీస్తాయి. అయితే, కండరాల ఒత్తిడితో ముందు నాడీవ్యవస్థ మీద దుష్ప్రభావం పడుతుంది. ఫలితంగా రక్తనాళాలు బిగుసుకుపోయి, రక్తప్రసరణ తగ్గిపోతుంది. రక్తప్రసరణ తగ్గిపోయినప్పుడు నాళాల్లో శరీరంలోని వ్యర్థపదార్థాలన్నీ పేరుకుపోతాయి. ఫలితంగా ఆయా భాగాలకు ఆక్సీజన్ సరిగా అందదు. అప్పుడు సహజంగానే కటిభాగంలో ఉండే జననాంగాలకు కూడా రక్తప్రసరణ అందదు. నడుము భాగంలో పేరుకుపోయిన వ్యర్థపదార్థాలతో ఆ భాగంలో ఒక కంపరం (ఇరిటేషన్) మొదలవుతుంది. ఇది, జననాంగాలు సక్రమంగా పనిచేయలేని స్థితిని కలిగిస్తుంది. అంతిమంగా ఇది శీఘ్రస్ఖలనం, అంగస్తంభన సమస్యలతో పాటు ఒక దశలో నపుంసకత్వం రావడానికి దారి తీస్తుంది. రక్త ప్రసరణ అందకపోతే హైపోయాక్టివ్‌గా మారి, అంగస్తంభనలు రావు. వ్యర్థపదార్థాలతో నరాల్లో కంపరం మొదలైతే, హైపర్ యాక్టివ్‌గా మారి శీఘ్రస్కలనం మొదలవుతుంది. అంతిమంగా ఇవన్నీ నపుంసకత్వానికి చేరుస్తాయి.



**శరీరాన్ని శక్తివంతంగా మలిచేందుకు రసాయన చికిత్సలు ఉంటాయి. అన్నింటినీ మించి లైంగిక సమస్యలను పరిష్కరించడానికి వాజీకరణ చికిత్సలు ఉంటాయి.**

## మూలం ఒక్కటే

అలోపతి వైద్య విధానంలో వివిధ కోణాల్లోంచి వెన్ను ఆకృతినైతే చూడగలుగుతున్నారు కానీ, ఇంత వరకు వెన్నునొప్పికి గల అసలు కారణాన్ని కనుక్కోలేకపోయారు. వాతం గురించిన అవగాహన అలోపతిలో లేకపోవడమే ఇందుకు కారణం. నిజానికి అంగస్తంభన అనేది ఒక సంక్లిష్టమైన దశ. మెదడు, హార్మోన్లు, భావోద్వేగాలు, నరాలు, కండరాలు, టెండాన్లు, లిగమెంట్లు, రక్తనాళాలు ఇందులో భాగంగా ఉండడమే ఇందుకు కారణం. అటు వెన్ను వ్యవ స్థ, లైంగిక వ్యవస్థ, ఈ రెండింటిలోనూ ఇవే కీలక భూమిక వహిస్తాయి. అందుకే ఈ వ్యవస్థల్లో వచ్చే ఏ చిన్న తేడా అయినా ఈ రెండింటి మీదా దుష్ప్రభావాన్ని కలిగిస్తుంది. శీఘ్రస్ఖలనం అనేది రోజూ ఉంటేనే అనేమీ కాదు. ఎప్పుడో ఒకసారే అయినా అది మునుముందు రాబోయే అంగస్తంభన, నపుంసకత్వాన్ని తెలియచేసే హెచ్చరికే.

## ఏకకాలంలో రెండూ

వెన్నునొప్పి, లైంగిక సమస్యలు వేరు వేరు అనుకుంటే ఎప్పుడూ ప్రమాదమే. అలా వేరువేరుగా చూడటం వల్లే అలోపతి వైద్య విధానంలో ఈ సమస్యలు పరిష్కారమే లేని సమస్యలుగా మిగిలిపోతున్నాయి. ఈ రెండు సమస్యల మూలకారణమైన వాతజ్ఞానం వల్లే ఆయుర్వేదం ఈ రెండు సమస్యలనూ ఏకకాలంలో, శాశ్వతంగా పరిష్కరించగలుగుతోంది. వైద్య చికి త్సలో భాగంగా వెన్నునొప్పిని తొలగించేందుకు మేరు చికిత్సలు మర్మ చికిత్సలూ ఉంటాయి. శరీరాన్ని శక్తివంతంగా మలిచేందుకు రసాయన చికిత్సలు ఉంటాయి. అన్నింటినీ మించి లైంగిక సమస్యలను పరిష్కరించడానికి వాజీకరణ చికిత్సలు ఉంటాయి. శరీర ధర్మాన్ని అనుసరించి మరికొన్ని ప్రత్యేక చికిత్సలూ ఉంటాయి. జీవితమంతా దన్నుగా, వెన్ను నిలబడాలన్నా, లైంగిక శక్తికి జీవితమంతా కొనసాగాలన్నా, ఆయుర్వేదాన్ని మించిన ఆసరా మరొకటి ఉండదు మరి!

ప్రత్యేకం




# పశువులకూ ఓ హాస్టల్

**నగరాల్లో భార్యాభర్తలు ఉద్యోగాలు చేస్తూ బిజీగా ఉండటం వల్ల పిల్లల్ని డే కేర్ సెంటర్లలో, హాస్టళ్లలో ఉంచి చదివించే సంగతి అందరికీ తెలిసిందే. ఉదయాన్నే చిన్నపిల్లల్ని ఈ సెంటర్లలో వదిలేస్తే... వారిని అక్కడున్న ఆయాలు ఆడిస్తారు... అన్నం పెడతారు... వారి అవసరాలన్నీ చూస్తారు. అందుకోసం ఎంతో కొంత వసూలు చేస్తారు. దీనివల్ల పిల్లల్ని చూసే శ్రమ తల్లిదండ్రులకు తప్పుతుంది.**

**పల్లెల్లో రైతులు ఉదయాన్నే పొలానికి వెళ్లాలంటే... సూర్యుడి కన్నా ముందే నిద్ర లేచి ఇంటిల్లిపాది పాడిపనులు చేయాలి. పశుపోషణకు చాలా సమయం వృథా కావడమేగాక, రోజంతా వాటిని చూసుకోవడం రైతులకు తలకు మించిన భారంగా మారుతోంది. నగరాల్లో పిల్లల కోసం ఉన్న డే కేర్ సెంటర్లు, హాస్టళ్ల లాగే పశువులకు కూడా ఒక హాస్టల్ ఉంటే... అని ఎవరికో ఐడియా వచ్చింది. ఆ ఐడియా ఇప్పుడు గుజరాత్‌లో 'ఎనిమల్ హాస్టల్'గా రూపుదిద్దుకుంది. మన దేశంలోని ఆ తొలి 'ఎనిమల్ హాస్టల్' విశేషాలే ఈ కథనం.**

గుజరాత్‌లోని సబర్‌కాంత జిల్లా కేంద్రమైన హిమ్మత్‌నగర్‌కు ఏడు కిలోమీటర్ల దూరంలో ఉంటుంది అకోదర గ్రామం. ఆ ఊరిలో మొత్తం 215 కుటుంబాలున్నాయి. అక్కడ పత్తి, గోధుమ, ఆముదం, జొన్న, సజ్జ ప్రధాన పంటలు. రైతులకు వ్యవసాయం.. పశుపోషణ రెండు కళ్లలాంటివి. అయితే పశుపోషణ కోసం ఎవరో ఒకరు ఇంటి దగ్గర ఉండాల్సి రావడం, వాణిజ్య పంటల వల్ల పచ్చగడ్డి లభ్యత తగ్గడం, తవుడు, ఇతర దాణా ఖరీదు పెరగడం వల్ల గ్రామాల్లో పశుపోషణ గిట్టుబాటు కావడం లేదు. దీనివల్ల చిన్న కమతాల రైతుల ఇళ్లల్లో పశుపోషణ బాగా తగ్గిపోయింది. పెద్ద రైతులు కూడా జీతగాళ్లను పెట్టుకోలేక పశుపోషణపై ఆసక్తి చూపడం లేదు. ఈ కారణంగా గ్రామాల్లోని పాల కేంద్రాల్లో పాలు పోసే వారి కన్నా కొనే వారి సంఖ్యే ఎక్కువవుతోంది. దీనితో పాల ధర ఏటికేడు పెరుగుతూ పోతోంది. ఇలాంటి క్లిష్ట పరిస్థితి మూడేళ్ల క్రితం అకోదరలో కూడా ఉంది. అయితే ఆ పరిస్థితిని అధిగమించేందుకు గుజరాత్ ప్రభుత్వం చేసిన ప్రయోగమే 'ఎనిమల్ హాస్టల్'. భారతదేశంలోనే మొదటిసారిగా పశువుల కోసం హాస్టల్ ఏర్పాటు చేసిన ఘనత ప్రస్తుత ప్రధాని, నాటి గుజరాత్ ముఖ్యమంత్రి నరేంద్ర మోదీకే దక్కింది.



## ఎనిమల్ హాస్టల్ ఎలా ఉంటుందంటే...

పశుపోషణ అనేది రైతులకు భారం కాకుండా భాగ్యంగా మార్చాలన్న నరేంద్ర మోదీ ఆలోచనే 2011లో పశువుల హాస్టల్ ఏర్పాటుకు దారి తీసింది. ఐదు కోట్ల రూపాయల ప్రభుత్వ నిధులతో ఈ హాస్టల్ ఏర్పాటు చేశారు. గ్రామ పంచాయతీ పరిధిలోని బంజరు భూమిని సేకరించి పూర్తి శాస్త్రీయ పద్ధతిలో హాస్టల్ నిర్మాణం జరిగింది. ప్రభుత్వం 90 శాతం నిధులివ్వగా 10 శాతం గ్రామస్థులు, గ్రామ పంచాయతీ పెట్టుకుంది. రైతుకు శ్రమ తగ్గించడంతో పాటు అధిక పాల దిగుబడి, పేడ నుంచి గోబర్ గ్యాస్, వర్మి కంపోస్ట్ తయారీ, మూత్రం నుంచి కరెంటు తయారీ, ఆరోగ్యకరమైన వాతావరణంలో పశుపోషణ ఈ హాస్టల్ ప్రధాన లక్ష్యాలు. ఈ లక్ష్యాలకు అనుగుణంగా నాలుగు ఎకరాల భూమిలో దీన్ని ఏర్పాటు చేశారు. హాస్టల్‌లోని 22 షెడ్లలో, ఎనిమిది వందలకుపైగా పశువులకు వసతి ఏర్పాట్లు ఉన్నాయి. పశువులు తినే మేత, పేడ మూత్రాలలో కలిసి పోకుండా పరిశుభ్రంగా ఉండేలా షెడ్ల నిర్మాణం ఉంటుంది. పశువులకు ఎప్పుడు దాహం వేసినా తాగేందుకు వీలుగా వాటర్ కంట్రోల్ సిస్టమ్ ద్వారా నీటిని అందుబాటులో ఉంచారు. పశువుల మూత్రం నేల మీద పడగానే నేరుగా కిందికి జారిపోయి కరెంటు ఉత్పత్తి కేంద్రంలోకి వెళ్లిపోతుంది. ఎక్కువ ఎండ, చలి లేకుండా ఉష్ణోగ్రతలు అదుపులో ఉంచేలా షెడ్ల నిర్మాణం జరిగింది. రైతులు పశువుల దాణా, పాల క్యాన్లు ఇతర సామగ్రిని భద్రపరుచుకోవడానికి ప్రత్యేక గదులు కూడా ఉన్నాయి.

## అధికారం రైతులకే...

ఎనిమల్ హాస్టల్లో రైతే సర్వాధికారి. పశువులను హాస్టల్లో ఉంచినా వాటి పోషణ మాత్రం రైతు బాధ్యతే. ఉదయాన్నే రైతు తన పశువుకు సరిపడా గడ్డి తీసుకొని హాస్టల్‌కి వస్తాడు. గడ్డి వేసి మిగతా గడ్డి తనకు కేటాయించిన గదిలో నిల్వ చేసుకుంటాడు. రైతే రోజూ గడ్డి తీసుకొచ్చి వెయ్యాల్సి ఉన్నందున పొలం లేని పేదలకు ఈ హాస్టల్ ఉపయోగించుకునే వీలు కలగదు. అందుకే హాస్టల్ పరిధిలో 50 ఎకరాల్లో గడ్డి పెంచేందుకు అకోదరలో ఏర్పాట్లు జరుగుతున్నాయి. పెంచిన గడ్డిని రైతుకు తక్కువ ధరకే విక్రయించి పేదలకు లబ్ధి కలిగించాలని ప్రయత్నిస్తున్నారు. అదేవిధంగా రైతు తన గేదెగానీ, ఆవుగానీ పాలిచ్చేదైతే పాలు పితుక్కొని వెళ్తాడు. మిగతా సమయంలో ఆ పశువుల్ని చూసుకునే బాధ్యత అక్కడ పని చేసే గ్రామ సంఘాల మహిళలదే. వాళ్లు వాటికి టైం ప్రకారం గడ్డి, దాణా వేయడం, నీళ్లు తాపడం, పేడ తియ్యడం, తీసిన పేడను గోబర్ గ్యాస్ ప్లాంటుకు పంపడం చేస్తారు. పశువులకు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేస్తారు. వ్యాధులు సోకకుండా టీకాలు వేయిస్తారు. మంచి దూడలు పుట్టేలా జాగ్రత్తలు తీసుకుంటారు. వీటిని ఎనిమల్ హాస్టల్‌కు అనుబంధంగా ఉన్న వైద్యులు పర్యవేక్షిస్తారు. ఈ హాస్టల్ నిర్వహణ కోసం పశువుల వైద్య పరీక్షల కోసం ఒక్కో పశువుకు ఏడాదికి ఐదు వందల రూపాయల చొప్పున రైతులు చెల్లించాల్సి ఉంటుంది. హాస్టల్లోని పశువుల చెవికి ప్రభుత్వం కేటాయించే నెంబర్ బిళ్ల ఉంటుంది. ఆ నెంబర్ రికార్డుల నిర్వహణకు ఉపయోగపడుతుంది. దాని ఆధారంగానే బ్యాంకులు లోన్లు కూడా మంజూరు చేస్తాయి.

## లాభాలెన్నో...



ఈ హాస్టల్ ప్రారంభమయ్యాక అక్కడ రైతుల వార్షిక ఆదాయం దాదాపుగా రెట్టింపయ్యింది. పశువుల్ని హాస్టల్లో చేర్పించడం వల్ల ఎక్కడా పేడ, పశువుల మూత్రపు ఆనవాళ్లు ఉండవు. గ్రామంలోని 215 కుటుంబాల్లో 45 కుటుంబాలు మినహా అందరూ తిండికి లోటులేకుండానే బతుకుతున్నారు. ఈ హాస్టల్ వల్ల అకోదర గ్రామ రైతులకు చేకూరుతున్న లాభాలలో కొన్ని..

- పశువుల పెంపకం గురించి తెలియని వాళ్లు కూడా పాలిచ్చే పశువుల్ని పెంచు కోవచ్చు.
- హాస్టల్ బయట ఉన్న పశువులతో పోల్చితే ఆరోగ్యం బాగుంటున్నందు వల్ల ఇక్కడి పశువుల పాల దిగుబడి 50 శాతం పెరిగింది.
- పశువుల పేడ నుంచి తయారు చేసే గ్యాస్ గ్రామంలోని 10-20 కుటుంబాల ఇంధన అవసరాలు తీర్చుతోంది.
- గ్యాస్ ఉత్పత్తి తర్వాత మిగిలే వ్యర్థాన్ని వర్మీ కంపోస్టుగా తయారు చేస్తున్నారు. పంటలకు ఉపయోగించడం వల్ల రసాయన ఎరువులకు పెట్టే ఖర్చు ఆదా అవుతోంది. కంపోస్టు ఎరువు వల్ల పత్తి, తదితర పంటలకు వచ్చే చీడ పీడలు తగ్గుముఖం పట్టాయి. భూసారం పెరిగింది.



- పశువుల మూత్రం నుంచి తయారయ్యే విద్యుత్‌ను ఎనిమల్ హాస్టల్‌లోని గడ్డి కత్తిరించే యంత్రాలు, బల్బులు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలకు వినియోగిస్తున్నారు. దీని వల్ల కరెంటు ఛార్జీల భారం తగ్గింది.
- ఇంటి వద్ద మనుషులకు శ్రమ తప్పడంతో పాటు, పరిశుభ్రమైన పరిసరాలు ఏర్పడి దోమల బెడద తగ్గింది.
- పాలిచ్చే పశువులనే కాకుండా లేగదూడలను, వ్యవసాయ పనులు లేని కాలంలో ఎద్దులను కూడా హాస్టల్లో చేర్పించడం వల్ల రైతులకు పశువులు భారం కాకుండా భాగ్యంగా మారుతున్నాయి.
- రైతుల్లో సహకార స్వభావం పెరిగి ఐక్యత నెలకొంటోంది. ఈ ఐక్యత మరిన్ని ఉమ్మడి కార్యక్రమాల దిశగా అడుగులు వేయిస్తోంది.

## మహిళలకు ఉపాధి

ఈ హాస్టల్ నిర్వహణ గ్రామ పాల సంఘం ఆధ్వర్యంలో ఉన్నందున గ్రామంలోని పేద మహిళలకు, వ్యవసాయ భూమి లేని వారికి అక్కడ ఉపాధి దొరుకుతోంది. ఒకటి, రెండు పశువులు ఉన్న పది మంది రైతులు కలిసి ఒక మహిళను పనిలో నియమించుకుంటున్నారు. వారు పేడతీయడం, షెడ్ శుభ్రంచెయ్యడం, మేత వెయ్యడం చేస్తారు. నెలకు ఒక్కో పశువుకు వంద రూపాయల చొప్పున చెల్లించినా ఆ మహిళలకు సుమారు ఐదు వేల రూపాయల పైనే ఆదాయం లభిస్తోంది. ఇక్కడ 80 మంది మహిళలు ఉపాధి పొందుతున్నారు.

## మరిన్ని హాస్టళ్ల ఏర్పాటు దిశగా...

ఈ పైలెట్ ప్రాజెక్టు విజయవంతమైనందున ఇలాంటి హాస్టళ్లు మరిన్ని ఏర్పాటు చేసేందుకు గుజరాత్ ప్రస్తుత ముఖ్యమంత్రి ఆనందీ బెన్ కృషి చేస్తున్నారు. ముఖ్యంగా గ్రామీణ పేదరికాన్ని తగ్గించేందుకు పశు హాస్టల్ ఉపయోగపడుతోందనేది గుజరాత్ ప్రభుత్వ విశ్వాసం.

**- చందు తులసి, జి. పద్మావతి**

✸ మహిళా జర్నలిస్టుల సభల కోసం గుజరాత్ వెళ్లినపుడు ఈ హాస్టల్‌ను చూసే అవకాశం కలిగింది.

# ❖ మిక్స్చర్ పొట్లం

బొమ్మలు: ఎస్.రాజశేఖర్ రెడ్డి

## ఒకరికొకరు



"ఒరేయ్ ... చింటూ, మీ టీచరమ్మ మన ఇంటివైపే వస్తోంది. ఈ రోజు స్కూల్‌కి డుమ్మా కొట్టావుగా. త్వరగా వెళ్లి ముసుగుతన్ని పడుకో. జ్వరం వచ్చిందని సర్ది చెబుతాలే" చెప్పాడు తాతయ్య.

"పడుకోవల్సింది నీవే ... నీకు జ్వరమొచ్చిందని చెప్పి డుమ్మా కొట్టాను" కంగారుపెట్టాడు మనవడు.

## మాలోకం



"మీరేం చదువుకున్నారు?" అడిగాడు సర్దార్‌జీ.

"బి.ఎ." చెప్పాడు సిద్దిక్.

"రెండక్షరాలేనా ... అదీ తిరగేసి" ఫక్కుమన్నాడు సర్దార్‌జీ.

## రైల్వే ప్రమాదం



వీరబాబు రైల్వే ఇంటర్వ్యూకి వెళ్లాడు.

"గతంలో మీరు రైల్లో ప్రయాణిస్తుండగా యాక్సిడెంట్ ఏదైనా జరిగిందా?" ప్రశ్నించాడు అధికారి.

"జరిగింది. ఒకసారి అరకు రూట్‌లో సొరంగం వచ్చినప్పుడు నా ముందున్న అమ్మాయికి కిస్ ఇవ్వబోయి పొరబాటున వాళ్ల నాన్నకిచ్చాను" చెంప తడుముకుంటూ చెప్పాడు వీరబాబు.

## ఒళ్లు వంచదు మరి !



"ఏమే ... సుజాతా, మీ ఆయన్ని పదేళ్ల క్రితం చూశాను. బాగున్నాడా? అప్పుడు కోకాకోలా బాటిల్లా స్మార్ట్‌గా ఉండేవాడు" పలకరించింది వనజ.

"నీవు చూసింది 300 మి.లీ. బాటిల్‌ని. అదిప్పుడు 3 లీటర్ల బాటిల్ అయ్యింది " వాపోయింది సుజాత.

## మోడ్రన్ చిలకమ్మ !



'చిట్టి చిన్నోడా ... లవ్వర్ తిట్టిందా?
బారుకెళ్లావా? బీరు కొన్నావా?
ఫ్రిజ్‌లో పెట్టావా? గుటుక్కుమన్నావా?
కిక్కు ఎక్కిందా? కక్కుకున్నావా?'

## తొక్కలో సూక్తి



"జీవితంలో ఒకటి గుర్తుపెట్టుకో! పెన్నుపోతే కొనుక్కోగలం కాని, దాని క్యాప్ పోతే కొనుక్కోలేము. జీవితం క్యాప్ లాంటిది !

## ఓల్డెస్ట్ యానిమల్



"భూమ్మీద ఇప్పటికీ కనిపించే అతి ప్రాచీన జంతువు ఏది?"

"జీబ్రా"

"ఎలా?"

"ఇప్పటికి అది బ్లాక్ అండ్ వైట్‌లోనే ఉంటుంది కాబట్టి"

## కలిసిన భిన్నధృవాలు



'ఒక మగవాడు ఇంటికి వెళ్లగానే

తల్లి కడుపు చూస్తుంది.

భార్య జేబు చూస్తుంది.

ఇద్దరూ కలిసి చూసేది ఒకటుంది. అది టీవీ సీరియల్.'

## బోటనీ కుమారి



"నన్ను ప్రేమిస్తున్న సుందరి ఉంది చూశావా? అబ్బో ... కళ్లు కలువపూలు, పెదవులు గులాబి రేకులు, పళ్లు దానిమ్మగింజలు, ముక్కు సంపెంగ మొగ్గ .." సిగ్గుతో వంకలు తిరిగేడు బుచ్చిబాబు.

"ఛీ ఛీ అన్నీ మొక్కల పోలికలే ... మనిషి లక్షణాలొక్కటీ లేవట్రా?" అమాయకంగా అడిగాడు పిచ్చిబాబు.

## సూక్తిముక్తావళి



"కష్టపడందే ఏదీ రాదు. కష్టపడకుండా వచ్చేది ఏదీ నిలవదు"

పంపినవారు: **ముదిగొండ లింగమూర్తి,**
నల్లగొండ.

నిలుచున్నా, పడుకున్నా భూమంతా గుండ్రంగా తిరుగుతున్న ఫీలింగ్. మంచం పైనుంచి కాలు కింద పెట్టాలంటే భయం. మరొకరి సహాయం ఉంటే తప్ప అడుగు వేయలేని పరిస్థితి. వర్టిగో (తలతిరగడం) సమస్య ఉన్న వారిలో కనిపించే పరిస్థితి ఇది. నిజానికి ఈ సమస్యకు హోమియో వైద్యంలో అద్భుతమైన మందులు అందుబాటులో ఉన్నాయని అంటున్నారు హోమియో వైద్యనిపుణులు డాక్టర్ జి. చంద్రశేఖరరావు .



# తల తిరిగే సమస్యకు ఏకైక పరిష్కారం

తల తిరగడమనే సమస్య చాలా మందిలో ఉంటుంది. కొంత మంది దీనిని కళ్లు తిరగడం అని కూడా అంటారు. వైద్యపరిభాషలో దీన్ని వర్టిగో అంటారు. 20 నుంచి 30 శాతం ప్రజల్లో ఈ సమస్య ఎక్కువగా బాధిస్తుంది. అయితే వయసుతో పనిలేకుండా స్త్రీ, పురుషుల్లోనూ కనిపిస్తుంది.ఈ సమస్యను మూడు రకాలుగా విభజించవచ్చు.

- పెరిఫెరల్ వర్టిగో
- సెంట్రల్ వర్టిగో
- ఇతరకారణాలు

**పెరిఫెరల్ వర్టిగో :** ఈ సమస్య ఉన్న వారిలో తలతిరగడానికి కారణం మూలాలు చెవి లోపలి భాగంలో ఉంటాయి. చెవిలోపల వెస్టిబ్యులార్ సిస్టమ్ అనే భాగం ఉంటుంది. ఈ భాగం మన శరీరాన్ని అదుపు తప్పకుండా కాపాడటంతో ముఖ్యపాత్ర పోషిస్తుంది. ఎప్పుడైతే ఏదైనా కారణం చేత ఈ వెస్టిబ్యులార్ సిస్టమ్ ఇబ్బందికి గురయితే తలతిరగడం సమస్య మొదలవుతుంది. ఈ పెరిఫెరల్ వర్టిగో వచ్చినపుడు శరీరం అదుపుతప్పడం, ఊగినట్లుగా ముందుకు పడుతున్నట్లుగా అవుతుంది. ఈ సమస్య బైక్ నడిపేటప్పుడు, నడిచేటప్పుడు వచ్చి సమస్యగా మారే అవకాశం ఉంది. పెరిఫెరల్ వర్టిగో రావడానికి కొన్ని అంశాలు కారణమవుతాయి.

**బి.పి.పి.వి :** అంటే బినైన పారాక్సిమల్ పొజిషనల్ వర్టిగో అని అర్థం. తలతిరగడానికి ముఖ్యమైన కారణం ఇదే. వదులుగా ఉండే కాల్షియం కార్బొనేట్ పదార్థాలు లోపలి చెవిలోని వెస్టిబ్యులార్ సిస్టమ్ అనే భాగం మీద పడి శరీరాన్ని అదుపు తప్పేలా చేసి తలతిరగడాన్ని కలగజేస్తుంది. ఇందులో తలతిప్పినా, ముందుకు వంగినా, లేచి నిలబడే సమయంలో కొన్ని నిమిషాల పాటు కళ్లు తిరుగుతాయి. కొన్నిసార్లు తలతిరగడంతో పాటు వికారం, తలదిమ్ముగా ఉండటం, శరీరం అదుపులో లేనట్టు ఉండటం జరుగుతుంది.

**మినియర్స్ డిసీజ్ :** ఈ సమస్య ఉన్న వాళ్లలో తలతిరగడంతో పాటు వినికిడి లోపం, చెవిలో హోరుమనే శబ్దాలు వినిపించడం వంటి లక్షణాలుంటాయి. ఈ సమస్య ఎలా వస్తుందో కచ్చితంగా తెలియకపోయినా లోపలి చెవిలో ఎండోలింఫ్ అనే ద్రవపదార్థం ఎక్కువగా ఉండి చెవిలోపలి భాగాలను ఒత్తిడికి గురిచేసి పైలక్షణాలను కలుగజేస్తుంది.

**వెస్టిబులార్ పార్శ్వపు నొప్పి :** ఈ రకం నొప్పిలో ఒకవైపు తలనొప్పితో పాటు తలతిరగడం కూడా ఉంటుంది. దీంతోపాటు వికారం, వెలుతురు చూడలేకపోవడం, కంటి ముందు కాంతిలాగా వచ్చి సమస్యను మరింత జటిలం చేస్తాయి.

**వెస్టిబులార్ న్యూరైటిస్ :** చెవిలోపలి భాగానికి వైరల్ ఇన్‌ఫెక్షన్లు రావడం వల్ల ఈ సమస్య వస్తుంది. తీవ్రంగా తలతిరగడం, వికారం, శరీరం తూలడం మొదలైన లక్షణాలుంటాయి.

**ప్రయాణంలో వాంతులు, తలతిరగడం :** కొంతమందిలో ప్రయాణం చేసేటప్పుడు వికారం, వాంతులతో పాటు తలతిరగడం కూడా జరుగుతుంది.

డాక్టర్ జి. చంద్రశేఖరరావు
ఎం.డి., హోమియో
మేనేజింగ్ డైరెక్టర్, హోమియో ట్రెండ్స్
హైదరాబాద్, సికింద్రాబాద్, విజయవాడ
ఫోన్స్: 77 3000 3000, 77 3000 4000



## సెంట్రల్ వర్టిగో

కొన్నిసార్లు తలతిరగడానికి మెదడులోని సమస్యలు, నాడీ మండల సమస్యలు కారణం కావచ్చు. ఈ కారణాల వల్ల తలతిరగడం సమస్య వస్తే దాన్ని సెంట్రల్ వర్టిగో అంటారు.

**కారణాలు :** మెదడులోని కణితులు, మెదడులో రక్తం గడ్డకట్టడం, మెదడుకు వచ్చే సర్వైకల్ స్పాండిలోసిస్, పార్కిన్‌సోనిజమ్, నరాల బలహీనతలు వంటివి కారణమవుతాయి. ఈ సమస్యల్లో చాలా మందిలో మెడనొప్పితో పాటు వచ్చే తలతిరగడాన్ని(సర్వైకల్ స్పాండిలోసిస్)ఎక్కువగా చూస్తుంటాం. మెడనొప్పితో పాటు చేతులు లాగడం, తిమ్మిరి పట్టడం, తలతిరగడం చూస్తుంటాం.

**ఇతరకారణాలు :** రక్తహీనత, రక్తపోటు(బి.పి)ఎక్కువగా ఉండటం, తక్కువగా ఉండటం, జ్వరం, తీవ్రమైన వ్యాధుల బారినపడిన తరువాత కూడా ఇలాంటి సమస్యలు వస్తుంటాయి.

**పరీక్షలు :** మెదడుకు చేసే సిటీస్కాన్, ఎమ్ఆర్ఐ స్కాన్‌తో సమస్యను గుర్తించవచ్చు. మెడ భాగాన్ని ఎక్స్‌రే తీయడం, లేక ఎమ్ఆర్ఐ చేయించడం ద్వారా కూడా వ్యాధి కారణాన్ని నిర్ధారించవచ్చు. వెస్టిబులార్ సిస్టమ్ పరీక్షలైన ఎలక్ట్రోనిస్టమోగ్రఫీ, చెవి వినికిడి పరీక్షలైన ఆడియోమెట్రి, హీమోగ్లోబిన్ పరీక్ష, కొలెస్ట్రాల్ పరీక్షలు అవసరమవుతాయి.

## హోమియో చికిత్స

తలతిరగడానికి అనేక సమస్యలు కారణమవుతాయి. మొదట వ్యాధి నిర్ధారణ చేసి కారణం తెలుసుకుని చికిత్స ప్రారంభించాలి. హోమియో వైద్యంలో తలతిరగడం సమస్యకు చక్కని మందులున్నాయి. కారణం తెలుసుకున్న తరువాత శారీరక ధర్మాలు, మానసిక లక్షణాలు పరిశీలించి మందులు ఇవ్వాల్సి ఉంటుంది. ఈ మందుల ఎంపికను తత్వచికిత్స అంటారు. ఈ తత్వచికిత్స ద్వారా తలతిరిగే సమస్య శాశ్వతంగా దూరమవుతుంది. ఈ చికిత్సలో ఎటువంటి దుష్ఫలితాలు ఉండవు. అనుభవం కలిగిన నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో చికిత్స తీసుకుంటే తల తిరిగే సమస్యకు చెక్ పెట్టడం కష్టం కాదు.

ట్రావెలోకం




# దేవతల దేశంలో ఓ వారం

**ఈ సంవత్సరం (2014) మార్చి నెలలో ఫేస్‌బుక్‌లో పరిచయం అయిన డగ్లాస్ బారట్ అనే నార్వే దేశపు మిత్రుడి ఆహ్వానంపై జూన్ 12న ఓస్లో బయల్దేరి వెళ్లాను. ఒక వంద డాలర్లని నార్వే క్రోనుల్లోకి మార్చుకొని, ఎయిర్‌పోర్టు బయట సిద్ధంగా ఉన్న ఎఫ్ - 1 బస్సెక్కి, రోజెన్‌హాఫ్ బస్టాండ్‌లో దిగేసరికి డగ్లాస్ కనబడి "సలూతోన్ సిన్యోరో ఆది" అంటూ ఆహ్వానం పలికాడు. డగ్లాస్‌కి 70 సంవత్సరాలు ఉంటాయి. ఆయన ఆకారం, ముఖకవళికలు అన్నీ మన దేశపు పక్షి ప్రేమికుడు సలీం అలీని గుర్తుకి తెచ్చాయి.**

"మన ఆఫీసు దగ్గరే. నడుచుకొంటూ వెళదాం" అంటూ తన సైకిల్‌ని పట్టుకొని బయలుదేరాడు. విశాలమైన పచ్చికబయళ్ల మధ్యగా మా దారి ముందుకు సాగింది. అద్భుతమైన వాతావరణం. ఎత్తైన భవనాలు, నిశ్శబ్దంగా సాగిపోయే పలుచని ట్రాఫిక్. వడపోసినట్టు వస్తున్న వెలుతురు. ఆఫీసు చేరాక మరో ఇద్దరు మిత్రులు కలిసారు.

"ఈ సంవత్సరంతో మా నార్వే రాజ్యాంగానికి 200 సంవత్సరాలు నిండాయి. ఆ సందర్భంగా నగరంలో ఉత్సవాలు మొదలయ్యాయి. మాకు ఇంతకంటే గొప్ప సంఘటన ఏదీ ఉండదు. మా ఉత్సవాలు చూడటానికి ఇదే మీకు మంచి సమయం" అని వారిలో ఒకరు చెప్పారు.

ఇంకొంచెంసేపు మాట్లాడుకున్నాక ముగ్గురూ గుడ్‌నైట్ చెప్పి బయలుదేరారు. రాత్రి 10 గంటలైంది. నాకు మాత్రం అది 'గుడ్ డే' లా అనిపించింది. అంతా వెలుతురే. కర్టెన్లు దగ్గరగా లాగి, కళ్లు గట్టిగా మూసుకొని సోఫా మీద పడుకున్నాను. బయట ట్రాఫిక్ ఒక్కటి లేదు కాని అంతా పగలు మాదిరిగానే ఉంది. కళ్లు మూసుకొంటే మాత్రం కాంతి ఎక్కడికి పోతుంది? చీకటైతేగాని మనకి నిద్ర పట్టదు కదా. అందుకని పెద్ద చీకటి గుహని ఊహించుకొని దానిలోకి జొరబడ్డాను.




## ...కొలంబస్ కాదట!

ఒకప్పుడు చేపల ఎగుమతికి మాత్రమే ప్రఖ్యాతిగాంచిన దేశం నార్వే. 1962 తర్వాత ఆయిల్, గ్యాస్ లాంటి సహజ సంపదలు దొరకటంతో ప్రపంచంలోకల్లా గొప్ప ధనిక దేశంగా నిలదొక్కుకుంది. వాటి నిల్వలు మరో వంద సంవత్సరాల వరకూ ఉంటాయని అంచనా వేశారు. నౌకా నిర్మాణం, జల రవాణాల వలన కూడా వారికి ఆదాయం బాగా వస్తుంది.

ఇక్కడి 'వైకింగు'లే ఐరోపా దేశాల మీద దండయాత్రలు చేసి చరిత్ర గతిని మార్చారు. అలాంటి ఒక వైకింగ్‌రాజు లీఫ్ ఎరిక్‌సన్ క్రీ.శ. 1001వ సంవత్సరంలో అట్లాంటిక్ సముద్రాన్ని దాటి అమెరికా చేరుకొన్నాడు. అమెరికా చేరిన మొదటి వ్యక్తి అతడేనని వారి చరిత్ర చెబుతోంది. అందుకే వాళ్లు కొలంబస్‌ని "అమెరికా గడ్డమీద మొదటిసారిగా ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టిన వ్యక్తి"గా మాత్రమే చెప్పుకొంటారు!

నార్వే జనసంఖ్య 50 లక్షలు మాత్రమే. 343 సరస్సులు, 40 పెద్ద దీవులు ఈ దేశపు అందాన్ని మరింతగా పెంచాయి. ఉత్తర నార్వేలో ఎక్కువగా 'సామి' అనే జాతివారు నివసిస్తున్నారు. రైన్‌డీర్ (ధ్రువపు జింక)లను పెంచుకోవటం వారికి ముఖ్య వృత్తి. మనకి పశువుల మాదిరిగా వారికి జింకలు ఉంటాయి. శీతాకాలంలో ఉష్ణోగ్రత మైనస్ 30 - 40 డిగ్రీల మధ్య ఉంటుంది. నార్వేలో చదరపు కి.మీ.కి 15 మంది జనాభా మాత్రమే ఉండగా మన దేశంలో 320 మంది ఉంటున్నారు!

ఇక్కడ 'నది - దీవి - సముద్రం - కొండలు' కలిసిన అందమైన ప్రాంతాల్లో పడవల మీద ప్రయాణం చేయటానికి వేలసంఖ్యలో టూరిస్టులు వస్తుంటారు. అటువంటి ప్రదేశాలను Fjord అంటారు. వాటి సంఖ్య ఎక్కువగా ఉండడం వల్లనే ఈ దేశాన్ని ఫియోర్డ్ (Fjord) సిటీ అని కూడా పిలుస్తారు.

## దేహాల దేవాలయం

ఒకరోజు అలా నడుచుకుంటూ 'బ్రిస్‌యూప్ బుల్స్ ప్లాస్'లో ఉన్న 'నోబెల్ పీస్ ప్రైజ్ సెంటర్'కి వెళ్లాను. నోబెల్ బహుమతులు అన్నీ స్వీడన్‌లో ఇచ్చినా, శాంతి బహుమతి మాత్రం ప్రతి

సంవత్సరం డిసెంబరులో ఓస్లో నగరంలోనే ఇస్తారు. దేవతల దేశంగా పేరు తెచ్చుకున్న ఈ దేశాన్నే శాంతి బహుమతి ప్రదానానికి అర్హత కలిగిన ప్రదేశంగా గుర్తించారేమో! ఈ ప్రైజు మెడల్‌ని రూపకల్పన చేసిన కళాకారుడి పేరు గస్టవ్ విగ్‌లాండ్.

అందుకే విగ్‌లాండ్ పార్క్ చూడటానికి బయలుదేరాను. విగ్‌లాండ్ (1869-1943) తన జీవిత కాలంలో చేసిన 220 పెద్ద గ్రానైట్, కంచు శిల్పాలను ప్రపంచానికి పరిచయం చేయటానికి నార్వేజియన్లకు 80 ఎకరాల తోట అవసరమైంది. దాన్ని ఒక పార్కుగా డిజైన్ చేసి అక్కడ అద్భుతరీతిలో వాటిని ప్రదర్శనకి పెట్టారు. బాతులు ఈదులాడే రెండు చిన్న చెరువులని కూడా ఈ పార్కులోనే సృష్టించారు. కుడిపక్కన సుత్తి, శానం పట్టుకొని ఉన్న విగ్‌లాండ్ నిలువెత్తు కంచువిగ్రహం మనకి ఆహ్వానం పలుకుతుంది. ఒక చిన్న పిల్లవాడు అల్లరిచేసే విగ్రహం మరో కళాఖండం.

తర్వాత వచ్చే గులాబీ తోటలు దాటుకొని వెళితే ఎత్తైన ప్రదేశంలో గుండ్రని ఆకారంలో తీర్చిదిద్దిన మెట్ల వరుసల మీద నల్లరాతిలో చెక్కబడ్డ నిలువెత్తు శిల్పాలు కనిపిస్తాయి. పుష్పంలాగా ఉన్న ఆ డిజైను మధ్యలో 50 అడుగుల ఎత్తులో పైకి లేచిన ఏకశిలా స్తంభం, దాని మీద పెనుగులాడుతున్న మానవ సమూహాల శిల్పం కనిపిస్తుంది. ఇలాంటి విగ్రహం ప్రపంచంలో మరెక్కడా లేదు.

మానవ జీవితంలోని అనేక వైవిధ్యభరితమైన ఘట్టాల్ని ఎంతో నైపుణ్యంతో చెక్కాడు విగ్‌లాండ్. వీటి మరో ప్రత్యేకత ఏమంటే అన్నీ నగ్న శిల్పాలే. అల్లరి చేసే చిన్న పిల్లలు, గుర్రంలాగా నేలమీదికి వొంగిన తల్లివీపు మీద ఆడుకునే బిడ్డలు, స్వప్నాల్లో తేలిపోయే ప్రేమికులు, కాలం తెచ్చిన మార్పుల్ని మౌనంగా చూస్తుండే వయస్సు మళ్లినవారు ఈ శిల్పాల్లో ఎక్కువగా కనిపిస్తారు. మానవ జీవితంలోని సత్యాల్ని బహిర్గతం చేసేందుకు చెక్కిన రాతి కవిత్వమా అనిపిస్తుంది. ఈ దేహాల దేవాలయాన్ని దర్శించటానికి ప్రపంచమంతా కదలి వచ్చింది. ఇలాంటి గొప్పకళా సంపద అక్కడ నాకు దొరుకుతుందని ఎప్పుడూ ఊహించలేదు.


విగ్‌లాండ్ పార్క్‌లో వ్యాసకర్త

## పార్లమెంట్ పరిసరాల్లో భిక్షగాళ్లు

తర్వాత ఎడ్వర్డ్ మూంక్ (1863-1944) మ్యూజియంకి వెళ్లి ఆయన గీసిన ప్రఖ్యాత పెయింటింగ్ 'The Scream' (రోదన) చూశాను. యుగయుగాల మానవజాతి ఆవేదనకి, మౌనరోదనకి ప్రతీకగా నిల్చిపోయిన ఆ చిత్రం 20వ శతాబ్దపు కళాకారుల్ని ఎంతగానో ఉత్తేజపరిచింది.

మర్నాటి ఉదయం డగ్లాస్ ఫ్రెండ్ ఆస్వెన్ వచ్చి 'సార్ మనిద్దరం ఈ రోజు సిటీలో తిరుగుదాం' అన్నాడు. బస్‌లో బయల్దేరి ఓస్లో రైల్వేస్టేషన్ ముందు దిగి, పది అడుగులు వేయగానే ఎదురుగా నీటిలో నుండి పెద్ద ఐస్‌బర్గ్ పైకి లేస్తున్నట్లుగా ఉన్న ఒపెరా హౌస్ కనిపించింది. దగ్గరకి వెళ్లేకొద్దీ దాని విశ్వరూపం కనిపించింది. తరువాత నేషనల్ థియేటర్‌కి వెళ్లాం. పర్యాటకులతో నిత్యం రద్దీగా ఉండే ఆ ప్రాంతంలోనే పార్లమెంట్ హౌస్ కూడా ఉంది. పెద్ద పెద్ద హోటళ్లున్న ఆ అందమైన పరిసరాల్లో భిక్షగాళ్లు కూర్చుని ఉండడం నాకు ఆశ్చర్యం కలిగించింది.


నోబెల్ పీస్ ప్రైజ్ సెంటర్

వాళ్లంతా పొట్ట చేత పట్టుకుని బల్గేరియా నుంచి వచ్చినవాళ్లని చెప్పాడు ఆస్వెన్. నేషనల్ థియేటర్ భవనం ముందున్న నిలువెత్తు ఇబ్సన్ విగ్రహాన్ని చూసి ఆనందించాను. ఆయన 'డాల్స్ హౌస్' నాటకం గురించి తెలియని వాళ్లెవరు?

## 2 నెలలు సూర్యుడు కనిపించడట!

మరుసటి రోజు ఉదయం డగ్లాస్ మరో మిత్రుడు క్లాడ్ రూజ్ పరిచయమయ్యాడు. తను నార్వేలోని ట్రోమ్సోలో ఉంటున్నట్టు చెప్పాడు. ట్రోమ్సో అక్కడికి 1700 కి.మీ. దూరం. అక్కడ మిడ్‌నైట్ సన్ మే 18 నుండి జూలై 26 వరకు ఉంటుందని, అలాగే నవంబర్ 21 నుండి జనవరి 21 వరకు సూర్యుడు అసలే కనిపించడని, అందుకే ఆ ప్రాంతాన్ని 'గేట్ వే టు ది ఆర్కిటిక్' అని పిలుస్తారని చెప్పాడు.

అక్కడికి ఎలాగూ వెళ్లలేను అనుకుని 'వైకింగ్ మ్యూజియం' చూడాలని ఉందని డగ్లాస్‌తో అన్నాను. 'బైగ్‌దీ' ప్రదేశంలో ఉన్న 'వైకింగ్ షిప్ మ్యూజియం'కి బస్సులో బయల్దేరాం. వైకింగ్‌లు తమ నౌకా బలంతో స్కాండినేవియన్ సముద్రాల మీద ఆధిపత్యం వహించిన సాహసికులు. పేరు మోసిన సముద్రపు దొంగలు కూడా. అందువల్లే ఐరోపా దేశాలలో వారికి ఎదురు లేకుండా పోయింది. క్రీ.శ. 800 నుండి 1030 వరకు వైకింగ్‌ల హయాం నడిచిందట. ఆ మ్యూజియంలో అన్నిటికన్నా ముఖ్యమైనవి. 'ఓస్‌బర్గ్', 'గోట్‌స్టాడ్', 'టూన్' అనే మూడు పాత కాలం నాటి పెద్ద నౌకలు. వాటికి ఎంతో చరిత్ర ఉంది.

సాయంకాలం మరోసారి బస్సుమీద సిటీ అంతా తిరిగి ఆనందించాను. గత ఎనిమిది రోజులుగా ఒకే జత బట్టలతో తిరగటం వలన అవి పూర్తిగా మాసిపోయాయి. స్నానం కూడా చేయలేదు. అరిగిన బూట్లు, పెరిగిన గడ్డం ... ఒక పాకిస్థానీ రెస్టారెంట్ పక్కగా నిదానంగా నడుచుకుంటూ వెళుతున్న నన్ను బీరు తాగుతున్న ఒక నార్వే పెద్దాయన ఆపి, "నువ్వు బల్గేరియన్ జిప్సీవా?" అని అడిగాడు. నేను అడ్డంగా తలూపితే "అయితే ఇండియన్ జిప్సీవా?" అన్నాడు అనుమానంగా. నేను నవ్వి "I am the Scholar Gypsy from India" అంటూ నా విజిటింగ్ కార్డు ఆయనకు ఇచ్చి, తల పైకెత్తుకుని ఆకాశంలో ఎగిరే సముద్రపు పక్షుల కేరింతలని వింటూ ముందుకు సాగాను.

సెల్ నెం: 98498 83570/auscholargypsy@gmail.com






## అప్‌సీ కిట్

వికలాంగులైన పిల్లలకు ఎంతగానో సాయపడే కిట్ 'అప్‌సీ కిట్'. అలాంటి పిల్లల తల్లిదండ్రులకు కూడా మనసుబాధను తగ్గించే కిట్ ఇది. అందులో మూడు భాగాలుంటాయి. 1. హిప్‌బెల్ట్. 2. పై బెల్ట్. 3. జాయింట్ షూస్. ఈ కిట్‌ను తొడుక్కున్న ఇద్దరూ(తల్లి లేదా తండ్రి వికలాంగుడైన బిడ్డతో కలిసి) ఒకేసారి అడుగులు వేయవచ్చు. వీల్‌చైర్‌లో కాకుండా తమ పెద్దలతో కలిసి నడుస్తున్నామనే భరోసా పిల్లలకు ఉంటుంది. డెబ్బీ ఎల్నాటన్ అనే మ్యూజిక్ థెరపిస్ట్ పాక్షిక పక్షవాతంతో ఉన్న తన కొడుకు కోసం మొదట 'అప్‌సీ'ని కనుగొన్నది. ఇప్పుడు అందరికీ అందుబాటులోకి వచ్చింది. నాలుగు రంగుల్లో, నాలుగు సైజుల్లో దొరికే ఈ కిట్‌ను fireflyfriends.com ద్వారా పొందవచ్చు.

## పులి కబుర్లు

- ఆడపులి ఒక కాన్పులో 2 నుంచి 6 పిల్లలను కంటుంది. మగపులి సాయంలేకుండానే వాటిని పెంచుతుంది. 18 నెలల వయసు వచ్చాక అవి సొంతంగా వేట మొదలుపెడతాయి.
- పులులు రాత్రివేళ మనుషులకన్నా ఆరింతలు ఎక్కువగా దృశ్యశక్తిని(చూసే శక్తిని) కలిగి ఉంటాయి.
- అవి ఇతర జంతువులను భయపెట్టడానికి కాకుండా, దూరాన ఉన్న సాటి పులులకు సమాచారం అందించడం కోసం ఎక్కువగా గాండ్రిస్తాయి. పులి గాండ్రింపు రాత్రివేళల్లో 2 కిలోమీటర్ల దాకా కూడా వినిపిస్తుంది.
- వేటాడి సంపాదించిన జంతుమాంసాన్ని మొదట ఆడపులులు, పిల్లలు తిన్న తర్వాతే మగపులులు తింటాయి. కానీ సింహాల పద్ధతి దీనికి వ్యతిరేకంగా ఉంటుంది.
- ప్రతి మనిషికీ వేలిముద్రలు ప్రత్యేకంగా ఉన్నట్లే, ప్రతి పులికీ చారలు ప్రత్యేకంగా ఉంటాయి.
- సైబీరియన్ పులి 3.5 మీటర్ల పొడవు, 300 కిలోల బరువు ఉంటే, సుమత్రా పులి 2 మీటర్ల పొడవు, 100 కిలోల బరువు ఉంటుంది.
- పుట్టిన వారం వరకు పులిపిల్లలకు కళ్లు కనిపించవు. వాటిలో సగం పెద్దవి కాకముందే చనిపోతాయి.
- అడవుల్లో స్వేచ్ఛగా తిరిగే పులులు 3500 ఉంటే, బోనులలో అంతకంటే ఎక్కువ సంఖ్యలో ఉన్నాయి.
- పులులు ఒంటరిజీవులు. బాల్యదశలో తల్లిని అంటిపెట్టుకున్నపుడు, పెద్దపెద్ద జంతువులను వేటాడవలసిన సందర్భాలలో మాత్రమే సమూహాలుగా కనిపిస్తాయి.



## రంగులు నింపండి



## నా బొమ్మ



టి. అశ్రిత, 7వ తరగతి,
ఎస్.వి.ఆర్. ట్రైనింగ్ స్కూల్,
పెద్దగోడెం రోడ్, అమలాపురం.



## అతి పెద్ద గుహ



ప్రపంచంలోనే అతి పెద్ద గుహ ఇది. పేరు 'ది హ్యాంగ్ సన్ డూంగ్'. వియత్నాంలో ఉంటుంది. 5.5 మైళ్ల పొడవున్న దీనిలో 40 అంతస్థుల ఆకాశహర్మ్యాలు కట్టవచ్చుట. ఓ కీకారణ్యం మధ్యలో, నది పక్కనే ఉన్న ఈ గుహలో ఓ యాత్రికుడు నిలుచున్నాడు. అతడి నీడ కూడా అక్కడ ప్రతిబింబిస్తోంది, చూసారా?

## దారి కనుక్కోండి




## మీకు తెలుసా?



- శరీరంలోని అతి గట్టి భాగం ఎముకలో మరొకటో కాదు మన పళ్ల మీది ఎనామిల్ పొర.
- ఇతర రుతువులకన్నా వసంతరుతువులోనే పిల్లల్లో ఎదుగుదల ఎక్కువగా ఉంటుంది.
- ఆహారం మరీ వేడిగా ఉన్నా లేదా మరీ చల్లగా ఉన్నా నోరు దానిని తనకు కావాల్సిన ఉష్ణోగ్రతకు మార్చుకుంటుంది.
- నిద్రలో ఉన్నపుడు మనకు ఘ్రాణశక్తి(వాసన గ్రహించే శక్తి)ఉండదు.
- ప్రతి ఎనిమిదిమందిలో ఒకరు గురకతీస్తారు. ప్రతి పదిమందిలో ఒకరు పళ్లు కొరుకుతారు.

ఓ లా లా



# థ్రిల్లింగ్ 3డి మ్యూజియం!

ఒక అందమైన సాయంత్రం 'ఛీర్స్' కొడుతూ బీరు సేవనం... చిన్నారిని తరుముతూ నోట కరుచుకోబోతున్న తిమింగలం... నీటిలో తేలియాడుతున్న గొడుగులో ప్రయాణం... ఇలాంటి దృశ్యాలతో ఆ మ్యూజియం మయ సభను తలపిస్తుంది. రష్యాలోని సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో ఇటీవల ప్రారంభమైన 'ఆప్టికల్ ఇల్యూషన్స్ మ్యూజియం'లో ఇలాంటి గమ్మత్తులు ఎన్నో కనిపిస్తాయి. ఆ మ్యూజియం నిండా 3డి పెయింటింగులే. వాటి ముందు ఎలా నిల్చుంటే ఎలాంటి ఫోటో వస్తుందో గైడ్‌లు చెబుతారు. ఉదాహరణకు బీరు గ్లాసు కూడా పెయింటింగ్‌లో భాగంగానే ఉంటుంది. దాన్ని పట్టుకున్నట్టుగా పోజు ఇస్తే చాలు... మరొకరితో కలిసి మీరు కూడా మందు సేవిస్తున్నట్టు కనిపిస్తుంది. ఇలాంటి వింతలకు అక్కడ కొదవే లేదు. అందుకే వీకెండ్స్‌లోనే కాదు... వీక్ డేస్‌లో కూడా మ్యూజియం సందర్శకులతో కిక్కిరిసి ఉంటోందంటున్నారు దాని నిర్వాహకులు.





# గాల్లో గ్రూప్ వెడ్డింగ్!

గుళ్లల్లో, చర్చిల్లో, మ్యారేజ్‌హాల్స్‌లో పెళ్లి చేసుకోవడంలో కిక్కేముందనుకున్నారు కొందరు కుర్రకారు. చైనాలోని ఒక కంపెనీలో పనిచేస్తున్న 58 జంటలు ఒకేసారి పెళ్లి చేసుకోవాలనుకున్నాయి. అయితే ఆ పెళ్లి వెరైటీగా, థ్రిల్లింగ్‌గా ఉండాలని కోరుకున్నారు వారంతా. అందుకే చైనాలోని హాంగ్‌జో అనే నగరం నుంచి బీజింగ్‌కు ప్రత్యేకంగా ఒక విమానాన్ని బుక్ చేసుకున్నారు. కళకళలాడే పెళ్లిదుస్తులు ధరించి వారంతా అందులోకి ఎక్కి, ఆకాశంలో పెళ్లి చేసుకున్నారు. ఆ విమానంలోనే పెళ్లి ఉంగరాలు ధరించి, ఫ్రెంచ్ కిస్సులు కూడా ఇచ్చుకున్నారు. ఆ తర్వాత వారంతా బీజింగ్‌లో రెండు రోజుల పాటు హనీమూన్ కూడా జరుపుకున్నారు. విమానంలో ఒకేసారి అంతమంది పెళ్లి చేసుకుంటున్నారనేసరికి మీడియా కవరేజీ కూడా అదిరిందట. అంతా బాగానే ఉంది కానీ... ఇన్ని జంటలు తమ సహోద్యోగులకు ఒకేసారి పార్టీ ఇచ్చాయా? లేక విడివిడిగా ఇచ్చారా? అనేది తెలియాల్సి ఉంది.



# అంకెలతో అదృష్టం

**ఐ.బి. సాహు**
సెల్ : 95810 94208
90142 48124

పుట్టిన ప్రతి మనిషికీ పేరుంటుంది. పేరొచ్చిన మహానుభావులూ, తృప్తికరమైన జీవితాన్ని అనుభవించే తెలివైన వారిలో 90 మంది పేరు మార్చుకున్నవారే!

ఇందిరాగాంధీ, శ్రీశ్రీ, రజనీకాంత్, బాపూ, ఇళయరాజా ఇలా ఎందరో... వీరంతా పేరు మార్చుకున్నవారే, పేరు మారినవారే! పేరు మారినంత మాత్రాన, పేరులో అక్షరాలు మారినంత మాత్రాన జీవితం మారిపోవడం... ఇదెలా సాధ్యం?

పేరులో వైబ్రేషన్ ఉంటుంది. అది ఆ పేరులోని అక్షరాల్లో నిక్షిప్తమై ఉంటుంది.

అయితే వైబ్రేషన్ పాజిటివ్ కావచ్చు, నెగిటివ్ కావచ్చు. తెలియనితనంతో పెట్టుకున్న పేరు నెగెటివ్ అయితే మనిషి ఆ వైబ్రేషన్ సుడిగుండంలో కొట్టుకుపోవాల్సిందే!

అందుకే మనిషికి కానీ, కంపెనీలకు కానీ, నామకరణం చేసేటప్పుడే పాజిటివ్ వైబ్రేషన్ పుష్కలంగా ఉండేలా చూసుకోవాలి.

నామకరణం ఏనాడో జరిగిపోయినా ఫర్వాలేదు, ఇప్పుడు పేరు మార్చి కానీ, అక్షరాలు మార్చి కానీ పాజిటివ్ వైబ్రేషన్‌లోకి తెచ్చుకుంటే జీవితం మరి సెలబ్రేషనే!

పాఠకులు ఈ క్రింది వివరాలు వ్రాసి పంపండి.

1. పేరు ..............................
2. పుట్టిన తేదీ ..........................
   (తేదీ లేనివారు 1నుండి 52 వరకూ ఏదో ఒక సంఖ్య వ్రాయండి.)
3. పుట్టిన సమయం ....................
   (లేకపోయినా ఫర్వాలేదు)
4. పుట్టిన ఊరు ..........................
   (గ్రామమైన పక్షంలో దగ్గరలో ఉన్న పట్టణం)

**మీ ప్రశ్నలు పంపవలసిన చిరునామా**

**అంకెలతో అదృష్టం**
ఆంధ్రజ్యోతి దినపత్రిక
ప్లాట్ నెం.76, అశ్విని లే-అవుట్,
జూబ్లీహిల్స్, హైదరాబాద్-500 033

**ఎ.ఎల్.ఎన్., పూనా**

**నా పేరులో మార్పు సూచించగలరు. పేరులో మార్పు ఎన్నిసార్లయినా చేసుకోవచ్చా. కరెక్షన్ తీసుకున్నాక మార్పు ఎలా తెలుస్తుంది.**




వ్యక్తి జీవితం వైబ్రేషన్ల సమాహారం. ఎనిమిది వైబ్రేషన్లను గణిస్తూ వాడుకునే పద్ధతి చాల్‌డీన్ పద్ధతిగా ప్రాచుర్యం పొందింది. భారతదేశ సంస్కృతి, భాషా సంస్కృతి, భగవంతుడిని మూలంగా భావించే సంస్కృతి వంటి అన్ని అంశాల సమన్వయం చాల్‌డీన్ పద్ధతిలో క్షుణ్ణంగా గమనించవచ్చు. ఎన్నో విభిన్నమైన సంఖ్యా స్వరూపాలను, వాటి సిగ్నిఫికెన్స్‌ను మానవ జీవితంతో అనుసంధానించి డెస్టినీ రూపాన్ని ఆవిష్కరించే ప్రయత్నం పైన వృత్తం ద్వారా ఆవృతం చేయగలగడం సంఖ్యాశాస్త్రపు ప్రప్రథమ కర్తవ్యం. ప్రతీవ్యక్తి ఈ వృత్త ఆవృత పరిధికి లోబడక తప్పదు. వ్యక్తి జీవితాన్ని శాసించే శక్తి ముందుగా నిర్ధారితమయ్యేది ఈ వృత్తంలోనే. ఋణశక్తి తగ్గించబడాలన్నా, రెమెడీస్ ఏవి ఆచరించాలో తెలియాలన్నా, డెస్టినీ పథాన్ని కనుక్కోవాలన్నా, ఒక అల్టిమేట్ సొల్యూషన్ని సూచించాలన్నా ఈ వృత్తం ద్వారా ఆవిష్కారమయ్యే శక్తి స్థాయి, ఆర్.వి. ఎనర్జీ ద్వారా మాత్రమే సాధ్యం. మీ పుట్టిన తేదీ, మీ పేరు ద్వారా ఆవిష్కృతమయ్యే అంశాలు.




జన్మవైబ్రేషన్ విధాన వైబ్రేషన్ — పేరు, వైబ్రేషన్ల ఆవృత పథం — పేరు - అక్షర భ్రమణ గణన.



మొదటి అంశం

పేరు మొత్తం 6వ వైబ్రేషన్‌లో ఉండాలి.

వృత్తి వైబ్రేషన్ 4 సంబంధితం.

వివాహ వైబ్రేషన్ 8 సంబంధితం.

వ్యక్తిగత వైబ్రేషన్ 2 సంబంధితం.

జీవిత వైబ్రేషన్ 7 సంబంధితం.

ధన వైబ్రేషన్ 5 సంబంధితం.

మిస్టిక్ వైబ్రేషన్ 1 సంబంధితం.

న్యూట్రల్ వైబ్రేషన్ 9 సంబంధితం.

ఋణశక్తిని పెంచే వైబ్రేషన్ '3' సంబంధితం.

ఇనీషియల్ సంఖ్య '3' రాకూడదు.

పేరు మొత్తం '3' సంఖ్యా స్వరూపం రాకూడదు.

స్కూల్స్ ద్వారా బిజినెస్ నష్టాలనే ఇస్తుంది.

మీ పేరు '7' సంఖ్యా రూపంలో ఉంది. పేరులో ఆరవ స్థానంలో ఉన్న 'a' అక్షరం తొలగించాలి. తద్వారా ఋణ శక్తి సంఖ్య ఆధిపత్యాన్ని కంట్రోల్ చేయవచ్చు. ఇలా మార్చిన మీ పేరు మీరు వ్రాసే విధానంపై ఆధారపడి మారుతుంది. అది ఒక్క గంట కావచ్చు. ఒక్క రోజు కావచ్చు, ఒక నెల కావచ్చు లేదా ఒక సంవత్సరమూ కావచ్చు.

శుభమ్.

Advt

# ఉదయగిరి దుర్గం కథలు - 6

పొట్లూరు సుబ్రహ్మణ్యం

## తేనెతుట్టె వేట

**ఆ రోజు దుర్గంపల్లెలో ఇరవై కుటుంబాల వారు చాలా ఆనందంగా ఉన్నారు. కారణం ఆ రాత్రి డబ్బులు కురిపించే ఒక తేనెపట్టును తీయబోతున్నారు.**

**ముందురోజు అడవికి వెళ్ళిన భద్రయ్యకు కొండచరియ కింద వేలాడుతూ బండిచక్రమంత తేనెతుట్టె కనిపించింది. దాన్ని పిండితే కనీసం నాలుగు బానలు నిండుతుంది. ఒక్కొక్క బాన ఇరవై వీశలు పడుతుంది. మొత్తం నాలుగు బానలకు కలిపి ఎనభై వీశెలవుతుంది. వీశె అణా లెక్కన అమ్మినా ఎనభై అణాలు వస్తాయి. అంటే ఐదు రూపాయలు. వాటిని అన్ని కుటుంబాల వాళ్ళూ సమానంగా పంచుకుంటారు. కుటుంబానికి నాలుగణాల లెక్కన వస్తుంది.**

ఆ పల్లెలో తేనె తీయగలిగిన వాళ్ళు ఈ ఇరవై కుటుంబాల వాళ్ళే. ఎవరు ఎక్కడ తేనెతుట్టె చూసినా వచ్చి మిగతావాళ్ళకు చెప్పాల్సిందే. అందరూ కలిసి తేనె తీయడానికి వెళ్ళాల్సిందే. అందుకే భద్రయ్య వచ్చి చెప్పగానే అందరూ ఏర్పాట్లలో మునిగిపోయారు.

చీకటి పడింది. ఆ రాత్రి అందరూ జొన్న సంగట్లోకి ఉదయం అడవిలో వల వేసి పట్టుకొచ్చిన పిట్టల మాంసం నంజుకుని తిని, తేనె తీసే సరంజామాతో ఇంటికొకడు చొప్పున అడవికి బయలుదేరారు. వెలుతురు కట్టె పట్టుకుని దారి తీస్తున్నాడు అచ్చయ్య. ఆ వెలుతురులో ఈశ్వరయ్య, మరో అయిదుగురు భుజాలకు మోకులు తగిలించుకుని నడుస్తున్నారు. ఎరుకలయ్య, మరో నలుగురు ఖాళీ బానలు భుజాన పెట్టుకుని తెస్తున్నారు. తెలిక కొయ్యతో చేసిన పొడవైన నిచ్చెనలు ఒక్కొక్కరు ఒక్కొక్కటి పట్టుకుని వారి వెన్నంటే వస్తున్నారు కాంతయ్య, మరో ముగ్గురు. భద్రయ్య దగ్గర తాడు కట్టిన చిన్న కుండ ఉంది. భద్రయ్యే ఇప్పుడు హీరో. ఈ రాత్రి తేనె తీయాల్సింది అతనే. వీళ్ళు గాక చెంచయ్య, మరో ఇద్దరు ఖాళీగా నడుస్తున్నారు.

అందరూ ఒకరి వెనుక ఒకరు కొండ ఎక్కారు. సగం కొండ పైకి ఎక్కిన తరువాత అక్కడ వాళ్ళకు ఒక సమతల ప్రదేశం కనిపించింది. కాగడా చేతిలో ఉన్న వ్యక్తి దాన్ని పైకెత్తి చూపాడు. అరవై అడుగుల ఎత్తులో చొచ్చుకువచ్చిన కొండ పైభాగం కనిపిస్తూ ఉంది. దానికి వేలాడుతూ నల్లని పెద్ద తేనెతుట్టె ఉంది. అంత పెద్ద తేనెతుట్టెను వాళ్ళ జీవితంలో చూసి ఎరుగరు. ఈ రోజు ఆ తుట్టెలోని తేనె పిండడమే వాళ్ళ పని.

తేనెటీగల్లో మూడు రకాలుంటాయి. వాటిలో ముఖ్యమైనది రాణి ఈగ. ఒక తుట్టెకు ఒకటే ఉంటుంది. మిగతావి మగ ఈగలు, కూలి ఈగలు. కూలి తేనెటీగలు చాలా కష్టపడి పనిచేస్తాయి. అవే పూలమీద వాలి మకరందాన్ని సేకరించి తేనెగా మారుస్తాయి. వీటి పొట్టలో రెండు అరలుంటాయి. ఒక అరలో తేనెను నిల్వ చేసుకుంటాయి. తేనెతుట్టె తయారుచేయడానికి అవసరమైన ఆకుల్ని కూడా అవే సేకరిస్తాయి. వాటిని తమ నోట్లో ఊరే లాలాజలంతో ఊరేసి ఏ ఇంజనీరు విజ్ఞానానికీ అందని విధంగా అనేక గదులు గల తేనెతుట్టెని నిర్మిస్తాయి.

తుట్టెలోని ప్రతి గదీ వెంట్రుకవాసి తేడా లేకుండా ఒకేవిధంగా ఉంటాయి. కూలి తేనెటీగలన్నీ ఆడ తేనెటీగలే... కాని గొడ్డుబోతువి. వీటి పని తేనె తయారుచేసి అరల్లో నింపడం, రాణి ఈగ గుడ్లను కాపాడడం, శత్రువుల బారి నుండి తేనెతుట్టెని కాపాడడం. వీటికి కొండెంలాంటి ముల్లు కడుపులోంచి పొడుచుకుని వచ్చి ఉంటుంది. దాంతోనే అది శత్రువులను కుడుతుంది. శత్రువు శరీరంలోకి ముల్లు దిగబడగానే ఎగిరిపోవడానికి అది శరీరాన్ని లాక్కుంటుంది. కాని ముల్లు రాక పొట్టపగిలి వెంటనే చచ్చిపోతుంది.

మగ తేనెటీగలు మహా సోమరిపోతువి. అవి రాణి ఈగలతో కలిసి సంతానోత్పత్తి చేయడానికి తప్ప దేనికీ పనికిరావు. వీటికి మిగతా తేనెటీగలకున్నట్లు కుట్టేందుకు ముల్లు కూడా ఉండదు. రాణి ఈగ గుడ్లు పెట్టడం మొదలుపెట్టగానే ఈ మగ ఈగలను తన్ని తరిమేస్తుంది. వాటికిక మరణమే శరణ్యం. రాణి తేనెటీగ నిజంగా రాణిలాగే జీవిస్తుంది. దాని పని గుడ్లు పెట్టి, సంతానాన్ని అభివృద్ధి చేయడమే అయినా అవి చాలా క్రూరమైనవి. పగ పట్టాయంటే వదలవు.

•••

సమతల ప్రదేశం చేరుకున్నాక భుజాన బానలున్న అయిదుగురు అక్కడే ఆగిపోయారు. మిగతా వాళ్ళు మాత్రం ఇంకా పైకి ఎక్కసాగారు.



పూర్తి అరవై అడుగులు ఎక్కి తేనెతుట్టె వేలాడుతున్న కొండచరియ పైకి చేరారు. వెంట తీసుకుపోయిన మోకులను ఒకవైపు దగ్గర దగ్గరగా ఉన్న రెండు చెట్ల మొదళ్ళకు కట్టి, రెండో కొసలను నిచ్చెన రెండు కొయ్యలకు కట్టారు. అదేవిధంగా నిచ్చెనకు రెండవ వైపున్న కొయ్య మొనలకు కూడా వేరే తాళ్ళు కట్టి, తరువాత నిచ్చెనను కిందికి వదిలారు. ఈ నిచ్చెనని పట్టుకుని కిందికి దిగి తేనె తీయాలి.



ఇప్పుడు నిచ్చెన తేనెతుట్టె ఉన్న కొండచరియ మీద గాలిలో వేలాడుతోంది. చెట్టుకు కట్టడమే కాక ఆ బలమైన మోకులను అటూయిటూ కొందరు నిలబడి గట్టిగా పట్టుకుని ఉన్నారు. పొరపాటున చెట్టుకు కట్టిన మోకు ఊడిపోయినా నిచ్చెన మీద వేలాడుతూ తేనె తీసేవాడికి ప్రమాదం లేకుండా ఉండేందుకు ఈ ఏర్పాటు. ఈ తాడును పట్టుకునే వాళ్ళలో తన బావమరుదులు ఉండేట్లు చూసుకుంటాడు తేనె తీసేవాడు. కారణం బావమరుదులైతే ఎట్టి పరిస్థితుల్లోనూ తమ సోదరి వితంతువు కాకుండా చూసుకుంటారని. ఆనాడు కూడా పైన తాడు పట్టుకున్న వాళ్ళలో తేనె తీసే భద్రయ్య ఇద్దరు బావమరుదులు ఉన్నారు. అందరూ తమ భుజాన ఉన్న గొంగళ్ళు తీసి కప్పుకున్నారు.

నడుముకు కట్టుకున్న మరో బలమైన తాడుతో భద్రయ్య నిచ్చెన మీద నుంచి కిందికి దిగాడు. వెదురుబొంగుల నిచ్చెన అంచుపైన తాళ్ళతో కట్టిన నిచ్చెన మీదుగా దిగిన భద్రయ్య ఆకాశంలో వేలాడుతూ తన చేతిలో వెలుగుతున్న కట్టెతో తేనెతుట్టెకు వేడి తగిలించాడు. ఆ వేడికి 'గుంయ్' మని లేచిన తేనెటీగలు గొంగళ్ళను కుట్టి చచ్చిపోయాయి. కిందవాళ్ళు వేసిన మంటతో ఇప్పుడు పరిసరాలన్నీ బాగా కనిపిస్తున్నాయి. దాంతో వెలుతురు కట్టెను దూరంగా పారేశాడు భద్రయ్య. వీపుకు కట్టుకున్న కుండను ముందుకు తిప్పుకున్నాడు. తరువాత తేనెతుట్టెను తుంచి కుండనిండా వేశాడు. దాని మూతికి కట్టిన పొడవైన తాడు ద్వారా కిందికి జారవిడిచాడు.

**తీసుకుపోయిన మోకులను ఒకవైపు దగ్గర దగ్గరగా ఉన్న రెండు చెట్ల మొదళ్ళకు కట్టి, రెండో కొసలను నిచ్చెన రెండు కొయ్యలకు కట్టారు. అదేవిధంగా నిచ్చెనకు రెండవ వైపున్న కొయ్య మొనలకు కూడా వేరే తాళ్ళు కట్టి, తరువాత నిచ్చెనను కిందికి వదిలారు. ఈ నిచ్చెనని పట్టుకుని కిందికి దిగి తేనె తీయాలి.**

**ఇప్పుడు నిచ్చెన తేనెతుట్టె ఉన్న కొండచరియ మీద గాలిలో వేలాడసాగింది. చెట్టుకు కట్టడమే కాక బలమైన ఆ మోకులను అటూయిటూ కొందరు నిలబడి గట్టిగా పట్టుకుని ఉన్నారు. పొరపాటున చెట్టుకు కట్టిన మోకు ఊడిపోయినా గాల్లో నిచ్చెన మీద వేలాడుతూ తేనె తీసే వాడికి ప్రమాదం లేకుండా ఉండేందుకు ఈ ఏర్పాటు.**

కిందికి వచ్చిన కుండను ఒకడు అందుకున్నాడు. అందులోని తుట్టెల్ని బానలోకి పిండారు. జలజలమంటూ తేనె బానలో పడసాగింది. పిండిన తరువాత తుట్టెల్ని దూరంగా పారవేయసాగారు. ఖాళీ అయిన తరువాత కుండను పైకి లాక్కోమన్నట్లు కుండకున్న తాడు కదిలించి సైగ చేశారు.

మళ్ళీ కుండ నిండా తేనెతుట్టెలు నింపి కుండను కిందికి జారవిడిచాడు భద్రయ్య. ఇలా తేనెతుట్టెలు నిండిన కుండ కిందికి రావడం, తేనె పిండిన తరువాత ఖాళీ కుండ పైకి పోవడం అనేకసార్లు జరిగింది. పొద్దు తెలతెల వారే సమయానికి నాలుగు బానలు పూర్తిగానూ, అయిదో బాన సగం నిండింది. తేనెతుట్టె తీయడం పూర్తయ్యిందనడానికి గుర్తుగా ఆఖరు కుండ వీళ్ళు అందుకోగానే దానికి కట్టిన తాడును కూడా వదిలేశాడు భద్రయ్య.

తేనె తీసే పని అయిపోయినట్లుగా పైనున్న వాళ్ళకు కూడా సంకేతం పంపాడు భద్రయ్య. తరువాత వేలాడుతున్న నిచ్చెన మీదుగా పైకెక్కాడు. పైనున్న అతని బావమరిది అతనికి చేయందించి పైకి లాక్కున్నాడు. కొండచరియ మీదకు ఎక్కిన తరువాత భద్రయ్య తన నడుముకు కట్టి ఉన్న తాడు విప్పాడు. తర్వాత అందరూ తమ తమ వస్తువులు తీసుకుని కొండ దిగి తేనె బానలున్న ప్రదేశానికి వచ్చారు. అప్పటికి కిందివాళ్ళు తేనె బానల మీద మూకుళ్ళు పెట్టి బండల మీద కూర్చుని చుట్టలు వెలిగించారు. తరువాత చెట్ల నుంచి పుల్లలు విరిచి పళ్ళు తోముకున్నారు. అప్పటికి పూర్తిగా తెల్లవారింది.

అక్కడికి దుర్గంపల్లెలోని పూరిండ్లు బొమ్మల్లా కనిపిస్తున్నాయి. సూర్యకిరణాలు పడి కొండచరియలు బంగారు రంగుతో మెరిసిపోతున్నాయి. కొద్దిసేపట్లోనే దుర్గంపల్లె నుంచి వీళ్ళకు సంబంధించిన ఒక్కొక్క కుటుంబం నుంచి ఒక్కొక్కరు పెద్ద పెద్ద కుండలు తీసుకుని అక్కడికి వచ్చారు. కొన్ని కుటుంబాల నుంచి ఆడవాళ్ళు, మరికొన్ని కుటుంబాల నుంచి పదిహేనేళ్ళు దాటిన మగపిల్లలు, ఆడపిల్లలు వచ్చారు.

తేనె తీయడానికి వచ్చిన వాళ్ళలో ఒకరు పెద్దమనిషిగా వ్యవహరించి, చిన్న కుండతో బానల్లోని తేనెను సమానంగా ఇరవై పెద్ద కుండల్లో పోశాడు. మిగిలిన తేనెను అందరి అరచేతుల్లో పోశాడు. వాళ్ళు దాన్ని నాక్కుంటూ సంబరపడిపోయారు.

రాత్రంతా కష్టపడి తేనె తీసిన వాళ్ళకు ఆ రోజు వాళ్ళ ఇళ్ళల్లో రాచమర్యాదలు జరిగాయి. ముంతల కొలదీ కల్లు తాగి నులక మంచాల మీదపడి ఒళ్ళు తెలియని నిద్రపోయారు వాళ్ళు.

మరుసటి రోజు భద్రయ్య ఇంకా నిద్రలో ఉండగానే ఒక తేనెటీగ అతన్ని గుండెల మీద కుట్టింది. కుట్టిందంటే ముల్లును లోపలికి బలంగా దించింది. తరువాత పొట్టపగిలి చచ్చిపోయింది.

భద్రయ్య పెట్టిన కేకలకు పల్లె అంతా పరుగెత్తుకుని వచ్చింది. చాలా లోతుగా దిగిన ఆ ముల్లును ఎవరో జాగ్రత్తగా తీశారు. వారం రోజులు ఆకుపసరు వైద్యం చేస్తే గాని భద్రయ్య మామూలు మనిషి కాలేదు. బహుశా రాణి ఈగే పగ తీర్చుకోవడానికి వచ్చి ఉంటుందని అనుకున్నారందరూ.

..............................

**రచయిత సెల్ : 94911 28052**

19-25 అక్టోబర్ 2014

# అనుగ్రహం

డాక్టర్ పి.ఎ.రామన్



**మేషం : అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం**

పనులు నెమ్మదిగా సాగుతాయి. దుబారా ఖర్చులు అధికం. మీ అభిప్రాయాలను లౌక్యంగా వ్యక్తం చేయండి. ఆరోగ్యం సంతృప్తికరం. మంగళ, శనివారాల్లో ఆత్మీయుల గురించి ఆందోళన చెందుతారు. వ్యాపారాలు ఊపందుకుంటాయి. నూతన పెట్టుబడులు, పొదుపు పథకాలకు అనుకూలం. ఆస్తి వివాదాలు పరిష్కారమవుతాయి. ఈ రాశివారు చామంతులతో లక్ష్మీదేవిని పూజించిన శుభం, జయం.



**వృషభం : కృత్తిక 2,3,4; రోహిణి, మృగశిర 1,2 పాదాలు**

ఆర్థిక స్థితి సామాన్యం. ఏ పురోగతి లేక నిరుత్సాహం చెందుతారు. ఖర్చులు అధికం. ఇతరుల వ్యాఖ్యలు ఆలోచింపచేస్తాయి. గురు, శుక్రవారాల్లో పట్టుదలతో శ్రమిస్తేగాని పనులు పూర్తికావు. వ్యాపారాల్లో స్వల్ప చికాకులు మినహా ఇబ్బందులుండవు. ఉద్యోగస్తులకు అధికారుల ఒత్తిడి, చికాకులు, విశ్రాంతి లోపం. నిరుద్యోగులు అప్రమత్తంగా ఉండాలి. సంకల్ప సిద్ధికి ఎర్రమందారాలతో లక్ష్మీదేవిని పూజించండి.



**మిథునం : మృగశిర 3,4; ఆర్ద్ర, పునర్వసు 1,2,3 పాదాలు**

వ్యవహార దక్షతతో రాణిస్తారు. శ్రమకు తగిన గుర్తింపు లభిస్తుంది. బాకీలు, రావలసిన ధనం అందుతాయి. ఖర్చులు ప్రయోజనకరం. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. శనివారం నాడు కొత్త సమస్య తలెత్తే ఆస్కారం ఉంది. ఉద్యోగస్తులకు శుభవార్తా శ్రవణం. వాహనం నడిపేటప్పుడు జాగ్రత్త. ఎర్రగులాబీలతో అమ్మవారి అర్చన శుభం.



**కర్కాటకం : పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష**

ఈ వారం అన్నివిధాలా ఆశాజనకం. ఆందోళన కలిగించిన సమస్య పరిష్కారమవుతుంది. బంధుమిత్రులు మీ సహాయం ఆశిస్తారు. వ్యాపారాల విస్తరణలకు అనుకూలం. స్థిరాస్తి విక్రయంలో పునరాలోచన అవసరం. ఉద్యోగ బాధ్యతల్లో ఏకాగ్రత వహించండి. ప్రయాణంలో అప్రమత్తంగా ఉండాలి. తెల్ల చామంతులతో అమ్మవారి అర్చన స్త్రీలకు శుభదాయకం.



**సింహం : మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం**

వృత్తి వ్యాపారాలు, ఉపాధి పథకాలు ప్రోత్సాహకరం. సంఘంలో పలుకుబడి పెరుగుతుంది. ఆదాయ వ్యయాలు అంచనాలకు భిన్నం. ఒక వ్యవహారం మీకే అనుకూలమవుతుంది. ఆహార, ఆరోగ్య విషయాల్లో జాగ్రత్త. ఉద్యోగ ప్రకటన పట్ల అప్రమత్తంగా ఉండాలి. పరిచయం లేని వ్యక్తులతో జాగ్రత్త. విలువైన వస్తువులు ఇతరులకిస్తే సమస్యలు. దేవగన్నేరు, ఎర్రమందారాలతో అమ్మవారి అర్చన శుభప్రదం.



**కన్య : ఉత్తర 2,3,4; హస్త, చిత్త 1,2 పాదాలు**

ఆర్థిక లావాదేవీలు సమర్థంగా నిర్వహిస్తారు. వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. కొన్ని సంఘటనలు ఆందోళన కలిగిస్తాయి. ఖర్చులు భారీగా ఉంటాయి. ఆత్మీయులు, సన్నిహితులను కలుసుకుంటారు. ప్రముఖులతో పరిచయాలు విస్తరిస్తాయి. వాణిజ్య ఒప్పందాలు, టెండర్లు, సంస్థల స్థాపనకు అనుకూలం. ఆత్మీయులను కలుసుకుంటారు. సంకల్పసిద్ధికి లక్ష్మీదేవిని చామంతులు, మల్లెలతో అర్చించాలి.



**తుల : చిత్త 3,4; స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు**

విమర్శలు, అభియోగాలకు దీటుగా స్పందిస్తారు. సాహసించి తీసుకున్న నిర్ణయం సత్ఫలితాన్నిస్తుంది. సంప్రదింపులు, ఒప్పందాల్లో ఏకాగ్రత వహించండి. తొందరపాటుతనం వల్ల వ్యవహారం బెడిసికొట్టే ఆస్కారం ఉంది. మంగళ, బుధవారాల్లో పనుల సానుకూలతకు బాగా శ్రమించాలి. ఉద్యోగ బాధ్యతలలో ఏకాగ్రత వహించండి. తెల్లని పూలు, చామంతులతో అర్చన స్త్రీలకు శుభదాయకం.



**వృశ్చికం : విశాఖ 4వ పాదం; అనూరాధ, జ్యేష్ఠ**

ఆకస్మిక ఖర్చులు, చికాకులతో సతమతమవుతారు. ఆలోచనలు నిలకడగా ఉండవు. గత సంఘటనలు గుర్తుకొస్తాయి. శ్రీమతి వైఖరి అసహనం కలిగిస్తుంది. గురు, శుక్ర వారాల్లో ఆహార వ్యవహారాల్లో మెలకువ వహించండి. వ్యాపారాల్లో ఆటుపోట్లు అధిగమిస్తారు. ఉద్యోగులకు సమయపాలన, ఏకాగ్రత ప్రధానం. ప్రలోభాలకు దూరంగా ఉండాలి. దేవగన్నేరు, నీలిశంకుపూలతో అమ్మవారి అర్చన కలిసొస్తుంది.



**ధనుస్సు : మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం**

ఆదాయ వ్యయాలు సంతృప్తికరం. మొండి బాకీలు వసూలవుతాయి. మీ శ్రీమతి సలహా పాటించి లబ్ధిపొందుతారు. సంతానం అత్యుత్సాహాన్ని అదుపుచేయండి. ఎవరికీ హామీలివ్వవద్దు. నూతన వ్యాపారాల్లో రాణిస్తారు. ఒప్పందాలు, చెల్లింపుల్లో జాగ్రత్త. ఉద్యోగస్తులకు పదోన్నతి. సంకల్పసిద్ధికి ఎర్రమందారం, గులాబీలతో లక్ష్మీదేవిని పూజించండి.



**మకరం : ఉత్తరాషాఢ 2,3,4; శ్రవణం, ధనిష్ఠ 1,2 పాదాలు**

వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. నూతన పెట్టుబడులు, ఉమ్మడి వ్యాపారాలకు అనుకూలం. వాయిదాపడిన పనులు పూర్తికాగలవు. బాకీలు వసూలవుతాయి. ఆది, సోమవారాల్లో హామీలు, మధ్యవర్తిత్వాలకు దూరంగా ఉండాలి. లౌక్యంగా మీ అభిప్రాయాలను తెలపండి. తెల్ల చామంతులు, గరుడవర్ధని పూలతో అమ్మవారి అర్చన శుభదాయకం.



**కుంభం : ధనిష్ఠ 3,4; శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు**

మనస్సుకు నచ్చిన సంఘటనలు జరుగుతాయి. ఒక వ్యవహారంలో ధనం అందుతుంది. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. మీ ప్రమేయంతో ఒక సమస్య పరిష్కారమవుతుంది. ఆరోగ్యం విషయంలో జాగ్రత్త. ఆకస్మిక ప్రయాణం తలపెడతారు. వాహన చోదకులకు ఏకాగ్రత ప్రధానం. కుటుంబీకులతో ఉల్లాసంగా గడుపుతారు. కార్యసాధనకు చామంతులు, పసుపుపచ్చ పూలతో అమ్మవారిని అర్చించండి.



**మీనం : పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి**

కొత్త సమస్యలు తలెత్తే సూచనలున్నాయి. ఎవరినీ అతిగా విశ్వసించవద్దు. వ్యవహారాలు, బాధ్యతలు స్వయంగా చూసుకోవాలి. ఆకస్మిక ఖర్చు ఆందోళన కలిగిస్తుంది. ఆది, గురువారాల్లో ధనం అందక ఇబ్బందులెదురవుతాయి. వ్యాపారాల్లో పోటీని దీటుగా ఎదుర్కొంటారు. ఉపాధి పథకాల్లో నిలదొక్కుకుంటారు. ఆస్తి వివాదాలు కొలిక్కి వస్తాయి. ఎర్ర మందారం, గులాబీలతో అమ్మవారి అర్చన కలిసొస్తుంది.




రమేశ్చంద్ర మహర్షి
బి.టెక్,
సెల్ : 92465 82255
ఫోన్ : 040-6522 5554


భూమి, నీరు, అగ్ని, వాయువు, ఆకాశం అనే పంచభూతాలూ, అహంకారం, బుద్ధి, ప్రకృతి, పంచ జ్ఞానేంద్రియాలూ, పంచ కర్మేంద్రియాలూ, మనసూ అనే పద కొండు ఇంద్రియాలూ, శబ్ద, రూప, స్పర్శ, రస గంధాలనే ఇంద్రియ విషయాలూ, కోరిక, ద్వేషం, తెలివి, సుఖం, దుఃఖం, ధైర్యం... వీటి వికారాలూ కలిసి ఏర్పడే క్షేత్రం... మనిషి! ఆ మనిషికి భవిష్యత్తనే దారి చూపే నేత్రం... జ్యోతిశ్శాస్త్రం!!

* * *

**కృతే కార్యే కిం ముహూర్త ప్రశ్నేన?**

పని ముగిసిన పిదప ముహూర్తమడగడం, జరగకూడనిది జరిగిపోయాక పరిహారాలు పాటించడం వలన ఏంటి ప్రయోజనం?

భవిష్యత్ ముందే తెలిస్తే ముప్పు నుండి తప్పించుకోవడం లేదా తగ్గించుకోవడం సాధ్యమే!

**కాలః క్రీడతి గచ్ఛత్యాయుః**

కాలం ఆడుకుంటూ ఉంటుంది. ఆయువు గతించిపోతూ ఉంటుంది. రాబోయే మంచి చెడ్డలు తెలిస్తే ఉన్నంతలోనే ఉన్నతంగా జీవించగలుగుతాం!

**వయం భగవంతః స్యామ**

మనమందరమూ భాగ్యశాలురమవుదుముగాక!

* * *

పాఠకులు తమ భవిష్యత్తుకు సంబంధించి ఏమైనా సందేహాలుంటే ఈ క్రింది వివరాలు రాసి పంపండి.

పేరు ..............................

పుట్టిన తేదీ ..............................

పుట్టిన సమయం ..............................

పుట్టిన ఊరు (మండలం) ..............

ప్రశ్న ..............................

**మీ ప్రశ్నలు పంపవలసిన చిరునామా**

**అదృష్ట రత్నజ్యోతి**
ఆంధ్రజ్యోతి దినపత్రిక
ప్లాట్ నెం.76, అశ్విని లే-అవుట్,
జూబ్లీహిల్స్, హైదరాబాద్-500 033

# అదృష్ట రత్నజ్యోతి

**సి.డి., తెనాలి**

**మా మనవరాలి జన్మకుండలి సంపూర్ణంగా, నిర్మొహమాటంగా వివరించగలరు.**

ఈ జన్మకుండలి ప్రకారం-
నక్షత్రం స్వాతి. తులా రాశి.
2026 జూన్ వరకూ గురు దశ. 2026 జూన్ నుండి 2045 మార్చ్ వరకూ శని దశ. 2045 మార్చ్ నుండి 2061 డిసెంబర్ వరకూ బుధ దశ. పిదప కేతు, శుక్ర దశలు.

**కంట్రోలింగ్ ఫ్యాక్టర్స్:** గురునికి కుజ రవి శుక్రులు. శనికి గురు రాహు కుజ శుక్రులు. బుధునికి కేతు శుక్రులు. కేతువుకు శని చంద్రులు.

**యోగాలు :** 1. ఉభయచర యోగం. పని చేస్తుంది. 2. బుధాదిత్య యోగం. ఇవికాక చెప్పుకోదగ్గ యోగాలు లేవు.

సూర్యునికి ఇరువైపులా గ్రహాలుండి బలం పుంజుకున్న ఈ జన్మకుండలి చంద్రునికి ఇరు పక్కలా ఎవరూ లేకపోవడంతో కొంత బల హీనపడింది. లగ్న అష్టమ షష్టమాధిపతుల మధ్య పరివర్తనతో బలహీనపడిన ఈ ఛార్ట్ ఆ చెయిన్ 'చెదరడం'తో కొంత కుదురుకుంది.

1. వ్యయాధిపతి చంద్రుడు తృతీయంలో పడడం, అధిపతికి అష్టమ స్థితి... వెరసి ఒకటే సంతానం, తోబుట్టువులుండరు.

2. గురువు అనుగ్రహం ఉంటే తప్ప వివాహం జరగదిక్కడ. అంటే ఆయన "నేనొచ్చి వివాహాన్నిస్తానంటాడు. అంటే దీనర్థం వేరొకరు వివాహాన్నివ్వలేరు. అలాగే ఆయన వరకూ ఆగాలి.

3. కుజశుక్రుల అభిముఖ గమనం... అది అష్టమంలో జరగడం. కనుక మాంగల్యం బలోపేతం చేసుకోవడానికి రెమిడీస్ పాటించాలి. గ్రహయుద్ధం.

4. లగ్నాధిపతికి అష్టమ భాగ్య సంబంధం... దీని ఫలితం జీవితంలో చాలా విషయాలు మొదట చెడి, లేకపోతే కలిసి రాక, చివరికి పాజిటివ్ నోట్‌లో ముగియడం.

5. ఇది ఆఖరి జన్మ. శని దశలో- అంటే 17వ ఏట నుండి 36వ సంవత్సరం మధ్య జీవితంలో చూడవలసి వచ్చే వివిధ కోణాల ఫలితం... బుధ దశలో చారిటీ పనులు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు. కేతు దశలో సంపూర్ణ స్థాయిలో ఆత్మ ప్రక్షాళన, ఒక నదీ తీరంలోని నగరంలో నివసించడం జరుగుతుంది.

6. గురుచండాల యోగం ఉంది కానీ చాలా వరకూ పని చేయదు! కొంత ఊరట. పనిచేస్తే ఈ జన్మకుండలి వరకూ సంతానం కలగదు. ఆ కోణంలో ఎంతో కొంత రెమిడీస్ పాటించాలి.

7. శుక్రుని ఉచ్ఛ భంగం. ఎవరి వలన అయితే జీవితంలో కన్ను చెదిరే గ్లామరుంటుందో, జీవితానికో గ్రామరుంటుందో ఆ శుక్రుడు ఉచ్ఛ పట్టీ ఉపయోగం లేకుండా పోవడం... ఈ ఉచ్ఛ భంగం తాలూకు ఫలితాలు బహిర్గతమయ్యేది శని దశలో.

**విద్య :** టెక్నికల్. రెమిడీస్ పాటించి డిగ్రీ అయిందంటే అయిందనిపించాలి.

**వివాహం:** ప్రాథమికంగా ఒక పెద్ద లవ్ ఫెయిల్యూర్. కారణం గురు కుజులు. ప్రోత్సహించేది గురువు. కాకుండా చేసేది కుజుడు.

ఏది ఏమైనా కళ్యాణ ఘడియలు 25వ ఏట. అంటే శనిలో, శుక్రునిలో బృహస్పతి. గురువు హస్తం లేకుండా వివాహం జరిగే ప్రసక్తే లేదు. అబ్బాయి మరో సహదేవుడు. తిలకించితేనే పులకించిపోయే అందం. ఆ కన్నులు చూస్తే టన్నులకొద్దీ ప్రేమ పొంగాల్సిందే! అలాగే జన్మతః ఐశ్వర్యవంతుడు. అందుకేనేమో అంత దృష్టి! 2038 అక్టోబర్ నుండి 2039 నవంబర్ మధ్య కుజదోషం చూపించే జీవితం... భర్తకు గండం... దాటగలిగితే అదృష్టమే! అప్పటికి ఆ కాలానికి మనిషి, జీవితాన్ని ఎలా తీసుకుంటాడో, ఎలా అర్థం చేసుకుంటాడో ఊహించడం కష్టమే! కానీ ఒక్కటి మాత్రం నిజం. జీవితమంటే అదో పెద్ద ఎకౌంట్స్ పుస్తకం! దానిలో మన వరాల్నీ శాపాల్నీ లెక్కించుకోవడమే మనం చేయగలిగే పని!!

**కెరీర్ :** ఉండదు. మొదట్లో చేసినా వానాకాలం ఉద్యోగమే. బుధ దశలో- అంటే 2045 మార్చ్ నుండి ఎక్కువ విదేశాల్లో నివసించడం, చారిటీలు... క్షణం తీరికలేని జీవితం.



**సంతానం :** సంఖ్య 1. శనిలో శుక్రుని లోనే... వివాహం జరిగిన వెంటనే సంతానం అయిపోయేలా జాగ్రత్త తీసుకోవాలి. అంటే 2035 ఫిబ్రవరి నుండి 2036 ఏప్రిల్ మధ్య. అయితే ప్రత్యేకించి సంతానానికి అన్నట్టు కెంపు+పచ్చ ధరించాలి. కుజునికి గట్టి రెమిడీస్ పాటిస్తే సంతానం వృద్ధిలోకి రావడం జరుగుతుంది.

**అదృష్టరత్నం :** కెంపు. జీవితాంతం అసలు సిసలైన స్నేహితుడిలా ఆదుకునే రత్నం ఇది!

**అదృష్ట దిక్కు :** ఈస్ట్ ఫేసింగ్. వెస్ట్ ఫేసింగ్ ఇల్లయితే మొదట విపరీతంగా కలిసొచ్చి మధ్యలో చేతులు దులిపేసుకుంటుంది.

**అదృష్ట రంగు :** తెలుపు+ఎరుపు కూడదు.

**శక్తియుక్తులు :** మనిషి అంటేనే శక్తి స్వరూపం. వినియోగించుకోవడం వారి వారి మీద ఆధారపడి ఉంటుంది. 'శనైః శైలోపి చూర్ణ్యతే' నెమ్మది నెమ్మదిగా ఎంతటి పర్వతాన్నయినా చూర్ణం చేయవచ్చు. ఎంతటి శక్తివంతుడయినా శక్తిని నిల్వ చేసుకోకపోతే క్రమంగా నిర్వీర్యుడై పోతాడు. ఈ జాతకురాలి 'శక్తి నిలవల' మీద ఈమె జాతకం ఆధారపడి ఉంటుంది. నూటికి తొంభై మందిలో శక్తి నిరుపయోగమైపోయేది 'పర బుద్ధిర్వినాశాయ' ఇతరుల గురించి ఆలోచించి, గుండెలు బాదుకోవడంలోనే చాలా మందికి శక్తి నష్టం జరిగేది. అలాగే ఒక వరం లేదా శాపం తాలూకు టెన్యూర్ అర్థం చేసుకోగలిగితే ఆ శాపానికీ, దాని విరుగుడుకూ కొన్ని సంవత్సరాల ముందు నుండే పరిహారాలు పాటించుకుంటూ వెళ్ళాలి. ఫలితముంటుంది!

పుస్తక ప్రపంచంలో ఒక మహా ఆవిష్కారం **'అధినేత'**. 1992లో సంచలనం సృష్టించిన **రమేశ్చంద్ర మహర్షి** విరచిత **'అధినేత'** ఇప్పుడు ఎమెస్కో వారి ద్వారా మార్కెట్లోకి విడుదలయింది. ప్రతులకు : **92465 82255.**
Advt

ఈ వారం కథ

# ఒక తల్లి

కాట్రగడ్డ దయానంద్

**అప్పుడే మాగన్నుగా కన్నంటుకుంది సుజాతకు.**

**అంతకుముందే సృజన్‌ని పైకి లేపి, మెల్లిగా కూర్చోబెట్టి ఒక్కో ముద్దా అన్నంపెట్టి తడిచేత్తో మూతి తుడిచి మళ్లీ పడుకోబెట్టింది. ఖాళీ అయిన గిన్నెల్ని సర్దే ఓపిక కూడా లేక వాటినట్లాగే పొయ్యి గట్టుమీదే ఉంచి పక్క అయినా పరుచుకోకుండా మంచమ్మీద వాలిపోయింది.**

ఇరవై ఏళ్లవాడు, నూనూగు మీసాల గుండ్రటి వెల్తురు ముఖం, బలిష్టమైన రెండుచేతుల్తో పెద్దకప్పును పైకెత్తి మోస్తూ "అమ్మా! లే! నిద్ర లే! ఏం తెచ్చేనో చూడు. ఫుట్‌బాల్ ఆటలో నేనే ఛాంపియన్‌ని. నీకోసమే నమ్మా ఇది" అని తట్టిలేపుతున్నాడు.

కొడుకు తన కల నిజం చేసాడన్నట్లు సుజాత ముఖంలో చిరునవ్వు...

హైస్కూలు రోజుల్లో సుజాత అన్ని ఆటలూ ఆడేది. కబడ్డీలో కూతకెళ్లిందంటే పాయింటు రావాల్సిందే. వాలీబాల్‌లో వల మీదికెగిరి బంతిని అటువైపుకి మళ్లీ రాకుండా దించేది. కోకో ఆటలో కో అని వెనక కూత పెట్టారంటే చాలు. అవతలి పక్షం ఆటరాలు వీపుమీద చరుపు పడాల్సిందే. ఆటల్లో అంత ఉత్సాహం ప్రదర్శించేది. సుజాత ఏ జట్టులో ఉంటే ఆ జట్టుదే గెలుపు. వార్షికోత్సవాల్లో స్టేజి ఎక్కి ఎన్నో బహుమతులు అందుకునేది. హైస్కూలు చదువు కాగానే కేవలం ఆటల కోసమే అలిగి, గొడవపడి మరీ తల్లిని ఒప్పించి మరీ కాలేజీలో చేరింది. అట్లా ఎన్నాళ్లో గడవలేదు. వ్యవసాయ కుటుంబం కావడాన పంటలు పండితేనే ఏదైనా- పండిందానికి ధరలుంటేనే ఏ పని చేసినా - అప్పుల్తో ఇల్లు గడవటమే గగనమైన రోజులవి. చదువుకోవాలన్న ఆశలూ, ఆటల్లో ఎన్నెన్నో గెలవాలనుకున్న ఆకాంక్షలూ అన్నీ అడియాసలయ్యాయి సుజాతకు.

ఇన్నాళ్లకు తను గెలవలేనిది తన కొడుకు గెలిచాడని నిద్రలోనే మరింత నవ్వుకుంది సుజాత. అప్పుడే ఖంగున ఏదో మోగింది. కొడుకు మంచం దగ్గరి ముక్కాలిపీట మీది నీళ్ల చెంబు దొర్లి కిందపడింది. నీళ్లు చింది నిద్రలో ఉన్న సుజాత మీద కూడా పడ్డాయి.

గబుక్కున లేచి కూర్చుంది సుజాత. ఎలుక ఒకటి ఖాళీ అయిన గిన్నెల్ని గలగలలాడిస్తూ ఇంటిచూరులోకి పారిపోయింది. లేచి లైటు వేసింది. వెల్లకిలా పడుకుని పైకి చూస్తున్న సృజన్ దగ్గర నిలబడింది. వాడి కళ్లల్లో ఏదో బాధ...వాడు నోటితో చెప్పకపోయినా కళ్లు చూసి వాడిని చదవటం ఎప్పుడో నేర్చుకుంది సుజాత.

మంచంలో పడుకోబెట్టిన వాడు పడుకోబెట్టినట్లే ఉంటాడు. అటూ ఇటూ శరీరాన్ని కదిలించలేడు. ఈ మధ్య చేతులు కూడా లేపలేక పోతున్నాడు.

"అమ్మా! ఊపిరాట్టం లేదమ్మా" అన్నాడు తల్లి రావటం గమనించి.

రెండు మూడు రోజుల్నుంచి రాత్రులు పడుకునే ముందు ఆ మాటే అంటుంటే ఊపిరితిత్తుల్లో నెమ్ము చేరిందేమో అనుకుని జామాయిలు పూస్తూ వచ్చింది. ఇప్పుడు కూడా వాడి తల దగ్గరున్న జామాయిలు మూతతీసి కాస్త గుండెల మీద రాసింది. ఇంకాస్త తీసుకుని వాడి ముక్కులకు వాసన చూపించింది. వాడు కళ్లు మూసుకోగానే తలుపు తీసుకుని బయటకెళ్లింది. పందిరి కింద మంచమ్మీద రమణయ్య నిద్రపోతున్నాడు.

చల్లటి చలిగాలి రివ్వున వణికించింది. వెన్నెల మసకమసగ్గా ఆకాశమ్మీంచి భూమ్మీదకు రావాలని ప్రయత్నిస్తోంది. దుమ్ము రాల్తున్నట్లు అతి సన్నని రేణువులుగా మంచు భూమండలాన్ని కప్పివేస్తోంది. ఇంటి ముందరి చెట్లు, మొక్కలు నిలకడగా తపస్సు చేసుకుంటున్న మునుల్లా నిలబడున్నాయి. ఆ కనువెల్తుర్లో ఆరుబయట ఆలోచిస్తూ నిలబడింది సుజాత. "అమ్మా!" అని ఈసారి గట్టిగానే కేక పెట్టాడు సృజన్. చలిగాలి కంటె ఎక్కువగా వణికిపోయింది సుజాత. లోపలకు పరుగెత్తింది. శ్వాస గట్టిగా పీలుస్తున్నాడు సృజన్.

"ఊపిరాట్టం లేదమ్మా! గుండెల్లో బరువుగా ఉందమ్మా! డాక్టరు దగ్గరకు వెడదాం" అన్నాడు తల్లిరాగానే.

గబగబ మళ్లీ కాస్త జామాయిల్ తీసుకుని గుండెలమీదా, గొంతుమీదా, ముక్కుమీదా పూసింది.

బయటికొచ్చి రమణయ్యను తట్టిలేపి



బొమ్మలు : అక్బర్

"పిల్లోడు ఆయాసపడుతున్నాడు. ఆసుపత్రికి వెడదామంటున్నాడు" అయోమయంగా చూస్తున్న రమణయ్యతో అంది.

రమణయ్య ఒక్క ఉదుటున ఇంటోకొచ్చి కొడుకుని చూసాడు. శ్వాస వదుల్తుంటే శబ్దం కూడా వస్తోంది. వెంటనే ఊళ్లోనే ఉండే తెలిసిన ఆటోవాడికి ఫోన్ చేసి రమ్మన్నాడు. కాసిని గుడ్డలు సర్దుకుని ఇంటికి తాళంవేసి సృజన్‌ని ఎత్తుకుని ఆటోలో కూర్చోబెట్టి బయలుదేరారు.

అప్పుడే రెండోఆట సినిమా వదిలినట్లున్నారు. జనం గుంపులు గుంపులుగా, నడచి కొందరు, మోటారు సైకిళ్ల మీద కొందరు, ఆటోల్లో కొందరు హడావుడిగా వెళ్లిపోతున్నారు. నిండుగా కనిపించిన రోడ్డంతా కాస్సేపట్లోనే నిర్మానుష్యమైంది. రెండుమూడు ఆసుపత్రుల దగ్గర కెళ్లారు. ఒకచోట డాక్టరు లేడన్నారు. ఇంకోచోట ప్రాణవాయువు లేదన్నారు. మరోచోట ఈ కేసును చూడమని తేల్చేసారు. ఆఖరుకి ఊరికి రెండు మైళ్ల అవతలున్న మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో చేర్చారు.

ఆసుపత్రిలో చేర్చిన గంటకల్లా సృజన్‌ని శీతల గదిలోకి మార్చి కృత్రిమశ్వాస పెట్టారు.

నోటిలో గొట్టంవేసి ఆక్సిజను పంపడం మొదలుపెట్టారు. మరో రెండు రోజులు గడిస్తేగాని ఏమీ చెప్పలేమని వైద్యులు చెప్పారు. రోజుకు రెండు సార్లు మాత్రమే లోపలకు వెళ్లి చూడనిస్తున్నారు.

సృజన్ గొంతులోంచి మాట రావడం లేదు. మాట్లాడబోతాడు గాని మాట బదులు చిన్న శబ్దంతో గాలిమాత్రమే బయటకొస్తోంది. కాస్సేపు అట్లా కొట్టకలాడిన తర్వాత వాడి కళ్లు అశక్తతతో మూసుకుంటాయి.

మాట్లాడే మాట్లాడే పిల్లవాడు ఇంత హఠాత్తుగా ఆ స్థితికి చేరతాడని సుజాత గానీ, రమణయ్యగానీ ఊహించలేదు. ఇద్దరికీ ఎటూ పాలుపోని స్థితి...ఇద్దరూ ఆ శీతల గదిబయట కుర్చీలలో పగలంతా కూర్చుంటూ, రాత్రులు అక్కడే కునికిపాట్లు పడుతూ ఉన్నారు. ప్రవాహంలా వచ్చివెడుతున్న బంధువులు, స్నేహితులు ఏమి అడుగుతున్నారో, ఏమి చెబుతున్నారో కూడా తెలీనిస్థితి...

వారంరోజులు గడిచినా సృజన్‌లో ఏ మార్పూ లేదు. వైద్యులు గొట్టాలు తీసి గొంతు దగ్గర రంధ్రం చేసి వెయ్యాలనీ, గొట్టాలతో సమస్యలు రావచ్చనీ చెప్పారు. మరింత అయోమయంలో పడ్డారిద్దరూ.

"ఎంత కాలమిట్లా? పిల్లోడు లేచి కూర్చుంటాడన్న నమ్మకం లేదు. రోజుకి పాతిక ముప్పయి వేల ఖర్చు, మళ్లీ గొంతు కాడ రంధ్రం వెయ్యాలంటున్నారు. ఎన్నాళ్లు వాడికీ అవస్థ, ఇంటికి తీసుకపోతే సరి" అని రమణయ్య వైపు బంధువులూ, సుజాత వైపు బంధువులూ సలహాలిచ్చారు.

"ఎట్టనో కట్ట నచ్చ చెప్పండయ్యా వాళ్లకు, ఈ ఆసుపత్రోల్లు డబ్బులకోసం ఎటూ తేల్చరు. ఇట్టనే రోజులకు రోజులు గడిపేస్తారు. లక్షలకు లక్షలు మింగేస్తారు. ఇప్పటికే మూడు దాటిపోయిందంట. ఎన్నాళ్లున్నా ఇట్టనే చేస్తారు" రమణయ్య మిత్రుడొకడు బంధువుల్ని ప్రాధేయపడుతున్నాడు.

మరో రెండు రోజుల తర్వాత డాక్టర్లు రమణయ్యను, సుజాతను పిల్చి చెప్పారు.

"మందులు మార్చి మార్చి ఇస్తున్నాం. ఊపిరితిత్తుల కండరాలక్కూడా వ్యాధి పాకినట్లుంది. పరిస్థితిలో పెద్దమార్పేమీ లేదు. ఉన్నన్నాళ్లూ ఇట్లాగే శ్వాస ఇవ్వటం- లేదంటే మీ ఇష్టం - మీరు ఎప్పుడు కావాలంటే అప్పుడు ఇంటికి పంపిస్తాం."

రమణయ్య సుజాతవైపు చూసాడు. ఆ చూపుల్నుంచి బయటపడి గబగబా వచ్చి కుర్చీలో కూలబడింది సుజాత. లోపల్లోపల ఆమెను ఏదో తొలుస్తోంది. ఎవరెవరో వచ్చి ఆమె చుట్టూ చేరుతున్నారు. ఎవర్నీ చూడదలుచుకోలేదామె. ఎవర్నీ పలకరించాలని లేదామెకు. అట్లాగే మగతలోకి జారుకుంది.



**గబుక్కున లేచి కూర్చుంది సుజాత. ఎలుక ఒకటి ఖాళీ అయిన గిన్నెల్ని గలగలలాడిస్తూ ఇంటిచూరులోకి పారిపోయింది. లేచి లైటు వేసింది. వెల్లకిలా పడుకుని పైకి చూస్తున్న సృజన్ దగ్గర నిలబడింది. వాడి కళ్లల్లో ఏదో బాధ...వాడు నోటితో చెప్పకపోయినా కళ్లు చూసి వాడిని చదవటం ఎప్పుడో నేర్చుకుంది సుజాత.**

●●●

చదువు మానేసిన నాలుగేళ్లకు సుజాత పెళ్లి రమణయ్యతో జరిగింది. పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగం రమణయ్యది. వేళాపాళాలేని ఉద్యోగం పొద్దునెప్పుడో వెళితే ఏ అపరాత్రికో ఇంటికి చేరేవాడు. బందోబస్తుకని వెళ్లి రోజుల తరబడి బయట ఊళ్లలో ఉండేవాడు. పెళ్లైన ఏడాదికే కొడుకు పుట్టడంతో - వాడి ఆలనాపాలనతోనే సరిపోయేది సుజాతకు. పిల్లవాడికి మూడోసంవత్సరం రాగానే రమణయ్యని ఒప్పించి ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీలో చేరింది సుజాత. వారం వారం క్లాసులక్కూడా కొడుకును వెంటబెట్టుకుని వెళ్లేది. డిగ్రీచేసి ఎట్లాగైనా వ్యాయామ ఉపాధ్యాయురాలిగా ఉద్యోగం చేస్తూ మళ్లీ ఆటల్లో పడాలన్నది సుజాత తపన.

ఆటల మీద ఇష్టంతో సృజన్‌ని కూడా అయిదేళ్ల వయసునించే స్కూలు గ్రౌండుకు తీసుకెళ్లి పిల్లల ఆటలు చూపించేది సుజాత. వాడూ ఉత్సాహంగా ఆటలు చూసేవాడు. కేరింతలు కొడుతూ బంతితో ఆడుకునేవాడు. పరుగెత్తికెళ్లి కాలితో బంతిని బలంగా తన్నేవాడు. సుజాతకు ఎంతో సంతోషం వేసేది. సృజన్‌కు ఆరేళ్లు వచ్చేటప్పటికి పరుగెత్తుతూ పరుగెత్తుతూ కాళ్లు నిలదొక్కుకోలేక పడిపోయేవాడు. మొదట్లో ఆటల్లో అది మామూలు విషయంగా అనుకుంది సుజాత. రోజులు గడిచేకొద్దీ నాలుగడుగులు వేసేసరికే పడిపోయేవాడు. కిందపడ్డవాడు పైకి లేవటానికి ఎంతో కష్టపడాల్సొచ్చేది. నేలమీద చెయ్యి ఆనించి కాని లేవగలిగే వాడు కాదు. డిగ్రీ చివరి పరీక్షలకొచ్చింది సుజాత. డాక్టర్ల దగ్గరకు వెళ్లడానికి రమణయ్యకు వీలయ్యేది కాదు.



సుజాతే ఇద్దరు ముగ్గురు డాక్టర్ల దగ్గర చూపించింది. ఒక సంవత్సరంపాటు మందులు వాడినా తగ్గకపోవడం అటుంచి నడవాలంటే భయపడి ఏడ్చేవాడు.

ఎవరో చెబితే తిరుపతి బర్డ్స్ ఆసుపత్రిలో డాక్టర్ విష్ణుగారి దగ్గరకు పిల్లవాడిని తీసుకెళ్లింది సుజాత. సృజన్ పరిస్థితేమిటో అప్పుడర్థమయింది సుజాతకు. పిల్లవాడికి సీపీకే పరీక్ష చేయించాడు డాక్టరు. పాజిటివ్ వచ్చింది. లక్షల్లో ఒకరికొచ్చే కండరాల క్షీణత జబ్బు అని తేల్చిచెప్పాడు డాక్టరు.

"కాళ్ల దగ్గర్నుంచి మొదలై శరీరంలోని అన్ని భాగాలకు పాక్కుంటూ కండరాలన్నీ క్షీణించి పక్షవాతం వచ్చినట్లు చేసే జబ్బమ్మా ఇది. దీనికి మందు ఇంకా కనుక్కోలేదు. శరీరాన్నంతా పని చెయ్యకుండా చేసి మనిషిని తినేస్తుందమ్మా ఈ జబ్బు. దీన్ని ఎదుర్కోవాలంటే ధైర్యం ఉండాల్సింది తల్లిదండ్రులకమ్మా! పిల్లవాడ్ని మానసికంగా దృఢంగా తయారు చేయాలమ్మా. ముఖ్యంగా తల్లిగా నీ బాధ్యత పెద్దది తల్లీ! ఎప్పుడూ కుంగిపోకూడదు". డాక్టర్ విష్ణుగారు చెప్పిన మాటలు విని హతాశురాలైంది సుజాత. తట్టుకోలేక అక్కడే ఏడ్చింది. ఈ వ్యాధికి మందు ఎప్పుడైనా కనుక్కోవచ్చని, ఆ మంచి రోజు కోసం ఎదురుచూడమని డాక్టరు గారు ఓదార్చారు.

ఆ రోజునుంచే మొదలైంది సుజాత అన్వేషణ. ఆయుర్వేదంలో ఆకుపసరులతో మర్దనా చేసి జబ్బు తగ్గిస్తారని చెబితే తిరుపతిలోనే మూడునెలలపాటు గది అద్దెకు తీసుకుని, రమణయ్యకు సెలవు దొరక్కపోతే తను ఒక్కతే ఉండి వైద్యం చేయించింది. హైదరాబాదులో దీనికి మంచి హోమియో వైద్యం ఉందని ఎవరో చెప్పారని పిల్లవాడిని అక్కడకూ తీసుకెళ్లింది. ఒక సంవత్సరంపైనే వైద్యం చేయించింది.

అయినా సంవత్సరం గడిచేసరికి సృజన్ నడవలేని స్థితి కొచ్చాడు. ఎక్కడకు వెళ్లాలన్నా ఎత్తుకుని తీసుకువెళ్లాల్సిందే. కాళ్లు కదిలించలేని స్థితి - ఉద్యోగంలో వీలు చిక్కినపుడల్లా రమణయ్య వెంట వచ్చేవాడు. వీలుకాకపోతే సుజాతే ఎంతదూరమైనా వెళ్లాల్సి వచ్చేది. కేరళ తీసుకెళ్లింది. రిషీకేష్ తీసుకెళ్లింది.

సృజన్‌కు పదేళ్లవయసు వచ్చేటప్పటికి పూర్తిగా అలసిపోయింది సుజాత. వాడిని మోయలేని స్థితి కొచ్చింది. పిల్లవాడు పెరిగేకొద్దీ జబ్బు పైపైకి పాకసాగింది. కాళ్ల నుంచి మోకాళ్లపైకి, అక్కడ నుంచి నడుముకి... ఎక్కడ కూర్చోబెడితే అక్కడే కూర్చోవటం, ఎక్కడ ఎట్లా పడుకోబెడితే

> **రమణయ్య సుజాతవైపు చూసాడు. ఆ చూపుల్నుంచి బయటపడి గబగబా వచ్చి కుర్చీలో కూలబడింది సుజాత. లోపల్లోపల ఆమెను ఏదో తొలుస్తోంది. ఎవరెవరో వచ్చి ఆమె చుట్టూ చేరుతున్నారు. ఎవర్నీ చూడదలుచుకోలేదామె. ఎవర్నీ పలకరించాలని లేదామెకు. అట్లాగే మగతలోకి జారుకుంది.**

అక్కడే అట్లాగే ఉండటం - ఒక గడ్డకట్టిన చైతన్యంలా కనబడేవాడు సృజన్.

లోలోన ఎంత కుమిలిపోతున్నా పిల్లవాడి దగ్గర మాత్రం ఎంతో ధైర్యాన్ని కనబరిచేది సుజాత.

సృజన్‌కు అక్షరాలు నేర్పింది. గుణింతాలు నేర్పింది. పుస్తకాలు చదవటం అలవాటు చేసింది. పాత చందమామలు, బాలమిత్రలు సేకరించి ఇచ్చింది. ఎదిగేకొద్దీ దినపత్రికలూ, వార పత్రికలూ చదవే అభిరుచిని అలవరిచింది. దూరదర్శన్‌లో ఆటల్ని చూపించింది. ఆటల్లో ఉన్న మెలకువల్ని వివరించింది. వాడిని ఎప్పుడూ ఏదో ఒక ఆలోచనలో, వ్యాపకంలో గాఢంగా ఉండేట్లు తీర్చిదిద్దింది సుజాత.

ఎప్పుడూ వాడికెదురుగానే ఉండేది. తన ఆశలూ, ఆకాంక్షలూ కుప్పకూలినా కొడుకులో మనోధైర్యం నింపడానికి ప్రయత్నం చేసింది. పెళ్లిళ్లు, పేరంటాలూ మరిచిపోయింది. ఎప్పుడో అత్యవసరమైతే తప్ప ఇల్లు వదిలేది కాదు. అదీ రమణయ్యకు వీలై ఇంట్లో ఉంటేనే!

రాత్రులు సృజన్ నొప్పులతో అల్లాడిపోయేవాడు. గట్టి గట్టిగా కేకలు వేసేవాడు. లాలించేది. బుజ్జగించేది. ఏవేవో కబుర్లలో పెట్టి నొప్పుల్ని మరిపించేందుకు చూసేది. అయినా వాడు తట్టుకోలేక మూలుగుతుంటే ఒక్కోసారి గట్టిగా కసిరేది. తిట్టేది. కొట్టబోయేది. తల్లి కోప్పడిందన్న బాధలోనన్నా వాడు నొప్పులు మరిచిపోతాడని ఆశించేది.

సృజన్‌కు ఆరుబయట మంచమ్మీద పడుకోవాలని ఉండేది. కాని సుజాత వాడ్ని మొయ్యలేక పోయేది. పొద్దున స్టేషన్‌కి వెళ్లేముందు గానీ రాత్రి వచ్చింతర్వాత గానీ అరగంటో గంటో వాడ్ని ఆరుబయట పడుకోబెట్టి లోపలికి తీసుకొచ్చేవాడు రమణయ్య. వాడికి అయిదేళ్లు వచ్చిందాకా ఎంత సంబరంగా, మురిపెంగా పెంచుకున్నారో వాళ్లు- ఈ పదిహేనేళ్లలో అంతకు నాలుగింతల వ్యధను అనుభవించారు.

టీవీలో ఆటలు చూసేటప్పుడు యాధృచ్ఛికంగా కాళ్లను కదిలించబోయేవాడు. చేతుల్ని ఆడించబోయేవాడు. తర్వాత గుర్తొచ్చి నిరాశగా, "అమ్మా! ముందు నాటికైనా నా జబ్బుకు మందొస్తుందంటావా? ఈ జబ్బు తగ్గి నేను మళ్లీ ఫుట్‌బాల్ ఆడతానంటావా?" అని అడిగేవాడు. అటువంటి సమయాల్లో పంటిబిగువున బాధను భరిస్తూ అది కళ్లల్లో కనబడకుండా ఎంతో ధైర్యం చెప్పేది సుజాత.

•••

ఎవరో తట్టిలేపారు సుజాతను.

ఉలిక్కిపడి చుట్టూ చూసింది. నడవ అంతా మనుషులతో నిండి ఉంది. ఎవరు తట్టిలేపారో, వాళ్లేం చెబుతున్నారో, చుట్టూ ఎవరెవరున్నారో గమనించే స్థితిలో లేదు సుజాత. గబగబా లేచి శీతల గదివైపు వెళ్లింది. కావలి వాడు ఏదో అన్నాడు. వినలేదామె. వాడిని నెట్టుకుని లోపలికెళ్లి కొడుకు మంచం దగ్గర నిలబడింది. మగ

తగా ఉన్నాడు సృజన్. నోట్లోంచి కొద్ది కొద్దిగా నురగలాగా వస్తోంది. ముఖం మాత్రం తేటగా ఉంది. ఏ ఆందోళనా లేని ముఖం - ఏదో స్వప్నలోకంలో విహరిస్తున్నట్లున్నాడు. అక్కడ తల్లితో ఏఏ ఆటలు ఆడుతున్నాడో! పత్రికల్లో వచ్చిన ఏ వార్తల గురించి, కథల గురించి తండ్రితో చర్చిస్తున్నాడో!

> ఉలిక్కిపడి చుట్టూ చూసింది. నడవ అంతా మనుషులతో నిండి ఉంది. ఎవరు తట్టిలేపారో, వాళ్లేం చెబుతున్నారో, చుట్టూ ఎవరెవరున్నారో గమనించే స్థితిలో లేదు సుజాత. గబగబా లేచి శీతల గదివైపు వెళ్లింది. కావలివాడు ఏదో అన్నాడు. వినలేదామె.

హఠాత్తుగా కదిలాడు సృజన్. కళ్లు తెరిచి తల్లిని చూసాడు. పెదాలమీద పువ్వుల్ని పూయించాడు. ఏదో మాట్లాడబోయాడు. తల్లి చేత్తో వారించింది. వాడి చెయ్యి అందుకుని నుదురును తడిమింది. తల్లి ముఖంలోకి ప్రశాంతంగా చూస్తున్నాడు సృజన్. గొట్టాలు ఎప్పుడు తీస్తారని కంటి సైగలతో తల్లిని అడిగాడు. వాడి చెవికి మాత్రమే వినబడేటట్టు "ఇంకో నాలుగురోజుల్లో ఇంటికెడదాం" అని ధైర్యం చెప్పింది. వాడి కళ్లల్లో వెలుగు. "నాన్నను పంపించనా?" అంది. కళ్లతోనే వాడి జవాబు. కాసేపు నిలబడి బయటికొచ్చి రమణయ్యను లోపలికి పంపింది. కుర్చీలో కూర్చుని మళ్లీ కళ్లు మూసుకుంది సుజాత. చుట్టూ చాలామందే ఉన్నారు. పుట్టింటివాళ్లు, అత్తింటివాళ్లు. దగ్గరగా ఆడవాళ్లు, దూరంగా మగవాళ్లు కాస్త అవతలగా స్నేహితులు...అందరూ సుజాతవైపే చూస్తున్నారు. ఎవరితోనూ మాట్లాడలేదు సుజాత.

రమణయ్య శీతల గదిలోంచి నేరుగా సుజాత దగ్గరకొచ్చాడు. ఆమెను తట్టిలేపి ఆమె కళ్లల్లోకి చూసాడు. పొద్దుట్నుంచీ ఆ చూపుల మర్మం ఆమెకు అందుతోంది. అక్కడ నిలబడ్డ మిగతా వాళ్లను కూడా చూసిందామె.



చూపుల్ని చదవటం ఇప్పుడు కాదు... పదిహేనేళ్ల క్రితమే మొదలుపెట్టింది ఆమె.

రమణయ్య వైపు తిరిగి స్థిరంగా అంది.

"నా బిడ్డ ఉన్నన్నాళ్లు ఉంటాడు. అది వాడిష్టం. నాకు రెండుపూటలా వెళ్లి చూసొచ్చే అదృష్టం ఎన్నాళ్లుంటే అన్నాళ్లు. ఖర్చంటావా? నేను దిక్కులేనిదాన్నయినా ఫర్వాలేదు. నా ఒంటిమీద ఉన్నవన్నీ ఒలిచిస్తా. అవి సరిపోకపోతే నా ఎకరం చేను అమ్మేద్దాం. ఏమో! మోడుబారిన చెట్లు కూడా అదునులో చిగురించటంలా, ఏ మందైనా పనిచేసి నా కొడుకు లేచి కూర్చుంటాడేమో!" చెప్పేసి ఆమె మళ్లీ కళ్లు మూసుకుంది.

ఆమె చుట్టూ ముసురుకున్న నీడలు చెల్లాచెదురు కాసాగాయి.

(సాహిత్యా! మమ్మల్ని క్షమించు)

రచయిత సెల్ : 94902 18383

ఈ వారం కవిత



# సాఫల్యం

నువ్వు లేకుండా
నా స్పర్శ నాతోనే ఉంటుంది
అదిప్పుడు ఒంటరిది.

బస్సుల్లో రైళ్లలో
విమానాల్లో
దేనికోసమో వెతుకులాట!
నాలోంచి వెళ్లిపోయి
పరిభ్రమిస్తున్న హృదయం
అదిప్పుడు ఒంటరిది.

ఎప్పుడో ప్రాచీనకాలం నాటి
నులివెచ్చదనం కోసం
ఎదురుచూస్తున్న
గడ్డకట్టిన తృష్ణ
అదిప్పుడు ఒంటరిది.

నేను రాయిలాగే మిగిలినా
విడిపోతూ
మెత్తగా తగుల్తున్న నా నీడ
అదిప్పుడు ఒంటరిది.

మనసులోని వాక్యాలు
రాలిపడుతున్నాయి
వాటిని యేరి
యథాస్థానాల్లో పెట్టలేను
అన్వయం తప్పిన
భావన కోసం తపన
అదిప్పుడు ఒంటరిది.

నా కవిత
నాలోనే కొట్టుమిట్టాడుతుంది
వెలికిరాదు
వెలిసిపోదు
అణచిపెట్టలేని
అణు పరమాణువుల సంగ్రామం
ఏదైనా విస్ఫోటనంతోనే ముగుస్తుంది
ఇప్పుడిక ఒంటరితనం లేదు.

- డా. ఎన్.గోపి, 93910 28496

# పోరు పాటల పూలతోట




అరవైకి పైగా కవి, గాయక, వాగ్గేయకారులచే అనేక సందర్భాలలో రచించబడి, అనేక వేదికలపై పాడబడి, ప్రజాభిమానం చూరగొన్న కొన్ని పాటల సమాహారమే ఈ సంకలనం. తెలంగాణ తల్లి ఆర్తి, ఆవేదన, ఆవేశం, ఆకలి మంటలు, అవమానం, ఆత్మగౌరవాలను - ప్రతి అక్షరంలో పలికించే పాటలే ఈ పుస్తకంలోని ప్రతి పేజీలోనూ ప్రతిధ్వనిస్తాయి. తెలంగాణ ఉద్యమ ప్రస్థానాన్ని మన కళ్ళముందు ఆవిష్కరిస్తాయి.

తెలంగాణ మలిదశ పోరాటంలో పాటది ప్రముఖ పాత్ర. ఉద్యమం అనేక ఆటుపోటులకు గురైనా పాట మాత్రం ఎప్పుడూ పైకెగసే ఉంది. ఉద్యమాన్ని ఉరికించింది. ఉద్యమానికి ఊపిరులూదింది. ఉద్యమకారులను ఉగ్రూతలూగించింది. సామ్రాజ్యవాద ప్రభావంలో, సాఫ్ట్‌వేర్ మాయాజాలంలో సాహిత్యం, కళలు అడుగంటుతున్న వేళలో కూడా తెలంగాణ పాట మారుమ్రోగింది. దూమ్ధామ్ చేసింది. దిశానిర్దేశమూ చేసింది. దాని ప్రభావానికి ఈ తరమంతా సాక్ష్యమే!

గద్దర్, జయరాజ్, అందెశ్రీ, భూపాల్, రడం శ్రీను పాటలు ఈ సంకలనానికి మణిహారాలు. తెలంగాణ తల్లి వెతలను కళ్ళకు కట్టినట్లు వర్ణిస్తాయి గూడ అంజయ్య గీతాలు. ఉస్మానియా, కాకతీయ విద్యార్థుల పోరాటపటిమను కీర్తిస్తూ సాగే అభినయ శ్రీనివాస్గేయం, క్యాంపస్లన్నీ పోలీసు క్యాంపులాయెనంటూ సాగే నలిగంటి శరత్ పాటలు స్వరాష్ట్ర సాధనకు కత్తులు నూరుతాయి. వీరులకు వందనం చేసే దరువు ఎల్లన్న పాట ఎప్పటికీ అజరామరమే! తెలంగాణ సంప్రదాయాలను స్మరిస్తూ సాగే నందినీ సిద్ధారెడ్డి పాటలో బతుకమ్మ, బోనాలు, శివసత్తులు, పీరీలు పాఠకులను మైమరపిస్తాయి. తెలంగాణ సాధించడానికి బతికే ఉండాలని కోరే వడ్డెబోయిన శ్రీనివాస్ గీతం చక్కటి సందేశంతో కూడినది. ఇంత మంచి సంకలనం తీసుకొచ్చిన జయధీర్ తిరుమలరావు ఎంతో అభినందనీయుడు.

**- శ్రీరామకవచం**

**ఒక్కొక్క పాటేసి...** (తెలంగాణ నూటొక్క పోరుపాటలు)
**పేజీలు :** 262, **వెల :** రూ. 150
**ప్రతులకు :** ప్రముఖ పుస్తక కేంద్రాలు

# ❖ కొత్త పుస్తకాలు

**నూ**రు బొమ్మలతో నూరు కథల్ని అందించిన పుస్తకం ఇది. దీన్లోని దాదాపు ప్రతి కథా జానపద సౌరభాన్ని గుబాళించేదే! అయినా వీటిని యుక్తి కథలు, కట్టు కథలుగా వర్గీకరించారు రచయిత. దాంతోపాటు కథ రాసేందుకు ప్రేరేపించిన సందర్భాలను, అంతకు ముందు విన్నామనిపించే కథల పోలికలను ఉటంకిస్తూ

## కథా శతకం




ఆ కథలకు 'కాకి ఎంగిలి కథలు' అనే నామకరణం కూడా చేశారు. అలాంటి కథే 'తథాస్తు దేవత తమాషా!'. ఓ ఆంగ్ల సినిమా ముగింపు సన్నివేశం ఆధారంగా అల్లిన ఈ కథ భస్మాసురుడి పౌరాణిక కథను గుర్తుకుతెస్తుంది.

'చదువుతో కూడా జీవహింసే' అనే కథా రచనలో రచయిత కొంత జాగ్రత్త పాటించాల్సిందని అనిపిస్తుంది. పిల్లల్లో చదువు పట్ల సాధారణంగా ఉండే విముఖతను సమర్థించే విధంగా కాకుండా చదువు పట్ల మక్కువను పెంచేదిగా కథను మలిచి ఉంటే బాగుండేది. కథకొక బొమ్మ చొప్పున నూరు కథలకు నూరు బొమ్మలు ముద్రించటం ఈ పుస్తకం ప్రత్యేకత.

**- జి. కవిత**

**కథాశతకం**, జి.వి.ఎల్.నరసింహారావు
**పేజీలు :** 334, **ధర :** రూ. 300
**ప్రతులకు :** విశాలాంధ్ర

# ❖ కవితా స్వీకారం

**2013 కవిత**
**సంపాదకులు :** పాపినేని శివశంకర్, దర్భశయనం శ్రీనివాసాచార్య
**పేజీలు :** 158, **వెల :** రూ. 120
**ప్రతులకు :** నవోదయ, ప్రజాశక్తి

***

**అసంఖ్యాక నక్షత్రాలు/ఒక ఆకాశం**
**రచన :** విజయచంద్ర
**పేజీలు :** 160, **వెల :** రూ. 100

**లోపలి మెట్లు**
**రచన :** నిర్మలారాణి తోట
**పేజీలు :** 130, **వెల :** రూ.100
**ప్రతులకు :** ప్రముఖ పుస్తక కేంద్రాలు

***

**నింగికెగిరిన చెట్టు**
**రచన :** డా. సి. నారాయణరెడ్డి
**పేజీలు :** 206, **వెల :** రూ.200
**ప్రతులకు :** విశాలాంధ్ర, నవోదయ

***

**మేరా దిల్ కా తుకడాలు**
**రచన :** శ్రీ నాగాస్త్ర
**పేజీలు :** 136, **వెల :** రూ.60
**ప్రతులకు :** 96403 17108

***

**విన్యాసం**
**రచన :** కెంగార మోహన్
**పేజీలు :** 118, **వెల :** రూ. 80
**ప్రతులకు :** ప్రజాశక్తి

***

**స్వతంత్ర సుమాలు**
**రచన :** మధుకర్ వైద్యుల
**పేజీలు :** 120, **వెల :** రూ. 50
**ప్రతులకు :** 98498 48819

***

**ఎగరాల్సిన సమయం**
**రచన :** బాల సుధాకర్ మౌళి
**పేజీలు :** 160, **వెల :** రూ. 80
**ప్రతులకు :** ప్రజాశక్తి, విశాలాంధ్ర

## సర్వస్వం

# వెల్లివిరిసిన భవానీ సృజనకాంతి




నాలుగు దశాబ్దాల సాహిత్య సేవలో కవిత్వం, కథ, నాటకం, నాటిక, పరిశోధన, లలిత గీతాలు, సంగీత రూపకాలు, నవల, వ్యాసం, బాలసాహిత్యం, జీవితచరిత్ర ... వంటి భిన్న ప్రక్రియల్లో కృషి చేసిన చిల్లర భవానీదేవి రచనలివి. పలు ప్రక్రియల్లో ఆమె కలం కదలాడినా కవయిత్రిగానే ఎక్కువ గుర్తింపు తెచ్చుకున్నారు. ఆమె కవిత్వ పరిభాష విశాలమైనది. అంతశ్చేతనను సమర్థవంతంగా ఆవిష్కరించగలరు. 'ఈ తరం స్త్రీవాద కవిత్వంలో స్ఫుటమైన, బలమైన గొంతు'ని రామమోహన్‌రాయ్, 'ఉబలాటం కోసం కాక గుండె ఉద్ధృతితో రాస్తున్న సీరియస్ కవయిత్రి' అంటూ ఎన్.గోపి కితాబులిచ్చారు. దాదాపు 500 పైచిలుకు కవితలు, 23 కథలు, ఆమె రచనలపై ప్రముఖుల అభిప్రాయాలూ అన్నీ 4 సంపుటాలుగా అందుబాటులోకి వచ్చాయిప్పుడు.

**భవాని కవిత్వం** (1973 నుండి 2012) - 1 & 2
**పేజీలు :** 319 + 472, **వెల :** రూ. 450 + 450/-

**తప్తశిల** (కథాసంపుటి), **పేజీలు :** 141, **వెల :** రూ. 250/-

**సృజనకాంతి** (సాహిత్య వివేచన) **పేజీలు :** 240, **వెల :** రూ. 350/-
**ప్రతులకు:** 040 - 2763 6172, విశాలాంధ్ర

# ఆర్తి, ఆర్ద్రతల కలనేతగా...

"ముఖ్యంగా సాహిత్యకారులు ఆకళింపు చేసుకోవలసింది భాష కాదు, మనిషి భాష. అంతరంగంలో మానవీయ దృక్కోణం ఉంటే అనుకోకుండా మంచి రచనలే వెలువడతాయంటారు" సి.ఉమాదేవి. సామాజిక బాధ్యతతో ఎన్నో సమస్యలను పరిశీలించి రాసిన వందకు పైగా వ్యాసాలు, వివిధ రచనలపై ఆమె చేసిన పుస్తక సమీక్షలు, లలిత లలితమైన కవితా వీచికలు, 30 దాకా కథలు ... ఒకేసారి వెలువడి ఉమాదేవి రచనా పటిమ ఏమిటో చెబుతాయి. కథల్లో ఎక్కువగా బాల్యం, వార్ధక్యం దశలకు సంబంధించిన ఇతివృత్తాలుంటాయి. స్త్రీలు ఆర్థికంగా నిలదొక్కుకున్ననాడు ఆత్మవిశ్వాసం పెరగటమే కాదు, సంసారరథం ఒరిగిపోక, నిలకడగా నడుస్తుందనే పలు వాస్తవిక విషయాలను కూలంకషంగా తన వ్యాస సంపుటిలో వివరించారు ఉమాదేవి. అన్ని రచనల్లో అంతర్లీనంగా ఆర్తి, ఆర్ద్రత తొణికిసలాడుతుంటాయి.




**మాటే మంత్రము** (కథలు), **పేజీలు :** 191, **వెల :** రూ. 100

**ఏ కథలో ఏముందో** (సమీక్షలు), **పేజీలు :** 104, **వెల :** రూ. 75

**అమ్మంటే** (కవితలు), **పేజీలు :** 72, **వెల :** రూ. 50

**మంచిమాట - మంచిబాట** (వ్యాసాలు),
**పేజీలు:** 255, **వెల:** రూ. 100, **ప్రతులకు:** ప్రముఖ పుస్తక కేంద్రాలు

**- తహిరో**

## బిట్ బ్యాంక్



ఎలుక బాల్ పాయింట్ పెన్ సైజు కంతలో కూడా దూరిపోతుంది.

- అమెరికాలో ప్రతి ఎనిమిది మంది శిశువుల్లో ఒకరు నెలలు నిండకుండానే పుడుతున్నారు. ఒక సంవత్సరంలో అలా పుట్టే పిల్లల్ని లెక్కిస్తే ఐదు లక్షల మంది దాకా ఉంటున్నారు.



మనిషి గుండె 120 సార్ల కంటే ఎక్కువ కొట్టుకుంటే అనారోగ్యం పాలైనట్టే. అలాంటిది హమ్మింగ్‌బర్డ్ గుండె నిమిషానికి 1200 సార్లు కొట్టుకుంటుందట!

- ఒక మనిషి దేహంలో రెండు నుంచి తొమ్మిది పౌండ్ల దాకా బాక్టీరియా ఉంటుంది.



ప్రపంచంలో ఆకలితో కన్నా స్థూల కాయంతో ఇబ్బంది పడుతున్నావారు ఎక్కువట.

- భూమి మీద ఉన్న చీమల మొత్తం బరువు ఎంతో తెలుసా. మనుషులందరి బరువు కన్నా కూడా ఎక్కువే.

# సినిమా పజిల్

నిర్వహణ : యజ్ఞమూర్తి

## అడ్డం

1. 'గోవిందుడు అందరివాడేలే' చిత్ర కథానాయకుడు (5)
5. జగపతిబాబు, హీరా జంటగా నటించిన చిత్రం (3)
6. లక్ష్మీనారాయణ డైరెక్ట్ చేసిన 'మంచివాడు' (2011) హీరో (3)
8. కన్నడ తార, జాతీయ ఉత్తమ నటి తార ప్రధాన పాత్రధారిగా శేఖర్ యలమంచి తీసిన చిత్రం (2)
10. ఛార్మి, శివాజీ కలిసి నటించిన చిత్రం అటుయిటుగా (2)
12. వేమూరి గగ్గయ్య, కొచ్చర్లకోట సత్యనారాయణ ప్రధాన పాత్రధారులుగా చిత్రపు నరసింహారావు రూపొందించిన చిత్రం 'కృష్ణ...' (4)
14. 1967లో అక్కినేని, 1989లో రాజేంద్రప్రసాద్, 2012లో సునీల్ హీరోగా నటించిన సినిమా పేరు ఒకటే (5)

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 1 | | 2 | | 3 | ● | 4 |
| | ● | | ● | | ● | |
| 5 | | | ● | 6 | 7 | |
| ● | ● | 8 | 9 | ● | | ● |
| 10 | 11 | ● | 12 | | | 13 |
| ● | | ● | | ● | ● | |
| 14 | | | | | ● | |

## నిలువు

1. 'విజయ రాముడు'లో కాంతారావు జోడీ (3)
2. నరేశ్, భానుప్రియ జంటగా బి. భాస్కరరావు రూపొందించిన చిత్రం (4)
3. 'నువ్వులేక నేను లేను' హీరో తలకిందులయ్యాడు (3)
4. జంధ్యాల చిత్రం 'ఓహో నా పెళ్ళంట' హీరో (3)
7. రవితేజ, మహేశ్వరి జంటగా నటించిన చిత్రం (3)
9. ఎన్టీఆర్, శ్రీదేవి, జయసుధ కాంబినేషన్ ఫిల్మ్ (4)
11. 'మనుషులు చేసిన దొంగలు'లో కృష్ణ జోడీ (3)
13. 'షమితాబ్'లో అమితాబ్‌తో పాటు నటించిన తమిళ హీరో (3)

### గత వారం జవాబులు

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 1 గో | పీ | 2 చం | ద్ | ● | ● | 3 ప్ర |
| దా | ● | ద్ర | ● | 4 సా | హి | తి |
| 5 వ | ర | క | ట్నం | ● | ● | ధ్వ |
| రి | ● | ళ | ● | 6 ఆ | 7 మ | ని |
| ● | 8 ఫ | ● | 9 త | ● | హా | ● |
| ● | ర్జా | ● | 10 మ | ణి | ర | త్నం |
| 11 స | నా | ఖా | న్ | ● | ధి | ● |

# అంకేళి

నిర్వహణ : పి. రాఘవరెడ్డి

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | | | | 6 | | | | |
| 6 | 3 | | | 2 | | | 5 | 9 |
| 9 | 4 | 1 | | | | 8 | 6 | 2 |
| | | 6 | | 4 | | 1 | 2 | |
| | | | 1 | | 2 | | | |
| | 1 | 2 | | 5 | | 9 | | |
| 3 | 7 | 4 | | | | 2 | 1 | 6 |
| 1 | 6 | | | 3 | | | 7 | 8 |
| | | | | 1 | | | | |

అడ్డం, నిలువులోనే కాకుండా బాక్సులో, క్రాస్‌లో కూడా 1 నుండి 9 అంకెలు ఒకసారే వచ్చేలా నింపాలి. దాదాపు సుడోకు లాంటిదే. కాని రెండు క్రాస్‌లలో కూడా రావడం ఇందులో అదనం.

### గత వారం జవాబులు

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 2 | 5 | 6 | 4 | 8 | 3 | 9 | 1 | 7 |
| 8 | 1 | 3 | 9 | 5 | 7 | 6 | 2 | 4 |
| 4 | 9 | 7 | 1 | 6 | 2 | 3 | 8 | 5 |
| 6 | 4 | 8 | 3 | 9 | 1 | 7 | 5 | 2 |
| 3 | 2 | 1 | 7 | 4 | 5 | 8 | 9 | 6 |
| 9 | 7 | 5 | 6 | 2 | 8 | 4 | 3 | 1 |
| 1 | 6 | 9 | 2 | 3 | 4 | 5 | 7 | 8 |
| 7 | 8 | 4 | 5 | 1 | 9 | 2 | 6 | 3 |
| 5 | 3 | 2 | 8 | 7 | 6 | 1 | 4 | 9 |

# ఉల్లికాడలతో...





❖ ఫుడ్‌కోర్ట్

## పచ్చడి



**కావలసిన పదార్థాలు:** ఉల్లికాడలు - 1 కట్ట ( 6 కాడలు), అల్లం - అంగుళం ముక్క, పచ్చిమిర్చి - 4, కొత్తిమీర తరుగు - పావు కప్పు, పచ్చికొబ్బరి తురుము - 2 టీ స్పూన్లు, శనగపప్పు, పుట్నాలు - ఒకటిన్నర స్పూన్ల చొప్పున, నూనె - 1 టీ స్పూను, ఉప్పు - రుచికి తగినంత. తాలింపు కోసం - నూనె, ఆవాలు, కరివేపాకు, మినపప్పు తగినంత.

**తయారుచేసే విధానం:** శుభ్రం చేసిన ఉల్లికాడలను (ఆకుపచ్చ+తెలుపు) అంగుళం ముక్కలుగా కట్ చేసి పక్కనుంచాలి. నూనెలో శనగపప్పు, పుట్నాలు, అల్లం, పచ్చిమిర్చి, ఉల్లికాడల తరుగు ఒకటి తర్వాత ఒకటి వేస్తూ రెండు నిమిషాలు వేగించాలి. ఇప్పుడు కొత్తిమీర, కొబ్బరి తరుము కలిపి మంట తీసెయ్యాలి. పోపు చల్లబడ్డాక ఉప్పుతో పాటు మెత్తగా రుబ్బి, తాలింపు కలపాలి. ఈ పచ్చడి అన్నంలోకే కాకుండా దోశ, ఇడ్లీల్లోకి కూడా బాగుంటుంది.

## రైస్

**కావలసిన పదార్థాలు:** ఉల్లికాడలు - 12, (సూపర్‌మార్కెట్లలో దొరికే frozen) పచ్చిబఠాణి - పావుకప్పు, పొడి అన్నం - 1 కప్పు, నిమ్మరసం - 2 టేబుల్ స్పూన్లు, పసుపు - అర టీ స్పూను, వాంగిబాత్ / సాంబారు పొడి - ఒకటిన్నర స్పూను, నూనె - 2 టేబుల్ స్పూన్లు, ఆవాలు - 1 టీ స్పూను, మినపప్పు - 1 టీ స్పూను, ఎండుమిర్చి - 1, కరివేపాకు - 4 రెబ్బలు, ఉప్పు - రుచికి, నేతిలో వేగించిన జీడిపప్పు - 10.

**తయారుచేసే విధానం:** ఉల్లికాడలు శుభ్రంచేసి సన్నగా తరిగి పెట్టుకోవాలి. ఆవాలు, మినపప్పు, ఎండుమిర్చి, కరివేపాకుతో తాలింపు పెట్టుకుని (కొద్దిసేపు నీటిలో నానబెట్టిన) పచ్చిబఠాణి, ఉల్లికాడలు వేయాలి. ఉల్లి కాడలు తరుగు దోరగా వేగిన తర్వాత పసుపు, సాంబారు / వాంగీబాత్ పొడి చల్లి రెండు నిమిషాలు వేగించి ఉప్పు, అన్నం కలపాలి. చల్లబడ్డ తర్వాత నిమ్మరసం కలిపి జీడిపప్పుతో అలంకరించాలి.



## శనగపిండితో కూర



**కావలసిన పదార్థాలు:** ఉల్లికాడలు - పావు కేజీ, శనగపిండి - 3 టేబుల్ స్పూన్లు, కారం - పావు టీ స్పూను, నూనె - 2 టీ స్పూన్లు, ఉప్పు - రుచికి తగినంత, గరం మసాల - చిటికెడు, జీలకర్ర, ఆవాలు, కరివేపాకు - తిరగమోతకు సరిపడా.

**తయారుచేసే విధానం:** ఉల్లికాడలు శుభ్రం చేసుకుని (తెలుపు, ఆకుపచ్చ కలిపి) సన్నగా తరగాలి. కడాయిలో నూనె వేసి ఆవాలు, జీలకర్ర, కరివేపాకుతో తాలింపు పెట్టి, ఉల్లికాడల తరుగు వేయాలి. రెండు నిమిషాల తర్వాత శనగపిండి, కారం, ఉప్పు, గరం మసాల వేసి మూత పెట్టి సన్న మంటపై ఉంచాలి. ఉల్లికాడల నీటి ఆవిరికి శనగపిండి ఉడుకుతుంది. మాడిపోకుండా అప్పుడప్పుడూ కలపాలి. పది నిమిషాల తర్వాత దించేయాలి. ఈ కూర వేడి వేడి అన్నంలో కలుపుకుంటే చాలా రుచిగా ఉంటుంది.

# ❖ పూరణం

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | | 3 | ■ | 4 | | 5 | 6 |
| 7 | | ■ | 8 | 9 | | ■ | 10 | |
| | ■ | ■ | ■ | | ■ | ■ | ■ | |
| 11 | 12 | ■ | 13 | | 14 | ■ | 15 | |
| ■ | 16 | | | ■ | 17 | | | ■ |
| 18 | | ■ | 19 | 20 | | ■ | 21 | 22 |
| | ■ | ■ | ■ | | ■ | ■ | ■ | |
| 23 | 24 | ■ | 25 | | 26 | ■ | 27 | |
| 28 | | | | ■ | 29 | | | |

## అడ్డం

1. నాదం కాని నాదం - జీలకర్రలో దొరుకుతుంది (4)
4. దరఖాస్తులకు గుచ్చే సూది - ప్రభుత్వ కార్యాలయాల్లో ఇప్పటికీ వాడతారు (4)
7. హిరణ్యకశిపుడికి కంపరం పుట్టించే నామం (2)
8. తలుపు కాదు, మన లోపలి ఆలోచన (3)
10. లింగ భేదం లేని మనిషి పల్టీ కొట్టారు (2)
11. అతి మధురం లాంటి టెక్కు - అట్నుంచి (2)
13. తెలుగు Signature (3)
15. సంగీతంలో ఇది కట్టడమంటే, స్వరపరచడమని (2)
16. దయకు మరో పేరు (3)
17. ఉక్కపోతలో ఒంటికి పట్టేది (3)
18. బరువులాంటిదే (2)
19. చదువుల తల్లి కొలువైన తెలంగాణ క్షేత్రం (3)
21. తీయని కల్లు తేట (2)
23. ఒక పనిముట్టు, అతిగా వాగేవాళ్లకి నిక్‌నేమ్ కూడా (2)
25. ఆరోగ్యం కోసం చేసే కసరత్తు (3)
27. ఆద్యంతాల పునర్వసు (2)
28. అందరి తరపున మాట్లాడేవాడు నిధితో అంతమయ్యాడు (4)
29. ముక్కంటికి సమానమైన గణపతి పిత (4)

## నిలువు

1. ఎంత మదమెక్కిన ఏనుగైనా ఈ నాదానికి గజగజ వణకాల్సిందే (4)
2. గుట్టకంటె పెద్దది, పర్వతం కంటె చిన్నది (2)
3. నిద్రలేవగానే మనందరం చేసే ధావనం (2)
4. సమూహం (2)
5. ఒక 'మంచిమాట'
6. బాపు ' పెళ్లిపుస్తకం' నాయిక (4)
9. సంగీతం, నృత్యం, చిత్రం ... అన్నీ ఈ కళలే (3)
12. చెయ్యితో అంతమైన మొసలి (3)
13. చారహిత బాణసంచా కిందనుండి పైకెళ్లింది (3)
14. ఒక రకం గాడిద (3)
15. ఆంగ్లంలో వృక్షశాస్త్రం (3)
18. దేవుడికి పాడే మేల్కొలుపు అస్తవ్యస్తమైంది (4)
20. చెలికత్తెను మరోలా పిలవండి (3)
22. పురుషలింగంలోకి మారిన రాక్షసి (4)
24. తిరగబడ్డ తోలుసంచి (2)
25. రోగమే (3)
26. రాజుకి ఆంతరంగికుడైనా, చదరంగంలో సర్వాధికారి (2)
27. తోక తెగిన పుత్రుడు (2)

### గత వారం జవాబులు

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 దు | 2 ర | దృ | 3 ష్టం | ■ | 4 పా | రి | 5 జా | 6 త |
| 7 మం | కు | ■ | 8 క | 9 న | కం | ■ | 10 డ | త్వ |
| ప | ■ | ■ | ■ | వ | ■ | ■ | ■ | వే |
| 11 చే | 12 దు | ■ | 13 తా | వీ | 14 దు | ■ | 15 న | త్త |
| ■ | 16 బా | స | ట | ■ | 17 బా | డు | గ | ■ |
| 18 సా | రా | ■ | 19 కి | 20 రా | యి | ■ | 21 లు | 22 ప |
| ము | ■ | ■ | ■ | మ | ■ | ■ | ■ | రి |
| 23 బ్రి | 24 మా | ■ | 25 అ | ప్ప | 26 డం | ■ | 27 దా | వా |
| 28 కం | ది | రీ | గ | ■ | 29 కాం | చీ | పు | రం |

నిర్వహణ : **గొరుసు**










# తెలంగాణ బొమ్మల సింగిడి

ఈ చిత్రాలన్నీ ఇటీవల తెలంగాణ ఆర్ట్ ట్రస్ట్ వారు హైదరాబాదులోని తారామతి బారాదరిలో నిర్వహించిన 'ఆర్ట్ @ తెలంగాణ' ప్రదర్శనకు సంబంధించినవి. దీనిలో తెలంగాణకు చెందిన 90 మంది చిత్రకారులు పాల్గొన్నారు. ఇక్కడ వేసిన చిత్రాలను ఆ తర్వాత నగరంలోని మెట్రోపొలిస్ సదస్సు ప్రాంగణంలో ప్రదర్శనకు ఉంచారు. ఈ ట్రస్ట్ వెనక బి.నర్సింగరావు, ఏలే లక్ష్మణ్, నిరంజన్‌రెడ్డి, వైదేహిరెడ్డి, మాజీ ఐ.ఏ.ఎస్. అధికారి పాపారావులున్నారు. కళాప్రియుల కోరికపై వీటిని హైదదాబాద్‌లోని మ్యూజ్ ఆర్ట్ గ్యాలరీలో ఈ నెల 13 నుంచి రెండు వారాల పాటు ప్రదర్శనకు ఉంచారు. ఆర్ట్ క్యాంపు సందర్భంగానే తెలంగాణ చిత్రకళా చరిత్ర (1914 - 2014)ను తెలియజేసే 'ఆర్ట్ @ తెలంగాణ' కాఫీ టేబుల్ బుక్‌ను విడుదల చేశారు.









కళ





పాజిటివ్ గా ఆలోచించండి
పాజిటివ్ గా జీవించండి

# పాజిటివ్ తోడుంటే సంతోషాలు మీ వెంటే !

**హోమియో మహిళ**
మహిళలకు 40% వరకు మందుల పై రాయితీ



## పాజిటివ్ ప్రత్యేక చికిత్సలు

- డయాబెటిస్
- థైరాయిడ్
- పైల్స్
- ఫిస్టుల్యా
- సంతానలేమి
- స్పాండిలైటిస్
- సోరియాసిస్
- కీళ్లనొప్పులు
- అలర్జీ
- ఆస్తమా
- సెక్సువల్ సమస్యలు

నేను ఆటోమొబైల్‌లో జాబ్ చేస్తున్నాను. డస్ట్ అలర్జీ వల్ల జలుబు, తుమ్ములతో చాలా బాధపడేవాడ్ని. ఏదైనా మీటింగ్‌కి అటెండ్ కావాలన్నా, క్లైంట్స్‌తో డీల్ చేయాలన్నా, డ్రైవింగ్ చేయాలన్నా చాలా భయపడేవాడ్ని. డైలీ 2 లేదా 3 ట్లాబ్లెట్స్ వాడనిదే నాకు రోజు గడిచేది కాదు. ఐనా కంట్రోల్ అయ్యేది కాదు. నా కొలీగ్ ఇచ్చిన సలహామేరకు 'పాజిటివ్ హోమియోపతి'ని సంప్రదించాను. దాంతో నా రోజువారీ జీవితం ఆనందమయమైనది. అంతేకాదు ఏదైనా ధైర్యంగా తినగలుగు తున్నాను. ఎటువంటి పథ్యం లేదు. నా జీవితాన్ని ఇంతలా మార్చిన పాజిటివ్ హోమియోపతికి థ్యాంక్స్... నా స్వఅనుభవంతో, నాలా బాధపడేవారికి నేను ఇచ్చే సలహా ఇదే..



V. B. బాబు
8121748991
ID: P1 1373446549

An ISO 9001 - 2000 Certified ®

The art of healing

# పాజిటివ్ హోమియోపతి

**Tollfree : 1800 4250 144**

డాక్టర్ కన్సల్టేషన్ కొరకు - 92461 99933 Talk to Doctor - 92461 84828

e-mail : dr@positivehomeopathy.in | www.positivehomeopathy.com | Follow us on | SMS 'POSITIVE' TO 55352

ఆంధ్రప్రదేశ్: కర్నూల్ • గుంటూరు • విజాయవాడ • వైజాగ్ • తిరుపతి • రాజమండ్రి
తెలంగాణ : అమీర్‌పేట • మెహిదీపట్నం • దిల్‌షుక్‌నగర్ • A. S. రావు నగర్ • కూకట్‌పల్లి • S. R. నగర్ • కొండాపూర్ • విక్రమ్‌పురి • కాచిగూడ • నిజామాబాద్ | కర్ణాటక | తమిళనాడు

sricharanamedia.com





# ఆదివారం ఆంధ్రజ్యోతి

బాటసారి 16

పోసాని కృష్ణమురళి

కథ 26

కళ్యాణపురం

26 అక్టోబర్ 2014



facebook

# ఫేస్‌బుక్

we Like you

# కవర్ గాళ్స్...!

**బా**లీవుడ్‌లో ఎవరికి ఎక్కువ డిమాండ్ ఉంటే వారే కవర్‌పేజీలకు పోజులివ్వడం రివాజు. టాప్ మ్యాగజైన్స్ అన్నీ కూడా ఆ భామల ఫోటోలు వేసేందుకే పోటీ పడతాయి. అందుకోసం ప్రత్యేకంగా ఫోటో షూట్స్ కూడా ఏర్పాటు చేస్తాయి. ఈ మధ్య టాప్ 10 కవర్ గాళ్స్ ఎవరా? అని ఆరా తీస్తే... 'ఆషికీ 2'తో స్టార్‌డమ్ సంపాదించుకున్న శ్రద్ధాకపూర్, 'చెన్నై ఎక్స్‌ప్రెస్' బ్లాక్‌బస్టర్‌తో టాప్ ఛైర్ దక్కించుకున్న దీపికా పదుకొనేలు ముందున్నారు. వారి తర్వాత కత్రినా కైఫ్, అలియా భట్, సన్నీ లియోన్, కంగనా రనౌత్, కరీనా కపూర్, పరిణీతి చోప్రా, సోనమ్ కపూర్, నర్గిస్ ఫక్రీలు పలు జాతీయ, అంతర్జాతీయ పత్రికల కవర్‌పేజీలపై హాట్ హాట్‌గా పోజులిచ్చారు. 2014లో కవర్‌గాళ్స్‌గా ఇప్పటి దాకా వీరి హవానే కొనసాగుతోంది.




























ఫిల్మ్‌నగర్



ఆదివారం ఆంధ్రజ్యోతి
26 అక్టోబర్ 2014

# నిన్నేమని పిలవాలి ....

కామెంట్



ఇంతా చేస్తే హుద్‌హుద్ ఒక అందమైన పక్షి అట.

మానవ భాషలేవీ దానికి రాకపోవడం వలన ఒక భీకరమైన తుపానుకు తన పేరు పెట్టినా అదేమీ అనలేదు పాపం. తన జాతి వాళ్లందర్నీ తీసుకొచ్చి కనీసం ఒక ధర్నా గాని, ఊరేగింపు గాని చేయలేదు.

లేక తుపాన్లకు పేరు పెట్టడం ఎంత కష్టమో తెలిసి ఊరుకుందో! మనుషులకు పేర్లు పెట్టడం కన్నా ఎక్కువ కష్టం పడాల్సొస్తోందట తుపాన్లకు పేరు పెట్టడానికి. ప్రపంచ వాతావరణ సంస్థకు తెలుసు ఆ బాధలన్నీ.

హిందూ మహాసముద్రంలో వచ్చే తుపాన్ల వల్ల దెబ్బ తినేది ప్రధానంగా 8 దేశాలు. ఆ 8 దేశాల నుంచి ఎనిమిదేసి పేర్లు అడిగి తీసుకుని 64 పేర్లు రాసి పెట్టుకున్నారు వాళ్లు. జాబితాలో ఉన్న ప్రకారం ఒక దాని తర్వాత ఒకటి పెట్టుకుంటూ పోతున్నారు.

ఈ పేర్లను ఎవరైనా సూచించవచ్చు. కాని పేరు చిన్నగా ఉండాలి. పలకడానికి సులభంగా ఉండాలి. అర్థమయ్యేట్టు ఉండాలి. ఏ సంస్కృతి వారినీ నొప్పించేలా ఉండకూడదు. ఎవరికీ కోపం తెప్పించగల గూఢార్థం ఏదీ ఉండకూడదు. ఇన్ని జాగ్రత్తలు పాటించాలి.

మనది చాలా భిన్నత్వం గల దేశం కాబట్టి ఏ పక్షి, ఏ జంతువు, ఏ పువ్వు, ఏ ఫలహారం ఏ దేవుడికి ప్రీతిపాత్రమో తెలుసుకోకుండా ఎలా బడితే అలా పేరు పెట్టడానికి అస్సలు వీల్లేదు. అందుకే మన వాళ్లు చాలాసార్లు వాయిదా వేసుకుంటూ వేసుకుంటూ వచ్చి చివరికి మేఘ్, సాగర్, వాయు లాంటి పేర్లు ఇచ్చారట.

అవి మాత్రం తటస్థ పేర్లని ఎందుకు అనుకున్నారో! ఆ మూడిటికీ ముగ్గురు దేవుళ్లున్నారు. ఆ పేరు గల తుపాన్లు వచ్చినప్పుడు తుపాను బీభత్సంతో పాటు ఆ దేవుళ్ల ఆగ్రహం కూడా చవిచూడాలేమో!

'ఫన్' లైనర్

రేపు అంతమవ్వాల్సిన ప్రపంచం కూడా మన దేశంలో ఎల్లుండికి గాని కాదు, అంత లేటుగా జరుగుతాయి ఇక్కడ అన్నీ.

'ఆదివారం అనుబంధం'పై మీ అభిప్రాయాలను శుక్రవారంలోగా అందేలా పంపగలరు. ఆలస్యంగా అందిన ఉత్తరాలు ప్రచురించడం సాధ్యపడదని మనవి. **sunday.aj@gmail.com** కి మీ ఉత్తరాల్ని మెయిల్ చేయవచ్చు.

# ఇన్‌బాక్స్



# ఇండెక్స్





కవర్ స్టోరీ . . . . . . . . . . . . 10
ఫేస్‌బుక్ We Like You

జ్ఞాపకం . . . . . . . . . . . . . . 6
పార్థసారధి

సెలబ్రిటీ . . . . . . . . . . . . . 7
ఎహ్‌సాన్ నూరానీ

బాటసారి . . . . . . . . . . . . 16
పోసాని కృష్ణమురళి

కేరింత . . . . . . . . . . . . . . 18
మిలావ్ బ్రిడ్జి

అవీ ఇవీ . . . . . . . . . . . . 20
రికార్డు కట్టడం

ఉదయగిరి దుర్గం కథలు . . 22
అన్నదమ్ముడికి ఆతిథ్యం

ఈ వారం కథ . . . . . . . . . . 26
కళ్యాణపురం

కొత్త పుస్తకాలు . . . . . . . . . 30
మద్య తరగతి మందు హాసం





ఫుడ్ కోర్ట్ . . . . . . . . . . . . 33
కొత్తరకం పొడులు


## ఆకట్టుకున్న కథ

పైడి తెరేష్‌బాబు 'రేడియో నాటకం' ప్రయోగాత్మకమే కాక ప్రయోజనాత్మకం కూడా అనిపించింది. ఒకప్పుడు శక్తివంతమైన సమాచార సాధనంగా వెలుగొందిన రేడియో నేడు ఉనికిని కోల్పోతున్న వైనాన్ని తెలియజేస్తూనే, రేడియో విశేషాల్ని విపులీకరించింది నాటకం.

ఈ వారం కథ 'అంతే...' ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. సమాజ పరిణామక్రమంలో వేళ్లూనుకున్న మతాలు, ధర్మాలు, ఆచారాలు విశ్వశాంతికి పెనుముప్పుగా పరిణమించిన వైనాన్ని తక్కువ పదాల్లోనే విశదపరిచిన రచయిత అభినందనీయుడు. ముఖచిత్ర కథనం 'స్టార్ మేనేజర్లు' చదివి సెలబ్రిటీ వ్యక్తుల జీవితాల్లో ఈ స్టార్ మేనేజర్ల కృషి వెలకట్టలేనిది అని తెలుసుకోగలిగాము.

**- చిన్మయ్ ప్రజ్ఞాదిత్య,** జమ్మికుంట(కరీంనగర్)

## ఇవీ ఉన్నాయా?

'స్టార్ మేనేజర్లు' స్టార్ల భవిష్యత్తుకు ఎలా ప్రణాళికలు రచించేదీ, ఎలాంటి విషయాల్లో వారి చిక్కుముడులు విప్పేదీ చాలా వివరంగా రాసారు. ఈ ప్రత్యేక రచన చదివినపుడు అసలు అలాంటి వృత్తులు కూడా ఉంటాయా అని ఆశ్చర్యపోయాము.

సరికొత్త సంగతులతో కూడిన ఇలాంటి ఎన్నో ఆర్టికల్స్ అందిస్తారని ఆశిస్తున్నాము.

**- రాంప్రసాద్,** శంకర్, విజయవాడ.

## సూపర్బ్

ఈ వారం కథ 'అంతే...' అద్భుతంగా ఉంది. నిడివిలో చిన్నదైనా ఆలోచింపచేసేదిగా ఉంది. 'భక్తుల వ్యధ...దేవుని కథ', మిక్చర్ పొట్లం, పైడి తెరేష్‌బాబు రేడియో నాటకం అన్నీ సూపర్బ్.

-గులాబీల మల్లారెడ్డి, ఇ మెయిల్

## ఊహకందదు

'క్రీస్తు పూర్వపు వింతలెన్నో చూశాం' ట్రావెలోకం ద్వారా చాలా విశేషాలు తెలిసాయి. ముఖ్యంగా... నీలి మసీదు అందాలు, శ్వేత కొలనులు, క్షణం క్షణం రంగులు మారే ఆకాశం, భూగర్భ నగరాల గురించి. లక్షమంది అనేక సంవత్సరాల పాటు కష్టపడితేనే ఈజిప్టు పిరమిడ్లు తయారయ్యాయని ఆ భూగర్భ నగరాల నిర్మాణాలకు ఎందరు శ్రమించారో ఊహించలేమన్నారు. చాలా నిజం.

**- యశ్‌పాల్,** మెదక్.

## నివాళి

ఇటీవల మరణించిన కవి పైడి తెరేష్‌బాబు ఆఖరి రచన 'రేడియో నాటకం' మీ పత్రిక ద్వారా చదువుకున్నాము. ధన్యవాదాలు. ఆయనకిదే మా నివాళి.

-శ్రీనివాస్.జె, రహమతుల్లా. ఎస్, ఒంగోలు

## ఆకాశ పక్షి!

'ఆమె ఆకాశంలో పక్షి!' శీర్షిక అక్షర సత్యం. స్కై డైవింగ్‌లో ఎన్నో విజయాలు సాధించిన శీతల్ మహాజన్ గగనతలాన హాట్ ఎయిర్ బెలూన్‌లో పెళ్లి చేసుకున్న తొలి భారతీయురాలు కూడానంటే ఆశ్చర్యపోయాం. 97 దేశాల్లో స్కై డైవింగ్‌ను క్రీడగా గుర్తించినా భారతదేశం అటు వైపుగా ఆలోచన సారించకపోవడం విచారకరం.

**- రజని.కె, కుమార్. ఎస్,** కాకినాడ.

* * *

640 సార్లు స్కై డైవింగ్ చేసిన శీతల్ మహాజన్ మన దేశానికి గర్వకారణం. ఆ క్రీడకు మన దేశంలో అనుమతి లేకపోయినా, అందులో 8 ప్రపంచ రికార్డులను, 7 జాతీయ రికార్డులను సొంతం చేసుకోవడమంటే మాటలు కాదు. ఆమె స్వయంకృషి, పట్టుదల ప్రశంసనీయమైనవి.

**- రుక్సానా, సురేఖ,** సికింద్రాబాద్.

**గమనిక:** 19.10.2014 సంచికలో ట్రావెలోకం(నార్వే) రాసినవారు ప్రొ. ఎం.ఆదినారాయణ అని గమనించగలరు. ఫోటో ఉంది కాని పేరు లేదు. పొరపాటుకు చింతిస్తున్నాం.

# హెపటైటిస్, హెర్పిస్ పోయే మార్గం లేదా?

**చాలా మంది ఈ ప్రశ్న అడుగుతుంటారు. ఏళ్ల తరబడి చికిత్సలు తీసుకున్నా ఈ వ్యాధులు బాధపెడుతుండమే కారణం. అందుకే ఈ వ్యాధులు ఇక మమ్మల్ని వదలవా అని అడుగుతుంటారు. కానీ హోమియో వైద్యంతో ఈ వ్యాధులు పోయే అవకాశాలున్నాయి.**


**డాక్టర్ రవికిరణ్** (ఎం.డి., హోమియో)
గోల్డ్‌మెడల్ ఫర్ ఎక్సలెన్సీ ఇన్ మెడిసిన్
**మాస్టర్స్ హోమియోపతి**
అమీర్‌పేట్, కూకట్‌పల్లి, దిల్‌సుఖ్‌నగర్
హైదరాబాద్, విజయవాడ, కరీంనగర్
ఫోన్ : 7842 106 106
9032 106 106




హెపటైటిస్ వైరస్ ప్రభావం ప్రధానంగా కాలేయంపై ఉంటుంది. ఈ వైరస్ మూలంగా అనేక మంది తీవ్రమైన కాలేయ వ్యాధి బారినపడి ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ వైరస్ ముఖ్యంగా రక్తం ద్వారా వ్యాపిస్తుంది. వైరస్ ఉన్న రక్తాన్ని ఎక్కించడం, డ్రగ్స్ అలవాటు ఉన్న వారు ఒకరు ఉపయోగించిన నీడిల్స్ మరొకరు ఉపయోగించడం ప్రధాన కారణంగా చెప్పుకోవచ్చు. లైంగిక సంబంధాల ద్వారా కూడా వ్యాపిస్తుంది. ఆకలి లేకపోవడం, వాంతి వస్తున్నట్లుగా ఉండటం, ఒళ్లంత నొప్పులు, మూత్రం పచ్చగా రావడం జరుగుతుంది. అయితే హెపటైటిస్ బి వ్యాధి చాలా ఆలస్యంగా బయటపడుతుంది. కొన్ని సందర్భాలలో సంవత్సరాల తర్వాత బయటపడవచ్చు.

**లక్షణాలు :** ఆకలి లేకపోవడం, వాంతులు వచ్చినట్లు అనిపించడం, ఒళ్లంతా నొప్పులు, మూత్రం పచ్చగా రావడం, కామెర్లు అభివృద్ధి చెందడం, చర్మంపైన దద్దుర్లు రావడం జరుగుతుంది. ఈ వ్యాధి కొన్ని సంవత్సరాల తర్వాత బయటపడినట్లయితే దాన్ని క్రానిక్ హెపటైటిస్ అంటారు. దీని వల్ల కామెర్లు వస్తాయి. ఎంతకీ తగ్గవు. వాంతులు, ఒళ్లంతా దురద, కొన్నిసార్లు విరేచనాలు, కడుపులో ఉబ్బరంగా ఉండటం, పొట్టలో నొప్పి, ఆర్థరైటిస్ వాచిపోవడం, కిడ్నీకి సంబంధించిన సమస్యలు, ప్లేట్‌లెట్ కౌంట్స్ పడిపోవడం, తలనొప్పి, రక్తహీనత, రక్తకణాల సంఖ్య క్రమంగా పడిపోవడం జరుగుతుంది.

**హెర్పిస్ సింప్లెక్స్ :** పురుషాంగంపైన చెమట పొక్కుల మాదిరిగా నీటి పొక్కులు కనిపిస్తాయి. నీటిపొక్కులు ఎర్రగా ఉండి దురద ఉంటుంది. నీటిపొక్కులు పగిలి ఎర్రగా పుండు పడుతుంది. ఇటువంటి సమయంలో తగు చికిత్స తీసుకోకపోతే ఇతరులకు సోకే ప్రమాదం ఉంది. లైంగిక కలయిక ద్వారా సంక్రమించే ఈ వ్యాధిని హెర్పిస్ అని అంటారు. లైంగిక కలయిక ద్వారా వచ్చే హెర్పిస్ వ్యాధి తగ్గినట్లే తగ్గి రోగనిరోధక శక్తి తగ్గినపుడు మళ్లీ కనిపించవచ్చు. స్త్రీలలో కూడా యోని మీద చిన్న చిన్న పొక్కులలాగా వచ్చి ఎర్రగా మారి విపరీతమైన నొప్పి రావడానికి ఆస్కారం ఉంటుంది.

**వ్యాధి నిర్ధారణ :** హెపటైటిస్ వైరస్‌ను గుర్తించేందుకు హెచ్‌బీఎస్ ఏజీ అనే పరీక్ష , హెపటైటిస్ వైరల్ లోడ్, పీసీఆర్ టెస్ట్ వంటి పరీక్షలు వ్యాధి నిర్ధారణలో ఉపయోగపడతాయి. వీటితోపాటు లివర్ ఫంక్షన్ టెస్ట్, ఈఎస్సార్ పరీక్షలు కూడా ఉపయోగపడతాయి. హెర్పిస్ వ్యాధిని లక్షణాలను బట్టి గుర్తించవచ్చు. అపరిచిత వ్యక్తులతో లైంగిక సంపర్కం తరువాత వారం రోజులలో నీటి పొక్కులలాగా వచ్చి పుండ్లు కనిపిస్తాయి. కొన్నిరోజుల తరువాత పుండ్లు మానిపోయి తిరిగి కనిపిస్తాయి. దీన్ని బట్టి హెర్పిస్‌ని గుర్తించవచ్చు.

**హోమియో చికిత్స** హెపటైటిస్ వైరస్‌ను సమర్థవంతంగా అడ్డుకునే చికిత్స హోమియో విధానంలో అందుబాటులో ఉంది. వైరల్‌లోడ్‌ను పూర్తిగా తగ్గించడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవనం గడిపే అవకాశం దక్కుతుంది. కాలేయంపై ఎటువంటి దుష్ప్రభావాలు లేకుండా చేస్తుంది హెర్పిస్ సింప్లెక్స్ వంటి లైంగిక వ్యాధుల నివారణకు హోమియో చికిత్స అద్భుతంగా పనిచేస్తుంది. హోమియో చికిత్స మూలకారణాన్ని తొలగించే విధంగా ఉంటుంది. హోమియో చికిత్స అనంతరం వ్యాధి మళ్లీ తిరగబెట్టడం ఉండదు.

# మలవిసర్జన సమయంలో రక్తం పడుతోందా?

ఫిస్టులా, పైల్స్, ఫిషర్ సమస్యలతో బాధపడే వారి సంఖ్య తక్కువేమీ కాదు. కాకపోతే, సమస్య మరీ తీవ్రమై భరించలేని స్థితికి వస్తే కానీ , చాలా మంది డాక్టర్‌ను సంప్రదించరు. మహిళలు ఈ విషయాల్ని మరింత గుప్తంగా ఉంచుతారు. అందువల్ల తీవ్రమైన రక్తస్రావానికి గురై రక్తహీనత సమస్యను కొని తెచ్చుకుంటారు. ఈ సమస్యలు ఉన్నవారిలో ఎక్కువ మంది శస్త్ర చికిత్సలకు వెళతారు. నిజానికి శస్త్ర చికిత్సల వల్ల తాత్కాలిక ఉపశమనం లభిస్తుందే తప్ప అది సమస్యను సంపూర్ణంగా తొలగించదు. వ్యాధి మూలాలను సమూలంగా తొలగిస్తే గానీ ఈ సమస్యలు పూర్తిగా పోవు. అలాంటి మూల వైద్యం చేయడంలో హోమియో వైద్యులు ఎంతో సిద్ధహస్తులు.

**యానల్ ఫిస్టులా (భగంద్రం) :** ఏ రెండు అవయవాల మధ్యగానీ, రెండు నాళాల మధ్య గానీ ఒక సొరంగం లాంటిది ఏర్పడటాన్ని ఫిస్టులా అంటారు. ఏదైనా వ్యాధి మొద లైనప్పుడే ఈ స్థితి ఏర్పడుతుంది. మలద్వారానికీ, ఆ భాగంలో ఉండే గ్రంధులకూ మధ్య ఏర్పడే ఈ ఈ మార్గాన్ని యానల్ ఫిస్టులా అంటారు. ఆ గ్రంధులకు అడ్డంకి ఏర్పడి గడ్డలా తయారు కాగానే అది ఫిస్టులాగా మారుతుంది. ఫిస్టులా రోగికి ప్రాణాంతకమేమీ కాకపోయినా, అది కలిగించే బాధ వర్ణనాతీతం. ఆ బాధల్లో ముఖ్యంగా చీము, రక్తం కలగలిసిన ద్రవం పిరుదులు, మలద్వారం వద్దనుంచి తరుచూ రావడం. భరించలేని నొప్పితో పాటు జ్వరంగా కూడా ఉంటుంది. కొన్నిసార్లు చలిజ్వరం కూడా రావచ్చు. కొందరికి మలంతో పాటే రక్తమూ రావచ్చు.

**అర్శమొలలు(పైల్స్) :** మలద్వారం పక్కన ఉండే దమనులు ఉబ్బిపోవడాన్నే అర్శమొలలు అంటారు. ఈ సమస్య ఉన్న వారిలో మల విసర్జన సమయంలో రక్తం పడుతుంది. కొన్నిసార్లు రక్తం మలంతో కలిసి వస్తుంది. గర్భిణీ స్త్రీలలో కూడా పైల్స్ సమస్యకు గురయ్యే వారు ఎక్కువే. కాకపోతే ప్రసవం తరువాత చాలా మందిలో తగ్గిపోతాయి.

**యానల్ ఫిషర్ :** కొన్నిసార్లు మలద్వారం వద్ద చర్మం చిట్లిపోయి రక్తస్రావం అవుతూ ఉంటుంది. మలద్వారం వద్ద వచ్చే ప్రతి సమస్యనూ చాలా మంది పైల్స్‌గానే భావిస్తారు. దానికి కారణం పైల్స్, ఫిషర్ లక్షణాల మధ్య ఉండే తేడా తెలియకపోవడమే. మలవిసర్జన సమయంలో, విసర్జన తరువాత కూడా మంటగా ఉండడం. కొందరిలో విసర్జనకు ముందుగానే రక్తం పడుతుంది.

**హోమియో వైద్యం :** మలంలో రక్తంపడటానికి ఫిస్టులా, పైల్స్, ఫిషర్ కాకుండా అల్సర్లు, క్రౌన్స్ డిసీజ్, కేన్సర్ కారణం కావచ్చు. కాబట్టి ముందుగా కారణం తెలుసుకోవాలి. పైల్స్‌కు సంబంధించిన వైద్యంలో హోమియోలో ఒక విలక్షణమైన విధానం ఉంది. ప్రత్యేకించి దెబ్బతిని వాచిపోయిన దమనులను తిరిగి పూర్వస్థితికి తెచ్చే సామర్థ్యం హోమియో మందులకు ఉంది. అందుకే ఇక్కడ పైల్స్ సమస్య శాశ్వతంగా తగ్గిపోతుంది. ఫిస్టులాలోనూ ఆ మార్గాన్ని మూసివేయడమే కాకుండా, హోమియో మందులు సమస్య మరోసారి రాకుండా కూడా చేస్తాయి.ఎలాంటి దుష్ప్రభావాలూ లేకుండా ఫిస్టులా, పైల్స్, ఫిషర్ ఈ మూడు సమస్యలు హోమియోతో సమూలంగా తొలగిపోతాయి.






## ఫన్నీ వర్డ్స్

| | | |
|---|---|---|
| లార్జ్ స్టేట్ | = | మహారాష్ట్ర |
| ప్లేస్ ఆఫ్ కింగ్స్ | = | రాజస్తాన్ |
| మిస్టర్ సిటీ | = | శ్రీనగర్ |
| అన్‌మ్యారీడ్ గర్ల్ | = | కన్యాకుమారి |
| లెటర్ స్టేట్ | = | ఉత్తరప్రదేశ్ |

**- ఎ.భాస్కర్,**
మహబూబాబాద్

## క్యా డైలాగ్ హై



"ప్రేమకు నమ్మకం పునాదైతే, అనుమానం సమాధి"

(చిత్రం: బన్ని)

పంపినవారు:
**కె.జయన్న,**
రాజోలి.

---

**('ప్రేమనగర్' చిత్రంలోని 'తేట తేట తెలుగులా .. తెల్లవారు వెలుగులా' పాటకు)**

పేట పేట అలుగులా, వాడ వాడ మురుగులా
వాగులా, చిన్న వరదలా, గలగలా, జలజలా
కాల్వ నిండిది ఇంటిముందరా ..
పొంగి పారింది కనులముందరా
/పేట పేట/

పొరుగువారి పేడదిబ్బ ఎత్తుగా /పొరుగు/
ఇంటి ముందు ఉన్న మున్సిపాల్టి చెత్తలా
మా ఇంటి వెనకాల డ్రైనేజి
నిన్నే పొంగినది .. పొంగినది
వరదలా పెద్ద చెరువులా జలజలా గలగలా

### పేరడి



ఉబికి వచ్చింది మురుగు నీరులా
వచ్చి నిలిచింది ఇంటి ముందరా .. /పేట పేట/

రెక్కలొచ్చి దోమలన్ని ఎగురుచున్నవి /రెక్క/
శయనమందిరంలో రక్తాన్ని పీల్చుచున్నవి
ఆలౌటు, గుడ్‌నైటు .. ఎన్నెన్నో
రూపాలు
వచ్చినవి .... వచ్చినవి
క్రీములా .. జెట్ మ్యాటులా ..
బ్యాటులా, చుట్టలా ..
వచ్చి చేరాయి ఇంటి లోపలా ...
చంపుతున్నాయి పగలు రాత్రులా
/పేట పేట/

**- కె. ఆనంద్,** 76749 86466

సెలబ్రిటీ

## ఎహ్‌సాన్ నూరానీ



# గ్రేట్ గిటారిస్ట్!

**ఎహ్‌సాన్ నూరానీ... అంటే ఎవరీయన అంటారెవరైనా. శంకర్- ఎహ్‌సాన్-లాయ్ మ్యూజిక్ త్రయంలో ఒకరని అంటే అలాగా అంటారు. కానీ శంకర్ మహదేవన్, లాయ్ మెండోన్సా తెలిసినంతగా ఎహ్‌సాన్ గురించి ఎక్కువ అంతగా తెలియకపోవడానికి కారణం ఆయన సిగ్గరి. ఎన్నో హిట్ సినిమాలకు సంగీతం అందించినప్పటికీ ఆ సక్సెస్‌ల గురించి మిగతా ఇద్దరూ మాట్లాడుతుంటే ఎహ్‌సాన్ మాత్రం తన తదుపరి పాట కోసం గిటార్ మీద రిహార్సల్ చేసుకుంటుంటాడు. ఎవరూ గుర్తు పట్టకపోవడం వల్ల అభిమానులు, ఆటోగ్రాఫుల బాధ లేకుండా ఎక్కడికి పడితే అక్కడికి తిరుగుతూ ఎంజాయ్ చేయొచ్చంటాడు. ఫాలోయింగ్ విషయంలో వెనుకే ఉన్నప్పటికీ పాట ఫైనల్ చేసే విషయంలో మాత్రం చివరికి ఎహ్‌సాన్ మాటే వింటారు ఆ ఇద్దరూ. అదీ ఆయన గొప్పదనం.**

శంకర్- జైకిషన్, ఆనంద్- మిలింద్, జతిన్-లలిత్, నదీం- శ్రావణ్, సలీం-సులేమాన్, విశాల్ -శేఖర్... ఇలాంటి సంగీతద్వయాలను ఇప్పటిదాకా చాలా మందినే చూశాం కానీ సంగీతత్రయం అరుదైన విషయమే. పైగా ఎలాంటి 'ఇగో'లు లేకుండా గత పదిహేడేళ్లుగా ఆ ముగ్గురూ బాలీవుడ్‌లో కలిసి పనిచేస్తున్నారు. 1997లో ముకుల్ ఆనంద్ తీసిన 'దస్' అనే చిత్రానికి శంకర్, ఎహ్‌సాన్, లాయ్ త్రయం తొలిసారిగా సంగీత దర్శకులుగా జతకట్టారు. నిజానికి ఆ ఆఫర్ తొలుత వచ్చింది ఎహ్‌సాన్‌కే.



మిత్రత్రయం ... శంకర్, ఎహ్‌సాన్, లాయ్

అప్పటికే అతడు యాడ్ జింగిల్స్ చేయడంలో దిట్టగా పేరుతెచ్చుకున్నాడు. ఎహ్‌సాన్ గిటార్ వాదనకు ఎవరైనా ఫ్లాట్ కావాల్సిందే. జింగిల్స్ రూపకల్పనలో బిజీగా ఉన్నప్పుడే ఒక యాడ్ ఏజెన్సీలో అతడికి లాయ్ పరిచయమయ్యాడు. వారిద్దరూ కలిసి సిద్ధార్థబసు 'క్విజ్ టైమ్', ప్రణయ్ రాయ్ 'వరల్డ్ దిస్ వీక్' వంటి అనేక టీవీ కార్యక్రమాలకు సంగీతాన్ని అందించారు. ఎహ్‌సాన్ గిటార్‌లో మేటి అయితే, లాయ్ కీబోర్డు వాయించడంలో మాస్టర్. వీరిద్దరూ రూపొందించిన కొన్ని ట్రాక్‌లను ఎ.ఆర్.రెహమాన్ (అప్పట్లో దిలీప్), శంకర్ మహదేవన్ పాడేవారు. ఆ విధంగా శంకర్ మహదేవన్‌తో ఎహ్‌సాన్‌కు పరిచయమైంది. 'దస్' సినిమాకు సంగీతాన్ని అందించమని ఆ చిత్ర దర్శకుడు ముకుల్ ఆనంద్ ఎహ్‌సాన్‌ను అడిగినప్పుడు అతడు శంకర్ మహదేవన్, లాయ్‌లను తనతో కలుపుకున్నాడు. 1997లో తొలిసారిగా వారు ముగ్గురూ కలిసి బాలీవుడ్‌లోకి సంగీత దర్శకులుగా అడుగుపెట్టారు. అప్పటి నుంచి ఇటీవల విడుదలైన '2 స్టేట్స్' దాకా వారి సంగీత యాత్ర సాఫీగా సాగుతోంది. "బాలీవుడ్ వంటి కమర్షియల్ రంగంలో ఇన్నాళ్ల పాటు మేము ముగ్గురం ఎలా కలిసే ఉన్నామని చాలామంది అడుగుతుంటారు. వృత్తి జీవితం, వ్యక్తిగత జీవితం పట్ల స్పష్టమైన అవగాహన ఉంటే ఎలాంటి అపోహలు, అసూయలకు తావుండదు. ఎవరి వ్యక్తిత్వం, ఎవరి జీవితం వారికి ఉంటుంది. సంగీతం గురించి మేము పోట్లాడుకుంటాం కానీ వ్యక్తిగత గౌరవాన్ని కాపాడుకుంటాం" అని ఎహ్‌సాన్ అన్నారు.



'ఆర్ట్ ఆఫ్ లివింగ్' రవిశంకర్‌తో ...

ఎహ్‌సాన్ సంగీత ప్రపంచంలో సినిమా అనేది చిన్న విషయమే. ప్రపంచవ్యాప్తంగా పలువురు సంగీతకారులతో, బ్యాండ్లతో కలిసి లైవ్‌షోలు ఇస్తుంటాడు. కొత్త కొత్త గిటార్లపై ప్రయోగాలు చేయడమంటే అతడికి సరదా. అలనాటి సంగీత దర్శకుడు హేమంత్‌కుమార్ (బీస్ సాల్ బాద్, అనుపమ, సాహెబ్ బీబీ ఔర్ గులామ్ ఫేమ్) సంగీతాన్ని అమితంగా ఇష్టపడే ఎహ్‌సాన్ అభిమాన సంగీత దర్శకుల లిస్టులో మిలెస్ డావిస్, జిమీ హెండ్రిక్స్, రాబెన్ ఫోర్డ్ వంటి పాశ్చాత్య సంగీతకారులు చాలా మందే ఉన్నారు.

జ్ఞాపకం

# వారిద్దరినీ మరవలేను

నేను మద్రాసులోని స్టాన్లీ మెడికల్ కాలేజీలో నాల్గవ సంవత్సరం చదువుతున్న రోజులవి. ఒకరోజు (ఆగస్టు 8, 1954) సాయంత్రం 6 గంటలకు హఠాత్తుగా కర్నూలు నుండి ఫోన్ వచ్చింది. శిరివెళ్లలో ఉంటున్న మా తండ్రి డా. గోపాల కృష్ణారావు గారికి (శిరివెళ్ల) పక్షవాతం రావడం వలన కర్నూలు జనరల్ హాస్పిటల్‌లో చేర్చారని, తక్షణం రావాలని. రాత్రి పదిగంటలకు బయలుదేరి మర్రోజు కర్నూలు చేరుకున్నాను. హాస్పటల్‌లో మా తండ్రిని చూస్తున్న సర్జన్ డా. రాజమన్నార్ నన్ను పక్కకు తీసుకొనిపోయి మా నాన్నను మద్రాసు తీసుకుపోవడం మంచిదని చెప్పారు. తనూ, మా నాన్న సహాధ్యాయులు. ఆ సమయానికి మా అమ్మ పది నెలల పసికందుతో సహా నేను కాక అయిదుగురు ఆడపిల్లల తల్లి. ఒక్కొక్కరిని ఒక్కొక్క బంధువు దగ్గర ఉంచి, పదినెలల పాపతో మా అమ్మ, నేను, మా పెదనాన్న కొడుకు విజ్జన్న (ఆయన కూడా డాక్టరే), మానాన్న పెద్ద సోదరుడు బయలుదేరి గుత్తి చేరుకున్నాం.



గోపిచంద్



ఎస్.ఎ. డాంగే

మా విజ్జన్న అతి ప్రయత్నంపై మూడు మొదటి తరగతి పడకలు, రెండు రెండవ తరగతి సీట్లు సంపాదించగలిగాడు. మా పెద్దనాన్నను, మా అమ్మను రెండవ తరగతి కంపార్టుమెంటులో యెక్కించి మిగిలిన ముగ్గురం మొదటి తరగతి ఎక్కాము. ఆ రోజుల్లో మొదటి తరగతిలో ఎనిమిది బర్తులు (పడకలు) మాత్రమే ఉండేవి. స్నానంతో సహా అన్ని సదుపాయాలు ఉండేవి (ఇవి బ్రిటిష్ హయాం గుర్తులు). మా దురదృష్టానికి క్రింది నాలుగు పడకలపై నలుగురు పడుకుని ఉన్నారు. పై పడకలే ఖాళీగా ఉన్నాయి. ఏ ఒక్కరిలో చలనం లేనందున మా అన్న సలహా మేరకు, రెండు పడకల మధ్య స్థలంలో మేము వెంట తెచ్చుకున్న రెండు పరుపులు పరిచి మా నాన్నను పడుకోబెట్టి, మేము సీట్ల అంచున సర్దుకొని కూర్చున్నాము. అరగంట తరువాత కింది పడకలో పడుకున్న ఓ వయోవృద్ధుడు లేచి "పై పడకలు ఖాళీగా ఉన్నాయి కదా. ఎందుకు కింద పడుకోబెట్టారు" అని విచారించాడు.



పార్థసారథి

మేము మా నాన్న పరిస్థితి వివరించి, పై పడకలకెక్కించ వీలుకాదని తెలిపాము. వెంటనే తాను లేచి తన పడకను మా నాన్నకు ఇచ్చి, దానిపై పడుకోబెట్టించారు. తనూ, మేము యితర పడకల అంచులలో సర్దుకున్నాము. ఆ పెద్దాయన మా నాన్న పరిస్థితి గురించి లెక్కలేనన్ని ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వాలకం చూసి 'సార్ .. మీరూ డాక్టరేనా?' అని ప్రశ్నించాను. ఆయన చిరునవ్వు నవ్వి కాదని తల ఊపినారు.

మా రైలు సాయంత్రం ఆరుగంటలకు మద్రాసు చేరుకుంది. మా కంపార్టుమెంటు దగ్గర వేలాది ప్రజానీకం గుమిగూడారు. మా కోసం నా మిత్రులు హాస్పిటల్ అంబులెన్సు తీసుకొని వచ్చి ఎదురుచూస్తున్నారు. రైలు ఆగిన తక్షణం, వచ్చిన జన సమూహాన్ని ఉద్దేశించి ఆ పెద్దాయన మాకు మొదట బయట పడడానికి దారి ఇవ్వవలసిందిగా ఆదేశించారు. నేను దిగుతూ జనంలో వారిని యెవరా పెద్దాయన అని అడిగా. ఆ దయాళువు ఆలిండియా కమ్యూనిస్టు పార్టీ అధ్యక్షుడు ఎస్.ఎ. డాంగే అని తెలుసుకొని మనసులోనే ఆయనకు కృతజ్ఞతలు తెలుపుకున్నా.

మా E.N.T. ప్రొఫెసర్, దేశ ప్రఖ్యాత డా. చిటూరి సత్యనారాయణగారి సహాయంతో మా నాన్నను స్పెషల్ రూమ్‌లో చేర్పించాను. మా నాన్నను పరీక్షించిన డా. ఎన్.వి.అయ్యర్ నాతో ప్రత్యేక గదికన్నా స్పెషల్ వార్డు పడకలే మేలని, అక్కడ నిరంతరం పర్యవేక్షణ ఉంటుందని చెప్పి వార్డులో పడకకు మార్చినారు. మానాన్న కొక విచిత్రమైన మూఢనమ్మకం ఉండేది. శిరివెళ్లలో సంఖ్య రీత్యా ముస్లిములు అధికంగా ఉండటంతో 3, 13, 8, 18 (తీన్, తేరా, ఆట్, అఠారా) అన్నవి దురదృష్టకరం అన్న భావన మనసులో నాటుకొని ఉండేది. విధి వైపరీత్యమేమో .. మా నాన్న పడక నెంబరు, వార్డు నెంబరు కూడా పదమూడే. నాన్న కంటితోనే పడకనెంబరు నాకు చూపినారు. ఆయన అనుమానానికి తగ్గట్లు ఆగస్టు (8వ నెల) 13వ తారీఖు, 13వ వార్డు, 13వ నెంబరు మంచంలోనే మా నాన్న తుదిశ్వాస విడిచారు. మా విజ్జన్న పట్టుదల మేరకు 14వ తేదీ ఉదయం 6 గంటలకు టాక్సీలో బయలుదేరి ఆగస్టు 15వ తేదీ ఉదయం పది గంటలకు కర్నూలు చేరినాము.

కర్నూలు నరసింగరావు పేటలో మా ఇంటి పక్కనే మా నాన్న రెండవ సోదరుని ఇల్లుంది. మా కర్నూలు పెద్దనాన్న ఇల్లు చేరిన తరువాత ఆయనకు, ఆయన గరిష్ఠ సోదరుడైన మా వెంటవున్న పెద్దనాన్నకు మధ్య పార్థివశరీరం ఉంచే విషయంలో కొంచెం మాటా మాటా పెరిగింది. పక్కనే ఉన్న మా స్వంత ఇంటిలో (ఆనాడు కర్నూలు రాజధాని కాబట్టి గవర్నమెంటు వారు ప్రత్యేకంగా కేటాయించిన రీత్యా) సమాచార, ప్రసారశాఖా డైరెక్టర్ త్రిపురనేని గోపిచంద్‌గారు ఉండేవారు. ఆ దినం స్వతంత్రదినం కాబట్టి పతాకావిష్కరణ ముగించుకొని, ఉదయం పదిగంటలకు ఇంటి బయట నిలుచుండి జరుగుతున్న తతంగమంతా గమనించి నన్ను కనుసైగతో పిలిచారు. "చూడు బాబూ, యీ ఇల్లు సొంతదారుడు మీ నాన్న. చూస్తే మీ పెద్దతండ్రి ఏవో అభ్యంతరాలు చెబుతున్నట్లున్నారు. నాకు ఎలాంటి అభ్యంతరం లేదు. మీ నాన్న పార్థివ శరీరం ఈ ఇంట ఉంచి కార్యక్రమం కానివ్వు" అన్నారు. (గోపీచంద్ పుత్రుడు, సినిమా హీరో సాయిచంద్ మా ఇంటనే పుట్టినట్టు గుర్తు). ఇంతలో మా కర్నూలు పెద్దనాన్న తన ఇంటి వరండాలో ఉన్న అరుగుపై పెట్టడానికి అంగీకరించడంతో అక్కడే ఉంచి తదుపరి కార్యక్రమాలు ముగించాము.

ఊకదంపుడు ఉపన్యాసాలతో, ఉబుసుపోని రాతలతో విసిగించేవారికి భిన్నంగా, నిజ జీవితంలో తాము నమ్ముకున్న సిద్ధాంతాలను ఆచరించిన ఆదర్శమూర్తులు త్రిపురనేని గోపీచంద్, ఎస్.ఎ. డాంగేలు. వారు నాకు ఎప్పటికీ మరపురాని మహనీయులు. ఇంత దెబ్బ జీవితారంభంలో తగిలినా, యేమాత్రం చలించక, గుండె నిబ్బరంతో నన్ను, తన అయిదుగురు కుమార్తెలను పైకి తీసుకువచ్చిన మహితాత్మురాలు మా అమ్మ. మాది సంపన్న కుటుంబమైనా, జీవితపు వొడుదుడుకులనంతా సహించి నిర్విరామంగా, తన ఆరోగ్యం క్షీణించినా శ్రమించి, అందరిని వొక యింటి వారిని చేసిన ఘనత ఆ తల్లికే దక్కుతుంది. ఈ రచన నా తల్లికే అంకితం.

**– డా. ధరణి పార్థసారథి**, 099596 60460

# లక్షణాలు తెలిస్తేనే సొరియాసిస్‌పై విజయం

ఏదో చర్మ సమస్యలే అనుకుని ఊరుకుండిపోతే ఎలా? అది సొరియాసిసేమో మరి! అయినా, అసలది సొరియాసిస్ అవునో కాదో తెలియాలంటే ఆ వ్యాధి లక్షణాలేమిటో తెలియాలిగా...! లక్షణాలు తెలిస్తే వ్యాధిని ముందే గుర్తించి వెంటనే వైద్యచికిత్సలకు వెళ్లవచ్చు. కాకపోతే ఇక్కడ మరో విషయం కూడా ఉంది. వచ్చిన చర్మ వ్యాధి, సొరియాసిస్ కాకపోవచ్చు. కానీ, దీర్ఘకాలికంగా ఉన్న ఏ చర్మవ్యాధి అయినా ఏదో ఒక దశలో సొరియాసిస్‌గా మారే ప్రమాదమే ఎక్కువ. అందుకే ఈ రోజు చర్మవ్యాధి రేపటి సొరియాసిస్ అనుకుని వెంటనే డాక్టర్‌ను సంప్రదించడం ఎంతో అవసరం అంటున్నారు, ఆయుర్వేద వైద్య నిపుణులు డాక్టర్ పూజారి రవికుమార్...


డాక్టర్ పూజారి రవికుమార్

ఆర్ కె ఆయుర్వేదిక్ అండ్ సొరియాసిస్ సెంటర్

క్లినిక్స్: హైదరాబాద్,విజయవాడ, వైజాగ్, హన్మకొండ,కర్నూలు, తిరుపతి

ఫోన్స్: 98492 54587, 040-23057483




గమనించాలే గానీ, సొరియాసిస్‌ను ముందే గుర్తించడం ఏమంత కష్టం కాదు. నిజానికి, సొరియాసిస్ పూర్తి స్థాయిలో ఒక వ్యాధిగా రూపొందడానికి ముందు నుంచే కొన్ని లక్షణాలు కనిపిస్తాయి. వీటిని పూర్వరూపాలు అంటారు. శరీరం అతిగా చెమట పట్టడం గానీ, అసలే చెమట పట్టకపోవడం కానీ కనిపిస్తుంది. చర్మం నూనెగానో లేదా పొడిగానో కనిపిస్తుంది. వెంట్రుకలు నిలబడటం, చర్మం తన సహజ వర్ణాన్ని కోల్పోవడం వంటి కొన్ని లక్షణాలు కనిపిస్తాయి. చర్మం ఏ కారణంగానైనా గాయమైనప్పుడు ఎక్కువ రోజుల దాకా మానకపోవడం కూడా గమనించవచ్చు. మౌలికంగా శరీరంలోని వాత, పిత్త, కఫాల్లో ఏర్పడే లోపాలే (ప్రకోపాలు) సొరియాసిస్‌కు కారణమవుతాయి.

### ప్రకోపాలే మూలం

ఒకవేళ వాతప్రకోపంతోనే సొరియాసిస్ వస్తున్నప్పుడు శరీరమంతా నల్లగా మారుతుంది. దద్దుర్లు వచ్చి బాగా దురదగా ఉంటాయి. చర్మం పొట్టులా రాలుతుంది. ఒక వేళ వ్యాధి పిత్త ప్రకోపం వల్ల వచ్చి ఉంటే, చర్మం మేడిపండు రంగులోకి మారుతుంది. దురద, మంట ఉంటాయి. అతిగా చెమట రావడం, చెమట వాసన వేయడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఒకవేళ కఫం ప్రకోపం చెందడం వల్ల సొరియాసిస్ వచ్చి ఉంటే, చర్మం పొడిబారిగానీ, నూనెగా గానీ కనిపిస్తుంది. వ్యాధి తీవ్రమైనప్పుడు ఆ ప్రభావం శరీరంలోని సప్తధాతువుల మీద కూడా పడి, ధాతు క్షయం జరుగుతున్నప్పుడు ఆ ధాతు సంబంధితమైన లక్షణాలు సైతం కనిపిస్తాయి. రసధాతువు దెబ్బ తిన్నప్పుడు చర్మం తన సహజ వర్ణాన్ని కోల్పోతుంది. చర్మం పొడిగా మారడం, కొందరిలో చెమట అతిగా రావడం కనిపిస్తుంది. కొందరిలో స్పర్శజ్ఞానం తగ్గిపోతుంది. అలాగే రక్తధాతువు దెబ్బతిన్నప్పుడు ఒళ్లంతా మచ్చలు ఏర్పడి దురదతో పాటు వాటిలో చీము ఏర్పడి, చెడు వాసన వేస్తుంది. అస్థిధాతువు ప్రభావితమైనప్పుడు కీళ్లలో నొప్పులు మొదలవుతాయి. ముక్కుదూలం వంకరపోవడం, కళ్లు ఎర్రబారడం, శుక్రధాతువు ప్రభావితమైనప్పుడు, జననాంగాల మీద మచ్చలు ఏర్పడటం, అంగంలో నొప్పి రావడం వంటి లక్షణాలు కనిపిస్తాయి.



### ప్లేక్ సొరియాసిస్

ఇది చాలా ఎక్కువమందిలో కనిపించే సొరియాసిస్. చర్మం మీద ఎక్కడో ఒక చోట చిన్న కురుపులా తయారవుతుంది. అది ఎండిపోయిన పొట్టులా ఉంటుంది. జీవంలేని చర్మకణాలు ఉత్పన్నమై చర్మం మీద ఒక మచ్చల్లా ఏర్పడతాయి. ఈ మచ్చలు బాగా దురదగా ఉంటాయి. దురద కారణంగా ఆ కురుపును గోకడం ద్వారా పొట్టు రాలుతుంది కానీ, ఆ మచ్చ పెద్దదవుతుంది. ప్లేక్ సొరియాసిస్‌లో వచ్చే మచ్చలు వాపుతో కొంత ఉబ్బెత్తుగా కనిపిస్తాయి. మచ్చ కొంచెం ఎరుపుగానీ, తాకితే వేడిగానూ కనిపిస్తుంది. ఈ మచ్చలు వెండిపూతలా మెరుస్తూ కనిపిస్తాయి. ఇవి ఎక్కువగా మోచేతులు, మోకాళ్లు, తల, వీపు భాగంలో ఈ సొరియాసిస్ ఎక్కువగా కనిపిస్తుంది. వ్యాధి ముదిరితే...శరీరంలోని కీలక అవయవాలన్నీ ఒకేసారి దెబ్బతినే మల్టీ ఆర్గన్ ఫెయిల్యూర్ దాకా వెళ్లవచ్చు.

### ఎరిత్రో డెర్మిక్ సొరియాసిస్

ఈ సొరియాసిస్‌లో వచ్చే మచ్చలన్నీ వాపుతోనే ఉంటాయి. ఇవి ఎరుపు రంగులో ఉబ్బెత్తుగానూ, వేడిగానూ ఉంటాయి. రోగి శరీర ఉష్ణోగ్రత కూడా ఎప్పుడూ నిలకడగా ఉండదు. పైగా అతి తక్కువ వ్యవధిలోనే ఎక్కువ సార్లు పెరుగుతూ తగ్గుతూ ఉంటుంది. ఈ మచ్చలు చాలా పెద్దవిగా, దాదాపు చర్మం మొత్తాన్ని వ్యాపించి ఉంటాయి. ఇందులో తీవ్రమైన దురద, నొప్పి ఉంటాయి. ఈ మచ్చలు చిన్న చిన్న పెకుసులుగా కాకుండా పెద్దపెద్ద పొరలుగా ఊడిపడుతూ ఉంటుంది. ఈ సొరియాసిస్ చర్మం మొత్తాన్ని ఆవరించి ఉండడం వల్ల శరీర ఉష్ణోగ్రత పెరిగి గుండె వేగం పెరుగుతుంది. మరే సొరియాసిస్‌లోనూ కనిపించని ప్రత్యేక లక్షణమిది.

### వామ్ జంబుశ్ సొరియాసిస్

ఇది పస్టులార్ సొరియాసిస్, ఎరిత్రో డెర్మిక్ సొరియాసిస్ ఈ రెండూ కలగలిసినప్పుడు వచ్చే సొరియాసిస్. అందుకే ఇందులో ఈ రెండింటి లక్షణాలూ కనిపిస్తాయి. చీముతో పాటు, అతి పెద్ద మచ్చలు వాపు రావడం వల్ల ఇది సెప్టిసీమియాగానూ మారుతుంది. శరీరంలోని ప్రొటీన్ వెళ్లిపోయి, శరీరం నిర్జీవంగా మారిన స్థితిలో శరీరమంతా చీము నిండిపోవడంతో వ్యాధి నిరోధక శక్తి బాగా తగ్గిపోతుంది. అంతిమంగా ఇది ఒక్కో సారి ప్రాణాపాయానికి కూడా దారి తీయవచ్చు. కాకపోతే, ఈ ప్రమాదం వయసు పైబడిన వారిలోనే ఎక్కువగా ఉంటుంది. సొరియాసిస్ వ్యాధి బాగా ముదిరే దాకా పట్టించుకోకపోతే దాని వల్ల వచ్చే దుష్ప్రభావాలు ఎక్కువే. ఒకవేళ నిజంగానే అది మరేదో చర్మ వ్యాధే అయినా, దీర్ఘకాలికంగా ఆ వ్యాధి అలాగే ఉంటే చివరికి అది సొరియాసిస్‌గా మారే ప్రమాదమూ ఉంది. ఈ లక్షణాల గురించి తెలిసి ఉంటే ముందే గుర్తించి, ఆయుర్వేద వైద్య చికిత్సలతో ముందే బయటపడవచ్చు. ఎక్కడ సొరియాసిస్ అని బయటపడుతుందోనని, వైద్యుల్ని కలవకుండా ఉండిపోతే సొరియాటిక్ ఆర్థ్రైటిస్ వచ్చి కాళ్లూ చేతులూ వంకర్లు పోయి అంగవైకల్యమే మిగిలిపోవచ్చు. అందుకే లక్షణాలు కనిపించగానే వైద్య చికిత్సలకు వెళితే, సొరియాసిస్ యాతనలేవీ లేకుండా జీవితం హాయిగా సాగిపోతుంది. ఈ ఆనందం, ఈ సంతోషం కేవలం సొరియాసిస్ నుంచి బయటపడినందుకు మాత్రమే కాదు. మనుముందు శరీరం మరే వ్యాధికీ గురికాకుండా చాలా వరకు కాపాడుతుంది. శరీరంలోని మలినాలన్నీ తొలగిపోయి, వాత,పిత్త, కఫాలనే త్రిదోషాలూ సమస్థితికి చేరుకున్నాక శరీరం వ్యాధిగ్రస్తమయ్యే అవకాశం ఎక్కడిది? సొరియాసిస్ మొదలయ్యిందీ అంటే అప్పటికే శరీరం వ్యర్థపదార్థాలతో నిండిపోయిందని అర్థం. సొరియాసిస్‌తో మొదలైన అనారోగ్యం ఆ తర్వాత ఎన్ని రకాల వ్యాధులకైనా వేదిక కావచ్చు. అందువల్ల సరియైన వైద్యంతో సొరియాసిస్ నుంచి బయటపడితే రాబోయే పలు వ్యాధుల నుంచి విముక్తం అయినట్లే.




# ఫేస్‌బుక్ We Like You

● జి.ఎస్. రామ్మోహన్

**పేరు - ఫేస్‌బుక్**

**వయసు - పదేళ్లు**

**సబ్‌స్క్రైబర్స్ - దాదాపు భారతదేశ జనాభా అంత**

**విలువ - దాదాపు లక్ష కోట్ల రూపాయలు**

**కుమారస్వామి నానా తిప్పలు పడి ప్రపంచం చుట్టొచ్చాడు. మరి వినాయకుడేమి చేశాడు? మౌస్ జిందాబాద్ అనేసుకుని ఎలుక మీదెక్కి తల్లిదండ్రుల చుట్టూ మూడు ప్రదక్షిణలు చేశా డు. తల్లిదండ్రుల చుట్టూ తిరగడం ప్రపంచం చుట్టూ తిరిగిన దానికంటే ఎక్కువ అని ఇంటర్‌ప్రెటేషన్ ఇచ్చి అతన్నే విజేత అని ప్రకటించారు. అమెరికాలో పుట్టినా ఆ ఇంటర్‌ప్రెటేషన్ గురించి బాగా తెలుసుకున్నట్టున్నాడు మార్క్ జుకర్‌బెర్గ్! మౌస్‌తో ప్రపం చాన్ని చుట్టేయొచ్చు అని చిన్ననాటనే గ్రహించాడు. ప్రపంచానికి తిరిగే ఓపిక లేదు, పరిస్థితీ లేదు. తిరిగేసి ఏమోమో చేసేసిన ఫీలింగ్ ఇచ్చేస్తే పుణ్యం, పురుషార్థం రెండూ వచ్చేస్తుంది అని అర్థం చేసుకున్నాడు. మాయాబజార్ సినిమాలో మాయా దర్పణం మాదిరి హ్రిహ్రిం అని ఫేస్‌బుక్ మనముందుం చాడు. ముందు విశ్వవిద్యాలయంలోనూ, ఆ తర్వాత దాని చుట్టుపక్కలా అలా అలా ఇంతింతై వటుడింతై రీతిలో ఇవాళ ఖండఖండాలుగా ప్రపంచమంతా వ్యాపించాడు. ఫేస్‌బుక్ ఇన్‌స్టంట్ హిట్. ఇటీజ్ ది హైటెక్ అవతార్ ఆఫ్ ది ఇన్‌స్టంట్ జనరేషన్. డార్లింగ్ ఆఫ్ సెల్ఫీస్.**

**ఇం**తకీ ఈ ఫేస్‌బుక్‌తో ఏం చేస్తాం. ఏముంది? ఫ్రెండ్‌షిప్ చేస్తాం. లైకింగ్ చేస్తాం, కామెంట్ చేస్తాం. మామూలుగా ఒక్కొరికి ఎంతమంది స్నేహితులుండొచ్చు? ఎంతమందితో స్నేహం చేయగలిగిన శక్తి , సమయం మనకుంటాయి? నగరాల్లో అయితే ముగ్గురు నలుగురితో స్నేహం నెరపడానికే జీవితకాలం సరిపోదు. ఫోన్ చేసిన ప్రతిసారీ కలుద్దాం అని ముగిస్తాం కానీ కలవడం కలగానే ఉంటుంది. కానీ ఈ ఫేస్‌బుక్‌లో ఏకకాలంలో ఏడువందలమందితోనో, ఇంకా ఓపికుంటే ఏడువేలమందితోనో స్నేహం చేయొచ్చు. చాలా విషయా లను లైకింగ్ చేయొచ్చు. అనేకానేక ప్రాపంచిక విషయాల మీద కామెంట్స్ చేసేయొచ్చు. టింగు రంగా అని చాటింగూ చేసేసుకోవచ్చు. వచ్చు. వచ్చు. చాలా వచ్చు. కథలు, కాకర

కాయలు చర్చించనూ వచ్చు. నీకు కథో, కాకరకాయ వేపుడో ఇష్టమైతే ఆ ఇష్టాలతో గ్రూప్ ఏర్పరుచుకోవచ్చు. రూపం-సారం, శైలి, టెక్నిక్ అంటూ బోలెడన్ని విషయాలు మాట్లాడేసుకో వచ్చు. కాకరకాయల్లో ఏ మసాలా కూరితే రుచి బాగా ఉంటుందో తెలుసుకోనూవచ్చు.

అంగోలా దగ్గర్నుంచి ఎబోలా దాకా చాలా విషయాల మీద మాట్లాడుకోవచ్చు. ఫోటోలు, వీడియోలు షేర్ చేసుకోవచ్చు. 'స్నేహితుల' ఆనంద విషాద, జ్ఞానాజ్ఞాన విశేషాలను షేర్ చేసుకోవచ్చు. కాలక్షేపం చేసేయొచ్చు. అమ్మొచ్చు. కొనొచ్చు. ఇన్ని వచ్చులు ఉన్నాయి కాబట్టే ఇది మానవ జీవితంలో వ్యసనం గానూ వ్యామోహంగానూ మారిపోయింది. ఆ వ్యామోహమే జుకర్‌బెర్గ్ అనే కుర్రాడిని పాతికేళ్లకే వేల కోట్లకు పడగలెత్తేలా చేసింది.

ఆ రోజు పత్రికలో వచ్చిన కథనమో, ఆ రోజు రోడ్డుమీద కనిపించిన దృశ్యమో, ఆ రోజు మీ పిల్లవాడు చేసిన ముురిపెమో, ఏదైనా సరే, ఫేస్‌బుక్ అభ్యంతరపెట్టదు. నీకేమనిపిస్తే అది షేర్ చేసుకోవడమే. డిజిటల్ చరిత్రలో నీకొక పేజీని సృష్టించుకోవడం ఇప్పుడు బహు తేలిక. పోస్టింగ్ పెట్టినప్పట్నించి కామెంట్స్, లైకుల హడావుడి మొదలవుతుంది.

## లైకులంటే అందరికీ లైకే

ఎన్ని లైకులొస్తే అంత ప్రాచుర్యం ఉన్నట్లు లెక్క! కాబట్టి లైకుల కోసం ఆరాటం ఉంటుంది. లైకుల బిజినెస్ కూడా ఉంటుంది. నాయకుల ఇమేజ్‌ని లైకుల ఆధారంగా కొలిచే వ్యవహారం ఉంది కాబట్టి ఇప్పుడు అదో ప్రహసనంగా మారింది. కంపెనీల పేజీలకు, నాయకుల పేజీలకు లైకులు వేలల్లో, లక్షల్లో కురిపించే ఏజెన్సీలు వచ్చేశాయి. ఆ బాగోతం ఈ మధ్యే బయట పడి విచారణలు వగైరా సాగుతున్నాయి. బిజినెస్‌ను వదిలేసి మనవరకే పరిమితమయితే ఇస్తినమ్మ వాయినం, పుచ్చుకుంటి నమ్మ వాయినం బాపతు కూడా ఉంటుంది. నీ పోస్టులన్నింటికీ నేను లైక్ కొడతా. నా పోస్టులకు నువ్వు లైక్ కొట్టాలి తరహా అన్నమాట. లైక్ కొట్టడానికి అతను ఆ పోస్ట్‌ను పూర్తిగా చదివాడనో, చదివి ఆనందించాడనో భ్రమ పడనక్కర్లేదు. నువ్వు పోస్ట్ పెట్టిన క్షణంలోపలే టిక్ మని లైక్ పడిపోయిందంటే ఏమని అర్థం? నిజంగా ఆ విషయంతో లేదా ఆ వ్యక్తీకరణతో ఏకీభావముండి లైక్ చేసేవారు కొందరయితే కేవలం అతనితో లేదా ఆమెతో మనకున్న అనుబంధాన్ని వ్యక్తీకరించుకోవడానికి సాధనంగా వాడుకునేవారు మరికొందరు. కొంతమంది తెలిసిన పేర్లతో ఉన్న పోస్టులన్నింటికీ టిక్‌టిక్‌టిక్ మనిపించుకుంటూ వెడతారు. ఇందులోనూ సమాజంలో ఉన్న అన్ని ధోరణులు కనిపిస్తూనే ఉంటాయి. కాస్త శుభ్రంగా ఉన్న అమ్మాయి ఫోటో






పెడితే లైకులు కాసేపట్లోనే సెంచరీ దాటేస్తాయి. అంతే కాదు. లైక్ కొట్టవేమిరా సామి అని నీకు ఏకంగా మెయిల్ పెట్టేవారుంటారు. అందులో ఫలానా వారు తమ పేజీకి లైక్ కొట్టమని కోరు తున్నారు అని వస్తుంది. వాళ్లంత శ్రమ పడ్డాక క్లిక్‌మనిపించక చస్తామా! క్లిక్..క్లిక్..క్లిక్.!

## కలహ ప్రియురాలు ..

ట్విట్టర్ వగైరాలు కూడా ఉన్నప్పటికీ సోషల్ మీడియాలో ఫేస్‌బుక్‌దే ప్రధాన పాత్ర. దీని శక్తి సామర్థ్యాల మీద, ప్రభావాల మీద ప్రపంచవ్యాప్తంగా బోలెడంత చర్చ నడుస్తున్నది. 'బాబోయ్, మొన్న మా చెల్లి ఇంటికి వెళ్లామా! అది మాతో మాట్లాడుతూనే ఉంది, అతగాడు అప్పుడప్పుడు పొడిపొడిగా ఒక మాట పడేస్తూ మొబైల్‌లో ఫేస్‌బుక్‌తో కుస్తీ పడుతూ ఉండిపోయాడు. వాళ్లింటికెడితే గోడతో మాట్లాడినట్టే ఉంటోంది..' అని వాపోయేవారు కోకొల్లలు. స్నేహితుల మధ్య, తల్లిదండ్రులు - పిల్లల మధ్య, భార్యాభర్తల మధ్య ఈ విషయమై గొడవలు సాగుతూనే ఉంటాయి. అది సంసారాలను కూల్చేస్తోందండీ అని వాపోయే వారుంటారు. 'వాడెవడు? నీ ఫ్రెండ్ లిస్టులో బాగా అతి చేస్తున్నాడు' అనో, 'అదెవత్తె చాలా డ్రామా చేస్తుంది' అనో గొడవలు పడే జంటలుంటాయి. ఒకళ్ల ఎకౌంట్లలో మరొకరు జొరబడి పత్తేదారు పనులు చేయడం లాంటివీ ఉంటాయి. సాంకేతికత కొత్తగానీ అనుమానాలు మనకేం కొత్త! ఏ కొత్త సాంకేతిక పరికరం వచ్చినా ది గ్రేట్ ఇండియన్ ఫ్యామిలీ సర్కస్ మాత్రం ఎప్పటిలా సాగుతూనే ఉంటుంది.

## 'గుర్తింపు' నిస్తుంది

తక్కువకాలంలోనే ఫేస్‌బుక్ సామూహిక అబ్సెషన్‌గా మారిపోయింది. స్మార్ట్ ఫోన్‌లు వాడేవారిలో చాలామంది ప్రతి ఆరు నిమిషాల కొకసారి ఫోన్‌వైపు చూస్తుంటారని ఇటీవల ఒక అధ్యయనం తేల్చింది. దీనికి కారణాలు అనేకం. ఐడెంటిటీ అనేది ఆధునిక మనిషికి పెద్ద సమస్య. గుంపు నుంచి మనిషిని బయటపడేసి వినియోగదారుడిగా మార్చింది మార్కెట్ వ్యవస్థ. పాత గుంపుల్లో ఉన్న అవలక్షణాల నుంచే కాక అందులోని అస్తిత్వాన్నుంచి కూడా దూరం చేసింది. ఎప్పటికప్పుడు అవసరా లను సృష్టించుకుంటూ - పెంచుకుంటూ వాటిని తీర్చుకోవడానికి ఇంకా ఇంకా డబ్బు సంపాదించడానికి కష్టపడుతూ పరిగెట్టడం తప్ప చేసే పనిలో ఆనందం లేని స్థితి. కొనడం అమ్మడం లాంటి వాటితో, వాటి గురించిన ఆలోచనలతో మనిషి నిరంతరం సతమత మయ్యేట్టు చేసింది. మధ్యమధ్యలో ఈ ఐడెంటిటీ అనే తెలుకొండి మనిషిని తొలుస్తూ ఉంటుంది. అటువంటి వారికి ఊరట నిస్తుంది ఈ ఫేస్‌బుక్, బ్లాగ్ వగైరాలతో కూడిన సోషల్

# లైక్స్ ... లైక్స్ ... లైక్స్ ...

నిజమే ... లైక్స్ మత్తుమందులాంటివి. వొకటి ... రెండు ... నాలుగు ... పది ... మనం పొద్దున్నే పెట్టిన పోస్టింగ్ కింద అవి అలా జలజలా రాలుతుంటే మనసంతా సంతోషం. హమ్మయ్య ... యీ రోజుకి యీ సంతోషం చాలు. యీ విజయమూ చాలు. చాలా సాధించాం. తరువాత పోస్టింగ్ యేంటి?

•••

మనుషులు తమ జీవితంలో యెంతమందిని లైక్ చేస్తారు! యెంతమందిని చేసుంటారు యిప్పటివరకు! పోనీ యెన్ని విషయాలను చేసుంటారు! యిన్ని విషయాలనైతే చేసి వుండరు కదా. యిన్ని లైక్సును అందుకునీ వుండరు. పుట్టి బుద్ధెరిగాక యిన్ని కోట్ల లైక్స్‌ను యెప్పుడూ చూడలేదని భూమి యెంత ఆశ్చర్యపోతున్నదో. యెంత సంతోషిస్తున్నదో. అటువంటి వెబ్ సైట్‌ను కనిపెట్టిన మార్క్ జుకర్‌బర్గ్‌ను యెంత అభినందిస్తున్నదో.




•••

చేతులు నొప్పులు పుట్టేలా వంట చేశాక కూడా 'యీ వంటను మా అమ్మ చేసి వుంటే' లాంటి మాటలు వినడానికి అలవాటు పడిపోయిన స్త్రీలు ఆ వంటని ఫోటో తీసి ఫేస్‌బుక్‌లో పెడితే వచ్చే లైక్స్‌ని చూసి 'యింట్లోవారికి యెంత చేసినా వొక్క చిన్ని థాంక్స్ వుండదు. పైగా సణుగుడు. పోలికలు. అదే నా ఫేస్‌బుక్ ఫ్రెండ్స్ అయితే అలా చూసీచూడగానే బోల్డన్ని లైక్స్ ఇస్తారు' అనుకుని తన అలసటను, అసంతృప్తిని కొంతైనా మరిచిపోతోంది. అలాగే రాసిన కవితకు ప్రింట్ మీడియాలో చోటు దొరక్కపోయినా ఫేస్‌బుక్‌లో తప్పకుండా దొరుకుతుందన్న భరోసా. చోటే కాదు అప్పటికప్పుడు లైక్స్ కూడా. పుట్టినరోజులు, పెళ్లిరోజులు, బారసాలలు, ఫ్యామిలీ హాలిడేస్‌కు సంబంధించిన ఫోటోలు పెట్టినపుడు కూడా బోల్డన్ని లైక్స్ వస్తుంటాయి. అంతమంది మనని యిష్టపడడాన్ని యెవరు యిష్టపడరు చెప్పండి!

•••

యింతకు ముందు రహస్యంగా మాట్లాడుకోవడానికి కూడా భయపడే విషయాలు, వాటి విజువల్స్ యిప్పుడు ఫేస్‌బుక్‌లో చాలా మామూలుగా పోస్ట్ అవుతున్నాయి. పబ్‌కెళ్లినవి, క్లాస్‌మేట్స్‌తో పిక్నిక్‌లకు వెళ్లినవి, యింకా డేటింగ్, రిలేషన్‌షిప్స్‌కు సంబంధించిన ఫోటోలు హాయిగా పెట్టేస్తున్నారు. యీ పోస్టింగ్స్‌కి కూడా చాలా లైక్స్ వస్తాయి. దీని వలన ఆయా విషయాల చుట్టూ వుండే అనవసరపు వాల్యూ జడ్జిమెంట్స్ పటాపంచలయిపోతున్నాయి. వారి మధ్య నెలకొంటున్న మృదువైన స్నేహాలను చూసి ముచ్చట పడగలుగుతున్నారు. సమస్త రంగాల వాళ్లు ఫేస్‌బుక్‌లో ఉండడం వలన వారి జీవన విధానాలు, జీవనాసక్తులు గురించి తెలుసుకునే వీలు కలిగింది. ఆ అవకాశం యింకెక్కడ దొరుకుతుంది మనకి?

**- కుప్పిలి పద్మ, 98663 16174**

మీడియా. హమ్మయ్య!, మన మున్నాం, మనల్ని ప్రపంచం గుర్తిస్తున్నది అనే ఒక ఫీలింగ్ కలుగుతుంది. నలుగురితో ఉన్నాను అనే భావన వల్ల ఒంటరితనాన్నుంచి దూరమైన ఫీలింగ్ తెచ్చేసుకోవచ్చు. ఫాల్స్ గ్రాటిఫికేషన్ అంటామా' ఇంకేమైనా అంటామా అనేది మీ ఇష్టం.

చాలామంది మనుషులకు చాలా విషయాల మీద ఏవో అభిప్రాయాలుంటాయి. ఏదో ఒకటి చెప్పాలని ఉంటుంది. అలాంటి వారికి ఆసరా ఇస్తుంది ఫేస్‌బుక్. తనను తాను వ్యక్తీకరించుకోవడం అనే మనిషి కోరికను ఇన్‌స్టంట్‌గా తీర్చేస్తుంది. ఆ వర్మ ఇలా అంటాడా, ఈ సానియాకు ఇన్ని డబ్బులిస్తారా, రైతుల ఆత్మహత్యలు ఇంకెంత కాలం, రాయలసీమ గోడు పట్టదా ఇట్లా ఏవో అనిపించొచ్చు. 'గోవిందుడు అందరివాడేలే' ఎలా ఉందో నలుగురితో చెప్పుకోవాలి అనిపించొచ్చు. మన అభిప్రాయంతో ఒక పోస్ట్ పెట్టేస్తే, మనలాంటి వారు నలుగురు దాని మీద ఏదో ఒకటి మాట్లాడేస్తే అదొక తృప్తి. మనిషి సంఘజీవి మరి! అలాగే ఏదో ఒక సామాజికాంశానికి సంబంధించి ఫేస్‌బుక్‌లో ఒక లైక్ చేసో ఒక సంతకం పెట్టో ఒక కామెంట్ చేసో నేనున్నా ఉద్యమంలో ఉన్నాను, గుంపులో ఉన్నాను అనే భావన తెచ్చేసుకోవచ్చు. అంటే గిల్ట్ తీర్చుకోవడానికి కూడా ఒక వేదికగా పనిచేస్తుంది. నిజంగా ఆ సమస్య మీద ఏదైనా చేయడం బదులు దానిమీద ఏదో ఒక కామెంట్ ద్వారా మన ఆగ్రహాన్ని బాధను తీర్చుకునే వెసులుబాటు కల్పిస్తుంది. వెరసి థింక్ అండ్ డూ అనే భావన స్థానంలో ఫీల్ అండ్ షేర్ భావనను ఫేస్‌బుక్ మనకు అలవాటు చేస్తుంది.




## ఇప్పుడు మేలెంచుదాం

ఇంకోవైపు సోషల్ మీడియానే లేకపోతే ప్రపంచం ఏమైపోయేట్టు? ఎంత ప్రజాస్వామీకరించింది అది ప్రపంచాన్ని! అని దాని అభిమానులు కళ్లు విప్పార్చుకుంటూ చెబుతారు. జాస్మిన్ విప్లవం దగ్గర్నుంచి అన్నా హజారే అలజడి దాకా ఉదాహరణలు చూపిస్తారు. 'షోలే'లో అమితాబ్ దగ్గరున్నట్టుగా రెండువైపులా ఒకే బొమ్మ ఉన్న నాణెం మనదగ్గరుంటే తప్ప రకీమని స్టాండ్ తీసుకోవడం కష్టం. ఆధునిక జీవనంలోని అనేక అంశాలలాగే ఇది కూడా ఏకకాలంలో కషాయంగానూ విషంగానూ పనిచేయగలదు. అది ఉపయోగించుకునే తీరునిబట్టి ఉంటుంది. చాలా అంశాల మీద అభిప్రాయాలు షేర్ చేసుకోవడానికి ఇదొక ప్రజాస్వామిక వేదిక. లోతుగా చూపు సారించాలే కానీ చాలా చాలా గంభీరమైన చర్చలే సాగుతుంటాయి. లోతైన అంశాల మీద బోలెడంత సమాచారం మనకు అందుబాటులోకి వస్తుంది. అప్పటిదాకా మనకు అందుబాటులో లేని అనేకానేక వీడియోలు,

సమాచారం ఏదో ఒక రూపంలో ఎవరో ఒకరి ద్వారా మన ముందుకు వస్తాయి. ప్రపంచంలో ఇలా ఆలోచించేవారు ఇంతమంది ఉన్నారా అనుకునేలా మన భావాలతో సారూప్యం ఉన్నవారు అనేకులు పరిచయమవుతారు. అభిరుచుల్లో సామీప్యమున్న వారి గ్రూప్‌లో ఉంటే మనకు ఎంతో ప్రయోజనకరమైన కాలక్షేపంతో పాటు కూసింత జ్ఞానం కూడా లభిస్తుంది. మంచి మంచి డాక్యు మెంటరీలు, సినిమాల గురించి తెలుసుకోవచ్చు. ఎక్కడో ఏదో మ్యాగజైన్లో వచ్చిన అద్భుతమైన వ్యాసం గురించి తెలుసు కోవచ్చు. సంగీతం, సాహిత్యం, రాజకీయాలు అన్నింటా మనకు అవసరమైన సమాచారం కావాల్సినంత పంచుకోవచ్చు. అను భవాలూ, జ్ఞాపకాలూ నెమరేసుకోవచ్చు. ముఖ్యంగా వృద్ధులకు ఇదొక గొప్ప తోడు. కాలక్షేపం.

## ముఖపుస్తక భాష

భాషకు, వ్యక్తీకరణకు సంబంధించి ఫేస్‌బుక్ కొన్ని మార్పులు చేసినట్టుగా అనిపిస్తుంది. లిఖిత భాషతో పోలిస్తే మౌఖిక భాషలో ఆలోచనకు తావు తక్కువ. అప్పటి సందర్భాన్ని బట్టి, ఉద్వేగాన్ని బట్టి మాట్లాడేస్తాం. కానీ రాసేటప్పుడు మనకు మనమే సెన్సార్ ఆఫీసర్ అవుతాం. వెనుకా ముందూ ఆలోచిస్తాం. కానీ ఫేస్‌బుక్ ఈ అంతరాన్ని బాగా తగ్గించేసింది. ఏ మూడ్‌లో ఉంటే ఆ మూడ్లో టపాటపా రెండు వాక్యాలు కొట్టేయడమే. థింక్ అండ్ రైట్ స్థానంలో ఫీల్ అండ్ ఎక్స్‌ప్రెస్ అనే భావనను తెచ్చేసింది ఇది. వ్యక్తీకరణ రూపం మారిపోయింది. నవ్వుల్ని సూచించా లంటే హ్హహ్హహ్హహ్హ అని నాటకాల పుస్తకాల్లో చదువుకున్న నవ్వు ధ్వనిని పెట్టేస్తారు. హమ్‌మ్... అని ఆలోచనను సూ చించే పదానికి కూడా ధ్వని సంకేతాన్ని కల్పించి లిపిలో పెట్టేస్తారు. అంటే చాలా వరకు లిపిలోకి మౌఖిక స్వభావాన్ని తెచ్చేస్తూ ఉంటారు. ఈ వేదిక అటువంటి అవసరాలను సృష్టించింది. ఆవేశకావేషాలు అదుపు తప్పే ప్రమాదం సైతం ఇందులో ఎక్కువే. వ్యాప్తి చెందే లక్షణం ఎక్కువగానూ, నిర్ధారించుకోగలిగిన అవకాశంవ్యవధి తక్కువగానూ ఉండడం వల్ల గాలి కబుర్లు హైటెక్ వేషమేసుకుని విపరీతమైన ప్రచారం పొందేస్తాయి. తిరుమల కొండమీద మూడు తలలున్న పాము వీడియో ఇలాంటిదే. ఇలాంటి కల్పితమైన వీడియోలకు లెక్కే ఉండదు.



మార్క్ జుకర్‌బర్గ్

కొన్ని గంభీరమైన విషయాలుంటాయి. ఒక సందర్భంలో ఒక సమూహంలో పంచుకుంటేనే వాటి అంతరార్థం అర్థమయ్యే విషయాలుంటాయి. అంటే ఆయా విషయాలకు సంబంధించి లోతుపాతులు తెలిసినవారికి మాత్రమే సవ్యంగా అర్థమయ్యే విషయాలు. అవి ఒక్కోసారి దారి తప్పి ఇక్కడికొచ్చి పెద్ద రచ్చ చేసేస్తుంటాయి. టైం అండ్ స్పేస్ కలగాపులగం అవుతుంటాయి. ఆశీష్ నందీనో, రొమిల్లా థాపరో ఎక్కడో ఏదో మాట్లాడారు అనుకోండి. దానికీ, మన పక్కన ఉన్న ఎమ్మెల్యే లేదా ఎంపికీ ఏమిటీ సంబంధం? ఫేస్‌బుక్‌లో సందర్భశుద్ధి లేకుండా పెట్టిన వారి రెండు మూడు వాక్యాలు చూసి ఈయన రంకెలేస్తారు. కేసులు పెడతామంటారు. దేవుడు చనిపోయాడు అన్న నీషే మాట ఎవరైనా పెడితే ఆయన ఉనికితో కూడా నిమిత్తం లేకుండా నీషే మీద రంకెలేయడానికి, బెదిరించడానికి బయల్దేర గలిగిన వారుంటారు. ప్రతీదీ అందరికీ అందుబాటులో ఉండడం అనే మాట బాగానే కనిపించినా, అది ప్రజాస్వామికమే అనిపించినా అందులో ఇలాంటి ప్రమాదాలు కూడా పొంచి ఉంటాయి. సాంస్కృతిక అంతరాలతో పాటు సాంస్కృతిక వైషమ్యాలు కూడా ఎక్కువగా ఉన్న మనలాంటి సమాజాల్లో ఇలాంటి అబ్సర్డ్ వ్యవహారాలు చాలా చూడాల్సి వస్తుంది.






## మన పోస్టింగులే వాళ్లకు బిజినెస్

నౌ వుయ్ నీడ్ టు గెట్ ఇన్ టు బిజినెస్. ఫేస్‌బుక్‌తో సామాజిక లాభనష్టములు ఎన్ని విధములో దానికి లాభము చేకూర్చు మార్గములు అన్ని విధములు. మన ఫేస్‌బుక్ ప్రొఫైల్లో ఇష్టమైన పుస్తకాలు, మ్యూజిక్, సినిమాలు, నటులు వగైరా ఆప్షన్స్ చాలా ఉంటాయి. అవన్నీ కేవలం మన అభిరుచి ప్రదర్శన కోసమే ఉండవు. ప్రధానంగా వారి లాభం కోసం ఉంటాయి. అదెలా! మీ అభిరుచులు, ఆసక్తులు గమనించి అందుకు తగిన ప్రొడక్ట్స్ యాడ్స్‌గా అక్కడ ప్రత్యక్షమవుతాయి. మనం తరచుగా పంచుకునే సమాచారం, మిత్రులతో చేసే సంభాషణలో దొర్లే అంశాలు, తరచుగా వీక్షించే విషయాల వంటి అనేకానేక అంశా లను వడపోసి ఆయా ప్రొడక్ట్ కంపెనీలు యాడ్స్ రూపంలో తెరమీద కనిపిస్తాయి. గూగుల్ లాంటి కంపెనీలతో ఒప్పందాలు పెట్టుకుని నీ ఈ మెయిల్స్, నువ్వు ఉపయోగించే యాప్స్, సెర్చ్‌లో నువ్వు వెతికే అంశాలను కూడా వడబోసి కంపెనీల వారికి అందిస్తుంది ఫేస్‌బుక్. అంటే ఉత్పత్తిదారునికి వినియోగదారుడికి మధ్య బిజినెస్ వారధిగా కూడా పనిచేస్తుంది ఫేస్‌బుక్. ఇన్ని కోట్లమంది ఈమెయిల్స్, సంభాషణలు ఎలా చూస్తారు అనే సందేహమక్కర్లేదు. దానికి ఆల్గోరిథమ్స్ లాంటి కంప్యూటర్ ప్రోగ్రామ్స్ సాయం చేస్తాయి. ఇవి మాత్రమే కాకుండా కంపెనీ పేజెస్ పేరుతో కార్పోరేట్లకు వేరే రూపాల్లో ఫేస్‌బుక్ ఖరీదైన సేవలు అందిస్తూ ఉంటుంది. ఇదంతా భారీ బిజినెస్ వ్యవహారం. కార్పోరేట్ అడ్వర్టయిజ్‌మెంట్లకు మాత్రమే కాదు, వినియోగదారుల అభిరుచులు ఆసక్తుల్లో వస్తున్న

మార్పులపై అధ్యయనం చేసే సంస్థలకు, రాజకీయ పార్టీలకు కూడా ఉపయోగపడుతుంది ఫేస్‌బుక్.

'మిస్టర్ ఆవరేజ్' అని ఒక ఫ్రెంచ్ సినిమా ఉంది. అందులో చిరుబొజ్జతో కూడిన సగటురూపం, సగటు ఉద్యోగం, వగైరా ఉన్న ఒక సగటు మనిషిని చాలా అధ్యయనంతో వెతికి పట్టుకుని అతను ఎటువంటి ప్రొడక్ట్స్ వాడతాడు, రాజకీయంగా ఎట్లా ఆలోచిస్తాడు లాంటి విషయాలను తెలుసుకోవడానికి కార్పోరేట్ల-రాజకీయ పార్టీల కన్సార్టియం ఒకటి ఒక ఏజెంట్‌ని అతని గర్ల్‌ఫ్రెండ్ రూపంలో పంపిస్తుంది. అతని ఇంటినిండా కెమెరాలు పెట్టి, 24 గంటలు అతన్ని నీడలా వెంటాడి, అతని ఆలోచనలన్నీ తెలుసుకుని వాటిని ఈ కన్సార్టియం తాలూకు లేబరేటరీలో రికార్డు చేసి అధ్యయనం చేస్తూ ఉంటారు. అన్ని కెమెరాలు, ఆ హడావుడి అవసరం లేకుండా ఆ గర్ల్‌ఫ్రెండ్ పాత్రను ఇక్కడ ఫేస్‌బుక్ పోషిస్తుంది. యు ఆర్ అండర్ సర్వైలెన్స్. యు ఆర్ బీయింగ్ అబ్జర్వ్‌డ్. యు ఆర్ బీయింగ్ మెజర్డ్. అయితే అదేమీ మనకు ఇబ్బంది కలిగించేట్టు ఉండదు. కనిపించేట్టు ఉండదు. నీ పని నువ్వు చేసుకుపోతావు. వాళ్ల పని వాళ్లు చేసుకుపోతారు. బిజినెస్‌వాళ్ల భాషలో విన్-విన్ సిచ్యుయేషన్!



### ఇదీ తాగుణింతం లోదే!

ఫేస్‌బుక్‌ను వారధిగా ఉపయోగించుకోవడం వరకు ఉపయోగమే కానీ వ్యసనంగా మార్చుకోకూడదనేది మానసిక విశ్లేషకుల మాట. ఇదేమీ తక్కువ వ్యసనం కాదు. వ్యసనమనగానే తాగుడు, తిరుగుడు అని తాగుణింతం వల్లించనక్కర్లేదు. తగ్గించుకోవడం లేదా మానడం కష్టమైన ఏ అలవాటునైనా స్థూలమైన అర్థంలో వ్యసనమనే పిలవొచ్చు. రోజుకు గంటలకొద్దీ చూడకుండా ఉండలేని స్థాయిలో ఈ వ్యసనం బారిన పడినవారు చాలామంది కనిపిస్తున్నారు. దాని ప్రభావాలూ కనిపిస్తున్నాయి. సైకియాట్రిస్టుల దగ్గరకు చేరుతున్న కేసులు భారీ స్థాయిలోనే ఉన్నాయి. సామాజిక బంధాలపై ప్రభావానికి సంబంధించిన ఉదాహరణలు తరచుగా వెలుగు చూస్తున్నాయి. ఉపయోగం, ఉపయోగించుకోండి. కానీ కాసేపు నెట్ లేకపోతే, ఫేస్‌బుక్ చూడకపోతే ఏదో కోల్పోయిన ఫీలింగ్ కలుగుతోందంటే మాత్రం ఆలోచించుకోవాల్సిందే. అతి సర్వత్రా వర్జయేత్!

రచయిత సెల్ : 99854 33377

## ఈ వారం కవిత




# విడిచిపెట్టబడ్డప్పుడు.,

స్టేషన్ను వదిలి రైలు గమ్యం వైపు పరుగెత్తున్నపుడు
ఔటర్ యార్డ్‌లో అబాండెండ్ క్యాబిన్ కనబడుతుంది
కిటికీలు ఉండవు .. దర్వాజాలుండవు .. మనుషులుండరు
అబాండెండ్ ... విడిచిపెట్టబడింది
చేతిలో వ్రేలాడే ఆకుపచ్చని దిశాదీపం .. పచ్చజెండా
చేయివెనుక సూదిచూపులతో ఓ మనిషి
అంతా గతం ... కాలం గర్జిస్తూ .. ఒరుసుకుంటూ వెళ్తున్నపుడు
మనిషి కూడా 'ఔట్ డేట్' ఔతూ చివరికి విడిచిపెట్టబడ్డాడా
చివరికి మిగిలే జాడలు .. అవశేషాలు .. శిథిల నిసర్గాలు
ఎందుకో హృదయం చితుకుతున్న పచ్చి సబ్బుబిళ్లవలె
విలవిల్లాట ఎప్పుడూ
కన్నీళ్లను గుండెల్లో నుండి పెకిలించుకోవడమే .. ఇక
ఒక ఖాళీ ఏర్పడ్తుంది వాయుగుండంవలె
ఏ క్షణమైనా వర్షించవచ్చు మనిషి .. కనబడదు
చిత్తడి నేలపై పడుతున్న అడుగు
వణుకుతుంది .. దిగమింగుకోవాలి లోపలి తుఫాన్లను
చిరిగిపోయిన ఛత్రీని .. తెగిపోయిన చెప్పును
ఖాళీ పశువుల కొట్టాన్ని .. ఎండిపోతున్న పొలాన్ని
ఎండాకాలపు మధ్యాహ్నం రేగుతున్న దుమ్ముతో కాలిబాటను
ఎండి రాలిన ఆకులతో నిండిన శిథిల దేవాలయాన్ని
చూస్తున్నప్పుడల్లా
నానుండి నేనే వెళ్లిపోతున్నట్టు
నన్ను నేనే పోగొట్టుకుంటున్నట్టు
ఏదో అర్థంకాని దుఃఖపు లోతుల్లో కరిగిపోతున్నట్టు .. ఏమిటిది?
సరిగ్గా అప్పుడే పరుగెత్తే రైలు కిటికీ పక్కన కూర్చుని నేను
దిగాంతాలలోకి చూస్తూంటాను కదా

- రామా చంద్రమౌళి, 93901 09993

**కొందరిలో నెలలు గడుస్తున్నా పీరియడ్స్ రావు. అధిక బరువు పెరుగుతుంటారు. అయినా నిర్లక్ష్యంగానే ఉండిపోతారు. ముఖంపై అవాంఛిత రోమాలు పెరుగుతుంటాయి. ఫలితంగా ఆత్మన్యూనతా భావం మొదలవుతుంది. నలుగురిలోకి వెళ్లలేకపోతారు. చదువులో వెనకబడతారు. నిజానికి ఈ లక్షణాలన్నీ పీసీఓడీ అనే సమస్య వల్ల వస్తుంటాయి. చాలా మందికి ఈ సమస్యకు చికిత్స లేదని మిన్నకుండి పోతారు. కానీ హోమియో చికిత్సతో పీసీఓడీ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని అంటున్నారు డాక్టర్ చంద్రశేఖర్‌రావు.**

## పీసీఓడీ సమస్యతో బాధపడుతున్నారా?

# హోమియోతో మీ సమస్య దూరం

కొంతమంది స్త్రీలలో హార్మోన్ల అసమతుల్యత వల్ల నెలసరి సక్రమంగా రాకపోవడం, రుతుస్రావంలో లోపాలు, అధిక రక్తస్రావం లేక తక్కువ రక్తస్రావం కావడం, బరువు అధికంగా పెరగడం, అవాంఛిత రోమాలు రావడం జరుగుతుంది. దీనికి ప్రధాన కారణం అండాశయంలో నీటి బుడగలు ఏర్పడటం. దీన్ని పాలిసిస్టిక్ ఒవేరియన్ డిసీజ్(పీసీఓడి)అని అంటారు. మన వ్యావహారిక భాషలో అండాశయంలో నీటి బుడగలు లేదా అండాశయంలో తిత్తులు అంటారు. మహిళల్లో వచ్చే హార్మోన్ సమస్యలలో ఇది ప్రధాన సమస్య. ఆడవారిలో సంతానం కలగకపోవడానికి పీసీఓడీ ముఖ్య కారణం.

### ఎవరికి వస్తుంది?

ఆడవారిలో ముఖ్యంగా 12 నుంచి 14 సంవత్సరాల వయసులో ఈ సమస్య వస్తుంది. 5-10శాతం మహిళల్లో యుక్త వయసులో కూడా ఈ సమస్యను చూస్తాం. ఇది వంశపారంపర్యంగా వచ్చే అవకాశం కూడా ఉంది. అధిక బరువు ఉండటం ఈ సమస్యను మరింత జఠిలం చేస్తుంది.పీసీఓడీ రావటానికి కచ్చితమైన కారణం తెలియదు. కానీ ఇది రావడానికి హార్మోన్ల సమతుల్యత లోపం అని చాలామంది వైద్యులు నమ్ముతుంటారు. సాధారణంగా మహిళల్లో అండాశయం నుంచి ఉత్పత్తి అయ్యే ఆడవారి హార్మోన్స్(ఈస్ట్రోజన్స్)తో పాటు కొద్దిపాటి మగ హార్మోన్స్(ఆండ్రోజన్స్) సహజంగా ఉత్పత్తి అవుతాయి. పీసీఓడీ సమస్యలో ఆండ్రోజన్స్ అధికంగా ఉత్పత్తి అవడం వలన హార్మోన్స్ సమతుల్యత లోపించి లక్షణాలు రావడం జరుగుతుంది. దీనికి తోడు ఇన్సులిన్ రెసిస్టెంట్, ప్రొలాక్టిన్ హార్మోన్స్ తేడా వలన సమస్య మరింత క్లిష్టంగా మారుతుంది.



### లక్షణాలు

నెలసరి సమస్యలుసహజంగా నెలసరి రావడం చాలా ఆలస్యం అవుతుంది. ఒక్కొసారి నెలసరి రావడానికి చాలా నెలలు పడుతుంది. చాలాసార్లు నెలసరి రావడానికి మందులను ఆశ్రయించాలి. నెలసరి వచ్చినా రుతుస్రావం చాలా తక్కువ అవడం జరుగుతుంది. మరికొంత మందిలో అధిక రుతుస్రావం జరిగి ఇబ్బందిగా మారుతుంది.

**ఎక్కువ ఆండ్రోజన్స్ వలన సమస్యలు:** అనవసరమైన ఆండ్రోజన్స్ హార్మోన్స్ ఎక్కువ అవడం వలన ముఖం మీద మొటిమలు రావటం, అవాంఛిత రోమాలు పెరగటం జరుగుతుంది. కొంతమందిలో ఈ హార్మోన్స్ ప్రేరేపితం వల జుట్టు ఊడటం, పలుచబడటం జరుగుతూ ఉంటుంది.

**ఇన్సులిన్ రెసిస్టెంట్ వలన సమస్యలు:** ఈ సమస్య ఉన్నవారు

డాక్టర్ జి. చంద్రశేఖరరావు
ఎం.డి., హోమియో
మేనేజింగ్ డైరెక్టర్, హోమియో ట్రెండ్స్
హైదరాబాద్, సికింద్రాబాద్, విజయవాడ
ఫోన్స్: 77 3000 3000, 77 3000 4000



క్రమేపీ అధిక బరువు పెరగటం జరుగుతుంది. పాంక్రియాజ్ గ్రంథి నుంచి వెలువడే ఇన్సులిన్ హార్మోన్ శరీరంలోని కణాల మీద అంత ప్రభావితం చేయదు. దీనివలన రక్తంలో ఇన్సులిన్ శాతం పెరగడంతో పాటు కాలక్రమేణ చక్కెర నిల్వలు శరీరంలో పెరిగి మధుమేహం వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఈ విధంగా ఇన్సులిన్ మామూలుగా ఉత్పత్తి అయినా కూడా శరీరంలోని కణాలలో చక్కెర నిల్వలను పూర్తిగా ప్రభావితం చేయలేకపోవడాన్ని ఇన్సులిన్ రెసిస్టెన్స్ అంటారు. నెలసరి సమస్యలు ఉండటం, హార్మోన్స్ సమతుల్యత లేకపోవడం, ప్రతినెలా ఎదిగే అండం ఎదగలేకపోవడం, అండం ఎదిగినా విడుదల కాకపోవడం పీసీఓడీలో జరుగుతుంది. ఎదుగుదల లేక అండాశయంలోని అండాలు చిన్నవిగా ఉండి అల్ట్రాసౌండ్ పరీక్షలో చిన్న నీటి బుడగల్లాగ కనిపించడం వలన వీటిని నీటి బుడగలు అని అంటారు. అండం ఎదుగుదల, విడుదల సమస్యల వలన నెలసరి ఆలస్యం అయి ఆడవాళ్లలో సంతానలేమి సమస్య రావడం జరుగుతుంది.

### పరీక్షలు

అల్ట్రాసౌండ్ పెల్విస్ అనే పరీక్ష ద్వారా పీసీఓడీని సులువుగానే గుర్తించవచ్చు. ఎఫ్ఎస్‌హెచ్, ఎల్‌హెచ్, ప్రొలాక్టిన్, టెస్టోస్టిరాన్, ఇన్సులిన్, రక్తపరీక్షల వలన హార్మోన్స్‌లో ఎంత సమతుల్యత లోపించిందో తెలుసుకోవచ్చు.

### హోమియోట్రెండ్స్ చికిత్స

పీసీఓడీ సమస్యను త్వరగా గుర్తించి వైద్యం తీసుకోవడం చాలా ముఖ్యం. పీసీఓడీ సమస్యకు హోమియో ట్రెండ్స్‌లో సహజ చికిత్స ఉంది. శరీరంలోని సహజ హార్మోన్స్ సమతుల్యతను సహజ మందుల ద్వారా స్థాపించడం, లక్షణాలను సమూలంగా సాధరణ స్థాయికి తేవడం ఈ చికిత్సలోని విశేషం. దీనికోసం సమస్య ఉన్నవారి మానసిక, శారీరక, వ్యాధి లక్షణాలను పరిగణనలోకి తీసుకొని హోలిస్టిక్ చికిత్స ద్వారా సమతుల్యతను సాధించడం జరుగుతుంది. అంతేకాదు సంతాన సాఫల్య సమస్యల నుండి బయటపడవచ్చు. మందులతో పాటు నిపుణులైన సలహాల ద్వారా అధిక బరువు, ఇన్సులిన్ రెసిస్టెంట్ లాంటి సమస్యల నుంచి కూడా విముక్తి పొందవచ్చు.

బాటసారి

**"జీవన గమనంలో ప్రయాణం అనివార్యం. చలనం లేకుంటే మనిషి శారీరకంగానే కాదు మానసికంగా కూడా మొద్దుబారిపోతాడు. నా శరీరం కన్నా ఎక్కువగా నా బుర్ర ఎప్పుడూ ట్రావెల్ చేస్తూనే ఉంటుంది. ప్రయాణాల్లో సివిక్‌సెన్స్ లేని వాళ్లు, కామన్‌సెన్స్ లేని వాళ్లు తారసపడితే నాలో ఆవేశం కట్టలు తెంచుకుంటుంది. కానీ ప్రయాణం అనివార్యం కాబట్టి నా ఆవేశాల్నీ, ఆలోచనలను కంట్రోల్‌లో పెట్టుకుని ముందుకు సాగుతాను" అంటున్నారు నటుడు, రచయిత, దర్శక నిర్మాత పోసాని కృష్ణమురళి. సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టిన తర్వాత షూటింగుల పేరిట మన దేశాన్నేగాక, ప్రపంచాన్ని కూడా చుట్టొచ్చారాయన. " ప్రతీ ప్రయాణంలో ఏదో ఒకటి నేర్చుకుంటూనే ఉంటాం. అయితే నేను ఇప్పటిదాకా చూసిన ప్రాంతాల్లో మర్చిపోలేనిది ఆస్ట్రియా. మన రోడ్ల మీద విపరీతమైన కాలుష్యాన్ని పీల్చిన నాకు అక్కడి జీరో పొల్యూషన్ కొత్త ఊపిరినిచ్చింది" అంటున్నారు పోసాని ఈ వారం 'బాటసారి'లో.**



# ఆస్ట్రియాలో అర్ధరాత్రి

# ఇద్దరమ్మాయిలు తప్పిపోయారు...

**నా** దృష్టిలో ప్రయాణాలను ఆస్వాదించడం అంటే తోటి ప్రయాణీకులతో అనుభవాలను షేర్ చేసుకోవడమే. అయితే నా దురదృష్టం కొద్దీ ప్రతీ ప్రయాణంలో రూల్స్‌ను బ్రేక్ చేసేవాళ్లు, సివిక్ సెన్స్ లేని వాళ్లు, కామన్‌సెన్స్ కూడా లేని వాళ్లు నాకు తారసపడుతుంటారు. రైలులో ప్రయాణించాలనుకుంటే ఫ్లాట్‌ఫామ్ మీదనో, బోగీల్లో సీటు పక్కనో ఉమ్మేసేవాళ్లు, తినగా మిగిలిపోయిన వాటిని సీటు కిందకు తోసేవాళ్లు కనిపిస్తారు. 'ఆ సమయానికి తమ పని అయిపోతే చాలు, వెనక వచ్చే వాడి సంగతి మనకెందుకు?' అనుకునే వాళ్లే ఎక్కువగా ఉన్నారు. వారికి మంచి చెబుదామనుకుంటే అది కాస్తా గొడవగా మారుతుంది. మొదట్లో ఇలాంటి గొడవలు ఎక్కువగా జరిగేవి. కానీ రాను రాను ఆవేశం తగ్గించుకున్నాను. తిరుపతికో, మసీదుకో, చర్చికో (సర్వమత ప్రార్థనలు చేస్తా) వెళ్లినప్పుడు 'దేవుడా నా ఆవేశాన్ని తగ్గించు...' అని రెండు చెంపలు గట్టిగా వాయించుకోవడం ఒక అలవాటుగా మారింది. అలాంటి నాకు ఆస్ట్రియా ప్రయాణం మధురానుభూతిని, సరికొత్త ఉత్సాహాన్ని ఇచ్చింది.



'ఇన్స్‌బ్రూక్' పట్టణం

## కాలుష్యం నిల్!

సరిగ్గా పదేళ్ల క్రితం... తారకరత్న హీరోగా రూపొందిన 'భద్రాద్రి రాముడు' షూటింగ్ కోసం యూరప్ లోని ఆస్ట్రియా అనే చిన్న దేశానికి వెళ్లాను. హైదరాబాద్ నుంచి దుబాయ్‌కి వెళ్లి, అక్కడి నుంచి జర్మనీలోని మ్యూనిచ్ విమానాశ్రయంలో దిగాను. అప్పటికే యూనిట్ అక్కడికి వెళ్లడం వల్ల నా కోసం ఎయిర్‌పోర్టుకు కారు పంపారు. ఎయిర్‌పోర్టు నుంచి సుమారు 160 కిలోమీటర్ల దూరంలో 'ఇన్స్‌బ్రూక్' అనే పట్టణం ఉంటుంది. అక్కడ బస చేయడం ఖరీదైన వ్యవహారమని దానికి మరో 20 కిలోమీటర్ల దూరంలో నా కోసం హోటల్ రూమ్ బుక్ చేశారు. మన దేశంలో రణగొణధ్వనులు, కాలుష్యానికి అలవాటు పడిన నాకు అక్కడ దిగగానే కొత్త శక్తి ఏదో నాలో ప్రవేశించిన ఫీలింగ్ కలిగింది. రోడ్డు మార్గంలో వెళ్తుంటే స్వచ్ఛమైన గాలి... ఎక్కడా మురుగు కానీ, మురికి కాలువలు కానీ, కాలుష్యం కానీ లేదు. రోడ్డు వారగా పచ్చిక బయళ్లు... రోడ్డు మీద ఎక్కడా చిన్న పాన్ మరకగానీ, కాగితం ముక్కగానీ నాకు కనిపించలేదు. అలాంటి శుభ్రమైన పరిసరాలను చూడటం నాకు అదే మొదటిసారి. నేను ఆశ్చర్యపోయి అదే విషయాన్ని డ్రైవర్‌తో ప్రస్తావిస్తే 'ఇక్కడ జీరో పర్సెంట్ పొల్యూషన్... జీరో పర్సెంట్ క్రైమ్... జీరో పర్సెంట్ డిస్టర్బెన్స్' అన్నాడు. అది విని నేను కాసేపు తేరుకోలేకపోయాను. నా మెదడులో ఒక్కసారిగా మన దేశ పరిస్థితులు గిర్రున తిరిగాయి.

## టెన్షన్... టెన్షన్ ...

'భద్రాద్రి రాముడు' సినిమా షూటింగ్ 'ఇన్స్‌బ్రూక్' అనే పట్టణం చుట్టుపక్కల జరిగేది. యూనిట్ సభ్యులు ఇన్స్‌బ్రూక్స్‌లో


ఆస్ట్రియా నిండా ఇలాంటి సీన్లే...

షాపింగ్ చేసేవాళ్లు. రాత్రయ్యేసరికి అందరం బస్సులో తిరిగి హోటళ్లకు చేరుకునేవాళ్లం. ఒకరోజు షూటింగ్ పూర్తయ్యేసరికి బాగా పొద్దుపోయింది. విపరీతమైన అలసటతో హోటల్‌కు తిరిగొచ్చాం. వచ్చాకగానీ తెలియలేదు మా యూనిట్‌లో ఇద్దరమ్మాయిలు మిస్సయ్యారని. అప్పటికే అర్ధరాత్రి ఒంటిగంట అవుతోంది. అందరిలో ఒకటే కంగారు. ఏం చేయాలో పాలుపోలేదు. ఎట్టకేలకు వాళ్ల ఫోన్లో అందుబాటులోకి వచ్చారు. విషయం ఆరా తీస్తే షాపింగ్ మోజులో పడి టైమ్ చూసుకోలేదన్నారు. మా హోటల్ మేనేజర్ 'ఏం పర్వాలేదు... టాక్సీ మాట్లాడుకుని రమ్మనమని చెప్పండి' అన్నాడు కూల్‌గా. 'ఇద్దరమ్మాయిలు టాక్సీలో ఒంటరిగా దేశం కానీ దేశంలో కొండలు గుట్టలు దాటుకుని అంత దూరం ఎలా వస్తార'ని అంటే... 'భయపడాల్సిందేమీ లేద'న్నాడు. చేసేదేం లేక అదే విషయాన్ని వారితో చెప్పి, అడ్రస్ ఇచ్చి, మేమంతా టెన్షన్‌గా వారి కోసం ఎదురుచూస్తున్నాం. సరిగ్గా గంట తర్వాత రాత్రి రెండు, రెండున్నర గంటల ప్రాంతంలో ఇద్దరమ్మాయిలు సేఫ్‌గా టాక్సీ దిగారు. టాక్సీవాడు చిరునవ్వుతో అందరికీ 'గుడ్‌నైట్' చెప్పి వెళ్లాడు. ఆ సమయంలో నన్ను విమానాశ్రయం నుంచి హోటల్‌కు తీసుకొస్తూ టాక్సీడ్రైవర్ చెప్పిన మాటలు నా చెవుల్లో మారుమ్రోగాయి. అక్కడ పోలీసులు కూడా చాలా పొలైట్‌గా ఉంటారు. ఉద్యోగాన్ని బాధ్యతగానే చూస్తారు తప్ప అహంకారాన్ని, డాంబికాన్ని అస్సలు ప్రదర్శించరు. అవినీతికి ఆమడ దూరంలో ఉంటారు. వేశ్యావాటికలు కూడా పద్ధతి ప్రకారం (వాటికి లైసెన్సులు, సెక్స్‌వర్కర్లకు హెల్త్ సర్టిఫికెట్లు ఇస్తారని, టైమ్ ప్రకారం అక్కడ వ్యభిచారం నడుస్తుందని విన్నాను) ఉండటం చూసి ఆశ్చర్యపోయాను.

నాకు షూటింగ్ లేని సమయంలో నడుచుకుంటూ చుట్టుపక్కల ఉన్న గ్రామాలకు వెళ్లేవాణ్ణి. అక్కడ 90 ఏళ్లు, 100 ఏళ్లున్న వృద్ధులను చాలామందిని చూశాను. వాళ్లంతా ఆరోగ్యంగా కనిపించారు. అక్కడి స్వచ్ఛమైన గాలిని గుండెల నిండా పీల్చి, చెరువుల్లోని తేట నీరు తాగితే హెల్దీమ్యాన్‌గా మారిన ఫీలింగ్ కలిగింది నాక్కూడా. పాలల్లో నీళ్లు కలపడం వారికి తెలియదు. ఒక హోటల్లో యూరో ఇస్తే మగ్గు నిండా చిక్కటి పాలు ఇచ్చి, మిగతా చిల్లర నా చేతిలో పెట్టాడు. అక్కడ మోసాలకు తావుండదని వారు చెబుతుంటే నాకు ఆశ్చర్యమేసింది. ఆ విశేషాలన్నీ చూసిన తర్వాత అక్కడ నన్ను ఉండనిస్తే రోడ్డు పక్కనే ఒక గుడిసె వేసుకుని హాయిగా ఉండిపోవాలనిపించింది.



టైటానిక్ బెల్‌ఫాస్ట్



టైటానిక్ నిర్మాణమైన చోటు

## టైటానిక్ తయారైన ప్రదేశంలో...

మహేష్‌బాబు '1... నేనొక్కడినే' సినిమాలో నేను లండన్‌లో ఉండే టాక్సీడ్రైవర్ సర్దార్జీగా వేశాను. ఆ సినిమా షూటింగ్ కోసం గత యేడాది లండన్‌కు వెళ్లాను. దుబాయ్ మీదుగా హీత్రూ విమానాశ్రయంలో దిగాను. దిగీ దిగగానే యంత్రాల్లా కదిలే మనుషులను చూసి ఎందుకింత హడావిడి అనిపించింది. ప్రపంచం అంతమైపోతున్నట్టుగా అందరూ ఒకరినొకరు పట్టించుకోకుండా పరుగెత్తుతున్నారు. అయితే లండన్ మహానగరమే అయినా కొంచెం కామన్‌సెన్స్ ఉంటే అక్కడ తిరగడం చాలా సులువే అనిపించింది. మన దగ్గర అడ్రస్ ఉంటే ఎక్కడికైనా వెళ్లొచ్చు. ఓపికగా అడ్రస్ వెదుక్కుంటూ వెళ్లడం నాకు చిన్నప్పటి నుంచి అలవాటు. లండన్‌లో నాక్కావాల్సిన షోరూమ్ గురించయినా, రెస్టారెంట్ గురించయినా ఎదురుపడిన వారిని అడుగుతూ ముందుకు వెళ్లేవాణ్ణి. అక్కడ ఏం తెలియకున్నా ఒక మేకప్‌మ్యాన్‌ను వెంటేసుకుని మెట్రోరైలులో తిరిగాను.

సినిమా షూటింగ్ బెల్‌ఫాస్ట్‌లో ఉండేది. అక్కడే టైటానిక్ షిప్‌ను తయారుచేసిన షిప్‌యార్డ్ ఉంది. దాన్ని టైటానిక్ బెల్‌ఫాస్ట్ అంటారు. 1912లో టైటానిక్‌ను ఎలా తయారుచేశారు? దాని వివరాలన్నీ అక్కడ బోర్డులపై కనిపిస్తాయి. అక్కడ తిరుగుతుంటే 'టైటానిక్' సినిమా గుర్తొచ్చింది. టైటానిక్ విషాదం బుర్రలో గిర్రున తిరిగింది. అయితే ఆ ప్రాంతంలో రౌడీయిజం, దొంగతనాలు ఎక్కువని మా మేనేజర్ ముందే చెప్పడంతో కనిపించిన ప్రతీవాణ్ణి అనుమానంగానే చూడాల్సి వచ్చింది. బెల్‌ఫాస్ట్‌లో ఎక్కడ చూసినా వైన్‌షాపులే కనిపిస్తాయి. ఎక్కడికెళ్లినా అక్కడి ఫుడ్ తింటాను కాబట్టి నాకెప్పుడూ తిండి సమస్య మాత్రం ఎదురుకాలేదు.

ప్రయాణాల్లో నేర్చుకునేందుకు ఎంతో ఉంటుంది. మొదట్లో రకరకాల కారణాలతో చీటికిమాటికి ఎదుటివారితో గొడవపడిన నేను అనేక ఆధ్యాత్మిక, వృత్తి ప్రయాణాల అనంతరం నాలో కోపాన్ని, అసహనాన్ని చాలా వరకు తగ్గించుకున్నాను. మంచి చెప్పినా ఎదుటివారు మారకుంటే... మన ఆలోచనా విధానాన్నే కొంత మార్చుకుంటే అందరూ హ్యాపీగా ఉండొచ్చు కదా అనిపించింది. ప్రస్తుతం అదే సూత్రాన్ని ఫాలో అవుతున్నా.

**- సి.ఎస్.**



# మిలావ్ బ్రిడ్జి

ఇది ఫ్రాన్స్‌లోని తార్న్ నదిమీద నిర్మించిన మిలావ్ వయాడక్ట్. 1,125 అడుగుల ఎత్తున ఈఫిల్ టవర్ కన్నా ఎత్తుగా ఉంటుంది. గంటకు 95 మైళ్ల వేగంతో వీచే గాలులను కూడా తట్టుకోగలదు. దీని నిర్మాణానికి 1,27,000 క్యూబిక్ మీటర్ల కాంక్రీట్, 19,000 టన్నుల స్టీల్ ఉపయోగించారు. ప్రపంచంలోకెల్లా ఎత్తయిన ఈ బ్రిడ్జిని 2004 డిసెంబర్ 6న ప్రారంభించారు.

# వారి టెక్స్ట్ బ్యాండ్స్

గాడ్జెట్




పిల్లలమధ్య కమ్యూనికేషన్‌కు ఉపయోగపడే తమాషా గ్యాడ్జెట్ ఇది. ముచ్చటైన చేతిగడియారాల్లా కనిపించే ఈ టెక్స్ట్ బ్యాండ్లు రకరకాల రంగుల్లో దొరుకుతాయి. బ్యాండును చేతికి కట్టుకున్న ఓ బుజ్జోడు బ్యాండు స్క్రీన్‌మీద 10 క్యారెక్టర్లకు(అక్షరాలు, అంకెలు, పంక్చుయేషన్లు ఏవైనా కావొచ్చు) మించని మెసేజ్‌ని టైప్ చేస్తాడు. అలాంటి బ్యాండు కట్టుకున్న మరొక బుజ్జోడిని కలుస్తాడు. ఇద్దరూ షేక్ హ్యాండ్ చేసుకోవడం ద్వారా గాని, ఒకరి చేతి పిడికిళ్లు మరొకరు తాకించడం ద్వారా గానీ ఒకరి బ్యాండులోని మెసేజ్ మరొకరి బ్యాండులోకి వెళుతుంది సెల్‌ఫోన్ ఎస్ఎంఎస్‌లాగా. (అందుకు సూచనగా బ్యాండులు వెలుగుతాయి.) అందులో జోక్స్, విషెస్, సీక్రెట్స్ ఏవైనా ఉండొచ్చు కానీ, బ్యాడ్ మెసేజ్‌కి అవకాశం లేదు. ఎందుకంటే బ్యాండ్‌లో అలాంటి మెసేజ్ ఫిల్టర్స్ ఉంటాయి. ఈ బ్యాండ్ కిట్ ధర 15 డాలర్లు. అమెజాన్ డాట్ కామ్ ద్వారా పొందవచ్చు.

# దారికనుక్కోండి



# నా బొమ్మ





కె.టి. విజి,
వివేకానంద నగర్,
కూకట్‌పల్లి, హైదరాబాద్-72.

ఎందుకు?



అతి పెద్ద అణు ప్రమాదం ఏర్పడి ఖాళీ అయిపోయిన చెర్నోబిల్ అణుశక్తి కేంద్ర పరిసరాలు ఇప్పుడు జంతువులకు 'అభయారణ్యం'గా మారాయి. మనుషులెవరూ లేకపోవడం వాటికి పెద్ద రక్షణ అయింది.

# రంగులు వేయండి






## మృగరాజు ముచ్చట్లు

- సింహగర్జన ఎంత దూరం వినిపిస్తుందో తెలుసా? 8 కిలోమీటర్ల దాకా.
- అల్బేనియా, బెల్జియం, బల్గేరియా, ఇంగ్లాండ్, ఇథియోపియా, లక్సెంబర్గ్, నెదర్‌ల్యాండ్స్, సింగపూర్ దేశాలకు జాతీయ జంతువు సింహమే.
- అడవి సింహం 12 ఏళ్లదాకా జీవిస్తుంది.
- సింహానికి, పులికి పుట్టిన పిల్లలను (సంకర శిశువును) లైగర్స్ అనీ, టైగన్స్ అనీ అంటారు. సింహానికి, చిరుతకు పుట్టిన పిల్లలను లియోపన్స్ అనీ, సింహానికి, జాగర్(మచ్చలు గల చిరుత)కు పుట్టిన పిల్లలను జాగ్లియాన్స్ అనీ అంటారు.
- మగ సింహాలకన్నా ఆడ సింహాలే బాగా వేటాడతాయి. కానీ మగసింహాలే మొదట మాంసాన్ని ఆరగిస్తాయి.
- ఒకప్పుడు సింహాలు ఆఫ్రికా, ఆసియా, యూరప్‌లలో ఉండేవి. ఇప్పుడు ఆఫ్రికాలో మాత్రమే ఉంటున్నాయి. ఆసియా జాతి సింహాలు ఇండియాలో ఒక్క ససన్-గిర్ పార్కులో 350 నుంచి 400 దాకా మిగిలున్నాయి.
- సింహం గంటకు 50 మైళ్ల వేగంతో పరుగెడుతుంది. 36 అడుగుల దూరం వరకు దూకగలుగుతుంది.
- మామూలుగా సింహాన్ని మృగరాజు(అడవికి రాజు) అంటాము. కానీ నిజానికి అది గడ్డిమైదానాల్లోనే నివసిస్తుంది.
- సింహం రోజుకు 20 గంటలు నిద్ర పోతుంది.

## చుక్కలు కలపండి





## అవీ ఇవీ





# సెం.మీ వంటల పుస్తకం!

నోరూరించే వంటకాన్ని చూపుతున్న ఈయన పేరు పబ్లిస్ సిల్వా. శ్రీలంకలో పేరుగాంచిన చెఫ్. పాకశాస్త్రంలో ఎన్నో కొత్త కొత్త రుచులను కనిపెట్టాడు. శ్రీలంకలో ఆయన చేతి వంట రుచి చూడని ప్రముఖులు లేరంటే అతిశయోక్తి కాదు. అన్ని స్టార్ హోటళ్లలో ఆయన శిష్యగణం గరిటె తిప్పుతారు. అంత గొప్ప చెఫ్ చేతి నుంచి జాలువారే వంటల పుస్తకం అంటే భారీగా, కలర్‌ఫుల్‌గా ఉంటుందని అందరూ ఆశించారు. అయితే ఆయన మాత్రం వేరే విధమైన రికార్డు నెలకొల్పారు. ఇప్పటిదాకా దేశ విదేశాల్లో వంటలపై ఎన్నో పుస్తకాలు వచ్చినా ఇలాంటి పుస్తకం మాత్రం రాలేదంటున్నారు పబ్లిషర్లు. సిల్వా వంటల పుస్తకం సైజు ఎంతో తెలుసా? కేవలం ఒక సెంటీమీటర్ మాత్రమే. ఐదు మిల్లీగ్రాముల బరువుండే ఈ పుస్తకం 40 కాపీలను ఇటీవల కొలంబోలో విడుదల చేశారు.





# రికార్డు కట్టడం!

వివిధ ఆకారాల్లో భవనాలు నిర్మించడం ఇటీవలి కాలంలో చైనీయులకు సరదాగా మారింది. ఆ సరదాకు ఉదాహరణే ఇక్కడ కళకళలాడుతూ కనిపిస్తున్న భవంతి. చైనాలోని హెఫీలో డ్రమ్ ఆకారంలో ఉన్న ఈ భవంతి ప్రస్తుతం పర్యాటక కేంద్రంగా మారింది. 61 మీటర్ల వృత్తాకారంలో నిర్మించిన ఈ భవన సముదాయం ప్రపంచంలోనే అరుదైనదిగా రికార్డు సృష్టించింది. ఇటీవలే దీన్ని పరిశీలించిన గిన్నిస్‌బుక్ నిర్వాహకులు ప్రపంచంలోనే డ్రమ్ ఆకారంలో ఉన్న అతి పెద్ద బిల్డింగ్‌గా దాన్ని తేల్చి, అవార్డు కూడా ప్రదానం చేశారు. వ్యాపార సముదాయంగా ఉన్న ఈ భవనంలో 5 వేల మంది ఎంచక్కా షాపింగ్ చేసుకోవచ్చట.

# అంకెలతో అదృష్టం

**ఐ.బి. సాహు**
**సెల్ : 95810 94208**
**90142 48124**

పుట్టిన ప్రతి మనిషికీ పేరుంటుంది. పేరొచ్చిన మహానుభావులూ, తృప్తికరమైన జీవితాన్ని అనుభవించే తెలివైన వారిలో 90 మంది పేరు మార్చుకున్నవారే!

ఇందిరాగాంధీ, శ్రీశ్రీ, రజనీకాంత్, బాపూ, ఇళయరాజా ఇలా ఎందరో... వీరంతా పేరు మార్చుకున్నవారే, పేరు మారినవారే! పేరు మారినంత మాత్రాన, పేరులో అక్షరాలు మారినంత మాత్రాన జీవితం మారిపోవడం... ఇదెలా సాధ్యం?

పేరులో వైబ్రేషన్ ఉంటుంది. అది ఆ పేరులోని అక్షరాల్లో నిక్షిప్తమై ఉంటుంది.

అయితే వైబ్రేషన్ పాజిటివ్ కావచ్చు, నెగిటివ్ కావచ్చు. తెలియనితనంతో పెట్టుకున్న పేరు నెగిటివ్ అయితే మనిషి ఆ వైబ్రేషన్ సుడిగుండంలో కొట్టుకుపోవాల్సిందే!

అందుకే మనిషికి కానీ, కంపెనీలకు కానీ, నామకరణం చేసేటప్పుడే పాజిటివ్ వైబ్రేషన్ పుష్కలంగా ఉండేలా చూసుకోవాలి.

నామకరణం ఏనాడో జరిగిపోయినా ఫర్వాలేదు, ఇప్పుడు పేరు మార్చి కానీ, అక్షరాలు మార్చి కానీ పాజిటివ్ వైబ్రేషన్‌లోకి తెచ్చుకుంటే జీవితం మరి సెలబ్రేషనే!

పాఠకులు ఈ క్రింది వివరాలు వ్రాసి పంపండి.

1. పేరు ..............................
2. పుట్టిన తేదీ ..............................
(తేదీ లేనివారు 1 నుండి 52 వరకూ ఏదో ఒక సంఖ్య వ్రాయండి.)
3. పుట్టిన సమయం ..............................
(లేకపోయినా ఫర్వాలేదు)
4. పుట్టిన ఊరు ..............................
(గ్రామమైన పక్షంలో దగ్గరలో ఉన్న పట్టణం)

**మీ ప్రశ్నలు పంపవలసిన చిరునామా**

**అంకెలతో అదృష్టం**
ఆంధ్రజ్యోతి దినపత్రిక
ప్లాట్ నెం.76, అశ్విని లే-అవుట్,
జూబ్లీహిల్స్, హైదరాబాద్- 500 033

**వి.ఎస్., మధురై**

**మా అబ్బాయికి ఇంటర్‌లో ఏ గ్రూపు ఇప్పించాలనే సందేహంతో మాకు తెలిసిన వారి వద్ద కనుక్కొని బై.పి.సి ఇప్పించాను. నెల రోజులు వెళ్ళి ఇంక చదవను అని మొండికేశాడు. ఏం చేయాలో అర్థం కాని పరిస్థితి. గజిట్ చేయించాము. మళ్ళీ వెళ్ళి కనుక్కొంటే ముందు పేరులో 1,6 ఉన్నాయి. కాబట్టి ఇలాగే జరుగుతుందని అన్నారు. ఈ పరిస్థితి బాగుపడదా. మీరు పరిశీలించి సలహా ఇవ్వగలరు...**

మీ సుదీర్ఘమైన ఉత్తరంలో ఆవేదన భరించిన వారికే తెలుస్తుంది. మీ అబ్బాయి విషయంలో జరిగిన పొరపాటు గ్రహపాటు మాత్రం కాదు. మిడిమిడి జ్ఞానంతో ఆడుకోవడం అంటారు. మీ అబ్బాయి పుట్టిన తేదీలో ఉన్న వైబ్రేషన్స్ గణన ప్రకారం ఎడ్యుకేషన్ టెక్నికల్ రంగంలో లేదు. కామర్స్ రంగంలోనే ఉంది. ఏ పేరు మార్పు, ఏ రెమెడీ ఈ అంశాన్ని మార్చలేవు కాక మార్చవు.

సంఖ్యా శాస్త్రం ఈజ్ నథింగ్ బట్ ఆస్ట్రాలజీ అనేవారికి, సంఖ్యలంటే గ్రహాలే అనేవారికి సమాధానం ఒక్కటే. సంఖ్యలలో గ్రహాలు వెదుక్కునే వారు జ్యోతిష్యాన్నే గట్టిగా సాధించండి. భవిష్య దర్శనం జ్యోతిష్యం ద్వారా సాధించడం కష్టమే కాదు మహా చిక్కుముళ్ళ సారం. గ్రహ సంబంధం లేకుండా వ్యక్తి జీవితాన్ని లెక్కించడం సంఖ్యాశాస్త్రపు మహత్యమే. లెక్కించడం రావాలి కదా. ఒక రూలింగ్ వైబ్రేషన్ లెక్కించరు. ఒక కంట్రోలింగ్ వైబ్రేషన్ లెక్కించరు. ఒక్క 23, 32, 41 తప్ప మరో సంఖ్య జోలికి వెళ్ళే ధైర్యం ఉండదు. ఈ తీరు మారదు. పైన చెప్పిన ఘోరాలు మారవు.



పైథాగరస్ కాని కీరో కాని ఎక్కడా సంఖ్యాశాస్త్రంతో కుంటివారికి కాలు, గ్రుడ్డివారికి కన్ను తెప్పిస్తామని దంబాలు పలుకలేదు. వైద్య శాస్త్రాన్నే సవాలు చేస్తున్నపుడు సంఖ్యాశాస్త్రంలో నోబుల్ బహుమతి ఎందుకు రావట్లేదు? మీరు వ్రాసిన అంశమే ఇది. హ్యూమన్ రైట్స్‌లో కేసు వేస్తే గాని ఇలాంటి పిచ్చి చేష్టలు తగ్గవు అని. ఒక లాయర్‌గా మీరు ఇలా స్పందించడం సబబే. జ్యోతిషం ఎందుకు విఫలం అవుతోంది అని అడిగారు. సంస్కృత మూలంగా ఉన్న జ్యోతిష్యం సాఫ్ట్‌వేర్ స్థాయిలో ప్రాభవం కోల్పోతుంది. మిస్టికల్ పవర్ కలిగిన సంఖ్యాశాస్త్రం గణనకు నోచుకోకుండా రవిశుక్రులు, గురుశుక్రులు అనే రెండే రెండు కలయికలతో ప్రాభవం కోల్పోతుంది. తిలాపాపం తలా పిడికెడు అని వృత్తిగా మారిన ఏ శాస్త్రమైనా చివరకు చేరేది ఇక్కడికే.

మీ అబ్బాయి విషయంలో ఎడ్యుకేషన్ పరంగా వచ్చిన బ్రేక్ కచ్చితంగా మానవ తప్పిదం. తిరిగి మీరు కాలేజీ అడ్మిషన్ సమయంలో ఒక్కసారి కన్సల్ట్ అవ్వండి. గ్రూప్ విషయంలో అప్పటి వైబ్రేషన్ ప్రకారం సరియైన నిర్ణయం తీసుకోవచ్చు.

ఇక పేరు మార్పు గజిట్ చేయించానన్నారు. ఇందులో సంఖ్యాశాస్త్రం ఏమీ చెయ్యదు. ఈ వయసులో గజిట్ అనవసరమే. పేరు, స్పెల్లింగ్, మార్చిన స్పెల్లింగ్ ద్వారా ఏర్పడే ఉచ్చారణా అన్నీ గజిబిజి గందరగోళంగా ఉన్నాయి. ఇటువంటి మార్పుకు మీరెలా అంగీకరించారు? ఎప్పటినుండో ఉన్న పేర్లు ఇవాళ వీళ్ళు తప్పుల తడికల్లా మార్చేస్తుంటే వాటిలో ఉన్న సింక్రొనైజేషన్ ఏమైపోవాలి? ఇంగ్లీష్ న్యూస్ పేపర్‌లో ఒక్క పేరైనా విపరీత స్పెల్లింగులతో ఉన్నది గమనించారా, కనీసం బయట సైన్‌బోర్డుల్లో అయినా స్పెల్లింగ్‌లో తేడా కనబడుతోందా? ఇంత విపరీత ధోరణి ప్రబలడానికి కారణం కచ్చితంగా పాఠకులే. కనీస విచక్షణ మర్చిపోవడమే. సైన్స్, టెక్నాలజీ పెరిగిన ఈ రోజుల్లో మీ పేరు ఇంకెవరో మార్చేయడం ఆ మార్పును ఇబ్బందిగా స్వీకరించడం ఎవరి తప్పంటారు?

మీ అబ్బాయి పేరులో 32 మొత్తం ఉంది. అది డబల్ అక్షరాలతో 41గా మారింది. ఇది మార్పు కానే కాదు. ఇనీషియల్‌తో కలిపితే 62గా వచ్చింది. ఇదొక మిస్టేక్. ఇక సిగ్నేచర్ 14గా చెయ్యబడింది. ఈ మార్పులన్నీ ఎడ్యుకేషన్‌ని బ్రేక్ చేశాయి. మరొక తప్పిదం ఇక్కడ జరిగింది 32, 41, 14 సంఖ్యల్లో మొత్తం చూడడమే తప్ప, ఆ సంఖ్యలు రెండవ వైబ్రేషన్ ప్రభావానికి లోబడి ఉండడాన్ని గమనించకపోవడం. 2, 5, 7 నెగెటివ్ స్థాయిని కలిగి ఉన్నాయి. 3, 1, 9, 4 పాజిటివ్ స్థాయిలో ఉన్నాయి. 1వ వైబ్రేషన్ పాజిటివ్‌గా ఉన్నా విద్యా సంబంధిత ప్రభావానికి అనుగుణంగా లేదు. 3వ సంఖ్య మొత్తంలో పేరు ఉంటేనే ఈ డేటాఫ్ బర్త్ ఎక్స్‌ప్లోర్ అవు తుంది. 1, 6 అంటూ రవిశుక్రులు అని తీసివేసిన అంశం ద్వారానే కామర్స్ నిర్ణయింపబడింది. ఈ నిర్ణయం వెనుక రవిశుక్రులు లేరు. రవిశుక్రులే ఉంటే అబ్బాయి మెడికల్ లైన్ కచ్చితంగా డిస్టర్బ్ అయ్యేది కాదు.

2015 జనవరి చివరి వారంలో మీరు సంప్రదించినట్లయితే కోర్స్ వివరిస్తాను. సంఖ్యాశాస్త్రం ఏ శాస్త్రం నీడలోనూ ఒదిగి ఉండదు. పవర్‌ఫుల్ గణాంకాల కచ్చితమైన నిర్ణయం వెలువడడానికి గ్రహాల పోలిక, పొత్తు తీసుకోవడం ఎవరికైనా ఇష్టం కావచ్చు. నా స్వ అభిప్రాయంలో నాకు వీటి అవసరం లేదు. నాకు సంఖ్యలే దైవాలు. సంఖ్యల భాష నాకు దైవాజ్ఞ. ఇటువంటి పొరపాట్ల బారినపడి జీవితాన్ని ఇబ్బందుల పాలు చేసుకోకూడదని ఆశించగలనే తప్ప, జరిగిన పొరపాటును సంస్కరించగలగడం దైవాజ్ఞగా స్వీకరించవలసిందే.

Advt

# ఉదయగిరి దుర్గం కథలు - 7

పోట్లూరు సుబ్రహ్మణ్యం

## అన్నదమ్ముడికి ఆతిథ్యం

లచ్చుమయ్య కల్లు అమ్ముకొని జీవిస్తుంటాడు.

ఉదయగిరి దుర్గం అటువైపు కొండ పాదం క్రింద అడవిలో వందెకరాల పొలాన్ని ఊళ్ళోని వంద కుటుంబాల వాళ్ళు తలా ఒక ఎకరా సాగు చేసుకుని మెట్టపైర్లు పండించుకుంటుంటారు.

ఈ కుటుంబాలలో ప్రతి ఒక్కరూ వారి వారి పొలాల గట్ల మీద తాటిచెట్లు పెంచుకుంటున్నారు. కొన్ని చెట్లు తాటికాయల కోసం ఉంచుకుంటే, మరికొన్ని చెట్లు కల్లుగీత కోసం లచ్చుమయ్యకు కిరాయికిస్తారు. లచ్చుమయ్య వారికి సంవత్సరం కిరాయిగా చెట్టుకు రూపాయి లెక్కన ఇస్తాడు.

రోజూ లచ్చుమయ్య నిద్రలేవగానే పెద్ద కుండొకటి వీపుకు కట్టుకుని తాటిచెట్ల దగ్గరకు వస్తాడు. భార్య చెంచమ్మ కూడా అతని వెనుకనే రెండు పెద్ద కుండలు రెండు చేతుల్లో పట్టుకుని వస్తుంది. చెట్టు ఎక్కేప్పుడు జారకుండా రెండు కాళ్ళను కలిపి ఉండేట్లు తాటి నారతో బంధాలు కట్టుకుని పైకి ఎగబ్రాకుతాడు. చెట్టు మోముకు కట్టిన చిన్న కుండను విప్పి అందులోని కల్లు తన వీపుకు కట్టుకున్న పెద్ద కుండలో పోసుకుని తిరిగి చిన్న కుండను యథాప్రకారం మోముకు తగిలిస్తాడు. మోములోంచి కల్లు బొట్లుబొట్లుగా మళ్ళీ కుండలో పడడం మొదలవుతుంది. మర్నాడు ఉదయం ఇదే సమయానికి ఆ కుండ నిండుతుంది.

ఇలా ప్రతి చెట్టూ ఎక్కి లచ్చుమయ్య తన వీపుకు కట్టుకున్న కుండలో కల్లుపోసుకుంటాడు. అది నిండగానే దాన్ని పెళ్ళాం దగ్గరున్న పెద్ద కుండలో పోస్తాడు. మళ్ళీ ఖాళీ కుండ వీపుకు కట్టుకుని చెట్టెక్కడం మొదలుపెడతాడు. ఇలా నిండిన కుండలు అక్కడ నుండి ఉదయగిరికి వెళ్ళే కాలి దారి ప్రక్కన పెట్టుకుని ఇద్దరూ కల్లమ్ముతారు. ముంతకల్లు ధర ఒక దుడ్డు. దమ్మిడీకి ఆరు ముంతలు.

బాటసారులు తాగడానికి అనుకూలంగా లచ్చుమయ్య తాటాకుతో దోనెలాగా కట్టి అందిస్తే, అందులో కల్లుపోసి డబ్బులు వసూలు చేసుకుంటుంది చెంచమ్మ. కల్లు తాగిన వాడికి ఎండలో ఎంత పనిచేసినా ఏమీ కాదు. బెట్ట తగలదు. వడదెబ్బ కొట్టదు. కడుపులో చల్లగా, హాయిగా ఉంటుంది. అందుకే ఎండలో కష్టం చేసే వాళ్ళు, దూర ప్రయాణికులు తాటికల్లు తృప్తిగా తాగి వెడుతుంటారు.

లచ్చుమయ్యకు ఇటీవల ఒక సమస్య వచ్చిపడింది. తాటిచెట్టు మీది తన కల్లును ఎవరో దొంగతనం చేస్తున్నారు. ఉదయం తను వచ్చి చెట్టెక్కేసరికే కొన్ని చెట్లకున్న కుండలు ఖాళీగా ఉంటున్నాయి. రోజుల తరబడి కాపుకాసి ఎలాగయితేనేం ఆ వేకువ ఝామున దొంగల్ని పట్టుకున్నాడు. ఊళ్ళో పంచాయితీ పెట్టించి వాళ్ళకు భారీగా జరిమానాలు వేయించాడు. ఇక బుద్ధున్నోడెవడూ కల్లు దొంగిలించడు.

కాని ఆశ్చర్యం. దొంగతనాలు జరుగుతూనే ఉన్నాయి. ఇంతకు ముందు పది చెట్లకు జరిగే దొంగతనాలు ఇప్పుడు నాలుగు చెట్లకు జరుగుతున్నాయి. అంత ధైర్యమున్న దొంగెవడో అతనికి ఎంత ఆలోచించినా అర్థం కాలేదు. ఇది పగలు జరిగే పని కాదు. కాని రాత్రుళ్ళు జరగడానికి వీలులేదు. అదొక కీకారణ్యం మధ్య ఉంది. క్రూరమృగాల మధ్యకు రావడానికి ఎవరూ సాహసించరు.

చాలా ఆలోచించి ఒక నిర్ణయానికి వచ్చిన లచ్చుమయ్య పెళ్ళాంకి తన పన్నాగం వివరించాడు. ఆ సాయంత్రం పెందలాడే ఇంటికాడ జొన్నసంగటి తిని వచ్చి కల్లు ముంత కట్టిన ఒక తాటిచెట్టు పైకి ఎగబాకి ఆకుల మధ్య కూర్చున్నాడు.

చీకటిపడేసరికి ఆ ప్రాంతమంతా అడవి జంతువుల అరుపులతో భయంకరంగా ఉంది. మసక వెన్నెలలో పులి ఒకటి ఆ వైపు నుంచి ఈ వైపునకు వెళ్ళింది. కొద్దిసేపటికి తోడేళ్ళ గుంపు జింకనొకదానిని తరుముకుంటూ తోకలూపుకుంటూ గసపెడుతూ పరుగెట్టాయి. నక్కలు పొలాల అంచున చేరి మోరలెత్తి అదేపనిగా అరుస్తున్నాయి.

అర్ధరాత్రయ్యేసరికి వెన్నెల పిండారబోసినట్లు ఉంది. అయినా వణికిపోతూ లచ్చుమయ్య చెట్టు మొదట్లో అలాగే కూర్చుండిపోయాడు. క్రింద ఎలాంటి భయంకర విషసర్పాలు, పురుగులు తిరుగుతున్నాయో అనుకునేసరికి మరింత భయమేసింది. వెన్నెల రాత్రే పరిస్థితి ఇంత భయంకరంగా ఉంటే కల్లు దొంగతనానికి ఎవరు రాగలరు? తను కూడా ఇలాంటి సాహసం ఇంకెప్పుడూ చేయగూడదని నిర్ణయించుకుని ఎప్పుడెప్పుడు తెల్లవారుతుందా అని ఎదురుచూస్తూ గడిపాడు.

తెల్లవారి లచ్చుమయ్య చెట్టు దిగే ప్రయత్నంలో ఉండగా అతని కంటబడిన ఒక దృశ్యం అతన్ని బిర్రబిగుసుకుపొయ్యేట్లు చేసింది. నాలుగు కాళ్ళమీద పరుగులు తీస్తూ వచ్చిన ఒక ఎలుగుబంటు లచ్చుమయ్య పక్కనున్న తాటిచెట్టు మీదకు ఎంతో అలవాటున్న దాని మాదిరిగా గబగబా ఎక్కింది. చెట్టు మోము దగ్గరకు కాళ్ళను చెట్టుకు పెనవేసి కూర్చుని రెండు చేతులతో చెట్టుకు కట్టిన ఆ చిన్న కుండను అందుకుని అందులోని



**చెంచమ్మకు ఒక ఆలోచన వచ్చింది. వాళ్ళని దగ్గరకు పిలిచి, “సాక్షాత్తూ మహావిష్ణువులా పడుకున్న ఆయన నా అన్నదమ్ముడు. ఆయన్ని ఈ తాటితోపుకు కాపలా పెట్టాం. రాత్రంతా కాపలాకాసి నిద్రపోతున్నాడు. కావాలంటే లేపి అడగండి” అంది.**

కల్లు గటగటా తాగేసింది. ఆ కుండలో నాలుగు ముంతల కల్లుంటుంది. తరువాత కుండను యథాస్థానంలో ఉంచి అక్కడ నుంచి కాళ్ళ మధ్యన తలబెట్టుకొని బంతిలా మారి దబ్బున క్రిందపడింది. ఎలుగుబంటు చెట్టు దిగే పద్ధతి అదే.

ఎలా అలవాటయిందో కాని ఈ ఎలుగుబంటు కల్లుకు అలవాటుపడిందని అర్థమైంది లచ్చుమయ్యకు. తాను కల్లు అమ్మగా దొనెల్లో మిగిలిపోయిన కల్లు రుచిచూసి అలవాటుపడుండొచ్చు. ఎలుగుబంటి కల్లు రుచి మరగడమేమిటి తన ఖర్మ కాకపోతే అనుకున్నాడు.

ఇప్పుడు కల్లు దొంగ ఎవరో తెలిసినా ఏం చేయలేని పరిస్థితి. దొంగ తనకంటే బలవంతుడు. తనను చీల్చి చెండాడగల మొనగాడు. తన కష్టసుఖాలు అర్థంగాని మూర్ఖుడు. అతను అలా ఆలోచిస్తుండగానే మూడు చెట్ల కల్లు తాగిన ఎలుగుబంటు చివరకు లచ్చుమయ్య కూర్చున్న తాటిచెట్టు ఎక్కసాగింది. లచ్చుమయ్య పై ప్రాణాలు పైనే పోయాయి. ఎలుగుబంటు చకచకా పాకి తన దగ్గరకొచ్చేసరికి ఆత్మరక్షణ కోసం తన దగ్గర పెట్టుకున్న దుడ్డుకర్రతో దాని నెత్తిన బలంగా మోదాడు.



అంత బలంగా కొట్టినా దానికి చీమ కుట్టినట్టుగా కూడా అనిపించలేదు. దుడ్డుకర్ర ఎత్తి మరో దెబ్బ కొట్టేలోగా అది అతని చేతిలోని దుడ్డుకర్ర పట్టుకుని లాగి కింద పారేసింది. ఆ దెబ్బకు పట్టుతప్పి లచ్చుమయ్య దభీమని కింద పడిపోయాడు.

ఏమీ జరగనట్టు ఆ కుండలోని కల్లు కూడా తాగి ఆ తర్వాత కుండను యథాప్రకారం అమర్చి, కాళ్ళ సందున తలబెట్టుకుని దబ్బున క్రిందికి దూకింది. తరువాత నాలుగు కాళ్ళ మీద నిలబడి ఒంటిమీది బొచ్చుకంటిన దుమ్ము విదుల్చుకుంది. పక్కనే శవంలా స్పృహతప్పి పడివున్న లచ్చుమయ్య వైపు ఓరగా ఓ చూపుచూసి తూలుతూ అడవి వైపు నడిచిపోయింది. దానికిప్పుడు మత్తు పూర్తిగా ఎక్కింది. పదహారు ముంతల కల్లు తాగిన ప్రాణి ఏదైనా తూలకుండా ఎలా నడుస్తుంది?

మొగుడు ఏమైపోయాడోనని ఉదయాన్నే వెతుక్కుంటూ వచ్చిన చెంచమ్మకు చెట్టు మొదట్లోనే స్పృహతప్పి పడివున్న లచ్చుమయ్య కనిపించాడు. గుండెలు బాదుకుని ఏడుస్తూ చన్నీళ్ళు ముఖం మీద చిలకరించింది. కొద్దిసేపటికి కళ్ళు తెరిచాడు లచ్చుమయ్య. అతి కష్టంమీద భార్య సహాయంతో లేచి కూర్చున్నాడు. జరిగిందంతా చెప్పి నడుములు విరిగాయే అంటూ బాధపడ్డాడు. భర్తను ఓదార్చింది చెంచమ్మ.

“పోనీలేయ్యా. నా అన్నదమ్ముడు తాగిపోయాడనుకో” అంటూ ఓదార్చింది.

“అది ఒక్క అన్నదమ్ముడు గాదే. నలుగురు అన్నదమ్ములతో సమానం. పదహారు ముంతలు కల్లు తాగి పోయింది” లబ్బుమంటూ ఏడ్చాడు లచ్చుమయ్య.

“అయినా ఆ ఎలుంగొడ్డును మనమేం సెయ్యగలం? అది తాగినంత మాత్రాన మనమేం కూటికి సావం లేయ్యా. మనకాదాయం బాగానే ఉంది” అన్న పెళ్ళాం మాటలకు తల ఊపాడు లచ్చుమయ్య ఇంకేం మాట్లాడలేక.

ఆరుగురు అక్కచెల్లెళ్ళ మధ్య పుట్టి పెరిగిన చెంచమ్మకు అన్నదమ్ములు లేని లోటు బాగా తెలుసు. తన తోడికోడలు బంగారమ్మకు ఆరుగురు అన్నదమ్ములు. వాళ్ళది పక్కూరే. చిటికేస్తే చాలు వాలిపోతారు. వాలిపోయి బావ రామయ్య అయిదెకరాల పొలాన్ని దున్ని పోతారు. అంతేకాదు పంట చేతికొచ్చేంత వరకూ అన్ని పనులూ చేసిపెట్టి పోతారు. అక్కంటే అంతిష్టం వాళ్ళకు. పెళ్ళయి ఇన్నేళ్ళయినా ప్రతి పెద్ద పండక్కీ అక్కను, బావను, వాళ్ళ పిల్లల్ని తమ గ్రామానికి తీసుకునిపోయి కోళ్ళు కోసి విందు చేస్తారు.

కాని తన తండ్రి కడుపున ఒక్క మగ నలుసు కూడా పుట్టలేదు. అన్నదమ్ముడు అని చెప్పుకోవడానికి తనకు ఎవరూ లేరు. తన పిల్లలకు మేనమామ అంటూ ఒకడుంటే వాళ్ళని ఎంతో ముద్దు చేసేవాడు కదా అని అప్పుడప్పుడూ అనుకొంటుంటుంది చెంచమ్మ.

అప్పుడప్పుడూ తోడికోడలు బంగారమ్మ ఆమెను దెప్పిపొడుస్తూ ఉంటుంది. “అక్కరకు అన్నదమ్ములుండాల్నే. అన్నదమ్ములు లేని సంసారం అడవి లాంటిదనుకో.” తను ఏం సమాధానం చెప్పలేక తనలో తను కుమిలిపోయేది.

ఆలోచనల్లోంచి బయటపడి భర్తను ఊరడించి మెల్లగా నడిపించుకుంటూ పొలం హద్దునున్న అడవి చెట్ల నీడకు తీసుకుపోయి కూర్చోబెట్టింది. భర్త ఒళ్ళంతా ఒత్తింది.

ఇంతలో ఊరివైపు నుంచి కొందరు యువకులు లచ్చుమయ్యను చూసి “ఇంకా కుండలు దించలేదా, మేం కల్లు తాగడానికొచ్చాం” అన్నారు.

అంటూ చెట్టుకి అటువైపు చూసి కెవ్వున కేకేశారు. భయంతో వణికిపోతూ లచ్చుమయ్యకు వేలితో ఆ దృశ్యాన్ని చూపించారు. అటువైపు చెట్టునీడన ఎలుగుబంటు బావమరిది వెల్లకిలా పడుకుని గుర్రుపెట్టి నిద్రపోతున్నాడు.

వెంటనే చెంచమ్మకు ఒక ఆలోచన వచ్చింది. వాళ్ళని దగ్గరకు పిలిచి, “సాక్షాత్తూ మహావిష్ణువులా పడుకున్న ఆయన నా అన్నదమ్ముడు. ఆయన్ని ఈ తాటితోపుకు కాపలా పెట్టాం. రాత్రంతా కాపలాకాసి నిద్రపోతున్నాడు. కావాలంటే లేపి అడగండి” అంది.

ముందే కోపిష్టి అయిన ఎలుంగొడ్డు. దాన్ని లేపి అడగడం కూడానా! వాళ్ళు అక్కడుంటే ఒట్టు. లచ్చుమయ్య తన తాటిచెట్లకు ఎలుంగొడ్డును కాపలా పెట్టాడని ఊరంతా తెలిసిపోయింది. ఆ తరువాత నుంచి ఎలుంగొడ్డు తప్ప లచ్చుమయ్య తాటిచెట్ల వైపు ఎవడైనా కన్నెత్తి చూస్తే ఒట్టు.

**రచయిత సెల్ : 94911 28052**

# అనుగ్రహం

26 అక్టోబర్ - 1 నవంబర్ 2014

డాక్టర్ పి.ఎ.రామన్



**మేషం : అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం**

సంప్రదింపులు, ఒప్పందాలకు అనుకూలం. కొత్త యత్నాలకు శ్రీకారం చుడతారు. ఆర్థిక లావాదేవీలు, పనులు స్వయంగా చూసుకోవాలి. ఆసక్తికరమైన విషయాలు గ్రహిస్తారు. ఆదాయ వ్యయాలు సంతృప్తికరం. రోజువారీ ఖర్చులే ఉంటాయి. ఆది, సోమవారాల్లో కావలసిన వ్యక్తుల కలయిక అనుకూలించదు. వ్యాపారాల్లో స్వల్ప ఆటంకాలు మినహా ఇబ్బందులు పెద్దగా ఉండవు.



**వృషభం : కృత్తిక 2,3,4; రోహిణి, మృగశిర 1,2 పాదాలు**

అవకాశాలు కలిసిరాక, యత్నాలు ఫలించక విసుగు చెందుతారు. ఓర్పుతో వ్యవహరించాలి. ఏ విషయాన్నీ తెగే వరకూ లాగవద్దు. మీ శ్రీమతి సలహా పాటించండి. పనులు అనుకున్న విధంగా పూర్తి చేస్తారు. మంగళ, బుధవారాల్లో అనవసర బాధ్యతలు చేపట్టి ఇబ్బందిపడతారు. ఖర్చులు సామాన్యం. ఒక సమాచారం ఆలోచింప చేస్తుంది. సొంత వ్యాపారాలే శ్రేయస్కరం. వ్యాపారాల్లో నష్టాలను అధిగమిస్తారు.



**మిథునం : మృగశిర 3,4; ఆర్ద్ర, పునర్వసు 1,2,3 పాదాలు**

పొదుపు పథకాలు, నూతన పెట్టుబడులకు అనుకూలం. శుభకార్యానికి యత్నాలు సాగిస్తారు. మీ మాటకు మంచి స్పందన లభిస్తుంది. ఆది, గురువారాల్లో పనుల సానుకూలతకు బాగా శ్రమించాలి. ఆదాయ వ్యయాలు, ఆరోగ్యం సంతృప్తికరం. హామీలు, అవగాహన లేని విషయాలకు దూరంగా ఉండాలి. ఉద్యోగుల సమర్థతకు గుర్తింపు లభిస్తుంది.



**కర్కాటకం : పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష**

ప్రయత్నపూర్వకంగా అవకాశాలు కలిసివస్తాయి. వాగ్ధాటితో అందరినీ ఆకట్టుకుంటారు. శుభకార్య యత్నాలు మొదలెడతారు. బంధువులతో సత్సంబంధాలు నెలకొంటాయి. రాబోయే ఖర్చులకు ధనం సర్దుబాటు చేసుకుంటారు. మంగళ, శనివారాల్లో ధనం డ్రా చేసేటపుడు జాగ్రత్త. వ్యవహార ఒప్పందాల్లో తొందరపాటు తగదు. ఉద్యోగ యత్నం ఫలిస్తుంది.



**సింహం : మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం**

ఆర్థికంగా పురోగమిస్తారు. ఋణబాధలు క్రమంగా తొలగుతాయి. సన్నిహితులతో సంప్రదింపులు జరుపుతారు. ఆదాయ వ్యయాలు ఫర్వాలేదనిపిస్తాయి. విలువైన వస్తువులు, వాహనం అమర్చుకుంటారు. గురు, శుక్రవారాల్లో చెల్లింపులు, నగదు స్వీకరణలో జాగ్రత్త. శుభకార్యానికి యత్నాలు సాగిస్తారు. ఆరోగ్యం మందగిస్తుంది. వ్యాపారాల్లో నష్టాలు, ఆటంకాలు అధిగమిస్తారు. ఒప్పందాలకు అనుకూలం.



**కన్య : ఉత్తర 2,3,4; హస్త, చిత్త 1,2 పాదాలు**

వ్యవహారాల్లో సరైన నిర్ణయాలు తీసుకుంటారు. ఆలోచనలు, అంచనాలు ఫలిస్తాయి. ఒక వ్యవహారంలో ధనం అందుతుంది. ఆత్మీయులకు ముఖ్య సమాచారం అందిస్తారు. పనుల సానుకూలతకు బాగా శ్రమించాలి. పరిచయం లేని వ్యక్తులతో జాగ్రత్త. హామీలిచ్చి ఇబ్బందులెదుర్కొంటారు. వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ఉద్యోగ బాధ్యతల్లో మార్పులుంటాయి. వాహనం నడిపేటప్పుడు జాగ్రత్త.



**తుల : చిత్త 3,4; స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు**

ఈ వారం ఆర్థిక లావాదేవీలు, వ్యవహారాలతో హడావుడిగా ఉంటారు. కొత్త పరిచయాలేర్పడతాయి. ఆర్థిక స్థితిలో పురోగతి సాధిస్తారు. కుటుంబీకుల మధ్య కొత్త విషయాలు చర్చకు వస్తాయి. చేపట్టిన పనులు అర్థంతరంగా ముగిస్తారు. ఉద్యోగస్తులకు ఏకాగ్రత, సమయపాలన ప్రధానం. నిరుద్యోగులు రాణిస్తారు. వ్యాపారాలు, ఉపాధి పథకాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. తీర్థయాత్రకు సన్నాహాలు చేస్తారు.



**వృశ్చికం : విశాఖ 4వ పాదం; అనూరాధ, జ్యేష్ఠ**

ప్రయత్నపూర్వకంగా అవకాశాలు కలిసివస్తాయి. పట్టుదలతో అనుకున్నది సాధిస్తారు. ఒక వ్యవహారంలో ధనం అందుతుంది. రోజువారీ ఖర్చులే ఉంటాయి. పనులు మొండిగా పూర్తి చేస్తారు. ఆరోగ్యం క్రమంగా కుదుటపడుతుంది. అయినవారికి ముఖ్య సమాచారం అందిస్తారు. పరిచయం లేని వ్యక్తులతో జాగ్రత్త. ఒక సంఘటన మీపై తీవ్ర ప్రభావం చూపుతుంది. మీ కృషి త్వరలో ఫలిస్తుంది.



**ధనుస్సు : మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం**

ప్రముఖులతో పరిచయాలు, వ్యవహారంలో అనుకూలత, కృషికి గుర్తింపు పొందుతారు. అవసరాలకు ధనం సర్దుబాటు చేసుకుంటారు. శుభకార్యం చేయాలనే ఆలోచన బలపడుతుంది. స్థిరాస్తి విక్రయంలో పునరాలోచన అవసరం. సన్నిహితుల సలహా పాటించండి. ఉద్యోగసులకు ధనప్రలోభం తగదు. నిరుద్యోగులకు ఉద్యోగ యోగం.



**మకరం : ఉత్తరాషాఢ 2,3,4; శ్రవణం, ధనిష్ట 1,2 పాదాలు**

ముఖ్యమైన వ్యవహారాల్లో కుటుంబీకుల ప్రోత్సాహం ఉంటుంది. సంప్రదింపులు, ఒప్పందాలకు అనుకూలం. వ్యవహార దక్షతతో రాణిస్తారు. మీ నిజాయితీపై అవతలి వారికి నమ్మకం కలుగుతుంది. దుబారా ఖర్చులు అధికం. చెల్లింపులు, నగదు స్వీకరణలో జాగ్రత్త. మంగళ, బుధవారాల్లో పనుల్లో ఒత్తిడి, జాప్యం అధికం. ఉమ్మడి వెంచర్లకు అనుకూలం.



**కుంభం : ధనిష్ట 3,4; శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు**

ఆర్థికంగా బాగుంటుంది. ఊహించిన ఖర్చులే ఉంటాయి. ఆత్మీయులకు సహాయ సహకారాలు అందిస్తారు. ప్రముఖులతో పరిచయాలు, బంధువులతో సంబంధాలు బలపడతాయి. స్థిరాస్తి అమర్చుకోవాలనే ఆలోచన స్ఫురిస్తుంది. గురు, శుక్రవారాల్లో అవగాహన లేని విషయాలకు దూరంగా ఉండాలి. పనులు మొండిగా పూర్తి చేస్తారు. కుటుంబ విషయాలపై శ్రద్ధ వహిస్తారు. కీలక సమావేశాల్లో పాల్గొంటారు.



**మీనం : పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి**

ఉద్యోగ, వృత్తిపరమైన బాధ్యతలు పెరుగుతాయి. మీ సమర్థతకు ఏమాత్రం గుర్తింపు ఉండదు. ఆర్థిక స్థితి నిరాశాజనకం. ఇతరులతో పోల్చుకుని నిరుత్సాహం చెందుతారు. పెద్ద ఖర్చు తగిలే ఆస్కారం ఉంది. ఆత్మీయుల హితవు మీపై ప్రభావం చూపుతుంది. శనివారం నాడు పనులు, వ్యవహారాలు హడావుడిగా సాగుతాయి. ఉపాధి పథకాలు నామమాత్రంగా సాగుతాయి. పెద్ద మొత్తం సరుకు నిల్వలో జాగ్రత్త.



**రమేశ్చంద్ర మహర్షి**
బి.టెక్,
సెల్ : **92465 82255**
ఫోన్ : **040-6522 5554**

భూమి, నీరు, అగ్ని, వాయువు, ఆకాశం అనే పంచభూతాలూ, అహంకారం, బుద్ధి, ప్రకృతి, పంచ జ్ఞానేంద్రియాలూ, పంచ కర్మేంద్రియాలూ, మనసూ అనే పద కొండు ఇంద్రియాలూ, శబ్ద, రూప, స్పర్శ, రస గంధాలనే ఇంద్రియ విషయాలూ, కోరిక, ద్వేషం, తెలివి, సుఖం, దుఃఖం, ధైర్యం... వీటి వికారాలూ కలిసి ఏర్పడే క్షేత్రం... మనిషి! ఆ మనిషికి భవిష్యత్తనే దారి చూపే నేత్రం... జ్యోతిశ్శాస్త్రం!!

* * *

**కృతే కార్యే కిం ముహూర్త ప్రశ్నేన?**

పని ముగిసిన పిదప ముహూర్తమడ గడం, జరగకూడనిది జరిగిపోయాక పరి హారాలు పాటించడం వలన ఏంటి ప్రయోజనం?

భవిష్యత్ ముందే తెలిస్తే ముప్పు నుండి తప్పించుకోవడం లేదా తగ్గించుకో వడం సాధ్యమే!

**కాలః క్రీడతి గచ్ఛత్యాయుః**

కాలం ఆడుకుంటూ ఉంటుంది. ఆయువు గతించిపోతూ ఉంటుంది. రాబోయే మంచి చెడ్డలు తెలిస్తే ఉన్నంత లోనే ఉన్నతంగా జీవించగలుగుతాం!

**వయం భగవంతః స్యామ**

మనమందరమూ భాగ్యశాలురమవు దుముగాక!

* * *

పాఠకులు తమ భవిష్యత్తుకు సంబం ధించి ఏమైనా సందేహాలుంటే ఈ క్రింది వివరాలు రాసి పంపండి.

పేరు ......................................

పుట్టిన తేదీ ..............................

పుట్టిన సమయం .........................

పుట్టిన ఊరు (మండలం) ...............

ప్రశ్న ..........................................

**మీ ప్రశ్నలు పంపవలసిన చిరునామా**

**అదృష్ట రత్నజ్యోతి**
ఆంధ్రజ్యోతి దినపత్రిక
ప్లాట్ నెం.76, అశ్విని లే-అవుట్,
జూబ్లీహిల్స్, హైదరాబాద్-500 033

# అదృష్ట రత్నజ్యోతి

**కె.బి.పి.,**

**మా అమ్మాయి జన్మకుండలి సంపూర్ణంగా, నిర్మొహమాటంగా వివరించగలరు.**

మీ అమ్మాయి జన్మకుండలి ప్రకారం-

2003 నుండి 2019 ఫిబ్రవరి వరకూ గురు దశ. 2019 ఫిబ్రవరి నుండి 2037 నవంబర్ వరకూ శని దశ. 2037 నవంబర్ నుండి 2054 ఆగస్ట్ వరకూ బుధ దశ. 2054 ఆగస్ట్ నుండి 2061 జులై వరకూ కేతు దశ. పిదప శుక్ర దశ.

**కంట్రోలింగ్ ఫేక్టర్స్ :** గురువుకు బుధ రాహు వులు. శనికి కుజ కేతు చంద్రులు. బుధునికి కేతు శుక్ర శనులు. కేతువుకు శని రాహువులు. శుక్రునికి రాహు బుధ కుజులు.

**యోగాలు :** 1. రాజ యోగం. 95 శాతం పని చేస్తుంది. వృత్తిలో అసాధారణమైన స్థితికి తీసుకు వెళ్ళడానికి పనిచేస్తున్న యోగం ఇది.

2. అమల యోగం. వృత్తి ఎంతో కొంత కీర్తి వీటికి పనిచేస్తుంది.

3. హంస మహాయోగం. 60 శాతం పనిచే స్తుంది. ఈ జన్మకుండలివరకూ ఈ యోగం ఎంత తక్కువ పనిచేస్తే అంత మంచిది. భర్తలో విరుద్ధ ఆవేశాలకు కారణమవడం... అంటే మంచివాడో తెలియదు, చెడ్డవాడో తెలియదు. అలాగే ఉచ్ఛ స్థితి నుండి రావడం జరుగుతుంది. కానీ అది జీవి తాంతం నిలబెట్టుకోవాలి. ఉత్థాన పతనాలు, విజ యాపజయాలు ఇవి అతని జీవితంలో ఒక భాగం కాకుండా చూసుకోవాలి. అందానికి మాత్రం నలకూబరుడు. కళ్ళు నేరేడు. మనిషి నెలరేడు.

4. మాలవ్యా మహాయోగం. 90 శాతం పనిచేస్తుంది. గొప్ప వాహన యోగం వృత్తి లో సృజనాత్మకత. బాస్ ర్యాంక్, వద్దంటే ప్రమోషన్. అందమైన సంతానం కలగడం వంటి వాటికి ఇక్కడ ఈ యోగం ఉపయోగపడుతుంది.



5. ఉభయచర యోగం. దానశీలత కలుగుతుంది. విద్య మెడిసిన్, ఇంజనీరింగ్ రెండూ సమానంగా వస్తున్నాయి. అయితే చివరలో తులసాకు పడి తూచేది మాత్రం ఇంజనీరింగునే!

రాజయోగం విద్యకూ ఉపయోగపడడం వలన ఐఐటి, బిట్స్‌కి తక్కువ కాని ఇంజనీరింగ్.

2025 నవంబర్ నుండి ఉద్యోగ ఘడియలు ప్రారంభమవుతాయి. మహాయోగం కారణంగా 2025 నవంబర్ నుండి 2028 డిసెంబర్ మధ్యలోనే పూర్తి స్థాయిలో స్థిరపడడం జరుగుతుంది. అలాగే 2031 జూన్ నుండి 2032 ఆగస్ట్ మధ్య 2041 మార్చ్ నుండి 2044 జనవరి మధ్యా, 2046 ఏప్రిల్ నుండి 2047 మార్చ్ మధ్యా, 2055 జనవరి నుండి 2056 మార్చ్ మధ్య... ఈ పీరియడ్స్‌లో చాలా ఆశ్చర్యకరంగా అద్భుతమైన స్థితికి చేరుకోవడం జరుగుతుంది. ఏదిఏమైనా అనితర సాధ్యమైన పొజిషన్, అసాధారణమైన ప్రతిభ, గొప్ప సృజ నాత్మకత, ఇతరులు అసూయపడే శేముషి, పూర్ణ ప్రజ్ఞ... అందుకేనేమో తన రంగంలో తనకు శతృవులెక్కువే! ఏ రాజయోగమయితే అంతటి స్థితినిస్తుందో, దానిలో గ్రహయుద్ధం కూడా ఇన్‌బిల్ట్ అయి ఉండడం దీనికి కారణం.

ఈర్ష్యా కలహమూలం!

2026 జులై 19 నుండి అక్టోబర్ 22 మధ్య వివాహం. లవ్ మ్యారేజ్! కారకుడినీ, అధిపతినీ కూడా ఈ ప్రేమతత్వం, ప్రేమ భావం, ప్రేమ భావ చాలనం కదిపి కుదిపేయడం వలన... ఇట్స్ ఎ కేసాఫ్ హార్ట్ రూలింగ్ ది హెడ్ అనిపిం చుకోవడం జరుగుతుంది. ఎవరు ఎవరినైనా ఎంత తక్కువ ప్రేమిస్తే అంత మనశ్శాంతి అన్న విష యం ఈ జాతకురాలికి బోధపరచడం అవసరం! ఏదిఏమైనా వివాహంతో కలిసొస్తుంది. అంతకంటే ముఖ్యమైన విషయం వివాహం చాలా ఘనంగా జరగడం.

2029 డిసెంబర్ నుండి 2031 జూన్ మధ్య కలిగే సంతానంతో ధనయోగం ద్విగుణీకృతమవుతుంది. ఆయా అంతర్దశల్లో షేర్స్ ద్వారా విపరీత ధనలాభముంటుంది. రాహు చంద్రాంతర్దశల్లో ఈ ధనలాభాన్ని ఆశించవచ్చు.

1. 2029 డిసెంబర్ నుండి 2031 జూన్ మధ్య.
2. 2032 ఆగస్ట్ నుండి 2035 మే మధ్య.
3. 2044 నవంబర్ నుండి 2046 ఏప్రిల్ మధ్య.
4. 2047 మార్చ్ నుండి 2049 అక్టోబర్ మధ్య.
5. 2056 జులై నుండి 2057 ఫిబ్రవరి మధ్య.
6. 2057 జులై నుండి 2058 జులై మధ్య.

ఈ భుక్తులు స్పెక్యులేషన్‌కి సంపూర్ణంగా సహకరిస్తాయి.

**అదృష్ట రత్నాలు :** పచ్చ, వైఢూర్యం. ఎట్టి పరిస్థితిలోనూ ధరించకూడనిది కనకపుష్యరాగం.

**అదృష్ట దిక్కు :** ఈస్ట్ ఫేసింగ్ ఇంట్లో అన్నీ కలి సొస్తాయి. సౌత్ ఫేసింగ్ అయితే ధనం, సంతానం ఈ రెండు విషయాలూ తృప్తి నిస్తాయి. వెస్ట్ ఫేసింగ్ అయితే భర్తకి ధనయోగం. తనకు మాత్రం కెరీర్‌లో అనవసర శతృత్వం. నార్త్ ఫేసింగ్ ఇంట్లో భర్తతో ఘర్షణ. రహస్య స్నేహాలు చేయాలన్న ఆలోచనలు. అయితే ఆయుర్దాయా నికి మంచిది!

**గృహ యోగం :** 2031 జూన్ నుండి 2032 ఆగస్ట్ మధ్య నుండి స్వగృహ యోగం. సంఖ్య 2. వాటిలో ఒకటి ఇండిపెండెంట్ హౌజ్.

**ఆరోగ్యం :** దంతాలు త్వరగా పాడవకుండా జాగ్రత్తపడాలి. న కుర్యా ద్దంత సంఘర్షమ్. ఇట్టే పొట్ట వచ్చే తత్వం కాబట్టి ఆ కోణంలోనూ జాగ్రత్త వహించాలి. రక్తానికి సంబంధించి ఓవర్ బ్లీడింగ్ సమస్య వేధించకుండా చూసుకోవాలి.

**ఏలినాటి శని :** బాధించదు. వృశ్చిక రాశి సంచా రంలో మాత్రం గండాలు ఏర్పడకుండా గట్టి పరి హారాలు పాటించాలి.

**శక్తియుక్తులు :** జ్ఞాత్వాపి దోష మేవ కరోతి లోకః మేధస్సుకు లోటు లేదు. అయితే అన్నీ తెలిసి కూడా తప్పులు చేయడం ఇక్కడ విశేషం. దీనికి మరో కారణం మనసు అతిగా స్పందించడం! ప్రేమిస్తే తప్ప ఏ పనినీ చేయలేకపోవడం! ప్రేమ అనేది 'అవసరం' పునాది మీద పుడుతుందని ఎంత చెప్పినా అర్థం కాదు. ఈ గుండె 'కాయ' పండిపోయే వరకూ ప్రేమిస్తూనే ఉంటాను అన డం, అనుకోవడం తప్పుకాదు. అటునుండి భర్తవైపు అంత స్పందన లేకపోవడం ఇక్కడ అసంతృప్తికి కారణం!

వృథా వృష్టిః సముద్రేషు! అతడిని ఎంత ఇష్టపడినా అది సముద్రంలో కురిసిన వర్షమే!!

పుస్తక ప్రపంచంలో ఒక మహా ఆవిష్కారం **'అధినేత'**. 1992లో సంచలనం సృష్టించిన **రమేశ్చంద్ర మహర్షి** విరచిత **'అధినేత'** ఇప్పుడు ఎమెస్కో వారి ద్వారా మార్కెట్లోకి విడుదలయింది. ప్రతులకు : **92465 82255.** Advt

**ఈ ఫ్రెంచివాళ్లున్నారే... మహా ఘటికులు. బ్రిటిష్‌వాళ్లలా కాదు, ఎప్పుడూ ప్రజలతో మంచి అనిపించుకోవడానికే చూసారు. వాళ్లకిష్టం లేకపోయినా సరే ప్రజల ఆచారాల జోలికెళ్లలేదు. ఉదాహరణకు బాల్య వివాహాలు, వారసత్వ చట్టాలు ఫ్రెంచివారికి ఆమోదయోగ్యం కావు. అయినా సరే తీర్పులు చెప్పేటప్పుడు భారతీయ ప్రాచీన శిక్షాస్మృతులనే ఆధారం చేసుకునేవారు. ఎనభైఏళ్ల క్రితం... పందొమ్మిది వందల ముప్పయి నాలుగులో యానాంను స్థానికులు... కళ్యాణపురం అని పిలుచుకునేవాళ్లు. అప్పుడు జరిగిన ఒక సంఘటనను చరిత్ర మరిచిపోలేదు. పరమఛాందసుడైన నీలకంఠశాస్త్రిని కూడా మరచిపోలేదు.**

## ఈ వారం కథ

# కళ్యాణపురం

దాట్ల దేవదానం రాజు

బొమ్మలు : అక్బర్

నీలకంఠశాస్త్రి పేరు కడియం చుట్టుపక్కల అన్ని గ్రామాల వారికీ పరిచయమే. కళ్యాణ మహోత్సవాలన్నీ ఆయన కనుసన్నలలో జరగాల్సిందే. ఆయనంటే అందరికీ భయం. తేడా వస్తే ఊరుకోడు. వైదికశాస్త్ర ప్రమాణాలు పాటించడంలో ఏమైనా సందేహాలుంటే ఆయన తీర్పువలసిందే. పెళ్లికొడుకు తండ్రి సుబ్బావధానికి అతనితో దూరపు బంధుత్వం కూడా ఉంది. ముహూర్తం రాత్రి పదిగంటల పదహారు నిమిషాలకు. వధూవరులు చిన్నవాళ్లే. విరూపాక్షుడికి ఏడేళ్లు. మీనాక్షికి అయిదేళ్లు. బ్రిటిష్‌పాలిత ప్రాంతంలో శారదాచట్టం అమలులో ఉంది కాబట్టి బాల్య వివాహం కడియంలో కుదరదు. అందుకే యానాం వచ్చారు.

పెళ్లికోసం వచ్చారని అనుమానం వస్తే అక్కడి పోలీసులతో చిక్కు. అందుకే వట్టి చేతులతో యానాం వెళ్లి అన్నీ అక్కడే కొనుక్కోవాలి. యానాంలోని వర్తకులకు, స్వర్ణకారులకు అవి బంగారపు రోజులు. తాళిబొట్లు గంపల్లో పెట్టుకుని అమ్ముతారు. పెళ్లిఫీజు అయిదు రూపాయలు కట్టించుకుంటారు. ఎక్కువే అయినా తప్పదు. ధృవపత్రం ఇస్తారు. అదే పెద్ద భరోసా. అది తీసుకుని నిశ్చింతగా తమ ఊరికి పోవచ్చు. ఈ జ్యేష్ఠ మాసంలో వంద పెళ్లిళ్లన్నా జరుగుతాయి. ఇళ్ల అరుగులు కూడా ఖాళీగా లేవు. అవీ అద్దెకిస్తుంటారు. బాజాభజంత్రీల గోల, పారిశుధ్య సమస్య, కలరా వ్యాధులు ప్రబలే అవకాశాలున్నాయని ఇక్కడి వాళ్లు ఫ్రెంచివారితో మొత్తుకుంటున్నారట. ఇలా ఎన్నాళ్లు సాగుతుందో?



అందరూ భోజనాలకు కూర్చున్నారు. పక్కన మరచెంబుల నిండా మంచినీళ్లు. పెళ్లికి వచ్చేవాళ్లు ఎవరి చెంబు వారే తెచ్చుకుంటారు. విస్తళ్లలో వడ్డించారు. తొందరగా భోజనకార్యక్రమం పూర్తయితే ఒక ముఖ్యమైన పని అయినట్లు లెక్క. నీలకంఠశాస్త్రి కోసం ఎదురుచూస్తున్నారు. పదార్థాలు ఘుమఘుమలాడుతూ ఊరిస్తున్నాయి. శాస్త్రిగారు వస్తున్నానని కబురు పంపారు. ఇక ఎంతసేపయినా నిరీక్షించాల్సిందే. చేత్తో పదార్థాల మీద వాలుతున్న ఈగల్ని తోలుకుంటున్నారు. ఆకలి నకనకలాడుతోంది. నీలకంఠశాస్త్రికి ప్రత్యేకంగా వెండిపువ్వులు అతికిన పీట వేసారు. మిగిలినవారందరూ తాటాకుతో అల్లిన చాపలమీద కూర్చుని వెనుకగోడకు నడుం ఆన్చి అసహనంగా వీధిగుమ్మంకేసి చూస్తున్నారు.

విష్ణాలయం వీధిలో మంచి బసే దొరికింది. బాపన్న నాయుడుగార్ని అభ్యర్థించి ప్రహరీగోడ లోపల చప్టా చుట్టూ దడి కట్టుకుని భోజనం ఏర్పాట్లు చేసుకున్నారు. వెలుగుకోసం లాంతర్లు, కాగడాలు ఉండనే ఉన్నాయి. శారదాచట్టం అమలు

లోకి వచ్చాక ముఖ్యంగా బ్రాహ్మణులకు పెద్ద ఇబ్బందే వచ్చింది. అయిదురోజుల పెళ్లి కాస్తా ఒక రోజులోకి మారింది. పిల్ల రజస్వల అవకుండానే మూడుముళ్లేయించాలని కదా శాస్త్రం. లేకపోతే పరువు పోతుంది. రాజమండ్రి దగ్గర కడియం నుండి పెళ్లికోసం వ్యయప్రయాసలతో యానాం విచ్చేసారు.

పేరయ్యశాస్త్రికి ఆకలి దంచేస్తాంది. నిండువిస్తరి రారమ్మని పిలుస్తాంది. కంద బచ్చలి, ఆవపెట్టి వండిన పనసపొట్టు కూర, పప్పు, విస్తరి చివర ముక్కలపులుసు కొద్దిగా కావాలంటే, పచ్చళ్లు, మధ్యలో అన్నం, కలుపుకోడానికి కొద్దిగా ఉప్పు. దూరంగా తాటాకు బుట్టల్లో మిఠాయి, పొలి పూర్ణం బూరెలు, అరిసెలు...

మహానుభావుడు ఇంకా దిగబడడేం? తన వల్ల ఇతరులు ఇబ్బంది పడకూడదని అనుకోకపోతే ఎలా?

పేరయ్య విస్తరికేసి దృష్టి సారించాడు. అన్నంపై నెయ్యి అభిఘారం చేసి ఉంది. సత్యంత్వర్తేన పరిషించామి.. అమృతమస్తు... అమృతోపస్తరణ మసి... పరిషించాలి. మడచిన అరచేతిలో నీటిని విస్తరి చుట్టూ తిప్పి అయిదుసార్లు పంచప్రాణాలకు ఆహూతులు ఇస్తూ రెండేసి అన్నం మెతుకులు నోటిలో ఉంచుకుని అన్నం కలపాలి. బ్రాహ్మణ్యంలో అన్నపానాదులు శాస్త్రప్రకారం ఆరగించాలి. లేకపోతే శిష్టాచారం భ్రష్టత్వం చెందుతుంది.

ఇంకా నీలకంఠుడు వేంచేయలేదు ఏం పనులు వెలగబెడుతున్నాడో! ప్రాప్తకాలం ఇంకా దాపురించలేదు. అందరూ మనసుల్లో తిట్టిపోస్తున్నారు. సమయానికి రాలేకపోతే 'నా గురించి కనిపెట్టుకోకండి. మీరు కానీయండి. నేను వెనుక దిగబడతాను' అని ఒకమాట చెబితే పెద్దరికం బహు భేషుగ్గా నిలిచేది కదా అనుకున్నాడు పేరయ్య.

అంతట్లోకి.. అమ్మయ్య, నీలకంఠశాస్త్రి రానేవచ్చాడు. వేదం చదువుకున్న ఘనాపాఠీగా ఆయనంటే గౌరవం కాని లౌకిక వ్యవహారాల్లో మటుక్కి శాస్త్రిది చిన్న బుద్ధి. మదమాత్సర్యాది సర్వరోగాలు ఆయనకున్నాయి. ఏం చేస్తాం? పెద్దల ఎడ ఒదిగి ఉండాలి. మాటలు తూల రాదు. ఎటు పోయి ఎటు వస్తుందో. ముంజేతికి సింహ తలాటం, బంగారు కడియాలు, మెడలో రుద్రాక్ష తావళాలు, నుదుటన విభూతి, గంధం.... వేషమూ భాషే సగం గౌరవం తెస్తుందనడానికి ఆయనే ఉదాహరణ.



విస్తర్ల ముందు కూర్చున్న బ్రాహ్మణుల్ని తేరిపార చూసాడు. అందరి ముఖాల్లో ఆతురత. చిరు మందహాసం చేసి పీటమీద ఆసీనుడయ్యాడు. విస్తర్లను పరికించాడు. పదార్థాల పేర్పులో ప్రాథమిక జ్ఞానం కొరవడిందని గ్రహించాడు. ఉపేక్షిస్తే అస్తిత్వం దెబ్బతింటుంది. అంతే... గభాలున లేచాడు. అందరూ నిర్ఘాంతపోయారు. పేరయ్యలాంటి వాళ్లు 'ఏం మూడిందిరా బాబూ' అనుకున్నారు.

**విస్తర్ల ముందు కూర్చున్న బ్రాహ్మణుల్ని తేరిపార చూసాడు. అందరి ముఖాల్లో ఆతురత. చిరు మందహాసం చేసి పీటమీద ఆసీనుడయ్యాడు నీలకంఠశాస్త్రి. విస్తర్లను పరికించాడు. పదార్థాల పేర్పులో ప్రాథమిక జ్ఞానం కొరవడిందని గ్రహించాడు. ఉపేక్షిస్తే అస్తిత్వం దెబ్బతింటుంది. అంతే... గభాలున లేచాడు. అందరూ నిర్ఘాంతపోయారు.**

"ఎవడ్రా ఈ పని చేసింది? విస్తరిలో వడ్డన వెలగబెట్టిన వాడిది బ్రాహ్మణ పుట్టుకేనా? శాస్త్రం అంటూ ఒకటి ఏడిచింది కదా! అపభ్రంశం జరిగితే మా బోంట్లు ఎలా ఊరుకోగలమూ? లేకపోతే ఫ్రెంచి వారి ఇలాకాలో ఆచారాలు మారిపోతాయా? అగత్యం కాకపోతే సొంతూరు వదులుకుని పరాయిపంచకు రావడమే ఖర్మ. ప్రాంతం మారితే శాస్త్రం గతి తప్పుతుందా? అలా వీల్లేదు. ఇక లేవండి, తిండి కోసమే వచ్చినట్టు ముఖం వాచి.. ఇంకా ఏమిటి చూస్తున్నారు? లేవండి" అంటూ నీలకంఠశాస్త్రి గర్జించాడు. విసురుగా ఒక అడుగు ముందుకేసాడు అందరికీ గుండెలు గుభిల్లుమన్నాయి.

ఏమైందేమైందంటూ పెళ్లికూతురు తరపు వాళ్లు కంగారుగా పరుగెట్టుకుని వచ్చారు. పెళ్లికొడుకు తండ్రి సుబ్బావధాని అక్కడే ఉన్నాడు. నీలకంఠశాస్త్రికి ఎదురు నిలిచి మాట్లాడలేడు.

"ఇంతకన్నా ఏం కావాలి? శిష్టాచారం మంట గలిసింది. వినాశకాలం...విస్తర్ల మీద వడ్డన తీరు మీరే చూడండి. వర్ణాశ్రమ ధర్మాలు, శాస్త్ర చోదిత కర్మలు దిక్కూ దివాణం లేకుండా పోకూడదనే పూర్వాచారాల్ని పట్టుకుని వేలాడుతున్నాము. అదే వారసత్వాన్ని భావి తరాలకు అందించాలని తాపత్రయం పడుతున్నాం. మనలాంటి కర్మిష్ఠుల పోషణ వల్లే ఇంకా ఈ లోకం నిలిచివుందన్న సంగతి గ్రహించండి".

పెళ్లికూతురు బంధువుల్లో నారాయణ శర్మకు అర్థమైంది పొరబాటు ఎక్కడ జరిగిందో.

"అయ్యా ! తమరు జ్ఞానవంతులు. వేదవేదాంగ పారంగతులు. ఊరుగాని ఊరు. తప్పు కాయండి. కొస అరిటాకులు దొరకలేదు. స్థలాభావం వల్ల కొన్ని ఆకులు అడ్డంగా పెట్టారు. తప్పే. పప్పు కూరల్ని ఉండాల్సిన స్థానంలో కాకుండా కుడిఎడమలుగా వడ్డించారు. అదీ తప్పే. కుర్రాళ్లు తెలియక చేసిన పొరబాటు. పెద్ద మనసుతో క్షమించండి. విస్తర్లు మార్పిస్తాం" నీలకంఠ శాస్త్రి కాళ్లమీద పడ్డాడు నారాయణశర్మ.

"సంబంధం కుదుర్చుకున్నప్పుడే మా సుబ్బావధానితో అన్నాను. నా మాట వినలేదు. నూతి గట్టున కాళ్లు కడుక్కోవడానికి నీళ్లిచ్చినపుడే గమనించాను. ఇంటిలోకి అడుగెట్టి మంచినీళ్లు తాగుతున్నపుడు నిర్ధారణ అయ్యింది. ఒరేయ్ నాయనా! వీళ్లు వాడుకునే పాత్రల మీద ఎవరో ఒకరి ధర్మమనో జ్ఞాపకమనో ఉందిరా, ఈ సంబంధం వద్దురా అని చెప్పాను. ఒకళ్లకోసం ఒకళ్లు పుట్టినట్టున్నారు పిల్లలు అని మోజుపడ్డాడు. ధర్మాన్ని సమంగా పాటించేవాళ్ల మధ్యే

బంధాలు కలకాలం నిలుస్తాయి" నీలకంఠశాస్త్రి మాట్లాడుతూనే ఉన్నాడు.

మరో అరగంటగ్గానీ ఆయన కోపం చల్లారలేదు. పెళ్లికూతురు బంధువులందరూ బతిమాలి బామాలి మొత్తమ్మీద ఆగ్రహాన్ని తగ్గించారు. తాత్కాలికంగా తగ్గినా మరోసారి విరుచుకుపడుతుందన్న సంగతి అప్పటికి ఎవరికీ తెలియదు. చల్లారిన పదార్థాల మీదే ఆబగా పడ్డారు.

●●●

విష్ణాలయం వీధి నిండా పెళ్లిసందడి. రోడ్డు నిండా జనం. తీర్థంలా ఉన్నారు. మనుషులు...పల్లకీలు...గుర్రపు బగ్గీలు...

శారదా చట్టం పుణ్యమా అని యానాం కళ్యాణ శోభతో వెలిగిపోతోంది. ఆహ్లాదకరమైన వింత పరిమళం. కొత్త బట్టల రెపరెపలు. పండుగ వాతావరణం.

పెళ్లికొడుకులు పెళ్లికూతుర్లూ... కొందరు పల్లకీల్లో... మరీ చిన్నవాళ్లయితే బంధువుల చంకల్లో..మారాం చేస్తూ బులిపించుకుంటూ. ఏమైనా అంతా పదేళ్లలోపే.

ఆ దారిన వెళ్లే ఫ్రెంచి వాళ్లకు వినోదం, ఆశ్చర్యం. భుజాన బ్యాగులు తగిలించుకుని వెళుతున్న వాళ్లల్లా ఆగిపోయి చూస్తున్నారు. ఏమిటి వీళ్ల ఆచారాలు? అంతంత చిన్నపిల్లలకు పెళ్లిళ్లా? వయసు లేని, అభం శుభం తెలియని, అసలు జరుగుతున్నదేమిటో అర్థం కాని పసివాళ్లకు పెళ్లిపేరుతో ఒక తంతు చేసి జీవితాంతం బలవంతంగా కలిపివుంచే హక్కు వీరికి ఎవరిచ్చారు? ఆ కుర్రాడికి రోగమో రొష్టో వచ్చి చావు మూడితే, ఇక ఆ పిల్ల జీవచ్ఛవంలా బతకాల్సిందేనా? ఇటువంటి పనిని యానాంలో నిర్వహించడానికి ఫ్రెంచి ప్రభుత్వం ఎలా అనుమతిస్తోంది? ఇలా మనసులో అనుకుంటూ కాసేపు చూసి మౌనంగా అక్కడ్నుంచి వెళ్లిపోతున్నారు.

పల్లకీలు అందంగా అలంకరించి ఉన్నాయి. వాటి నుంచి రంగు రంగుల గుడ్డముక్కలు వేలాడుతున్నాయి. జలతారు మెరుపులు...ముఖమల్ దారాలు... వెండిలా మెరిసే తీగల తళుకులు...బూరుగు దూది సన్నని మెత్తలు...

పల్లకీకి ఒక పక్క సుబ్బావధాని, సీతమ్మ మరో పక్క వియ్యంకుడు యజ్ఞన్న శాస్త్రి, అతని భార్య సోమిదేవమ్మ నడుస్తున్నారు. జనసందోహం మధ్య పల్లకీ నెమ్మదిగా కదులుతున్నది.

అరె! వధూవరులు బలే వున్నారే. అందమైన బొమ్మల్లా. కిలకిలా నవ్వుతూ ఇంచక్కా పల్లకీలో కూర్చున్నారు. విరిసీ విరియని లేతమొగ్గలు. చిన్నచిన్న బొమ్మల్నీ.. బంతుల్నీ ఒకరిమీదకు మరొకరు విసురుకుంటూ... మోకాళ్లమీద వంగుని చేత్తో కొట్టుకుంటూ...పక్క పల్లకీలో జంటను సైగతో చూపిస్తూ...

సరదాగా మహదానందంగా పల్లకీలో ఊరేగుతున్నారు.

పల్లకీ మోసే బోయీల నోటిలోంచి వింత వింత శబ్దాలు... బాజా భజంత్రీల మోత... ముందు వెనుకలో కాగడాలు... స్వామివారి ఉత్సవ విగ్రహాల్ని ఊరేగిస్తున్నట్టుగా ఉంది.

ఇంతలో పెళ్లికూతురు కోపంగా ముఖం పెట్టి అమ్మను ఏదో అడిగింది. ఆవిడ తప్పు అన్నట్టు ముక్కుమీద వేలు పెట్టి సైగ చేసింది. కాసేపటికి మళ్లీ అడిగింది. ఆవిడ నవ్వుతూ తల ఊపింది. ఎత్తుకుని పక్కకు తీసుకెళ్లింది. పల్లకీ బోసిపోయింది. పెళ్లికొడుకు ఒంటరి వాడయ్యాడు. ఏదీ, ఏదీ. ఒప్పులకుప్ప ఒయ్యారి భామ... అపరంజి బొమ్మ.. ఆడుకునే నెచ్చెలి... చుట్టూ పరికించి ముఖం ముడుచుకున్నాడు.... కళ్లు నులుముకుంటూ పెళ్లికూతురు చోటు చూపించి బిగ్గరగా ఏడుస్తున్న కొడుకుని చూసి తనలో తాను నవ్వుకున్నాడు సుబ్బావధాని.



లేదురా కన్నా... మధుర మీనాక్షి వస్తుందిరా... ఏడవకురా చిట్టితండ్రీ... మన ఇంటిదీపం... మన ఇంటి మహాలక్ష్మి... మన ఇంటి ఇలవేలుపు... అదిగో వచ్చేస్తోంది... అనునయించి ఓదార్చి... చెంపలు తుడిచి... అయినా ఊరుకోడేం... ఏడుపు ఆపడేం... భుజం నిమిరి... నోటిలో బెల్లం ముక్క వేసేటప్పటికి.. అదిగో మహాలక్ష్మి వచ్చేసింది... చిరునవ్వుల్ని విసురుతూ. అంతే... విరూపాక్షుడి ముఖంలో వెయ్యి కాగడాల వెలుగు... వేయి పున్నమిల కాంతులు... ఆహా ఏమి చిత్రం.

**ఆ దారిన వెళ్లే ఫ్రెంచి వాళ్లకు వినోదం, ఆశ్చర్యం. భుజాన బ్యాగులు తగిలించుకుని వెళుతున్న వాళ్లల్లా ఆగిపోయి చూస్తున్నారు. ఏమిటి వీళ్ల ఆచారాలు? అంతంత చిన్నపిల్లలకు పెళ్లిళ్లా? వయసు లేని, అభం శుభం తెలియని, అసలు జరుగుతున్నదేమిటో అర్థం కాని పసివాళ్లకు పెళ్లిపేరుతో ఒక తంతు చేసి జీవితాంతం బలవంతంగా కలిపివుంచే హక్కు వీరికి ఎవరిచ్చారు?**

పల్లకీ వెంకన్న గుడి చేరింది. మండపం, ఆవరణంతా కిక్కిరిసిన జనం. బ్రాహ్మణులే ఎక్కువ. అక్కడ వందల వివాహాలు జరుగుతాయనే ఆయన్ని కళ్యాణ వెంకటేశ్వరుడు అన్నారు. ఈ దేవాలయానికి కొన్ని ప్రత్యేకతలున్నాయి. సాధారణంగా అన్ని దేవాలయాల్లో మహానివేదన మధ్యాహ్నం చెల్లిస్తారు. ఇక్కడ మాత్రం షట్కాలార్చన ప్రక్రియలో భాగంగా ఉదయాన్నే మహానివేదన చేసి ప్రసాద వితరణ జరుగుతుంది. అగ్రహారంలో ఉండే ద్రావిడ బ్రాహ్మణులు ఉదయం పూట స్వామిని దర్శిస్తారు. మరో విశేషం ఏమిటంటే, మూలవిరాట్టుకు కొద్దిగా మీసం ఉన్నట్లుగా కనిపించడం వల్ల మీసాల వెంకన్న అంటారు. సుబ్బావధాని కొడుకు పెళ్లి ఇప్పుడు ఈ ఆలయంలోనే జరగబోతూంది. ముందుగానే అనువైన మంచి జాగా చూసుకున్నారు. అక్కడికి పెళ్లికి సంబంధించిన

సరంజామా జాగ్రత్తగా చేర్చి చోటు తమదనిపించుకున్నారు. ఇక స్నాతకం, కాశీయాత్ర, గౌరీపూజ, ఎదుర్కోలు, ప్రవర మొక్కుబడిగానైనా జరపాల్సిందే.

ఆలయం ఎడమవైపు ప్రహరీగోడ దగ్గర ఉన్న పొగడచెట్టు నిండా పూలు ఆ ప్రాంతాన్ని పరిమళభరితం చేసాయి.. కొంతమంది చెట్టుకింద నిలుచున్నారు, కాగడాల వెలుగులో.

దేవాలయం రణగొణ ధ్వనిగా ఉంది. మంత్రాలు లయబద్ధంగా వినిపిస్తున్నాయి. కొన్ని చోట్ల చిన్నగా అరుపులు...అసహనంగా మాటలు....అనునయంగా పెద్దల సర్దుబాటు... ఆడ మగ గొంతులు... ఎవరి హడావుడి వారిదే. తరగతి గది కాదు బెత్తంతో అదలించడానికి. అదుపు చేసేవారే లేరు.

అకస్మాత్తుగా యానాం పెద్దొర పాల్ తోమాసిని గుడికి వచ్చి చూసి వెళ్లాడు. ఆ వేళ ఎక్కువ సంఖ్యలో వివాహాలు జరుగుతున్నాయని తెలిసి ఇబ్బందులేమైనా ఉంటే చెప్పండని అడిగాడు. హిందూ సాంప్రదాయాల వివరాలు అడిగి తెలుసుకుంటాడు. ఆయనకు అదొక సరదా. స్వయంగా గుర్రపుస్వారీ చేసుకుంటూ ఇంజరం వెళ్లి జాతకం చెప్పించుకున్నాడు కూడా. నమ్మకం గురించి కాదు... ఉత్సుకత అంతే.

నీలకంఠశాస్త్రి చెట్టుకింద నిలబడి పల్లకీ రాకకోసం ఎదురుచూస్తున్నాడు, ఇంకా కొంతమంది బంధువులతో కలిసి. రద్దీ ఎక్కువగా ఉండటం వల్ల పల్లకీ ఆలయానికి రావడానికి ఆలస్యమయ్యేలా ఉంది.

నిరీక్షణ చిరాకు. నీలకంఠశాస్త్రి ఒంటి నిండా చెమట. తుండుగుడ్డతో మాటిమాటికీ తుడుచుకుంటున్నాడు. ఆయనకు నీరసంగా కూడా ఉంది. కొత్త వాతావరణం సరిపడలేదు. నడుం నొప్పి మొదలయ్యింది. కాళ్లు బాధ పెడుతున్నాయి.

కాలాతీతమవుతున్నది. ఇప్పటికైనా వధూవరులను పీటలమీద కూర్చోబెడితే గానీ అన్ని తంతులూ సవ్యంగా పూర్తి కావు. నీలకంఠశాస్త్రి ఉస్సురని నిట్టూర్చాడు. లేచి నిలబడే ఓపిక కూడా లేదు. వేచి చూడగలిగే శక్తి అసలు లేదు. కళ్లు తిరిగి పడిపోయే పరిస్థితి.

“నాయనా దామోదరం నన్ను బస దగ్గరకు తీసుకెళ్లు. ఒళ్లు అలసటగా ఉంది. ఉండలేను. కాసేపు విశ్రాంతి తీసుకుని మూహూర్తం సమయానికి ముందు వస్తాను. ఈ లోపులో వ్యవహారం మీరు నడిపించండి” అని తక్కిన వారికి చెప్పి



దామోదరాన్ని వెంటబెట్టుకుని వెళ్లిపోయాడు నీలకంఠశాస్త్రి.

నీలకంఠశాస్త్రి వెళ్లిన పావుగంటకు పల్లకీ దేవాలయం చేరింది. మేనమామలు వధువుని బుట్టలో కూర్చోబెట్టుకుని మండపం దగ్గరకు తీసుకొచ్చారు. గుడి నిండా మనుషులే. మగవారేమో- అందమైన తలపాగ, చెవులకు పోగులు, చేతులకు కడియాలు, నుదుట నిలువుగా కుంకుమబొట్లు పెట్టుకుంటే ఆడవారేమో- వడ్డాణాలు, నాగరం, జడగంటలు, పాపిడి చేరు, సూర్యచంద్రులు, దండ కడియాలు, కంటె, కాసుల దండ, ఆభరణాలు ధరించి అటూ ఇటూ తిరుగుతున్నారు.

**బ్రాహ్మణ్యం నివ్వెరపోయింది. కాసేపటికి తేరుకున్నారు. ధర్మాధర్మ విచక్షణ మొదలైంది. ప్రశ్నలు సంధించుకున్నారు. నీలకంఠ శాస్త్రి అంతటివాడు చెల్లదన్నాక మీనాక్షి, విరూపాక్షులను ఆలుమగలుగా సంబోధించే ధైర్యం ఎవరూ చేయలేకపోయారు.**

విరూపాక్షుడు, మీనాక్షి అలసిపోయి ఉన్నారు. వాడిపోయిన పువ్వుల్లా ఉన్నారు. మీనాక్షి అయితే మరీను. ముఖం వేలాడేసింది.

పెళ్లితంతు విఘ్నేశ్వర పూజతో మొదలయ్యింది. విరూపాక్షుడు చెప్పిందల్లా చేస్తున్నాడు. మీనాక్షిని మాత్రం నిద్ర మత్తు ఆవహించింది. మేనమామ ఒడిలో వాలిపోయింది. లేపితే ఏడుపు మొదలెడుతూంది. అలాగే చేతులు పట్టుకుని గుంజి చేయిస్తున్నారు.

మీనాక్షి ముఖంమీద కాసిన్ని నీళ్లు చిలకరించారు. కనురెప్పల్ని బలవంతంగా విప్పదీసినా వెంటనే మూసుకుపోతున్నాయి. విరూపాక్షుడికి సరదాగానే ఉంది. నవ్వుతున్నాడు. సుముహూర్తం వేళ దగ్గర కొచ్చింది. మీనాక్షి పూర్తి నిద్రలోకి పోయింది. ఎవ్వరూ ఏమీ చేయలేకపోయారు. పది పదహారు నిమిషాలకు జీలకర్ర, బెల్లం తలమీద పెట్టించారు. తాళి కూడా కట్టించారు. ధర్మేచ, అర్థేచ, కామేచ, మోక్షేచ, నాతి చరామి అనిపించారు. పెళ్లి అయిపోయింది. సరిగ్గా అపుడు నీలకంఠశాస్త్రి వచ్చాడు. రాగానే జరిగింది గ్రహించాడు.

అగ్రహోదగ్రుడైనాడు. కళ్లు ఎర్రబడ్డాయి. ఉచ్ఛ్వాస నిశ్వాసలు ఎగిరెగిరి పడుతున్నాయి. ఇక మాటలయితే చెప్పక్కర్లేదు.

“ఏమనుకుంటున్నార్రా? పెళ్లంటే నూరేళ్లపంట. బొమ్మలపెండ్లి అనుకుంటున్నారా? కొన్ని నియమాలు ఖచ్చితంగా పాటించాల్సిందే. ఇదిగో ఇపుడే చెబుతున్నాను. ఇది నేను చేయిస్తున్న పెళ్లి. మినహాయింపులుంటే నాకే తలవంపులు. నిత్య వైదిక నిష్ఠలతో పునీతమై శాస్త్రోక్తధర్మం పట్ల అచంచల విశ్వాసం ఉన్నవాడిగా నా మాట వినండి. ఈ పెళ్లి జరిగినట్లు కాదు. వీళ్లిద్దరూ భార్యాభర్తలు కారు. వీరికి దాంపత్య జీవితార్హత లేదు. సుషుప్తావస్థలో తాళి కట్టడం నిషిద్ధం. మళ్లీ ముహూర్తం నిర్ణయించి యధావిధిగా కళ్యాణం జరిపించవలసిందే. యానాంలోనే జరిపిస్తారో, కడియంలో దొంగచాటుగా జరుపుతారో మీ ఇష్టం. ఈ విషయంలో వాగ్వివాదాలు అవసరం లేదు. మళ్లీ చెబుతున్నాను. ఈ పెళ్లి చెల్లదు” అని చెప్పి విసవిసా పెద్ద అంగలు వేసుకుంటూ వెళ్లిపోయాడు నీలకంఠశాస్త్రి.

బ్రాహ్మణ్యం నివ్వెరపోయింది. కాసేపటికి తేరుకున్నారు. ధర్మాధర్మ విచక్షణ మొదలైంది. ప్రశ్నలు సంధించుకున్నారు. నీలకంఠ శాస్త్రి అంతటివాడు చెల్లదన్నాక మీనాక్షి, విరూపాక్షులను ఆలుమగలుగా సంబోధించే ధైర్యం ఎవరూ చేయలేకపోయారు.

సుబ్బావధాని, యజ్ఞన్న శాస్త్రి ఏమి మాట్లాడుకున్నారో గాని మరో పదేళ్లపాటు పిల్లలిద్దరూ ఎవరి ఇళ్లలో వాళ్లుండిపోయారు. ఆ తర్వాతే వియ్యంకులయ్యారు. ఇది ఒక కొత్త ఒరవడికి నాంది పలికింది. క్రమేపీ కళ్యాణపురానికి పెళ్లి కళ తగ్గిపోయింది.

రచయిత సెల్ : 94401 05987

## స్వీకారం

**వైదేహి**
రచన : డా. నందమూరి లక్ష్మీపార్వతి
పేజీలు : 160, వెల : రూ. 50
ప్రతులకు : 0866-2436643

***

**నేనొక ప్రవాహాన్ని**
రచన : అన్నపరెడ్డి బుద్ధఘోషుడు
పేజీలు : 80, వెల : రూ. 50
ప్రతులకు : విశాలాంధ్ర

***

**ఏది బౌద్ధం? ఏది కాదు??**
(శాస్త్రీయ, హేతువాద, మార్క్సియ విశ్లేషణలు)
సంకలనం, సంపాదకత్వం : క్రాంతికార్
పేజీలు : 216, వెల : రూ. 100
ప్రతులకు : 91772 80712

***

**కావ్య గణపతి-అష్టోత్తరం**
రచన : కపిలవాయి లింగమూర్తి
పేజీలు : 160, వెల : రూ. 150
ప్రతులకు : 90001 85437

***

**ఆర్యా ద్విశతి** దుర్వాస మహర్షి
టీక : నాగపూడి కుప్పుస్వామి
పేజీలు : 172, వెల : రూ. 100
ప్రతులకు : 93466 89306

***

**బహుజనహిత బుద్ధ జాతక కథలు**
తెలుగు సేత : డి. నటరాజ్
పేజీలు : 270, వెల : రూ. 150
ప్రతులకు : 98661 15655

***

**అలిపిరి నుండి ఆనంద నిలయానికి...**(తిరుమల క్షేత్రయాత్ర)
రచన : బి.వి. రమణ
పేజీలు : 128, వెల : రూ. 120
ప్రతులకు : బి.బాలు, మహిమ మీడియా, 6-3-221, మాంచాల వీధి, తిరుపతి-1

***

తెలుగు సాహిత్యం
**హేతువాద భావాలు - ప్రభావాలు**
రచన : డా. కనుపర్తి విజయలక్ష్మి
పేజీలు : 310, వెల : రూ. 175
ప్రతులకు : 94413 82303, 94413 29404

***

**అక్కినేని అభిమానిగా...**
రచన : మద్దాళి రఘురామ్
పేజీలు : 88, వెల : రూ. 100
ప్రతులకు : ప్రముఖ పుస్తక కేంద్రాలు

## కొత్త పుస్తకాలు

# బ్యాటిల్ ఇన్ బాటిల్

'శ్రీశ్రీ రాసి పారేసిన పద్యాల గుబాళింపులు మనకుండగా వాడు తాగి పారేసిన సీసాల సంగతి మన కెందుకు' అన్నాడు కాళోజీ. కానీ కాశీపతి మాత్రం ఆ సీసాలనే తెచ్చి మనకు పుస్తకంలో అందించారు. పద్యాలకు గుబాళింపులున్నట్టే, సీసాలకు కూడా ఉంటాయి. దేని వాసన దానిదే. మద్యం, పద్యం, శ్రీశ్రీ సాహితీ సేద్యం అన్నింటినీ రచయిత మనకు అందించారు. శ్రీశ్రీతో తనకున్న మందు జ్ఞాపకాలే రాసినా శ్రీశ్రీకి భాషపై ఉన్న అధికారం, నిషాలో కూడా సామాజిక స్పృహ కోల్పోనితనం, పదాలతో ఆడుకునే పసితనం... ఇవన్నీ మనకు ముచ్చట కలిగిస్తాయి.



రచయిత సరదాకి మందుహాసం అంటూ రాశారు కానీ ఇందులో సీరియస్ విషయాలు చాలా ఉన్నాయి. కాశీపతికి శ్రీశ్రీతోనే కాదు సామాన్య ప్రజలతో కూడా సుదీర్ఘ అనుబంధముంది. అనంతపురం ప్రజల తరపున అనేక సందర్భాల్లో గట్టిగా గొంతు విప్పిన వ్యక్తి. జర్నలిస్టుగా చేయితిరిగినవాడు కాబట్టి, పుస్తకంలో వేగంగా చదివించే శైలి ఉంది. పాటలో ఒక్క పదం మార్చడానికి ఒక నిర్మాత విమాన ప్రయాణాన్నే రద్దు చేయించిన శ్రీశ్రీ; మందు కంపెనీ కోసమని కాశీపతికి టెలిగ్రాం ఇచ్చి మద్రాసు పిలిపించిన శ్రీశ్రీ; ఇద్దరూ ఒకరే కానీ శ్రీశ్రీ ఒకడు కాదు. ఆయన అనేక రూపాల సమ్మేళనం. ఆయన మందు రూపాన్ని మరిచిపోయి, కవిగా ఆయన విశ్వరూపాన్ని మాత్రమే గుర్తుంచుకోవాలి. బానిస తన సంకెళ్ళని తెంచుకోవడానికి ప్రయత్నిస్తాడు. కానీ మందు బానిస తన సంకెళ్ళను మరింతగా బిగించుకుంటాడు- ఇదీ శ్రీశ్రీ చెప్పిన మాటే.

వరవరరావు, ఇనాక్‌ల ముందుమాటలు ఈ పుస్తకానికి బోనస్. కొన్ని వ్యాసాల్లో కాశీపతి ఫస్ట్ పర్సన్ నుంచి థర్డ్ పర్సన్‌కి జంప్ చేశారు. మందుహాస చమత్కృతిలో ఇదొక భాగమేమో!

**- జి.ఆర్. మహర్షి**

**మధ్యతరగతి మందుహాసం**, యాథాటి కాశీపతి
**పేజీలు** : 116, **వెల** : రూ. 100, **ప్రతులకు** : ప్రముఖ పుస్తక కేంద్రాలు

# శంకరంబాడికి 'మల్లెపూదండ'

'మా తెలుగు తల్లి' గీతం వెళ్లినంతగా దాని కర్త శంకరంబాడి సుందరాచారి పేరు ప్రజల్లోకి వెళ్లలేదనే చెప్పాలి. నాలుగు దశాబ్దాల క్రితం మొదటి ప్రపంచ తెలుగు మహాసభల్లో పాడిన ప్రార్థనాగీతం ఆ తరువాత రాష్ట్ర గీతమైంది. అప్పుడే ఆయనెవరో వెల్లడైంది. అయినా ఆయన చిత్తూరు జిల్లాకే పరిమితమైనట్లు అనిపిస్తుంది. రామాయణ, మహాభారతాలను తేటగీతులలో తేట తెలుగులో రాయడం పాటు అనేక రచనలు చేసిన ఆయన గురించి తెలియచెప్పే ప్రయత్నమే ఈ గ్రంథం. పలువురు ప్రముఖులు రాసిన వ్యాసాలతో ఈ 'శంకరంబాడి సుందరాచారి శతజయంతి సంచిక' వెలువడింది. ఆయన రచనా ప్రతిభను స్థాలీపులాక న్యాయంగా ఆవిష్కరించింది.




**- ఆరవల్లి జగన్నాథస్వామి**

**'శంకరంబాడి సుందరాచారి శతజయంతి సంచిక'**
సంపాదకుడు: మన్నవ గంగాధరప్రసాద్
**పేజీలు** : 133; **వెల** : రూ. 150, **ప్రతులకు** : ఫోన్ 044-25541572

# ❖ మిక్చర్ పొట్లం

బొమ్మలు: ఎస్.రాజశేఖర్ రెడ్డి

## అదీ సంగతి!



"వెధవా ... మొండిమొలతో పుస్తకం చదవడానికి సిగ్గు లేదట్రా?" అరిచాడు తాతయ్య.

"నేను చదివేది వేమన శతకం తాతయ్యా" చెప్పాడు ఎనిమిదేళ్ల చింటూ.

## జై వీరాంజనేయా!



"అంత బాగా బైక్ మీద విన్యాసాలు చేసే వాడివి. ఎదురుగా వస్తున్న కారునెలా గుద్దేశావురా?" ఒంటి నిండా కట్లతో ఆస్పత్రిలో ఉన్న మిత్రుడిని పరామర్శించాడు ధనుంజయ.

"ఆ చీకట్లో కారు లైట్లు రెండూ ... రెండు బైకుల్లా కనిపించాయిరా. వాటి మధ్యనుండి దూసుకెళ్లి సర్‌ప్రైజ్ ఇద్దామనుకున్నా" మూలిగాడు వీరాంజనేయ.

## అర్థం చేసుకోగలను!



"సార్ మీకు పెళ్లయ్యిందా?" అడిగాడు బట్టల షాపువాడు.

"లేదు. ఎందుకలా అడిగావు?" అనుమానంగా చూశాడు కస్టమర్ కనకారావు.

"సీక్రెట్ ప్యాకెట్లున్న షర్టులు చూపిద్దామని" చెప్పాడు షాపువాడు.

## మనసెరిగిన నాన్న



"మా నాన్నకి నాపై పూర్తిగా నమ్మకం పోయినట్టుందిరా" వాపోయాడు జోగారావు.

"ఎలా తెలిసింది?" అడిగాడు అప్పారావు.

"నిన్న రాత్రి మూర్ఛ వచ్చి కొట్టుకుంటుంటే ... దగ్గర్లో ఉన్న బీరువా తాళాలు ఇవ్వకుండా ఇల్లంతా వెతికి తుప్పుపట్టిన ఇనుపముక్క నా చేతిలో పెట్టాడు" బేరుమన్నాడు జోగారావు.

## సూక్తిముక్తావళి



"పగిలితేనే విత్తనం మొలకెత్తుతుంది. నలిగితేనే జీవితం వెలుగు నిస్తుంది".

పంపినవారు:
ముదిగొండ లింగమూర్తి, నల్లగొండ

## ఉందో లేదో మీకు తెలీదూ?



"ఎందుకే ... పొద్దున్నుంచి నా మెదడుని అలా తినేస్తున్నావు?" బేలగా అడిగాడు కూర్మారావు.

"పోదురూ .. మీకు మెదడున్నట్టు బడాయి" కొట్టిపారేసింది కనకమాలక్ష్మి.

## రోగం కుదిరింది!



ఒకమ్మాయి ఉండేది.
రోజూ చూసేది.
చూస్తూ నవ్వేది.
నవ్వుతూ పాట పాడేది.
పాడుతూ సిగ్గు పడేది.
నేను అనుకున్నా ప్రేమ అని.
తర్వాత తెలిసింది పిచ్చిదని!

## సర్దుకుపోతున్నాం మరి!



"ఈ మధ్య మీ ఆయన బావిలో కాలు జారి పడిపోయాడట కదా" పలకరించింది దూరపు చుట్టం మీనాక్షి.

"అవునమ్మా" కన్నీరు కార్చింది కామాక్షి.

"బాధ పడకు. పోయినోళ్లతో పోతామా చెప్పు .. మరిప్పుడెట్లా?" ఓదార్చింది మీనాక్షి.

"తప్పుతుందా వదినా .. కొళాయి నీళ్లతోనే సర్దుకుంటున్నాం" ముక్కు చీదింది కామాక్షి.

## సీజనల్ బిచ్చగాడు



"ఈ ఒక్కరోజు అన్నం పెట్టండమ్మా" అరిచాడు బిచ్చగాడు.

"ఏం రేపట్నించి తినడం మానేస్తావా?" అడిగింది ఇల్లాలు.

"ఈ ఎండాకాలం మూడు నెలలూ .. పిల్లా జెల్లా ఊటీలో అడుక్కుంటాం"

# సినిమా పజిల్

నిర్వహణ : యజ్ఞమూర్తి

## అడ్డం

1. సాయిరాం శంకర్ కోసం పూరి రాసిన ప్రేమకథ (3)
3. 'చల్లని వెన్నెలలో చక్కని కన్నె సమీపములో...' పాట ఉన్న చిత్రం (3)
5. 'వెలుగు నీడలు'లో అక్కినేని భార్య (3)
6. 'సింహా'లో బాలకృష్ణ సరసన ఓ నాయిక (3)
8. అంజలీదేవి ప్రధాన పాత్రధారిగా టి.పి. సుందరం రూపొందించిన 1950 నాటి చిత్రం (4)
11. శోభన్‌బాబు, జయసుధ, సుమలత కాంబినేషన్ ఫిల్మ్ 'జీవన...' (2)
13. జగ్గయ్య, దేవిక, బేబి రాణి ప్రధాన పాత్రధారులుగా దర్శకుడు జి.వి.ఆర్. శేషగిరిరావు తొలి చిత్రం (4)
14. 'నువ్వు నాకు నచ్చావ్'లో ఆర్తీ అగర్వాల్ చెల్లెలు (3)

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 1 | | 2 | ● | 3 | | 4 |
| | ● | 5 | | | ● | |
| | ● | ● | ● | 6 | 7 | |
| 8 | 9 | | 10 | ● | | ● |
| 11 | | ● | | ● | ● | 12 |
| | ● | ● | 13 | | | |
| ● | 14 | | | ● | ● | |

## నిలువు

1. అక్కినేని, జానకి జంటగా తాపీ చాణక్య చిత్రం (6)
2. వెంకటేశ్ 'చింతకాయల రవి' దర్శకుడు (2)
3. 'దుశ్శాసన'లో శ్రీకాంత్ జోడీ (3)
4. 'లవర్స్'లో సుమంత్ అశ్విన్ సరసన నాయిక (3)
7. దర్శకునిగా కొరటాల శివ మొదటి చిత్రం (2)
9. నవదీప్, భూమిక జంటగా నటించిన సినిమా (2)
10. ఎస్వీ రంగారావు, కె.ఆర్. విజయ, హరనాథ్ కాంబినేషన్‌తో కె.ఎస్ ప్రకాశరావు తీసిన చిత్రం (4)
12. అలనాటి గాయని (3)

### గత వారం జవాబులు

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 1 రా | మ్ | 2 చ | ర | 3 ణ్ | ● | 4 హ |
| జ | ● | ద | ● | రు | ● | రీ |
| 5 శ్రీ | కా | రం | ● | 6 త | 7 నీ | శ్ |
| ● | ● | 8 గం | 9 గ | ● | కో | ● |
| 10 త్రి | 11 మం | ● | 12 జ | రా | సం | 13 ధ |
| ● | జు | ● | దొం | ● | ● | ను |
| 14 పూ | ల | రం | గ | డు | ● | ష్ |

# అంకెళి

నిర్వహణ : పి. రాఘవరెడ్డి

గత వారం జవాబులు

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 5 | 2 | 7 | 9 | 6 | 8 | 4 | 3 | 1 |
| 6 | 3 | 8 | 4 | 2 | 1 | 7 | 5 | 9 |
| 9 | 4 | 1 | 3 | 7 | 5 | 8 | 6 | 2 |
| 7 | 9 | 6 | 8 | 4 | 3 | 1 | 2 | 5 |
| 8 | 5 | 3 | 1 | 9 | 2 | 6 | 4 | 7 |
| 4 | 1 | 2 | 7 | 5 | 6 | 9 | 8 | 3 |
| 3 | 7 | 4 | 5 | 8 | 9 | 2 | 1 | 6 |
| 1 | 6 | 9 | 2 | 3 | 4 | 5 | 7 | 8 |
| 2 | 8 | 5 | 6 | 1 | 7 | 3 | 9 | 4 |

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | 1 | 4 | | 2 | | 8 | | 3 |
| | | | | 1 | | | | |
| 7 | | 3 | | 4 | | 6 | 2 | |
| | 7 | 2 | | | | 3 | 1 | |
| 6 | | | 3 | 7 | 1 | | | 4 |
| | 3 | 1 | | | | 7 | 6 | |
| 5 | | 8 | | 6 | | 1 | 3 | |
| | | | | 5 | | | | |
| | 6 | 9 | | 3 | | 5 | | 8 |

**అడ్డం, నిలువులోనే కాకుండా బాక్సులో, క్రాస్‌లో కూడా 1 నుండి 9 అంకెలు ఒకసారే వచ్చేలా నింపాలి. దాదాపు సుడోకు లాంటిదే. కాని రెండు క్రాస్‌లలో కూడా రావడం ఇందులో అదనం.**

# కొత్తరకం పొడులు

ఫుడ్ కోర్ట్



## పుదీనాతో



**కావలసిన పదార్థాలు:** పుదీనా ఆకులు - 1 కప్పు, శనగపప్పు - అరకప్పు, మినపప్పు - పావు కప్పు, ఎండు కొబ్బరి తురుము - పావు కప్పు, ఎండుమిర్చి - 8, ఉప్పు - రుచికి తగినంత, బెల్లం తురుము - 1 టీ స్పూను, చింతపండు - 1 రెబ్బ.

**తయారుచేసే విధానం:** పుదీనా ఆకులు, శనగపప్పు, మినపప్పులను విడివిడిగా దోరగా వేగించి పక్కనుంచాలి. ఎండుకొబ్బరి తురుమును 1 నిమిషం వేగించి తీసెయ్యాలి. ఒక స్పూను నూనెలో ఎండుమిర్చి మాడకుండా వేగించాలి. అన్ని పదార్థాలు చల్లారిన తర్వాత ముందుగా పప్పులు బరకగా పొడిచేసుకోవాలి. తర్వాత ఎండుమిర్చి, పుదీనా, ఎండుకొబ్బరి, చింతపండు పొడి చేసి, అన్నీ కలిపి తగినంత ఉప్పు, బెల్లంతో మరోసారి తిప్పాలి. ఈ పొడి వేడి వేడి అన్నంతో బాగుంటుంది.





## కరివేపాకు + అవిశ గింజలతో

**కావలసిన పదార్థాలు:** నూనె - 2 టీ స్పూన్లు, అవిశగింజలు - అరకప్పు, కరివేపాకు - ఒకట్నిర కప్పులు, శనగపప్పు - అరకప్పు, మినప్పప్పు - 2 టేబుల్ స్పూన్లు, దనియాలు - 1 టేబుల్ స్పూను, జీలకర్ర - 1 టీ స్పూను, ఎండుమిర్చి - 10, ఇంగువ - పావు టీ స్పూను.

**తయారుచేసే విధానం:** దళసరి అడుగున్న మూకుడులో కొద్దిగా నూనె వేసి శనగపప్పు, మినప్పప్పు, దనియాలు, జీలకర్ర, ఎండుమిర్చి ఒకటి తర్వాత ఒకటి వేగించాలి. అదే కడాయిలో అవిశగింజలు వేసి సన్నని మంటపై వేగిస్తూ (నువ్వుల్లా) చిటపటమనగానే తీసెయ్యాలి. తర్వాత కరివేపాకు పళపళ మనేలా వేగించాలి. అన్నీ చల్లారిన తర్వాత పప్పులు, అవిశ గింజలు, ఎండుమిర్చి, కరివేపాకు, ఉప్పు, ఇంగువ ఒకటి తర్వాత ఒకటి చేరుస్తూ గ్రైండ్ చేసుకోవాలి. ఈ పొడి ఇడ్లీ, దోశల్లోకి బాగుంటుంది.





**కావలసిన పదార్థాలు:** (కూర) అరటి కాయలు - (చిన్నవి) 2, దనియాలు, శనగపప్పు, నూనె - 1 టేబుల్ స్పూను చొప్పున, మినపప్పు - 2 టేబుల్ స్పూన్లు, ఎండుమిర్చి - 8, చింతపండు - 2 రెబ్బలు, వెల్లుల్లి రేకులు - 4, ఉప్పు - రుచికి తగినంత.

**తయారుచేసే విధానం:** తొక్కతీసిన అరటి కాయల్ని గుండ్రంగా, సన్నగా తరిగి, టీ స్పూను నూనెలో పళపళ మనేలా దోరగా వేగించాలి. రెండు టీ స్పూన్ల నూనెలో దనియాలు, శనగపప్పు, మినప్పప్పులను విడివిడిగా వేగించాలి. చివర్లో ఎండుమిర్చి కూడా వేసి వేగించి చల్లారిన తర్వాత అన్నీ కలిపి చింతపండు, ఉప్పు, వెల్లుల్లి చేర్చి బరకగా గ్రైండ్ చేసుకోవాలి.

## అరటితో



# పూరణం

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | | 3 | ■ | 4 | | 5 | 6 |
| 7 | | ■ | 8 | 9 | | ■ | 10 | |
| | ■ | ■ | ■ | | ■ | ■ | ■ | |
| 11 | 12 | ■ | 13 | | 14 | ■ | 15 | |
| ■ | 16 | | | ■ | 17 | | | ■ |
| 18 | | ■ | 19 | 20 | | ■ | 21 | 22 |
| | ■ | ■ | ■ | | ■ | ■ | ■ | |
| 23 | 24 | ■ | 25 | | 26 | ■ | 27 | |
| 28 | | | | ■ | 29 | | | |

## అడ్డం

1. సంచితం కాదు ... ముడుచుకుపోవడం (4)
4. అంబరాన్ని తలపించే పసుపు వస్త్రం (4)
7. పాయసంలో విధిగా వేసే పప్పు (2)
8. రావణ మరణం తప్పదని సీతకు తన స్వప్నవృత్తాంతం వివరించిన విభీషణ పుత్రి (3)
10. ఇది అట్నుంచి పుట్టినా ... గోక్కోక తప్పదు కదా! (2)
11. ఊరగాయకే కాదు, పులిహోరకూ పనికొచ్చే పుల్లకాయ (2)
13. వార్త వంటిదే, సందర్భానుసారం ఊసయ్యింది (3)
15. విలువైనది మాత్రమే కాదు .. ఆరు నూరైనా ఆగనిది (2)
16. అక్కినేని నాగార్జున వాళ్లావిడని ఏమని పిలుస్తాడు? (3)
17. నీదీ నాదీ మనందరిదీ ఈ జన్మే! (3)
18. ఒక ముళ్ల చెట్టు; ఒకప్పుడు బడి పంతుళ్లు దీని బరికెతో పిల్లల చెమడాలు ఎక్కలాగేవారట! (2)
19. ఒక మారణాయుధం, లైసెన్సు లేకుండా మన దగ్గర ఉంచుకోవడం నేరం (3)
21. హిందీ గడ్డం - అట్నుంచి (2)
23. పాత్రధారులు బాగా నటిస్తే నాటకం కట్టేది (2)
25. వృక్షాల్లేని చోట ఇదే మహా వృక్షమట! (3)
27. చెట్టు చుట్టూ నీరు నిలవడానికి చేసే కుదురు (2)
28. మోక్షంపై కోరిక గలవాడు (4)
29. తమ కోరికలు తీర్చమంటూ భక్తులు దేవుడికి కట్టేవి - చెల్లాచెదురయ్యాయి (4)

## నిలువు

1. లక్ష్మణుడికి పునర్జన్మని ప్రసాదించిన పుల్ల (4)
2. ఇది ఎడమైనా దేవదాసు దృష్టిలో పొరపాటు కాదట! (2)
3. ఇంగ్లీషు మూడుతో అంతమైన తీగ (2)
4. బాసింపట్టు వేయడానికి అనుకూలమైన చెక్క ఆసనం (2)
5. బుజ్జి కాదు, తిండి పదార్థం (2)
6. నాటక ప్రదర్శనకిదే వేదిక (4)
9. రొంపలాంటిదే (3)
12. మనమ్మనుగన్నమ్మకు అడుగులు తడబడ్డాయి (3)
13. నెమలి; ఆద్యంతాలతో కోతిగా మారిపోయింది (3)
14. తలకు చుట్టుకోవాలన్నా, చేతులు తుడుచుకోవాలన్నా ఇదే గుడ్డ (3)
15. బరువుని అటు ఇటు సమానంగా (భుజంపై) మోసే వెదురు బద్ద (3)
18. మంచు తుంపర (4)
20. దేవుడికి భక్తులు చేసే పొగడ్త (3)
22. కౌరవ, పాండవులు ఒకరికొకరు ఏమవుతారు? (4)
24. కిందనుండి కలిగిన మోక్షం (2)
25. ఆలమందలో ఒకటి (2)
26. దండను సవరిస్తే సమూహమైంది (2)
27. నరకప్రాప్తి లభించినవారికి తోక తెగింది (2)

### గత వారం జవాబులు

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 సిం | 2 గి | నా | 3 దం | ■ | 4 గుం | డు | 5 సూ | 6 ది |
| 7 హ | రి | ■ | 8 త | 9 ల | పు | ■ | 10 క్తి | వ్య |
| నా | ■ | ■ | ■ | లి | ■ | ■ | ■ | వా |
| 11 దం | 12 మ | ■ | 13 సం | త | 14 కం | ■ | 15 బా | ణి |
| ■ | 16 క | రు | ణ | ■ | 17 చె | మ | ట | ■ |
| 18 భా | రం | ■ | 19 బా | 20 స | ర | ■ | 21 నీ | 22 రా |
| తం | ■ | ■ | ■ | ఖి | ■ | ■ | ■ | క్ష |
| 23 సు | 24 త్తి | ■ | 25 వ్యా | యా | 26 మం | ■ | 27 పు | సు |
| 28 ప్ర | తి | ని | ధి | ■ | 29 త్రి | నే | త్రు | డు |

నిర్వహణ : **గౌరుసు**





# రోజూ ఒకే ముఖమేనా!

ఒక్కో జంతువుకో ముఖం. ఒక్కో పక్షికో ముఖం. మరి చెట్లకు, కొమ్మలకు, ఆకులకు...! ముఖాలుండవుగానీ.....అవి కూడా ఏదో ఆకారంలో అయితే ఉంటాయి కదా! అలాంటి ముఖాలే, ఆకారాలే...మాస్కులుగా మన ముఖాలకు తగిలించుకొంటే... భలే! రంగు రంగులుగా...బొమ్మలు బొమ్మలుగా.... చూసేవారు నవ్వులు పూయిస్తారు.... బుజ్జాయిలయితే ఏడుపు లంఖించుకుంటారు... మనమూ.....సరదాపడిపోతాం.

ఇంకేం.... కాసేపు దుప్పిగానో, గద్దగానో, గుడ్లగూబగానో...మారిపోదామా!









క్రియేటివ్



పాజిటివ్ గా ఆలోచించండి. పాజిటివ్ గా జీవించండి.

# మీ 40 ని॥ల టైమ్ పాజిటివ్ డాక్టర్‌కి కేటాయించండి.. 10 కాలాలు ఆరోగ్యంగా జీవించండి.

హోమియో మహిళ
40% వరకు మహిళలకు మందులపై రాయితీ




## పాజిటివ్ ప్రత్యేక చికిత్సలు

- సంతానలేమి
- ఋతు సమస్యలు
- ఫైల్స్, ఫిస్టుల్యా
- అలర్జీ, ఆస్తమా
- థైరాయిడ్
- డయాబెటిస్
- కీళ్లనొప్పులు
- సెక్సువల్ సమస్యలు
- PCOD
- సోరియాసిస్
- సైనసైటిస్

నా పేరు సుధ. నేను సోరియాసిస్ వల్ల నలుగురిలోకి వెళ్లలేక, మంచి క్వాలిఫికేషన్ ఉండీ జాబ్ చెయ్యలేక చాలా బాధపడేదాన్ని. చాలా మందులు వాడి విసిగిపోయాను. ఎప్పుడైతే పాజిటివ్ హోమియోపతికి వెళ్లానో వాళ్ల ట్రీట్‌మెంట్ చూసి నాకు మంచి నమ్మకం కుదిరింది. అదేవిధంగా వారు నాకిచ్చిన ట్రీట్‌మెంట్‌తో నేను సోరియాసిస్ నుండి బయటపడడమే కాకుండా నేను ఇప్పుడు మంచి కంపెనీలో జాబ్ చేస్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది. థ్యాంక్యూ వెరీ మచ్ టు పాజిటివ్ హోమియోపతి.



సుధ
9849345271
ID: P2 1052831946

An ISO 9001 - 2000 Certified ®

The art of healing

# పాజిటివ్ హోమియోపతి

Tollfree : 1800 425 0144

scan to connect

డాక్టర్ కన్సల్టేషన్ కొరకు - 92461 99933 Talk to Doctor - 924618 4828

e-mail : dr@positivehomeopathy.in | www.positivehomeopathy.com | Follow us on | SMS 'POSITIVE' TO 55352

తెలంగాణ : అమీర్‌పేట • మెహిదీపట్నం • దిల్‌షుక్‌నగర్ • A. S. రావు నగర్ • కూకట్‌పల్లి • S. R. నగర్ • కొండాపూర్ • విక్రమ్‌పురి • కాచిగూడ • నిజామాబాద్ | ఆంధ్రప్రదేశ్ : కర్నూల్ • గుంటూరు • విజాయవాడ • వైజాగ్ • తిరుపతి • రాజమండ్రి | కర్ణాటక | తమిళనాడు

sricharanamedia.com